# మానవ సమాజం

రాహుల్ సాంకృత్యాయన్



ప్రజాశక్తి బుక్‌హౌస్

SCANNED
02/12/2019

# మానవ సమాజం

FOR FAVOUR OF REVIEW

రాహుల్ సాంకృత్యాయన్

ప్రజాశక్తి బుక్‌హౌస్
ఎమ్‌హెచ్ భవన్ ప్లాట్ నెం. 21/1 అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర
హైదరాబాద్-20 ఫోన్ 040 - 27660013

సాంఖ్య - యోగ

69046

హిందీ నుంచి అనువాదం శ్రీమతి కుర్రా చారుమతి

C9364

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
A C No 94149
గచ్చిబౌలి హైదరాబాద్-500032

ప్రచురణ సంఖ్య 1223

ప్రథమ ముద్రణ సెప్టెంబర్ 1990
ద్వితీయ ముద్రణ జనవరి 2012

వెల ₹ 150

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2, చిక్కడపల్లి హైదరాబాద్-20. ఫోన్ 27608107

బ్రాంచీలు
హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తిరుపతి ఖమ్మం
హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు

ముద్రణ
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 5 |
| 1 | మానవ సమాజ వికాసము | 7 |
| 2. | ఆటవిక మానవ సమాజము | 19 |
| 3. | అనాగరిక మానవ సమాజము | 21 |
| 4. | నాగరిక సమాజం | 45 |
| 5. | నాగరిక మానవ సమాజము -II | 67 |
| 6. | నాగరిక మానవ సమాజము -III | 125 |
| 7 | నాగరిక మానవ సమాజము -IV | 163 |
| 8. | భారతీయ సమాజము | 259 |
| 9 | సోషలిజం - సమాజవాదము | 277 |
| 10 | మార్క్సు ముందున్న 19వ శతాబ్దపు సోషలిజం | 305 |
| 11 | వైజ్ఞానిక సోషలిజం లేక మార్క్సిజం | 339 |

# ముందుమాట

'మానవ సమాజము - వైజ్ఞానిక భౌతికవాద గ్రంధాల వరుసలో రెండో పుస్తకము (మోర్గను వ్రాసిన పురాతన సమాజము మొదటిది )

మానవ సమాజాన్ని గురించి నాకు లభ్యమైన శాస్త్రీయ పరిశోధనలను దీనిలో పొందుపరుస్తున్నాను ఈ పుస్తక రచనకు సాయపడిన పుస్తకముల పట్టికను ఈ పుస్తకము చివర ఇస్తున్నాను ఇంకా పూర్తి వివరాలకు ఎన్నో పుస్తకాలను పరిశీలించవలసి వుంది 'దేవిలీ క్యాంపు జైలులో నేను ఉన్నప్పుడు ఈ పుస్తకాన్ని వ్రాశాను ఆ పరిస్థితుల్లో దొరికిన పుస్తకాలతోనే నేను సరిపెట్టుకొనవలసి వచ్చింది అంతిమ సత్యమనేది లేదు భావితరం ఒక మెట్టుపైకి జేరేందుకు ఈ పుస్తకం ఉపయోగపడితే నాకు అది చాలు అందుకు ఈ పుస్తకం ఖాయంగా ఉపయోగపడుతుంది ఒకే అభిప్రాయం గల పలువురు రచయితలు కలిసి ఇటువంటి గ్రంధాలను వ్రాస్తే వాటి ఉపయోగం చాలా ఎక్కువగా ఉంటుందని నాకు తెలుసు కాని హిందీ రచయితల్లో అటువంటి అభిప్రాయం కలవారు చాలా తక్కువ ప్రతి రచయిత తన పొయ్యిని తన వంటకే వాడతాడు

ఈ పుస్తకంలోని అంశాలను కొన్నింటిని బి ఎ ఎల్ వేది శ్రద్ధగా విన్నాడు అందులో కొన్ని ఆయనకు బాధను కల్గించాయి అందుకని నా రచనను పూర్తిగా ఆయన వినలేదు ఆయన పూర్తిగా విని ఉంటే బాగుండేది తర్వాత నా రచనలకు నేను వారి సూచనలను దృష్టిలో పెట్టుకొన్నాను

మానవ సమాజ వ్రాతప్రతిని కామ్రేడ్ డాంగే ఓపికతో చ దివి వారి అమూల్యమైన సలహాలను నాకు ఇచ్చారు అవి నాకు చాలా ఉపయోగపడ్డాయి ఒకరు రచన చేసేటప్పుడు ఎలాంటి భాషను వాడాలి అనే విషయాన్ని గురించి డా భగవాన్ దాసు (కాశీ) ఇలా అన్నారు "రచనలో వాడే భాష ఇల్లాలికి అర్థం కావాలి అంటే 'సులభ శైలి లో ఉండాలి" ఈ మాట నామదిలో ఎప్పుడూ మెదలుతూనే ఉంది ఆంగ్లభాష ఏ మాత్రం తెలియని హిందీ శ్రోత ఈ పుస్తకంలోని అధ్యాయాలను విన్నప్పుడు అతనికి కఠినంగా ఉన్న పదాన్ని తొలగించి దాని స్థానే తేలిక పదాన్ని వాడాలనేది నా అభిప్రాయం

కాని నాకు జైలులో అటువంటి వ్యక్తి లభించలేదు తర్వాత నేను హజారీ బాగ్ జైలుకు మారిన తర్వాత కామ్రేడ్ నాగేశ్వరసేన్ దీనిని క్షుణ్ణంగా చదివాడు కాని ఏ సలహాను నాకు ఇవ్వలేదు వారు ఇచ్చివుంటే దానిని సంతోషంగా అంగీకరించి వుండేవాణ్ణి ఒకటి మాత్రం నిజం నేను సులభశైలికే అంకితమయ్యాను విశ్వ కీరూప్ రేఖా మానవ సమాజే దర్శన్ దిగ్దర్శన్ వైజ్ఞానిక భౌతికవాదీ అనేవి నేను వ్రాసిన నాలుగు పుస్తకాలు మానవ జాతి నేటి వరకు ఆర్జించుకొన్న జ్ఞానాన్ని క్లుప్తంగా అందించగల్గుతున్నాయి అవి ఇచ్చే జ్ఞానం జ్ఞానం కొరకు మాత్రమే కాదు ఆ జ్ఞానంతో ప్రపంచాన్ని మార్చటానికి ప్రయత్నం జరగాలి

హజారీబాగ్

3.4.1942 రాహుల్ సాంకృత్యాయన్

# నాల్గవ ముద్రణ

ఈ నాల్గో ముద్రణలో కూడా మార్పు చేయలేదు కాని పుస్తకమంతటిని పరిష్కరించటం జరిగింది పుస్తకాన్ని పెంచటం నాకు ఇష్టం లేదు ఇందుకు సంబంధించిన మరికొన్ని విషయాలను భాగో నహీ బదలో ఆజ్ కీ రాజనీతి అనే పుస్తకాల్లో వ్రాయటం జరిగింది.

మస్సూరీ

11 7 1951 రాహుల్ సాంకృత్యాయన్

# 1వ అధ్యాయము

# మానవ సమాజ వికాసము

ఒకప్పుడు భూమి మండుతున్న గోళము అణువులు చెల్లాచెదురై ఉన్నాయి అవి క్రమేపి కలవడం జరిగింది అణు సముదాయాలు ఏర్పడి వైర్లను బాక్టీరియా ఏర్పడింది వెన్నెముక లేని అమీబాలవంటివి (జంతువులు) పుట్టాయి తర్వాత ప్రకృతి నుండి తిన్నగా ఆహారాన్ని తీసుకొనే వనస్పతి పుట్టింది ఆహారం కొరకు ఇతర వాటిపై ఆధారపడి జీవించే చరములు పుట్టాయి మత్యయుగంలో భూచర జల చరములు పుట్టాయి వానిలో కొన్ని గాలిని కొన్ని భూమిని అంటిపెట్టుకొని వున్నాయి నాటి నుండి జీవుల ఉత్పత్తి మొదలయింది స్తనధారులు వానరములు వనమానవులు తర్వాత అర్ధ వన మానవులు అర్ధ మానవులు ద్విపాద జీవులు వచ్చారు వానిలో కొన్ని జీవులు ఎక్కువ మార్పులు పొందాయి వారు మనకు పూర్వీకులు 20 లక్షల సంవత్సరాల నాడు సాయుధ మానవుడు వున్నట్లు తెలుస్తుంది నేటికి ఐదువేల సంవత్సరాలకు పూర్వం ఆలోచించే మానవులు అనగా ఆధునిక మానవుని పూర్వీకులు (హోమోసేపియన్) ఉన్నట్లు తెలుస్తుంది

## మానవ సమాజము

ప్రారంభంలో మానవుని వికాసం చాలా నెమ్మదిగా జరిగింది ఆ కాలంలో ఆ స్థితిలో అలా అయినా జరగడమే చాలా గొప్ప. ఆ జీవులను చూడటంతోనే వారు పశువులు కారని వారు పశువులకు భిన్నమైన ప్రాణులని తెలుస్తుంది అలా అనుకొనే ముందు మానవుని చేతులు మెదడు భాష ఎలా ఏర్పడ్డాయి అనేది మనముందున్న ప్రశ్న ప్రయత్నం అంటే జీవించటానికి చేసే ప్రయత్నం జీవ పరిణామానికి సహాయపడింది జీవపరిణామ సిద్ధాంతం అని అదే తెలిసిన వారందరికి తెలుసు కాని దానికి ప్రకృతి తోడ్పాటు లేదని అనుకోరాదు

భూగర్భ శాస్త్రజ్ఞులు చెప్పిన తృతీయ కాలం గడచి లక్షల సంవత్సరాలు అయింది ఆ యుగం చివరలో ఈ భూమి మీద ఒక మహా ద్వీపం వుండేది (బహుశా అది హిందూ మహాసముద్రంలో మునిగిపోయి ఉండవచ్చు). అప్పటిలో మానవ జాతి ఒకటి ఆ మహాద్వీపంలో నివసించేది నేటి మానవజాతికి పూర్వీకులు వారే వాళ్ళ శరీరమంతా వత్తైన వెంట్రుకలతో కప్పబడి వుండేది చెవులు కొన తేలి ఉండేవి వాళ్ళు గుంపులు గుంపులుగా చెట్లమీద నివసించేవారు వాళ్ల జీవిత విధానంలో వెనుక కాళ్లతో చేయగల్గినంత శ్రమ చేతులతో చేయగలిగేవారు కాదు కొమ్మలను పట్టుకొనడం కోసం పండ్లను కోయటం కోసం ఏరటం కోసం చేతులను ఉపయోగించేవారు అందువల్ల జీవ పరిణామంలో వాళ్ల చేతులు చేసే పనులు కాళ్లు చేసే పనులు వేరై పోయాయి చదునుగా ఉన్న నేలపై నిలచేటప్పుడు పడిపోకుండా వుంటానికి చేతులు పైకి ఎత్తి వెనుక కాళ్ల బలంతో నడిచేవారు అప్పుడు వాళ్ళు తమ భుజాలను మరింత తిన్నగా వుంచేవాళ్లు చేతులు పైకి ఎత్తటం భుజాలను తిన్నగా వుంచటం ఈ రెండు శ్రమలు వనమానవుని నుండి మానవుడు పరిణామం చెందటానికి ఎక్కువ సాయపడినయి

అవసరము కలిగినప్పుడు వన మానవుడు మానవుని మాదిరిగానే చేతులెత్తి నిలబడతాడు కాని నిబ్బరంగా నిలబడలేడు చేతులు శరీర భాగాన్నుండి తప్పుకొని వేరే పనులు చేయటం మొదలెట్టాయి అప్పుడు కాళ్ల పని చేతుల పనివేరయింది చెట్లను ఎక్కటానికి చేతులు చేతివ్రేళ్లు ఉపయోగపడినట్లుగా వెనుక కాళ్లు ఉపయోగపడవు వన మానవుడు చేతులతో పండ్లను కోయటం పండ్లను పోగుచేయటం లాంటి పనులనేకం చేసేవాడు ఈ పనులను అతని వెనుక కాళ్లు చేయలేవు ఎన్నో వానరాలు చేతులతో చెట్లమీద గూడు కట్టుకొని నివసించేవి తర్వాత తర్వాత చేతులతో కఱ్ఱను పట్టుకొని శత్రువులను ఎదురించేవి పండ్లకేసి రాతిని విసిరేవి వేలాది సంవత్సరాల శ్రమ ఫలితంగా వన మానవుని చేతికంటే మానవుని చేయి శ్రమలో నైపుణ్యం సంపాదించింది కాని వన మానవుని మానవుని చేతుల నిర్మాణం అనగా ఎముకలు కీళ్లు నరాలు- వీటిని పరిశీలిస్తే వాటిల్లో తేడా లేదని తేలింది కాని మానవ వికాసంలో అట్టడుగున ఉన్న అడవి మనిషి కూడా వనమానవుడు చేయలేని పనులెన్నింటినో చేసాడు

మానవుడు వన మానవ దశ నుండి మానవ దశకు చేరటానికి ఎన్నో లక్షల సంవత్సరాలు పట్టింది అంటే మానవ వికాసం- జీవ పరిణామం- చాలా మందకొడిగా

జరిగి ఉండాలి మానవునికి ఆయుధానికి చకుముకి రాతిని అమర్చటానికి పట్టినకాలం చారిత్రక యుగంకంటె ఎన్నో రెట్లు ఎక్కువ వుండవచ్చు కాని ఒక విధంగా చేతులు కాళ్ల శ్రమలు వేరు కాగానే మానవ పురోగమనానికి వున్న అడ్డంకి తొలగిపోయింది ఇప్పుడు ఆయుధాలను తయారు చేసుకోగలుగుతున్నాడు ఇల్లు కట్టుకోగల్గుతున్నాడు వీణ వాయించగలడు టైపు చేయగలడు

## మానవ శ్రమే భాగ్యవిధాత

చేతులు శ్రమ సాధనాలు మాత్రమే కాదు అవి శ్రమ ఫలితాలు కూడా చేతులను కొత్త కొత్త పనులకు ఉపయోగించటం వలన వికాస క్రమంలో వాని నాడీ మండలంలో మార్పు వచ్చింది ఆ మార్పు ఎముకలను ప్రభావితం చేసింది ప్రతి మార్పు మరల కొత్త పనులను చేయటానికి సాయపడింది ప్రతి కొత్త పని చేతుల వికాసానికి తోడ్పడింది మానవుని పనిలో నాణ్యత పెరిగింది వివిధ రకాల పనులు చేయగల్గాడు ఉదా అజంతా గుహల చిత్రాలు గుప్తయుగం నాటి శిల్పాలు తాన్‌సేను బైజూ బాసరా సప్తస్వరాల సంగీతం

చేతులు శరీరానికి వేరుపడి లేవు అవి శరీర అవయవాలే అందువల్ల చేతుల్లో వచ్చిన పరిణామం చేతుల వరకే పరిమితం కాదు అది శరీరమంతటికీ ఉపయోగపడింది అనగా శరీరంలోని ఒక అవయవంలో వచ్చిన వికాసం శరీరమంతటిలోను కప్పబడుతుంది పాలిచ్చే ప్రాణులకు అండములకుగాను శరీరం లోపలే గర్భాశయంలో ఏర్పడింది పిల్లి శరీరం పూర్తిగా తెలుపు దాని కళ్లు నీలివి అయితే అది చెవిటిది అయిపోతుంది అంటే దాని చెవుల వికాసం ఆగిపోయింది మానవుని చేతిలో వచ్చిన మార్పుల ప్రభావం అతని ఇతర శరీరావయవములపై తప్పక ఉంటుంది

## సమాజము

చేతిలో శ్రమ చేయటం ద్వారా ప్రకృతిపై మానవుని ఆధిపత్యం పెరుగుతూ వచ్చింది అతని పురోభివృద్ధి వేగంగా జరిగింది అతడు చేతులను ఎక్కువగా ఉపయోగించటం వలన అతనికి అనుభవంలో చేతులు ఎన్నో కొత్త కొత్త పనులను చేయగలవని తెలిసింది దానితోపాటు ప్రకృతి అందించే ముడిసరుకులనుండి కొత్త సాధనాలు తయారు చేయడం తెలిసింది శ్రమ వికాసం వల్ల ఎక్కువ వస్తువులను తయారు చేయటానికి ఎక్కువ వస్తువులను ఉపయోగించటానికి వీలయింది దానికి

ఎంతో మంది సహాయ సహకారాలు అవసరం చేయి స్వతంత్రమైనది ఇప్పుడు శ్రమ శక్తి పెరగటాన్ని చూచి మానవుడు తన చేతులను ఉపయోగించి ఎన్నో కొత్త వస్తువులను ఉత్పత్తి చేశాడు అలాగే తోటి వారి సహకారాన్ని పొందిన మానవుడు అభివృద్ధిని సాధించగలిగాడు వంటచేసి అన్నం పెట్టే సమాజం మానవునకు లభించలేదు అలాగే తయారయిన వస్తువులను ప్రకృతి మానవునికి అందించదు

ప్రకృతిపై విజయాన్ని సాధించటానికి వాడకానికి వస్తువులను ఉత్పత్తి చేయటానికి సహకార శ్రమ తన రక్షణకు పోరాటానికి మానవ సమాజము ఏర్పడినందువల్ల సాధ్యమయింది చెయ్యి పనితనం పెరగడం వలన మానవునికి సమాజాన్ని అభివృద్ధి చేయడం సాధ్యమయింది

## భాష పుట్టుక

సమాజం అభివృద్ధి చెందేప్పుడు మానవుడు చేసే పనులు కూడా పెరుగుతాయి లాభనష్టాలు శోక హర్షాలు మొదలైన భావాలు అతని మనస్సులో మొదలవుతాయి వాటిని ధ్వనుల ద్వారా తోటివారికి తెలిపేవాడు

మానవుని స్వర పేటికలో క్రమేపి మార్పు వచ్చింది ఊపిరితిత్తులు నుండి వెలువడిన గాలి నోరు ముక్కు నాలుకకు తగిలినందున ధ్వనులను పలకటంలో అభివృద్ధిని సాధించాడు అక్షరాన్ని ఉచ్ఛరించగల్గాడు సమాజం మానవునికి భాషను నేర్పింది. పశువులకు భాషలేదు వాటి స్వర యంత్ర అభివృద్ధి చెందలేదు కాని పశువులు మానవ సమాజంలో వుండడం వల్ల పెంపకం వల్ల గుర్రము కుక్క యజమానులు చెప్పే మాటలను గ్రహించగలవు చిలుక మైనా పక్షులు మానవుని ధ్వనులను బాగా అనుకరించగలవు యజమాని లేనప్పుడు చిలుక బయటి వారికి తాను నేర్చుకొన్న ఒకటి రెండు మాటలను కూడా చెప్పగల్గుతుంది మానవుని మేధస్సు పెరిగినందువల్ల అతను కూతలకు బదులు మాటలను (శబ్దధ్వనులు చేయటం) వాడుతున్నాడు మెదడులోని ఒక ప్రత్యేక భాగానికి నోరు చెవి చేతులు ఇతర అవయవాలకు గట్టి సంబంధం ఏర్పడింది స్వరయంత్రం పెరగటం ద్వారా శ్రవణ యంత్రం (చెవులతో వినటం) పెంపొందింది ఇప్పుడు మానవుడు అతి సూక్ష్మ ధ్వనులను అక్షరాలను స్వరాలను ఆరోహణ అవరోహణాలను అలవర్చుకొన్నాడు ఈ ప్రకారం ఇంద్రియ గ్రంధుల వికాసం అతని మేధో వికాసానికి సాయపడింది గ్రద్ధ చాలా దూరంలో ఉన్న దానిని చూడగలదు కాని ఆ వస్తువు లోపల ఏమున్నదో ఉన్న దానిని మానవుడు తెలుసుకొన్నట్టుగా గ్రద్ధకు తెలియదు మానవుని కంటె కుక్కకు వాసన పట్టే శక్తి ఎక్కువ

కాని వాసన గురించిన పరిజ్ఞానం కుక్కకు లేదు అంటే మానవుని మెదడు పెరగటం వలన మూలాన అతను ఎంతో అభివృద్ధిని సాధించాడు

మానవుడు అభివృద్ధిని ఎంత పొందాడో ఒక్కసారి వెనుకకుపోయి పరిశీలిద్దాం చేతిశ్రమ స్వతంత్ర రూపం పొందటమే ఈ అభివృద్ధి అంతటికి మూలం శ్రమ ప్రభావం భాష మీద పడింది ఆ రెండింటి ప్రభావము మేధస్సు మీద దానికి సంబంధించిన ఇంద్రియాలపై పడింది క్రమేణ ఆలోచన చేసే సామర్ధ్యం ఊహలు నిర్ణయ శక్తి ఇవి బుద్ధి వికాసానికి తోడ్పడింది వీటన్నింటి వికాస ప్రభావం మరల శ్రమ మీద భాష మీద పడింది ఈ అభివృద్ధి ఇంతటితో ఆగదు మానవుడు వన మానవునికి భిన్నంగా మారి వేరు వేరు జాతులుగా ఏర్పడి వేర్వేరు రకాలుగా అభివృద్ధిని సాధించాడు కాని అక్కడక్కడ స్థానిక పరిస్థితులు ఇతర కారణాలు ఆ ప్రగతికి తాత్కాలికంగా అడ్డుపడినప్పటికి మానవజాతిని పరిశీలిస్తే అతని అభివృద్ధి ముందుకే సమాజం ఏర్పడటం మూలంగా అతని అభివృద్ధి పెరిగింది

## వన మానవుని నుండి మానవుడు

భూమి పుట్టి రెండు మూడు వందల కోట్ల సంవత్సరాలయింది కాని మానవుని పుట్టుకకు అతని పురోభివృద్ధికి కొన్ని లక్షల సంవత్సరాలు మాత్రమే పట్టింది భూమి పుట్టుకను మానవుని అభివృద్ధిని కాలములో లెక్క కట్టితే మానవుని అభివృద్ధికి పట్టినకాలం ఒక సెకను అనిపిస్తుంది వికాస క్రమంలో చెట్లపై గంతులు వేస్తూ జీవిస్తున్న వన మానవ సమూహమొకటి మానవ రూపం పొందింది వన మానవ సముదాయానికి మానవ సమాజానికి శ్రమలోనే తేడా వుంది వన మానవ సమూహం భౌగోళిక పరిస్థితులను బట్టిగాని పొరుగు సమూహాల ధాటికి తట్టుకోలేక గాని తమ నివాసాల నుండి తరలిపోతూ ఉండేవి తిండి కొరకు ఒకచోటు నుండి మరొక చోటుకు పోతూ ఉండేది కొత్త ప్రదేశంపై పెత్తనం సంపాదించటానికి అంతకు పూర్వమే అక్కడ ఉన్న వారితో పోరాడవలసి వచ్చేది ఎంత కష్టపడినా ప్రకృతి అందించిన ఆహారాన్ని మాత్రమే వారు పొందగల్గారు ఒకప్పుడు పండ్లు దొరకనప్పుడు పిల్లలు ముసలివారు చనిపోయేవారు వారి సమూహం అలా తగ్గిపోయేది ప్రకృతిని ఉపయోగించుకొని ఆహారోత్పత్తిని చేయలేకపోయాడు తెలివి గల వేటగాడు లేడిని చంపడు అది పిల్లలను పెడుతుంది అప్పుడు ఆహారం సమృద్ధిగా దొరుకుతుంది అలాగే ఆ వన మానవుడు పండ్లు చిగురుటాకులే కాకుండా వాటికి మూలమైన అంకురాలను కూడా తిన్నాడు నూతన పరిస్థితులు ప్రాణులకు అనుకూలంగా లేనప్పుడు అవి స్వభావ పరివర్తన

చేసుకొంటాయి (వివరాలు విశ్వ కీ రూప్ రేఖా పుస్తకాన్ని చదవండి). అనేక రసాయనిక మార్పులు ఒక అనుపాతంలో జరిగినప్పుడు ఈ పరివర్తనం జరుగుతుంది ఇటువంటి పరిస్థితి ఆ వన మానవ సమూహంలో ఏర్పడినప్పుడు జాతి పరివర్తనం జరిగింది

వన మానవుని శ్రమలో మార్పులేదు కాని మానవుడు ఆయుధాలు సమకూర్చుకొన్నప్పటి శ్రమ అంతకు పూర్వమున్న వన మానవుని శ్రమ నుండి వేరుపడింది ఈ శ్రమ మార్పు వలన మానవుని ఆయుధాల నిర్మాణంలో మార్పు వచ్చింది మొట్టమొదట చేపలు పట్టే సాధనాలు తర్వాత వేటకు ఉపయోగపడే సాధనాలు వచ్చాయి ఈ వేటాడే సాధనాలు ఇతరులతో పోరాడటానికి కూడా ఉపయోగపడ్డాయి అందువల్ల ఇప్పుడు మానవుడు మాంసాహారిగా మారాడు ఇది మానవ వికాస క్రమంలో ఒక ముందడుగు శరీరానికి కావలసిన అనేక పదార్థాలను మాంసాహారం సమకూర్చుతుంది కాల్చుకొని తిన్న మాంసాహారం మానవునికి పుష్టినిచ్చేది పండ్ల మీదనే బ్రతికే రోజుల్లో మానవుడు చెట్లకుయజమాని మాంసాహారి అయిన తర్వాత అతడు పశువులకు కూడా యజమాని అయ్యాడు అతని మెదడుపై మాంసాహార ప్రభావం పడింది అతని మెదడు అభివృద్ధి చెందింది నరమాంసము తినే అలవాటు కూడా అనేక జాతుల్లో ఉంది మాంసాహారము చేసిన రెండు పనులు- 1) వనమానవుడు మానవుడగుట 2) పశువుల పెంపకం మాంసమును కాల్చి తినటం వలన పొట్టకు శ్రమ తగ్గింది పశువుల పెంపకం వలన వేట దొరకని రోజున తిండి దొరకదనే భయం ఇప్పుడు పోయింది ఇప్పుడు అతనికి మాంసంతోపాటు పాలు కూడా దొరికినయి

ఒకవైపున మానవుని మెదడు చేతులు బయటి పరిస్థితులను అదుపులో వుంచటానికి ప్రయత్నిస్తున్నాయి రెండోవైపున పరిస్థితుల ప్రభావం వుంది మానవ వికాస దశలో అతడు ప్రకృతిపై ఆధిపత్యాన్ని సంపాదిస్తున్నాడు కొత్త విజయాలను పొందుతున్నాడు మానవుడు ఆహారం కొరకు సమశీతల ప్రదేశాలకు వెళ్లాడు అక్కడ చలిని తాను భరించవలసి వచ్చింది అప్పుడు అతనికి నివాసం వస్త్రము తప్పనిసరి అయింది ఇవి శ్రమతో కూడినవి అతను మరొక మెట్టు పైకి ఎదిగాడు పశువుల నుండి పూర్తిగా వేరు అయినాడు

చెయ్యి మెదడు భాష ఈ మూడింటి సాయంతో మానవుడు తన పనులనే కాకుండా సాంఘికమైన క్లిష్టమైన పనులను కూడా సమర్థవంతంగా చేయగలిగాడు తరాలు గడవటంతో పాటు శ్రమ విభజన జరుగుతూ వచ్చింది. శ్రమ నైపుణ్యం పెరిగింది.

మానవుడు వన మానవ ధశను దాటాడు  గుంపు నుండి ఇప్పుడు సంఘం ఎర్పడింది  రాజ్యమెచ్చింది  చట్టం వచ్చింది  మతం వచ్చింది  ఇది సంఘవ్యవస్థను ప్రకృతిని చేతి పనులను వెనక్కి నెట్టినయి  మతానిది పైచేయి అయ్యింది  ఒకప్పుడు శ్రమ మేధో వికాసానికి కారణము  ముందుగా మనస్సు ఆలోచించినపుడు దానిని మిగిలిన అవయవాలు అమలు చేస్తాయి  పశువు ప్రకృతిని ఉన్న దానిని ఉన్నట్లు ఉపయోగించుకుంటున్నది  మానవుడు ప్రకృతిలో మార్పులు తెచ్చి తనకనుకూలం చేసుకుంటాడు  దేనికి తోడ్పడింది మానవ శ్రమ  బాహ్యాపరిస్థితులు  మానవుని మేధస్సు మానవుడు అడవి జంతువులుగా ఉన్న గుర్రాన్ని  ఆవుని పెంచాడు  వాటి సహాయంతో వ్యవసాయం చేసాడు  అమెరికాలోని రెడ్ ఇండియన్‌లు  కొన్ని ఆఫ్రికన్ జాతులు ఈ పని చేయటానికి తగిన మానసిక వికాసము పొందలేదు  అందుచేత వారు బాగా వెనుకబడ్డారు

## మానవ జాతులు

మానవుడు రాతితో శక్తివంతమైన ఆయుధాలు చేశాడు  దానిని పాత రాతియుగం అంటారు  ఇది సుమారు 25 వేల సంవత్సరాలనాటిది  నాల్గవ హిమయుగం చివరిభాగం  యూరప్ అంతా మంచుమయం  ఆ పరిస్థితుల నుండి మానవ జాతి బయటపడింది  అదే దాని శక్తి సామర్థ్యాలకు తార్కాణం  వాళ్ళు తోళ్ల దుస్తులు ధరించారు సూదిని ఉపయోగించారు  గుహల్లో నివాసమేర్పరచుకున్నారు  తీరిక వేళల్లో వారు గుహల గోడలపై గోళ్లతోనూ  పదునైన రాళ్లతో బొమ్మలను గీచి వాటికి రంగులు పులిమేవారు  తర్వాత తర్వాత రాళ్లమీద  ఎముకల మీద  కొయ్యమీద బొమ్మలు చెక్కారు ధనుర్బాణాలను కనుగొన్నారు  ఆ గుహల్లో దొరికిన ఎముకలు ఆ బొమ్మలు  ఇతర అవశేషాలు  వారక్కడ  చిరకాలమున్నట్లు తెలియపరుస్తున్నాయి

హిమయుగం సమాప్తమయింది  పాత రాతియుగం కూడా గడిచింది  పచ్చిక బయళ్ళు అడవులు ఏర్పడ్డాయి  అడవి జంతువులు ఆహారం కొరకు ఒక చోటు నుండి మరొక చోటుకు బయలుదేరాయి  కొత్తరాతి యుగం ప్రారంభమయింది  ఈ యుగంలో లోహాలు కనుగొనటం వ్యవసాయం మొదలయింది

## జంతువులతోను, ప్రకృతితోను సంఘర్షణ

అతి పురాతన మానవుని అవశేషాలు ఉటోపియాలో దొరికాయి  మన శాస్త్రజ్ఞులు అతని కాలం 18 లక్షల సంవత్సరాలని నిర్ధారణ చేసారు  అప్పటి మనిషి ద్విపాది

ఇంకా అతడు పూర్తి మానవునిగా ఎదగలేదు అతను భూభాగమంతట వున్నాడు అతని ఎముకలు ఇతర అవశేషాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి ఆనాటి మానవుని వద్ద చాలా తక్కువ సాధనాలు ఉన్నవి అడవులు కొండలు నదులు సముద్రాలు అతనికి ఇబ్బందిని కలిగిస్తున్నాయి కాని అవి అతని పురోగతిని ఆపలేకపోయాయి పాతరాతియుగం నాటి ఆయుధాలు కాశ్మీరము మధ్య ఆసియా చైనాలలో దొరికాయి డా వీరబల్ శాస్త్రవేత్త ఉద్దేశం ప్రకారం ఆ యుగంలో హిమాలయానికి అవతల ప్రాంతాల్లో మానవజాతి సంచరించినట్టున్నది అప్పటిలో హిమాలయం ఎత్తు ఇప్పుడున్న ఎత్తులో సగం వుండేది కనుక రాకపోకలకు పెద్ద ఇబ్బంది వుండేది కాదు నేటి మానవుడు కొత్తచోటుకు అన్ని హంగులతో వెళ్లినట్లుగా ఆనాటి మానవుడు కొత్త చోటుకు అసలు వెళ్లడమే గొప్ప సాహసకార్యం ఈనాడు వానరాలు కొండముచ్చులు ఆఫ్రికాలోని ఫిగ్మీలు ఆహారం కొరకు సంచరించినట్లుగానే ఆనాటి ఆదిమ మానవుడు కూడా తన కాలాన్ని ఎక్కువగా ఆహార సంపాదనకే ఖర్చు పెట్టేవాడు తగినన్ని పండ్లు దొరికేవి కావు అడవి జంతువులు ఉన్నాయి కాని వేటాడటానికి తగిన ఆయుధాలు లేవు లభించిన వేటను వెంటనే వారి మకాముకు తెచ్చుకోటానికి సాధనాలు లేవు విశాలమైన భూమి వుంది కానీ ఆ భూమికి సరిపడ మానవులు లేరు మానవుడు కష్టాల నుండి ఇంకా బయటపడలేదు అతని చుట్టూ శత్రువులే మధ్య యూరపులో అతని ఆహారంలో ఒకటి మహాగజం ఈనాటి ఏనుగుల కంటే అది చాలా పెద్దది దానిని మోటు ఆయుధాలతో వేటాడటం ఎంత కష్టమో మనం ఊహించగలం వాళ్లు మహాగజం వేటకు కందకాలు గోతులు కూడతవ్వి వుండవచ్చు. అయినప్పటికీ అది ప్రాణహానితో కూడినపని అప్పుడు పులులు తోడేళ్లు మొదలైన క్రూరమృగాలు ఎక్కువ అందువల్ల మానవుడు తన ఆహారం కొరకు వాటిని కూడా ఎదుర్కోవలసి వచ్చేది ఆత్మరక్షణ తాను చేసుకోవలసి వచ్చేది

భూమి వాతావరణంలో మార్పులు జరుగుతూ ఉంటాయి అప్పుడు ఆగన్సోలు (బెంగాలు) లో మంచు కురిసేది దేవదారు అడవులుండేవి పాట్నా మ్యూజియంలో ఆనాటి వృక్షాల శిలాజాలు వున్నాయి కాబట్టి ఇప్పటి శీతోష్ణస్థితిని బట్టి అది ఏ ప్రాంతానివని చూడరాదు దొరికిన ఆనాటి అవశేషాలను ఆధారంగా చేసుకొని ఆనాటి మానవుని జీవిత విధానాన్ని తెలుసుకోవలసి ఉంటుంది వేర్వేరు మానవ జాతుల చర్మాలు వంటి రంగులు వేర్వేరుగా వున్నాయి ఉదా నల్లని కనుపాపలు ఎండవేడిమిని తగ్గిస్తాయి నీలి కనుపాపలు చలిని తట్టుకుంటాయి వన మానవుని మాదిరిగా

శరీరమంతా రోమాలతో నిండినందువల్ల అతను చలిని భరించటం కష్టం అయింది జంతుచర్మాలు దుస్తులుగా పనికివచ్చినాయి ఈ విషయాన్ని తెలుసుకున్న తరువాత అతను ఈ ఇబ్బంది నుంచి బైటపడ్డాడు అడవిలో పుట్టే అగ్ని (దావాగ్ని) చలికి మందు అని గ్రహించాడు కాని ఇంకా అతను నిప్పును తయారు చేయలేదు రెండు కర్రపుల్లలు (అరణి)తో నిప్పును తయారు చేయటం ఒక మహత్తర సృష్టి. నిప్పు అతనికి సాక్షాత్తు అగ్ని దేవుడుగా కన్పడింది అయితే ఆ నిప్పును సురక్షితంగా కాపాడుకొనే ఉపాయం అతనికి చాలాకాలానికి గాని తెలియలేదు నేటికి దాదాపు 4000 సంవత్సరాల క్రితం వేద ఋషులు ఆనందాతిరేకంతో అగ్నిదేవుని సాక్షాత్కారం కొరకు ప్రార్ధనలు చేశారు నిప్పును కాపాడుకోటానికి యజ్ఞగుండం ఏర్పరచారు అది ఎప్పుడూ మండుతూనే ఉంటుంది

## సమాజము

మానవుడు సాంఘిక పశువు ఆదిలోనే కాదు మానవుడైన తర్వాత కూడాను పరిణామ క్రమంలో మానవునికి అతి దగ్గరగా ఉన్న వారు వనమానవులు వానరులు కొండముచ్చులు ఇవన్నీ గుంపులుగా వుంటాయి ఇతర మృగాలతోను ప్రకృతితోను పోరాటానికి వారి సమూహం సహాయపడింది అందుచేత ఆ సమూహమే తర్వాత సమాజమైంది వ్యక్తి చేసిన ప్రయత్నం వ్యక్తిగతం మాత్రమే కాదు అతడు సమాజంలో భాగంగా చేసిన ప్రయత్నమది సమాజం ఎలా ఏర్పడిందో ఇంతకుముందు చెప్పుకొన్నాం ప్రముఖ భాషావేత్త బుడ్విన్ నోరే మాటల్లో ఒక సమ్మిళిత లక్ష్యం కొరకు ఆ మహావంశ వృక్షాలు చేసిన శ్రమ సాంఘిక శ్రమే తత్ఫలితంగా భాష, ఆలోచనలు పుట్టాయి భాషలను గురించి చేసిన పరిశోధనల ప్రకారం భాషలో మొదటిగా వాడబడిన పదాలు పనుల చేతకు సంబంధించినవే (క్రియాపదాలు) దీనిని ఎక్కువమంది అనుకరించినట్లు తెలుస్తుంది తర్వాత ఈ క్రియా వాచకశబ్దాల నుండి నామవాచక శబ్దాలు పుట్టాయి ఉదా వతలి (పడుట), అది క్రియాపదం దాని నుండి 'పత్రం నామవాచకం పుట్టింది

మానవుడు ఎప్పుడు సమాజాన్నుండి వేరుపడి వుండడు అలా ఉండి వుంటే భాష పుట్టేది కాదు ఆలోచనలు కూడా పుట్టేవి కావు మానవుని ప్రతి పని సమాజ ప్రభావం కనిపిస్తుంది ఉగ్గుపాలతోనే సమాజ నియమాలను గురించిన ఆకళింపు మానవునికి వస్తుంది అందుకని సంఘ నియమాలు అతనికి బంధనాలు గావు వాటిని ఎవరు ఉల్లంఘించినా సమాజం ఊరుకోదు ఇలా మానవుడు సంఘం ద్వారా వికాసాన్ని పొందాడు కుటుంబం ద్వారా సంత ద్వారా ఆటపాటల ద్వారా పనుల ద్వారా

చివరకు విద్యాలయాల ద్వారా కూడా మానవుడు నేర్చుకొన్నాడు వీటన్నిటికీ భాష తోడ్పడింది

సమాజం ఒక ఇనుపగోడల మధ్య బంధించబడి ఒకే మూనలో వుంచబడుతుందని మార్పు చెందదని అనుకోరాదు సమాజం నిరంతరం మారుతుంది ఈ మార్పు ఎప్పుడూ ప్రగతి వైపుకే వుంటుంది అప్పుడప్పుడు విప్లవాల ద్వారా తుపాను కెరటాలలాగా జలపాతం మాదిరి ఆ మార్పు వస్తుంది సమాజ వ్యవస్థ పనిముట్లు వ్యక్తుల ఆలోచనలు మొత్తంగా మార్పుకు గురి అవుతాయి

ఆదిమ మానవులు తమలో తాము తరుచు పోట్లాడుకొనేవారు అయితే ఇలా పోట్లాడుకొంటే శత్రువులను ఎదిరించలేమని త్వరలోనే తెలుసుకొన్నారు ప్రకృతి అడవి మృగాలు ఈ పాఠాన్ని నేర్పినాయి కలిసి వుంటే కలదు సుఖం

పశువులు కూడా తమకు అనుకూలం లేనప్పుడు ప్రకృతి శక్తులను ఎదురిస్తాయి అవి కూడా ప్రకృతిలోనే జీవితం గడుపుతాయి తమకున్న ఇబ్బందుల నుంచి తప్పించుకోడానికి జంతువులు మానవుడు లాగే తప్పించుకో చూస్తాయి అయితే అంతటితో తృప్తిపడదు అలాంటి ఇబ్బంది వస్తే ఎలా తప్పించుకోవాలో ఆలోచన చేస్తాడు అందుకు ప్రయత్నిస్తాడు పశువు నిప్పును చూచి పారిపోతుంది మానవుడు కూడా అదే పని చేస్తాడు అయితే ఆ నిప్పు తనకు ఎలా సహాయ పడుతుందో యోచన చేసి తనకు అది కాపలాదారుగా ఎలా ఉపయోగపడుతుందో ఆలోచిస్తాడు నిప్పు వచ్చిన తరువాత క్రూర మృగాల నుండి తనను చాలా తేలికగా కాపాడుకోగల్గాడు చలి భయాన్ని నిప్పు పోగొట్టింది వేటాడిన జంతువును నిప్పుతోకాల్చి తనకు అనువైన ఆహారంగా చేసుకొన్నాడు కాలక్రమేణా నిప్పును వంటకు కూడా ఉపయోగించాడు చెట్లను నరకడం తగ్గించాడు

## మానవుని ఆధిక్యత (పశువుకంటే)

జంతువులు కూడా అనుకరించగలవని పెంపుడు జంతువుల సందర్భంలో చెప్పాం అయితే అవి వర్తమానాన్ని గురించి మాత్రమే ఆలోచించగలవు మానవుడు అలాకాకుండా ప్రారంభం నుంచి భవిష్యత్తును గురించి కూడా ఆలోచిస్తూనే ఉంటాడు అతడు వర్తమానంలో వచ్చే లాభంకన్నా భావిసుఖానికే ప్రయత్నిస్తాడు సాంఘిక నియమాలన్నీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేసినవే అప్పుడప్పుడు ఆ నియమాలు ఉపయోగపడవు భవిష్యత్తులో తాను తన సంబంధీకులు తన సమాజం జీవించటానికి

కొత్త పనిముట్లు ఆయుధాలు కనుక్కోబడతాయి అందువల్ల మానవుడు కేవలం ఆలోచించే ప్రాణి మాత్రమే కాదు అతను సాయుధ ప్రాణి కూడా

## మానవుని గొప్పతనం

మానవ మేధస్సు చాలా అద్భుతంగా ఉపయోగపడింది అతని నిర్ణయ శక్తి (సెరిబ్రం) బాగా అభివృద్ధి చెందింది అతని మెదడు ఆహారాన్ని గురించి శీతోష్ణస్థితిని గురించి భవిష్యత్తును గురించి ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుంది దాని నిర్మాణం అటువంటిది అందుకనే అతనిలో ఔత్సుకత వుంది భయమూ ఉంది అలా అతని మెదడు అభివృద్ధి చెందటానికి అతని ఇతర శరీరావయవాలు కూడా సహకరించాయి జంతువు మాదిరిగా అతని కాళ్లు అతని శరీరాన్ని పూర్తిగా మోస్తున్నాయి చేతులకు పూర్తి స్వేచ్ఛ కల్గింది ఇలా స్వేచ్ఛను పొందిన చేతులు మెదడు కలిసి అతనిని మానవునిగా చేశాయి మేధస్సు ఆలోచనకు భాష నేర్చుకోటానికి పని పాటవాన్ని పెంచటానికి సమాజము అతనిలో తోడ్పడ్డాయి అందువల్ల మానవుడు నేడు ఇంత పెరిగాడు అతడు ప్రకృతికి భిన్నం కాదు అతను ప్రకృతిలో ఒక భాగం అతను ప్రకృతికి మైనారిటీ వెళ్ళిన బిడ్డ దేనిని గుడ్డిగా వున్న దానిని ఉన్నట్లుగా స్వీకరించడు

## మానవ మేధస్సు చేసే అద్భుతాలు

ఆదిమ మానవుని నుంచి లేక 3 లక్షల సంవత్సరాలకు ముందున్న హైబలవర్గీలయ మానవుని మొదలుకొని కొన్ని వేల సంవత్సరాలకు పూర్వం నవ మానవ జాతి వరకు చకుముకితోను గట్టిరాళ్ళతోను వారు తయారు చేసిన ఆయుధాలను పరిశీలిస్తే మానవుడు ఒక దశ నుండి మరో దశకు చేరటానికి చాలాకాలం పట్టి వుండాలి మానవ మేధస్సు ఎప్పుడు ఖాళీగా వుండదు అతను ఎన్నో వస్తువులను కనుక్కొని వుండవచ్చు. నేటితో పోలిస్తే అవి అంతంతమాత్రానివే కావచ్చు. కాని ఆ దశలో అవి చాలా గొప్పవే వారు కనుగొన్నవి అన్ని ఈనాడు మనకు లభించటం లేదు విశ్వకీరూప్ రేఖా పుస్తకంలో కొత్త రాతియుగం పూర్వం నుంచి వారు కనుగొన్నవాటిని గురించి విపులంగా వ్రాశారు 'రాయి కొయ్య ఎముకల ఆయుధాలు కుట్టుపని అల్లిక చేపల వేటకు వలను తయారు చేసుకోవడం బట్టల నేత వాళ్లకు తెలుసు నివాసమేర్పరుచుకోవడం నిప్పును తయారు చేసుకోవడం వాళ్లకు తెలుసు అయితే ఆనాడు వారిది నత్తనడక 18 శతాబ్దంలో ఆవిరి యంత్రం ఆలోచన వచ్చింది ఇప్పుడది విమానానికి కూడా ఉపయోగపడుతూ ఉంది అంటే క్రియారూపం ధరించి

19వ శతాబ్దంలో 18వ శతాబ్దం చివరలో విద్యుచ్ఛక్తిని కనుగొన్నారు దాని ఉపయోగం ఇప్పుడు బాగా పెరిగింది ఎక్సరే విమానము టాకీ సినిమాలు వీటిని మనం వాడడం మొదలెట్టి 30 సంవత్సరాలయింది

## సమాజము

సమాజాన్ని గురించి ఒక పరిభాష "పనుల ద్వారా ఒక వ్యక్తి రెండో వ్యక్తిని ప్రభావితం చేసే వ్యవస్థ సమాజం" సమాజంలోని ప్రతి వ్యక్తిని ప్రభావితం చేసే ముఖ్యమైన పనులకన్నీ సమాజం ద్వారానే జరుగుతాయి అది వ్యక్తుల పరస్పర సంబంధంపై ఆధారపడి ఉంటుంది మానవులు కలిసి సంఘటితంగా వుండక తప్పదని ప్రకృతి నేర్పింది అలా లేకపోతే అతడు మానవునిగా మనలేడు వస్తూత్పత్తి ద్వారా కలయిక ద్వారా ఆ వ్యవస్థ ఏర్పడింది వ్యక్తులతో కూడినదే సమాజం అందువల్ల ఒక వ్యక్తి మరో వ్యక్తి ద్వారా ప్రభావితం అవుతూ ఉంటాడు నేటి స్థితిని చూస్తే ఇది స్పష్టమవుతుంది ఒక వ్యక్తి మార్కెట్టుకు వెళతాడు ఒక సరుకు కొంటాడు సరుకు తక్కువగా ఉండి కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నప్పుడు దాని ధర పెరుగుతుంది దీనిని పెళ్ళిళ్ల సీజన్‌లో కూడా చూస్తాం ప్రవాహంలో నీటి బిందువుల మాదిరి సమాజంలో వ్యక్తులు మిళితమై వుంటారు ఇది మొత్తంలోను గుణంలోను ఉంటుంది వ్యక్తుల కూటమి సమాజం కూటమికంటే సమాజభావం గొప్పది సమాజం వ్యక్తికాని వ్యక్తిగాదు × వ్యక్తి శక్తి 3 3 6 కాని 3 × 3 = 9 భాష, రాజకీయము సైన్సు కళలు తత్త్వశాస్త్రము నాగరికత ఇవన్నీ సాంఘిక జీవితం నుంచి పుట్టినవే

## 2వ అధ్యాయము

# ఆటవిక మానవ సమాజము

ఫెడరిక్ ఏంగెల్సు మానవ సమాజాన్ని మూడు భాగాలుగా విభజించారు 1 ఆటవిక సమాజము 2 అనాగరిక సమాజము 3 నాగరిక సమాజము మానవ జాతి చరిత్రలో ఎక్కువ భాగం ఆటవిక మానవ సమాజ చరిత్రే ఆటవిక జాతి పాతరాతి యుగంలో కొత్తరాతియుగంలోను గడిసింది ప్రకృతిలో వచ్చిన మార్పుల వల్ల భూమిపై నాల్గు హిమయుగాలు ఒకదాని తరువాత ఒకటి వచ్చింది నాలుగో హిమయుగం నుండి అనగా 10 వేల సంవత్సరాల నుండి సపియన్ మానవజాతి ఉన్నట్లు తెలుస్తూంది ఆ జాతి జీవితం ఎక్కువ భాగం ఆటవిక దశలోనే గడిచింది మోటు ఆయుధాలతో వేటాడి సంపాదించిన పచ్చిమాంసమును తాజా పళ్ళను ఎండిన పండ్లను తిని వారు జీవించారు

## ఆదిమ కమ్యూనిజం

ఆటవిక మానవ జాతులకు రకరకాల ఆయుధాలు లేవు వాళ్లకు లభ్యమయిన ఆహారం నిల్వ ఉండేదికాదు వాళ్ల జీవితం దోసిటిలో తిండి చెట్టుక్రింద పడక జన సమూహం శ్రమపడి సంపాదించి కలసి అనుభవించేసారు అప్పుదు అంతరాలు లేవు మతం లేదు వ్యక్తికి ప్రత్యేక భావం లేదు ఉన్నదంతా సమూహభావం ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో ఆస్తి వ్యక్తిది కాదు అదే సమాజానిది

## మాతృస్వామిక సమాజము

వివాహాలు ఈ ఆటవిక సమాజ దశలో మాత్రుస్వామికం అతి ముఖ్యమైనది శేషణము మానవ జాతిని మినహాయిస్తే కోతులల్లోను కొండముచ్చులలోను వనమానవుల్లోను ఆ సమూహాలకు నాయకుడు "మగ" కాని ఆటవిక మానవుల్లో ఆ సమూహాలకు నాయకురాలు స్త్రీ స్త్రీ నాయకత్వం కుటుంబ వ్యవస్థను బట్టి గుర్తింపు వచ్చి అదే నాయకత్వంగా మారింది పెళ్ళిళ్ళు లేని సమాజంలో కుటుంబ వ్యవస్థకు మూలం స్త్రీ ఆనాటి సంఘజీవితానికి రెండు ఆధారాలు ఉండాలి 1 పళ్లను ఏరుకొని

జీవించడం 2 చేపలను పట్టి జంతువులను వేటాడి జీవించడం ఈ రెండు దశలలోను తల్లిదే నాయకత్వం

## వివాహాలు

అప్పుడు పెళ్ళిళ్లను చేసుకోవడం అనేదిలేదు కుటుంబంలోని స్త్రీలు ఏ పురుషుని వల్లనయినా గర్భవతి కావచ్చు. దీని వల్ల నాయకురాలికి కోపం వచ్చిన సంఘటనలు వున్నాయి కాని అప్పుడు క్రొత్త తల్లి తన సంతానంలో చీలిపోయి వేరుగా ఉండేది ఏంగెల్సు వాటిని గుంపు పెళ్లిళ్లు అన్నాడు ఆ పెళ్ళిళ్లకు వ్యక్తి ప్రాముఖ్యత లేదు గుంపు పెంపుదలకే అలా జరిగింది కుటుంబ వ్యవస్థలో వివాహ పద్ధతిలో మార్పు వచ్చింది ఒకే కుటుంబంలోని స్త్రీ పురుషుల మధ్య వివాహం నిషేధించడం వల్ల ఒక కుటుంబంలోని స్త్రీలు మరో కుటుంబంలోని పురుషులకు భార్యలయ్యారు

ఆహార సంపాదనలో మార్పు వచ్చింది పండ్లను పోగుచేసే దశలోగాని వేటాడే దశలోగాని స్త్రీ పురుషుల మధ్య తేడా లేదు అందరు దానిలో పాల్గొనేవారు ప్రతి విభజన లేదు అందరకు ఆమె తల్లి అని తెలుసు సంతానమునకు తల్లి తెలుసుగాని తండ్రి ఎవ్వరో తెలీదు అందువల్ల తల్లికి గుర్తింపు వచ్చింది తద్వారా నాయకత్వం వచ్చింది మాత్రుస్వామిక ఛాయలు గల చారిత్రక యుగం ప్రపంచమంతా ఉన్నట్టు కనపడుతూంది 1 ఇరాన్‌లో మాతృవివాహాలు 2 భారతీయులలోను ఈజిప్టులోను అమెరికాలోను ఇతర జాతులలోను తోబుట్టువులతో వివాహం జరిగింది ఇప్పటికీ మేనరికాలు రక్తసంబంధాన్ని తెలియపరుస్తున్నాయి

## ఆయుధాలు ఉత్పత్తి సాధనాలు

మాతృస్వామిక సమాజంలో రాతితోను కొయ్యతోను ఎముకలతోను చేసిన మోటు ఆయుధాలు ఉండేవి తోళ్ళను కప్పుకొని చలిబాధను తప్పించుకున్నారు మానవులకు ఆహారం స్విట్జర్లాండులో 40% ఎలుగుబంట్లు మెురాకాలో 40% మహాగజాలు డెన్మార్క్‌లో 40% నత్తలు పీతలు చేపలు

## ఆస్తి

ఆనాటి ఆస్తిని గురించి ఏంగెల్స్ ఇలా వ్రాశారు మానవ సమాజంలో సాంఘిక సంపత్తి (ఆస్తి) పెరిగింది మొదట పొరుగువారితో వస్తుమారకం జరిగింది (తరువాత అది సరుకు అయింది సరుకు పరుల వినియోగానికే ఉత్పత్తి అవుతుంది తమకు కాదు). ఇప్పుడు ఉత్పత్తి సాంఘిక ఆస్తిగా కాక కుటుంబ ఆస్తిగా మారింది ఈ మార్పు తరువాత తరువాత వారిలో తేడాలకు దారి తీసింది

# 3వ అధ్యాయము

# అనాగరిక మానవ సమాజము

ఆదిమ కమ్యూనిస్టు సమాజము దశ తరువాత అనాగరిక సమాజము వచ్చింది ఈ సమాజ ప్రారంభములో మాతృస్వామికం ఏర్పడింది తరువాత గణ వ్యవస్థ ఏర్పడింది మాతృస్వామికం అంతరించి పితృస్వామికం వచ్చింది సమాజంలో స్త్రీ తన స్థానాన్ని పూర్తిగా కోల్పోయింది వర్గాలు లేని సమాజంలో స్త్రీ పురుష వర్గాలు ఏర్పడినాయి గణ వ్యవస్థ గణం అంటే ఏమిటి? ప్రాచీన హిందీ భాషలో గణమంటే మనిషి లేక మానవ సమూహము కాని ఏంజిల్స్ ఒక మానవ సమూహానికి గణశబ్దం వాడారు బహుశా గణ శబ్దం నుంచి జనము జానపదాలు పుట్టినాయి ఫక్నున్ ఒక గణము వాళ్ళ నివాసం ఫక్తూనిస్తాన్ ఉత్తరప్రదేశ్‌లోను బీహార్‌లోను మధ్యప్రదేశ్‌లోను రాజస్తాన్‌లోను గణాలున్న ప్రదేశాలకు గణములున్న పేర్లతో జనపదాలు వెలసినాయి శాక్యులు మల్లులు మద్రులు వీరంతా ఆయా గణాలకు చెందినవారే ఒక తల్లి బిడ్డలను తెలియపరచేది గోత్రం గణము ఒకే మానవ సముదాయానికి పేరు గణ వ్యవస్థలో పితృస్వామికం వచ్చింది (వివరములకు మోర్గాన్ వ్రాసిన పురాతన సమాజం చదవండి) గణ వ్యవస్థలో మాతృస్వామిక దశలో ఉన్న ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థే ఉన్నది అప్పుడు జన సంఖ్య తక్కువ గణ నివాసం జనపదం గణ వ్యవస్థలో జన పదానికి చుట్టూ వున్న ప్రదేశం అంతా వారిదే వేటకు తాము దానిని ఉపయోగించేవారు రెండు జనపదాలకు మధ్య సరిహద్దు గుర్తుగా కొంత అడవి భాగం ఉండేది గణ వ్యవస్థలో స్త్రీ పురుషుల పనుల విభజన జరిగింది మగవాళ్లు వేటకు చేపలు పట్టటానికి ఆయుధాలను సమకూర్చుకోటానికి ఆత్మ రక్షణకు పరులతో యుద్ధానికి వెళ్లేవారు స్త్రీ ఇంటిలో వంటను నేతపని కుట్టుపని చూసుకునేది పురుషులకు తనపనిలో ఆదిపత్యం ఉండేది స్త్రీకి తన పనులలో ఆదిపత్యం ఉండేది ఇంటి యజమానురాలు స్త్రీ ఆయుధాలకు యజమాని పురుషుడు మోర్గాన్ ఇచ్చిన వివరాలను బట్టి అమెరికాలో

రెడ్ ఇండియన్‌లు 700 వందల మంది ఒకే పెద్ద నివాసంలో ఉండేవారు ఆ ఇల్లు చుట్టూ ఉన్న తోట నావ ఇవన్నీ సంఘ ఆస్తులే

## వివాహాలు

గణ వ్యవస్థ ప్రారంభములో ఎక్కువ కాలము తల్లిదే ఆధిక్యత ఎక్కువ ఆస్తి సంఘానిదే కుటుంబ ఆస్తికి వారసులు కొడుకులు లేక కూతుర్లు బయట నుంచి ప్రమాదం సంభవించినపుడు పాత ఆధారాలు తుడుచుకుపోతాయి కేరళలో 4వ శతాబ్దం మొదటిపాదం వరకు ఆస్తి హక్కు కొడుకులకు కాక కూతుళ్లకే వుండేది బ్రాహ్మణేతర నాయకుడు టి యం నాయర్ ఈ చట్టాన్ని మార్పించాడు మారిన చట్టం వల్ల కొడుకులు కూడా తండ్రి ఆస్తిలో భాగస్వాములయ్యారు కేరళలో నంబూద్రిపాద్ కుటుంబాలలో చదువు ఎక్కువ వాళ్లంతా జమీందారులు జాగీర్దారులు ఆస్తిహక్కు పెద్ద కుమారునిదే మిగిలిన మగసంతానం జేష్టకుమారుని ఆశ్రయించి బ్రతుకుతారు ఇల్లరికానికి వెళతారు నాయర్లలో ఆడపిల్లలకే ఆస్తిహక్కు మొదటి నుంచి వుండేది ఈ హక్కును శాశ్వతంగా ఉండేట్టు చేసింది బ్రాహ్మణులే నంబూద్రిపాద్ కుటుంబాలలో పెద్దవాడు బ్రాహ్మణ కన్యనే వివాహము చేసుకోవాలి ఆయన తమ్ముళ్లు నాయర్ కన్యలను వివాహము చేసుకోవచ్చు. నాయర్ కన్యలను వివాహము చేసుకొన్న నంబూద్రిపాద్ భార్యకుగాని సంతానానికిగాని భరణము ఇవ్వవలసిన అవసరము లేదు అందుకు కారణము నాయర్ కన్యకు తండ్రి ఆస్తి సంక్రమిస్తుంది కాబట్టి అలా నాయర్ కన్యలను వివాహము చేసుకొన్న నంబూద్రిపాద్ ఆమె చేసిన వంటను గాని ఆమె చేతి మంచినీళ్లనుగాని ముట్టుకోకూడదు ఈ ఏర్పాటు తమ వర్గస్వార్థం కోసం చేసినదేగాని స్త్రీకి ఏదో అధికారం కట్టబెట్టడం కాదు బ్రాహ్మణ కన్యకు ఎంతో మంది కన్యలుగానె ఉండిపోవలసి వచ్చింది ఈ సమస్య పరిష్కారం కాలేదు

కేరళ రాజ వంశములో రాజు భార్యరాణీగా వుండదు పుత్రుడు యువరాజుగా ఉండడు రాణిగా ఉండేది ఆయన తోబుట్టువు యువ రాజుగా ఆయన పెద్ద మేనల్లుడు వుంటాడు రాజుగారి ఎక్కువ మంది పుత్రికలకు బ్రాహ్మణ యువకులే భర్తలు

గణ సమాజంలో వివాహ వ్యవస్థలో మార్పు వచ్చింది ఒక గణంలోని వారు వివాహం తమలో తాము చేసుకోగూడదు ఈ గణ వ్యవస్థలో ఉన్న వివాహాలను పెయిరింగు అనగా జంట వివాహమని పేర్కొన్నారు ఇది ఒక విధంగా ఏకపత్నీ

వివాహము అనవచ్చు అంటే ఒక స్త్రీకి ఒక పురుషుడు ఇందుకు భిన్నముగాను మినహాయింపులలోను ఈ వ్యవస్థ ఉన్నట్టుగా మహాభారతంలోని స్వేతకేతుని కథ తార్కాణం స్వేతకేతుని తల్లిని తన వద్దకు పంపమని ఒక ఋషి అడిగినపుడు స్వేతకేతుడు అందుకు అంగీకరించలేదు స్వేతకేతుని తండ్రి ఇదినేటి ఆచారమే అన్నాడు అప్పుడు స్వేతకేతుడు ఈ ఆచారాన్ని తొలగించటానికి ప్రతిజ్ఞ చేసి తాను ఋషిగా మారి శాశ్వత వివాహపద్ధతిని ఏర్పాటు చేశాడు

## ఆయుధాలు పనిముట్లు

గణ యుగంలోని మానవుడు రాతి ఆయుధాలను మరికొంత మార్చాడు రాతిని బద్దలు కొట్టి పదును పెట్టటానికి బదులు అంతకన్న గట్టిగా ఉన్న రాళ్లను అరగదీసి ఆయుధాలను తయారు చేసుకొన్నాడు వాటిలో విసిరివేసి వేటకు ఉపయోగపడే ఆయుధాలు ఉన్నవి ఇంకా కర్రను దూర్చి ఉపయోగించే రాతి గొడ్డలి కూడా ఉంది ఇవి చౌకగా ఉండటం వల్లను ఉపయోగకరంగా ఉండటం వల్లను తామ్రయుగంలోను ఇత్తడి యుగంలోను చివరకు ఇనుప యుగంలోను మానవుడు వాడుతూనే వచ్చాడు ఇంగ్లాండులో క్రీ శ 1766 సంవత్సరంలో హేస్టింగు యుద్ధంలో ఆ రాతి గొడ్డళ్ళను ఉపయోగించారు

అన్ని జాతులు ధనుర్బాణాలను కనుక్కోలేదు కొన్ని జాతులు ఇంతకు ముందే కనుకొన్నాయి కాని ఇండో యూరోపియనులు తర్వాత ఎప్పుడోగాని ధనుర్బాణాలను కనుగొనలేదు హిందువులు ఇరానియనులు పశ్చిమ యూరోపియనులు రోమన్ గ్రీకు భాషల్లో వ్యవసాయానికి సంబంధించిన పదాలు యనటి నేహి (బియ్యం) వున్నవి అంటే రెండు జాతులు విడిపోయినప్పుడు వారు వ్యవసాయ దశను చేరుకొన్నాయి దీన్ని బట్టి మానవ వికాసము అన్ని చోట్ల ఒకే మాదిరిగా ఉండదనేది స్పష్టము ఇతర పనిముట్లలో తవ్వకానికి కోయడానికి పనికి వచ్చేవి ఉన్నాయి అవి ఎముకలతోను రాతితోను కొయ్యతోను చేయబడ్డవే అప్పటికి నేతకు కుట్టుపనికి వుపయోగించే పనిముట్లు వాడకంలో ఉన్నాయి

## ఆస్తి

చేపలు వేట మాంసము చరాస్తి క్రిందకు వస్తాయి తోళ్లు కొమ్ములు ఎముకలు ఎండిన పళ్ళు ఇవి చిరాస్తి గణం చెప్పుకునే ఆస్తి ఈ స్థిరాస్తే ధనస్సు బాణము

కనుక్కున్న తరువాత మానవునికి అపారమయిన శక్తిని అదే ఇచ్చింది అవి ఆత్మరక్షణకు కూడా ప్రధానమయినవి వేట సులభమయింది బాణమును పదునయిన రాయి గాని ఎముకనుగాని ఉపయోగించేవారు

వేట సంఘ జీవనానికి ఆధారం అయినా ప్రతిరోజు వేట జంతువు దొరక్కపోవచ్చు పళ్లుకూడా సంవత్సరము పొడుగునా దొరకవు మానవుల సంఖ్య పెరిగిన కొలది తిండి సంపాదించాలనే ఆలోచన వారికి వచ్చింది అడవి జంతువులలో గడ్డి మీదనే ఆధారపడేవి గడ్డి కొరకు వలస వెళ్లేవి అందుకని మానవుడు తానున్న చోట గడ్డిని పెంచడం నేర్చుకోవలసి వచ్చింది అడవి మృగాలు తాము కన్న తమ బిడ్డలను తాము కన్న చోటు వద్దనే వదలి ఆహారమునకు వెళ్లేవి అలా జరుగుతున్నప్పుడు మానవులు గుర్రపిల్లలను ఆవు దూడలను మేక గొర్రె పిల్లలను వినోదము కొరకు తెచ్చి పెంచేవారు ఇలా పెంచిన ఈ జంతువులు తమకు జీవనాధారమునకు ఉపయోగపడతాయని తెలిసికోగలిగారు పెంచబడిన ఆవులు సంఘ ఆస్తిగా గుర్తించబడినవి ఆనాడు వ్యక్తి వ్యక్తి భావనతోను నేడు సంఘ భావనతోను ఉండిపోయాడు ఈనాడు వ్యక్తి వ్యక్తిభావనతో ఉంటున్నాడు ఇతనికె సంఘభావనా లేనే లేదు

## చేతి పనులు- వ్యవసాయం

నివాసం పచ్చికబయులు వేట ప్రదేశాలు పశువులు ఇవన్నీ ఆనాటి సంఘసంపత్తి మానవుడు పచ్చి మాంసాన్ని తిని బ్రతికాడు గణ వ్యవస్థ వచ్చిన తరువాత నిప్పును కనిపెట్టిన తరువాత మాంసాన్ని కాల్చుకొని తినడం మానవుడు నేర్చుకున్నాడు అప్పటికింకా మాంసాన్ని వండుకుని తినటానికి పాత్రలు లేవు వేటవల్ల ఏమి దొరకనప్పుడు పెంచిన పశువులను తినడం వాటి తోలును శరీరాన్ని కప్పుకోటానికి ఉపయోగించడం తెల్సుకొన్నాడు పశువులను పూర్తిగా ఉపయోగించడం వారికింకా తెలియదు

వారి చేతి పనుల్లో పెద్ద మార్పు రాలేదు వేట మాత్రమే కాదు ఇప్పుడు కొన్ని చేతిపనులు కూడా అలవర్చుకొన్నారు వాళ్ళ దుస్తుల్లో కాస్త నైపుణ్యం వచ్చింది

శ్రీమేగ్నసు మానవుని చిత్రకళను గురించి మనకు తెలుసు ప్రపంచములో ఆనాటి చిత్రాలలో ఎక్కడా కూడా దేవుడు దెయ్యం కన్పడదు అవి పూర్తిగా వినోదం

కొరకు గీసినవే చేతి పనుల్లో గుడ్డలు చెప్పులు దుప్పట్లు తయారీ ఇంకా వాళ్లకు తెలియదు ప్రతి వస్తువు వారి నివాసాల్లోనే తయారయ్యేది క్రమేణా నాణ్యత పెరిగింది అవసరానికి మించిన వస్తువులను వస్తువు మార్పిడికి ఉపయోగించేవారు ఈ విధంగా చలామణి పెరిగింది

## వ్యవస్థ నిర్మాణం

### అనాగరిక మానవ సమాజ వ్యవస్థ స్వరూపము

గణము అనగా ఒకే రక్తసంబంధీకుల సమాఖ్య గణ సభ్యులకు స్థిర నివాసం లేదు కాని వాళ్లు వేటాడే అరణ్యాలు కొండలు వారివే వారిలో వారికి వచ్చే తగాదాలను గణ పంచాయితీలు పరిష్కరించేవి వాళ్ళ ఆధీనంలో ఉన్న స్థలాన్ని కాపాడుకోటానికి వారు అవుసరం కోసం ఇతర స్థలాలను ఆక్రమణకు యుద్ధం చేయటానికి వారు ఉపయోగించినవి రాళ్ళు బాణాలు వారి గణాన్ని రక్షించుకోడానికి పోషించుకోడానికి ఆర్థికపరమైన ఆలోచనలు కూడా వారు చేసారు చలికాలంలో దుస్తులు వంట చెరుకు ఆహారము నిల్వకు ప్రయత్నం ముందే జరిగేది వానాకాలంలో వర్షాన్నుంచి వరదల నుంచి తుఫానుల నుంచి వేసవిలో ఎండ వడగాల్పుల నుంచి రక్షణ ఆహార పానీయముల ఏర్పాటు గణ సమాఖ్య ఓనగూర్చేది ఇప్పటి లాగా పోలీసు జైళ్లు చట్టాలు లేకుండానే ఆ గణ వ్యవస్థ కట్టు దిట్టంగా విలసిల్లింది గణ వ్యవస్థను గురించి ఏంగెల్సు ఒక మానవ తత్వవేత్త చెప్పిన మాటలను వుల్లేఖించాడు "ఆ గణ వ్యవస్థలో రాజు లేడు పోలీసు లేడు మేజిస్ట్రేటు లేడు కోర్టులు లేవు ఇవేవీ లేకపోయినా వారిలో వచ్చేతగాదాలను చాలా సులభంగా వారు పరిష్కరించుకోగలిగారు ఎవ్వరయినా గణ సభ్యులను చంపడం అనేది చాలా అరుదు నేటి చట్టబద్ధ పరిపాలనలో చట్టవిరుద్ధ చర్యలు ఎక్కువ ప్రజలకు పని తక్కువ అప్పటి గణ వ్యవస్థలో సభ్యులకు పని ఎక్కువ బాధ్యత ఎక్కువ ప్రతిదీ సంఘ సభ్యులకు ఉపయోగపడేదే భూమి మొత్తము గణానిది నివాసాలకు చుట్టు ఉన్న పెరడును ఆ సభ్యులకు కేటాయించేవారు ప్రతి సభ్యుడు సంఘ దృష్టితో పనిచేసేవాడు వారి గణ వ్యవస్థను ప్రకృతి ప్రసాదించిన కొత్త వ్యవస్థగా వారు భావించారు మానవుని తపన ఆలోచన పని మొత్తముగా ఆ వ్యవస్థకు సంబంధించి వుండేవి

## మతం

మెరుపు మబ్బు నిప్పు సూర్యుడు ప్రవహించే నది ప్రకృతి శక్తులను చూచి ఆదిమ మానవునకు చాలా భయం వేసింది మానవుడు శవాలను పాతిపెట్టేప్పుడు ఆ శవానికి ఎన్నో తతంగాలు చేసేవారు ఆనాడు మరణం పట్ల ప్రజలకు ఒక ప్రత్యేక భావం ఉండేది రాత్రిళ్లు ముఖ్యంగా చీకటి రాత్రిళ్లలో శత్రుభయం ఉండేది మతం ఉందనటానికి ఆధారాలు లేవు మత భావం అంటే శరణాగతి ఆ అజ్ఞాత ఊహాజనిత శత్రువులకు ప్రణమిల్లుట ఆ అజ్ఞాత శత్రువులంటే ఆనాటి మానవునకు భయం ఉండవచ్చు. కాని వారు వాటి ముందు చేతులు ముడుచుకొని కూర్చోలేదు ఆ జీవి తన బలంతో సంఘబలంతో శ్రమతో ఉపాయముతో తన శత్రువును లోబరుచుకొనుటకు యత్నించేవాడు ఈనాటి నాగరిక సమాజం మతాన్ని గురించి చేసే వ్యాఖ్యను ఆనాటి సమాజం చేయలేదు అయితే మతానికి ఆధారాలు భయం అజ్ఞానం మాత్రం ఉన్నాయి తరువాత సమాజ పరిణామక్రమములో స్వార్ధపరులైన తెలివిగల పురోహిత వర్గమేర్పడినట్లు తెలుస్తుంది వాళ్లకు ఈ మతం ఎంత అవసరం అయిందో కూడా మనం తెలుసుకోవాలి

గణ వ్యవస్థలో సంఘ నియమాలు చాలా సౌలభ్యంగా ఉన్నాయి వ్యక్తిగత ఆస్తి అంటూ లేదు సంఘజీవిత ప్రభావం ప్రతి వ్యక్తి మీద వుగ్గుపాల నుంచి పడింది అందుకని సంఘ విరుద్ధ భావం చర్యలు ఏ వ్యక్తి గురికాలేదు ఈ నాగరిక సమాజంలో నాగరికములనుకొనే వారు తమ స్వార్ధానికి ఎక్కువగా అబద్ధం ఆడుతున్నారు ఆచారాల వ్యవస్థలోని సభ్యులకు మార్గదర్శకంగా ఉంది అది సంఘ ఆర్థిక దృష్టిని కాదని ఒక వ్యక్తి లాభాన్ని స్వార్ధదృష్టితో చూచినపుడు అది సమాజానికి అపకారం అవుతుంది అంటే నియమాలు ఆచారాలు వ్యక్తి ఆస్తి రక్షణకు ఏర్పడినప్పుడు సంఘంలో ఆచారాలకు బదులు దురాచారాలు చోటు చేసుకుంటాయి

సంఘం ఒక దశనుండి మరో దశకు చేరుతున్నప్పుడు వస్తువులు అన్ని చోట్ల దొరికేవి గణ వ్యవస్థ మాతృస్వామిక దశ నుండి పితృస్వామిక దశకు చేరటం కూడా అందువల్లనే ఆ మార్పు వల్ల గణ వ్యవస్థకు పెద్ద దెబ్బ తగిలింది కాని వ్యక్తిగత ఆస్తి ఏర్పడిన తరువాతనే ఆ పాత వ్యవస్థ పూర్తిగా నశించింది రక్త సంబంధీకుల గణ సమాఖ్య ఇక లేదు ఆ స్థితిని గూర్చి ఏంగెల్స్ ఇలా వర్ణించారు సాంఘిక విప్లవాల మధ్య గణం పరిస్థితి ఎలాగుందో రండి చూద్దాము గణ స్థానంలో వచ్చిన కొత్త

సమాజ వ్యవస్థకు గణ వ్యవస్థ సాయం అవసరం లేకుండా పోయింది ఆ రక్తసంబంధీకుల సమాఖ్య ఏకాధిపత్యంగా నిలిచింది ఇప్పుడు కాలం మార్పులకు లోనయి సంఘం అనేక గణాలుగా విభజించబడింది వారి భూభాగంలోకి మరొక గణం వచ్చి కలసిపోయింది అంతవరకు యుద్ధాల్లో ఒక గణం రెండో గణాన్ని సర్వనాశనం చేసేది అప్పుడు వారు నరభక్షకులుగా ఉండి నరులను తిన్నారు ఎదుటివారిని బంధీలను చేయటం జరగలేదు తరువాత తరువాత బానిస విధానం పితృస్వామిక దశ వచ్చినప్పుడు శత్రువుని చంపుటకంటే శత్రువుని బంధీగా చేసినప్పుడు అధిక లాభం ఉంటుందని అలా చేసారు దీనితో రక్త సంబంధీక గణ వ్యవస్థ అంతరించింది

## పితృస్వామిక సమాజము

మొదటి నుంచి ఆహారం ఆయుధాలు సమకూర్చటం మగవాని పనిగా ఉండేది అందువల్ల ఆ వస్తువుల మీద పురుషులకు ఆధిపత్యం ఏర్పడింది పెంపుడు జంతువులు మానవునకు ఆహారానికి కొత్త సాధనాలుగా ఇప్పుడు ఉంటున్నాయి పశువులను పెంచడం వాటిని మేపడం పురుషుని పని అందుకని పశువులు పురుషునికి చెందినాయి పశువులు మారకంలో లభించిన సామానుగాని దాసులు (బానిసలు)గాని పురుషులే ఆహార సాధనాలతో ఉత్పత్తి చేసినవిగాని ఖర్చు చేయగా మిగిలిన వస్తువులుగాని పురుషుని ఆస్తి స్త్రీ పురుషునితో పాటు వాటిని కూడా అనుభవించేది కాని ఆమె పశువులకు యజమాని కాదు నేడు కూడా అదే స్థితి ఉంది ఆటవిక మానవుడు యోధుడు వేటగాడు అయినా అతడు తన ఆధిపత్యంలో ఉండేవాడు ఆటవిక మానవుని కంటె మృదు స్వభావము గలవాడు పశువుల కాపరి ఈ పశువుల కాపరి ఇప్పుడు పశువులకు యజమానినని తెలుసుకున్నాడు అతను క్రమేణ స్త్రీ ఆధిపత్యాన్ని తొలగించి తానే అధిపతి అయ్యాడు ఇప్పుడు స్త్రీ స్థానము పురుషునికంటె తక్కువ కాని ఆమె ఇందులకు ఫిర్యాదు చేయలేకపోయింది స్త్రీ పురుషుల మధ్య శ్రమ విభజన జరిగింది దానితోపాటు ఆస్తి విభజన కూడా జరిగింది వాడకం విషయములో కాదు సంపాదనలో స్థిర ఆస్తి వల్ల ఈ విభజన జరిగింది ఇప్పటి వరకూ స్త్రీ పురుషుల ఆధిపత్యాలు అలాగే ఉన్నాయి కాని పితృస్వామికంలో పూర్తిగా మార్పు వచ్చింది కుటుంబానికి బయట పూర్వమువలే లేదు మొదటి నుండీ స్త్రీకి ఇంటిలోపల పని బాధ్యత మాత్రమే ఉంది ఇప్పుడు స్త్రీకి పూర్వమున్నంత గౌరవము ప్రాధాన్యత లేదు ఇప్పుడు కూడా ఇంటి బాధ్యత ఆమెదేకాని ఆమెకు ఆ బాధ్యతే ప్రాముఖ్యత లేనిదిగా ఉండిపోయింది ఎందుకంటే స్త్రీ చేసే పని

పురుషుడు చేసే కొత్త పనిలో అనగా పశువులను పెంచడంలో వాటిని ఉపయోగించడంతో పోలిస్తే చాలా సామాన్యమయింది ఇంటి పని పరిమితంగా ఉంటుంది కాని పశువుల పెంపకం చాలా విస్తృతంగాను ఎక్కువ ఉపయోగకరంగాను ఉంటుంది ఈ భావం నాటి నుంచి నేటి వరకూ ఉంటూనే ఉంది ఏదైనా మాట వస్తే పురుషుడు స్త్రీని ఇలా ఎత్తిపొడుస్తాడు "నీకేముందిలే నీ కేమి పట్టిందిలే నీవు ఇంటిలో హాయిగా కూర్చుంటావ్ ఎంత కష్టపడితే ఈ తిండిని సంపాదిస్తున్నానో నీకేం తెలుస్తుంది" స్త్రీ చేసే శ్రమను పడే బాధల్ని చూస్తే స్త్రీకి ఇదేమి తక్కువ పని కాదు (అగ్రజాతుల స్త్రీలను వదిలేయండి) సమాజము కొరకు చేసే ఆహారం ఉత్పత్తి నుండి స్త్రీని వేరు చేసి పడివున్నంత కాలము ఆమెను నాలుగు గోడల మధ్య రాణిగా చేసి ఉంచినంత కాలమూ స్త్రీకి స్వాతంత్ర్యము లేదు సమాజంలో ఆమెకు సమానస్థానమనేది ఊహాజనితమే ఆమె ఎ ఆటంకం లేకుండా ఆహార ఉత్పత్తిలో పూర్తిగా పాల్గొన్నప్పుడు ఇంటి పని నామమాత్రంగా ఉన్నప్పుడు ఆమెకు స్వాతంత్ర్యము తప్పకుండా ఆనాడు లభిస్తుంది

పురుషుడు ఉత్పత్తిలో ముఖ్య పాత్ర వహించాడు కాబట్టి పురుషుని ఏకాధిపత్యమునకు కుటుంబములో అడ్డంకులు తొలగిపోయాయి స్త్రీకి ప్రాముఖ్యముగల మాతృస్వామిక వ్యవస్థ సమాప్తమైంది పురుషునకు ప్రాధాన్యత ఇచ్చే పితృస్వామిక వ్యవస్థ స్థిరపడింది ఈ పశుధనమే వాటిని పెంచే పురుషునికి ఆ సమాజంలో ప్రధానమైన వ్యక్తిని చేసింది అదే సమాజము ఆ వ్యక్తి అధికారాన్ని పెంచింది దానితోపాటు వ్యక్తిగత ఆస్తికి బాటవేసింది ఈ విధంగా పితృస్వామిక వ్యవస్థ స్థాపనతోపాటు ఆదిమ సామ్యవాద ప్రభావ అవశేషాలు అన్ని తుడుచుపెట్టుకుపోయాయి

## భిన్న దేశాల్లోని పితృస్వామికము

**భారతదేశము** ప్రపంచములో ప్రాచీన జాతుల చరిత్రకాలము పితృస్వామికమనే చెప్పాలి దీన్ని గురించిన సమాచారం మనకు చాలా తక్కువగా అందింది వైదిక ఆర్యులు పితృస్వామిక వ్యవస్థకంటె చాలా అభివృద్ధిని పొందినప్పటికీ ముఖ్యంగా గంగా మైదానములో క్రీస్తుకు పూర్వము దాదాపు 1500 సంవత్సరముల నాడు వేదాలు రచించబడినట్లు తెలుస్తుంది పితృస్వామిక దశ నాటి స్మృతులు ఇప్పటికి ఎన్నో నిలచి ఉన్నాయి అందుకనే వేద మంత్రాల్లో పితృలు చనిపోయిన వాళ్లు జీవించిన వాళ్లను గురించి ప్రసంగిస్తున్న భాష కనబడుతూంది మధ్య ఆసియాలో ఉన్న ఆర్యుల సంఘము

పితృస్వామికలో ఉండివుండవచ్చు పంజాబులో ఓడిపోయిన ఆర్యేతర జాతులతో సంబంధము ఏర్పడిన తరువాతనే బానిస వ్యవస్థకు దారి తీసింది కాని ఆర్యుల వ్యవస్థ పితృస్వామికమే

కుటుంబములో పితృస్వామికము జనపదంలో ప్రజాతంత్ర వ్యవస్థ నెలకొని ఉన్నాయి పంజాబ్‌లో ముఖ్యంగా ఆది నుండి అలెగ్జాండరు (క్రీస్తుకు పూర్వం 322) వచ్చే వరకు రాచరికానికి గౌరవం లేదు తర్వాత పితృస్వామికము రెండుగా చీలింది

## రాచరికము, ప్రజాతంత్రము

సప్తసింధూ (పంజాబ్)లో ఆర్యులు ఎక్కువగా ఉన్నారు అక్కడ గణతంత్ర వ్యవస్థ ఉంది భారతదేశంలో ఆర్యుల అతిపురాతన గ్రంధము ఋగ్వేదము అందులో పంజాబు నదులను గురించిన సమాచారం ఉంది కాని పంజాబును గురించి ఏమి చెప్పబడలేదు కాని గంగా మైదానములో ఆర్యులు చేరేటప్పటికి ఒకరిద్దరు రాజులు ప్రశంశ ఉంది కాని సింధు మైదానంలో రాజరిక వ్యవస్థ జయప్రదము కాలేదు అలెగ్జాండరు దండెత్తి వచ్చిన కాలంలో అంభీ పురుషోత్తముని గురించిన సమాచారం ఉంది పురుషోత్తముడు రాజో లేక గణనాయకులో మనము గట్టిగా చెప్పలేం శాక్యగణ నాయకుడు శుద్ధోధనున్ని కూడా రాజు అనేవారు భట్టియ ధన్యపాణి వంటి కొద్ది వ్యక్తుల్ని కూడా శాఖ్య రాజులన్నారు అయితే శాఖ్యల్లో ప్రజాతంత్ర ముంది రాజ్యతంత్రం లేదు ఈ విషయాన్ని సందేహించ వలసిన పనిలేదు వైశాలి గణమున్నది అక్కడ కూడా గణనాయకుని రాజు అనేవారు ఏది ఏమైనప్పటికీ అంభీ పురుషోత్తముడు నిజంగానే రాజులనుకున్నా పంజాబులో ప్రజాతంత్రమునకే ఆధిపత్యం వుంది

గంగా మైదానములో చరిత్ర ప్రారంభము నాటికే కురు పాంచాల కాశీ కోసల రాజ్యాలు స్థాపన జరిగినట్లు మనకు తెలుసు వైదిక కవులు లేక ఋషులు- విశ్వామిత్రుడు వశిష్టుడు భరద్వాజుడు మొదలగు వారు ఆ రాజుల గౌరవమునకు పాత్రులై వారిచ్చిన దానములను ఎంతగానో స్తుతించారు గంగా మైదానములోకి ఆర్య గణములు ప్రవేశిస్తూ వారు రాజ తంత్రాన్ని కూడా తమతోపాటు తీసుకొని వచ్చారని చెప్పటానికి తగిన ఆధారాల్లేవు ఎందుకంటే ఆరంభ దశను గురించి వేదములు ఏమీ చెప్పలేదు కురు పాంచాల దేశాల్లో రెండు బలమైన రాజ్య వ్యవస్థలు ఉన్నవని ఆ రాజులకు వశిష్ట విశ్వామిత్రుల వంటి సమర్థులైన ఋషులు పురోహితులు రాజకవులు

ఉన్నట్లు వేదాలు చెపుతున్నాయి వాస్తవానికి ఆ కాలము ఆర్యుల ఆధిపత్యానికి ప్రారంభ దశ కాదు ఆదిమకాలము సంగతి గణముల పేర్లతో ఉన్న జనపదముల పేర్ల ద్వారా మనకు తెలుస్తుంది చాలేషు గతాహు (పంచాల దేశమునకు వెళ్లాము అనుటకు బదులు పంచాలములకు వెళ్లాము అని బహువచన ప్రయోగం వారు చేశారు అప్పటికి ఆర్యుల్లో ఒక వ్యక్తికి గాని ఒక రాజుకు గాని ప్రాధాన్యత లేదని గణమునకు మాత్రమే ప్రాధాన్యత ఉన్నదని తెలుస్తుంది మాతృస్వామికము దాని సాంఘిక సంపత్తిని గురించి మనకు ఏమీ తెలియదు అంటే వ్యక్తిగత ఆస్థి అనాది నుండి ఉన్నట్లుగా కనబడుతుంది కాబట్టి అక్కడ ఉన్న సమాజము పితృస్వామికమే ఈ పితృస్వామికంలో కురు పాంచాలురు ఆర్యేతరులతో యుద్ధము చేయడానికి తమ సేనా నాయకులను రాజు చేశారు రెండో వైపున పెరుగుతున్న మతాచారము మత కార్యకలాపాలను నిర్వహించడానికి ఒక ప్రత్యేకమైన బ్రాహ్మణ వర్గాన్ని ఏర్పాటు చేశారు చారిత్రక కాలంలో (ఋగ్వేద ఆరంభక కాలం)లో కూడా పాంచాలరాజు విశ్వామిత్రుడు కురు రాజ్య అధిపతి దేవాపిక్షత్రియుల నుండి బ్రాహ్మణులుగా మారటాన్ని చూస్తున్నాము పితృస్వామిక ప్రారంభకాలంలో మత కార్యకలాపాలను పితరులు చేస్తూ ఉండేవారు ఈ సంగతి ఇంబ్రానీ ఇతర జాతుల చరిత్ర ఋజువు చేస్తుంది గంగా మైదానములో ఈ రెండు పనులను విభజించి ఒక దానికి రాజును రెండవదానికి పురోహితుని (బ్రాహ్మణుని) వేరు వేరు వర్గాలను ఏర్పాటు చేశారు మొదట్లో రాజులు పురోహితులు ఎన్నుకోబడేవారు కాని అధికారాన్ని వర్ణమును బట్టి పుట్టుకతో ఏర్పాటు చేసిన ఉదాహరణలు చరిత్రలో ఎన్నో ఉన్నవి

బ్రాహ్మణములు లేక వైదిక సంఘం సాహిత్యం ద్వారా రాజరికాన్ని బలపరచి ప్రజాతంత్రాన్ని బలహీనపర్చాయి అంటే అప్పటికి పితృస్వామికము గణతంత్రముగాను రాజతంత్రముగాను వికాసంతో ఉన్నది బ్రాహ్మణ వర్గమునకు రాజరికముతోనే సంబంధమున్నట్లు ఆనాడు అనుకున్నారు రాజరికము ఎలా జయప్రదమైందో జనపదములోని గణముల ఏర్పాటే దీనికి కారణము వారిలో ఆర్యగణములే కాకుండా ఓడిపోయిన అనార్య గణములు ఎక్కువగా వచ్చి కలిసారు పితృస్వామికము గణ స్వామికము- ఈ రెండు సమాజాలు పూర్వీకుల రక్తసంబంధము నుండి వచ్చినవే గణాల్లో ప్రజాతంత్రం ఉన్నది అయితే అవి ఆర్యుల వరకూ పరిమితమయింది ఆ జనపదాన్ని ఏర్పాటు చేసిన గణము వరకూ అది పరిమితము అప్పుడు ఆర్యగణాలకు

అనార్యగణాలకూ పోటీ ఉన్నది కాబట్టి వారిద్దర్ని ఒకే పాలన క్రిందకు తేవటానికి ఒక పాలకుడు అవసరమయింది అపుడే రాజ తంత్రము ఆ పోటీని నివారించడానికి ఆరెంటి పోటీ వర్గాలకు తాను అతీతంగా ఉంటానని ప్రకటించింది అనార్యులకు అంతగా అధికారము లభించలేదు అయినప్పటికీ రాజ్యతంత్రమే వాళ్ళకు నచ్చింది ఎందుకంటే ఆర్య గణాలు కూడా వాళ్ళ మాదిరిగానే రాజు క్రింద ఉండవలసి వచ్చింది కాబట్టి

పాలస్తీనా ఇబ్రానీ (యూదు) జాతులు పితృస్వామిక దశలో ఉన్నట్లు బైబిలు చదువరులకు తెలుస్తుంది ఈ పితృస్వామిక దశ వారికి ముస్తాదావుడు ఇబ్రహీం మొదలైన మహాపితరుల నుండి లభించింది యూదుల కుటుంబాలు పెరిగి ఇతర ప్రదేశాలకు వెళ్లినా వారు ఇతర జాతులలో కలవరు అందువల్ల వారు పితృస్వామిక వ్యవస్థ నుండి బయట పడలేదు బైబిలులోని మహా పితురులు రాజులు పురోహితులు యూదుల మధ్య మతము పాలనల మధ్య విభజన జరగలేదు ఈజిప్టు అసురులు పారశీకులు గ్రీకులు రోమనులు రాజవంశాలకు యూదులు యుద్ధంలో ఓడిపోయిన తరువాత యూదుల మహాపితరులు రాజరికం కోల్పోయి వట్టి పురోహితులుగా వుండిపోయారు యూదులు తమ పిత్రు స్వామికాన్ని మళ్లా పునరుద్ధరించటానికి అనేక పర్యాయాలు ప్రయత్నించారు ఆ ప్రయత్నంలో వారు సఫలత పొందలేదు కాలమనే గడియారపు ముల్లును వెనక్కి తిప్పడం సాధ్యంకాని పని

ఇరాన్ ఇరాన్‌కు మొదటి రాజు దేవకుడు అతను ముద్ర మిడియం రాజవంశ స్థాపకుడు అతనిని గురించి కథ ఇలా ఉంది అతను మరణించిన ది 655 (క్రీ పూ ) ఆయనను గురించిన వివరాలు ఇలా ఉన్నాయి (ఆయన న్యాయ తీర్పులు ఆ గ్రామం యందేకాక చుట్టు పక్కల కూడా ప్రశిద్ధిపొందాయి). ప్రజలు తమ తగాదాలను ఆయన వద్ద పరిష్కరించుకునేవారు అందువల్ల ఆయన కాలమంతా వీటికే సరిపోయింది ఇది ఇష్టంలేక ఆయన తీర్పులు చెప్పడం మానివేశాడు అందువల్ల ఆ గ్రామాలలో న్యాయ వ్యవస్థ పడిపోయి అశాంతి ప్రబలింది ఈ దురవస్థను చూచి ఆ ప్రజలు తమంత తాముగా ఒక రాజును ఎన్నుకోటానికి సిద్ధపడ్డారు ఈ విధంగా ఎన్నుకోబడ్డ వాడే దేవకుడు అతని రాజధాని అమ్మతన్ (హమదాన్) దీనిని బట్టి చూస్తే పిత్రుస్వామికం పోయి రాజరికం ఏర్పడినట్లు బోధపడుతుంది పిత్రుస్వామికంలో అందరు సైనికులే అందరు సమానులే ఇప్పుడు రాజును ఎన్నుకొన్నందువల్ల అతనే సైనిక అధ్యక్షుడయ్యాడు

చరిత్రను బట్టి చూస్తే ఈ మద్రదేశం అసుర సామ్రాజ్యంలోనిదిగా తెలుస్తుంది మద్రులు తంత్ర కాముకులు పరుల ఆధిపత్యాన్ని వారు అంగీకరించరు వీళ్లను జయించటానికి అసుర రాజులు ఎన్నోసార్లు సేనను పంపించారు వారి మధ్య చివరి యుద్ధం క్రీస్తుకు ముందు 674 సం లో జరిగింది ఇరానీయులు వేరు వేరు గణముల మహాపితరుల నాయకత్వం వలన అసురులతో యుద్ధంలో ఓడిపోయారు వారు తమ గణములన్నింటిని గూడ గట్టి అసురులతో యుద్ధం చేసి ఉన్నట్లయితే వారు గెలిచేవారు అందువల్ల మద్రి గణములన్నింటికి నాయకత్వం వహించటానికి దేవకుడు అవసరమయ్యాడు తనే సేనా నాయకుడయి శత్రువులను ఎదిరించాడు తన పదవి స్థిరపడిన తర్వాత రాజయి రాజరికాన్ని స్థిరపర్చాడు చెల్లాచెదురయిన పిత్రుస్వామిక శక్తులను రాజరిక సంఘటిత శక్తిగా రూపొందించి విజయాన్ని పొందింది ఈ విధంగా పితృస్వామిక జమీందారీ విధానానికి నాంది పలికింది

మానవుని శ్రమ ఉత్పాదకశక్తి పెరిగింది ఆర్థిక వనరులు పెరిగినవి వాటి కేంద్రీకరణ జరిగింది వాటిని ఆధారంగా చేసుకుని శత్రువును ఎదిరించటానికి అది తోడ్పడింది తరువాత తరువాత ఈ రాజరిక వ్యవస్థ సామ్రాజ్య స్థాపనకు ఫాసిజంకు దారితీసింది ఆదిమ కమ్యూనిజంలో కంటే గణ వ్యవస్థలో సాంఘిక బలం పెరిగింది పిత్రుస్వామికం కంటె ఈ జమీందారీ వ్యవస్థ కేంద్రీకృత వ్యవస్థగా ఉంది ఈ జమీందారీ వ్యవస్థ అభివృద్ధి పొందుతున్నప్పుడు అనగా బాగా వ్యాప్తి చెందుతున్నప్పుడు రాజరికానికి చక్రవర్తి అనే పదాన్ని వాడారు చక్రవర్తి అనగా భూమండలానికి అతను ప్రభువు అనే అర్థంలో వాడారు కాని జమీందారులు కూడా ఈ పదం వాడడం మొదలయింది ఈ మార్పులకు మూలం ఉత్పత్తి పెరగడం పశువుల పెంపకంతోపాటు ఉత్పత్తి శక్తి పెరిగింది పశువుల పెంపకం పురుషుడు చూస్తున్నాడు అతని అధికారం పెరిగింది క్రమంగా పశువులు అతని ఆస్థిగా మారినవి సమాజానికి అధికారం పోయింది స్త్రీ తన స్థానాన్ని కోల్పోయింది కాలక్రమేణా వ్యవసాయం చేతి పనులు లోహాల ఉపయోగం వాటిని ఆయుధాలుగా మార్చి వాటిని యుద్ధానికి ఉత్పత్తికి వాడడం వల్ల వారు బలవంతులయ్యారు ఇప్పుడు వ్యక్తి గుర్తింపు పొందాడు

**ఈజిప్టు** మానవ సమాజ వికాస క్రమంలో ఈజిప్టుకు ప్రత్యేకస్థానం వుంది అక్కడ త్రవ్వకాల వల్ల మానవ సంస్కృతి మొదట్లో వికసించిన దేశం అదేనని చాటి చెపుతున్నాయి మెసపొటేమియా సంస్కృతి (బాబుల్ అసురులు) ఈజిప్టు సంస్కృతే

సింధుమైదానం సంస్కృతి మెసపొటేమియా సంస్కృతికి దగ్గరగా వుంది ఆ రెండు సంస్కృతులు ఒక దాని ప్రభావం రెండోదాని మీద చూపినాయి ఇంతవరకు సింధు త్రవ్వకాలు ఎక్కువ సమాచారాన్ని ఇవ్వకపోయినా అది ఈజిప్టు సంస్కృతికంటే ప్రాచీనమయిందని చెప్పలేం మానవజాతి మొత్తం ప్రగతికి ఈజిప్టు ఒక్కటే పుట్టిల్లని చెప్పలేం

మానవ సంస్కృతి ఈజిప్టులో వికాసము పొందటానికి అక్కడ ఎన్నో సౌకర్యాలున్నాయి దక్షిణాన్నుంచి ఉత్తరానికి నైలునది ప్రవహిస్తూ దాని పరిసర భూభాగ సాగుకు నీటిని అందించినది అది అడవి జాతులకు చాలా అనువైన చోటు నాల్గవ హిమ యుగము ముగిసేనాటికి సహారా ఎడారి ఆనాడు పచ్చిక బీడుగ వుండేది అక్కడ ఋతువులలో తేడా లేనందువల్ల పండ్ల తోటలకు ఆ భూమి చాలా అనువు మానవుడు పండ్లను యేరుకొనుట వేటాడుట ఆ దశలను దాటి నైలునదీ మైదానములో మొదటి నివాసాన్ని ఏర్పరచుకొన్నాడు అప్పుడు నైలునదీ మైదానమునకు ముందుగా సహారా ప్రాంతాన్నుంచి మానవులు వచ్చారు ఆనాడు ఈనాటి లాగా నైలుమైదానమునకు రాకపోకలకు సహార అడ్డంకుగా లేదు ఇంకా అక్కడ ఇసుక పేరుకో లేదు పశుపాలనకు పశువుల మేతకు అక్కడ అనుకూలంగా ఉండేది నైలునది మైదానంలో మొట్టమొదలుగా ప్రజలు యవలు పండించారు యవలు వారికి ఆహారము ఆ మొక్కలు కాండం పశువులకు మేతగా ఉపయోగించారు తరువాత యవలను నాటటం ప్రారంభించారు పశువుల మేతకు మానవులు వలస తగ్గింది వ్యవసాయము మొదలయిన తరువాత మానవుడు స్థిర నివాసము ఏర్పర్చుకున్నాడు నైలు నదికి నీరు భూమధ్యరేఖ వద్దగల కొండల నుండి సరస్సుల నుండి వచ్చేది భూమధ్యరేఖ వద్ద రాత్రింబవళ్ళు సమంగా ఉంటాయి అలాగే ఋతువులు కూడాను వర్షపాతం కూడాను ఆ యుగములో నైలునది వరద అచ్చటి రైతులకు ప్రాణము లాంటిది మానవునికి ఋతువులు వరద వచ్చే కాలము తెలియటం వలన వాళ్ళు పూర్తి విశ్వాసముతో అనేక పంటలు పండించారు యవ పొలాల విస్తీర్ణత పెరిగింది పొలాలకు నైలు నుంచి నీరు అందించటానికి చిన్న చిన్న కాలువలు త్రవ్వారు సాగు ప్రారంభించారు ఈ విధంగా నైలు నదీ వాసులు వ్యవసాయముతో పాటు నీటి పారుదల ఉపయోగాన్ని కనుగొన్న వారిలో ప్రథములు అప్పుడు సంచార జీవితాన్ని విడిచిపెట్టి స్థిర నివాసమేర్పరచుకున్న జాతి కూడా అదే స్థిర నివాసము యేర్పరచుకున్న తరువాత ప్రకృతిలో జరిగే మార్పులను పరిశీలించటానికి వారికి మంచి అవకాశము కలిగింది నైలునదికి వరద ఫలానా కాలములో వస్తుందని

వారు తెలుసుకోగలిగారు లుబ్ధక నక్షత్రము అస్తమించి తిరిగి ఎప్పుడు ఉదయిస్తుందో ఎన్ని రోజులు పడుతుందో లెక్కగట్టి వర్షాకాలము ఎంతకాలం ఉంటుందో చెప్పగలిగేవారు వారు వరదకు ముందే వరద ఎప్పుడు వచ్చేది చెప్పేవారు అలా చెప్పిన వారి మాట నిజమయినపుడు ఆ వ్యక్తులను గొప్పగా సన్మానించేవారు వారు మహాపితరుడు సామంతులు రాజు కాగలిగేవారు ప్రజలు అతనిని సర్వజ్ఞుడు అనేవారు ఈజిప్టులోని ధరహూణులు ఇలాగే సర్వజ్ఞులయ్యారు

నైలు నదీ తీరములోని వానరాకను గురించి ఇంకా ఇతర అనేక విషయాలను గురించి మొదట్లో కనుగొన్నవారు వారే తరువాత ఆ సంస్కృతి మెసపొటేమియాకు ప్రాకింది సింధు మైదానంలోను ఇంకా ఇతర చోట్లకు వ్యవసాయం నీటిపారుదల ఏర్పాట్లు జరిగినవి

పితృస్వామిక దశలో వ్యక్తిగత ఆస్తి ఏర్పడింది పశువుల పెంపకము వ్యవసాయం దీనికి తోడయినాయి వ్యక్తిగత ఆస్తి ఏర్పడినప్పుడు ప్రజల మధ్య తగాదాలకు మూలకారణం అని శాస్త్రజ్ఞులు అంగీకరించారు అంతకు పూర్వం పండ్లను పోగుచేసుకుని జీవించే దశలోగాని వేటాడి జీవించే దశలోగాని గణ సభ్యులందరు కలిసి శ్రమించేవారు కాబట్టి వారి సంపద సమాజ ఆస్తిగా ఉండేది అలా కలిసి పనిచేయకపోతే వాళ్లు జీవించకల్గేవాళ్లు కాదు వ్యక్తిగత ఆస్తి వచ్చి మానవునిలో స్వార్థాన్ని- లాభాన్ని పెంచింది అప్పటినుంచే సమాజంలో కలతలు తగాదాలు మొదలయ్యాయి

## కుటుంబము వివాహము

గణ వ్యవస్థలో జంట వివాహాలు ప్రారంభమయినవి అయితే అందుకు గట్టి కట్టుబాట్లు ఇంకా రాలేదు వారిలో భార్యాభర్తల భావం ఉండేది పర పురుషునితో సంభోగించరాదనే నియమము లేదు అంటే అప్పటికి మాతృస్వామిక ప్రభావం ఇంకా వుందనుకోవాలి కాలం గడిచింది సమాజంలో పురుషుడు ప్రాధాన్యత పెరిగింది అతని చేతిలోకి ఆధిపత్యం వచ్చినప్పుడు అతడు స్త్రీకి అలాంటి స్వేచ్ఛ ఇవ్వటానికి ఇష్టపడడు స్త్రీ పురుషుని ఆధిపత్యాన్ని అంగీకరించింది పురుషుడు స్త్రీకి మధ్య పద్ధతి అమల్లోకి వచ్చింది ఒక స్త్రీ ఒకే పురుషుని వివాహం చేసుకోవాలి అనే కట్టడిని ప్రవేశపెట్టారు కాని పురుషునికి అలాంటివి ఏమీ లేవు ఆసియాలో పురుషుడు ఎందరో స్త్రీలను వివాహమాడవచ్చు భారతదేశంలోను తదితర దేశాల్లోను ఎక్కువ స్త్రీలను

వివాహమాడటం తప్పుకాదు ఐరోపాలో ఏక పత్ని ఆచారం ఉంది చారిత్రక యుగంలో గ్రీకు రోములలో నేటి ఐరోపా దేశాల్లో ఒక స్త్రీ కంటే ఎక్కువ స్త్రీలను పురుషుడు వివాహమాడటం ఆ సమాజం సహించేది కాదు కనీసం ఈ విషయంలోనైనా ఐరోపా సమాజము ఆసియా సమాజం కంటె (మన సమాజం కంటె) కూడా ముందు వుంది వివాహ సంబంధంలో స్త్రీకి పురుషునితో పాటు సమానంగా స్వేచ్ఛ వుందని దీని అర్థంకాదు ఒకే స్త్రీని వివాహం చేసుకోవాలనే నిబంధన వున్నా పురుషుడు ఇంకా ఇతర స్త్రీలతో సంబంధం పెట్టుకోవచ్చు. ఇతర స్త్రీని వుంచుకోవచ్చు. స్త్రీకి కూడా ఈ అవకాశం సమాజం ఇచ్చిఉన్నట్లయితే సమాజం దెబ్బతినేది అప్పుడు ఈ వివాహ పద్ధతికి అర్థం లేదు భర్త చనిపోతే భార్య రెండో వివాహం చేసుకోవచ్చు. ఈ విధంగా స్త్రీ పురుషుల సంబంధంలోనే గాక అనేక ఇతర సాంఘిక మార్పులు వచ్చినవి గణ వ్యవస్థలోని ఆదిమ కమ్యూనిజం బలహీనపడింది కాని అది పూర్తిగా తుడిచి పెట్టబడలేదు దాని స్థానే వర్గభేదం గల సమాజం అవతరించింది

## ఆయుధాలు - పనిముట్లు

పితృస్వామిక సమాజం ఏర్పడింది నాగరిక సమాజ సంస్కృతి బాగా పెరిగింది రాళ్లు కొమ్మలు ఎముకలు కొయ్య ఆయుధాలను చాలా కాలం నుంచి వాడుతూ వచ్చాడు ఇప్పుడు మానవుడు రాగిని కనుక్కొన్న తరువాత దీనితో మానవ శక్తి ఊహించరానంత పెరిగింది దీనితో గొడ్డలి కత్తి బల్లెము బాణం తయారు చేసుకున్నాడు రాగిని కనుక్కున్న సంఘం ఇతర జాతులను అణగ ద్రొక్కి వుంటుంది ఈ రాగిని కనుక్కున్న జాతి ఈజిప్టు జాతి ఈజిప్టులో అతి పురాతన పిరమిడ్ చియాప్ అది B C 4000 సం నాటి నిర్మాణం పెద్ద పెద్ద రాళ్లను రాగి శానాముల సహాయంతో పగలగొట్టారు అలాగే కొయ్యలను కూడా అదే కాలంలో రాగితో తుత్తునాగాన్ని కలిపి మిశ్రమ లోహం ఇత్తడిని కూడా తయారు చేశారు రాగిని కనుక్కొన్న తరువాత తమ శత్రువులను జంతువులను తేలిగ్గా ఎదుర్కోగలిగాడు ఇప్పుడు మానవుడు శిల్పమునకు సంబంధించి వాటిని నాగలి కర్రను ఇతర సామాగ్రిని తయారు చేసుకొన్నాడు రాగి పాత్రలను కూడా తయారు చేసాడు ఇప్పుడు మాంసాన్ని కాల్చి తిననవసరం లేదు వంట చేసుకొని తినొచ్చు. యవ ధాన్యములతో అన్నాన్ని వండుకున్నాడు తన పదునైన ఆయుధాలతో అడవిని ఛేదించి పంటపొలాలు తయారు చేశాడు

వారు తెలుసుకోగలిగారు లుబ్ధక నక్షత్రము అస్తమించి తిరిగి ఎప్పుడు ఉదయిస్తుందో ఎన్ని రోజులు పడుతుందో లెక్కగట్టి వర్షాకాలము ఎంతకాలం ఉంటుందో చెప్పగలిగేవారు వారు వరదకు ముందే వరద ఎప్పుడు వచ్చేది చెప్పేవారు అలా చెప్పిన వారి మాట నిజమయినపుడు ఆ వ్యక్తులను గొప్పగా సన్మానించేవారు వారు మహాపితరుడు సామంతులు రాజు కాగలిగేవారు ప్రజలు అతనిని సర్వజ్ఞుడు అనేవారు ఈజిప్టులోని ధరహూణులు ఇలాగే సర్వజ్ఞులయ్యారు

నైలు నదీ తీరములోని వానరాకను గురించి ఇంకా ఇతర అనేక విషయాలను గురించి మొదట్లో కనుగొన్నవారు వారే తరువాత ఆ సంస్కృతి మెసపొటేమియాకు ప్రాకింది సింధు మైదానంలోను ఇంకా ఇతర చోట్లకు వ్యవసాయం నీటిపారుదల ఏర్పాట్లు జరిగినవి

పితృస్వామిక దశలో వ్యక్తిగత ఆస్తి ఏర్పడింది పశువుల పెంపకము వ్యవసాయం దీనికి తోడయినాయి వ్యక్తిగత ఆస్తి ఏర్పడినప్పుడు ప్రజల మధ్య తగాదాలకు మూలకారణం అని శాస్త్రజ్ఞులు అంగీకరించారు అంతకు పూర్వం పండ్లను పోగుచేసుకుని జీవించే దశలోగాని వేటాడి జీవించే దశలోగాని గణ సభ్యులందరు కలిసి శ్రమించేవారు కాబట్టి వారి సంపద సమాజ ఆస్తిగా ఉండేది అలా కలిసి పనిచేయకపోతే వాళ్లు జీవించకల్గేవాళ్లు కాదు వ్యక్తిగత ఆస్తి వచ్చి మానవునిలో స్వార్థాన్ని- లాభాన్ని పెంచింది అప్పటినుంచే సమాజంలో కలతలు తగాదాలు మొదలయ్యాయి

## కుటుంబము వివాహము

గణ వ్యవస్థలో జంట వివాహాలు ప్రారంభమయినవి అయితే అందుకు గట్టి కట్టుబాట్లు ఇంకా రాలేదు వారిలో భార్యాభర్తల భావం ఉండేది పర పురుషునితో సంభోగించరాదనే నియమము లేదు అంటే అప్పటికి మాతృస్వామిక ప్రభావం ఇంకా వుందనుకోవాలి కాలం గడిచింది సమాజంలో పురుషుడు ప్రాధాన్యత పెరిగింది అతని చేతిలోకి ఆధిపత్యం వచ్చినప్పుడు అతడు స్త్రీకి అలాంటి స్వేచ్ఛ ఇవ్వటానికి ఇష్టపడడు స్త్రీ పురుషుని ఆధిపత్యాన్ని అంగీకరించింది పురుషుడు స్త్రీకి మధ్య పద్ధతి అమల్లోకి వచ్చింది ఒక స్త్రీ ఒకే పురుషుని వివాహం చేసుకోవాలి అనే కట్టడిని ప్రవేశపెట్టారు కాని పురుషునికి అలాంటివి ఏమీ లేవు ఆసియాలో పురుషుడు ఎందరో స్త్రీలను వివాహమాడవచ్చు భారతదేశంలోను తదితర దేశాల్లోను ఎక్కువ స్త్రీలను

వివాహమాడటం తప్పుకాదు ఐరోపాలో ఏక పత్ని ఆచారం ఉంది చారిత్రక యుగంలో గ్రీకు రోములలో నేటి ఐరోపా దేశాల్లో ఒక స్త్రీ కంటే ఎక్కువ స్త్రీలను పురుషుడు వివాహమాడటం ఆ సమాజం సహించేది కాదు కనీసం ఈ విషయంలోనైనా ఐరోపా సమాజము ఆసియా సమాజం కంటె (మన సమాజం కంటె) కూడా ముందు వుంది వివాహ సంబంధంలో స్త్రీకి పురుషునితో పాటు సమానంగా స్వేచ్ఛ వుందని దీని అర్థంకాదు ఒకే స్త్రీని వివాహం చేసుకోవాలనే నిబంధన వున్నా పురుషుడు ఇంకా ఇతర స్త్రీలతో సంబంధం పెట్టుకోవచ్చు. ఇతర స్త్రీని వుంచుకోవచ్చు. స్త్రీకి కూడా ఈ అవకాశం సమాజం ఇచ్చిఉన్నట్లయితే సమాజం దెబ్బతినేది అప్పుడు ఈ వివాహ పద్ధతికి అర్థం లేదు భర్త చనిపోతే భార్య రెండో వివాహం చేసుకోవచ్చు. ఈ విధంగా స్త్రీ పురుషుల సంబంధంలోనే గాక అనేక ఇతర సాంఘిక మార్పులు వచ్చినవి గణ వ్యవస్థలోని ఆదిమ కమ్యూనిజం బలహీనపడింది కాని అది పూర్తిగా తుడిచి పెట్టబడలేదు దాని స్థానే వర్గభేదం గల సమాజం అవతరించింది

## ఆయుధాలు - పనిముట్లు

పిత్రుస్వామిక సమాజం ఏర్పడింది నాగరిక సమాజ సంస్కృతి బాగా పెరిగింది రాళ్లు కొమ్మలు ఎముకలు కొయ్య ఆయుధాలను చాలా కాలం నుంచి వాడుతూ వచ్చాడు ఇప్పుడు మానవుడు రాగిని కనుక్కొన్న తరువాత దీనితో మానవ శక్తి ఊహించరానంత పెరిగింది దీనితో గొడ్డలి కత్తి బల్లెము బాణం తయారు చేసుకున్నాడు రాగిని కనుక్కున్న సంఘం ఇతర జాతులను అణగ ద్రొక్కి వుంటుంది ఈ రాగిని కనుక్కున్న జాతి ఈజిప్టు జాతి ఈజిప్టులో అతి పురాతన పిరమిడ్ చియాప్ అది B C 4000 సం నాటి నిర్మాణం పెద్ద పెద్ద రాళ్లను రాగి శానాముల సహాయంతో పగలగొట్టారు అలాగే కొయ్యలను కూడా అదే కాలంలో రాగితో తుత్తునాగాన్ని కలిపి మిశ్రమ లోహం ఇత్తడిని కూడా తయారు చేశారు రాగిని కనుక్కొన్న తరువాత తమ శత్రువులను జంతువులను తేలిగ్గా ఎదుర్కోగలిగాడు ఇప్పుడు మానవుడు శిల్పమునకు సంబంధించి వాటిని నాగలి కర్రను ఇతర సామాగ్రిని తయారు చేసుకొన్నాడు రాగి పాత్రలను కూడా తయారు చేసాడు ఇప్పుడు మాంసాన్ని కాల్చి తిననవసరం లేదు వంట చేసుకొని తినొచ్చు. యవ ధాన్యములతో అన్నాన్ని వండుకున్నాడు తన పదునైన ఆయుధాలతో అడవిని ఛేదించి పంటపొలాలు తయారు చేశాడు

## ఆస్తి

పశువుల పెంపకం ఆస్తిగా మారడం వల్ల పిత్రుస్వామిక సమాజం ఏర్పడింది పురుషునకు ప్రాధాన్యత కలిగింది వ్యక్తిగత ఆస్తికి ఇది మూలం వ్యవసాయం మానవుణ్ణి బంజారాగా తిరక్కుండా ఒక స్థిరవాసాన్ని ఏర్పాటు చేసింది ఇప్పుడు భూమి సాంఘిక ఆస్తిగానే ఉంది ఏ వ్యక్తి ఎంత సాగుచేస్తే దానిలోని పంట ఆ వ్యక్తిది ఒక శతాబ్దం వెనుక భారతదేశంలోను రష్యాలోను భూమి సంఘానికి చెందిందిగా ఉంది ఆందో కాంటూ చైనాల్లో టిబెట్టులోని భూమి గ్రామానిది ప్రతి రెండు సంవత్సరములు వరుసగా పంట పండించుకుని మూడో సంవత్సరం దానిని బంజరుగా వుంచుతారు కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి భూమిని పంచేవారు 19వ శతాబ్దం మొదటి వరకు పంజాబులో కూడా భూమి గ్రామానికి చెంది వుంది రష్యాలో కూడా ఇదే పద్ధతి ఉంది 1917 విప్లవం తరువాత అప్పటి ప్రభుత్వం ఈ పద్ధతిని బలపర్చారు

ఆ యుగంలో వ్యక్తిగత ఆస్తి మొదలయినప్పుడు మానవునకు ఆశ పెరిగింది ఎన్నో జాతులు భూమి వ్యక్తిగత ఆస్తిగా మారాలని కోరారు భూమి వ్యక్తిగత ఆస్తిగా మారిన తరువాత భూమిని అమ్మకాలు తనఖా పెట్టడం జరిగింది ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత కొంతమంది వ్యక్తులకు పశుసంపద భూమి విస్తీర్ణత పెరగడం కొందరికి ఈ సంపద తరగడం జరిగి వ్యక్తులలో తేడాలు ఏర్పడినవి ఈ నూతన వ్యవస్థకు ఉన్నత భావాలుకాని ఆదర్శాలుగాని లేవు వ్యక్తి దురాశతో క్రూరంగా సాంఘిక సంపత్తిని దోపిడీ చేయడానికి వెనకాడడం లేదు

## బుద్ధుడు - వ్యక్తిగత ఆస్తి

సంఘం యొక్క ఉమ్మడి ఆస్తి హక్కు పోయి కొన్ని తరాలు గడిచింది అయినప్పటికీ ఉమ్మడి ఆస్తిని పొగడేవారు వ్యక్తిగత ఆస్తిని తెగడేవారు ఇంకా ఇప్పుడు ఉన్నారు 841-847 సం టిబెటీ చక్రవర్తి మునేచెప్పో సంఘంలో వున్న ఈ అసమానతను చూచి ప్రజల అసంతృప్తిని తెలుసుకుని భరించరాని దారిద్ర్యాన్ని తొలగించటానికి దేశంలోని సంపత్తిని అందరికి సమానంగా పంచిపెట్టాడు ఆ చక్రవర్తి చేత ఈ సాహసమయిన దయతో కూడిన పని చేయించింది బుద్ధుని ఉపదేశాలు అయితే బుద్ధుడు భూమి సంఘపరంగానె వుండాలని చెప్పాడు కాని వ్యక్తులకు పంచమని చెప్పలేదు దీర్ఘనికాయం 17 పుట అశ్వంద సూత్రంలో బుద్ధుడు ప్రజలు సమాజం

అనే సంవాదంలో ఇలా చెప్పాడు సృష్టి జరిగింది అంతానీరే ఎటుచూచినా అంధకారమే చంద్ర సూర్యులు నక్షత్రాలు లేవు పురుషుడు లేడు స్త్రీ లేదు వారాలు లేవు కాచినపాలు ఆరబెడితే ఏర్పడే మీగడలాగా భూమి నీళ్లల్లో పైకిలేచింది సూర్యచంద్రులు కనుపించారు ఋతువులు రోజులు వచ్చినయి భూమి పొరలు పొరలుగా ఉన్నట్టు కన్పించింది విత్తకుండానే కొన్ని ధాన్యాలు పండినవి వాటిని చాలాకాలం మానవులు తిన్నారు మానవులు ఒకరినొకరు చూచుకోవడం మొదలయింది మగ ఆడ కలిసారు వారు కలవడం ఇతరులు చూస్తే దుమ్ముగాని పేడగాని జల్లేవారు ఈ ఆచారం ఇప్పటికీ కొన్ని జాతులలో చూస్తాం సంతానం ఇల్లు

ఒకని మనస్సులోకి ఇలాంటి ఆలోచన వచ్చింది రెండు పూటలు తిండి తినకుండా ఒకేపూట తిండితింటే చాలదా- అప్పుడు ఆ మాటను మరొకడు విని ఇతనిని తన ఇంటికి తీసుకువెళ్లాడు ఒకడు ఆహారాన్ని తెచ్చాడు అదేపని రెండోవాడు మూడోవాడు నాల్గోవాడు చేసి అందరు కలిసి ఆ ఆహారాన్ని తిన్నారు ఇలా తినడం పాపం అందరం కష్టపడి పండించి తినాలని వారికి కలిగింది

బుద్ధుడు వ్యక్తిగత ఆస్తికి వ్యతిరేకి సాంఘిక వ్యవస్థను బలపర్చాడు కాని ఆయన సామ్యవాదం తన బిక్షుకుల వరకే పరిమితం చేశాడు ప్రజానీకానికి దేనినీ అన్వయించేట్టు చూడలేదు

## కళలు- వృత్తులు

ఆ యుగంలో పశువుల పెంపకం గృహ పరిశ్రమ వస్తు మార్పిడి వ్యవసాయం లోహ పరిశ్రమలు అమల్లో ఉన్నాయి వేట- పళ్లు ఏరుకోవడం- కేవలం వెనుకబడ్డ జాతులలో మాత్రమే ఉండిపోయింది

1 పశువుల పెంపకం గొర్రె మేక ఆవు గేదె గుర్రము గాడిద ఆయా దేశాలను బట్టి పెంపుడు జంతువులయినవి గణ వ్యవస్థలోని మానవుడు వీటిని ఆహారానికి తోళ్లకు మాత్రమే ఉపయోగించాడు పితృస్వామిక వ్యవస్థలో పై వాటిని పాలకు నేతికి వాహనంగాను ఉపయోగించుకున్నాడు ప్రైవాటిలో ఒక గుర్రం తప్ప మిగిలినవన్నీ ఆఫ్రికాలో ఉన్నాయి మొట్టమొదట వీటి పెంపకం ఈజిప్టులో జరిగింది

2) వస్తుమారకం గణ వ్యవస్థలో వస్తువులు వాడుకోగా మిగిలిన వస్తువులను మార్పిడీ చేసుకునేవారు ఇప్పుడు సాంఘిక లాభానికి బదులు వ్యక్తి స్వార్థం వచ్చింది

ప్రతి వ్యక్తి తనకు అవసరం కాని వస్తువులిచ్చి వాటిస్థానే తనకవసరమైన వస్తువులను పొందేవాడు అలాగే మంచి వస్తువులను పొందటానికి వస్తుమారకంలో పోటీ పెరిగింది మొదట్లో పశువు- ఆర్యుల్లో ఆవు మారక ద్రవ్యంగా ఉపయోగపడింది తరువాత రాగి వచ్చింది వేరు వేరు తూకాల్లో దానిని నేటి నాణెముల మాదిరిగ వాడటం మొదలు పెట్టారు వస్తు మార్పిడి బాగా అమలులోకి వచ్చింది ఇప్పుడు వస్తువునకు బదులు రాగి వచ్చింది

## లోహములు వాటి పనిముట్లు

మొదట్లో మానవుడు గట్టి రాళ్లకు పదును పెట్టేవాడు ఇప్పుడు అతనికి రాగి ముక్కలు దొరికాయి అవి రాతికంటె గట్టిగా వుంటాయని వాటి పదును మరీ ఎక్కువని తెలుసుకోటానికి అతనికి ఎంతోకాలం పట్టలేదు ఈజిప్టు మెసపొటేమియా సింధు నాగరికులకు ఇనుము సంగతి తెలియదు తవ్వకాలలో రాగి సామానులు మాత్రమే దొరికినవి 2000 B C లో ఇన్డో ఆర్యులు సింధు తీరాన్ని చేరినప్పుడు వారికి ఇనుము సంగతి తెలీదు సంస్కృత భాషలో ఇనుముకు సంబంధించిన శబ్దము B C 4 3 శతాబ్దాలలో లేదు కాని రాగిని ఉద్దేశించి (అయిస్) అనే శబ్దాన్ని వాడారు ఈనాడు అయస్ అర్థము ఇనుము యూరోపియన్ భాషల్లో అయిరన్ అయింది వైదిక కాలంలో కూడా రాగే ప్రాముఖ్యతను పొందింది మొదట్లో రాగిని తామ్ర అయస్ అనేవారు తరువాత ఇనుమును కృష్ణ అయస్ అనేవారు నెమ్మది నెమ్మదిగా అయస్ శబ్దము ఇనుమునకు సార్థకమయింది

ఇత్తడిని B C 1500 సం కనుగొన్నారు దాని తర్వాత B C 1400 సం ఇనుమును కనుక్కున్నారు ఈ రెండు లోహములను రాచరిక కాలంలో కనుక్కొన్నారు రాగిని కనుక్కొన్న తరువాత సంఘం అనేక విధాల దానిని ఉపయోగించుకుంది అయుధాలుగాను పాత్రలకు వాడాడు గాలి గోపురాలకు తొడుగులుగా కూడా దానిని వాడారు దీన్ని పరిశ్రమలకు వాడారు బానిస యుగంలో ఈ రాగి పరిశ్రమ అభివృద్ధి చెంది తరువాత ఇనుప పరిశ్రమగా మారింది టిబెట్టు హిమాలయ ప్రాంతం భారతదేశంలో కమ్మరులే వూరూర తిరిగి రాగి ఇనుప పాత్రలను బాగుచేసేవాళ్ళు. చోటానాగపూరు మధ్యరాష్ట్రంలో ఆదిమ జాతుల గృహాలకు వెళ్ళి చూచినట్లయితే అక్కడ రాగి ఇనుప పనిముట్లు కనుపిస్తాయి అక్కడక్కడ తుపాకులు దొరుకుతున్నా బాణాన్ని ఎక్కువగా వాడుతూ ఉన్నారు భారతదేశంలోని 4-3 B C ల శతాబ్దాల వరకు రాతి

ఆయుధాలను త్రవ్వకాలలో కనుగొన్నారు (అలహాబాద్) ఇంగ్లండులో 1766లో హెష్టింగు యుద్ధంలో రాతిగొడ్డళ్లను ఉపయోగించారు వాడుకలో ఉన్నప్పుడు కూడా రాగిపాత్రల వాడడం జరుగుతూంది ఇప్పుడు రాగి పరిశ్రమ గృహ పరిశ్రమగా వుంది

## వర్గ భేదము

ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో వ్యక్తి సమాజం నుంచి తాను వేరుగా వుంటున్నాననే భావన రానే రాదు ఆర్థిక భేదాలు లేవు తరతమ భేదాలు లేవు ఉత్పత్తినంతా అందరు అనుభవించేవారు అందరు కలసి ఉత్పత్తి చేసేవాళ్ళు వర్గ భేదాలు లేనికాలం అది

ఇప్పుడు గణ వ్యవస్థ శిథిలమయింది పితరునికి వ్యక్తి నాయకత్వం వచ్చింది వ్యక్తిగత ఆస్తికి గుర్తింపు వచ్చింది పళ్లను ఏరుకోవడం వేట అవసరం పోయింది వాటి స్థానే పశువుల పెంపకం వ్యవసాయం జీవిత ప్రధాన సాధనాలుగా ఉంటున్నాయి చేతిపనులు వస్తుమార్పిడి లోహ పరిశ్రమ వ్యక్తి సంపదను పెంచటానికి తోడ్పడినాయి గణ వ్యవస్థలో ఉత్పత్తి చాలా తక్కువగా జరిగేది ఇప్పుడు క్రొత్త లోహముల సహాయంతో క్రొత్త ఆయుధాల సహాయంతో వ్యవసాయం వలన ఉత్పత్తి పెరిగింది ఉత్పత్తి సరిపడ వుంది అందువల్ల వారు సంతృప్తి చెందుతున్నారు గణ వ్యవస్థలో చాలా చిన్న సమూహాలతో కలసి పనిచేయడం ప్రారంభమయింది అందరి శ్రమ ఉత్పత్తిని పెంచింది ఇప్పుడు వారి అవసరములకు ఒక వ్యవస్థ కావలసి వచ్చింది అదే పిత్రుస్వామికం-వ్యక్తిగత సంపద పెరిగింది పితరులకు సౌకర్యాలు కలిగించారు మహాపితరుల వద్ద రాజరికం వద్ద ఉత్పత్తి పరికరాలు అనగా భూమి పశువులు చేరినవి భూమి లేనివారికి పశువుల లేనివారికి ఉన్న వారు వారికి భోజనం పెట్టి వారి శ్రమను ఉపయోగించుకునేవారు ఇలా పనిచేయించుకోవడం వల్ల ఆ ఉత్పత్తి మహాపితరులకు చేరేది వినిమయ వస్తువులకు గిరాకి పెరిగింది అందువల్ల శ్రమ ఎక్కువ కావలసి వచ్చింది భూమిలేని వారంతా శ్రమపడి వాటిని తయారు చేసేవాళ్ళు ఆ విధంగా పితరుల ఆస్తి పెరిగింది ఎవ్వరు ఖాళీగా లేరు భూమి పశుపెంపకం లేకపోయినా అరణ్యంలో పండు ఫలం తిని వేటాడుకుని జీవించటం సాధ్యమయింది

మానవ శ్రమకు గిరాకి రావడం వల్ల అది సమాజంలో మార్పును తెచ్చింది పూర్వకాలంలో సంఘాల మధ్య యుద్ధాలు జరిగినప్పుడు అందులో ఒక సంఘం

పూర్తిగా హతమార్చబడేది ఇప్పుడు అలాకాక చావకుండా ఉన్నవారిని బందీలుగా చేసి బానిసలుగా చేసుకున్నారు పూర్వం అయితే అలా చిక్కిన బందీలకు తిండి పెట్టగలిగేవారు కాదు ఇప్పుడు తిండి పుష్కలంగా వుంది కాబట్టి వారిని చంపకుండా వారి శ్రమను ఉపయోగించుకోవడం లాభమనే భావన రావడం సంఘంలో వచ్చిన గొప్ప మార్పు. ఈ ప్రకారం పితృస్వామిక వ్యవస్థలో బానిస వ్యవస్థ ఒక భాగం అయింది తరువాత యజమాని బానిస అనే రెండు వర్గాలు ఏర్పడినవి

అలాగే పంట ఎక్కువగా పండించిన వాడు ధనికుడయ్యాడు అలాగే మొత్తం సంఘంలో కూడా రెండు వర్గాలు ఏర్పడినవి ఉన్నవాడు ఒకడు లేనివాడొకడు కాల క్రమేణా ఆర్థిక బలం గలవారి వల్ల వారసత్వం వచ్చి పాలకులు పాలితులుగా విభజింపబడ్డారు సంఘంలో నాటి ప్రాచీన సమానత్వం గాని బంధుత్వంగాని లేకుండాపోయింది ఒకరు పాలకవర్గము రెండవవారు పాలితవర్గం అప్పుడు సంఘ సభ్యులు సంఘం కొరకు సాయుధులై నిలబడేవారు ఇప్పుడు సంఘ సభ్యులు ఆర్థిక పరాధీనతకు లోనై తమ ఆయుధాలను ధనికుల పరం చేశారు ధనికవర్గం గణ వ్యవస్థను నాశనం చేయడానికి దీర్ఘకాల ఘోరపోరాటాలు సాగించవలసి వచ్చింది అప్పుడుగాని వార్కి రాజ్య స్థాపన సాధ్యంకాలేదు

ఇంతవరకు చేతిపనులు గృహ పరిశ్రమగానే ఉండిపోయింది చేతిపనులలో నైపుణ్యం పెరిగిన తరువాత ఈ పనులు చేసేవారి సంఖ్య పెరిగిన తరువాత గిల్డులు వెలసినవి అనేక రకాల వస్తువులను వీరు తయారు చేసేవారు తయారయిన వస్తువులు గిల్డు యజమానులకు చెందేవి అక్కడ ఉత్పత్తి చేసేవారు శ్రామికులుగా వేతనాలు పొందేవారు అందువల్ల గిల్డుల మీద పనివారలకు ద్వేషం ఏర్పడింది పనివారి చేత యజమానులు చాలా గంటలు పనిచేయించేవారు

## పాలన - శాసనము

సంఘంలో వ్యక్తిగత ఆస్తి ఏర్పడిన తరువాత ఉత్పత్తి వ్యక్తిగతం అయింది తరువాత దానిలో సంఘానికి సంబంధం పోయింది ఇప్పుడు సంఘానికి సంబంధం లేకుండా వ్యక్తుల పాలన ఏర్పడింది ఇది సంఘంపైన పెత్తనం చేసేదిగా తయారయింది ఈ మార్పు రాజరికానికి మొదటిమెట్టు రాజ్యం అనేది అనాది నుంచి వున్నదని చెప్పడం శుద్ధతప్పు శ్రమ ఉత్పాదక శక్తి విపరీతంగా పెరిగింది వస్తువుల అవసరం ప్రజల

కోరికలు పెరిగినవి ప్రజలు ధన సంపాదనకు పోటీపడ్డారు ఈ పోటీ వర్గ రాజ్యానికి హేతవయింది గణ రాజ్యంలో వ్యక్తికి ప్రముఖ స్థానం గౌరవం ఉండేది అతను సంఘానికి ఒక ప్రధాన అంగంగా ఉండి తన బుద్ధికుశలముతో వీరత్వంతో సంఘానికి ఎంతో బలాన్ని చేకూర్చాడు ఇప్పుడు ఆస్తికున్న వ్యక్తి సంఘంపైన కూర్చుని వ్యక్తిగత లాభాన్ని చూచుకుంటున్నాడు పనిముట్లు లేనివారికి పనిముట్లు ఇచ్చి వానిచేత శ్రమ చేయించుకుని పనివానికి తిండి ఖర్చు ఇస్తున్నాడు సంఘంలోని వారందరిలోను వీరత్వం నసించింది రాజీపడి అందరు బ్రతకటానికి ప్రయత్నం చేస్తున్నారు వ్యక్తిగత ఆస్తికి దెబ్బ తగలకుండా ఉండేట్టు శాసనాలు చేయబడ్డాయి

ఈ కొత్తపాలక వర్గానికి కావలసిన తిండికి బట్టకు ఇతర వాడక సామానుకు శ్రమ పడనవసరం లేదు ఇతరుల శ్రమతో జీవించటం వలన అతనికి మానసికంగా ఆలోచనలు చేసి సాహిత్య సంగీత కళలను ప్రోత్సహించాడు మరో ప్రక్క శ్రమ చేస్తున్న శిల్పకారులు శ్రమ సౌలభ్యంతో చేయటానికి కొత్త కొత్త పనిముట్లను కనుగొన్నారు అయితే వాటిపై ఆధిపత్యం సంఘానికి లేకుండా పోయింది వ్యక్తుల పరమైంది ఇప్పుడు సంఘంలో శ్రమతో సంబంధం లేని వర్గం ఏర్పడింది కాలంగడిచిన కొలదీ వీరి సంఖ్య బాగా పెరిగింది

## మతము

మానవుని దృష్టి మొట్టమొదట రక్తము మీదకు స్త్రీ పురుష సంబంధము వైపుకు ఆకర్షించబడింది రక్తము మన ప్రాణము ఈ సంగతి గాయము తగిలి రక్తము పోయిన వాళ్లు మూర్ఛపోవటాన్ని చూచి తెలుసుకున్నాడు అలాగే స్త్రీ పురుష సంబంధము ద్వారా తనను పోలిన కొత్త శిశువు పుట్టుకను చూచి ఆశ్చర్యపడ్డాడు భయాన్ని పోగొట్టటానికి మంచిని చేయటానికి రక్తదానమును మొట్టమొదటగా దైవ సేవగా గుర్తించాడు రక్తము పోవటము వలన ఎవరైనా చనిపోవటాన్ని చూచి రక్తదానము చేయటానికి ప్రయత్నించారు కాని ఈ ప్రయత్నము 20వ శతాబ్దములో అనగా 1914-1919 మహాయుద్ధము తరువాతగాని పూర్తి ఉపయోగములోనికి రాలేదు ఎప్పుడో ఎక్కడో ఒక వ్యక్తి మూర్ఛిల్లాడు అతను చనిపోయాడని అనుకున్నారు అతనికి రక్తదానము ఇస్తే బ్రతుకుతాడన్నారు అతడు అదృష్టవశాత్తు లేచాడు దాన్ని ఎక్కువ ప్రచారము చేసి చనిపోయిన వ్యక్తికి రక్తదానము చేస్తే బ్రతుకుతాడనుకున్నారు తర్వాత

రక్తదానం (బలి) ఇవ్వాలనే ఆచారము వచ్చింది స్త్రీ పురుషుల కలయిక వలన బిడ్డను కనటం ఒక చమత్కారము అనుకొన్నారు వారికి స్త్రీ పురుషుల శరీరము లోపల వుండే జననేంద్రియాలు అందులకు కారణమని తెలుసుకున్నారు మహమ్మదీయులలో సునితి ఆచారమొకటి ఉన్నది అది జననేంద్రియము యొక్క రక్తదానమే దేవతలను సంతోషపెట్టడానికి మొదట ప్రారంభమయిన ఆచారము తరువాత అది పవిత్రాచారముగా ఎన్నో జాతుల మధ్య నిల్చిపోయింది నరబలి పశుబలి ఆ కాలములో రెండవ స్థాయికి చెందిన రక్తదానముగా గుర్తించారు రక్తము యొక్క రంగు ఎరుపు అందువల్ల ఎరుపు రంగులో మహత్తుఉన్నదనే ప్రచారం జరిగింది అందుకనే ఆదిమ జాతులలో ఎర్రమట్టికి కాషాయ రంగుకి ఎక్కువ ప్రచారమున్నది గురవింద గింజల పేరులు ఇంకా ఇతర ఎరుపు రంగు నగలు ఎరుపు రంగు యొక్క మహత్తు పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయి

## జననేంద్రియాలు

స్త్రీ పురుషుల జననేంద్రియముల క్రియా కలాపములు దివ్య శక్తి దాయకములు ఈ భావము మత వికాసానికి చాలా తోడ్పడింది నేటికి అయిదువేల సంవత్సరములకు పూర్వము సింధు నాగరికులు లింగ పూజను భగ పూజను చేయటం తమ మతములో ఒక భాగంగా తీసుకున్నారు మొహంజదారో హరప్పా త్రవ్వకాలలో లింగమునకు భగమునకు సంబంధించిన రాతి బొమ్మలు దొరికాయి వైదిక సాహిత్యంలో లింగ పూజను చేసేవారిని అసురులన్నారు వారిని ఆర్యులు శిగ్నిదేవులు అని ఎగతాళి చేశారు (లింగమును దేవతగ కొలిచేవారు) దక్షిణ భారతదేశంలో అతి పురాతనమైన లింగప్రతిమ దొరికింది అది పూర్తిగా పురుషుని లింగమును పోలియున్నది దాని పీఠము భగ ఆకారమును పోలియున్నది ఆదిమ జాతులలోనే కాదు నాగరిక హిందూ జాతులలో కూడా భూత ప్రేతముల నుండి గాని దిష్టి తగలకుండా వుండటానికిగాని తాయెత్తు కడతారు శివలింగము గురించి ప్రాచీన వందితులే కాకుండా నేటి దురంధరులనిపించుకునేవారు కూడా దీని ఎడల శ్రద్ధాశక్తులను చూపుతారు శివలింగము పూర్తిగా జననేంద్రియమునకు ప్రతిరూపమే నేటి హిందువులు శివలింగాన్ని యెంతో తన్మయముతో పూజిస్తారు ఇక అనాగరిక సమాజములో ఉన్న మానవులు యెంతగా పరవశించి పూజించేవారో వూహించవచ్చు.

ప్రాకృతిక శక్తులు సూర్యుడు చంద్రుడు మొదలైనయినవి చనిపోయిన వారి ఆత్మలకు కోపము కలిగించరాదనే భావముతో గాని లేక ఆ శక్తుల దయకు పాత్రులు కావాలనుకొనిగాని అనేక నియమాలను యేర్పరచుకొన్నారు గణముల పెద్ద లేకపితరులు మత పురోహితుడుగ వుండేవాడు తనకు విశ్రాంతి ఉన్నప్పుడు మనసుని ఇతర పనుల యందు లగ్నము చేసేవాళ్ళు ఇప్పుడు పురోహితుడు దేవతలకు ప్రజలకు మధ్యవర్తిగా వుంటున్నాడు అప్పుడప్పుడు దేవతలు పూనకము ద్వారా వచ్చి పురోహితునితో తమ సందేశాన్ని చెప్పించేవారు ఇప్పుడు ఆయన పదవికి దైవభక్తి తోడయ్యింది వ్యక్తిగత అస్తి అతని అధికారము దేవుని ప్రసాదమే చావు తప్పదు అనుకునే మానవుడు దేవ ఆత్మలకు వ్యతిరేకంగా నడవటానికి సాహసించేవాడు కాదు

ఈ విధంగా మతాధికారము శిల్పములోను ఉత్పత్తి సాధనాల్లోను కనపబడింది రాజు దైవాంశ సంభూతుడు అనే భావన కల్గించబడింది వేలాది శతాబ్దాల ప్రచార ఫలితంగా దైవవాదము మత ప్రచారము జరిగింది ఈనాడు అవి రెండు వ్యక్తిగతం అని న్యాయ సమ్మతము అని ప్రచారము చేస్తున్నాయి

మానవుడు మొదట వ్యవసాయము వైపు దృష్టిని మళ్ళించాడు పంటలకు జీవితానికి వున్న సంబంధాన్ని చూచి ఆకర్షించబడ్డాడని కొందరు పండితులు చెప్తారు పిల్లవాడు పెరగడం పంట వృద్ధి అవటం ఒకటే అనుకొన్నారు ఆ పచ్చదనం తన నిండు జీవితానికి ప్రతిరూపంగా భావించారు ఈజిప్టులో అతి ప్రాచీనమైన మమ్మీలరంగు ఈ పచ్చరంగే పచ్చ పొడిపించుకోవటం మతాచారంగా వచ్చింది

ఈ ఆకుపచ్చని రంగునే కాకుండా పసుపు రంగును కూడా జీవన దాయిని అన్నారు ఉదయించే సూర్యుని రంగు బంగారు రంగు– పసుపు రంగు స్థిర నివాసము ఏర్పడకముందే నాటి మానవుడు చంద్రుడు తనకు మేలుచేసేవాడని భావించాడు ముఖ్యంగా వేటాడేప్పుడు శత్రువులను ఎదిరించేటప్పుడు చాలా సహాయకారిగా ఉన్న సంగతి వారికి అనుభవంలోనిది స్త్రీలకు నెలరావడం కూడా చంద్రునిబట్టి వచ్చిందనుకున్నారు నైలునదీ మైదానంలో నివాసం ఏర్పరచుకొన్న తర్వాత లుబ్ధిక నక్షత్రాన్ని సూర్యుడు ఋతువులకు వరదలకు కారణముగ గుర్తించి వారిని ప్రాణదాతలుగా భావించారు తర్వాత తర్వాత పితరులకు రాజులకు అమరత్వాన్ని కల్పిస్తూ వారికి ఆకాశంలోని నక్షత్రాల్లో స్థానమును ఏర్పరిచారు భారతదేశంలో

సప్తరుషులు అగస్త్యుడు ప్రజాపతి ఈ అమర పితరులకు అమర స్థానాన్ని కల్పించిన సంగతి మనకు తెలుసు ఈ నమ్మకాలను నమ్మిన కారణంగా జ్యోతిష్యం వచ్చింది జ్యోతిష్యం దైవజ్ఞుల మీద వ్యక్తుల మీద సమాజం మీద పడింది మొట్టమొదట ఈజిప్టులో ఆవు ఎడల పవిత్రమైన భావం కల్గింది గోవును చంపరాదని కాదు- అది దేవతలకు నైవేద్యం అని భారతదేశంలో ఏదో దేవత దయను సంపాదించటానికి యజ్ఞబలి సంగతి మనకు తెలుసు మానవుడు ఆవుపాలు మాత్రమే త్రాగి బ్రతకగల్గిన తరువాత ఆవు పవిత్రతను గురించిన భావం మరింత బలపడింది ఈజిప్టు ప్రజలు ఆవు సంబంధాన్ని చంద్రునిలోను ఆకాశాన్ని ఆవుతోను దివ్య మాతను ఆకాశంతోను జోడించి ఒక దేవ సంప్రదాయాన్ని నెలకొల్పారు ఆవు పొదుగు క్రింద కూర్చుని పాలు త్రాగుతూ ఉంటే అది ఆకాశం అర్ధగోళము అనిపించింది ఈ విధంగా గోమాత ఆకాశమాత దేవీమాతల సంబంధం ఏర్పడింది అనుబంధం

## 4వ అధ్యాయము

# నాగరిక సమాజం

ఇక్కడ నాగరిక సమాజం అంటే మా ఉద్దేశ్యంలో ఆదర్శంతమైన స్వార్ధరహిత ఉన్నత మానవ సమాజం కాదు పితృస్వామ్యానికి ప్రాధాన్యమిచ్చిన సమాజ స్థాపన కేవలం స్వార్ధపూరితమని తెలుసుకున్నాం నాటి నుండి సమాజంలో స్వార్ధం తగ్గటానికి బదులు పెరుగుతూ వచ్చింది ఈ నాగరిక సమాజాన్ని మూడు దశలుగా విభజించవచ్చు.

1 బానిస యుగం

2 సామంత యుగం

3 పెట్టుబడిదారి యుగం

నాగరికతను విశ్లేషిస్తూ ఏంగిల్స్ ఈ విధంగా వ్రాశారు సామాజిక వికాసదశను నాగరికత అంటాము

నాగరిక సమాజంలో శ్రమ విభజన శ్రమతో ఉత్పత్తి అయ్యే వస్తువులు వ్యక్తుల మధ్య వాటి వినిమయం శ్రమతో కూడిన సరుకు ఉత్పత్తి పూర్తి అభివృద్ధి పొందుతాయి ఈ విధంగా అంతకు ముందున్న సమాజంలో విప్లవాత్మక మార్పు జరుగుతుంది "

వ్యాపారానికి ఉపయోగపడే వస్తువుల ఉత్పత్తితో ప్రారంభమయ్యే నాగరికత తొలి దశను గురించి ఏంగిల్స్ ఈ క్రింది విధంగా వ్రాశారు ఆర్థిక దృష్టితో చూస్తే ఈ దశకు కొన్ని విశేషాలు ఉన్నవి

1 లోహాలు (ధనంతో సమాన విలువగల) నాణాలు పెట్టుబడి వడ్డీ మొదలైన వృత్తుల ప్రారంభం

2. ఉత్పత్తిదారుల మధ్య దళారీల రూపంలో వ్యాపారుల అవతరణ

3 భూమి మీద వ్యక్తుల అధికారం అంటే భూమి మీద హక్కు

4 ఉత్పత్తికి బానిసల శ్రమను ఉపయోగించుట

5 ఒక స్త్రీకి ఒక పురుషునకు మధ్య ఒకే ఒక్క వివాహం స్త్రీలపై పురుషుల పెత్తనం నాగరికత కుటుంబాలలో కానవస్తుంది వేరు వేరు కుటుంబాల వారికి సమాజపు ఆర్థిక యూనిట్ మీద పెత్తనం ఉండడం కూడా నాగరిక సమాజపు విశేషం నాగరిక సమాజంలో రాజ్యవ్యవస్థ వ్యక్తుల మధ్య సంబంధాలను నిర్ణయించే ఒక సాధనం మాత్రమే అన్ని కాలాలలో రాజ్యం రాజరిక యంత్రాంగం ధనికవర్గపు చేతుల్లోనే ఉంటూ వచ్చింది రాజ్యమనేది పీడిత వర్గాలను అణచి ఉంచటానికి ఉపయోగించే యంత్రాంగం తప్ప మరేది కాదు ఒక వైపున సంఘ విభజన వల్ల నగరం గ్రామాల మధ్య వైరుధ్యం ఏర్పడింది రెండవ వైపున సంపదంతా కొంత మంది వ్యక్తుల హస్తగతం కావడం నాగరికతలో ఉన్న వేరొక లక్షణం దీని ప్రకారం సంపన్నుడు తన మరణాంతరం కూడా తన ఆస్థి ఇతరులకు సంక్రమింపచేయవచ్చు. ఈ ఆస్థి హక్కు అంతకుముందున్న గణతంత్ర వ్యవస్థ మీద చావుదెబ్బ తీసింది గ్రీకు దేశంలో సోలోన్ కాలం వరకు (క్రీ పూ 590) ఈ ఆస్థి మీద అధికారం అజ్ఞాతంగానే ఉంది రోమ్ దేశంలో ఇంతకు పూర్వమే ఈ దశ ప్రారంభమయింది ఏ అడ్డంకి లేకుండా సంపన్నులు తమ ఆస్థిని మఠాలకు ఇవ్వగలందులకు క్రైస్తవ మతాచార్యులు జర్మనీలో ఈ అధికారాన్ని ప్రప్రథమంగా ఉపయోగించడం ప్రారంభించారు

## ఇండో-(యూరప్) ఐరోపాజాతులు

క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలోనే గ్రీకు ఇరాన్ భారతదేశాలు నాగరికతలో ప్రపంచానికి నేతృత్వం వహించాయి కాని ఆధునిక వైజ్ఞానిక యుగ నిర్మాణంలో ఐరోపా వాసులదే పైచెయ్యి ఈజిప్టు మెసపటోమియా సింధు ప్రాంతీయులు పితృస్వామిక యుగం దాటి సామంత యుగంలో ప్రవేశించిన సమయంలో ఇండో- యూరపీయులు యురాల్ బాల్టిక్ మధ్య ప్రాంతంలో అనాగరిక దశను వదలి పశుపాలన మొదలుపెట్టారు గ్రీకులు భారతీయులు దేవతలకు పితృవిశేషణం జోడించే వాళ్ళని భాషాశాస్త్రం వల్ల మనకు తెలుస్తుంది అప్పుడప్పుడు ఆ విశేషం ఒక దేవజాతి లేక ఒక విశిష్ట దేవత పేరులాగా వ్యవహరించబడేది శతమ్ (ఇండో ఇరాన్ స్లావ్) కేంటమ్ (గ్రీకు లాటిన్ జర్మనీ మొదలైన) జాతీయులు పితృస్వామిక యుగంలో ప్రవేశించారన్న సంగతి పైన వ్రాసిన విషయం మనకు తెలుస్తున్నది ఆవుకు వారు వాడిన సాధారణ శబ్దం

(గౌ  కౌ గమ్ గాన్) వలన వాళ్ళు ఆవును పెంపుడు జంతువుగా పెంచారన్న విషయం మనకు స్పష్టమవుతుంది గొర్రెకు అవి (సంస్కృతము) ఇధిన్ (రష్యన్) కుక్కకు శ్వక (సంస్కృతము) 'సోబాక్ (రష్యన్) వంటి శబ్దముల వలన ఆకాలంలో ఇండో-స్లావ్ పరివారానికి పశుపాలనతో సంబంధమున్నట్లు తెలుస్తుంది ఇదే సందర్భములో ఇండో-స్లావ్ శాఖ రెండు ఉపశాఖలుగా చీలిపోయింది

1 ఇండో- ఇరాన్ 2 స్లావ్-లిథూనియా - ఇండోస్లావ్ భాషలో వ్యవసాయం గాని లేకుంటే ధాన్యాన్ని గురించిన ఒక్క శబ్దమైనా లేక పోవడం వలన వారు ఒక్క జాతిగా కలిసి జీవించినపుడు వారు వ్యవసాయం చేయలేదని తెలుస్తుంది కాని నైలు నది మైదానము మెసపటోమియా సూసా ప్రాంతములో క్రీ పూర్వం 5 000 సంవత్సరాల క్రితం నుండే అక్కడి ప్రజలు వ్యవసాయం చేసేవారన్న విషయం మనకు తెలుసు సంస్కృతము మరియు (ఇండో) ఇరానీ భాషల్లో వ్యవసాయానికి సంబంధించిన విషయాలు ఒక్కటిగా నుండుటచే క్రీ పూర్వం 2 000 సంవత్సరాల నాడే వాళ్ళు వ్యవసాయం చేసేవారనే విషయం స్పష్టమవుతున్నది సెమెటిక్ (మెసపటోమియా సూసా) హెమెటిక్ మరియు సింధునది ప్రాంతపు ఆదిమజాతి వాళ్ళ కంటే ఇండో-యూరపీయులు చాలా ఆలస్యముగా వేటాడే దశకు చేరుకున్నారు వేటాడే దశ పశువుల పెంపకానికి ముందు దశ అన్న సంగతి మనకందరికి తెలిసిన విషయమే గ్రీకు మెసపటోమియా ప్రజలు ఇండో-యూరప్ జాతీయులు గుర్రము అనే శబ్దానికి ప్రాధాన్యత ఇవ్వడంతో నాగరిక జాతులతో సంపర్కము పెట్టుకొనక ముందు వాళ్ళు గుర్రాన్ని కేవలం ఆహార పదార్థంగానే కాకుండా సవారీకి ఉపయోగించుకొనుటకు దానికి శిక్షణ కూడా ఇచ్చారనే విషయం మనకు తెలుస్తుంది చరిత్రకారుల ఉద్దేశ్యం ప్రకారం మంగోల్ జాతీయుడైన చంగిజ్‌ఖాన్ గుర్రము గంధకపు పొడిని ఉపయోగించి యుద్ధ్వత్రములో దిగ్విజయయాత్రను ఏవిధంగా కొనసాగించాడో అదే విధంగా ఇండో-యూరపీయులకు కూడా ఇతర నాగరిక సంఘాలను జయించటానికి ఆ రోజుల్లో గుర్రము చాలా సహాయపడింది ఇండో యూరప్ జాతులతో కూడిన శతమ్- కాంటమ్ ఒకే పరివారముగా ఉన్నప్పుడు వాళ్ళు భాషల్లో గుర్రము శబ్దము లేకపోవుట వలన వాళ్ళు గుర్రాన్ని పెంపుడు జంతువుగా చేసుకోలేదను విషయం మనకు స్పష్టమవుతుంది ఒకే ఒక్క పరివారంగా జీవించినపుడు వీళ్ళు గుర్రాన్ని కేవలం మాంసము మరియు పాల కోసమే కాక స్వారీకి కూడా ఉపయోగించేవారనే విషయం ఇరానీ భాషలోని అస్స శబ్దం మరియు సంస్కృత భాషలోని అశ్వ శబ్దం వలన మనకు తెలుస్తున్నది

పైన ఉదహరించిన విషయాలన్నిటినీ విశ్లేషణ చేసిన తరువాత మనం ఈ క్రింది విధంగా నిర్ణయానికి వస్తాము

| కుటుంబము | నివాసము | క్రీ పూ | వ్యవస్థ | వృత్తి |
|---|---|---|---|---|
| ఇండోయూరప్ | యూరప్ | 4000 | గణవ్యవస్థ | వేట |
| ఆర్యశక | దక్షిణరష్యా | 3000 | గణ వ్యవస్థ (పితృస్వామికము) | పశువుల పెంపకము |
| ఆర్యులు | కాస్పియన్ పామీర్ | 2500 | గణ వ్యవస్థ (పితృస్వామికం) | పశువుల పెంపకము |
| ఇండోఇరాన్ | కాస్పియన్ | 2200 | పితృస్వామికం | వ్యవసాయం |
| ఇండోఆర్యన్ | స్వాప్త్ | 2000 | పితృస్వామికం | వ్యవసాయం |
| ఇండోఆర్యన్ | సప్తసింధు(పంజాబ్) | 2800 | పితృస్వామికం | వాణిజ్యము |
| ఇండోఆర్యన్ | గంగామైదానం | 1500 | రాజరికం (వెట్టిచాకిరి) | వ్యవసాయం వాణిజ్యము |

పరాయి జాతివారిని ఓడించి వారి దేశాలను పరిపాలించనంతవరకూ ఇండో-యూరిపీయులు బానిస యుగంలోకి ప్రవేశించలేదన్న విషయం వారి వికాస క్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలుస్తుంది ఇండో-యూరప్ మూడు శాఖలు వారు ఇండో ఆర్యులు (భారతీయులు) పారశీకులు (ఇరాన్), గ్రీకులు మూడు శాఖల వారు అదే చేశారు ఆదిమ ఇండో ఆర్యులు స్వాల్ ప్రాంతము నుండి సింధూ లోయప్రాంతంలో ప్రవేశించినపుడు అక్కడ నివసించిన నాగరిక జాతివారిని ఎదుర్కొని వారిని ఓడించారు పరాజితుల్ని తమ బానిసలుగా చేసుకొని స్వయంగా బానిసయుగంలోకి ప్రవేశించారు ఇదే విధంగా ఇరానీయులు మిడియా (ఇప్పటి హందాన్‌కు చుట్టుప్రక్కల)కు చుట్టు

ప్రక్కల ప్రాంతంలో ప్రవేశించినపుడు మెనపటోమియాలోని నాగరిక జాతిని ఎదుర్కొనవలసి వచ్చింది కాని అంతిమ విజయం పొందుటకు వారు క్రీ పూర్వం 600 సంవత్సరాల వరకు వేచి ఉండవలసి వచ్చింది అదే సమయంలో హుఅక్షత్ర (మృత్యువు క్రీ పూర్వం 585) అనే రాజు అసురుల రాజధాని అయిన నినేవె మీద దండెత్తి వాళ్ళను ఓడించాడు కాని అప్పుడు ఇరానీయులు బానిస యుగంలోకి కాకుండా సామంత యుగంలో ప్రవేశించారు క్రీ పూ 1500 సంవత్సరాల క్రితము పశ్చిమ ఆసియాలో ఉండే మితశ్రీ ఆర్యులు మెసపటోమియాలో ఉండే నాగరిక జాతులను ఎదుర్కొన్నారనే విషయం బోగజ్‌కుయిలో దొరికిన శిలాశాసనం వల్ల స్పష్టమౌతుంది దానిలో వైదిక ఆర్యుల పేర్లు వ్రాయబడి ఉండటంతో కొందరు పండితులు మిత్రశ్రీ ఆర్యులను ఇరానీ ఆర్యులుగా అంగీకరించక ఇండో- ఆర్యుల శాఖగా భావిస్తున్నారు కాని మధ్యలో ఉన్న ఇరానీ ఆర్యులను దాటుకుని పితృస్వామిక దశకు ప్రాధాన్యతనిచ్చే ఇండో-ఆర్యుల ఒక శాఖ అక్కడకు చేరడం అంత తేలిక కాదు సంఘ సంస్కర్త జరాస్థరుని తరువాత కూడా ఇరానీయులు కొంతమంది వైదిక దేవతలను ఈసడించుకునేవారనే విషయంలో ఏమీ సందేహం లేదు కాని జరాస్థరునికి ముందు కూడా ఇరానీయులలో వైదిక దేవతలపట్ల అలాంటి భావమే ఉన్నదని చెప్పటానికి మన వద్ద ఆధారాలేమీ లేవు కాని ఇండో ఆర్యులు దేవ శబ్దాన్ని ఏ అర్థంతో ఉపయోగించేవారు? వాళ్ళ మొట్టమొదటి రాజు పేరు దేవక (దేవక మరణం క్రీ పూ 655) కాబట్టి మితశ్రీ ఆర్యుడైన సంఘ సంస్కర్త జరాస్థుని కంటే ముందే ఇరానీ ఆర్యులు ఉన్నారనే విషయం స్పష్టమౌతుంది

అందుచేత అసురులకు మెసపటోమియాలో ఉండే రెండవ ఆర్య తెగకు మధ్య సంఘర్షణ జరిగినపుడు ఇరానీ ఆర్యులు బానిస యుగంలో ప్రవేశించారు

ఈజిప్టు నాగరికతకు ప్రతినిధి అయిన క్రౌతి నాగరికతతో సంబంధము కల్గిన జాతి భూమధ్య ప్రాంతంలో నివశించేది అక్కడ నుండి అది గ్రీకు చేరుకుంది అప్పుడు గుర్రానికి ప్రాధాన్యత నిచ్చే గ్రీకులు ఆ క్రొత్త జాతి వారిని ఓడించి ఇండో-యూరప్ జాతుల విజయభేరిని మ్రోగించటంతో పాటు బానిస యుగంలో ప్రవేశించారు క్రీ పూ 1500 సంవత్సరాల మధ్య కాలంలో ఇండోయూరపీయులు బానిస యుగంలో ప్రవేశించి ఉండవచ్చు. అదే సమయంలో వాళ్ళు నాగరిక యుగంలో కూడా ప్రవేశించారని చెప్పవచ్చు.

నాగరికతలోని మంచి చెడులను గూర్చి ఏంగిల్స్ ఈ విధంగా వ్రాశారు ప్రాచీన గణ సమాజము చేయలేని అనేక పనులను తన నిర్మాణశక్తి ద్వారా చేసి చూపించటమే నాగరిక ఐకమత్యము ఉనికి మంచి ఆధారం కాని అలా చేయటంలో మనుష్యుని నీచమైన కోరికలను ప్రవృత్తులను ప్రయోగించి నాగరికత అతని ఉన్నత ఆకాంక్షలను హత్య చేసింది మొదటి రోజు నుండి నేటి వరకు నూటికి నూరు లాభం పొందవలెనన్న లోభమే నాగరికతకు మంచి మిత్రుడు ధనము అధిక ధనము- ధనము సమాజానికి కాదు కాని నీచాతి నీచమైన వ్యక్తిదని చెప్పటమే నాగరికత ఏకైక లక్ష్యము తన ముందు కనబడే ధనం మీద అధికారం పొందాలనే లక్ష్యసాధన కోసం నాగరికత సైన్సు కళల మధ్య వచ్చే వైరుధ్యాన్ని తన స్వంతం చేసుకుంది

నాగరిక నిజరూపాన్ని బట్టబయలు చేస్తూ ఏంగిల్స్ ఈ విధంగా వ్రాశారు- "ఒక వర్గాన్ని వేరొక వర్గం దోచుకోవడమే నాగరికతకు ఆధారం కాబట్టి శాశ్వత వైరుధ్యం అనే అంశం చుట్టూ నాగరికతా వికాసం తిరుగుతూ ఉంటుంది ఉత్పత్తి రంగం ముందుకు వచ్చిన కొలదీ అనేక పీడిత వర్గ ప్రజల జీవన పరిస్థితి అధోగతి పాలు అయ్యింది కేవలం కొంతమంది వ్యక్తులకు లాభసాటి అయిన విషయమే అనేక మందికి ఖచ్చితంగా నష్టదాయకమైన విషయమయ్యింది యంత్రాల ఉపయోగం పైన చెప్పిన విషయానికి మంచి ఉదాహరణ దీని ప్రభావమేమిటో (చేతి వృత్తుల పనివాళ్ళు-మిల్లుల యజమానులు) ప్రపంచానికంతా తెలుసు ఆటవిక సమాజాన్ని మనము పరిశీలించినట్లయితే వాళ్ళలో అధికారం కర్తవ్యము మధ్యే అట్టే తేడా కనిపించదు కానీ నాగరిక సమాజంలో ఈ రెండింటికి మధ్య ఉన్న తేడాను ఒక మూర్ఖుడు కూడా కనుగొనగలిగేటంత ఎక్కువగా ఉంటుంది నాగరికత తన ప్రయోజన సిద్ధికోసం ఒక వర్గానికి అధికారాలన్నీ ఇస్తే వేరొక వర్గంపై కర్తవ్యాల భారం మోపుతుంది

నాగరికత అభివృద్ధి చెందిన కొలది నియమానుసారంగా తన వలన ఉద్భవించిన దారిద్ర్యము మొదలైన దురవస్థలను దానము పుణ్యము అనే కార్యాలతో కప్పిపెట్టి ఆ దురవస్థలను రెండవ వర్గము సహించేటట్లు చేస్తుంది లేకుంటే ఆ దురవస్థలు అసలు లేవనే చెపుతుంది క్లుప్తంగా చెప్పాలంటే మోసంతో కూడిన ఒక విశిష్టమైన పధకాన్ని తయారు చేస్తుంది ఆ మోసం ఆదిమ సమాజానికి తెలియదు నాగరిక సమాజ ప్రారంభ దినాల్లో కూడా ప్రజలకు తెలియదు పీడిత వర్గాన్ని దోపిడి చేయటం కేవలం ఆ వర్గ హితం కోసమేనని చెప్పగలిగే ధైర్యము ఆ నాగరికత కలిగి ఉంటుంది ఒక వేళ పీడిత వర్గము దీనిని ఒప్పుకొనకపోతే తిరుగుబాటు చేస్తే ఆ తిరుగుబాటు తమ హితులయిన శోషక వర్గం పట్ల కృతఘ్నతగా చిత్రిస్తుంది "

మానవ తత్వవేత్త మోర్గాన్ వ్రాసిన ప్రాచీన సమాజము (1877) అనే గ్రంధానికి సమీక్ష వ్రాసేటప్పుడు కుటుంబ పుట్టుక అనే తన గ్రంధానికి ముందు మాట వ్రాస్తూ ఏంగిల్స్ నాగరికత గూర్చి తన అభిప్రాయాన్ని తెల్పారు నాగరికత మానవ సమాజములో ప్రవేశించిన తరువాత ధన సమృద్ధి చాలా పెద్ద మొత్తంలో జరిగింది అనేక రూపాలలో అది ఉపయోగించబడుతుంది చాలా భారీ ఎత్తున ధనాన్ని ఉపయోగించటానికి ఏర్పాటు చేశారు ఈ విధంగా పెరిగిన ధన ప్రాబల్యం మానవజాతిని తన ఆధీనములో పెట్టలేకపోయింది మానవ మేధస్సు ధనాన్ని ప్రోగుచేయటం అనే తన చర్యను చూచి ఈనాడు చాలా ఆశ్చర్యపోయింది అయినప్పటికి ఒకానొక రోజున సంపత్తి మీద వ్యక్తికి ఉన్న అధికారానికి సంబంధించిన విషయంలో మానవుని మేధస్సు తప్పక మార్పును కోరుతుంది ఈ మానవ మేధస్సే సంపన్నుల అధికారాలకు పరిమితులను ఏర్పరిచి వాళ్ళ కర్తవ్యాలను నిర్ణయిస్తుంది వ్యక్తి స్వార్థం కంటే సమిష్టి స్వార్థం గొప్పదనవచ్చు. ఈ రెండింటిని న్యాయోచితంగా అనుకూలంగా ఉండే సంబంధాలతో ముడిపెట్టవచ్చు కేవలం సంపద మాత్రమే మానవజాతి లక్ష్యం కాదు గతంలో మానవజాతి ఉన్నతికి ఏ పద్ధతులు ఉండేవో అదే విధంగా వర్తమానంలోను భవిష్యత్తులోను మానవజాతి ఉన్నతికి కావలసిన విధానాలను మానవుడే ఏర్పరుచుకోవలె నాగరికత ప్రారంభ దశ నుండి నేటివరకు జరిగిన కాలము భవిష్యత్తులో జరుగనున్న కాలప్రవాహము ముందు అవగింజలో అరుపదవ భాగం కూడా కాదు సంపదయే సర్వస్వం అనుకునే సమాజం సర్వనాశనమవటం తప్పనిసరి దేశపాలనలో ప్రజాధికారము సమాజంలో సోదర భావం అధికారాలు లాభాల పంపిణీలో సమానత్వం సార్వజనిక విద్య మున్నగునవి ఒక ఉత్తమ సమాజానికి నాంది అని చెప్పవచ్చు. అనుభవం ప్రతిభ జ్ఞానము మానవజాతిని అలాంటి ఉత్తమ సమాజం వైపుకు తప్పక తీసుకువెళ్ళగలవని అన్పిస్తుంది ప్రాచీన గణతంత్ర యుగంలో ఉన్న స్వాతంత్ర్యం సమానత్వం భాతృభావాలను అటువంటి నవసమాజం ఉత్తమోత్తమ రీతుల్లో పునరుజ్జీవింపగలదు ”

మోర్గాన్ తీవ్రవాది అయినప్పటికీ రాజకీయవేత్త కాదు సోషలిస్టు కానేకాదు అనే విషయం మనము గుర్తుంచుకోవలె రెడ్ ఇండియన్ల జీవితాలకు దగ్గరగా ఉండి పరిశీలించి ఆయన గణతంత్ర వ్యవస్థ మరియు దాని తరువాత దశలను గూర్చి తన భావాలను ప్రకటించాడు

Acc No 94149

బేరియర్ ఎల్విన్ అనే ఆయనకు మధ్యప్రదేశ్ (ఇండియా)లో నివసించే అవకాశం లభించింది ఇంకా ప్రస్తుతం కూడా ఆయన వారి మధ్య తన జీవితాన్ని కొనసాగిస్తున్నారు స్టేట్స్‌మన్ పత్రిక (ఢిల్లీలో) ఆయనను గురించి 9వ తారీకు డిసెంబరు 1942 ఈ విధంగా వ్రాసింది "ఆదిమవాసుల సమస్యలను రాజకీయాలతో ముడిపెట్టడం ఎల్విన్‌గారి ఉద్దేశ్యము కానేకాదు ఎల్విన్ ఒకసారి ఆకాశవాణి ప్రసారంలో ఈ విధంగా చెప్పారు అసలైన ఆదిమవాసి తాను చేసిన హత్యా నేరాన్ని ఎల్లప్పుడు స్వీకరిస్తాడు వాడు నేరం ఎందుకు చేశాడో ఏ పరిస్థితులలో చేశాడో కూడా చెపుతాడు వాళ్లలో వ్యక్తి వాదము లేదు అతడు తన సమాజము తన గ్రామానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడు ప్రతి ఒక్కడి చిన్న గుడిసె రెండవవాని గుడిసెకు అతి దగ్గరగా కలిసిపోయి ఉంటుంది వాళ్ళకు వేరు వేరు పెరళ్ళు ఉండవు వాళ్లలో సంప్రదాయము అనేది అసలు లేనే లేదు తన కొరకు (సమాజం) ఉపయోగించే మాటను మనుష్యమాత్రునికి తప్ప వేరొక్కటి కాదు నాగరిక సమాజానికి చేరువ అయినప్పుడు వాళ్ళల్లో వ్యక్తివాదము తలెత్తిన తరువాత వాళ్ళు తమ గ్రామ జీవిత విధానాన్ని మార్చివేస్తారు చిన్న చిన్న వాటాలుగా గ్రామాన్నంతా విభజిస్తారు వాళ్ళు విద్యావంతులు కూడా అయితే కోర్టులకు వెళ్ళడం తమలో తాము శతృత్వాన్ని పెంచుకోవటం మరియు సంప్రదాయం అనే ఆచారానికి ముందు ఎత్తున నిలబడతారు

నాగరికత మానవునికి ధనం జ్ఞానము బలం కావలసినంత ఇచ్చింది వ్యక్తిగత స్వార్థానికి పునాది రాయి వేసింది నాగరికత మానవుణ్ణి మానవోచిత గుణాల నుండి కూడా దూరం చేసింది

## బానిస యుగము

యుద్ధంలో పట్టుకోబడిన ఖైదీలను చంపివేయటానికి బదులుగా బానిసలుగా వాళ్ళను మార్చటమనే చర్య పితృస్వామిక యుగంలోనే ప్రారంభమయిన సంగతి ఇంతకు ముందే మేము చెప్పాము ఈ యుగంలో వ్యవసాయం గృహనిర్మాణం లోహపు పరిశ్రమ వృత్తుల్లో పని చేయటానికి మనుష్యుల అవసరం ఏర్పడిందన్న సంగతి మేము ఇంతకు ముందే చెప్పాము సంపదను పెంచటానికి ముడి సరుకు అయితే ఉంది కాని పనిచేయటానికి నిపుణత కల్గిన చేతులు అంటే వ్యక్తుల అవసరం ఏర్పడింది అలాంటి పరిస్థితుల్లో బానిస యుగం ప్రారంభమైంది ఈ యుగం ప్రారంభమయిన కొద్ది సమయంలోనే జాతుల వాళ్ళు బానిసలను ఉపయోగించి వస్తువులను తయారు చేయించే

విధానం ప్రారంభమయింది ఈ విధంగా బానిసలను ఉపయోగించుకోవటం ప్రారంభమవగానే ఆదిమ మానవుడు ఆదిమ కమ్యూనిజం దశ నుండి వికాస క్రమంలో ఒక అడుగు ముందుకు వేశాడు కాని ఆ వికాసమే ఈ వ్యవస్థ నాశనానికి కూడా కారణమయ్యింది బానిసలే వ్యవసాయం శిల్పకళ ఇంకా ఇతర వృత్తులలో చాలా ఎక్కువ కృషి చేశారు గ్రీకు లాంటి ప్రాచీన దేశాలను సర్వసమృద్ధవంతం చేశారు బానిసత్వము అంటే బానిసలే లేకున్నట్లయితే గ్రీకు సామ్రాజ్యము కూడా లేదు (భారతదేశ చక్రవర్తులు లేరు ఇరాన్ చక్రవర్తులు లేరు) ఇంతే కాకుండా గ్రీకు సామ్రాజ్యము రోమన్ సామ్రాజ్యము లేకుండా ఆధునిక ఐరోపా కూడా లేదు బానిసత్వము తప్పనిసరి అయినప్పటికీ మానవజాతి యొక్క ఆర్థిక రాజకీయ బౌద్ధిక వికాసము ముందుకు సాగిందనే విషయం మనం మరచి పోకూడదు పైన ఉదహరించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బానిసత్వం లేకుండా ఆధునిక సమాజవాదము (socialism) లేదనే విషయం మనం రూఢిగా చెప్పవచ్చు. ఆ రోజుల్లో శత్రువుని చంపకుండా వాడిని బానిసగా చేయటంలో ఉద్దేశ్యం సమాజపు ఆర్థిక రాజకీయ బౌద్ధిక వికాసాన్ని చేకూర్చటమేనన్న విషయంలో ఏమి సందేహం లేదు (ఉపనిషత్తుల కాలం నాటి లేక బౌద్ధకాలం నాటి భారతదేశాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు) ఆనాటి సమాజం పరస్పర వైరుధ్యాలతో కూడిన స్వార్థాల మీద ఆధారపడింది అలాంటి స్వార్థాన్ని ప్రతిఘటించటమే కాకుండా బానిసత్వం ద్వారా ఉత్పత్తి అధికమయ్యి ఆ సమాజం అభివృద్ధి వైపు పయనించగలిగింది ఇంతకు ముందు యుద్ధంలో పరాజితులను ముక్కు, చెవులు కోసి గుండెను బయటకు లాగి ఇంకా అనేక క్రూర యాతనలు పెట్టి వాళ్ళను చంపేవారు కనుక ఆ రకమైన క్రూరత్వానికి బదులుగా బానిసలుగానయినా ఆరోగ్యంగా బ్రతకటం కంటె ఆ రోజుల్లో బానిసలకు ఇంకా కావలసింది ఏముంది?*

బానిసలు లేకుండా (అమెరికా మున్నగు దేశాలలో) ప్రత్తిని పండించటం అసంభవం మరి అది లేకుండా ఆధునిక పరిశ్రమల జాడయే లేదు ఈ బానిసలే ఓడిపోయిన దేశాల విలువను కూడా పెంచారు పరాజిత దేశాలు లేకుండా ప్రపంచ వ్యాపిత వ్యాపారం జరిగేది కాదు భారీ పరిశ్రమల స్థాపనకు ప్రపంచ వ్యాప్త వాణిజ్యం చాలా అవసరం ఈ విధంగా బానిసత్వం ఒక మహత్తరమైన ఆర్థిక ఆయుధం బానిసత్వమే లేకున్నట్లయితే ప్రపంచములో కెల్లా అతి పెద్ద ప్రగతిశీల దేశమయిన

---

* ఆర్యభట్టు (క్రీ శ 476) ఒక లెక్క ఉదాహరణలో ఈ విధంగా వ్రాశాడు "16 సంవత్సరాల బానిస యువతి 32 సంవత్సరాల బానిస ఎంతలో లభిస్తాడు "

ఉత్తర అమెరికా కేవలం పితృస్వామిక దేశంగా పరిణతి చెంది ఉండేది ఒకవేళ ఆ రోజుల్లో బానిసత్వాన్ని రూపు మాపినట్లయితే ప్రపంచము అనేక జాతుల జాబితాలో అమెరికా పేరు ఉండి ఉండేది కాదు ”

క్రీ శ 1874లో మార్క్స్ పైన చెప్పిన పంక్తులను వ్రాసినపుడు ఆ కాలము పరిస్థితికి అనుగుణంగా ఉన్నది

## కుటుంబము - వివాహము

రతి సంబంధమయిన స్త్రీ స్వేచ్ఛను తగ్గించటానికి సామూహిక రతి అంటే భయపడిన స్త్రీ మరియు పుత్రికపై హక్కును పొందుటకు గాను పితృస్వామిక యుగంలోనే వివాహ వ్యవస్థ ప్రారంభయ్యింది మేము మొదట చెప్పినట్లు ఒకే వివాహం అనే నియమం కేవలం స్త్రీల పట్లనే కఠినంగా అమలు పరచబడుతుండేది బానిస యుగంలో ఒకే వివాహం అనే వ్యవస్థ అనేక జాతుల్లో అమలులో ఉండేది యూరప్‌వాసులు ఇంచుమించు ఈ వ్యవస్థను ఒప్పుకున్నారు పురుషుడు ఉంపుడు గత్తెను గాని లేక వేశ్యను గాని పొందటానికి మాత్రం ఈ నియమం అడ్డురాదు బానిస యుగంలో బానిస స్త్రీలు తమ సర్వస్వాన్ని తమ యజమానులకు అర్పించేవారు అందుచేత ఈ ఇద్దరి మధ్య వివాహ సంబంధము స్వీకార యోగ్యమయినప్పటికి రతి సంబంధం మాత్రము నిరభ్యంతరంగా సాగుతుండేది ఒకే వివాహమనే వ్యవస్థను సామాజిక పరంగా ఆసియా వాసులు బలవంతంగా ఒప్పుకున్న ఆధారాలేమీ మనకు కనబడవు కాని చరిత్ర ప్రారంభ కాలం నుండి ఇక్కడ బహుపత్నిత్వము ఉన్నట్లు మనకు ఎన్నో ఆధారాలున్నవి హిందువుల ఇరానీయుల చైనీయుల ప్రాచీన గ్రంధాల్లో ప్రాచీన కథల్లో పురుషుడు ఒక స్త్రీ కంటె ఎక్కువ మంది స్త్రీలతో వివాహ సంబంధం పెట్టుకోవటం నీచమైన దురాచారంగా చెప్పబడినట్లు లేక వ్రాసినట్లు మనకు ఆధారాలెక్కడా దొరకవు ఇస్లామ్ మతం మాత్రం పురుషుడు నల్గురు స్త్రీలను వివాహం చేసుకోవచ్చుననే నియమాన్ని ఏర్పరచి ఈ సంఖ్యను తగ్గించటానికి మాత్రం ప్రయత్నం చేసిందని చెప్పవచ్చు కాని బానిసలతో సంబంధం పెట్టుకునే విషయంలో అది కేవలం నియమాలను ఏర్పరచకుండా వాళ్ళ లిస్టును మాత్రం అట్లా బాహాటంగానే ఉంచింది హిందూమతమయితే ఒక్క పురుషుడికి ఉండవలసిన పత్నుల సంఖ్య నిర్ధారించుటకు గట్టి ప్రయత్నమయితే చేయలేదు కాని కృష్ణుడు లాంటి ఆదర్శ పురుషునికి 16 వేల భార్యలు ఉన్నట్లు చెప్పి బహు

పత్నీత్వానికి ధర్మానుమోదితమైన ఉత్సాహం ఇవ్వటానికి ప్రయత్నించింది. ఆదర్శ పురుషులలో శ్రీరాముని కథ ఒక్కటి. ఆ కథలో ఆయన ఏకపత్నీత్వాన్ని కొనియాడారు. కాని శృంగార కాలంలో (క్రీ.పూర్వం రెండవ శతాబ్దం) వాల్మీకి రచించిన రామాయణం మీద పశ్చిమ భారతదేశంలో నాటి పాలకులయిన గ్రీకుల ప్రభావం ఎంతపడిందో ఎవరికి తెలుసు? బహుపత్నీత్వమంటే పురుషులందరూ కలసి, లేకుంటే ఎక్కువ మంది పురుషులు అనేక మంది స్త్రీలను పెండ్లి చేసుకోవటం కాదు. నిజం చెప్పాలంటే సంపదయే అనేక వివాహాలకు కారణం. ధనవంతులయిన శోషక వర్గం వద్ద స్త్రీ భోగ అనుభవానికిగాను అనేక సాధనాలుండేవి.

పితృస్వామికం స్థాపితమయిన దగ్గర నుండి కుటుంబ పెద్ద పురుషుడే అవటం మొదలయింది. మరి అతను సంపదన పరుడు అవడంతో అతని అధికారం పెరిగిన కొలదీ స్త్రీ పురుషుని చరాస్థి అవుతూ వచ్చింది. స్త్రీ అతని భోగ సామాగ్రి అవటం చేత పురుషుడు ఆమె పట్ల ప్రేమ, గౌరవాలు చూపించేవాడు. కాని ఆవిడ కూడా తనలాంటి ఒక ప్రాణి అని ఆవిడ పట్ల అభిమానం చూపించేవాడు కాదు. ఉపనిషత్తుల్లో వ్రాసినట్లు భార్య మీద ఉన్న ప్రేమతో భార్య ప్రియురాలు అవదు కాని అతనికి తన మీద ఉన్న ప్రేమ వలన భార్య ప్రియురాలు అవుతుంది. ("రవై భార్యాయాః కామాయా భార్యా ప్రియంభవతి, ఆత్మనస్తు కామాయి భార్యా ప్రియంభవతి") పురుష ప్రాధాన్యత వలన కుటుంబంలో మగపిల్ల వానికి కౌమరం పెరిగింది. ఆడపిల్లలను అవమానించటం మొదలయ్యింది. ప్రస్తుతము కూడా అదే పద్ధతి కొనసాగుతుంది. మగపిల్లవాడు జన్మిస్తే బాజాభజంత్రీలతో ఉత్సవాలు చేస్తారు. కాని ఆడపిల్ల జన్మిస్థే ఆ కుటుంబంలో ఒక రకమైన దిగులు వ్యాపిస్తుంది. చివరకు తల్లి కూడా మానసిక బాధ పడుతుంది. బానిసయుగం మరియు సామంత యుగంలో బుద్ధుని సమకాలికుడయిన ప్రసేనజిత్తుని కథ ద్వారా కన్య జననం వలన తండ్రికి ఎలాంటి మనోభావం కల్గుతుందో మనకు తెలుస్తుంది. (క్రీ.పూర్వము 563-483) ఆ సమయంలో రాజు బుద్ధుని వద్ద కూర్చుని ఉన్నాడు. ఒక పురుషుడు వచ్చి ప్రసేనజిత్తురాజు చెవిలో ఈ విధంగా చెప్పాడు- "అయ్యా, మల్లికాదేవి గారు ఆడపిల్లను కన్నది." ఆ మాట విని ప్రసేనజిత్తురాజు ఖిన్నుడైనాడు. బుద్ధుడు ప్రసేనజిత్తురాజు దుఃఖాన్ని తగ్గించటానికి ప్రయత్నం చేస్తూ ఈ విధంగా చెప్పాడు- "ఒక్కొక్క స్త్రీ పురుషుని కంటె శ్రేష్ఠురాలు, మేధాసంపన్నురాలు, శీలవతి అవుతుంది. అత్తమామలను ఆదరిస్తుంది, పతివ్రత అవుతుంది."

ఆ కాలంలో కన్య జననం వలన ప్రసేనజిత్తు కేవలం ఖిన్నుడయినాడు కాని ఆయన తరువాత మన భారతదేశంలో ఈ జబ్బు చాలా తీవ్రతరమయింది ముఖ్యంగా రాజ పుత్రులు ఆడ పిల్ల పుట్టగానే ఆ పిల్లకు ఉప్పు నాకించి గాని లేక ముక్కు నోరు మూసి ఆ పిల్లను చంపేవారు ఇపుడు కూడా చాలా ప్రాంతాల్లో అడపాదడపా ఆడపిల్ల పుట్టగానే ఆ పిల్లను చంపివేసే దురాచారం ఆగిపోలేదు

ఆ కాలంలో కుటుంబంలో పురుష పెత్తనం ఉండేది ఎక్కువ మంది పురుషులుంటే కుటుంబంలో జేష్టపుత్రునికి పెత్తనం చేసే హక్కు సంక్రమించేది ఉమ్మడి కుటుంబాలలో అందరినీ సమానంగా చూడటం ఆ కుటుంబ పెద్ద యొక్క ముఖ్య కర్తవ్యం ఆ విధంగానే జరుగుతూ వచ్చింది కాని పెట్టుబడిదారీ విధానం పెరగడంతో అవిభక్త ఉమ్మడి కుటుంబ సభ్యుల పట్ల ఇంటి యజమాని చూపించే సమాన భావం తగ్గుతూ వచ్చింది ఏ జాతి విద్యకు ప్రాధాన్యత నిచ్చిందో ఆ జాతిలో వ్యక్తిగత స్వార్థం పెరిగిపోయింది దానితో అవిభక్త ఉమ్మడి కుటుంబం చాలా నడవడం కష్టమయి పోయింది

## ప్రాచీన భారతదేశంలో వివాహ వ్యవస్థ

నేటి విద్యావంతులు కూడా తప్పించుకోలేని పెళ్ళిళ్లు పేరంటాళ్ళు స్త్రీ పురుష సంబంధాలలో ఆచరించే ఎన్నో హీనపద్ధతులు ఆచారాలు అనాదికాలం నుండి వస్తూనే ఉన్నవి అని అంటారు కాని మన ప్రాచీన గ్రంధాలను పరిశీలిస్తే ఇది పొరపాటు అని మనకు తెలుస్తుంది సమాజాన్ననుసరించి ధర్మం మార్పు చెందుతుంది అని మహాభారత గ్రంధం స్పష్టం చేసింది కృతయుగంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచింది త్రేతాయుగంలో యజ్ఞాలు చేయటం ప్రారంభమయ్యింది ద్వాపర యుగంలో తపస్సుకు జ్ఞానానికి ప్రాధాన్యత ఇచ్చారు కలియుగంలో భక్తికి ఇదే విధంగా వివాహ వ్యవస్థలో కూడా అనేక మార్పులు వచ్చినవి అని చెప్పటానికి ప్రమాణాలు మన ప్రాచీన గ్రంధాలలో పొందుపరచబడి యున్నవి

## మైథున స్వాతంత్ర్యము

ఒక కాలంలో నిద్రతోపాటు మైథునంలో కూడా (రతి) మనుష్యుడు పశువులలాగా వ్యవహరించేవాడు ఇపుడు కూడా అనేక వెనుకబడిన తెగలలో మైథున స్వాతంత్రం

ఉంది కాలిఫోర్నియాలోని ఆదిమవాసులు (ఇండియన్) గత శతాబ్దం వరకు ఈ దశలోనే ఉన్నారు * అమెరికా దేశంలో** చిప్పవే తెగకు చెందిన ఆదిమవాసులు రతి (మైధున) క్రీడలలో సోదరి పుత్రిక తల్లి అనే భేదం కూడా పాటించేవారు కాదు కాదియక్ యజీది మున్నగు ఆధునిక జాతుల్లో అయిరిష్, పారసీలాంటి జాతుల్లో కూడా ఈ విధమైన మైధున స్వాతంత్రం కానవస్తుంది అనేక దేశాల్లో నిన్న మొన్నటి వరకు నవ వధువు ప్రప్రధమంగా తననితాను సామంతునికి సమర్పించుకొనే ఆచారం ఆచరణలో ఉన్నది క్రీ శ 1507లో వ్రాయబడిన ఒక దస్తావేజులో ఫ్రాన్స్ దేశీయుడైన కేంటకో జమీందారీలో ఈ అధికారం ఉన్న సంగతిని గురించి చర్చింపబడి యున్నది ఇటువంటి హక్కు మధ్యయుగంలో కూడా అనేక సామంతులకు ఉండేది సామంతులు అవటం వలన అనేక క్రిష్టియన్ మఠాధిపతులు కూడా ఈ హక్కును ఉపయోగించుకొని భోగసుఖం పొందేవాళ్లు

రతి సంబంధమైన ఈ అధికారాన్ని చూచి మనం ఆశ్చర్యపడనవసరం లేదు మన దేశంలో కూడా ఒకప్పుడు ఇటువంటి విషయాలు ఉన్నట్లు తెలుస్తుంది కాని ఇక్కడ అలాంటి ఉదాహరణలను ఇవ్వటం లేదు ఎందుకంటే సనాతనులు వీటిని బొత్తిగా ఒప్పుకోరు నదిని దాటుతున్నప్పుడే పరాశరుడు సత్యవతితో (నావికుని పుత్రిక)

---

* The Ind genous Ind ans of Ca forn a, Conp e after the manner of nfenor mamma s w thout the east forma ty and accord ng to the cape ce of the moment " Evo ut on of marnage by etoureau 3rd ed t on (p 43)

** The ch ppe ways frequent y co hab t w th the r mother and after stil w th the r s sters and daughters Kad aks wh te n d scrim nate y brothers w th s s ers parents w th ch dren The Carps marned at the somet me mother and daughter The anc ent gnsm marned w thout d stinct on the r mother and s sters ( b d p 65 66)

"Yaz d es a sect of Arabs un te n the darkness w thout heed as to adu try or in cest " ( b d p 44)

"Justin and Tertu l en te that the Panth ous and Pers ans marned e ther our mothers In anc ent Pers a re g on sanct f ed the un ons of a son w th h s mother "

సంభోగించాడనే విషయం అందరికీ తెలిసిన విషయమే * గ్రంధకారుడు ఈ విషయాన్ని దాయటానికి ఎంత ప్రయత్నించినప్పటికీ పుత్రుడు మాత్రం జన్మించాడు

ఋగ్వేద సూక్తికర్త గౌతమ వంశస్థులకు ప్రధమ పూర్వీకుడయిన గౌతముని ప్రజల ఎదుటనే స్త్రీని సంభోగించిన ఉదాహరణలు కూడా ఉన్నాయి

ప్రాచీన కాలంలో అయితే ఋతుకాల సమయమందు స్త్రీ పరాయి పురుషుణ్ని రతి భిక్ష అడగవచ్చు ** శర్మిష్ట ఇదే విధంగా యయాతిని రతి భిక్ష పెట్టమని కోరింది *** ఇంతే కాకుండా అలాంటి రతి భిక్ష పెట్టని వాళ్లను గర్భస్రావము చేసినంత పాపం తగులుతుందని కూడా చెప్పబడి యున్నది బహుశః జన సంఖ్యను వృద్ధి చేయటం ఆ యుగంలో చాలా అత్యవసర కార్యంగా భావింపబడి ఉండవచ్చు స్త్రీ ఉలూచి కూడా అర్జునునితో ఏమని చెపుతుందంటే "ఒక స్త్రీ ప్రార్థన చేసిన తర్వాత పురుషుడు ఒక రాత్రికి ఆ స్త్రీతో సంభోగించటం అధర్మం కాదని" అందుచేత అతనిని రతి భిక్ష పెట్టమని వేడుకుంటుంది **** గురుపత్నితో సంభోగించటం తల్లితో సంభోగించటం మహాపాపమని మన పెద్దలు చెపుతారు కాని ఉత్తముడు రతి శాంతి కోసం తన గురుపత్నితో సంభోగిస్తాడు మరి అది చెడు కార్యమని ఎక్కడా చర్చింపబడలేదు ****** చంద్రుడు తన గురుపత్ని అయిన తారతో రతిక్రీడ సలిపాడు ఫలితం బుధుని జననం ఆ పిల్లవానికి తండ్రి అయ్యేటందుకు గురుశిష్యుల మధ్య తగాదా రేగింది ఆ తగదా తార ఇచ్చిన సాక్ష్యంతో మాసిపోయింది గౌతమముని పత్ని అహల్య ఇంద్రుని సంబంధం లోకమంతటికి తెలిసిన విషయమే కాని గౌతముడు తన భార్యను శాశ్వతంగా వదలిపెట్టలేదు

## వివాహ వ్యవస్థ సనాతనమైనది కాదు

ఆధునిక కాలంలో వివాహ వ్యవస్థ ఒక పవిత్రమైన ధార్మిక వ్యవస్థగా పరిగణింపబడుతుంది కేవలం భారతదేశంలోనే కాకుండా విదేశాలలో పరిస్థితి కూడా

---

* మహాభారతము ఆదిపర్వము (63)
** మహాభారతము ఆదిపర్వము (82)
*** మహాభారతము ఆదిపర్వము (83)
**** మహాభారతము ఆదిపర్వము (214)
***** మహాభారతము ఆదిపర్వము (3)

ఇదే కాని మనం భారతదేశపు ప్రాచీన గ్రంథాలను తిరగవేస్తే వివాహ సంబంధమైన ఇలాంటి భావం ఎప్పుడూ ఉండలేదని స్పష్టమౌతుంది ఇంతకు ముందు మేము పంచశిఖ గంధర్వుడు దేవకన్యకు మధ్య జరిగిన వివాహబంధాన్ని అశ్లీలబంధంగా వర్ణించాము పరిణామాలను చదివినట్లయితే అప్సరసలు దేవకన్యలు ఎవరినీ కూడా శాశ్వతంగా తమ భర్తలుగా అంగీకరించలేదని తెలుసుకోవటానికి మనకు ఎన్నో ఉదాహరణలు దొరుకుతవి ఉత్తర కురు ప్రాంతంలో వివాహ వ్యవస్థ లేనట్లు మహాభారత గ్రంథంలో వ్రాశారు * మహాభారతం తరువాత వ్రాయబడిన అనేక గ్రంథాల్లో ఉత్తరకురు ఒక కల్పిత ప్రదేశంగా చెప్పబడినప్పటికీ ఆ ప్రాంతము మహాత్మ్యము కలదనియు ఆర్యులు భారతదేశంలో ప్రవేశించక ముందు ఉత్తరకురు అనే ప్రాంతంలో ఉండేవారని మనకు తెలుస్తుంది బహుశః ఆ ప్రాంతం పామీర్‌లోని సప్తసింధు ప్రాంతమయి ఉండవచ్చు అక్కడ ఆర్యులు గణతంత్ర వ్యవస్థలో జీవిస్తుండేవారు ఉత్తరకురు ప్రాంతపు స్త్రీలు స్వేచ్ఛాజీవులు అక్కడ వివాహ బంధమే లేదు మహాభారతం అనుశాసనపర్వం-102 నా దర్శనదిగ్దర్శానాన్ని చూడండి అదే మహాభారతంలో మొదట వివాహ వ్యవస్థ లేదని చెప్పబడింది ఒకరి స్త్రీని వేరొకడు కేవలం సంభోగం కోసం తీసికెళ్లవచ్చు. ఉద్దాలకుని భార్యను అతని ముందే వేరొక ముని తీసికొని వెళ్లాడు శ్వేతకేతువు అలాంటి వ్యవస్థను తొలగించటానికి కూడా ప్రయత్నించాడు మహాభారత కథ నాధారంగా శ్వేతకేతువే శాశ్వత వివాహ వ్యవస్థను నెలకొల్పాడని తెలుస్తుంది ఉద్దాలకుడు శ్వేతకేతువు క్రీ పూ 7వ శతాబ్దపు ఋషులు ఇంతకుముందు వివాహ వ్యవస్థ చాలా నియమరహితంగా ఉండేదని మనము గ్రహించగలం

## వివాహ బంధాలు - నాటి అవ్యవస్థ

మహాభారత కాలంలో అవివాహిత కన్యలకు సంతానము కల్గటమే వివాహవ్యవస్థ అవ్యవస్థగా ఉన్నదని చెప్పటానికి మొదటి ఉదాహరణ పాండవుల తల్లి కుంతీదేవి అవివాహితగా ఉన్నపుడే కర్ణుని కన్నది భీష్ముడు కుమారి గంగాదేవికి శంతనుని వలన పుట్టాడు పరాశరునికి కుమారి సత్యవతికి వ్యాసుడు జన్మించాడు ఆ తరువాత ఈ సత్యవతే శంతనునికి రాణి అయ్యింది ** కుంతీదేవి సవతి మాద్రి ఆమె మద్ర దేశీయురాలు అంటే ప్రస్తుత సియోల్ కోట ప్రాంతపు ఘగ్గరా జిల్లా మద్ర దేశ

---

* మహాభారతము - ఆదిపర్వము - 3

** మహాభారతము- ఆదిపర్వము-62 వనపర్వము-306

స్వేచ్ఛాయుత స్త్రీ పురుష సంబంధాలను కర్ణుడు చాలా తీవ్రంగా విమర్శించాడు గాంధారరాజు (మద్రప్రదేశానికి పశ్చిమంగా ఉన్న ఇరుగు పొరుగు ప్రాంతం) శల్యుడు కర్ణుని అపహాస్యం పాలుచేసిన మీదట కర్ణుడు మద్ర గాంధారదేశపు నీచమైన అనవాయితీలను ఆచారాలను దెప్పిపొడిచాడు ఆ ప్రాంతాలు గంగా మైదానప్రాంతం నుండి మొదటే వేరయిపోయినవి మద్ర దేశంలో తండ్రి కొడుకు తల్లి అత్త మామ మేనమామ అల్లుడు పుత్రిక సోదరుడు సోదరి దాసుడు దాసీల మధ్య సామూహిక రతి సంబంధాలు చాలా ఎక్కువ అని కర్ణుని కథనం ప్రకారం మనకు తెలుస్తున్నది అక్కడ స్త్రీలు విచ్చలవిడిగా స్వేచ్ఛగా పురుషులతో తిరిగేవారు అపరిచితునితో కూడా వాళ్ళు ప్రేమ గీతాలు పాడేవారు గాంధార దేశ స్త్రీలలాగా మద్ర దేశపు స్త్రీలు కూడా మద్యము సేవించేవారు నృత్యము చేసేవాళ్ళు అక్కడ వివాహ నియమాలు లేవు తమ ఇష్టప్రకారం భర్తలను ఎన్నుకొనేవారు మద్ర దేశ కన్యలు సిగ్గుపడరు నియమాలు వారికి లేవు

ప్రాత కాలవేళ ప్రథమ స్తుతి కర్తులైన పంచకన్యలలో ఒకరు ద్రౌపది ఆమె బహు భర్తృత్వానికి ఉదాహరణ

సోదరి పుత్రిక మనుమరాలితో వివాహం చేసుకునే పురుషునికి సంబంధించిన అనేక గాథలు మనకు ప్రాచీన గ్రంథాల్లో దొరుకుతవి ఇక్ష్వాకు వంశం నుండి బహిష్కరింపబడిన ఒక కన్య తన బావగారిని వివాహమాడి శాక్యవంశానికి పునాది వేసింది * దశరథ జాతక కథల ననుసరించి** సీత రామునికి భార్య మరియు సోదరి కూడా బ్రహ్మకు తన కుమార్తె సరస్వతి మీద ఆసక్తి ఉండటం పురాణ ప్రసిద్ధ విషయం బ్రహ్మ కొడుకు దక్షుడు అతని కూతురు తన తాతనే అంటే బ్రహ్మనే వివాహమాడింది వివాహంతో నిమిత్తంలేని స్త్రీ పురుష సంబంధాలకు సంబంధించిన అనేక విషయాలు మనకు కనపడతవి

1 (మహాభారతము- ఆదిపర్వము 155) హిడింబితో భీముని సంబంధం తాత్కాలికమైనది వాళ్లకు ఘటోత్కచుడనే కొడుకు పుట్టాడు

2 మణిపూర్ ప్రాంతీయురాలైన చిత్రాంగదతో అర్జునుని వివాహం కేవలం మూడు సంవత్సరాల వ్యవధి వరకు మాత్రమే (మహాభారతము ఆదిపర్వము-215)

---

* "నా బుద్ధచర్యా ను చూడండి

** జాతక కథలు

3 గౌతమ ఋషి-జానపది (అప్సర)తో కృపుడు-కృపీ (ఆదిపర్వము శ్రీ-130)

4 భరద్వాజుడు- ఘృతానీ (అప్సర)తో ద్రోణాచార్యుడు (ఆదిపర్వము-120)

5 వ్యాసుడు-ఘృతానీ (అప్సర)తో శుకుడు (శాంతిపర్వము-324)

6 విశ్వామిత్రుడు-మేనక (అప్సర)తో శకుంతల

7 పురూరవుడు- ఊర్వశి (అప్సర)తో ఏడుగురు పుత్రులు (హరివంశము-25)

8 అర్జునుడు -ఊర్వశి (అప్సర). అర్జునుడు ఆమె ప్రార్థనను తిరస్కరించాడు అందుచేత ఊర్వశి అతనిని శపించింది ఆ కారణం చేత అర్జునుడు ఒక సంవత్సరం పాటు నపుంసకుడిగా ఉండిపోయాడు

ఇంతేకాకుండా పాండవుల కాలంనాటికి దేవర న్యాయమనే ఒక నియమం అమలులో ఉండేది దీని ప్రకారం ఒక స్త్రీ తన బ్రతికి ఉన్న లేక చనిపోయిన పతి పేరు మీద మరిది నుండి వీర్యదానము పొంది సంతానవతి కావచ్చు. ధృతరాష్ట్రుడు పాండురాజు ఈ విధంగానే వ్యాసుని వలన పుట్టారు బలిచక్రవర్తికి సంతానం లేకపోతే ఆయన తన భార్య సుదేష్ణను గౌతమునితో సంభోగింపజేసి వారి వలన అంగ వంగ కళింగ సుహ్మా అనే పుత్రులను పొందాడు (ఆదిపర్వము-104) శారదండాయనుడనే రాజు త్రోవన వెళుతున్న బ్రాహ్మణుని పిలిచి తన భార్యతో సంభోగింపజేసి వారి వలన సంతానాన్ని పొందాడు సుదాసుడు అనే రాజుకు పిల్లలు లేరు అతడు తన భార్య దమయంతిని వశిష్ఠునితో సంభోగింపజేసి సంతానాన్ని పొందాడు (మహాభారతము-ఆదిపర్వము 122) 'దేవర అనే శబ్దం చాలా పురాతనమైనది రష్యన్ భాషలో కూడా దేవ శబ్దం భర్త తమ్మునికి ఉపయోగింపబడుతుంది యాస్కుడు తన నిరుక్తంలో (నిరుక్తము) "దేవర కస్మాత్ ద్వితీయోవర ఉచ్చతే (మరిది అవడం ఎందుకు?-ఎందుకంటే అతను రెండవ భర్తలాంటి వాడు) అని చెప్పాడు దీని ద్వారా భర్తలేని వదినగారి మీద మరిదికి ఉన్న అధికారం స్పష్టమౌతుంది వాల్మీకి రామాయణంలో మారీచుని వధ జరుగుతున్నప్పుడు సీత లక్ష్మణుని రాముని సహాయం కోసం వెళ్లమనగా అతడు తటపటాయిస్తున్నాడు అంత సీత "రాముడు మరణిస్తే నీవు నన్ను పొందాలని చూస్తున్నావు అందుచేత నీవు రామునికి సహాయం చేయటం కోసం వెళ్ళుట లేదు" అని లక్ష్మణుని నిందిస్తుంది అదే రామాయణంలో రావణుని భార్య మండోదరి విభీషణుని భార్య అవడం వాలి భార్య తార సుగ్రీవుని భార్య అవటం మనకు తెలుసు

## పత్నీ దానము

గ్రీకుచరిత్రలో తమ ప్రియమిత్రుణ్ణి సత్కరించటానికి యజమానులు తమ భార్యలను మిత్రులకు అప్పగించే అనేక ఉదాహరణలు ఉన్నవి సోక్రటీస్ తన భార్య జంతిప్‌ను (Zant p) తన మిత్రుడు అల్కివియాదిస్‌కు భోగించటానికి ఇచ్చాడు ధర్మం పేరుతో చేయబడిన ఇటువంటి దానాలను సంబంధించిన అనేక ఉదాహరణలు మన ప్రాచీన గ్రంథాల్లో ఉన్నవి

1 యవనాశ్వుడనే రాజు తన ప్రియపత్నిని దానమిచ్చి స్వర్గాన్ని పొందాడు (మహాభారతము- శాంతిపర్వము 234)

2 మిత్రసహుడు తన భార్యను వశిష్ఠునికి ఇచ్చి స్వర్గాన్ని పొందాడు (మహాభారతము- శాంతిపర్వము 234)

3 సుదర్శనుడు అతిథి సేవార్థం తన భార్యను దానం చేసి అమరకీర్తిని పొందాడు

ఈ విధంగా మన భారతదేశంలో స్త్రీ పురుష సంబంధాలలో ఎన్నో పద్ధతులు ఉండేవి వేరు వేరు సామాజిక పరిస్థితులు ఉన్న దేశాలలోను జాతులలోను కూడా ఈ ఆచారాలను చూడగల్గుతాం

## ఆయుధాలు, పనిముట్లు

క్రీస్తుపూర్వం 4000 సంవత్సరాల నాడు ఈజిప్టులో పిరమిడ్ నిర్మాణం జరిగే కాలంలో ఆ ప్రజలకు రాగి ఇనుము గురించి తెలుసు ఆ కాలంలో ప్రపంచం ఈ భూ ప్రపంచంలోని కనీసం ఒక దేశమయినా రాగిని ఉపయోగించేదని మనం స్పష్టంగా చెప్పగలం కాని రాగిని కనిపెట్టిన కాలం ప్రత్యేకించి ఇది అని చెప్పటం అసంభవం క్రీ పూర్వం 4000 సంవత్సరాల నాడు రాగిని ఉపయోగిస్తున్న విషయాన్ని ఖచ్చితంగా చెప్పగలం ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోను అన్ని జాతులలో కూడా తామ్ర యుగం ఒకేసారి ప్రారంభము కాలేదని మనం గుర్తించుకోవలె అమెరికా దేశపు ఇంకా అజేలక మాయా అనే నాగరిక జాతులు క్రీ శకం 16వ శతాబ్దం నాటికి రాగి ఇత్తడి యుగంలో ఉన్నారు గత శతాబ్దం వరకు ఆస్ట్రేలియా వాసులు ఇనుము ఉపయోగించేవారు కాదు వాళ్ల దేరాలకు ప్రక్కన బంగారపు తునకలు పడి ఉన్నా వాళ్ళు ముట్టుకునేవారు కాదు క్రీ పూర్వం 1500 సంవత్సరాల నాడు ఇత్తడిని కనుగొన్నారు ఆ సమయంలోనే

ప్రపంచంలోని వివిధ జాతీయులు దానినుపయోగించడం ప్రారంభించలేదు క్రీ పూ 1400 సంవత్సర ప్రాంతంలో కనిపెట్టిన ఇనుము పరిస్థితి కూడా ఇంతే నాగరికతలో ముందంజ వేసిన ఈజిప్టు మెసపటోమియా సింధులోయ ప్రాంతాల్లో కూడా బానిస యుగం ప్రారంభ దశ వరకు ఇత్తడినిగాని తదితర లోహాలనుగాని కనిపెట్టలేదు అందుచేత ఆ యుగంలో ఆయుధాలకు ఉపయోగించే లోహాలలో చెప్పుకోతగ్గ పెద్ద మార్పు రాలేదు కాని పనితనం పదును మొదలైన వాటిలో మార్పు వచ్చి ఉండవచ్చు.

## ఆస్తి

పితృస్వామిక సామంతవాద యుగపు సంధి కాలమే బానిసయుగం పితృస్వామిక యుగాన్ని గూర్చి చరిత్రాధారాలు చాలా తక్కువ అందుచేత సామెతలు యూదులు ఆధునిక కాలపు వెనుకబడిన తెగలవాళ్ల జీవితాన్ని ఆధారంగా చేసుకుని పితృస్వామిక యుగం ఆనాటి జీవిత విధానాన్ని చర్చించడానికి ప్రయత్నాలు చేశారు కాని సామంతయుగంలో ప్రవేశించేసరికి మధ్యాహ్నానికి కాకపోయినా కనీసం అరుణోదయానికి వచ్చేస్తాము బానిసయుగంలో ఆస్తి ఉత్పత్తి సాధనాల మీద ఒకే వర్గపు అధికారం చెలామణి అయ్యే విషయంలో పెద్ద మార్పేమీ లేదు పితృస్వామిక యుగంలోలాగా అపుడు కూడా ఆస్తిమీద పురుషాధికారము వంశపారంపర్య హక్కులు అమలులో ఉండేవి పశువుల పెంపకం వ్యవసాయం వృత్తులు వస్తువుల మారకం మున్నగునవి ధనార్జనకు మార్గాలు ఆస్తిపరునకు తన ఆస్తిని దాని విక్రయాలు చేయటానికి అధికారం ఉండేది

## వృత్తులు- చేతిపనులు

వ్యవసాయానికి అనేక వ్యక్తులు అవసరం ఉంటుంది వివిధ వృత్తులను అభివృద్ధి చేసి ధనం సంపాదించాలనే ఒక విశిష్ట ఉద్దేశ్యముతోనే బానిస వ్యవస్థ వ్యాప్తిలోకి వచ్చింది

### హస్త కళలు

బానిస యుగంలో వ్యవసాయము చేతిపనులు నగరాలు గ్రామాలు ఏర్పడిన సంగతిని మేము ముందుగానే చెప్పాము ఈనాడు కూడా వెనుకబడిన తెగలవాళ్ళు ఏదో ఒక చేతి వృత్తిని ఏవిధంగా చేస్తూ ఉంటారో అదేవిధంగా ప్రాచీన కాలంలో

కూడా చేతిపనులు ఒక గృహంలోని సభ్యులందరూ చేసేవారు అప్పుడు ద్రాక్షపండ్ల నుండి సారాయి ప్రతి ఇంట్లోను తయారయ్యేది కాని మేలు రకమైన వస్తువులకు గిరాకి పెరగటం వలన నిపుణుల అవసరం ఏర్పడింది బానిస యుగంలో బానిసలో సంకరజాతి వాళ్లో స్వయంగా యజమాని వర్గమూ వస్తువుల తయారీ బాగా నేర్చుకుని నిపుణులైన వృత్తిపనివారు అయ్యే వారు ముఖ్యంగా భారతదేశంలో సామంతవాద యుగంలో పరాజితులు బానిసలయ్యేవారు ఆర్యులు మొదట బట్ట నేయటం కుట్టటం ఇంకా ఇతర వృత్తులు చేస్తుండేవారు కాని ఇపుడు ఆ వృత్తులను వదలిపెట్టారు

పితృస్వామిక యుగానికి అంతిమ దశలో బానిస వ్యవస్థ ప్రారంభం కాగానే సమాజంలో యజమాని బానిస అనే రెండు వర్గాలు ఏర్పడినవి దానితోపాటు శ్రమ విభజన జరిగింది బానిసల శ్రమ దోపిడి చేయబడింది యజమాని పని చేయించటం దోపిడి చేయటం మాత్రమే సమాజంలో ఆర్థిక ప్రగతి చాలా బాగా పెరిగింది చేతి వృత్తులు అభివృద్ధి చెందినవి ఇపుడు బానిస యుగంలో రెండవ శ్రమ విభజన జరిగింది దీని ఫలితంగా వ్యవసాయం నుండి చేతి వృత్తులు వేరయినాయి కొంత మందికి చేతి పనులు చేయటం తప్పనిసరి అయినది భారతదేశంలోని గ్రామాల్లో నివసించే వడ్రంగి కమ్మరి కుమ్మరి చాకలి మంగలి మున్నగు వృత్తి పనివారు తమ తమ వృత్తి పని వారల మధ్యనే వివాహ సంబంధాలు పెట్టుకొని తమంతట తామే ఒక ప్రత్యేక కులం వాళ్ళు అయ్యారు ఉత్పత్తిదారుడు వినిమయ దారుని మధ్య వ్యాపార వర్గము అనబడే శ్రమ విభజన ఈ కాలంలోనే ప్రారంభమయినది కాని ఈ వ్యాపార వర్గం ఒక విశిష్ట వర్గంగా రూపొందించటం సామంత రాజుల యుగంలోనే ప్రారంభమయినది బానిస యుగంలో వస్తువుల కొనుగోలు విక్రయం అనే బాధ్యతను స్వీకరించే వ్యాపార వర్గం లేనప్పటికీ వినిమయం చాలా భారీ ఎత్తున పెరగడంతో వివిధ వృత్తులకు చాలా ప్రోత్సాహం లభించింది

## వాణిజ్యము

పైన మేము చెప్పినట్లు వాణిజ్యము ఒక స్వతంత్ర వృత్తిగా పరిణతి చెందలేదు కాని ప్రతి ఒక్క వృత్తిదారు ఊరూరా తిరిగి లేక సంతలో గాని తన సరుకును తన అవసరానికి పనికి వచ్చే ముడి సరుకుగా ఉపయోగపడే లోహాలతో మారకం చేసేవాడు ఈ వాణిజ్యంలో నిర్జీవ పదార్థాలు పశువులు ఇంకా ఇంకా దాస దాసీలను కూడా

వ్యాపార వస్తువులుగా మార్పిడి చేసేవారు నాణాలు లేకున్నప్పటికి వస్తువులను వడ్డీకి ఇస్తుండేవారు నాణాలకు బదులుగా వస్తువు విలువ మీద వడ్డీని నిర్ధారించేవారు నాల్గవ భాగము లేక సగభాగము ఆరు నెలలకు ఇచ్చే షరతు మీద ధాన్యం అప్పుగా తీసుకొనే పద్ధతి భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పుడు కూడా అమలులో ఉంది

## వర్గము- వర్గ సంఘర్షణ

బానిసత్వము స్థాపితమయిన తరువాత పీడక పీడిత వర్గాలు కూడా ఉద్భవించినవి ఇంతే కాకుండా పితృస్వామిక యుగం స్థాపితమయిన తరువాత ఇంతకు ముందున్న వర్గరహిత సమాజం అంతమయ్యింది దానికి బదులుగా సమాజంలో వర్గాలు స్థాపితమయ్యాయి సమాజంలో వర్గం అంటే ఏమిటి? అనేక వ్యక్తుల సముదాయం ఒక రకమైన పని చేస్తారు ఉత్పత్తిలో ఒకే రకమైన సంబంధాలు కలిగి ఉంటారు ఈ సంబంధాలను వారి శారీరక (శ్రమ ఉపకరణాలు) వారు వాడే పనిముట్లు వ్యక్తం చేస్తాయి "

ధనవంతుడు దరిద్రుడు బానిస యజమాని పాలకుడు పాలితుడు వీళ్ల వర్గాలు వేరు వీరి స్వార్థాలు వేరు కనుక వీరి మధ్య సంఘర్షణ జరగడం తప్పనిసరి ఆ సంఘర్షణ ఇంతవరకెప్పుడూ తీవ్ర రూపము దాల్చలేదు ఎందుచేతనంటే దరిద్రులు పాలితులు శోషితులలో ఆస్తి హక్కు తారతమ్యాన్ని నెలకొల్పి వారిని తన శత్రువైన వర్గాన్ని ఎదురించటానికి తగిన శక్తివంతులు కానివ్వలేదు ఇంతేకాక బానిసల పట్ల ఇతరులకు సానుభూతి కూడా లేదు ఎందుచేతనంటే బానిసలలో చాలామంది ఇతర జాతీయులు మరియు శతృవర్గీయులు పీడితులు పాలితులు దరిద్రులు ఒకే అభిప్రాయంతో తమ విరోధ వర్గంతో పోరాడనప్పటికీ తమ మీద దౌర్జన్యం ఎక్కువ అయినప్పుడు మాత్రం వారు తమ విరోధ వర్గంతో విడి విడిగా యుద్ధాలు చేసేవారు ఈ అపరాధానికికాను పాలకులు వారికి కఠిన శిక్ష విధించేవారు

ఆ కాలంలో వర్గహద్దులు తిన్నగా ఉండక వంకర టింకరగా ఉండేవి కొన్ని సమాజాల్లో పీడిత పీడక వర్గాలుగా ప్రజల విభజన జరుగలేదు తమ శ్రమతో పీడిత వర్గం సమాజాన్ని సమృద్ధివంతంగా చేస్తున్నప్పటికీ వాళ్ల స్థితి మాత్రం దిగజారిపోయింది కాని వారి సంఖ్య మాత్రం పెరుగుతూ వచ్చింది

బానిస యుగం సామంతయుగాల్లో బానిసలకు యజమానులకు మధ్య ఒకే రకమైన వర్గ సంఘర్షణలుండేవి వాటిని గూర్చి మేము ముందు ప్రకరణలో వివరిస్తాము

## రాజ్యము- పరిపాలన

రాజ్యాధికారము బానిసల యొక్క యజమానుల చేతుల్లో ఉంది కనుక బానిసలను కంట్రోలు చెయ్యటమే పాలకుల ముఖ్యమైన పని ఆనాటి సమాజంలో బానిసలు యజమానులే కాకుండా స్వేచ్ఛ కల్గిన వ్యక్తుల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉండేది సమాజం మీద వాళ్ళ ప్రభావం చాలా ఎక్కువగా ఉండేది బానిసల కంటే వాళ్లను ఉన్నతులుగా భావించేవాళ్ళు వ్యక్తిగత ఆస్తి విలువ పెరుగుట వలన ఈ స్వేచ్ఛ కల్గిన వ్యక్తులు కూడా డబ్బున్న సోదరులను ఉన్నతులుగా భావించేవారు ఏ విధంగా బానిసలు వీరిని ఉన్నతులుగా భావించేవారో అదేవిధంగా ఈ స్వేచ్ఛ కల్గిన వ్యక్తులు డబ్బున్న సోదరులను ఉన్నతులుగా భావించేవారు బానిస యుగం పితృస్వామిక యుగానికి ఒక రకంగా అభివృద్ధి రూపము కాని బానిసయుగ ప్రభుత్వము కూడా పితృస్వామిక యుగ పద్ధతిననుసరించే నడచింది అప్పటి వరకూ వ్యక్తి ఏకాధిపత్యము పూర్తిగా స్థిరపడలేదు ప్రభుత్వము ఉన్నత వర్గీయుల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నప్పటికీ అది తన వర్గపు చిన్న సోదరులను మాత్రం బొత్తిగా ఉపేక్షించలేదు తన వర్గములోని చిన్న సోదరులను మత సంబంధమైన సమాజ సంబంధమైన ఉత్సవాలలో గౌరవించి వారి అభిమానాన్ని పెంచి వాళ్లను బానిసల నుండి విడదీయడానికి ప్రభుత్వము ప్రయత్నించింది

## మతము

సామంతయుగ మతము బానిసయుగ మతములో అట్టే తేడా లేదు గనుక దానిని గూర్చి ముందు చెపుతాము "ధారణాద్ ధర్మ మిత్యాహుః" (ధరించేది కనుక దానిని ధర్మం అంటాము) అనేది సరైన మాట మతము ప్రగతి శీల సమాజాన్ని గట్టిగా బంధించాలి అనుకొంటుంది ప్రగతిశీల సమాజం ప్రభుత్వ వర్గ స్వార్థాన్ని అణచి వేయకుండా ఉండేటట్లు బానిస యుగంలో మతం ప్రయత్నం చేసింది యజమానుల అత్యాశల మీద బానిసల దృష్టి పడకుండా ఉంచటానికి కూడా మతము ప్రయత్నం చేసింది

## 5వ అధ్యాయము

# నాగరిక మానవ సమాజము-II

### సామంతవాద యుగము

సమాజము పరస్పర విభిన్న స్వార్థపర వర్గాలుగా విభజింపబడింది సమాజ పరిపాలనాధికారము లేక రాజ్యాధికారము ధనవంతుల హస్తగతమైనది దీనులు హీనులు బానిసలు పేదవాళ్లను తమ ఆధీనంలో పెట్టుకొనుటకు ఈ సంపన్నులు ఏర్పాట్లు చేశారు కాని ధనవంతుల స్వార్థాలన్నీ ఒకే రకంగా ఉండవు వారు వేరు వేరు ప్రాంతాల్లో వ్యాపించి ఉన్నారు విజయము మానవాపహరణ కోసం వాళ్ల మధ్య ఎల్లప్పుడూ యుద్ధాలు జరుగుచుండేవి అప్పుడు యుద్ధం చేసే దళాలు గణయుగంలో బాగా చిన్నవిగా ఉండేవి కావు శత్రు సైన్య బలానికి అనుగుణంగా ప్రతి రాజ్యం తన సైనిక శక్తిని పెంచవలసి వచ్చేది కొమ్ము ఉన్న జంతువొకటి తనని తాను రక్షించుకోవటానికి ఏ ప్రయత్నమైనా చేయటానికి ఎలా వీలుంటుందో అదే విధంగా మొట్టమొదటలో సైనికుడు తనకు తానే సేనాధిపతిగా వ్యవహరించేవాడు తన సాధారణ ఆయుధాలతో యుద్ధంలో పోరాడేవాడు సైనికుల సంఖ్య వందల నుండి వేల స్థాయికి పెరిగినపుడు చాలా శక్తివంతమైన ఆయుధాల ఉపయోగం ప్రారంభమైనది అలాంటి సమయంలో సైనికులను సంఘటిత పరచి వారికి ఆయుధాల ఉపయోగానికి అవసరమైన శిక్షణ సామూహిక ధైర్యము ఇవ్వడం అవసరమయ్యింది చాలా తెలివైన మహావీరుడు అనుభవశాలి మాత్రమే ఈ పని చేయగలడు పితృస్వామిక యుగం అటువంటి నాయకులకు శిక్షణనిచ్చే పాఠశాలగా పనిచేసింది ఈ గుణాలు కల్గిన మగవారికి (పితృలకు) ముందుకు వెళ్లటానికి సంపూర్ణమైన అవకాశం ఉండేది ఎందుచేతనంటే లబ్ధిపొందే వారికి లోభం కూడా ఎక్కువ ఉంటుంది క్రొత్త యుద్ధాలు ప్రతిసారీ వారికి ఈ అవకాశం ఇస్తూనే వచ్చిన పని గౌతమ బుద్ధిని సమకాలికుడయిన ఒక రాజు కథ వల్ల మనకు ఉదాహరణోపేతంగా తెలుస్తుంది బుద్ధుని శిష్యుడు అయిన రాష్ట్ర పాలుడు కురు (మీరట్ కాశ్మీర్) రాజైన కౌరవ్యణ్ణి ఈ విధంగా అడిగాడు (రట్టపాలసుత్తి (మజ్ఝిమనికాయ 242))

నీయందు అత్యంత శ్రద్ధ విశ్వాసము కల్గిన ఒక వ్యక్తి తూర్పు దిశ నుండి వచ్చి- 'రాజా నేను తూర్పు దిక్కు నుండి వచ్చాను అక్కడ నేను అధిక జనాభా కల్గిన సమృద్ధవంతమైన దేశాన్ని చూశాను అక్కడ గుంపులుగా ఏనుగులు గుర్రాలు సైనికులు ఉన్నారు అక్కడ అనేక ఏనుగు దంతాలు మృగ చర్మాలు ఉన్నవి అక్కడ సహజ కృత్రిమ బంగారం చాలా ఉంది స్త్రీలు చాలా సులభంగా దొరుకుతారు ఆ దేశాన్ని మీ సేన జయించగలదు మహారాజా కలకాలం జీవించండి అని చెపితే మీరేం చేస్తారు?" అని అడిగాడు

"దాన్ని జయించి నేను ఆ రాజ్యాన్ని కూడా పరిపాలిస్తాను "

తమ దగ్గర ఎంత సంపద ఉన్నాగానీ తృప్తి చెందని లోభగుణానికి కౌరవ్యుడు చెప్పిన మాట ఒక మంచి ఉదాహరణ ఒక దేశంతో వేరొక దేశానికి సహజ శతృత్వం లేకున్నా ఒక దేశం వేరొక దేశానికి శతృ రాజ్యంగా మారటానికి ఆ దేశంలోని అధిక సంపత్తి సైనికులు మరియు స్త్రీలు చాలు

సమాజ లాభం కోసం తమను తాము రక్షించుకోవడానికి లేకుంటే పగ తీర్చుకోవటానికి గణయుగంలో యుద్ధాలు జరిగేవి కౌరవ్య రాజు లాగా కేవలం పరాయి ధనం స్త్రీ యెడల ఉన్న వ్యామోహంతో యుద్ధాలు జరిగేవి కావు వ్యక్తిగత ఆస్తి హక్కును తరతరాల నుండి పెంచి పోషించిన స్వార్థం ఫలితంగా లోకనాయకుడు లోభాంధుడయ్యాడు తనలోభాన్ని సాధించే మార్గమే అతనికి న్యాయం ఈ యుద్ధంలో విజయం సాధించిన సేనా నాయకుని ఖ్యాతి అయితే పెరిగేది కాదు గాని తన వ్యక్తిగత ఆస్తిని శాసనాధికారాన్ని పెంపొందించుకొనుటకు మంచి అవకాశం దొరికేది ఈ సేనానాయకుని సామంతులే శాసనాధికారాన్ని నిర్వహించే సూత్రధారులయ్యేవారు వీరే అటు పిమ్మట తమ జనం కోసం శాసనదండాన్ని హస్తగతం చేసుకుని రాజ్యాన్ని స్థాపించటంలో సఫలీకృతులయ్యారు ప్రాచీన ఈజిప్టు సింధు లోయ ప్రాంతాల్లో పితృస్వామిక యుగం బానిస యుగంలో నాయకులు రాజ్యాన్ని స్థాపించడం మనకు తెలిసి న విషయమే కాని ఈ ప్రాంతాలకు వెనుక వైపున ఉన్న ఇండో గ్రీక్ నాగరికత వ్యాపించి యున్న ప్రదేశాలలో మాత్రం పితృస్వామికం అపుడపుడు రాజతంత్రంగాను అపుడపుడూ ప్రజాతంత్రంగానూ రూపొందుతూ వచ్చాయి భారతదేశంలో పంజాబు ఉత్తరప్రదేశ్ బీహార్ సమీప ప్రాంతాల్లో గణతంత్ర వ్యవస్థను గూర్చి మేము ఇంతకు ముందే చర్చించాము భారతదేశ నివాసులలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జాతుల

కలయిక వలన వర్గ భేదమనే సమస్య తలెత్తక పోయినట్లయితే ఈనాడు మనం చూస్తున్నంత మేరకు గణముల పరంపర అంటే కుల వ్యవస్థ విస్తృతమయి ఉండేదికాదు

సామంత వ్యవస్థను కూడా ఇక్కడ విస్తృత అర్థంలో తీసుకుంటున్నాము పెట్టుబడిదారీ యుగానికి ముందున్న గణ రాజ్యాలు రాజరికాలు కూడా ఈ సామంత వ్యవస్థలో ఇమిడియున్నవే అది పీడకవర్గమయిన ధనవంతుల హితము కొరకు రాజనీతి సైనిక శక్తిని రాజ్యం పేరుతో ఉపయోగిస్తూ ఉండేది

ఈ సామంతయుగాన్ని ప్రగతికాములైన రచయితలు ధర్మానుసారంగా నడిచేలోకము అలుపు లేకుండా ప్రశంసిస్తూ ఉండేది వాళ్ళ దృష్టిలో అదే సత్యయుగము అదే మన స్వర్గయుగం కాబట్టి దానిని జ్ఞప్తికి తెచ్చుకొని ఆనందించే వాళ్లు ఇపుడు కూడా అటువంటి వాళ్లు ఉన్నారు

ఈ యుగంలో సంస్కృతి వికాసం పొందింది అంతకు ముందున్న యుగాలతో పోల్చి చూస్తే ఈ వికాసము గతిలో కమ్మటి భ్రమ ఉన్నది ఇది ఎందుకు జరగదు కేవలం తన నిత్యావసరాలను భర్తీ చేసుకొనుట కొరకే ఇపుడు మానవుని జీవితం వ్యర్థం అవడం లేదు ఇపుడు అతని నిత్యావసర పనులను చేయటానికి బానిసలు నౌకర్లు సిద్ధంగా ఉన్నారు కూలీలు తమ పనులు తామే చేసుకోకూడదనే క్రొత్త దురాచారం సామంతయుగంలోనే ప్రవేశించినది జీవితావసరాలకు సంబంధించిన ఇబ్బంది లేకుండుట వలన సాహిత్యము కళలు తత్వశాస్త్ర వికాసంలో చాలా మంది తమ శ్రమను సమయాన్ని ఉపయోగించేవారు నరకతుల్యమైన అనేక యాతనలను అనుభవించి అధిక సంఖ్యాకులైన బానిసలు శ్రమజీవులు ఉత్పత్తి చేసిన ధనాన్ని అనుభవిస్తూ శరీర శ్రమను చేయని కొందరు వ్యక్తులు సాహిత్యము కళలు తత్వశాస్త్రాన్ని రూపొందించినారు కాని తమ కృతులలో ఆ శ్రమ జీవులను మరచిపోయి సామంతులను ప్రభువులను ప్రసన్నులు అమరులు చేయటానికే ఈ సాహిత్యవేత్తలు తత్వవేత్తలు కళాకారులు తీవ్ర కృషి చేశారు ఈజిప్టు దేశంలోని రాజుల ఆత్మను శరీరాన్ని అమరం చేయటం కొరకు కళలు ప్రారంభమయినవి ఈ సామంతులే తరువాత దేవతలయినపుడు వాళ్ళ కొరకు మతపరమైన కళను విస్తృతంగా నిర్మించారు సామంతయుగంలో సర్వోత్తమ కళల ప్రయోజనం వాస్తవికతను చూపించి సమాజాన్ని చైతన్యపూరితం చేయటానికి కాదు కాని సమాజ సమస్యలను ప్రజలచే మరిపింప చేయటం సమాజంలోని వర్గ స్వార్థానికి కారకులయిన అన్యాయాలు అత్యాచారాలను ప్రజలకు కనుపించనీయక వారి కళ్ళు కప్పటం వాస్తవికత నుండి ప్రజల ధ్యాసను మళ్ళించి ఊహా ప్రపంచంలో

విహరింప చేయటం మాత్రమే నాటి సాహిత్యకళ తత్వశాస్త్రము యొక్క ముఖ్య ప్రయోజనంగా ఉండేది కాని ఒక వేళ ఎవరయినా సాహిత్యవేత్త కళాకారుడు తత్వవేత్త పైన చెప్పిన విధంగా కాకుండా భిన్నంగా ఆచరించిన యెడల అది మినహాయింపు అలాంటివారి కృతులు తెరమరుగైపోయాయి ప్రజలు వాటిని మరచిపోయారు సత్యం ఏమిటంటే సామంతయుగ కళకు నాయకుడు సామంతుడు అతని వర్గీయులు రాను రాను సామంతరాజు స్వార్థాన్ని రక్షించాలనే ధ్యాస సాహిత్యవేత్తల్లో కళాకారుల్లో తగ్గిపోతూ వచ్చింది

## వివిధ దేశాలలో సామంతయుగం

**ఈజిప్టు**

ఈజిప్టు చరిత్రను చూస్తే మొట్టమొదట గణపెద్ద తన అధికారాన్ని పెంచుకుని శక్తిశాలి అయిన సామంతరాజు అయినట్లు మనకు అర్థం అవుతుంది దీని తర్వాత ప్రజల దృష్టిని ఈ లోకాన్నుంచి తప్పించి పరలోకం వైపుకు ప్రభువుల సామంతుల దోపిడీ పీడన అన్యాయాల నుండి దేవతల వైపుకు వాళ్ళు వొసగే వరముల వైపుకు మళ్ళించారు ఈ కాలంలో థెవిస్ ప్రాంతపు రోహిత రాజుల పలుకుబడి చాలా పెరిగింది (క్రీ పూ 4 000) తరువాత అంతరంగిక పరిస్థితి బయటి పరిస్థితి పెరుగుతున్నా జనాభా లోభము వలన పాలకులు తమ దృష్టిని యుద్ధము విజయము వైపుకు మరలించారు థోబా రోహితులు తమ సేనను నడిపించ గలిగేవారు కాదు అందుచేత వాళ్ల అధికారాన్ని తొలగించి సేనాధిపతులే ప్రధాని రాజులయ్యారు

మొదట ఈజిప్టు సమాజంలో గొప్ప రాజును దేవాంశభూతుడనియు దేవతల సంతానమనియు భావించేవారు రాజు సేనాధిపతులు యావత్తు భూమికి హక్కుదార్లుగా ఉండేవారు జనాభాలో చాలామంది బానిసలు నిమ్న జాతీయులే ఇంతకు ముందున్న పురోహితులు వారి సహాయకులు సాయుధవీరుల సమాజంలో ఎక్కువగా ఉండేవారు సాధారణ ప్రజలు అనగా రైతులు కమ్మరి వడ్రంగి వ్యాపారి బానిసల జీవన పరిస్థితులు బాగుండేవి కాదు దోపిడీకి గురై అత్యాచారాలను సహిస్తూ విసుగు చెందిన మీదట ఒక రోజున తిరుగుబాటు చేస్తారు అపుడపుడూ ధర్మాపరాయణుడు భవిష్యద్రష్ట అయిన నాయకుడు బయలుదేరి పీడితులను సమర్థిస్తూ చిన్న కంఠంతో నెమ్మదిగా పిలుపునిస్తాడు అపుడపుడూ తండ్రీ- కూతురు సంబంధాన్ని రాజు- ప్రజల సంబంధంగా పరిగణించే రాజులు కూడా కానవచ్చేవారు క్రీ పూ 2850లో హెంకూ అటువంటి మంచి రాజు

అతను ఆకలితో అలమటించేవారికి రొట్టె దిగంబరులకు బట్ట పంచి ఇచ్చేవాడు ఆయన తన రాజ్యంలో నిమ్న వర్గీయులను ఆఫీసర్లుగా నియమించేవాడు ఆయన బలహీనులను బాధించలేదని అనాధులను భయపెట్టలేదని ప్రాచీన శిలాశాసనాల ద్వారా తెలుస్తుంది ఆయన గ్రామీణులకు హితుడు

ఆ రాజు ఇంత మంచివాడు అయినప్పటికీ ఆ ప్రజలలో వ్యక్తిగత ఆస్తిని పెంచుకోవాలన్న ఆశ చాలా పెరిగింది ఆయన చెప్పిన ఈ క్రింది వాక్యాల ద్వారా ప్రజలలో లోభం ఎంత పెరిగిందో మనకు తెలుస్తుంది "వాళ్ళు లజ్జావిహీనులు ప్రతివాడు తన ప్రక్కవాని వస్తువులను దోచుకోవాలనుకుంటాడు సత్కార్యాలు చేసే మనుష్యులు కనిపించటం లేదు ప్రపంచంలో చెడు చేసేవాళ్ళే ఎక్కువ"

ఆ యుగంలో ఈజిప్టు ప్రజలందరూ ఇంచుమించు గ్రామాల్లో నివసించే వారు భూమిశిస్తు భూపంపిణీ కోసం ఈజిప్టీయులకు రేఖాగణితం అవసరమయ్యింది అవసరమే క్రొత్త విషయాల్ని కనుగొనటానికి ప్రేరణ అవుతుంది ప్రపంచంలోని అనేక నాగరిక జాతులు ఎన్నో విషయాలలో ఈజిప్టు నాగరికతకు ఋణపడి ఉన్నట్లే అంకగణితంలో వాళ్ళకే ఋణపడి యున్నారు మొట్టమొదట ఈజిప్టు దేశమే అక్షరాలు అంటే చిత్రలిపిని కనిపెట్టింది మత నిర్మాణంలో కూడా వాళ్ళే ప్రధములు మొట్టమొదట మానవునికి తన తల్లీ తండ్రీ సమాజపు సాంగత్యములో ఉండి వాళ్లు చెప్పేది విని వాళ్ల క్రియలను పరిశీలించి నేర్చుకొన్నది చాలు కాని జ్ఞానరాశి అభివృద్ధి చెందుట చేత అనేక విషయాలకు సంబంధించిన జ్ఞానం ఒకే వ్యక్తి వద్ద లభ్యం కాదు కాబట్టి శ్రుత విద్య ద్వారా సమాజపు అవసరాలు తీరేవి కావు అందుచేత పెద్దఎత్తున విద్యను నేర్పించే ఏర్పాటు చేయవలసి వచ్చింది నడవటానికి తినటానికి పట్టుకోవటానికి ఉపయోగపడే అవయవాల కదలిక వలన ఏర్పడే సంకేతాలు ఆధారంగా తీసుకొని చిత్రకళ వృద్ధి చెందింది భావాలను ప్రకటించుట కొరకు ఈ విధంగా చిత్రలిపిని కనుగొన్నారు చైనా లిపి కూడా చిత్రలిపితో ప్రారంభమయ్యింది కాని వర్ణలిపి లేక ధ్వని అనుకరణ లిపి కానటువంటి ప్రస్తుత చైనా దేశపు సంకేత లిపితో ప్రాచీన లిపికి సంబంధించిన చిత్రాలను కనుగొనటం చాలా కష్టం ఈజిప్టులోని విద్యాపద్ధతుల వల్ల పురోహిత వర్గము పాలక వర్గం లాభం పొందగలిగేది చిత్ర లిపిని కనుగొన్న రోజుల్లో సాధారణంగా ప్రజలు కూడా దానిని అర్థం చేసుకుని ఉండవచ్చు. కాని కాలం గడచిన కొలది మనిషి వ్యక్తపరిచే భావాల సంఖ్య పెరిగింది అందుచేత ఈ లిపి మరీ జటిలం అవుతూ వచ్చింది ఈ కారణంగా సర్వసాధారణ ప్రజలకు దీనిని అర్థం చేసుకొనుట

కఠినమయ్యింది తమ స్వర్గీయుల లాగానే ఈజిప్టు పురోహితులు కూడా తమ జ్ఞానాన్ని ప్రజలలో వెలుగు తీసుకురావటానికి బదులు అజ్ఞానము గుడ్డి నమ్మకము పెంపొందించటానికి ఉపయోగించేవారు అలా చేయటంతో సమాజం మీద వాళ్ళ సర్వాధికారాలు కొనసాగ బడగలవని తమ కోటలో రెండవ వారు పాగా వేయలేరని ఆశించారు ఈజిప్టులో ప్రాచీన పురోహిత వర్గం తమ మేధాశక్తితో ప్రజలను కలవరపెట్టేవారు ప్రపంచంలోని అన్యాయాలను వారికి కనపడనీయకుండుటకు గాను భవిష్యత్తులో స్వర్గలోకంలో ప్రాప్తించబోయే పైరువచ్చని జీవితాన్ని ప్రజల కళ్ళముందుంచేవారు కాని అచ్చటి సామంతవర్గం మాత్రం భౌతిక సుఖాలుగా భావించేది ప్రజలు మాత్రం ఈ రెండు వైఖరులలో ఏదో ఒక వైపుకు వెళ్లటానికి ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు కేవలం పరలోకం కోసం జీవించటం మరణించటం అన్న విషయాల్ని వినటానికి ప్రజలు సిద్ధంగా లేరు ఈజిప్టు దేశపు మతంలో మాత్రం సుఖభోగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేది మద్యం బాగా సేవించేవారు సంగీతం నృత్యం పట్ల ప్రజలకు అభిమానం మెండుగా ఉండేది సమయం గడవడం కోసం రాతిముక్కలు గవ్వలతో మామూలు ఆటలు ఆడేవారు నైలునది ప్రాంతంలో అతివృష్టి అనావృష్టి భయం చాలా ఎక్కువగా ఉండేది జనుల ఉదర పోషణకు వ్యవసాయం పశువుల పెంపకం సరిపోయేవి పేదలను బాధితులను అణచివేయటానికి సైనికుల అవసరం ఉండేది కాని పైన చెప్పిన వర్గీయులు సుఖ జీవనానికి అలవాటు పడటం వలన చంపటం నరకటం లాంటి చర్యలతో కూడిన సైనిక జీవితాన్ని ఇష్టపడేవారు కాదు అందుచేత పాలకవర్గం కిరాయి అంటే వేతనమిచ్చి సైనిక నౌకర్లను ఏర్పాటు చేసుకొనేవారు మొట్టమొదట వాళ్లు బలశాలులై ధోబా ప్రాంత పురోహితుల ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకున్నారు ఈజిప్టు సమాజంలో ఆ ఘర్షణ వలన పోరాటం జరగటం స్వాభావిక విషయం జెలబ్రూ అనే ఒక ప్రాచీన లేఖకుడు వ్రాసిన అంశాన్ని వెలువరించాడు దానిని బట్టి ఒకసారి ప్రాచీన బానిసలు పారిపోయి శాసన యంత్రాంగం మీద తమ అధికారాన్ని స్థాపించినట్లు తెలుస్తుంది ఈ ఘటన జరిగిన తరువాత మూడు శతాబ్దాల కాలం వరకు శాసన వర్గం తమ దైవదత్త అధికారాలను కోల్పోయింది ఆ కాలంలోనే ప్రజలు ఇలాంటి ప్రయత్నాలు చేసినపుడు (శాసనవర్గాన్ని కూలద్రోసే) పాలకవర్గం పురోహితులు ఆ చర్యలను మతవిరోధ దైవాజ్ఞ విరోధ చర్యగా చిత్రించి వాళ్ళకు చెడ్డపేరును తీసుకురావటమే కాక వాళ్లను కత్తిబలంతో అణచివేశారు లోడీ సూర్‌ల శాసనకాలంలో (15 16వ శతాబ్దకాలంలో) జౌనపురపు మెహదీ అనే ఆయన ఆ కాలపు చక్రవర్తిత్వము సామంత రాచరికమునకు వ్యతిరేకంగా ఒకరకమైన కమ్యూనిజ

ప్రచారానికి మొదలు పెట్టాడు అణచివేయబడిన ప్రజల్లో దీని ప్రభావం పెరిగింది రాజుగారి సైన్యంలో వేలకొలది సైనికులు మోహదీ వల్ల ప్రభావితులు అవగానే పాదుషాకి భయం వేసింది దేనినయితే ఆయన ధార్మిక సముదాయం అనుకున్నాడో దాంట్లో ఆయనకు అపాయమున్న గాలి వాసన తగిలింది పాదుషాకు కనీసం 40 అడుగుల దూరంలో ఉండి భూమి మీదకు వంగి సలామ్ చేసి బాజా మ్రోగించే సాంప్రదాయం పాటించటానికి బదులుగా మెహదీ నేరుగా పాదుషా దగ్గరకు వెళ్ళి ఆయనతో కరచాలనం చేశాడు మెహదీ మానవులంతా సమానులని భావించేవాడు ఆర్థికపరంగా వాళ్లను సమానులను చేయవలెనని అనుకొన్నాడు 'నేను భగవంతుడు పంపిన దూతను నేను అంతిమపైగంబరుడయిన మెహదీని ఆ సత్యాన్ని తొలగించి ప్రపంచంలో సత్యము సమానత్వమనే రాజ్యాన్ని స్థాపిస్తాను అని చెప్పి తన మీద తిరుగుబాటు చేసిన ధార్మికులతో మెహదీ అన్నాడు పాదుషా మెహదీకి వ్యతిరేకి అయినాడు ఆయనను హతమార్చటానికి అనేక ప్రయత్నాలు చేసినాడు కాని మెహదీ మతానికి వ్యతిరేకంగా ప్రకటించిన పోరాటం రాజదర్బారులోని ముల్లాలతో ప్రవర్తించే తీరు వలన ఆయనకు ప్రజాదరణ లభించలేదు

మెహదీ ఆయన అనుచరులను హత్యచేసిన విధానం గూర్చి ఇక్కడ విస్తారంగా ప్రస్తావించనవసరం లేదు బహుశః ప్రస్తుతం మన భారతదేశంలో కూడా మెహదీ అనుయాయులు ఉండి ఉండవచ్చు. ఈ ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇలాంటి వ్యక్తుల త్యాగాలకు ప్రయత్నాలను తమ ప్రయోజనాల కోసం వాడుకున్న విధంగా మనదేశంలోని ఆయన అనుయాయులు కూడా ఆయన గొప్పతనం చూపించి ఒక సంప్రదాయాన్ని నెలకొల్పటానికి ఆయన పేరును ఉపయోగించుకుంటున్నారు ఈజిప్టు దేశంలోని ఆ కాలంలో ఉన్న అంతరంగిక విధానాలను 5 విధాలుగా భాగించవచ్చు. (1) ఉన్నత వర్గపు కర్తవ్యం ఏమిటి? వాటిని ఏవిధంగా నెరవేర్చాలి అనే విషయాన్ని ప్రజలకు చెప్పి ప్రజలను ధైర్యసంపన్నులుగా చేయటం (2) సమాజంలోని అంతరంగిక అసంతృప్తి తిరుగుబాటును గూర్చిన సమాచారం ఈజిప్టు శిలాశాసనాలలో స్పష్టంగా కానవస్తుంది (3) పాలకుల అధికారుల మీద విధించిన నిబంధనావళి వారి దోపిడితనాన్ని వ్యక్తం చేస్తుంది (4) ఆదర్శ రాజు పాలకుని కొరకు చేయబడిన భవిష్యవాణులు ఆ కాలపు రాజులను నిందించుటకు వాళ్ళను జాగ్రత్త పడేటట్లు చేయటానికి ఉద్దేశింపబడినది (5) సమాజంలో మార్పుకు వ్యతిరేకంగా చేయబడిన మతపరమైన ఆచారాల ప్రచారము వ్యర్థ స్వార్థాన్ని అక్షుణ్ణంగా ఉంచటానికి నానాటికి పెరుగుతున్న వర్గ విద్వేషాన్ని అదుపులో పెట్టటానికి ఉద్దేశింపబడింది

భారతదేశంలోని సామంతవాద యుగాన్ని పరిశీలించినట్లయితే పైన ఉదహరించిన విషయాలే ఇక్కడ కూడా కానవస్తవి ఇక్కడ కూడా మనువు ఇంకా ఇతర శాస్త్రకారులు రాజు ప్రజల కర్తవ్యాలను గూర్చి వ్రాశారు రాజులు పాలకవర్గము వారు తమ విధులను నిర్వహించటానికి తోడ్పడటం ప్రజల కర్తవ్యంగా భావింపబడేది కాని ప్రజల అధికారుల మాట కొచ్చేసరికి పునర్జన్మ పరలోకంలో దొరికే సుఖాలే వాళ్ళ అధికారాల లిస్టులో చేర్చబడి ఉండేది సమాజంలోని అసమానత్వాన్ని ఆకర్షణీయ వ్యాఖ్యాలతో అలికి మెత్తి కప్పటానికి ప్రయత్నాలు చేశారు సమాజాన్ని ఒక శరీరంగానూ వివిధ వర్గీయులను తమ శరీరపు వివిధ అవయవాలుగానూ వర్ణించారు వర్గ విద్వేషాన్ని తగ్గించే ప్రయత్నంలోనే వేదాలు పురుష సూక్తంలో క్రింది విధంగా వ్రాయబడి ఉంది బ్రాహ్మణుడు పురోహితుడు దీనికి అంటే సమాజ శరీరానికి ముఖము క్షత్రియులు భుజములు వ్యాపారులు దీనికి తొడలు మరియు శూద్రులు దీనికి కాళ్లు లాంటి వారు తర్వాత వ్రాయబడిన గీతలో కూడా 'స్వధర్మం కోసం చావటం మంచిది అని చెప్పి పైన చెప్పిన సిద్ధాంతాన్నే ఇంకొక్కసారి చెప్పారు

ఆర్యులు అనార్యులలో ఎవరు పాలకులు కావలెనన్న విషయంపై తీర్పు పంజాబులో ఇచ్చారు గంగానదీ మైదాన ప్రాంతానికి చేరుకోగానే ఆర్యులలో వివిధ జాతీయులు యుద్ధాలు చేయటం వ్యర్థం అనుకొని తమ ఆయుధాలను త్యజించారు వారికి విజేతల స్వార్థం ఉద్దేశ్యాన్ననుసరించి తమ జీవితం గడిపి వేయటం తప్పనిసరి అయ్యింది గంగా మైదానంలో నివసించేవారిలో భూపాలకులకు క్షత్రియులకు బ్రాహ్మణులకు ఉన్న లాభం మామూలు ప్రజానీకానికి ఉండేదికాదు ఇక్కడే ఆర్యులు రెండు శాఖలుగా- బ్రాహ్మణ క్షత్రియులు అనే రెండు శాఖలుగా చీలిపోయారు ఇక్కడే బ్రాహ్మణ క్షత్రియ శక్తులకు అనగా వారి స్వార్థాల మధ్య శాశ్వత సంధి కుదిరింది భారతీయ పురోహిత వర్గం కేవలం భోగ రహిత జీవితం గడిపేవారు అనుకోవటం పొరపాటు వేదాలు ఉపనిషత్తులు బుద్ధుని కాలం నాటి ఏ సాహిత్యాన్నయినా పరిశీలించినట్లయితే రాజుగారి సేవకు ప్రతిఫలంగా ఒకసారి వశిష్ఠుడు విశ్వామిత్రుడు పెద్ద పెద్ద దక్షిణలు పొందినట్లు లేక తమ పరివారంతో సుఖ జీవితాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది జనక మహారాజు నుండి ఒకసారి యాజ్ఞవల్క్యుడు బంగారు రంగుగల సుందరమైన గిట్టలు కల్గిన వేలకొలది గోవులను దక్షిణగా గ్రహించి తన నివాస స్థలానికి తోలించుకుపోవటం ఆ సంపదను తన ఇరువురి భార్యలకు పంపిణీ చేయాలనుకోవటం

కూడా గ్రహిస్తాము బుద్ధుని కాలంలో బ్రాహ్మణులు ఎటువంటి "భోగ శూన్న జీవితాన్ని గడిపేవారన్న విషయం సోణరంర కుటదంతకీ (నా బుద్ధచర్యాను చూడండి పేజీలు 222 232 241 బ్రాహ్మణ దమ్మియ సుత్త) ధన సంపత్తిలను చదివి తెలుసుకొనండి తత్కాలీన బ్రాహ్మణులు మరియు అంతకు ముందున్న బ్రాహ్మణులను గూర్చి ఒకసారి బుద్ధుడు ఈ విధంగా వ్రాశాడు

రాజు గారి పెద్ద భవంతులను అలంకృత స్త్రీలను చిత్రవిచిత్రమైన నగిషీపని చేయబడిన గుర్రాలను జోడించబడిన అనేక రధాలను చూచి బ్రాహ్మణులకు నోరూరింది తమకు కూడా అందగత్తెలు ఆవుల మంద సేవకులు ఉంటే బాగుండుననే లోభము కలిగింది అందుచేత వేదమంత్రాలను రచించి ఇక్ష్వాకు రాజు వద్దకు వెళ్లి- నీవు సంపన్నుడవు నీ దగ్గర చాలా ధనముంది యజ్ఞం చెయ్యి అన్నారు ఆ రాజు అశ్వమేధము పురుషమేధము వాజపేయము మొదలైన యజ్ఞాలను ఒక్కొక్కటి చొప్పున చేసి ధనం ఉత్తమ గుర్రాలతో కూడిన రధాలు అనేక గదులు హాలులు కల్గిన పెద్ద పెద్ద భవంతులను ధనధాన్యాలతో నింపి బ్రాహ్మణులకు దానిమిచ్చాడు బ్రాహ్మణునిలోని అత్యాశ మరీ పెరిగింది అతను మరల మంత్రాలను విరచి ఇక్ష్వాకురాజు దగ్గరకు వెళ్లాడు ఏవిధంగా నీరు పృధ్వి, బంగారం ధనం ధాన్యం మనుష్యుని వినియోగ వస్తువులో అదేవిధంగా ఆవులు కూడా అందుచేత యజ్ఞం చెయ్యి అన్నాడు ఈ విధంగా బ్రాహ్మణునితో ప్రేరేపింపబడిన రాజు అపుడు అనేక వేల ఆవులను యజ్ఞంలో బలి ఇచ్చాడు

ఇతర దేశాల్లో కూడా పాలకవర్గము పురోహిత వర్గంతో సంధి చేసుకుని తన సంపదలో కొంత భాగాన్ని వారికి దాన దక్షిణలుగా ఇచ్చారు ప్రస్తుతః ఇది తాము చేసే దోపిడీకి ఎదురు లేకుండా చేయుట కోసము మరియు తాము చేసే పనులకు అందరి సమ్మతి పొందుట కొరకు ఇచ్చే లంచము తప్ప వేరొకటి కాదు కాని భారతదేశంలో ఈ ఇరువురి మధ్య కుదిరిన సంధి చాలా గంభీరమైనది ఇచ్చటి రాజులు పాలకులు సైనిక వర్గము బ్రాహ్మణులకు కేవలం సంపత్తిని మాత్రమే ఉదారంగా ఇవ్వడం కాకుండా తమని తాము బ్రాహ్మణులకంటే తక్కువ వారము అని భావించి వారిని చాలా భారీఎత్తున గౌరవించేవారు

**బాబుల్**

బాబుల్‌లో మనకు తెలిపిన ప్రధమ పాలకుడు హమ్మూరబీ (క్రీ పూ 2124) లేక పెద్ద బాబాయి హమ్మూరబీ వ్రాసిన ధర్మశాస్త్రమే ప్రపంచపు అత్యంత పురాతన

మతగ్రంథము క్రీ పూ 1902లో సూసా (ఇరాన్)లోని త్రవ్వకాలలో ఈ గ్రంథ ప్రతి ఒక్కటి దొరికింది ఈ గ్రంథం ఒక శిలపై నాల్గువైపులా వ్రాయబడి యున్నది ఆ శిల ఎనిమిది అడుగుల ఎత్తు క్రింది భాగాన మూడు అడుగుల చుట్టు కొలత పైభాగాన ఇంత కంటే కొంచెము తక్కువ చుట్టుకొలత కల్గియున్నది ఈ శిలాశాసనం ప్రస్తుతం లూవ్రే (పారిస్) మ్యూజియమ్‌లో పదిలపరచబడి యున్నది ఈ శిలాశాసనములోని కొంత భాగము అరిగిపోయింది కాని దానిలోని కొంతభాగం నినేవేలోని నకలులో దొరికింది

దళిత పీడిత జనసహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని హమ్మూరబీకి తెలుసు వాళ్ళు హద్దును ఉల్లంఘించకుండా ఉన్నంత వరకే పాలకవర్గపు హితము పోషింపబడుతుంది బాబుల్ దేశపు పాలక పాలితులిద్దరూ ఇంచుమించు ఒకే జాతి మతం రంగు వారు అవడం వలన పైన చెప్పిన ప్రశ్నలు లేవనెత్తి వర్గవిద్వేషపు అసలైన కారణాన్ని రాయటం అంత తేలికకాదు అందుచేత హమ్మూరబీ ఈ విధంగా వ్యాఖ్య చేశారు (The code of Hammurabı sectıon 196 F R Harder Ch cago Un vers ty press 1904) "ఎవరైనా ఒక వ్యక్తి ఉన్నత వర్గీయ వ్యక్తి ఒక పేదవాని కన్నుపొడిస్తే ఆ పొడిచినవాడు ఒక వెండి నాణెమును జరిమానా రూపముగా చెల్లిస్తే చాలు ఒక వేళ ఒక వాస్తుశిల్పి ఒక గృహనిర్మాణము సరిగా చేయని కారణంగా ఆ గృహం కూలి ఆ ఇంటి యజమాని మరణిస్తే ఆ వాస్తు శిల్పికి మరణశిక్ష విధించవలసి ఉంటుంది " కాని ఇల్లు కూలటం వలన ఒక బానిస మరణిస్తే ఆ వాస్తుశిల్పి గృహయజమానికి ఒక బానిసను తెచ్చి ఇవ్వవలె ఒకవేళ ఇల్లు కూలి ఇంటి యజమాని కుమారుడు మరణిస్తే ఆ వాస్తు శిల్పి కుమారుల్లో ఒకడికి మరణశిక్ష విధించబడుతుంది హమ్మూరబీ తన పాలనతో తన వర్గము పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించాడు ఆ కాలంలో బానిసలు చర ఆస్తిగా పరిగణింపబడేవారు పారిపోయిన బానిసకు శరణుదాతకు కఠిన శిక్ష విధించేవారు హమ్మూరబీ దృష్టిలో ధనం ముందు మానవత్వం తరువాత

## చైనా

### కంఫూశస్ (క్రీపూ 559-478)

కంఫూశస్ చైనా దేశపు సామంతవాద యుగ పోషకుడు అందుచేత చైనా కొరియా జపాన్ దేశాల పాలకులు ఇప్పటివరకు ఆయన చెప్పిన విధానాలకు చాలా

ప్రాధాన్యతను ఇచ్చారు అభివృద్ధికి ఏమాత్రము అవకాశములేని సమాజ వ్యవస్థను నెలకొల్పిన మేటి దిట్ట కంఫూశస్ ఈయన కాలంలో చైనాలో పాలకులు విద్యావంతులు వ్యవసాయదారులు అనే మూడు వర్గాలు ఉండేవి వారిలో వ్యవసాయదారులు ఎక్కువగా ఉండేవారు కంఫూశస్ తన బోధనలతో వ్యవసాయదారులను అజ్ఞాన అంధకారంలో ఉంచి తమ యజమానులను గ్రుడ్డిగా అనుసరించేటట్లు ప్రోత్సాహం ఇచ్చాడు పూర్వీకులను పూజించేవిషయంలో కంఫూశస్ బోధనలు చాలా ప్రాముఖ్యం కలవి భవిష్యత్తు పట్ల కళ్లు మూసుకుని కేవలం భూతకాలం ముఖం చూస్తూ బ్రతకడమే ఆయన చెప్పిన మాటలకర్థం

**మోసీ (క్రీపూ 575-523)**

కంఫూశస్‌కు సమకాలిక తత్వవేత్త ఆయన సమాజంలోని పరస్పర వ్యతిరేక భావాల్ని స్పష్టంగా చూశాడు పరిష్కార మార్గం కూడా ప్రవేశపెట్టాడు అయితే అపరిష్కారమార్గం సామంతుడు స్వార్థానికి భిన్నమయినదగుట చేత మోస్ బోధనలను దేశంలోని ప్రజలే మరచిపోయేటట్లు పాలకులు చేయగలిగారు ఆయన భోదన ఇతర దేశాలలో ప్రవేశించే ప్రసక్తే లేకపోయింది ఇటువంటి సామాజిక అంతరంగిక విరోధాలను సహజమైనవిగా భావించి ఆయన కంఫూశస్ లాగా మసిపూసి మారేడుకాయ చేయాలనుకోలేదు బాబుల్ లాగా (క్రీ పూ 600) ఆయన ప్రజలకు సామంతయుగం నుండి తిరోగమించి మళ్లీ పాకృతిక జీవన వ్యవస్థలో ప్రవేశించమని భోదించలేదు ఆయన మానవ సమాజపు దు ఖమును మరియు దాని అంతరంగిక విరోధకారణాల్ని తెలుసుకోవలెననుకున్నాడు ఈనాటి చైనా సమాజంలోని సామంతవాదం కంటే ఆనాటి సామంతవాద సమాజంలో తీవ్రంగా ప్రబలియున్న యుద్ధం లోభం దురాచారాలకు ఆయన తీవ్ర విరోధి మనుష్యుని సామాజిక అవసరాలను తీర్చటమే సామాజిక వ్యవస్థ ముఖ్య కర్తవ్యమని మోస్ అభిప్రాయము ఆయన కంఫూశస్ లాగా ప్రతి వ్యవస్థను ప్రజార్హ వస్తువుగా భావించేవాడు కాదు

## గ్రీకు

సామంతవాద యుగంలో లిపి భాష, సాహిత్యం మున్నగునవి అభివృద్ధి గాంచాయి కాని వాటి వలన ఆ కాలపు అధిక సంఖ్యాక ప్రజల వాస్తవిక పరిస్థితి బాగుపడలేదు పాలకవర్గం సర్వశక్తి సంపన్నమయింది తాము చేసే అన్యాయాలను నగ్నంగా చిత్రించడం పాలక వర్గానికి ఇష్టం లేదు కాని అప్రత్యక్షంగా ఆ కాలపు

జీవన వ్యవస్థను గూర్చి చాలా ఎక్కువ తెలుసుకోగలము దేశకాల పరిస్థితులను గూర్చి చాలా బాగా దూరాలోచన చేసి విప్లవం తిరుగుబాటు నుండి పాలకవర్గం చేసిన కొన్ని చర్యలను సంస్కరించటానికి ప్రయత్నం చేసిన మేధావులు ఆ కాలపు పరిస్థితిని గురించి తెలుసుకోవటానికి ముఖ్యంగా సహాయపడతవి

ఇండోయూరప్ జాతీయుల లాగా గ్రీకు ప్రజలు కూడా స్వాతంత్ర్య ప్రియులు అందుచేత పితృస్వామిక దశ నుండి ముందుకు సాగిన తరువాత పంజాబు బీహారుల్లో ఉన్నటువంటి గణతంత్రాలను వాళ్ళు తమ తమ ప్రాంతాల్లో స్థాపించారు హెల్లా (గ్రీకుజాతి) జాతీయులకు గణతంత్ర అవసరం ఉండేది గణతంత్ర వ్యవస్థ అమలులో యున్న గ్రీకు నగరాలలో ప్రజలు వ్యవసాయం చేసేవారు అందువలన నగరాలు సమృద్ధిగా ఉండేవి సమృద్ధి అంటే సంపూర్ణ సమాజ సమృద్ధి కాదు ధనవంతులు పేదవాళ్ళు బానిస యజమాని అనే భేదం అక్కడ చాలా తీవ్రతరమయ్యింది నిజం చెప్పాలంటే బానిసల శ్రమ వలననే కొంతమంది వ్యక్తులు చాలా సంపన్నులయ్యారు ఈ పెరుగుతున్న అసమానతలు దారిద్ర్యమును చూచి హెల్లా వంశీయులలో నిరాశ పెరిగింది ఈ నిరాశను పోగొట్టటానికి (క్రీ పూ 900) లాయికర్గస్ అనే ఆయన పిల్లలందరికీ రాజ్యంలో సమానాధికారం ఇస్తే బాగుంటుందని సలహా ఇచ్చాడు కేవలం దేశమే వారి విద్యాభారం వహించవలసి ఉంటుంది కాని తల్లిదండ్రులు కాదు తత్వవేత్త అనాక్సిమందర్ (Anaximandar Theongis) కనిథెజనిస్ కూడా గత శతాబ్దంలో పైన చెప్పిన అభిప్రాయాలను సమర్థించారు కాని వ్యక్తిగత ఆస్తిహక్కు సమాజ స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసిన చోట పిల్లల చదువు సంధ్యలు పాలన పోషణ సామ్యవాద పద్ధతి ప్రకారం ఎలా సాధ్యమవుతుంది?

**సోలోన్**

సోలోన్ సమయంలో కూడా అంతరంగిక తిరుగుబాటు చాలా తీవ్రంగా ఉంది అందుచేత స్వతంత్ర కాముక హెల్లాలు తిరుగుబాటు చేస్తారేమోనన్న భయం వ్యాపించింది హరిశ్చంద్రుని కథ వలన అప్పు తీర్చలేకపోయినందుకు గాను హరిశ్చంద్రుడు ఋణదాతకు అమ్ముడుపోయిన సంగతి మనకు తెలుసును సోలోన్ కాలంలో కూడా అప్పు తీర్చలేని వానిని వడ్డీ వ్యాపారస్తుడు తన బానిసగా చేసుకునేవాడు సోలోన్ ఈ పద్ధతిని రద్దు చేశాడు వ్యక్తిగత ఆస్తిహక్కు వలన కొందరు సంపన్నులు కావటంతో దరిద్రుల సంఖ్య పెరుగుతూ వచ్చింది వారు తమ భూమిని వ్యాపారులకు అమ్ముకునేవారు ఒకవేళ ఈ వ్యవస్థయే కనుక ఎక్కువ కాలం కొనసాగితే తెగించిన వాళ్లకు తెడ్డే లింగమన్నట్లు అసంఖ్యాక పీడితులు ఏమయినా చేయగలరని సోలోన్

గ్రహించాడు  అందుచేత ప్రతి వ్యక్తి కేవలం కొంతమేరకే భూమిని కలిగిఉండటానికి సోలోన్ 2 500 సంవత్సరాలు వాడే చట్టం చేశాడు  ఈ విధంగా ఆ రోజుల్లో చేసిన చట్టాలు  సంస్కరణల ముఖ్య ఉద్దేశ్యం విప్లవాన్ని ఆపుట కొరకే అయినప్పటికీ ఆయన అడుగు జాడల్లో నడిచే చట్టాలు విప్లవాత్మకమైనవిగా అనిపిస్తాయి  ప్రస్తుత ఇంగ్లాండు అమెరికా లాంటి  పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ప్రజలను తమ ఆధీనములో ఉంచిన విధంగా 2500 సంవత్సరాల ఏథెన్స్ రాజ్యశక్తి ప్రజలను అదుపులో ఉంచలేదన్న విషయం మనకు స్పష్టమౌతుంది

## సోక్రటీస్ (క్రీపూ 469-399)

సోలోన్ సంస్కరణల ప్రభావం ప్రజల మీద కొంతపడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం శాశ్వతంగా ఉండిపోలేదు  ఎందుచేత నంటే వ్యక్తిగత ఆస్తి హక్కు అనేక కష్టాలకు మూలము  కాని అదే వ్యక్తిగత ఆస్తిహక్కు ఆ కాలంలో సాంఘిక ఉత్పత్తిని పెంచటానికి చాలా అవసరమయ్యింది  సోలోన్ సంస్కరణలు సమాజంలోని జబ్బును పూర్తిగా తొలగించలేదు  అందుచేత ఆ జబ్బు మళ్లీ ప్రబలమయ్యింది  సోక్రటీస్ అభిప్రాయాలు కేవలం తత్వశాస్త్రంలోనేగాక అనేక సాంఘిక సమస్యల విషయంలో కూడా చాలా ప్రగతిశీలమైనవి కావటం చేత పాలకులు ఆయన ఉనికిని సహించలేకపోయిరి  పాలక వర్గానికి సోక్రటీస్ ఆలోచనల్లో సాంఘిక విప్లవం తీసుకువచ్చే వాసనలు కన్పించాయి  సోక్రటీస్ ఆలోచనలు కూడా ఆయన శిష్యుడైన ప్లేటో ఆలోచన్లలాగా ఉండి ఉంటే  పాలకవర్గం ఆయన ఆలోచనలకు భయపడి ఆయనకు విషమిచ్చి చంపేటంత పెద్ద తప్పు చేసి ఉండేవారు కాదు  యువకులను చెడగొడుతున్నాడని  దేవతలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాడని ఆయన మీద నేరం ఆరోపించారు  ఈనాడు కూడా సమాజంలో విషమ పరిస్థితుల్ని తొలగించి సుఖ సంతోషాలతో కూడిన నవ సమాజ స్థాపనకు ప్రయత్నించే వ్యక్తులకు చేసిన క్రూరత్వం ఏథెన్సు పాలకుల క్రూరత్వం కంటే తీసిపోదు  ముఖ్యంగా ఫాసిస్టు పాలకులు ఈ విషయంలో నరభక్షక సమాజ క్రూరత్వాన్ని కూడా కాలతన్ని మరింత క్రూరులుగా వ్యవహరించారు

## ప్లేటో (క్రీపూ 427-347)

ఉటోపియా గణతంత్రము ప్లేటో మీద కేవలం సోక్రటీస్ తాత్విక బోధనల ప్రభావమే కాకుండా  ఆ కాలపు సమాజంలోని ఉత్తమ ఆలోచనా సరళి సోక్రటీస్ పట్ల

పాలక వర్గ ప్రవర్తన యొక్క ప్రభావం పడింది సోక్రటీస్ స్వయంగా ఏ గ్రంథం వ్రాయలేదు ఆయన ఆలోచనాసరళి ఇతరుల గ్రంథాల ద్వారా ముఖ్యంగా ప్లేటో గ్రంథాల ద్వారా బహిర్గతమయ్యింది ఏథెన్సు శాసనవిధానంలో లోలోన క్రుళ్లిపోయిందని అన్యాయంతో కూడుకొన్నదని ప్లేటో తెలుసుకున్నాడు ఏథెన్సు శాసనాలను ప్రజలు ఓట్లిచ్చి ఎన్నుకున్నారని కూడా అయన తెలుసుకున్నాడు అయన పాలకవర్గంతోపాటు ప్రజాబలాన్ని కూడా నిందించాడు ఈ భూమి మీద ఉన్న గణతంత్రం మీదగాని ఆయనకు ఏమాత్రం నమ్మకం లేదు ఆయన ఫిలాసఫీ ప్రకారం ఈ భూమి మీద నిలబడి క్రియాత్మక శాసనాప్రణాళికలు చేయటం కంటే ఆకాశంలో ఎగరడం మంచిది ప్లేటో తత్వశాస్త్రంలో రెండు ప్రపంచాలున్నవి ఒకటి క్షణం క్షణం పరివర్తన చెందే భౌతిక ప్రపంచం రెండవది భౌతిక ప్రపంచానికి భిన్నమైన నూతన ప్రపంచం అలాంటి ప్రపంచం కేవలం ఊహల్లోనే ఉంటుంది గనుక ఆయన దాన్ని విజ్ఞాన ప్రపంచమన్నాడు

సమాజ ఆదర్శాలను ఏర్పరచేటప్పుడు కూడా ఆయన తన ఊహాప్రపంచాన్నే దృష్టిలో పెట్టుకున్నాడు సమాజపు చెడులను వెదకి పట్టుకొని వాటిని అణగద్రొక్కుటకు ప్రయత్నించే బదులు ఊహాలోకాల్లో ఆ ప్రయత్నాలు చేయటం మొదలుపెట్టాడు ఆయన లౌకిక సమాజాన్ని తొలగించి ఒక ఆదర్శ సమాజ స్థాపనకు ప్రణాళికను తయారు చేశాడు ఆయన ఆదర్శ సమాజంలో మూడు వర్గాలుండేవి (1) పాలకులు లేక నిజమైన సంరక్షకులు (2) వీరులు లేక పాలకుని సహాయకులు (3) వృత్తుల వారు వ్యవసాయదారులు చేతిపని వాళ్లు బ్రాహ్మణములోని పురుష సూక్తమువలెనే ఆయన కూడా ఈ మూడు వర్గాలను శరీరపు మూడు అవయవాలుగా విభజించి ప్రతి ఒక్కొక్క వర్గానికి తమ తమ కర్తవ్యాలను నిర్వర్తించవలసిన బాధ్యతను ఒప్పచెప్పాడు (1) సాధారణ ప్రజ అంటే వృత్తులవారు వ్యవసాయం మరియు ఇతర వృత్తులను నిర్వర్తించవలె ఈ వర్గానికి ఇతర సంబంధం లేదు దేశంలోని శాంతి సుస్థిరతలు నెలకొల్పటం విదేశీ దండయాత్రల నుండి దేశాన్ని రక్షించడం సైనికుల కర్తవ్యం పెరుగుతున్న జనాభాకు భూమి అవసరం ఏర్పడుతుంది అందుచేత ఆక్రమణకు రక్షణకు గాను యుద్ధావసరం ఉంది తమ కర్తవ్యాన్ని నేర్పుతో నిర్వహించే వీరులకు మంచి శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది ఆయుధాల ప్రయోగంలో ఆ శిక్షణ అతనికి నైపుణ్యం ఇచ్చేదిగా ఉండాలి అతనిని నిర్దయునిగా దయావిహీనునిగా తయారు చేయవలె సైనికునికి వృత్తులతోగానీ పరిపాలనతో కాని ఎట్టి సంబంధము ఉండకూడదు ప్లేటో సిద్ధాంతం ప్రకారం ఈ వర్గం మాటిమాటికి మారకుండా

శాశ్వతంగా ఉండవలె పుట్టుక విద్య వలన యోగ్యులైన వ్యక్తులు మూడవ వర్గంలో ఉంటారు వారు యావత్తు ప్రజలకు పాలకులు సంరక్షకులు కావలె వారు కళలను తత్వశాస్త్రాలను ఆదరించవలె స్వార్థపరులు త్రాగుబోతులు విలాసపురుషులు కారాదు వారు అహంభావులు కారాదు తమ దేశాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తహ తహలాడుతూ ఉండటం సంరక్షక పాలకవర్గ కర్తవ్యం రాజ్య అధోగతికి సంబంధించి ఏ విషయాన్నయినా వారు సహించరాదు

ప్లేటో దేశ సంరక్షకుల కోసం విద్యా ప్రణాళికను కూడా తయారు చేశాడు మొదట్లో వారికి సాధారణ శిక్ష గడపవలసి ఉంటుంది ఇరువుది సంవత్సరాల ప్రాయములో వారు ఒక పరీక్షలో ఉత్తీర్ణులు కావలె తరువాత వారు ప్రత్యేక శిక్షణ పొందవలె ఈ ప్రత్యేక్ష శిక్షణలో అనేక విషయాలతోపాటు వారు అంకగణితము రేఖాగణితము జ్యోతిశ్శాస్త్రము నేర్వవలె 20 సంవత్సరాల ప్రాయం గడచిన తరువాత 30 సంవత్సరాల ప్రాయంలో వారు ఇంకొక్క పరీక్ష వ్రాయవలసి ఉంటుంది అందులో ఉత్తీర్ణులయితే వారు తత్వశాస్త్రాన్ని చదువవలె తత్వశాస్త్రమంటే ప్లేటోగారి ప్రత్యేక తత్వశాస్త్రము ఆయన తత్వశాస్త్రంలో భౌతిక జగత్తు నీచంగా పరిగణింపబడి జగత్తుకు (విజ్ఞానంతో కూడిన) ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది

35 సంవత్సరాల ప్రాయంలో మామూలు జీవితంలో అడుగు పెట్టి తరువాత ఆ విధంగా శిక్షణ పొందినవాడు సాధారణ అధికారి అవుతాడు అక్కడ అతను తన సైద్ధాంతిక శిక్షణకు సంబంధించిన అనుభవాన్ని సంపాదించి వివిధ రకాలైన ప్రలోభాలకు దూరంగా ఉండగలడు

మరలా ప్రజాధికారి అవటానికి అనేక సంవత్సరాల వరకు అతను ఎన్నో పరీక్షలు వ్రాయవలసి ఉంటుంది తుదకు మూడు రకాలైన పరీక్షలు ఉంటవి మొదటి పరీక్ష తర్క సంబంధమైనది వారు అనేక ఉపాయాలతో సమాజ సేవయే వ్యక్తి (సంరక్షకుని) కర్తవ్యమని నిరూపించవలె రెండవ పరీక్ష నిర్భయత్వానికి సంబంధించినది పక్షపాతం లేకుండా తన సిద్ధాంతాలను పాటించి వారు తమ కర్తవ్యాలను పాటించవలె ధనవంతుల హితాలు అభిలాషలను తీవ్రంగా ఎదుర్కోవలెనన్నదే ఈ పరీక్ష శారీరక సుఖాలకు సంబంధించినది శారీరక సుఖాల్ని కూడా లెక్కచేయక కర్తవ్య పథంలో ఎంతవరకు స్థిరంగా నిలబడగలరో పరిశీలించటమే ఈ పరీక్ష ఉద్దేశ్యం "ప్రభువు అయిన పిమ్మట గర్వం ఎందుకు రాదు " అనే మాటకు అనుగుణంగా సంరక్షక పదవి లభించిన తరువాత

కూడా వ్యక్తి ప్రలోభాలకు గురికావచ్చు అందుచేత ప్లేటో కొన్ని మామూలు వస్తువులు తప్ప పాలకుని వద్ద వ్యక్తిగత సంపద ఉండకూడదు పాలకులందరూ సామూహికంగా భోంచేయవలె అవసరాలకు మాత్రం సరిపోయే వేతనం అందరికీ సమానంగా ఉండవలె వారు వెండిని బంగారాన్ని తాకకూడదు లేక వాటితో చేసిన నగలను ధరించరాదు (పాలకుని సామ్యవాదపు ఆర్థిక నియమాలు బుద్ధుడు ఏర్పరిచిన భిక్షువు నియమాలతో కూడా కనుపించుతవి బుద్ధుడు భిక్షువులకు బంగారం వెండి నిషేధ వస్తువులన్నాడు వ్యాపారం ధనంతో ముడిపడి ఉన్న వ్యవహారాలను ఆయన వర్జిత విషయాలుగా నిర్ణయించాడు (నాచేత వ్రాయబడిన వినయపిటకము 19 50వ పేజీలను చూడుము ) వారికి కూడా దివ్యమైన బంగారం వెండిలాగా చేసే విద్యనివ్వవలె అపుడు వారికి ఇహలోకపు వెండి బంగారం అవసరం వారికి ఉండదు పాలకులకు కేవలం వెండి బంగారు వస్తువులనే నిషేధ వస్తువులుగా నిర్ణయించటం కాక ప్లేటో సామూహిక వివాహ వ్యవస్థను ఏర్పాటు చేసి పిల్లలకు భార్యలకు వ్యక్తిగత సంపదగా వ్యవహరింపరాదని నియమం కూడా చేశాడు ఆ కాలంలోని పాలకులు తమ జీవితాన్ని సుఖ భోగాల కోసం తమ భార్యలు పిల్లలు సంబంధీకుల కొరకు ధనార్జన చేయటానికి బలత్కారం అన్యాయం అవిశ్వాసం మున్నగు చెడుకార్యాలను ఆచరించటాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్లేటో ఈ నియమాలను చేశాడు

శాసకులను ఎన్నుకొనడం వారిని పదవీచ్యుతులను చేయటం లాంటి విశేష అధికారాలున్న ఏథెన్సు నాగరికులు తమ అధికారాలను విడనాడి నిమ్న వర్గంలో ఎలా చేరుతారు? అనే అనుమానం ప్లేటోకు కలిగింది దీనికి ప్లేటో సమాధానం ఇది దీనికి సంబంధించిన శిక్షణ వారికి ఇవ్వవలె ప్రజలంతా ఈ భూమాత బిడ్డలేనని చెప్పవలె అందువలన జన్మతః అందరూ సామాన్య మానవులేనను తయారు చేయటానికి వివిధ రకముల లోహాలను పరికరాలను ఉపయోగించినదని వారికి తెలియచెప్పవలె బంగారం కలిపిన మట్టితో భూమాత తయారు చేసిన వ్యక్తులకు పరిపాలించే సామర్థ్యము ఉంటుంది అందుచేత వారు శాసకులు అవుతారు వెండి కలసిన మట్టితో తయారు చేసిన వారు సహాయకులు లేక యోధులు అవుతారు కాని సాధారణ ప్రజలను భూమాత ఇత్తడి కలసిన మట్టితో చేసింది అందుచేత కేవలం వారు వృత్తి పనులవారలు అవుతారు సాధారణ ప్రజలు ఈ కథను నమ్మి ఎందుకు నిమ్న శ్రేణిలోనికి ప్రవేశించుతారు? ఈ ప్రశ్నకు ప్లేటో సమాధానం ఇది-బాల్యంలోనే బంగారం వెండి ఇత్తడి లోహాల కథలను విన్పిస్తే వారు వాటిని నమ్ముతారు ప్లేటో తన కాలంలోనే ప్రజలు అనేక ధార్మిక

దేవతల కథలను నమ్మటం చూశాడు బాల్యం నుండి కథలను వినుట వలన వచ్చిన పరిణామమే ఈ విధమైన నమ్మకమని ఆయన విశ్వసించాడు (మన భారతదేశంలో కూడా పండితులు ఆధునిక విజ్ఞానముతో పరిచయమున్న అనేకులు ధర్మాన్నాధారంగా తీసుకుని వ్రాసిన అనేక కథలను నమ్మి వాటిలో వ్రాసి యున్న తత్వజ్ఞానాన్ని నిరూపించటం చూస్తున్నాము ) ప్రచారమనేది కేవలం ఆధునిక యుగ ప్రత్యేకత కాదు ప్లేటో కూడా అబద్ధాన్ని నిజం చేయగల శక్తిని గమనించాడు తన సమకాలిక ఏథెన్సులోని జీవన సరళిని చూచి ఆయన ఈ విషయాన్ని గమనించాడు

ఇతర విషయాలతోపాటు పిల్లలను లోహానుగుణంగా వర్గీకరించటం పాలకుల కర్తవ్యం ప్లేటో గట్టి నమ్మకం ఇది- ఇత్తడి లోహపు తల్లిదండ్రులకు ప్రతిభాసంపన్నులయిన సంతతి జనించవచ్చు ఇదే విధంగా బంగారు లోహపు తల్లిదండ్రులకు ఇత్తడి లోహపు సంతానం జనించవచ్చు. హిందువుల నాలుగు వర్ణాలు- బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్ర వ్యవస్థ కన్న ప్లేటో వర్గ వ్యవస్థలో సమానత్వం ఉదారత్వం గోచరమవుతూ ఉంది ఎందుచేతనంటే ప్లేటో వర్గ వ్యవస్థ జన్మనాధారంగా నిర్మితమవలేదు కాబట్టి జన్మత ప్రతిభావంతులైన సంతానం నిమ్న వర్గం నుండి ఉన్నత వర్గానికి అదే విధంగా ఉన్నత వర్గ సంతతి ప్రతిభాసంపన్నులు కాకున్నట్లయితే నిమ్న వర్గానికి రావటానికి వీలుంటుంది ప్లేటో వ్యవస్థలోని సంరక్షకులను బ్రాహ్మణులనుగాను యోధులను క్షత్రియులుగాను వృత్తి పనివారలను వైశ్యులనుగాను భావించవచ్చు బానిసల స్థితిలో మార్పు చేయటానికి ప్లేటో ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు అందుచేత వారు ప్లేటో వర్ణ వ్యవస్థకు చాలా దూరంగా ఉన్న తక్కువ జాతి మనుష్యులు బుద్ధి బలం లేని పిల్లలను ప్లేటో సమాజానికి వ్యర్థమైన భారం అనుకునేవాడు సమర్ధవంత వ్యక్తుల సమయమును శక్తిని వీరి కోసం వినియోగించటం దేశానికి తీరని నష్టం అనుకునేవాడు ప్రజల దృష్టికి రాకముందే అటువంటి పిల్లల పీడ విరగడ చేసుకోవాలి అనుకునేవాడు

పేదరికం ధనాఢ్యత- ఈ రెండింటిని ప్లేటో చెడు అని చెప్పాడు దారిద్ర్యము వలన వ్యక్తి నీచుడు చెడ్డవాడు అవుతాడు ధనాఢ్యత వలన కూడా వ్యక్తి విలాసాలకు వ్యసనాలకు గురి అవుతాడు అని ప్లేటో అభిప్రాయపడ్డాడు ఆయన తన సమకాలిక ధనిక వర్గాన్ని గూర్చి ఈ విధంగా వ్రాశాడు- "సంపదనాధారంగా చేసుకుని రాజ్యం స్థాపితమైనప్పుడు అధికారాలన్నీ ధనికుల వశం అవుతవి మరి అలాంటప్పుడు దరిద్రులు ఆ వర్గం నుండి వేరు అవుతారు మంచి చేయటానికి వారు పెద్దగా ఇష్టపడరు అలాగే

నిత్య జీవితంలో ధనికులు పేదలను లెక్కచేయరు కాని తమకు ఆపద సంభవించినప్పుడు మాత్రం వారు పేదలను అసహ్యించుకోరు యుద్ధం వచ్చినప్పుడు అనాగరికులు అయిన పేదలను ధనికుల ప్రక్క నిలబడనిస్తారు మరి ఈ విధంగా అచ్చట ప్రజల బలం నిరూపించబడుతుంది కాని యుద్ధ సమయాల్లో పేదవాడు ధనికుల కంటే చాలా బాగా యుద్ధం చేయగలడు ఎందుచేతనంటే ధనవంతుడెపుడూ ఎండ ముఖం చూచి ఎరుగడు బాగా తిని సోమరిగా ఉంటాడు ప్లేటో ఇది కూడా చెప్పాడు- వాళ్ళ ధనం లాగి వేసుకొనుటకు ఎవ్వరికీ ధైర్యము లేనందున వారిలో చాలా మంది గొప్ప ధనవంతులయ్యారు దారిద్ర్యానికి కారణాలు- ఉన్నత విద్యారాహిత్యము సుశిక్షణ లేకుండుట చెడ్డ సాంగత్యము అక్రమ సమాజ నియమాలు అన్యాయపూరిత రాజ్యాంగ విధానం ఆయన తన రాజ్యంలో ప్రతి పౌరుడికి చాలా తక్కువ మొత్తంలో సంపద ఉండాలని నిర్ధారణ చేశాడు ఒక వ్యక్తి కావాలి అనుకుంటే తన ఆస్తిని నాలుగు రెట్లు పెంచుకోవచ్చు కాని ఆ పైన ఆస్తి మీద 100% పన్ను విధించవలె తల్లిదండ్రులకు ఆస్తిని కాకుండా ఆత్మ గౌరవాన్ని ఇవ్వాలనేది దాయ భాగాన్ని గూర్చి ఆయన అభిప్రాయము

ప్లేటో గణతంత్ర వ్యవస్థకు బద్ధ విరోధి ఆ వ్యవస్థయే తన గురువైన సోక్రటీస్‌ను చంపివేసింది. ఆ దుర్ఘటనను ఆయన కళ్లారా చూశాడు పాలకులను లోభులు మరియు న్యాయభ్రష్టులను చేయటానికి వ్యక్తిగత ఆస్తి హక్కు ముఖ్య కారణమని ఆయనకు తెలిసినప్పటికీ ఆయనకు సామాన్య ప్రజల పాలనాదక్షతలో నమ్మకము లేదు ఆయన సమాజాన్ని వ్యక్తుల సముదాయంగానే అంగీకరించాడు వ్యక్తి ఒంటరిగా ఉన్నప్పటికీ ప్రవర్తన మరియు సమాజం మధ్య ఉన్నప్పటికీ ప్రవర్తనలో చాలా వ్యత్యాసముంటుంది. అందుచేత ఒక వ్యక్తి నిర్ణయాలు మరియు సామాజికంగా చేసిన నిర్ణయాలలో తేడా ఉండవచ్చు అందుచేత ఆయన గణతంత్ర వ్యవస్థకు బదులు పితృస్వామిక పాలన స్థాపించవలయునని వాంఛించాడు గ్రీకులో పితృస్వామిక యుగం గతించి అప్పటికి వేయి సంవత్సరాలయినప్పటికీ ఆ యుగానికి సంబంధించిన కొన్ని స్మృతులు ప్లేటో కాలంలో కూడా మిగిలి ఉన్నట్లు మనకు తెలుస్తుంది

## ఐరోపా

### మధ్యయుగం

మధ్యయుగంలో ఐరోపాలో క్రిస్టియన్ పురోహితులు అంటే ఫాదర్ల పలుకుబడి చాలా ఎక్కువగా ఉండేది. ఏసుక్రీస్తు మరణానంతరం వారు పేదల పీడితుల పట్ల

సానుభూతి చూపించేవారు కాని తరువాత వారిలో ఆయన వృత్తి లోపించినది 13వ శతాబ్దంలో సామంతవాదాన్ని పోషించిన మతంగా క్రిష్టియన్ మతం రూపొందింది రోమ్ పతనకాలంలో క్రిష్టియానిటీ సంపదను ఉపక్షించేది సంపద పేదల్ని నిర్మూలించేదిగా భావించేవారు కాని చివరకు దారిద్ర్యము కూడా భగవంతుని వరమేనని బహుశః ఏదో ఒక మేలు కోరి భగవంతుడు వారిని అలా చేసి ఉండవచ్చునని చెప్పడం ప్రారంభించారు పుణ్యం సంపాదించుటకుగాను ధనవంతులను దానం చేయమని చెప్పడమే వారి లక్ష్యమయింది (పేదల స్థితిని బాగుచేయటం కోసం) మధ్యయుగపు సామంతవాద వ్యవస్థలో సమాజం వ్యవసాయంపైన ఆధారపడింది సమాజంలో మూడు శ్రేణులుండేవి సామంతులు (ఫ్యూడల్స్) లేక ధనవంతులు 2 ఫాదర్లు 3 రైతులు సామంతులంటే పాలకులు మరియు సేనానాయకులు వీరిలో చాలామంది భూస్వాములు ఫాదర్లలో కొందరేమో ఫ్యూడల్స్ మరి కొందరేమో చర్చి భూమి మీద యాజమాన్యం చేస్తున్న భూస్వాములు మరియు సామంతులు వ్యవసాయదారులు వీరందరి కంటె నిమ్న వర్గీయులు తమ శక్తినంతా కూడా తీసుకుని చమటోడ్చి శారీరక శ్రమ చేసి సామంతులను ఫాదర్లను పోషించుటయే వీరి కర్తవ్యం వారికి సేవ చేయుటయే వీరి కర్తవ్యం వ్యవసాయదారులు సామంతులను అసహ్యించుకునేవారు తమను తాము మభ్యపెట్టుకుని వారు అలా చేసేవారు వాస్తవంగా శక్తి సంపన్నులయిన మానవులు దేవతల సమిష్టి బలానికి వ్యతిరేకంగా నోరెత్తటానికి కూడా వీరికి ధైర్యం ఉండేది కాదు నాటి సమాజంలో వ్యవసాయదారులే కాకుండా తక్కువ సంఖ్యలో ఉండే వ్యాపారస్తులు వివిధ వృత్తులవారు కూడా ఒకే వర్గీయులుగా ఉండేవారు వీరు తమ వృత్తుల సంబంధించిన తగాదాల తీర్పుకోసం పంచాయతీలను స్థాపించారు ఫ్యూడల్ ప్రభువుల అత్యాచారాల నుండి బ్రతికి బయటపడటానికి ఈ వర్గీయులు ఒక ప్రాంతాన్ని వదలి వేరొక ప్రాంతానికి వెళ్లేవారు వాళ్ల శ్రమ ప్రతిచోట అవసరమగుట చేత వారు ఎచ్చటకయినా తేలికగా వెళ్లగలిగేవారు వీరి శ్రమకు భూమికి మధ్య ఎట్టి సంబంధం ముడిపడి ఉండేదికాదు

సమాజంలో ఒకవైపున భవ్యప్రసాదాలు ఎత్తైన చర్చిలు మరాలలో నివసించే సంపన్న ఫ్యూడల్స్ ఉంటే రెండవ వైపున పని భారంతో కృంగిపోతున్న పేదవారు ఉండేవారు ఈ అసమానతలు కష్టాలు ఆలోచనాపరుల దృష్టిని తమ వైపుకు మరలించలేనంత చిన్నవేమి కావు దీనికితోడు ఎల్లప్పుడూ పరోపకారం గురించి మాట్లాడే క్రిష్టియన్ ఫాదర్లు అందరూ ఈ పేదతనానికి భయపడి వారి నుండి దూరంగా ఉండటానికి

ప్రయత్నించేవారు కాదు ఫ్రాంసిస్ అసీస్ (క్రీ శ 1182-1226) లాంటి కొంతమంది సాధువులు మఠాలలో లభ్యమయ్యే సుఖ జీవితాన్ని త్యజించి పేద జీవితాన్ని గడపటానికి నిశ్చయించుకున్నారు అలాంటి ఉత్తముల సంఖ్య వ్రేళ్లతో లెక్క పెట్టగల్గినంత చిన్నదైనా గాని క్రిష్టియన్ మతానికి ఇందువలన లాభం కలిగింది మతం పట్ల ఉదాసీనులయిన విలాస పురుషుల పట్ల సామాన్య ప్రజలలో గౌరవ భావం పెరుగజొచ్చింది

11వ శతాబ్దానంతరం చాలా కాలం వరకు క్రిష్టియన్ ముస్లిం మతానుయాయులకు మధ్య మత యుద్ధాలు జరిగినవి ముస్లింల నుండి తమ పుణ్యక్షేత్రాలను వశపరచుకొనుటకు క్రిష్టియన్లు ఎన్నో సైనిక దళాలను జెరూసలెం పంపించారు ఈ గుబేలి యుద్ధాలు కారణంగా క్రిష్టియన్లకు ఇతర దేశాల వారితో సంబంధం లేర్పడినవి అటు ముస్లింలు కూడా బాగ్దాద్ ఖలీఫా స్పెయిన్ విజయాల తరువాత అచటి విశ్వవిద్యాలయాల్లో గ్రీకు తత్వశాస్త్రాన్ని అనువదించడం అధ్యయనం చేయటం మొదలు పెట్టారు ఇందువలన వారిలో స్వతంత్ర ఆలోచనాసరళి పెరిగింది క్రిష్టియన్ తత్వవేత్త థామస్ అక్వినా (1225-74) ఈ కాలంలోనే అవతరించాడు ఆయన గ్రీకు తత్వవేత్తలను ముఖ్యంగా అరిస్టాటిల్ తత్వబోధనను అనుసరించాడు క్రిష్టియన్లకు ఒక క్రొత్త ఆలోచనాసరళిని ప్రదానం చేశాడు కాని దీని ముఖ్య ప్రయోజనం గ్రీకు దేశతత్వ విశేషాలను ప్రచారం చేయటం కాదు కొన్ని అవశేషాలను క్రిష్టియన్ మత సేవకు ఉపయోగించి ప్రజల విశ్వాసాన్ని తమ మతం పట్ల పెంపొందించుకొనుటయే ఆయన పాలకులు పాలితులకు మధ్య పెరుగుతున్న ద్వేషభావాన్ని గ్రహించాడు ఈ విషయాలను గూర్చి చెప్పేటప్పుడు ఆయన గూర్చి కొంత చెప్పటం ఎంతయినా అవసరం అరిస్టాటిల్ లాగ అక్వినా కూడా మనుష్యుడు స్వభావత. ఒక సామాజిక పశువు సమాజంలో జీవించేటందుకు భగవంతుడు అతన్ని సృష్టించాడు సమాజం లేకుండా మనుష్యుడు సుఖజీవితాన్ని గడపలేడు ప్రభుత్వం లేకుండా సమాజం లేదు అందుచేత ప్రజలకు ప్రభుత్వము తప్పనిసరి పనీ పాట లేకుండా జీవితం గడపటం ధనాభివృద్ధి చేయవలెనన్న కోర్కెతో జీవించడం కేవలం లోభి ఇంద్రియ లాలస పురుషునికే బాగుంటుంది

15 16 శతాబ్దం కాలంలో మోర్ అనే ఆయన ఉతోపియాలో చిత్రించిన ఇంగ్లాండు పేదరిక జీవనం హృదయవిదారకంగా ఉంటుంది కాని ఆ కాలపు భారతదేశంతో ఇంగ్లాండును పోల్చి చూచినట్లయితే భారతదేశం ఎన్నో విషయాలలో ముందడుగు వేసినట్లు మనకు తెలుస్తుంది ఆ కాలపు ఇంగ్లాండు జనాభాలో చాలా

మంది వ్యవసాయదారులు వారిలో నిరుద్యోగం ప్రబలంగా ఉండేది దొంగతనానికి మరణశిక్ష విధించేవారు బుద్ధుని కాలపు భారతదేశంలో కూడా ఈ పద్ధతి అమలులో ఉండేది ముస్లిం పరిపాలనలో ఆ పద్ధతే దొంగ చేతులు నరికి వేసే రూపంలో పరిణతి చెందింది ఆ కాలపు ఇంగ్లాండులో రొట్టెను దొంగిలిస్తూ పట్టుబడిన దొంగకు మరణశిక్ష విధించేవారు రొట్టెను దొంగిలించే దొంగకు ఆ సమయంలో ఎదురుపడిన యజమానిని చంపటం లాభసాటి విషయం ఎందుచేతనంటే అలాంటి పరిస్థితులలో దొంగకు అపాయకరమైన ఒక సాక్షి అంతమగుతాడు

## అభివృద్ధి క్రమం

వేరు వేరు కాలాలలో ఉన్న సామంతవాద సమాజ స్వరూపాన్ని గూర్చి మేము కొంత చెప్పి ఉన్నాము సామంతవాద సమాజంలో పేదలు ధనికులు పీడిత పీడక వర్గాల మధ్య చాలా తేడా వచ్చిందని దీని వలన మనకు తెలుస్తుంది శ్రామిక పేద ప్రజల శ్రమతో ఇంతకు ముందెన్నడూ లేనంత సంపద పెరిగినా కానీ వారి పరిస్థితి మాత్రం దిగజారుతూ వచ్చింది ఒక వేళ పీడక వర్గం పాలనాయంత్రాంగాన్ని కట్టుదిట్టం చేయకున్నట్లయితే (అది వారి హితానికి ఉపయోగించే ఒక బలవత్తర సాధనం) మతం దేవుడు పరలోకభయాన్ని చూపి పేదవారి ధైర్యం సడలింపకున్నట్లయితే శ్రామిక వర్గాన్ని అనేక ముక్కలుగా విభజించకున్నట్లయితే పేదల పరిస్థితి ఊహింపరానంతగా మారిపోయి ఉండేది

పితరుల వికసిత రూపమునుండే సామంత పితృస్వామిక సమాజ శాసకులు మరియు పితృస్వామిక సమాజ శాసకులు మరియు పితృస్వామికం నుండే రాచరికము గణతంత్రమును రెండు రకాల శాసన విధానాలు వికసితమవడం మనం పరిశీలించాము ఆస్తి కల్గిన ధనవంతులే గణతంత్ర నాయకులు వారు గొప్పవారు అనడానికి పునాది గణకాలంలో పడింది బానిస కాలంలో వారు ఇంకా శక్తివంతులనడానికి అవకాశం దొరికింది తరువాత యుగంలో ఈ సామంతులే సమాజానికి సర్వస్వము అయ్యారు అథెన్సు వైశాలీ కపిలవస్తు మున్నగు ప్రాంతాలలో అటువంటి వంశీయులే ప్రజాతంత్ర శాసకులయిన సంగతి మనకు తెలుసు

రాచరికంలో రాజు సామంతులందరికన్నా పెద్ద అందుచేత ఆయన సామంతులందరిలోను ఒక పెద్ద సామంతుడు జపాన్ దేశపు మికాదోతన ప్రాంతపు పెద్ద జమీందారు ఇంగ్లాండు రాజుగారి రాజ్యంలో అనేక ప్రాంతాలుండేవి పెట్టుబడిదారీ

విధానంలో లాభాలను పొందుతూ ఎంతోమంది పాదుషాలు పెద్ద పెద్ద కంపెనీలు కార్ఖానాల్లో అనేక షేర్సు కొన్నారు ప్రస్తుత సామంత అవశేషాలను చూస్తే ధనవంతులు తమ ప్రాంతపు ఇతర వంశీయులు లేక జమీందార్లకంటే ఏమీ తీసిపోలేదని మనకు అర్థం అవుతుంది జపాన్ ఇంగ్లాండు దేశాల్లో పార్లమెంటులున్నాయి సాధారణ సభలోని సభ్యులను మాత్రం ఎన్నికలలో ఎన్నుకుంటారు కాని ఎగువసభ సభ్యత్వం మాత్రం కొందరికి జన్మతః సంక్రమిస్తుంది వారు తమ వంశపు హోదాను బట్టి పరిపాలనలో పాల్గొంటారు పైన ఉదహరించిన దేశాలలో పెట్టుబడిదారీ విధానం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉన్నప్పటి పరిస్థితి కూడా ఇంతే

సామంతవాదపు ప్రజాతంత్రము మరియు రాచరికంలోని అంతరం కేవలం నామమాత్రమే ప్రజాతంత్రలో సామంతులు పాలకులవటానికి ధనము వారి వంశమే కాకుండా ప్రజల సమ్మతి (ఇది సాధారణంగా ఈ రెండింటి వలననే ప్రాప్తిస్తుంది చాలా అవసరం ప్రజాతంత్రములో అందరూ సమానులు కాని రాచరికంలో సామంతుని వంశమే అన్నిటికంటే గొప్పదిగా భావించబడుతుంది అతనికి ఓట్ల గొడవేమి ఉండదు రాజు కూడా స్వయంగా ఒక సామంతుడగుట వలన సామంత వర్గీయ అధికారులకు అపాయమేమి లేదు అవసరమేర్పడినపుడు యావత్తు సామంతుల సామూహిక శక్తి రాజుగారికి అండగా నిలుస్తుంది

## ఆస్తి

వ్యక్తిగత ఆస్తి యొక్క గొప్పతనం ఈ యుగంలో చాలా ప్రాముఖ్యమైనది పితృస్వామిక యుగం బానిసయుగంలో ఈ విధమైన ప్రాముఖ్యతమివ్వడం ప్రారంభమయినప్పటికీ ఆనాడు వ్యక్తిగత ఆస్తి హక్కు అంత ప్రసిద్ధికెక్క లేదు వ్యక్తిగత ఆస్తికి మతం భగవంతుని నుండి ఆశ్వీర్వాదం ప్రాప్తించలేదు కాని రాను రాను దొంగతనాన్ని కూడా చాలా పెద్ద అపరాధంగా భావించి మరణశిక్ష విధింపబడ శక్యమైనదిగా భావింపబడే మేరకు వ్యక్తిగత ఆస్తి హక్కు విలువ పెరిగింది కాని దొంగతనానికి మూల కారణమైన పేదరికాన్ని తొలగించనంతవరకు అది నేరం ఎలా అవుతుంది? ధర్మ సంపన్నుడు అయిన ఒక రాజు కథలో గౌతమబుద్ధుడు దొంగతనాన్ని గూర్చి తన అభిప్రాయాన్ని ఈ విధంగా తెలియచేశాడు (దీర్ఘనికాయ 3/3 పేజీ 235) రాజు ధార్మిక విషయాల పరిరక్షణకయితే ఏర్పాటు చేశాడు కాని పేదవారికి ధనమివ్వలేదు అందుచేత అక్కడ దారిద్ర్యము మరీ పెరిగిపోయింది దీనితో ఒక

మనిషి ఒక వస్తువును దొంగిలించాడు దొంగని పట్టుకొని ప్రజలు రాజుగారి వద్దకు వెళ్లారు రాజుగారు ఆ వ్యక్తిని ఈ విధంగా అడిగాడు- ఏమిటి? నీవు నిజంగా పరాయి వస్తువును దొంగిలించావా?

అవును మహారాజా

"ఎందుకు?

రాజా రోజులు గడవడం లేదు రాజుగారు ఆ వ్యక్తికి ధనం ఇప్పించారు ఆ పైన రాజుగారు ఈ విధంగా అన్నారు ఓరబ్బీ ఈ ధనంతో నీవు నీ దినభత్యం గడుపుకో తల్లిదండ్రులను చూచుకో పరాయివారి వస్తువును దొంగిలించిన వారికి రాజుగారు ధనమిస్తున్న సంగతి ప్రజలకు తెలిసింది పద మనము కూడా ఇతరుల వస్తువులను దొంగిలిద్దాము అన్న తలంపు వారికి వచ్చింది

రాజుగారు ఎంతమందికి అని ధనం ఇవ్వగలరు ఆయన ఆలోచించాడు దొంగతనం చేసిన ప్రతివాడికి నేను ఈ విధంగా ధనం ఇప్పిస్తుంటే దొంగతనం మరీ పెచ్చు పెరుగుతుంది అందుచేత నేను కఠిన శిక్షను విధించనా? దొంగతనాన్ని సమూలంగా నిర్మూలించటానికి దొంగ శిరస్సును నరికి వేయనా?

రాజు ఆజ్ఞ ప్రకారం దొంగ శిరస్సు నరికి వేశారు దొంగలు మళ్లీ ఆలోచించారు 'రాజుగారు దొంగతనం చేసినవాడి తల నరికించి వేస్తున్నాడు మనం (అందుచేత రండి) కూడా త్వర త్వరగా ఆయుధాలు చేయించుకుందాము ఎవరింట్లో దొంగతనం చేద్దామో వాడి తల నరికివేద్దాము అలా ఆలోచించి వారు త్వర త్వరగా ఆయుధాలు చేయించారు గ్రామాల్ని నగరాల్ని కొల్లగొట్టటం ప్రారంభించారు బాటసారులను దోచుకోవడం మొదలు పెట్టారు వారు ఎవరింట్లో దొంగతనం చేశారో వారి శిరస్సులను నరికి వేశారు

ఇక్కడ బుద్ధుడు పేదరికాన్ని తొలగించే ఉపాయం చెప్పలేదు కాని కఠినాతి కఠినమైన శిక్ష కూడా పేదరికం వలన చేసే దొంగతనాన్ని అరికట్టలేదని తెలియచేశాడు అంతేకాక దొంగతనానికి తోడు వారు హత్యను కూడా చేయగలరని ఆయన తెలియచెప్పాడు క్రీ పూ 5 6 శతాబ్దాల కాలంలో ఈ వ్యక్తిగత ఆస్థి వలన సంభవిస్తున్న చెడులను బుద్ధుడు ఈ విధంగా అంచనా వేశాడు (దీర్ఘనికాయ 3/7 పేజీ 269)

భూటికం హోగాళ్ళు కల్తీసరుకును అమ్మే వారు కొలతల మోసగాళ్ళు లంచం మోసం కృతఘ్నత కుటిలత్వం కష్టం చేయుటం బంధించుట బందిపోటు దొంగతనం దోపిడి, హత్య

## వాణిజ్యము

బానిసయుగంలో శ్రమ పనిముట్ల అభివృద్ధి వలన అమ్మకపు వస్తువుల ఉత్పత్తి వినిమయం పెరిగిపోయినది. సామంతయుగం ఒకవైపున పాలకుల్ని సైనికాధికారుల్ని సమాజానికి ప్రదత్తం చేసింది. రెండవ వైపున ఉత్పత్తిదారుల వినియోగదారుల మధ్య వ్యాపారస్థులనే ఒక క్రొత్త వర్గాన్ని సృష్టించినది. ఉత్పత్తిదారులకు తమ వస్తువుల విక్రయములో ఇబ్బంది ఉండేది. ప్రతి యొక్క ఉత్పత్తిదారుడు తన సరుకును తీసుకొని సంతలో దానిని అమ్మటానికి కేవలం కొంత సమయం వరకే కూర్చునేవాడు ఎందుచేతనంటే అతడు తన ఇంటి వద్ద ఇతర వ్యాపకాలను కూడా చూసుకోవలసి ఉండేది. సంతలో కూర్చుని అతను ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపట్టగలిగేవాడు కాదు. ఇంతే కాకుండా అతడు తన సాపాటుకు కూడా ఎంతో కొంత ఖర్చు చేయవలసి వచ్చేది. ఉత్పత్తిదారుడు సంతకు సరుకును తీసుకొని వస్తే ఆ రోజే ఆ సరుకును కొనటానికి కొనుగోలుదారు వస్తాడని గ్యారంటీ లేదు. ఇదే విధంగా గ్రాహకుడు తనకు కావలసిన వస్తువు కొనటానికి వచ్చిన రోజునే ఆ వస్తువు తయారు చేసిన ఉత్పత్తిదారుడు తన సరుకు అమ్మటానికి వస్తాడని నమ్మకము లేదు. బహుశః ఇందుచేతనే మానవుడు సంత తిరునాళ్ల లాంటి రివాజును ఏర్పరచుకున్నాడు. ఆ రోజుల్లో అంటే సంత తిరునాళ్ళ నాడు అధిక సంఖ్యలో సామాగ్రిని కొనటానికి గ్రాహకులు అమ్ముటకొరకు అనేక రకాలయిన సరుకుని తీసుకొని ఉత్పత్తిదారులు వచ్చే వారు. అందుచేత వ్యక్తికి అవసరమైన సామాగ్రి అక్కడ లభించటానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. సంతలో కొన్ని వస్తువుల దొరకావు. కొన్ని మరీ దొరకాను ఉండేవి. రెండు బారల వస్త్రము (ఉన్ని) ఇస్తే ఎనిమిది సేర్ల మాంసము లభించేది. చిన్న రాగి ముక్కకు బదులుగా 20 బారల వస్త్రము లేక రెండు మేకల మాంసము లభించేది. దానిని మోసుకువెళ్లడం కూడా కష్టమే. రాగి మొదలయిన ఖరీదైన లోహాలు కేవలం ఆయుధాల తయారీకే కాకుండా వాటితో వేరొక ఉపయోగం ఉన్న సంగతి ప్రజలు గ్రహించారు. అపుడు ఆ లోహాలను సామాగ్రి ఖరీదుకు పనికి వచ్చే నాణాలుగా వారు ఉపయోగించేవారు. మొదట్లో లోహపు నాణాల మీద రాజుగారి ముద్ర ఉండేది కాదు. కాని లోహపు ముక్క బరువు ఆధారంగా వేసుకుని నాణెంగా ఉపయోగించేవారు. ఆ తరువాత ప్రజలను

మోసాల నుండి రక్షించటానికి తాము లాభాలను పొందుట కొరకు వ్యాపారము ప్రజల ఆర్థిక పరిస్థితులను తమ ఆధీనంలో పెట్టుకొనుటకు ప్రభుత్వాలు వేర్వేరు బరువు ఆకారాలుగల లోహపు ముక్కల మీద ముద్రను అచ్చువేయించి రూపాయలలాగ చెలామణీ చేసినవి

ఉత్పత్తిదార్లు తమ వస్తువుల మార్పిడి కోసం స్వయంగా మార్కెట్టుకై తెచ్చేవాడు అపుడు వస్తువుల వినిమయానికి చాలా సమయం పట్టేది అనేక కష్టనష్టాలు ఎదుర్కోవలసి వచ్చేది ఉదాహరణకు ఒక గ్రామం నుండి చాలామంది వ్యక్తులు తమ వస్తువుల అమ్మకానికి సంతకు వచ్చారనుకుందాం గ్రాహకులు దొరకలేదు అనుకుందాం అపుడు ఆ గ్రామస్తులు అందరూ అన్ని రోజులు ఆ సంతలో ఉండే బదులు వారిలో ఇద్దరు వ్యక్తులు ఆ వస్తువుల విక్రయానికి తమకు కావలసిన వస్తువుల కొనుగోలు చేయుట కొరకు ఆ సంతలో కొన్ని రోజులపాటు ఉండటానికి ఇష్టపడేవారు అలాంటి వ్యక్తులు తమ సంపాదనకు నష్టం వాటిల్లనట్లయితే ఆ సరుకు పెట్టుకొని ఎన్ని రోజులయినా సంతలో వెయిట్ చేయగలరు ఈ విధంగా వ్యాపారులు అవతరించారు ఆ వ్యాపారి సంతలో ఉండి ఇతర ఉత్పత్తి దార్లను గ్రాహకుల కోసం ప్రతిక్షించవలసిన అవసరం నుండి రక్షించుతాడు అతను తన జీవనోపాధి చింత నుండి విముక్తి పొందే షరతుమీద ఇతరుల సరుకును మార్పిడీ చేసే బాధ్యతను స్వీకరిస్తాడు అంటే కొంత కమీషను తీసుకుని ఇతరుల సరుకును అమ్మే బాధ్యత స్వీకరిస్తాడు

సమాజంలో వైశ్యులు లేకుండ అనేక యాతనలకు గురి కావలసి వస్తుందని చెప్పటానికి ఒక మంచి ఉదాహరణ ఉంది కారమండూ (నేపాల్) నుండి లాసా వెళ్లే మార్గంలో కుత్తీ అనే ఒక స్థావరం ఉంది అచట టిబెట్ న్యాయాధీశుడు ఉండేవాడు వర్షాకాలం వచ్చిన తరువాత ఒకటిన్నర రెండు నెలల్లో కుత్తీ జన సంఖ్య బాగా పెరిగేది నేపాల్ రైతులు బియ్యము మొక్కజొన్న మున్నగు పంటలను సంచులలో నింపుకొని వీపుల మీద వేసుకుని ఆరు దినాల పాటు మజిలీలు చేస్తూ కుత్తీ చేరుకునేవారు ఏబదుల కొలది జడల బర్రెలు గొర్రెల మీద ఉప్పు సోడా ఉన్ని మున్నగునవి తీసుకొని ఒకటి రెండు వారాలు ప్రయాణం చేసి టిబెట్ మధ్య ప్రాంతం నుండి ప్రజలు కుత్తీ చేరుకునేవారు టిబెట్ నేపాలీయులు తాము ఉత్పత్తి చేసిన వస్తువులను మార్పిడి చేయవలెననుకొనేవారు నేపాల్ దేశస్థులకు ఉప్పు సోడా ఉన్ని అవసరం టిబెట్ దేశీయులకు బియ్యము మొక్కజొన్న ఇంకా ఇతర వస్తువులు అవసరం ఉండేది జడల బర్రెల వారు ఎన్నో దినాల వరకు తమ సరుకుతో పాటుగా కుత్తీలో ఉండవలసి

వచ్చేది ఇదే విధంగా నేపాలీయులు కూడా తాము తెచ్చిన బియ్యము మొక్కజొన్న మున్నగు సరుకు అమ్మకానికి గ్రాహకుల కోసం ప్రతీక్షించవలసి వచ్చేది కాని వారి ఈ ఇబ్బందిని నేపాల్ వ్యాపారులు పరిష్కరించారు నేపాల్ జాతి టిబెట్టీయులుగాదు నేపాల్ దేశీయులు వేయి సంవత్సరాల క్రితం నుండి వారు ఈ వ్యాపారం చేస్తున్నారు ఈ లభ్యం వలన మొదట లాభం పొందినవారు నేపాల్ జాతీయులేనని మనం గ్రహించగల్గుతున్నాము ఎటూ టిబెట్ దేశీయులు ఈ పనిని స్వీకరించలేదయ్యె నేపాల్ వ్యాపారులు నేపాల్ వాసుల ధాన్యం టిబెట్ వాసుల సరుకును కూడా కొనేవారు అవసరాల మేరకు వారికి సరుకును సరఫరా చేసేవారు ఈ విధంగా రెండు వైపుల నుండి లాభం పొందేవారు ఆ ఇరువురు ఉత్పత్తి దారులు కలసి తమ వస్తువులను వ్యాపారికి అమ్మకుండా తమంతట తామే మార్పిడి చేసుకుని ఉన్నట్లయితే వస్తువులు చాలా చౌకగా లభించి ఉండేవి కాని అది చాలా ఇబ్బందికరమైన విషయం వ్యాపారి ప్రవేశం వలన మార్కెట్టులో ఒక వస్తువుకు లభించే కనీస ధర మరియు అతి తక్కువ ధర గురించి ఖచ్చితంగా తెలుస్తుంది వ్యాపారి అతి తక్కువ ధరకు ఒక వస్తువును కొనవలెనని అనుకుంటాడు కాని ఇదే విషయాన్ని రైతులు ఉప్పు మోసేవారిని గూర్చి చెప్పలేము ఏదైనా కారణము చేత నేపాల్ వ్యాపారులు వ్యాపార రంగం నుండి తొలగిపోతే ప్రజలకు తమ సరుకు పెద్ద ఇబ్బంది పెద్ద ఖర్చు పని దినాల నష్టాన్ని భరించవలసి వచ్చేది

పై ఉదాహరణ వలన సామంత యుగం మధ్యవర్తులను అంటే వ్యాపారులను సృష్టించి ఉత్పత్తిదారుల శ్రమను సమాజాన్ని కాపాడిందని మనకు తెలుస్తుంది మొదట వ్యాపారస్తులు కుత్తీలాంటి ప్రదేశాలలో కూర్చుని వస్తువుల అమ్మటం కొనటం ప్రారంభించారు అటు పిమ్మట వారు ఉత్పత్తిదారుల ఇళ్లకు వెళ్లి సరుకు కొనేవారు ఈ విధంగా దూర ప్రాంతాలకు తీసికొని వెళ్ళి తమ సరుకును అమ్ముకోవలసిన ఇబ్బంది నుండి ఉత్పత్తిదారులను రక్షించారు వ్యాపారులు ఉత్పత్తిదారుల నుండి సరుకును కొని తిరిగి వారి ఇళ్ళకు సమీపములోనే దుకాణాలను తెరచి వారికి కావలసిన వస్తువులను సరఫరా చేసేవారు మరల వృత్తి పనులను ప్రోత్సహించటానికి వారికి వృత్తిపరమైన ధన సహాయం చేయటం ప్రారంభించారు ఇంతేకాక చిన్న చిన్న కార్ఖానాలను స్థాపించి వృత్తిపనివారలను నియమించి విక్రయానికి పనికివచ్చే వస్తువులను చేయించటం మొదలు పెట్టారు

వ్యాపారులు ఒక వైపు ఉత్పత్తి దారులను తమ విక్రయ సంబంధమైన దిగులు నుండి కాపాడారు రెండవ వైపున వారిని తమ ఆధీనములో పెట్టుకున్నారు వ్యాపారులు

ఉత్పత్తిదారుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండేవారు వ్యాపారస్తులందరూ ఒకే ప్రాంతానికి చెందినవారు వారి స్వార్థమంతా ఒకే రకమైనది అవడం వలన వారందరూ కలసి మూకుమ్మడిగా సరుకుల ధరలను పెంచటం తగ్గించటం చేసేవారు ఈ విధంగా వ్యాపారులందరూ కలసి నిర్ణయించిన వస్తువు ధరను మార్కెట్ ధర అనేవారు కాని ఒకే ఒక వ్యక్తి కనుక వస్తువుల ధర నిర్ణయిస్తే వాడి మీద మోసగాడు అనే అపరాధం వేసేవారు ఈ విషయంలో తగాదాలు కూడా జరిగేవి ఈ కారణం చేతనే ప్రభుత్వం కొలతలు తూనికలు నాణెములపై తన అధిపత్యాన్ని కలిగియున్నది

వ్యాపార వర్గం ఉత్పత్తి అయిన వస్తువుల అమ్మకాన్ని శీఘ్రతరం చేసే బాధ్యతను స్వీకరించిన పిమ్మట ఉత్పత్తిదారులు ఉత్పత్తిని కూడా శీఘ్రము చేశారు ఇంతేకాక వ్యాపార వర్గం నుంచి వస్తువుల డిమాండ్‌ను కూడా పెంచినది వృత్తిపనివారల నైపుణ్యానికి కూడా మూల్యం పెరిగింది పెద్ద సంఖ్యలో వ్యక్తులను ఉత్పత్తి కార్యక్రమములో ఉపయోగించటం మొదలుపెట్టారు ఈ చర్యల వలననే వ్యాపార వర్గం సమాజానికి అవసరమైనది తయారైన సరుకును కొనటానికి ముడి సరుకును కొనటానికి వ్యాపార వర్గానికి ఏ మాత్రం ఇబ్బంది ఉండేదికాదు ఈ విధంగా వారు ఇతరుల శ్రమను దోచుకొని లాభం పొందేవారు వ్యాపారుల వృత్తి మోసంతో కూడుకొన్నదని ప్రజలకు తెలిసింది అందుచేతనే వారిని గురించి ఈ క్రింది సామెతను వింటున్నాము

"నీ వర్తక రహస్యం ప్రతి నాగరికునికి తెలుసు ఎందుకంటే ప్రజలు మంచినీటిని కూడా ఒడగట్టి తాగుతాడు కదా

ఈ క్రింది సామెత కూడా ప్రచారంలో ఉంది –

ఉత్తమం వ్యవసాయం మధ్యమం వాణిజ్యం అధమం కొలువు భిక్షం నికృష్టము "

ఈ విధంగా ఉత్పత్తిదారులు వ్యాపార వర్గ సహాయము తమకు తప్పనిసరి అని భావించేవారు రెండవ వైపున వారు వ్యాపార వర్గాన్ని రక్తం పీల్చే జలగలుగా కూడా భావించేవారు అని మనకు తెలుస్తుంది ముఖ్యంగా పెద్ద పెద్ద షావుకార్ల రాజభవనాల్లాంటి పెద్ద భవంతులు రాజభోగానికి సరిసమానమైన విలాసమయ జీవితాన్ని చూచి ప్రజలు వారికి ఆ విలాసమయ జీవితం ఎలా ప్రాప్తించిందో బాగా తెలుసుకొన్నారు ఇందువలన ఉత్పత్తిదారులకు వ్యాపారం చేస్తున్న సహాయానికి కృతజ్ఞతకు బదులు అసహ్యం పెరిగిపోయింది కాని పాలకవర్గం సామంత వర్గాలకు వ్యాపార వర్గం మంచి మిత్రుడు

ఎందుచేతనంటే రాజ్యం ఏదైనా కారణం చేత ఛిన్నాభిన్నం అయినపుడు లేక రాజ్యంలో విప్లవం తిరుగుబాటు జరిగినపుడు పీడక వర్గం శక్తిసంపన్న మవుతున్నపుడు వారిని ప్రతిఘటించేవారు వ్యాపార వర్గమే అవడం చేత పాలకవర్గం వ్యాపారవర్గం మంచి మిత్రులుగా ఉండేవారు అసలు వ్యాపారవర్గం పోరు పోట్లాటలకు మైళ్లకొలది దూరంలో ఉంటుంది ఇంతేకాక రాజవిరోధం పెట్టుకుంటే తమ వ్యాపారానికి ముప్పు వాటిల్లుతుందని కూడా వారికి తెలుసు పాలకుడు కూడా తన లాగే ఉత్పత్తిదారుల శ్రమను దోచుకుని విలాస జీవితం గడుపుతాడు కనుక వ్యాపార వర్గం దృష్టిలో సామంత వర్గం చాలా మంచిది

చిన్న చిన్న సామంత రాజ్యాలను విశాల రాజ్యాలుగా మార్చటంలో వ్యాపారస్తుల హస్తం కూడా ఉంది క్రీ శ 6 7 శతాబ్దాల కాలంలో మగధ ప్రాంత వ్యాపారులు రావల్‌పిండి భడోచ్ తక్షశిల లామ్రలిప్త తమరుక్ మేదినీ పురము వరకు వెళ్ళి సరుకును క్రయ విక్రయము చేసేవారు బుద్ధుని సమకాలిక మగధరాజు బింబిసారుని కాలంలో (మృత్యువు క్రీ పూ 491) రాజ గృహం నుండి తక్షశిల వెళ్లే మార్గంలో బృందాలకు సాకేత్ (అయోధ్య) అహిచ్ఛత్ (రామనగరం) బరేల్ సాగర్ (సియాల్‌కోట్) మున్నగు ప్రాంతాలు తగిలేవి ఈ ప్రాంతాల మీదుగా ప్రయాణం చేసేటపుడు వ్యాపార బృందాలు మగధ సామ్రాజ్య హద్దులు దాటగానే మల్లుల (క్షత్రియ జాతీయులు) చిన్న చిన్న గణతంత్ర రాజ్యాలలో ప్రవేశించిన తర్వాత ఆ రాజ్యాల సరిహద్దులను కూడా అధిగమించవలసి ఉండేది అటు పిమ్మట పెద్ద రాజ్యం కోసల కనబడుతుంది ఆ రాజ్యం బహుశః రామగంగ లేక ఆపై ప్రాంతం వరకు విస్తరించి ఉన్నది పాంచాల కురు రాజ్యాలను దాటి పంజాబు (సటలజ్ ఘగ్గర మధ్య ప్రాంతము) ఇంక ఇతర ప్రజాతంత్ర రాజ్యాలను దాటుకొంటూ వ్యాపార బృందాలు గాంధార రాజ్యంలో ప్రవేశించేవారు విశాల సామ్రాజ్యం కోసలలో ప్రవేశించి మరియు దానిని వదలి వెళ్లేటపుడు వారు ఆక్ట్రాయి డ్యూటి చెల్లించటం అధికారులు కలిగించే ఇబ్బందులకు గురి అయ్యేవారు ప్రతి ఇరువది లేక పాతిక మైళ్ల దూరంలో ఉండే ప్రజాతంత్ర దేశాలలో వారు ఇంకా చాలా ఇబ్బందులను ఎదుర్కొనేవారు సేనానాయకులకు ఇతర అధికారులకు ఏదో ఒక బహుమతి సమర్పించవలసి ఉండేది ఈ రకమైన ఇబ్బందుల నుండి తప్పించుకోవటానికి వ్యాపారులు రాజ గృహం నుండి తక్షశిల భడోచ్ తమరుక వరకు ఒకే రాజశాసనం అంటే ఒకే రాజ్యం ఉన్నట్లయితే ఆక్ట్రాయి సంబంధమైన తగాదాలు నాణాల లెక్కల సంబంధమైన గడబిడలుండవని అనుకొనేవారు ఒకవేళ

సామంతువాదులు హత్యల మీద ఆధారపడినట్లయితే జన సమీకరణకు బదులుగా వారు అనేక చిన్న రాజ్యాలను కలిపి పెద్ద రాజ్యాలు కూడా స్థాపించి ఉండేవారు సామంతులు కూడా ఏదో ఒక ప్రజాతంత్ర దేశానికి ప్రతినిధులుగా ఉండేవారు కనుక వారు ఈ పక్షపాతాన్ని వదలివేయలేకపోయేవారు కాని వ్యాపారులు మాత్రం ఈ పక్షపాతానికి దూరంగా ఉండేవారు అంటే వారు పెద్ద రాజ్యాలను కోరుకునేవారు వ్యాపారము అంతర రాజ్యం అగుట వలన వ్యాపారుల దృష్టి కూడా అంతర రాజ్యం కావలసిందే ఆ రోజుల్లో వాణిజ్యం చిన్న చిన్న రాజ్యాల మధ్య ఉన్న సరిహద్దులను అధిగమించి ఇంచుమించు భారతదేశమంతటా వ్యాపించి ఉండటమే కాక సముద్ర జలాలను దాటుకొని మామూలు ప్రయాణ సాధనాలలో ప్రయాణము చేయటానికి వీలుకాని సముద్ర జలాల మీద పెద్ద పెద్ద ఓడలలో ప్రయాణం చేసి సుదూర ప్రాంతాలయిన సుమిత్ర జానా మెసపటోమియా మొదలయిన ప్రాంతాలకు విస్తరించింది బౌద్ధ కాలీన జాతక కథలలో క్రీ పూ 5 6 శతాబ్దపు వాణిజ్యం గూర్చి చాలా వ్రాసి ఉన్నది వ్యాపారస్తులను పాలకులు తమ హితులుగా చేసుకునేవారు ఎందుచేతనంటే వ్యాపారులు పాలకుల పాలన స్థిరముగా ఉండాలి అనేకునేవారు ఇదే విధంగా వ్యాపారుల వలన రాజ్య ఆధాయం పెరుగుతుంది కాన పాలకులు వ్యాపారులను తమ హితులు అనుకునేవారు ఆ కాలంలో ప్రతి పాలకుడు తన రాజ్యంలో రాజధానిలో పెద్ద పెద్ద వ్యాపారులు ఉండేటందుకు భారీ వ్యాపారం జరిగేటందుకు ప్రయత్నిస్తుండేవారు బుద్ధుని సమకాలికుడయిన కోసల రాజు ప్రసేనజిత్తుడు వ్యాపారులను తన రాజ్యాంలోకి తీసుకువచ్చే నిమిత్తం ఒకసారి తన బావగారైన బింబిసారుని వద్దకు వెళ్లాడు (ధర్మపథం- అట్టకథా 4/8 అంగుత్తరనికాయ- అట్టకథా 1/7/2 బుద్ధ చర్యా 152 325 పేజీలను చూడండి) బింబిసారుని రాజ్యం భవిష్యత్తులో విస్తరించి నంద మౌర్య సామ్రాజ్యం లాగ పరిణతి చెందుతుందని భావించి అక్కడ జోతియ జరినమెండకుడు పుణ్యకుడు కాక బలియ లాంటి పెద్ద పెద్ద వ్యాపారులుండేవారు ప్రసేనజిత్తుడు ప్రార్థించిన మీదట బింబిసారుడు తన వ్యాపారులను కోసల రాజ్యం వెళ్లమని అడిగి ఉండవచ్చు.

చివరకు ప్రసన్నవదనుడయిన ప్రసేనజిత్తుడు మెండక శ్రేష్ఠి కొడుకయిన ధనుంజయసెట్టిని తన వెంట తోడ్కొని వచ్చిన సంగతి మనకు తెలుసు సాకేత (అయోధ్య) చేరుకున్న పిమ్మట ఆలోచించి ధనుంజయుడు ఈ విధంగా అడిగాడు-

"ఇది ఎవరి రాజ్యం?

"నాదేనయ్యా సెట్టి"

"ఇక్కడ నుండి శ్రావస్తి ఎంతదూరం?"

"ఏడు యోజనాలు

"రాజా శ్రావస్తి నగరంలో చాలా మంది ప్రజలు ఉన్నారు మీ పరిజనులు కూడా చాలామంది ఉన్నారు ఆజ్ఞ ఇస్తే మేము ఇక్కడే ఉంటాము

ధనుంజయుడు వ్యాపారస్తుడు ఘాఘురా (సరోవరము) లాంటి పెద్ద నది ఒడ్డున తక్షశిలకు వెళ్లే మార్గంలో బస చేయటం తనకు చాలా లాభదాయకమని అనుకున్నాడు శ్రావస్థి రాజధాని కూడా రావతి నది ఒడ్డున ఉన్నది కాని రావతి నదీ తీరాన విశాల భూభాగం లేదు అధిక జనాభా లేదు ఇంతేకాక ప్రతిక్షణం రాజు గారి దృష్టిలో పడుతూ అక్కడ నివసించటం ఆయనకు ఇష్టము లేదు ఉత్పత్తిదారుల సరుకును క్రయవిక్రయము చేయటంలో ఆ రోజుల్లో చాలా లాభాలు వచ్చేవి చాలా పెద్ద మొత్తంలో లాభాలు వచ్చేవన్న విషయం ధనుంజయుని పుత్రిక విశాఖ వివాహ వర్ణన వలన మనకు తెలుస్తుంది

శ్రావస్థిలో మృగారశ్రేష్టి కొడుకు పూర్ణవర్ధనుడు యువకుడు అతని తండ్రి తన పుత్రునికి వివాహము చేసి కోడలిని ఇంటికి తెచ్చుకునే ఉద్దేశ్యముతో కన్యను వెదకటానికి మనుష్యులను పంపించాడు వారు శ్రావస్థిలో పూర్ణవర్ధనునికి భార్యగా ఉండదగిన కన్యను వెదకలేక పోయిరి ఒక రోజున ధనుంజయశ్రేష్టి కూతురు విశాఖ తన సమవయస్కులయిన 500 మంది సఖులతో ఉత్సవాన్ని జరుపుటకు ఒక పెద్ద నూతి దగ్గరకు వెళ్లింది అదే సమయంలో మృగారశ్రేష్టి పంపిన మనుష్యులు వచ్చి కన్య దొరకపోవటంతో నిరాశ చెంది నగరం వెలుపల ద్వారం వద్ద నిలబడ్డారు అదే సమయంలో వర్షం ప్రారంభమయింది తడుస్తామనే భయంతో విశాఖ సఖులు పరుగెత్తుకొని వెళ్లి ఒక శాలలో ప్రవేశించారు విశాఖ వర్షంలో నెమ్మదిగా నడచి తడచిపోయి శాలలో ప్రవేశించింది ఆమె వయస్సు రూప సౌందర్యముతో సంతుష్టులయిన మృగారశ్రేష్టి మనుషులు ఆమెను గూర్చి ఇంకా తెలుసికోవలెనన్న కుతూహలంతో ఆమెను ఈ క్రింది విధంగా ప్రశ్నించారు

"అమ్మా అమ్మా నీవు చాలా ముదుసలి లాగా కన్పిస్తున్నావు "

"ఏమిటి? నీవు నన్ను చూసే ఈ మాట అడుగుతున్నావా?"

నీతో ఆడే తోటి బాలికలు తడుస్తామనే భయంతో త్వరగా త్వరగా నడచి శాలలో జొరబట్టారు నీవేమో ముసలమ్మలాగ నెమ్మదిగ నడుస్తుంటివి చీర తడుస్తుందని లెక్క కూడా చేయకపోతివి

"నాకేమి చీరల కొదువలేదు మా ఇంటిలో చాలా చీరలున్నవి యువతి ఒక అమ్ముడుపోయే పాత్ర లాంటిది కాళ్లు చేతులు విరగగొట్టుకుంటే అందరూ ఆమెను అసహ్యించుకుంటారు అందుచేత నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చాను" ఈ విధంగా చెప్పి ఆమె తన దాసీలతో ఇంటికి వెళ్లిపోయింది

ధనుంజయుని ఎదుట మృగారసెట్టి మనుష్యులు వివాహ ప్రస్తావన తీసుకువచ్చినపుడు అతను ఈ విధంగా అన్నాడు- మంచిదేనయ్యా మీ సెట్టి ధనంలో నాతో సరితూగ లేడే కాని కులంలో సమానుడేలే సరే వెళ్లి సేట్‌తో మా అంగీకారం తెలియచెప్పండి

మృగారసెట్టి ప్రసేనజిత్తుని ఈ విధంగా ప్రార్థించాడు- "రాజా మా ఇంట ఒక శుభకార్యం జరుగనున్నది మీ దాసుడైన పూర్ణవర్ధనునికి ధనుంజయసెట్టి కుమార్తె విశాఖకు పెండ్లి కుదిరింది సాకేత నగరం వెళ్లటానికి నాకు అనుమతి ఇప్పించండి "

"ఓ మహాశ్రేష్ఠి, చాలా మంచి విషయం విన్పించావు మేము కూడా రావాలా?" "రాజా మీబోటి పెద్దలు ఎలా వస్తారు?" సెట్టిని సంతోషింపజేయుటకు ప్రసేనజిత్తుడు పెళ్లి పెద్దగా వెళ్లాడు పెళ్లి పెద్దలందరినీ ధనుంజయుడు ఆహ్వానించాడు కొన్ని రోజుల తర్వాత రాజు గారు ఈ విధమైన సందేశం పంపారు- "మేము ఇక్కడ ఎక్కువ రోజులుంటే అయ్యే ఖర్చు భరించటం మీకు చాలా కష్టం అందుచేత మీ కుమార్తెను అత్తవారింటికి సాగనంపే ప్రయత్నం వేగంగా చేయండి ఆపైన ధనుంజయుడు ఈ విధంగా జవాబిచ్చాడు- "ఇప్పుడు వర్షాకాలం వచ్చింది నాలుగు నెలల వరకు ప్రయాణం చేయటం కష్టం మీ అందరి అవసరాలను తీర్చటం నా బాధ్యత అందుచేత నేను చెప్పినప్పుడే వెళుదురు కాని "

ఇంత పెద్ద పరివారానికి ధనుంజయుడు ఖర్చు పెట్టడంలో ఏ మాత్రం ఇబ్బంది కలుగలేదు కేవలం వంటచెరుకు కొరత ఏర్పడింది దీని కోసం ఆయన తన ఏనుగుశాల గుర్రంశాల గోశాలను పడగొట్టించాడు వివాహ సందర్భంలో విశాఖకు తన తండ్రి నుండి ప్రాప్తించిన అనేక వస్తువులలో మహాలత హారము ఒకటి దాని మూల్యం గూర్చి పాలీ భాషలో ఈ విధంగా వ్రాసి ఉంది - "దాని మూల్యం తొమ్మిది కోట్లు

వెయ్యివారాలపాటు దానిని చేయించాడు (ధర్మపథము- అష్టకథా 4/44) తొమ్మిది కోట్ల రాగి పైసల కంటే కూడా ఆ హారపు విలువ ఇంకా ఎక్కువగానే ఉంటుంది విశాఖ అత్త గారైన మృగారమాత దానిని అమ్మగా వచ్చిన ధనంతో రెండు అంతస్తుల పూర్వారామ ప్రాసాదాన్ని మృగారమాత నిర్మించింది ఒక్కొక్క అంతస్తులో 500 గదులుండేవి

ఈ కథ వలన మనకు సామంతయుగంలోని వ్యాపార వర్గ ఐశ్వర్యాన్ని గూర్చి వ్యాపారులకు సామంతులకు మధ్య ఉన్న ఘనిష్ట సంబంధాన్ని గూర్చి తెలుస్తున్నది ఈ రకమైన సన్నిహితము చాలా కాలం వరకు అలాగే ఉండేది మధ్యయుగపు హిందూదేశంలో శ్రేష్ఠుల పుత్రికా పుత్రులతో రాకుమారి రాకుమారులు కలసిమెలసి ఆడుకోవడం మరియు గాఢ మైత్రికి సంబంధించిన అనేక వర్ణనలను మనం పరిశీలించాము

రాజ్య విస్తీర్ణం చిన్నదిగాక పెద్దదిగా ఉండాలని తద్వారా ఏ అడ్డంకి లేకుండ తమ వ్యాపారం కొనసాగాలని వణిక సమాజం కోరుకునేది రెండవ వారు విప్లవం యుద్ధం అంటే ఇష్టపడేవారు కాదు రాజ్యంలోపల బయట కూడా శాంతి వాతావరణం నెలకొల్పబడి ఉండటం వ్యాపారులకు ఇష్టం ఉత్పత్తిలో వారికి నేరుగా సంబంధం ఉండదు గనుక ప్రాకృతిక శత్రువులతో అంటే కరువు కాటకాలు అధిక వర్షము మున్నగు వాటితో ఘర్షణ పడవలసిన అవసరం వారికి లేదు అనేక ప్రాంతాల వ్యక్తులతో సంబంధాలు కలిగి ఉండుట వలన వ్యాపారులు ఎవరితో ఏ విధమైన తగాదాలు పెట్టుకొనక మధుర వచనాలు మోసంతో తమ పనిని పూర్తి చేసుకొనడం నేర్చుకున్నారు నేడు కూడా భారతదేశంలోని వైశ్యులు వైష్ణవ మతం పట్ల ఇంత ఎక్కువ ఆదరం ఎందుకు చూపిస్తున్నారు? ఎందుచేట అంటే శాంతి అహింస ఉపదేశాలతో వైష్ణవమతం వ్యాపారులను తన వైపుకు ఆకర్షించింది మధ్యయుగానికి ముందు కూడా భారతదేశంలోని పెద్ద వ్యాపారులు శాంతి సందేశం కారణంగా బౌద్ధమతం పట్ల ఆకర్షితులయ్యారు వీరి వ్యాపార సంబంధాలు భారతదేశానికి బయట కూడా వ్యాపించి ఉండుట వలన బౌద్ధమత ప్రచారకులకు భారతదేశం వెలుపల కూడా పని చేయటానికి అంటే మత ప్రచారానికి సౌలభ్యం దొరికింది అంతర్జాతీయ రంగంలో బౌద్ధమత ప్రచారం జరగటంలో ఇది ఒక్కటే కారణం కానప్పటికీ వ్యాపార వర్గం ఒక ముఖ్యమైన కారణం క్రీ పూ 5వ శతాబ్దం నుండి ఒకటవ శతాబ్దం వరకు త్రిపిటకాలు సాంచ్ నాసిక్‌ల శిలా శాసనాల నుండి బౌద్ధమతానికి విరాళాలిచ్చిన దాతల పట్టికను తయారు చేస్తే వారిలో ఎక్కువ మంది వ్యాపారులన్న సంగతి మనకు స్పష్టమవుతంది

బుద్ధుని కాలపు పరిపాలనా యంత్రాంగంలో వ్యాపారులు ప్రత్యక్షంగా ప్రధాన భాగస్వాములు కానప్పటికీ ఏదో విధంగా పరిపాలనా విషయంలో వారు జోక్యం కల్పించుకొనటం మనం పరిశీలించాము ప్రతి నగరంలోను శ్రేష్టికి ఒక పదవి ఉండేది పరిపాలకులు తమ పరిపాలనలో సహాయం పొందేటందుకు ఆ పదవిని సృష్టించారు

## లోహాలు ఆయుధాలు

రాగిని కనిపెట్టిన తరువాత అంతకు ముందు లక్షల సంవత్సరాల నుండి వాడుకలో ఉన్న రాతి ఆయుధాల ఉపయోగం తక్కువ కాజొచ్చింది క్రీ పూ 1200 సంవత్సరాల క్రితం ఇనుమును కనుగొన్నారని మేము ఇంతకు ముందే చెప్పాము రాగి కంటే ఇత్తడి ఎక్కువ ధృడంగాను గట్టిగానూ ఉంటుంది ఇనుము దీనికంటే కూడా గట్టి ఈ రోజుల్లో ఇనుము రాగి కంటే చౌక కాని ఒకప్పుడు ఇనుము రాగి వెండి కంటే ప్రియము ఎందుచేతనంటే ఆ రోజుల్లో ఇనుమును చేయటానికి చాలా శ్రమ అవసరమయ్యేది ఆ రోజుల్లో మానవునికి రాక్షసిబొగ్గు కోక్‌ను ఉపయోగించటం తెలియదు అందుచేత ముడి ఇనుమును కరిగించి మట్టినుండి ఇనుమును వేరు చేయటం అంత తేలికకాదు రాను రాను క్రొత్త క్రొత్త లోహాలను కనుగొనడం వలన పెద్ద ఎత్తున శక్తివంతమైన ఆయుధాలను తయారు చేయటం మొదలు పెట్టారు రాతి కర్ర పనులు అభివృద్ధి చెందినవి ఇనుమును పొందిన సామంతులు ఆ యుగంలో పీడిత శాశిత ప్రజలను తమ ఆధీనములో ఉంచుకోగలిగారు ఆయుధాలు చాలా ఖరీదైన వస్తువులు కనుక సామంతుల దగ్గర ఉన్నన్ని ఆయుధాలు సాధారణ ప్రజల దగ్గరుండేవి కావు ప్రజలు తమ విరోధ సామంతుల పట్ల ఉన్న భయం వలన ఈ యుగపు సామంతునికి తన శక్తిని పెంచుకునే నిమిత్తం క్రొత్త సాధనాలనుపయోగించటం చాలా అవసరమైనది ఆయుధాల బలాన్నాధారం చేసుకునే అల్పసంఖ్యాక పాలకవర్గం అధిక సంఖ్యాక ప్రజల మీద తమ అధికారాన్ని దిట్టం చేసుకోగలరన్న సంగతి తెలిసింది అందుచేత పాలక వర్గం యుద్ధానికి ఉపయోగపడే ప్రతి కొత్త ఆయుధాల ఆవిష్కారానికి స్వాగతం పలుకుతూ వచ్చింది

కర్ర రాతి ఆయుధాలు వాడుకలో ఉన్నంత కాలం వాటి సంఖ్యాబలం చాలా ఉపయోగపడేది ఆ కాలంలో కోటకు నాల్గువైపులా మట్టితో గోడలను కట్టేవారు తరువాత ధనస్సు బాణము రాగి ఆయుధాలు యుద్ధరంగంలో ప్రవేశించినవి ఆ కాలంలో రాతి ఆయుధాలు కల్గిన అల్ప సంఖ్యాకులు బహుసంఖ్యాక ప్రజలను అణచగలిగేవారు తమ విరోధ వర్గపు సామంతుల వద్ద కూడా ఆయుధాలుండుటచేత

పాలకులకు తమ కోటలను ఇంక కట్టుదిట్టం చేయవలసిన అవసరం ఏర్పడింది ఈజిప్టులోని చేయోస్ పిరమిడ్ ప్రారంభ లోహపు అవశేషాలకు ఉదాహరణ హెరెడోటస్ కధానుసారంగా ఆ పిరమిడ్ యొక్క విశాలరాతి కట్టడాలను ఒక లక్షమంది ప్రజలు 3 నెలల వరకు మోస్తూ ఉండిరట భారతదేశంలో కూడా ఈ యుగపు అవశేషాలు దొరుకుతాయి కాని వాటిని ఏకంగా అసురుల కృతులు అని అంటున్నారు రాజగృహ పర్వతం మీద నాల్గువైపులా కట్టిన ఒక ఎత్తైన గోడ ఉంది ఈ ఎత్తైన రాతి కట్టడం చూసి ప్రజలు బహుశా దానిని మానవ కట్టడం గాక అసురకార్యమని భావించేవారు పాషాణ యుగం తరువాత భారతదేశంలో తేలికయిన ఉపకరణాలతో కోటలు కట్టారు బుద్ధుని (క్రీ పూ 5వ శతాబ్దం) మౌర్య కాలపు (క్రీ పూ 4వ 3వ శతాబ్దం) అనేక కోటలను కలపతోనే కట్టారు ఆ సమయంలో కలపకు కొదువలేదు గ్రీకు రాజదూత మెగస్థనీస్ తన పుస్తకంలో పాటలీపుత్ర గోడలను వర్ణిస్తూ ఈ విషయం వర్ణించాడు పాటలీపుత్ర (పాట్నా) త్రవ్వకాల్లో ఈ కోట గోడ యొక్క కొంత భాగం దొరికింది దానికి సమీపంలో కొండమీద రాతితో కట్టిన నాల్గు గోడలు కూడా కన్పించినవి రాయి కలప దొరకని ప్రదేశాల్లో ఇటుకరాయిని ఉపయోగించి కోటలు కట్టేవారు కోట నాల్గు గోడలకు బయట నీళ్లతో నిండిన కందకాలుండేవి ఈ విధమైన కోటలు 13 14వ శతాబ్దం వరకు ఉపయోగంలో ఉండేవి కాని మంగోలుల ద్వారా ఈ ప్రపంచంలోకి మొగలుల ద్వారా భారతదేశంలోకి గంధకంతో తయారైన ఆయుధాలు ఉపయోగంలోనికి వచ్చినవి తుపాకి గుండ్ల తాకిడిని ఈ కోట గోడలు తట్టుకోగలిగేవి కావు అపుడు అనేక కోటలను భూగర్భంలో నిర్మించారు క్రొత్త ఆయుధాలు కనిపెట్టడంతో ఈ కోటలు నిరుపయోగమైన తార్కాణాలు మనకు ఈ రోజున కూడా ఎన్నో దొరుకుతున్నవి ఒకే వర్గపాలన అమలులో ఉన్నంతకాలం అల్ప సంఖ్యాక పాలకవర్గం ఆర్థిక రాజకీయ అధికారాలను హస్తగతం చేసుకుని అత్యంత శక్తివంతమైన ఆయుధాలతో శస్త్రధారులైన ప్రజలను నేరస్తులను చేయటం తప్ప వేరొక ఉపాయం లేదు పీడన ఉన్నంత కాలం పరాయి దేశాల సొత్తును దోచుకునేవారికి కొదువ ఉండదు ఈ విధంగా ఎప్పటికీ యుద్ధ మార్గము మూతపడదు వర్గ రాజ్యమెపుడూ కత్తిమీద అంటే హింస మీద ఆధారపడటానికి ఇదే కారణం

## వర్గం- వర్గ సంఘర్షణ

సామంతవాద యుగంలో వర్గ భేదం ఆర్థిక సామాజిక అసమానత్వం మరీ పెరిగిందని పై ఉదాహరణ వలన మనకు తెలుస్తుంది శారీరక శ్రమను నీచంగా భావించడం సామంతవాద యుగంలోనే ప్రారంభయ్యింది ఇతరుల శ్రమను దోచుకుని

బ్రతికేవారికి ఇటువంటి పరిణామం జరుగవలసినదే కవి తులసీదాసు సీత ఆదర్శ జీవితాన్ని ఈ విధంగా వర్ణించాడు

మంచము పీట వడిలోని ఉయ్యాల వదలి సీత ఏనాడు కఠోరమైన భూమి మీద కాలిడ లేదు

ఈ విషయానికి ఏదైనా మినహాయింపు ఉంటే అది అస్త్ర శస్త్ర విద్యను నేర్చుకునే విషయంలోనే యుద్ధంలో ప్రదర్శించే వీరత్వాన్ని ఆ యుగంలో పెద్ద ఎత్తున ప్రశంసించేవారు తన కత్తిలో శక్తి ఉన్నంతవరకే అంటే యుద్ధం చేయగలిగినంత కాలం వరకే తన భోగవిలాసమయ జీవితం లభించే గౌరవం పదిలంగా ఉంటాయని ప్రతిరాజు సామంతరాజు భావించేవారు క్రీ పూ 12 13 శతాబ్దకాలంలో ఉత్తర ఫ్రాన్స్‌లోని సాహసవవీరులు ప్రేమ గీతాలు పాడేవారు స్త్రీలను పొందుట కొరకు అస్త్ర శస్త్ర పోటీ ప్రదర్శనలలో పాల్గొనేవారు వీరత్వం ప్రేమ వారి జీవిత ఆశయాలు యుద్ధ విద్యలో నిపుణత్వం నేర్చుకుని ప్రయోగించటమే సామంత రాజుల వద్ద నుండే ఈ చిన్ని సోదరుల సాంఘిక చర్య

భారతదేశంలో రాజపుత్ర యుగపు (క్రీ శ 8వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు) సామంతులు సర్దారులు ఇదే పద్ధతిని అవలంభించటం మనకు తెలుసు ఆల్హా ఊదల్ యుద్ధాలలో చాలా భాగం ఏదో ఒక రాకుమార్తెను ఎత్తుకొనిపోయి తన రాణుల సంఖ్యను పెంచుకొనుట కొరకు జరిగినవే మృత్యుభయాన్ని ఈ కాలపు రాజపుత్రులు ఒక లజ్జాకరమైన విషయంగా భావించేవారు దండి దశ కుమార చరిత్ర వలన మనకు 5వ శతాబ్దపు అనేక విషయాలు తెలుస్తవి ఈ కాలంలో కూడా శత్రువుల పట్ల వీరత్వ ప్రదర్శన మరియు సుందరీమణుల పట్ల ప్రేమ- ఈ రెండే పాలకుల జీవిత లక్ష్యాలు అనిపిస్తున్నవి కథానాయకుడు ఆయన స్నేహితులు ఉజ్జయినీ వెళ్లి తన వర్ణానికి చెందిన ఇద్దరు కన్యలను ప్రేమిస్తారని ఈ కథ వలన మనకు తెలుస్తుంది కవి వారి ప్రేమను గురించి కవిత్వం వ్రాశాడు బాలచంద్రిక ప్రియుడు తన ప్రియురాలి కోసం వేరొక ప్రతిద్వందిని హత్య చేశాడు మధ్య కాలపు యూరోపు వీరుల ఆదర్శవంతమైన వీరత్వాన్ని ప్రేమను దండి దశ కుమార చరితంలో భారతీయ పద్ధతులకు అనుగుణంగా చిత్రించాడు

పాండవులు రాముడు సిద్ధార్థుని వివాహ సమయాలపుడు జరిగిన వీరత్వపు ప్రదర్శనలను మనం చూశాము స్వయంవరం ఈ ఉత్సవాలలో సుందర రాకుమార్తెలను బహుమానంగా పెట్టి శస్త్ర కౌశల్యపు పోటీలను జరిపేవారు ఎప్పటికీ పాలక వర్గాన్ని యుద్ధ వీరులుగా ఉంచుటకు ఇంతకంటే గొప్ప పద్ధతి ఏమి ఉంటుంది?

పాలక వర్గం తర్వాత పురోహిత వర్గం వారి నంబరు వస్తుంది ఈ వర్గాన్ని గూర్చి ఇంతకు ముందే మేము కొంత చెప్పాము మతం అనే అధ్యాయంలో మరికొంత చెప్పాము

దీని తర్వాత వ్యాపార వర్గం దీనిని గురించి ఇంతకు ముందే చదివారు

నాల్గవ వర్గంలో వివిధ వృత్తిపనుల వారు వ్యవసాయదారులుంటారు బానిసయుగంలో తాను జయించిన భూమికి రైతే హక్కుదారుడు కాని సామంతయుగంలో సామంతుణ్ని లేక రాజును సిద్ధాంతరీత్యా భూమికి యజమానిగా చేయటానికి ప్రయత్నం జరిగింది పాలకుడు చేసే సేవకు ప్రతిఫలంగా రైతు తన ఆదాయంలో కొంత భాగాన్ని చందా శిస్తు రూపంగా పాలకునికి చెల్లిస్తున్నాడు కానీ ఈ అభిప్రాయం తొలగించి రాజే ఈ భూమికి సొంత యజమాని అనే అభిప్రాయాన్ని వ్యాపింప చేయటం మొదలైంది యూరప్‌లో ఈ ప్రచారం చాలా విజయవంతమైనది క్రిష్టియానిటీ ప్రజల మతమైనప్పటికీ నాటి ఉన్నత వర్గీయులు రైతులను క్షుద్రులు అర్థ బానిసలుగా చేయటంలో సఫలమయ్యారు క్రొత్త మతం అవతరించడంతో ప్రాచీన వ్యవస్థను దూరంగానే ఉంచటానికి మంచి అవకాశం దొరుకుతుంది ఎందుచేతనంటే ఆ క్రొత్తమతం ప్రాచీన పరంపరలను కాఫిర్ల అసత్య విశ్వాసాలన్ని చెప్పి తేలికగా వదిలించుకోగలదు భారతదేశంలో హిందూమతం జనులలో అధిక సంఖ్యాకులను సమానంగా ఆదరించలేదు హిందూమతంలోని ప్రాచీన పరంపరలు పూర్తిగా నశించి పోలేదు కనుక అలనాటి కాలంలోనే అనేక విషయాలు ఈనాటి హిందూమతంలో మనకు కానవస్తవి గత శతాబ్దంలో శిక్కుల పరిపాలన కొనసాగుతున్న ఒక గ్రామములోని భూమి ప్రజలందరిది. ప్రాచీన పరంపరలు యధాతథంగా ప్రచారంలో ఉండుట వలననే ఇలాంటి సంగతులు మనం ఇంకా చూస్తున్నాము మిగిలిన భారతదేశంలో మాత్రం పద్దెనిమిదవ శతాబ్దం చివర వరకు భూమి మీద రైతులకే సర్వహక్కులుండేవి దున్నేవానికి సర్కారుకు మధ్య అప్పటి వరకు జమీందార్లనే మూడవ వర్గం స్థాపితం అవలేదు కాని ఇంగ్లాండు దేశంలో అమలు లోనికి వచ్చిన తర్వాత ఇక్కడ జమీందారీ వ్యవస్థ అమలులోకి వచ్చింది

భారతదేశంలో తెల్లదొరల కంపెనీ పాలన రాకముందు గ్రామాల్లో పంచాయతీలుండేవి గ్రామ వ్యవహారాల్లో సర్కారు వారు ఒక వ్యక్తి మీద కాక ఈ పంచాయతీల మీద ఎక్కువ బాధ్యత మోపేది గణ యుగపు పద్ధతిలోనే చాలా వరకు గ్రామ వ్యవహారాలు కొనసాగేవి ఈ వ్యవస్థ మనకు గర్వకారణమా? లేక వెనుకబడిన తనానికి చిహ్నమా? అది వివాదాస్పదమైన విషయం ఇలా ఎందుకు జరిగిందని

ఆలోచిస్తే సామాజిక వ్యవస్థ అనే పాత గుడ్డకు మాచికలు వేసి వేసి ధరించే మనో ప్రవృత్తి మనలో ఉండుట వలననే ఈ వ్యవస్థ కొనసాగటానికి ముఖ్య కారణమని తెలుస్తుంది ఈ విజయం ఎందుకు చేకూరింది? 1 అధిక వర్గ సంఘర్షణ లేకుండానే భారతదేశంలో వర్ణ సంఘర్షణ తీవ్రతరమైనది అందుచేత ఆర్థిక విప్లవాన్ని తీసుకురాగలిన శక్తులు సంఘటితం అవలేదు 2 శీతోష్ణ పరిస్థితుల వలన కూడా ఇక్కడ ప్రజల జీవన ప్రమాణము చాలా దిగజారిపోయింది యూరోప్‌లో అయితే చలి బాధ నుండి తమను తాము రక్షించుకొనుటకు ప్రజలకు ఉన్ని బట్టలు గట్టి ఇల్లు ఇంటిని వేడి చేసుకునే పరికరాలు మున్నగునవి చాలా అవసరం కాని భారతదేశంలో వ్యక్తి ఒక చిరిగిన గోచి కట్టుకొని తన జీవితాన్ని గడిపివేయగలడు 3 ఇచ్చట భూమి సారవంతమైనది సంవత్సరములో మూడు పంటలు పండుతవి జనసాంద్రత తక్కువ 4 విజేతలు లేకుంటే ఇతర దేశాల నుండి వచ్చిన క్రొత్త జాతి వారు ఇక్కడకు వచ్చి జీవించటం వలన క్రీ పూ 3వ శతాబ్దంలోనే ఇక్కడ జనతాంత్రిక భావం రూపుమాసిపోయి దాని స్థానంలో ఏకతాంత్రిక సామంతవాదం తలెత్తింది 5 క్రొత్త మతాల ఒత్తిడి వలన మన సాంఘిక రూపంలో సంస్కృతిలో అభిప్రాయాల్లో మార్పు జరుగలేదు ఆ క్రొత్త మతాల్లో మన సాంఘిక వ్యవస్థను మార్చే శక్తి లేదు

రాచరికం కూడా సామంతవాదపు అంతర్గతమేనని మేము ఇంతకు ముందు చెప్పి ఉన్నాము సామంతులు సాధారణ ప్రజలు పరస్పర వ్యతిరేక స్వార్థాలు కలిగి ఉన్నప్పటికీ రాజు ఏ వర్గం వైపుకూ ఎక్కువ మొగ్గడు అనే భ్రమ మొదట ఉండేది పైపైన చూస్తే మనకు కూడా అలాంటి భావమే కలుగుతుంది కాని రాజు సామంతుల అండను వదలిపెట్టి రాజుగా కొనసాగలేడు అతడు కూడా ఇతర సామంత రాజులు లాగ తన జాగీరుకు ఒక సామంతుడే అతను కూడా నిమ్న జాతీయులతో పని చేయించుకుని వారిని అర్ధ ఆకలితో మాడ్చి ఇతర సామంతులలాగ బహుమానాలు అవీ అందుకునేవాడు సామంతవర్గ కుటుంబీకులతో భోజనం వియ్యపు సంబంధాలు పెట్టుకొనేవాడు రాజ్యంలో ఉండే వ్యక్తులలో కేవలం కొంతమంది మాత్రమే రాజుగారి రూపాన్ని చూడగలిగేవారు మిగిలిన అధిక సంఖ్యాక ప్రజలు న్యాయదండాన్ని చేతిలోకి తీసుకొన్న రాజు స్వరూపాన్ని మాత్రమే చూడగలిగేవారు సాధారణ ప్రజ సామంత వర్గానికి మధ్య వ్యాపార వర్గం కూడా ఉంది ఈ వర్గం నుండి రాజు గారికి బహుమానాలు నజరానాలు జాగీర్లే కాకుండా మంచి ఆదాయం వచ్చే అవకాశం కూడా ఉంది అందుచేత సాధారణ ప్రజ వ్యాపార వర్గానికి మధ్య వైరము ఉంటే

రాజుగారి తీర్పు వ్యాపార వర్గం వైపుకే మొగ్గు చూపేది ఇంతే కాకుండా వ్యాపారుల సామంతుల స్వార్థాలకు మధ్య ఘర్షణ ఏర్పడితే రాజుగారి న్యాయదండం వ్యాపార వర్గం వైపుకే మొగ్గేది ఎందుచేతనంటే వ్యాపార వర్గం రాజుగారిని నిష్పక్షపాతి అని ప్రచారం చేయగలదు లేకుంటే ఆదర్శ రాజు అంటే అలాంటి రాజులాగ ఉండవలెనని అన్నా చెప్పగలరు మూడవ విషయం ప్రచారమనే యంత్రం రాజుగారి కొరకు పనిచేస్తుండేది సామాజిక స్వరూపాన్ని ఆధారంగా తీసుకొనే దేవిదేవతల రూపకల్పన చేశారు కాని ఆ దేవతలే ఇప్పుడు సామాజిక స్వరూపం మీద పెత్తనం చెలాయిస్తున్నారు ప్రాచీన కాలంలో రాజును దేవా అని సంబోధించేవారు ఇలాంటి సంబోధన వూరికే చేసేవారు కాదు విరోధ వర్గాలకు రాజుగారు చాలా అతీతులు అని ప్రజలకు తెలియచెప్పటమే ఆ పదాన్ని ఉపయోగించటంలోని ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని పెద్ద భాగం – పురోహిత వర్గానికి ఈ ప్రచారంలో చాలా పెద్ద పాత్ర ఉండేది తత్వవేత్త ప్లేటో ప్రచార యంత్రాంగపు సహాయంతో ఒక రాజ్య వ్యవస్థ మరియు వేరు వేరు పాలక వర్గాలను స్థాపించవలెననుకున్నాడు ఆ విషయంలో ఆయన విజయుడు కానప్పటికి ఆయన మాత్రం మహత్తును తెలుసుకున్నాడు అనే విషయంలో ఏమి సందేహం లేదు రాజుగారు అన్నిటికీ అతీతులు అన్ని వర్గాలకు అతీతులు అన్న ప్రచారం సామంతులు బ్రాహ్మణులు వ్యాపారులు కేవలం తమ స్వార్థం కోసమే చేశారు సాధారణ ప్రజలు మతపరమైన ప్రచారంలో ఎట్లా తేలికగా చిక్కుకున్నారో అదే విధంగా ఈ ప్రచారం వలన బాగా మోసపోయారు

## రాజ్యము- పరిపాలన

పాలనా యంత్రాంగం ఎల్లప్పుడు సామాజిక ఆర్థిక కర్తవ్యాలను పూర్తిచేయటానికే ప్రయోగింపబడింది వ్యక్తి ఆస్తిని అభివృద్ధి చేయటంలో తత్పరుడు కానంత కాలం పాలనా యంత్రాంగంలో ఆర్థిక సమానత్వానికి అవకాశం ఉంటుంది కాని వ్యక్తిగత అస్తి హక్కు ఏర్పడిన తరువాత దానిని రక్షించడం పాలనా యంత్రాంగానికి ప్రధానమైన పని అయ్యింది గణతంత్ర వ్యవస్థలో వ్యక్తిగత ఆస్తిని రక్షించడం వీలుకాదు గనుక రాజ్యమునో లేక వర్గ స్వార్థాన్నో ఆశ్రయించిన పాలన ఆరంభయ్యింది ఏంగిల్స్ అందుకే ఈ విధంగా వ్రాశాడు "గణ వ్యవస్థ అంతమైంది అది విచ్ఛిన్నమైన సమాజంలో వర్గాలుగా మారింది ఈ విధంగా గణ వ్యవస్థకు బదులుగా రాచరికము స్థాపించబడింది

వర్గాలున్న సమాజంలో గణ వ్యవస్థ కొనసాగదు క్రీస్తుకు పూర్వం నాల్గవ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యాన్ని ధ్వంసం చేసి ఒక పెద్ద భూభాగం మీద అధికారాన్ని స్థాపించినపుడు జర్మనీలో గణ వ్యవస్థ ఉండేది కాని దీని ఫలితంగా జర్మనీ దేశీయులు గణ వ్యవస్థను విడిచిపెట్టవలసి వచ్చింది ఆర్యులు భారతదేశంలో ప్రవేశించినపుడు ఇక్కడి ప్రజలు పితృస్వామిక వ్యవస్థలో ఉన్నారు గణ వ్యవస్థను పూర్తిగా విడువలేదు కాని సింధులోయ ప్రాంతంలోని అభివృద్ధి చెందిన వారి విశాల రాజ్యం మీద అధికారాన్ని స్థాపించినపుడు ఆర్యులకు అక్కడ ఉన్న పితృస్వామిక సమాజాన్ని నడిపించడం కష్టమైపోయింది దాని స్థానంలో వర్గ పాలనాయుత సామంతవాద రాజ్యాన్ని స్థాపించవలసి వచ్చింది

రాజ్య స్థాపనాకాంక్ష ఎక్కడో పైనుండి ఊడిపడింది కాదు గణ వ్యవస్థ నుండి ముందుకు సాగిన తరువాత సమాజము అనేక వర్గాలుగా చీలిపోయింది అటువంటి సమాజ స్వరూపాన్ని స్థిరంగా ఉంచటానికి రాజ్యాన్ని స్థాపించడం మినహా వేరొక ఉపాయం లేదు ఈ విధంగా వికాస క్రమంలో ఒక ప్రత్యేక దశలో ప్రవేశించిన సమాజం నుండే రాజ్యం ఉద్భవించింది సమన్వయమవటానికి వీలుకాని పరస్పర వ్యతిరేక స్వార్ధ శక్తులనే బురదలో సమాజం చిక్కుకుపోయింది బల ప్రయోగం ద్వారానే ఈ సమాజపు స్వరూపాన్ని నిలబెట్టడం వీలయ్యింది ఈ విధంగా సమాజం నుండే రాజ్య శక్తి ఉద్భవించింది కాని అది మాత్రము తనను సమాజం కంటే ఉన్నతమైనదిగా భావించి సమాజానికి భిన్నంగా ఉండటానికి తన హక్కును ప్రకటించింది

రాజరికానికి ముందు ఒక ప్రాంతంలో నివశించే ఒకే వంశానికి చెందిన కుటుంబాల్లో సామాజిక రాజకీయ ఆర్థిక ఐక్యత ఉండేది ఇటువంటివే ఇరుగు పొరుగున ఉండే వ్యవస్థలతో ఎట్టి సంబంధము లేకుండా అది సర్వ స్వతంత్రంగా ఉండేది కాని రాజ్యం ఏర్పడ్డ తరువాత ఒకే వంశపు కుటుంబీకులన్నది తొలగిపోయి అదే ప్రాంతంలో ఉండే అనేక వంశీకులు అనేక కులాల వారు అనేక సంస్కృతుల వారు ఒకే రాజ్య వ్యవస్థకు కట్టుబడి ఒకే రకమైన అధికారాన్ని కల్పించుకున్నారు ఏంగిల్స్ దీన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ ఈ విధంగా వ్రాశాడు "ఏథెన్స్ రోమ్‌లలో హత్యలను ఆశ్రయించిన ప్రాచీన వ్యవస్థలను తొలగించిన వ్యవస్థను స్థాపించటంలో విజయులవటానికి ముందు ఎంతో కాలం ఎన్నో యుద్ధాలు జరిగి ఉంటాయి " భారతదేశంలో ఆర్యులు అనార్యులు బానిసలు తెల్లవాళ్ళు నల్లవాళ్లు అన్న సమస్యను లేవనెత్తి రక్త సంబంధమైన వ్యవస్థలు స్థాపించటానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు గణ పితృస్వామిక యుగాలను గూర్చి

సమగ్ర రచనలు చేసినటువంటి చారిత్రక సామాగ్రి దొరుకుట లేదు కాని అక్కడక్కడ దొరికిన కొన్ని గుర్తుల సాయంతో ఆ కాలపు సమాజాన్ని అంచనా వేయవలసి ఉంటుంది గంగా మైదానంలో సామంత యుగ పరిపాలన సంపూర్ణ సామాజిక స్వరూపం స్థాపించిన తరువాతనే ఆర్యులను గూర్చిన చారిత్రక సామాగ్రి మన సాహిత్యంలో దొరుకుతుందని ఇంతకు ముందే చెప్పాము

నీచమైన వ్యక్తిగత స్వార్థాల పరిరక్షణ కోసమే రాజ్యము స్థాపించబడుట చేత పాశవిక బలాధారంతోనే దాని మనుగడ సాగగలదు గణ తంత్రంలో ప్రజలకు సైనిక శక్తి అవసరం ఉండేది కాదు ఎందుచేతనంటే ఆ వ్యవస్థ ప్రజాభిప్రాయం మీద ఆధారపడి ఉండేది ఇంతేగాక అవసరం ఏర్పడినప్పుడు ఆయుధం ధరించటానికి యోగ్యుడైన ప్రతి వ్యక్తి గణతంత్ర వ్యవస్థలో వీరుడు కాగలిగేవాడు కాని తనని సాధారణ ప్రజల కంటే ఉన్నతంగానూ ప్రజల ఉమ్మడి స్వార్థం కంటే తన స్వార్థమే ఉన్నతమనుకునే రాజ్యంలో యోగ్యుడైన ప్రతి వ్యక్తి వీరుడవటం సంభవం కాదు అందుచేత తన ఉనికి కోసం సైనిక శక్తిని పోషించవలసిన అవసరం రాజ్యానికి ఉంది ఇందుకోసం ప్రజలపైన ఎక్కువ శిస్తు భారం పడటం తథ్యం ఆయుధాల ధర దేశం వెలుపల ఉండే ప్రతిఘటించే శక్తులు అంతరంగిక విరోధాల వలన ఈ ఖర్చు పెరుగుతూ వచ్చింది తరువాత ప్రత్యేక శిస్తును విధించినాగాని పని జరగకపోవడం చేత అంటే సైనిక శక్తిని పోషించడం కష్టమవుటవలన భవిష్యత్తులో వసూలు చేయబోయే శిస్తు మీద అప్పు తీసుకునే అవసరం కూడా రాజ్యానికి ఏర్పడింది

రాజ్యము సమాజం నుండి ఉత్పన్నమయినప్పటికీ అధికార ప్రయోగము మరియు ప్రజలను అణచి వేయటంలో అది సమాజానికి వ్యతిరేకంగా వ్యవహరించేది రాజ్య వ్యవస్థలో మామూలు పోలీసు ఒక వ్యక్తి మీద చేయగలిగినంత దౌర్జన్యం గణ వ్యవస్థలోని పంచాయతీలు వ్యక్తుల మీద పెత్తనం చలాయించలేవు తాను వ్యక్తి కంటే ఉన్నతమని భావించే రాజ్యానికి ఆ పోలీసు ఒక అవయవము లాంటివాడు రాజ్యాధినేత అందరి కంటే గొప్ప అని భావింపబడేవాడు పాలకుడు లేక సేనాపతి తమ ప్రతాపాన్ని ప్రదర్శించకుండా ప్రజాభిమానాన్ని పొందలేడు కాని ఆ రెండూ అతి తేలికగా గణనాయకునికి ప్రాప్తించేవి గణ నాయకుడు సమాజం కంటే ఉన్నతుడు కాదు అతడు సమాజానికి అభిన్న అంగము అందుచేత అతనికి గౌరవం ఉండేది

రైతులను అప్పుదారులను అల్పులను అణచివేయటమే సామంతవాద రాజ్యం చేసే పని అసలు అది సంపన్నుల వర్గ వ్యవస్థ

1) పేద ప్రజలతో పనిచేయించి దురాశతో వాళ్ల శ్రమ ద్వారా అధిక లాభాన్ని పొందాలనే దృష్టితోనే ఆ రాజ్య వ్యవస్థ ఏర్పడింది

2) ఇంతవరకు చెప్పుకొన్న అనేక విషయాలనుబట్టి రాజ్య వ్యవస్థ లేని దశను దాటి ముందుకు సాగిపోయింది రాజ్య ప్రారంభమే వర్గభేదముతో ప్రారంభమయ్యింది వర్గభేదము అంతం కాగానే దాని వినాశనం కూడా తప్పదు రాజ్యాన్ని రాచరికాన్ని నాశనం చెయ్యటానికి అరాచకవాద ప్రచారం అవసరం లేదు కాని వర్గభేదాన్ని నాశనం చేయటానికి గొప్ప ప్రయత్నం అవసరం అటువంటి ప్రయత్నంలో రాజ్యం కూడా నాశనమవుతుంది

## మతం - వేదాంతం - సత్ప్రవర్తన

పితృస్వామిక యుగంలో కూడా ప్రాకృతిక శక్తులకు మృతులైన పితృదేవతలకు ప్రజలు భయపడేవారు బుద్ధుడు ఈ రకంగా భయపడటాన్ని గూర్చి ఒక వ్యాఖ్య చేశాడు (భయమేరవ- సుతమజ్జిమనికాయ 4 పేజీ 14)

అమావాస్య పౌర్ణమి అష్టమిపూట (రాత్రి) నా దగ్గరకు ఒక మృగం వస్తుంది లేకుంటే ఒక నెమలి మంచాన్ని పడవేస్తుంది లేక గాలి ఆకులను గడగడలాడిస్తున్నప్పుడు తప్పక ఆ భయంకరమైన భైరవుడు వస్తున్నాడని నా మనస్సుకు అన్పిస్తుంది కొంతమంది బ్రాహ్మణ భిక్షువులు రాత్రిని పగలుగాను పగటిని రాత్రిగాను అనుకుంటారు దీనిని నేను ఆ బ్రాహ్మణ భిక్షుక హిప్నాటిజం అనుకుంటాను

నిజానికి మనుష్యునిలో నున్న ఈ రకమైన భయము మోహాము దేవతల సృష్టికి మూలం ప్రారంభిక దశలో మానవుడు ఈ భయభైరవుడి నుండి తనను రక్షించుకొనుటకు పూజలు చేసేవాడు ఆ కాలపు మానవుని మేధస్సు కేవలం ఇంతవరకే పరిమితం కాని వర్గ సమాజం స్థాపితమయిన తరువాత అనేక మతపరమైన జటిల సమస్యలు తలెత్తినవి ఈ జటిల సమస్యలకు కారణం మనుష్యుని సాధారణ భయభావం కాదు కాని ఇపుడు పాలకుడు మనిషిలోని సామాన్య నమ్మకాలను తన స్వార్థం కోసం ఉపయోగించుకోవడం మొదలుపెట్టాడు మనం ఇండో ఆర్యుల మతంలోని దేవతల వికాసాన్ని పరిశీలించినట్లయితే ఈ విషయం మనకు స్పష్టమౌతుంది ఇండో ఆర్యులు భారతదేశానికి వచ్చినపుడు ఇక్కడ పితృస్వామిక సమాజం ఉండేది అందువలన గణ పరంపర బొత్తిగా మరుగున పడిపోయింది దేవతలలో పితృస్వామికత్వం కంటే గణ భావం అధికంగా ఉన్నా మొత్తం మీద ఆ సమయపు దేవతలు పితృస్వామిక సమాజాన్ని

కల్గియున్నారు భూలోకంలో ఆ కాలంలో భార్యాభర్తల సంబంధం స్థిరపడినా దేవలోకంలో ఇంకా ఆ సంబంధం అనిశ్చయమే దేవాంగనలు వారు చేసిన బాసల ప్రకారం కేవలం కొంత కాలం వరకే ఒక దేవతకు భార్యగా ఉండేవారు ఆ తరువాత వేరొక భర్తను ఎన్నుకొనుటకు వారు సర్వ స్వతంత్రులు ఇంద్రుడు వరుణుడు సోముడు వీరికి ఉండే చిన్నా పెద్దా అధికారాలను నిర్ధారించడం కష్టం కాదు గనుక ప్రాచీన వేదమంత్రాల్లో ఋషులు ఏదో ఒక దేవతను స్తుతించేటపుడు ఆ దేవతకు అనేక మంచి గుణాలు కట్టబెట్టేవారు మన పృధ్వి మీద ఏవిధంగా సమిష్టి స్థానంలో వ్యక్తి గొప్పతనము పెరిగిందో అదే విధంగా దేవతల్లో కూడా అపుడపుడూ ఇంద్రుడు (వేదకాలంలో ఇంకొక్కసారి బ్రహ్మ (ఉపనిషత్తుల కాలంలో) మరొకసారి శివుడు (ఆర్యులు అనార్యుల కాలంలో) లేక విష్ణువు సర్వోత్తములుగా భావించబడ్డారు సామంత యుగము మధ్య కాలంలో అంటే గుప్త కాలంలో కూడా దేవలోకం మృత్యులోకానికి ఒక కల్పిత రూపంగా ఉంది దీని వలన రెండు విషయాలు బయటపడ్డాయి

1) మానవులు దేవతలవటానికి ఏ అడ్డంకూ లేదు

2) 16వేల భార్యలు కలవాడు రాసలీలాలోలుడు శ్రీకృష్ణుడు దేవుడు మాత్రమే కాదు అతడు పరమ దేవుడు పరమేశ్వరుడు అనటానికి ఏ అవరోధము లేదు

వైదిక కాల వర్గ సమాజం నుండి అంతరంగిక స్వార్థాల మధ్య ఘర్షణ వల్ల అగ్ర నిమ్నమనే అభిప్రాయం ప్రబలింది ముఖ్యంగా నిమ్న వర్గీయులలో ద్వేషభావం పెరగజొచ్చింది మొదట వేద మంత్రాల్లో సమాజాన్ని శరీరంగా వర్ణించారు వేద పురుషుని శిరస్సు చేతులు తొడలు కాళ్లతో సమాజాన్ని పోల్చి చెప్పటానికి ప్రయత్నం చేశారు కాని ప్రజలు అంత అమాయకులు కారు అయినప్పటికీ ఈశ్వరుడు తన ఇష్ట ప్రకారం గొప్పవారిని అల్పులను సృష్టిస్తాడని వారి వారి పూర్వ జన్మల కర్మఫలం వల్ల కూడా అల్పత్వము రావచ్చని చెప్పేవారు వేదాలలో పరలోక వర్ణన ఉంది గాని పూర్వ జన్మను గూర్చి వ్రాసిలేదు మనుష్యుడు లోకంలో జన్మించి మంచి చెడులను చేస్తాడు తన కర్మం నాధారంగా మరణానంతరం స్వర్గం లేక నరకం పొందుతాడు క్రిస్టియన్ ముస్లిం మతాల్లో ఈ విధంగానే వ్రాసి ఉంది ఆ విషయం అంతటితో అంతమవుతుంది కాని ఈ ప్రపంచంలో కొంతమంది గొప్పవారు కొంతమంది అల్పులు పెద్ద చిన్న అనే తేడాతో ఎందుకు ఉంటారో అన్న ప్రశ్నకు జవాబు పైనుదహరించిన విషయం వలన మనకు తెలియదు పైగా ఇష్టానుసారంగా భగవంతుడు పక్షపాతం చూపిస్తాడనే దోషారోపణ చేయబడుతుంది ఈ దోషారోపణ నుండి భగవంతుణ్ణి రక్షించడానికి

సామాజిక ఆర్థిక విషయం తగినదని ప్రజలకు చెప్పటానికి ఉపనిషత్తులకాలంలో ఋషులు పునర్జన్మ సిద్ధాంతాన్ని కనుగొన్నారు ఒక వ్యక్తి ధనవంతుడెందుకయ్యాడు? పూర్వ జన్మలో అతడు దానం పుణ్యం చేశాడు కొంతమంది ఎందుచేత పేదవారు అయ్యారు? కారణం పూర్వజన్మలో వారు చెడ్డ పనులు చేశారు ఒకడు రాజు ఎందుకయ్యాడు? కారణం పూర్వజన్మలో అతను గొప్ప తపస్సు చేశాడు సమాజ వ్యవస్థను యధాతథంగా ఉంచటానికి పునర్జన్మ పేరిట హిందూ మతం ప్రయోగించిన గట్టి ఆయుధాన్ని ఇంకా ఏ ఇతర మతము ప్రయోగించలేదు హిందూ దేశంలో సామాజిక మార్పును అరికట్టడానికి ఈ పునర్జన్మ సిద్ధాంతం చాలా బాగా పనిచేసిందని చెప్పటానికి సందేహించనక్కరలేదు

ఈజిప్టు దేశంలోని అతి ప్రాచీన మతము పరలోకానికి సంబంధించి ఇచ్చిన వివరణను గూర్చి ఒక గ్రంథకర్త ఇలా వ్రాశాడు The Deve opment of Soc a thouth (Emorys Bogardus) P 30

ప్రతి మనిషి తను చేసిన పనులకు పరలోకంలో బాధ్యుడు అవుతాడు ఈ నమ్మకం ఒక గట్టి సామాజిక కట్టుబాటు (ధర్మపరాయణుడవటానికి) ఆస్తి విషయంలో అంగీకరింపబడిన సామాజిక అధికారాలను కూడా ఎల్లప్పుడు ఒప్పుకున్నట్లు నిరూపించవలసి ఉంటుంది

ఈ కాలంలో చాలా మతాలున్నవి హిందూ బౌద్ధ జైన మహ్మదీ క్రిస్టియన్ ఇస్లామ్ ఇవన్నీ సామంతవాద యుగంలో పుట్టినవే ఈ మతాలన్నీ సామంతవాద వ్యవస్థ రాజు సామాజిక స్వరూపాన్ని ఎల్లప్పుడు పోషించుతూ వచ్చినవి సత్య స్వరూపుడయిన సాకారమూర్తి అజ్ఞేయుని భౌతిక రూపాన్ని కల్పన చేయడం ప్రజలకు కష్టమయినపుడు తత్వశాస్త్ర వికాసం ప్రారంభమయిన దశలో ముక్తికి సంబంధించిన నిర్గుణ బ్రహ్మ కల్పించబడిందనే విషయం మనం గుర్తుంచుకోవాలి అన్ని మతాల్లోను స్వర్గాన్ని ఒక సుఖదాయకమైన సామంత కుటుంబం లాంటిదిగా కల్పించారు హిందువుల వైకుంఠాన్ని తీసుకొనండి రాణీ వాసంలోలాగా అక్కడ కూడా సుందరీమణుల సమూహం వుంటుంది ఎప్పటికీ మురికి పట్టని వారి సుందర వస్త్రాలు రత్నాలు పొదిగిన బహుమూల్యమయిన ఆభరణాలు పుష్పాలు సుగంధాలతో వాసనలు వెదజల్లే శరీరం నృత్యం గానం దేవతల సభలు ఇవన్నీ చంద్రగుప్త విక్రమాధిత్యుని రాణీవాసపు భవ్య చిత్రాలు రామానుజుని వైకుంఠ గద్యము చదవండి అది ఒక చక్కని భాషలో భయకంపితుడయిన ఆస్థాన కవి వ్రాసిందే అది హర్షవర్ధనుని లేక రాజేంద్ర చోళుని

అంత పుర వర్ణన మాత్రమే మొదట దేవతలు సర్వ సామాన్యంగా ఒక భార్యతో తృప్తి పడేవారు కాని దేవాంగనలు మాత్రం ఎల్లప్పుడూ అనేకులను పెళ్లి చేసుకునే హక్కును కల్గి ఉండేవారు కాని ఇక్కడ రామానుజుడు మాత్రం తనకంటే ముందున్న ఆచార్యుల అభిప్రాయానుసారంగా లక్ష్మీదేవికి కూడా సవతి ఉన్నట్లు వ్రాశాడు విష్ణువుకు తన ఒక తొడ ఖాళీగా ఉండటం ఇష్టం లేదు అందుచేతనే నీలాదేవిని తీసుకువచ్చి అక్కడ కూర్చుండబెట్టాడు

బౌద్ధుల నిర్యాణము జైనుల సిద్ధశిల దేవ లోకం కంటే చాలా ఉన్నతమయినవే అయినప్పటికీ వారు కూడా దేవలోకాన్ని కాదనలేదు వాళ్ల దేవలోకంలో క్రీస్తు పూర్వము 5వ 6వ శతాబ్దపు సామంతుల సుఖభోగ వర్ణన వుంది పాలీ భాషలో శక్రుడు (ఇంద్రుడు) బుద్ధుని వద్దకు వచ్చిన కథ ఉంది సక్కపఞహస్తుతి (దీఘనికాయ 218 పేజీ 122) శక్రుడు తన దర్బారు నుండి బయలుదేరి తన ఆస్థాన సంగీతాచార్యుడయిన పంచశిఖుని తనతో తోడ్కొని బుద్ధుని వద్దకు వెళ్లాడు అపుడు బుద్ధుడు పర్వత గుహలో కూర్చుని ఉన్నాడు ఆయన పంచశిఖునితో బుద్ధుణ్ణి ప్రసన్నం చేయమని చెప్పాడు పంచశిఖుడు వీణను మీటి తన స్వంత ప్రేమగీతాన్ని ఆలపించసాగాడు

సూర్య వర్చస్సు కల్గిన ఓ భద్రా నీ తండ్రి తింబరుకు నేను నమస్కరిస్తున్నాను ఓ కళ్యాణీ నా ఆనందదాయినీ నీవు ఆయన వల్ల జన్మించావు చెమటతో తడిసిన మనిషికి గాలి దప్పికగొన్నవారికి నీరు చాలా సుఖాన్నిస్తున్నట్లే నీవు నాకు చాలా ప్రియమైన దానవు

రోగిష్టికి మందు ఆకలిగొన్నవానికి అన్నం దప్పికతో ఉన్నవాడికి నీరు ఎలాగో అలాగే నీవు నాకు కూడా శాంతిని ప్రసాదించు ఓ కళ్యాణీ నన్ను కౌగలించుకో ఇదే నా కోర్కె ”

బుద్ధుడు అడిగిన మీదట పంచశిఖుడు ఇలా జవాబిచ్చాడు “ఒకానొకప్పుడు తింబరు అనే గంధర్వరాజ పుత్రిక భద్ర సూర్యవర్చస్సు కలది నేను ఆమె యందు ఆసక్తుడనయ్యాను కాని ఆమె మాత్రం మాతలి సారథి పుత్రుడయిన శిఖండిని ప్రేమించింది నేను ఆమెను పొందలేకపోయాను గనుక ఏదో ఒక వంకతో తింబరు ఇంటికి వెళ్లి వీణను మీటి పాడటం మొదలుపెట్టాను ” పంచశిఖుడు పాడిన పాటలో బుద్ధుని పొగడ్త ఉన్నది అందుచేత ఆ భద్ర ఈ విధంగా చెప్పింది “ఆ భగవంతుని నేను ప్రత్యక్షంగా చూడలేదు కాని ఒకదినాన ఇంద్రలోక సభలో నేను నాట్యం చేయటానికి

వెళ్లినపుడు ఆ భగవంతుని గూర్చి నేను విన్నాను మిత్రుడా నీవు ఆ భగవంతుని కీర్తన పాడుతున్నావు గనుక ఈ రోజు మన ఇద్దరి సమాగమం ఉండుగాక పంచశిఖుడు ఆ విషయాన్ని అంతటితో ఆపివేస్తూ ఈవిధంగా చెప్పాడు "ఆమెతో అదొక్కటే సమాగమం ఆ తర్వాత నేను మళ్లీ ఆమెను కలుసుకోలేదు "

దేవలోకంలోని ప్రేమ నృత్యము మున్నగునవి బుద్ధుని సమకాలకుడు అజాత శత్రువు లేక ఉదయుని రాజదర్ప జీవితంలో ఉన్నటువంటివని పై ఉదాహరణ వలన మనకు తెలుస్తున్నది భద్రా స్వచ్ఛంద ప్రేమ ఒకవేళ దానిని ప్రేమ అంటే అది ఆ కాలపు వేశ్యల ప్రేమలాంటిది

ఇస్లాము స్వర్గం (జన్నత్) లోని ద్రాక్షతోటలు చల్లని నీడ ప్రవహించే నదులు ముత్యాల లాంటి కళ్లు కల్గిన అనేక సుందరీమణులు మున్నగునవి ఆ కాలపు ఇరాన్ రాజు పర్వేజ్ ఖుస్రో (590-628) లేక రోము సామ్రాట్ మోరిశ్ (మృతి 602)ల రాజ మహలుల్లో కనపడతారు క్రిస్టియన్ యూదుల స్వర్గాలు కూడా సామంతుల భోగవిలాస జీవితానికి ట్రేస్ తీసిన చిత్రాలే

## తత్వశాస్త్రం (వేదాంతం)

ఆదిమ మానవ సమాజంలో తన శరీర యాత్ర కొనసాగించటానికిగాను శ్రమించటంతోనే మానవ జీవితం ఖర్చైపోయేది ఆ రోజుల్లో ఒక రోజు కష్టపడి నాల్గు రోజులు సుఖపడటం మానవునికి తెలియదు ఆనాటి శ్రమశక్తి మానవునికి అపార సుఖాన్నిచ్చేటంత గొప్పది కాదు లేకుంటే ఒక మనిషి శ్రమిస్తే ఆ శ్రమ ఫలితాన్ని వేరొకళ్లు అనుభవించటం కూడా ఆ సమాజంలో లేదు అందుచేత ఆనాటి సమాజంలో మేధావి వర్గం లేదు ఉత్పత్తి సాధనాల్లో అభివృద్ధి వచ్చిన తరువాత శరీర శ్రమ వలన ఉత్పత్తి పెరిగింది అలాంటప్పుడు శ్రమశక్తితో పాటుపడే ప్రజలలాగా కాకుండా తమ జీవితాన్ని గడపటానికి స్వయంగా శరీర శ్రమ చేయనవసరం లేని వేరొక వర్గం అవతరించింది శరీర శ్రమ చేయని ఈ వర్గమేశ్రమ పర్యవేక్షణ పాలనాయంత్రాంగాన్ని నడపటం న్యాయము తత్వము విజ్ఞానము కళలు మున్నగు వాటి బాధ్యత తన నెత్తిన వేసుకుంది లేక వీటిని నిర్వహించడం సృష్టించడం మొదలు పెట్టింది ఈ విధంగా తత్వజ్ఞానం కళ విజ్ఞానము మున్నగునవి శారీరక శ్రమ చేయని వారి సంపదే కాకుండా వారి తరతరాల సంపద అయ్యింది

ప్రాచీన గ్రీకు దేశంలో హెరాక్లితు ప్లేటో తాత్విక విషయాలను గూర్చి వ్రాసేటప్పుడు అచ్చటి సామాజిక జీవనం బానిసల శ్రమపై ఆధారపడింది ఈ బానిసలు పెద్ద పెద్ద మోతుబరుల చరాసిగా చలామణి అయ్యేవారు సంతలో ఎడ్లను అమ్మినట్లు వారిని కూడా అమ్మేవారు హేరాక్లితు నాటి సమాజంలోని అంతరంగిక సంఘర్షణను చూశాడు సమాజ నవ నిర్మాణంలో దాని పలుకుబడి ఎంత వరకుంటుందోనన్న విషయాన్ని అర్థం చేసుకున్నాడు అందుచేత ఆయన ఈ విధంగా ఉద్ఘాటించాడు "సంఘర్షణ అన్ని ఘటనలకు తల్లి" హేరాక్లితు (క్రీ.పూర్వం 534-425) గౌరవనీయులైన శ్రీమంతుల ఇంట జన్మించాడు కాని ఆ కాలంలో ఏథెన్సులో వ్యాపారులు ప్రాబల్యం చాలా ఎక్కువగా ఉండేది అందుచేత అతను సమాజంలోని మార్పును చూసి అర్థం చేసుకున్నాడు వ్యాపారుల ప్రాబల్యం తగ్గేటటువంటి మార్పు జరిగితే బాగుంటుందని బహుశః ఆయన అనుకొని ఉండవచ్చు గ్రీకు దేశం మీద దారమోశ్ క్రీ.పూర్వం 485-66) దాడులు జరిపినపుడు అపార జన ధన నష్టమే గాకుండా ఏథెన్స్ రాజ్యం యొక్క తరుణ ఆశాపూర్ణ జీవితం నిరాశాభరితమయిన సమయంలో ప్లేటో జన్మించాడు. ఆయనకు ఈ ప్రపంచంలో మంచి జరుగుతుందనే ఆశ లేదు. అందుచేత ఆయన తన తత్వశాస్త్రంలో వేరొక కల్పిత ప్రపంచాన్ని గూర్చి వ్రాశాడు ఆయన దృష్టిలో వాస్తవిక ప్రపంచమే అవాస్తవికమయినది. అశాశ్వతము మరియు దోషపూరితము. ఇంద్రియాలకు దూరంగా ఉండే కల్పిత ప్రపంచము అభౌతికము వాస్తవికము నిత్యము సంపూర్ణము ఆయనపై ఆ కాలపు సమాజంలోని ద్వంద్వ ప్రవృత్తుల ప్రభావం వుంది. ఆయన రెండు ప్రతి ద్వంద్వ వర్గాల మధ్య నున్న సంఘర్షణలను బాగా పరిశీలించి వాటి విశ్లేషణ లేక చికిత్సా విధానాన్ని కనుగొన్నాడు ఈ ద్వంద్వ ప్రపంచమే అవాస్తవికము అలాంటపుడు దాని ఆరోగ్యానికి చికిత్స అవసరం ఏమిటి? ఆయన ఈ భౌతిక జగత్తులోని సంఘర్షణలవైపు చూడకుండా కళ్లు మూసుకుని సత్యం శివం సుందరంతో కూడిన కల్పిత ప్రపంచంలోకి ప్రజలను తీసుకువెళ్లవలెననుకున్నాడు ఆయన ఫిలాసఫీ వలన అసలు లాభం దక్కిందెవరికి? సంపన్నులయిన పీడక వర్గానికి. ఎందుచేతనంటే ఈ ఫిలాసఫీ సంపన్నులకు వ్యతిరేకులయిన మామూలు శ్రామిక ప్రజల ఉత్సాహాన్ని పూర్తిగా చల్లపరుస్తుంది. నాల్గు దినాల జీవితం కోసం సంఘర్షణ ఎందుకు? మనం శాశ్వత జీవితం వైపుకు ధ్యాసను మళ్లించవలె ప్లేటో ఫిలాసఫీని గూర్చి మేము ఇంతకుముందే చెప్పి ఉన్నాము గనుక ఇక్కడ మళ్లీ ప్రస్తావించనవసరం లేదు. ఈ తత్వవేత్తలు తమ జీవనోపాధిని గూర్చి ఆలోచించకుండా ఎవరి శ్రమ ఫలితాన్ని తింటున్నారో ఆ వర్గానికి వీరి అభిప్రాయాలు ఆలోచనల వల్ల నష్టం వాటిల్లింది. ఇష్టంతోగాని, అనుకోకుండాగాని

వీరు ఎట్లా చేసినాసరే వారికి మాత్రం నష్టం నష్టమే వర్గ హితాల దృష్టితో పరిశీలించినట్లయితే గ్రీకు తత్వవేత్తల ఆలోచనల పర్యవసానం ఇదే అంటే నిమ్నవర్గానికి కష్టం కలిగిన మాట స్పష్టం అశాశ్వత సంపద భోగ విలాసాలు మున్నగువాటిని దేవ దేవతల కల్పన వాటిమీద ఆశ్రితమైన మతం ద్వారా ఉచితమని నిరూపించడానికి పీడక వర్గం ప్రయత్నం చేసింది కొంతకాలం వరకు ఇదే భావం కొనసాగింది కాని మానవుని విజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందింది దేశాలన్నీ అన్ని జాతుల వారు ఆ దేవుళ్లను ధృవసత్యాలనుకుని స్వీకరించడం మానివేశారు సందేహించడం తప్పనిసరి అయ్యింది తనని తనశక్తిని తెలుసుకోగల్గిన మానవుని బుద్ధి కుశలత తత్వజ్ఞానమనే అడ్డదిడ్డ త్రోవలున్న భవనంలో చిక్కుకుని అక్కడ నుండి బయటపడటానికి దానికి మార్గం లేకపోయింది అంటే తత్వజ్ఞానమనే మైకంలో మానవుడు చిక్కుకునిపోయాడు

భారతీయ తత్వజ్ఞానాన్నంతా సామంతయుగ తత్వవేత్తలే సృజించారు మన తత్వజ్ఞానం కూడా గ్రీకుల తత్వజ్ఞానం లాగా కష్టించి పనిచేయని తమ జీవనోపాధిని గూర్చి నిశ్చింతగా ఉండే వ్యక్తుల ఆలోచనల ఫలితమే కాని ఇక్కడ మాత్రం దీని ప్రారంభ దశలో సామంత రాజుల హస్తం ఉన్నది ఉపనిషత్తుల ఫిలాసఫీ నిర్మాణంలో ప్రవహాణుడు జనకుడు వైదేహుడు అశ్వపతి కైకేయ మున్నగు రాజుల ప్రోద్బలం ఉంది ఇటు యజ్ఞం బలుల ద్వారా లభించే దక్షిణల లోభంలో పడిన పురోహిత వర్గం తమ పట్ల ప్రజలలో పెరిగే అపనమ్మకాన్ని గ్రహించలేకపోయింది అప్పుడు కర్మకాండను నిస్సారమైన ఊకదంపుడని చెప్పి బ్రహ్మ జ్ఞానమనే మత్తుమందును తయారు చేయడంలో సామంతుల ప్రధాన హస్తం ఉంది వైదిక ఋషులు యదార్థ వాదులు వారు ప్రాపంచిక సుఖాల్ని వాస్తవికం అనుకునేవారు ఈ ప్రపంచంలోనే వీలైనంత అధిక సుఖం సంతోషం అనుభవించాలనుకునేవారు సంసారం పిల్లా జెల్లాను వదలి అడవిపాలవడం వాళ్ల లక్ష్యంగాదు కాని భార్య బిడ్డలతో సుఖంగా కాలక్షేపం చేస్తూ తన ఇంట్లో ఉండటమే వారు తమ జీవిత లక్ష్యమనుకునేవారు పాలు తేనె కలిపిన సోమరసాన్ని కప్పుతో త్రాగుతూ వాళ్లు ఈ విధంగా చెప్పేవారు "సోమరసం త్రాగాము మేము అమరులమయ్యాము "

బ్రాహ్మణుల యజ్ఞయాగాదుల్లో ఏమి జరిగేది? గణ యుగంలో జనులందరూ కలసి తినడం త్రాగడం పాడటం నృత్యం చేయటం మున్నగునవి చేసేవారు వారు అపుడు కూడా దేవతలను ఒక ఉన్నత వర్గంగా భావించేవారు అందుచేత ఈ ఆనందంలో

దేవతలను కూడా కలుపుకొని వారి ప్రసన్నతను పొందాలనుకునేవారు జనం కోసం తయారు చేసి ఉంచిన సోమరస పాత్రను చూపిస్తూ దేవతల పెద్ద అయిన ఇంద్రుణ్ణి ఆహ్వానించేవారు ఇంద్రుడా రా ఇక్కడ సోమరసం ఉంది దానిని త్రాగు నీ ప్రశంసా గీతాలు విను " ( ఇంద్ర అయాడి వీతయే హమే సోమా అరంకృతాః ఏషాం పాషి శ్రుధీ హనమే ) వీరిని చూస్తే యుద్ధవీరుల సమూహాలు ఒక ప్రదేశంలో జమకూడి పానగోష్ఠిని జరిపించనున్నదని మనకు అనిపిస్తుంది అందులోనికి తమ విజేత సరదారుని ఆహ్వానిస్తూ ఆయనకు జయగీతాలు పాడుతున్నట్లు అన్పిస్తుంది ఒకానొక సమయంలో యజ్ఞాలలో చేసే క్రియలు ఆర్యజీవిత ప్రత్యేక ఉత్సవాలు ఆర్య స్త్రీ పురుషులు ఎద్దు లేక మేకలను తమ చేతులతో చంపి వేపుడు కూర వండేవారు లేక మసాలా వేసి వండేవారు మళ్ళీ సోమరసం సేవిస్తూ భోజనానికి ముందు కృతజ్ఞతా పూర్వకంగా ఆనందాతిశయంతో ఆర్య దేవతలను ప్రాకృతిక శక్తులను లేక మృతపితరులను ఒకే చోట పూజిస్తూ మహా ఉత్సవాన్ని మొదలు పెట్టేవారు తినటం త్రాగటం మళ్ళీ స్త్రీ పురుషులు కలసి నృత్యం చేయటం ఇతర జాతుల పొరుగున ఉండి ఆర్యులు అల్ప సంఖ్యాకులుగా నివసించేటపుడు వారు పశువుల పెంపకం వ్యవసాయం ఇంకా ఇతర వృత్తులు చేసేవారు గతించిన దినాలు మళ్ళీ రావు అందుచేత ఈ మహాయాగాలు కేవలం పురాతన మహోత్సవాలకు నకలు పురోహితుల ఆదాయానికి ఒక సాధనం మాత్రమే అందుచేత వికాస క్రమంలో ముందుకు సాగిన సమాజానికి ఈ యాగాల వలన సంతోషం కలిగేది కాదు కర్మకాండలకు వ్యతిరేకమైన ఉపనిషత్తుల బ్రహ్మావాదం పుట్టుకకు ఇదే కారణం

పూర్వ జన్మ సిద్ధాంతం మనకు మొట్టమొదట ఉపనిషత్తుల్లో కనపడుతుంది వేదాల్లో వ్రాసినట్లు పరలోకంలో దేవతలు కావడానికి బదులు ఉపనిషత్తులు ఈ లోకంలోనే మానవుని పుట్టుక గిట్టటం పునర్జన్మ సిద్ధాంతాన్ని బలపరిచాయి మొదట చెప్పినట్లుగానే వర్గ విభజనతో ఉన్న సమాజ స్వరూపాన్ని మార్చకుండా ఉంచటానికి ఈ పునర్జన్మ సిద్ధాంతం ఒక శక్తివంతమైన పద్ధతి పురోహితులకు వెండి కాకపోయినా బంగారం "వర్హిషి రంజతం నదేయమ్" (యజ్ఞంలో వెండి ఇవ్వకూడదు) దక్షిణగా ఇచ్చి చేసే పెద్ద యజ్ఞఫలం దేవలోకంలో దొరికేటట్లయితే యజ్ఞాలు చేయడం పెద్ద సంతోషకరమైన విషయం కాదు అందుచేత ఈ లోకంలో ఎవరయినా గొప్ప ధనవంతుడు భోగి కనపడినట్లయితే అతనికి లభించిన సుఖ సంపదలు పూర్వజన్మ సుకృతమని చెప్పేవారు ఇది ఒకే దెబ్బతో రెండు పక్షులను కొట్టడం లాంటిది పెద్ద పెద్ద యజ్ఞాలు

దానం చేయటం వలన కలిగే లాభం ఫలితాలను సమాజానికి చూపించి ప్రజల చేత అవి చేయించి బ్రాహ్మణుల ఆదాయాన్ని పెంచడం మరియు సమాజంలోని అసమానత్వాన్ని ఖరారు చేయటం ఈ జన్మనే సర్వస్వమనుకొని సమాజంలోని అసమానతలను దారిద్ర్యాన్ని తొలగించే ప్రయత్నం చేయవద్దని పీడితులకు నచ్చచెప్పటం ఈ పునర్జన్మ సిద్ధాంత లక్ష్యం కేవలం భగవంతుని అనుగ్రహం వల్ల కాకుండా నీ పూర్వ జన్మ కర్మఫలమే దారిద్ర్యానికి కారణంగా చూపటం ఇతరుల సంపదను చూచి నీవు ఈర్ష్య పడవద్దు సమాజంలోని ధనిక- పేద వర్గాలు శాశ్వత సత్యాలు శుభాశుభ కర్మల ఫలితంగా లభిస్తవి కొండతో ఢీకొనడానికి బదులుగా మంచి పనులు చెయ్యి దానం పుణ్యం యజ్ఞం యాగం చెయ్యి అలా చేస్తే కూడా వచ్చే జన్మలో రాజువవుతావు లేక ధనాఢ్యుల కులంలో జన్మించి నీవు కూడా అన్ని భోగాలకు అధికారివవుతావు

పునర్జన్మ సిద్ధాంతాన్ని కనుగొన్న తరువాత కూడా స్వర్గంలోకాన్ని వదిలి పెట్టలేదు అంబుల పొదిలో ఆ ప్రాచీన బాణాన్ని కూడా ఉంచారు ఈ విధంగా ఉపనిషత్తుల కాలం నాటి సామంత వాదము బుద్ధి బల సంపన్నులను బుద్ధి వాదము బ్రహ్మవాదము న ఇతి న ఇతి అజ్ఞేయము అనే భ్రమలో పడవేసింది ఇంతేకాకుండా వాస్తవిక జగత్తును అవాస్తవిక జగత్తుగాను దాని సమస్యలను తుచ్ఛమైనవి నిస్సారమైనవిగాను చెప్పి వారి ప్రయత్నాలను వేరొక మార్గానికి మళ్లించింది మిగిలిన సాధారణ ప్రజలను సామాజిక విద్రోహ మార్గం నుండి మళ్లించటానికి స్వర్గము పుణ్యమనే ఆశలు చూపించారు ఇతర దేశాలలో కూడా మతం పట్ల ప్రజల అభిరుచి తొలగిపోకుండా ఉంచటానికి 'నది ఒక్కటే కాని మార్గాలు అనేకం అనే నినాదం ఇవ్వనారంభించారు ప్రతి మతంలో ఉండే పరమత సహనాన్ని చూపి ఆ మతాల ఔచిత్యాన్ని నిరూపించారు

భారతదేశంలోని మత వికాసక్రమాన్ని పరిశీలించినట్లయితే మరికొన్ని విషయాలు మనకు తెలుస్తాయి ఉపనిషత్తులు నొక్కి వక్కాణించిన బ్రహ్మజ్ఞానము ఆర్యుల మేధస్సు నుండి ఉత్పత్తి అయ్యింది అప్పటి వరకు సమాజంలో వర్ణభేదానికి సంబంధించిన ప్రశ్న ఆర్యులు అనార్యులు అన్న తేడా లేక ఆర్థిక స్వార్థాల సంఘర్షణ అంతం కాలేదు అందుచేత ఈ సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం తప్పనిసరి వాణిజ్యం ఈ పనిని పూర్తి చేసింది వ్యాపారులలో చాలామంది అనార్యులు లేక సంకరజాతి వాళ్లు వాణిజ్య యుగానికి ముందు వారు ఏదయినా వృత్తి- నూనె సారా వెండి బంగారం మున్నగు పనులు చేసేవారు లేక మామూలు వ్యవసాయం చేసేవారు వర్ణ వ్యవస్థను వ్యతిరేకించే అనేక గణాల నాగరికులు అగ్రవాల్ అగ్రహరి రోహతగీ లేక రసతోగీ మున్నగు

జాతులవారు వ్యాపార వర్గంలో ఇమిడి ఉన్నారు వ్యాపారులు శాంతికాములన్న విషయం మేము ఇంతకు ముందే చెప్పాము అందుచేత వర్గ సంఘర్షణ వర్ణ సంఘర్షణకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రతి అభిప్రాయాన్ని సమర్థించటం వారు స్వాభావికంగా చేసే పని ఇందుచేతనే వైశ్య వర్గం బౌద్ధ జైన ధర్మాలకు అనుకూలంగా ఉన్నారన్న సంగతి ఇంతకు ముందే మేము చెప్పాము

బౌద్ధ జైన ఇంకా ఇతర మతపరమైన సంప్రదాయాలు క్రీస్తు పూర్వము 5వ లేక 6వ శతాబ్దకాలం నుండి వర్ణ వర్గ సమన్వయ ఉద్యమాన్ని ప్రారంభించినవి నెమ్మది నెమ్మదిగా ఈ ఉద్యమం బలపడింది దానితో పురోహిత వర్గం తమ ఉనికికే ప్రమాదం వాటిల్లనున్నదని గ్రహించిరి వారు అంటే పురోహితులు ఆర్యుల రాక తరువాత వేదకాలం నుండి ఉపనిషత్తుల కాలం వరకు కొనసాగుతున్న వర్ణ ప్రశ్నను కొంచెం సడలించారు అనార్య దేవతలను అనార్య ధార్మిక అభిప్రాయాలను మరియు ఇతర ఆచారాలను గౌరవించసాగారు వాటిని బహిష్కరించే వారిని వారు వదిలిపెట్టారు క్రీస్తుపూర్వం నాల్గవ శతాబ్దంలో గుప్త సామ్రాజ్య స్థాపన జరిగిన తరువాత సర్వసమన్వయమనే బాటను వారు వేశారు మళ్లీ పునర్జీవించిన బ్రాహ్మణ లేక హిందూమత ప్రత్యేక లక్షణమే ఇది ఇది పునాదికుంగిన హిందూ మత భవనాన్ని రక్షించింది వర్ణాల మధ్య నున్న రంగు అన్న ప్రశ్నను తొలగించారు గత రెండువేలు రెండున్నర వేల సంవత్సరాల కాలం నుండి వివిధ జాతుల మధ్య రక్త సంబంధాలు చాలా ఎక్కువ అయినవి ఇపుడు కేవలం బ్రాహ్మణులు మాత్రమే తెల్లగా ఉంటారన్న ప్రసక్తి లేదు బుద్ధుని కాలంలోనయితే (క్రీ పూర్వం 500వ సంవత్సరం) ఒక వ్యక్తి బ్రాహ్మణుడు అనటానికి అనేక మంచి గుణాలతోపాటు తెల్లని రంగు గలవాడై ఉండాలని చెప్పి రంగుకు ప్రాధాన్యత ఇచ్చిన సోణదండ బ్రాహ్మణుని కథనం మనకు తెలుసు సోణదండసుత్త (దీఘనికాయ 114 పేజీ 45) కాని ఇపుడయితే గుణం పని స్వభావం మీద బ్రాహ్మణత్వం ఆధారపడి ఉంటుందని ఒప్పుకుంటున్నారు బ్రాహ్మణత్వానికి గౌరవర్ణ అవసరం పూర్తిగా తొలగించారు క్రొత్త సంస్కరణల వల్ల నాల్గువర్ణాల సంఖ్య యధాతథంగా ఉన్నప్పటికీ వర్ణాల మధ్యనున్న ద్వారాలు మాత్రం పూర్తిగా తెరచుకున్నవి పురోహిత వర్గం ఆర్యులను అనార్యులను సంకరజాతి వారిని ప్రాచీన లేక నవాగంతకులను ఉన్నత వర్గీయులని చెప్పింది యజ్ఞ యాగాల వలన బ్రాహ్మణులకు వచ్చే రాబడి ఇపుడు బాగా తగ్గిపోయింది కాని వాటికి బదులుగా క్రొత్తగా లభించిన అధికారాలతో బ్రాహ్మణులు చాలా బల సంపన్నులయ్యారు వివిధ జాతుల మధ్య

ఉన్నతులు నీచులు అనే తగాదాలు ఏర్పడేవి ఆ తగాదాలు కేవలం భావుకతతో కూడుకొన్నవి కావు ఈ తగాదాల తీర్పు మీదనే వారి ఆర్థిక జీవనం ఆధారపడి ఉండేది ఈ తగాదాల విషయంలో మాత్రం అంతిమ నిర్ణయం బ్రాహ్మణుల చేతుల్లో ఉండేది ఈ మహా సమన్వయ యుగంలో శకులు యవనులు లాంటి నవాగంతక పాలకులలో చాలామంది క్షత్రియులలోను మరికొంతమంది బ్రాహ్మణులలోను కలసిపోయారు అభీరులు (యాదవులు) జాట్లు గర్జరులు మొదలయిన వాళ్లలో ప్రభుత్వ మేర్పర్చగల్గిన వారికి క్షత్రియ వర్గంలో స్థానం దొరికింది బౌద్ధులు జైనులు అనేక శతాబ్దాల వరకు ప్రాచీన వర్ణ వ్యవస్థ మీద అనేక దెబ్బలు తీశారు ఆచరణలో వర్ణభేదాన్ని తొలగించి స్వదేశీయులకు విదేశీయులకు అబ్రాహ్మణులకు సమాజంలో సమాన స్థానం ఇవ్వసాగారు ఈ చర్యయే బ్రాహ్మణుల పరివర్తనకు ముఖ్య ప్రేరకమన్న సంగతి మనం గుర్తుంచుకోవలె ఈ సంస్కరణల ప్రభావం సమాజంలోని అట్టడుగు భాగం వరకు వెళ్లలేదు ప్రాచీన భావాల పురాతన విలువలు బొత్తిగా పాడవకుండా ఉండేటందుకు గాను వారు ఏదో పైపైకి మాత్రమే సంస్కరణలు లాంటివి చేశారు

ఇవన్నీ కలిపి పరిశీలించినట్లయితే సామంతవాద సమాజ స్వరూపాన్ని స్థిరంగా ఉంచుట కొరకు పాలకవర్గ స్వార్థాన్ని రక్షించటానికి అనేక దేశాలలోని మతాలన్నీ రక్షక కవచం ఢాలు లాగా పనిచేసిన విషయం మనకు బోధపడుతుంది సమాజంలో భగభగమండే అగ్ని పాలక వర్గాన్ని భస్మీపటలం చేయకుండా ఉంచే ఉద్దేశ్యంతోనే బ్రాహ్మణ వర్గం అనేక సమయాల్లో అనేక సంస్కరణలు చేస్తూ వచ్చింది

భారతీయ తత్వశాస్త్రము (ఉపనిషత్తుల అజ్ఞేయ రహస్య వాదము బుద్ధుని క్షణిక విజ్ఞానవాదము గ్రీకు పరమాణువాదం కలయికతో చేయబడింది) సామంతవాద వర్గహితమనే స్వార్థంతో ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని ప్రేరేపించబడి మానవ సమాజంలో ప్రవేశించింది భారతీయ తత్వశాస్త్రాన్ని గూర్చి వేరొక చోట చెబుతాము గనుక ఇక్కడ ఇంతటితో ఆపివేస్తున్నాము

## సత్ప్రవర్తన

హత్యలు దొంగతనము వ్యభిచారము చేయకుండుట అబద్ధం ఆడకుండుట వీటిని సదాచారము అని అంటాము వీటిలోని కల్లబొల్లి మాటలను ఆదిమ మానవుడు అంతగా పట్టించుకునేవాడు కాదు కారణం మనసులో ఒకటి పెట్టుకుని పైకి వేరొకటి చెప్పటం అతనికి చేతకాదు దొంగతనాన్ని లాగా కపటంతో కూడిన సంభాషణను మానవుడు చాలా ప్రయత్నం చేసిన మీదట నేర్చుకున్నాడు భయము చేత లేక

లోభము చేత నోట్లో నుండి గభాలున ఒక అబద్ధం రావడం చాలా తేలికయిన విషయం కాని అంతటితో ఆ పని అయిపోదు మొదటిది మొదట చెప్పిన అసత్యాన్ని కప్పిపుచ్చుకోవటానికి ప్రతిసారీ ఆ మొదట చెప్పిన అబద్ధాన్ని గుర్తుంచుకోవలసి ఉంటుంది నిజం చెప్పి శిక్ష అనుభవించడం కంటే అబద్ధం చెప్పి మానసిక క్లేశానికి గురి అవడం ఆదిమ తెగల వారికి సహింపశక్యం కాని విషయం ప్రస్తుతం కూడా ఆదిమ వాసులు చాలా తక్కువ అబద్ధాలు చెప్పుతారు ఆ కొన్ని అబద్ధాలు కూడా అధిక నాగరికులైన వారి వద్ద నుండి నేర్చుకున్నారు కాబట్టి అబద్ధం కూడా వర్గవాద సమాజం నుండి పుట్టింది వ్యక్తిగత ఆస్తి హక్కు వర్గ స్వార్థము పునాదిగా ఉన్న సమాజంలోని వ్యక్తులు చస్తే అబద్ధమాడకుండా ఉండరు కాని ఊరికే పైకి మాత్రమే అసత్యానికి వ్యతిరేకంగా ఉపన్యాసాలిస్తారు వస్తువుల ధరలో అబద్ధమాడితే ఎక్కువ లాభం వస్తుంది గనక బహుశః అబద్ధపు ఔచిత్యాన్ని అందరికంటే ముందు స్వీకరించిన వారు వ్యాపారులు ఉండవచ్చు

దొంగతనానికి కూడా ఆధారం వ్యక్తిగత ఆస్తి హక్కే సంపద హక్కు మీద చేసే నిర్వచనం మీద దొంగతనానికి సంబంధించిన నిర్వచనం ఆధారపడి ఉంటుంది ఇతరుల సంపదను అపహరించడం దొంగతనం అని చెబితే సరిపోదు అసలు ఒక వ్యక్తికి తన ఆస్తిమీద హక్కు ఎలా వచ్చింది ఏ ఒక్క వ్యక్తీ కూడా కేవలం తన ఒక్కడి శరీర శ్రమ మేధాశక్తితో ఏ ఒక్క చిన్న వస్తువును కూడా తయారు చేయలేడని ఆలోచించి చూస్తే మనకే తెలుస్తుంది ఏదయినా ఒక వస్తువును తయారు చేయడానికి ముందు అందుకు కావలసిన ప్రణాళిక మానవుని చేతి నైపుణ్యం బుద్ధి చాతుర్యం ఎంతయినా అవసరం మానవునికి ఈ చేతి నైపుణ్యం బుద్ధి చాతుర్యాన్ని ప్రసాదించటంలో సమాజపాత్ర ఎంతయినా ఉంది అందుచేత వస్తువులన్నిటి మీద సమాజానికున్న అధికారాన్ని తీసివేయటం ఉచితం కాదు వస్తువులన్నిటి మీద సమాజానికయితే సమాన అధికారం ఉంది కాని ఆ వస్తువు మీద ప్రత్యేకమైన హక్కు వ్యక్తికి ఉన్నదని చెప్పడం ఉచితం కాదు సామాజిక హక్కు అని చెప్పి దానిని వదలుకోవడం వలన సమాజానికి ఫలితం ఉండదు అసలు ఒక వ్యక్తి ఒక వస్తువు మీద అధికారాన్ని ఎలా సంపాదిస్తాడు? అతి కఠినమైన నిర్మాణ క్రియ వలన ఒక వ్యక్తికి ఒక వస్తువు మీద హక్కు ఏర్పడుతుంది అని అనుకుంటే నేటి సంపన్నులందరూ బహుశా దొంగలే వారు ఇతరుల హక్కును దొంగిలించి ధనవంతులయ్యారు సామంత వాత సమాజం అలాంటి వ్యాఖ్యను ఒప్పుకుని తన కాళ్లను తాను నరుక్కోవడానికి ఎందుకు తయారౌతుంది? అది ఇతరుల హక్కును

అపహరించడం కంటే ముందుకు సాగవలెనని అనుకోలేదు కారణం అది నిరంతర ప్రయత్నం చేయుటవలననే హక్కు శబ్దానికి అర్థం తెలిసింది దీనితో ఉత్పత్తి కార్యక్రమంలో చేయిపెట్టని వారు కూడా సంపన్నులయ్యారు పని చేయకుండా అక్రమ మార్గాల ద్వారా ధనాన్నార్జించిన వ్యక్తి తన సంపద వైపు వేరొకడిని కన్నెత్తి చూడనీయకుండా ఉంచటానికే దొంగతనం చేయకుండా ఉండుట కూడా సదాచారమని చెప్పబడిందనుటకు ఇది నిదర్శన

వ్యభిచారం కూడా పెద్ద పాపమని చెబుతారు కాని రతి దురాచారానికి హద్దులు నిర్ధారించడం మాత్రం తమ ఇచ్ఛానుసారంగా చేస్తారు రతి దురాచారం ఒక సాపేక్షమైన విషయం అన్ని రకాల సమాజాలల్లోను దాని కొలమానం ఒకే రకంగా ఉండదు యూరోప్‌లో సపత్నీ వివాహం లేక వివాహిత స్త్రీతో పరాయి పురుషుడు రతి సంబంధం పెట్టుకొనుటను దురాచారమంటే భారతదేశంలో కృష్ణుడు దశరధుడు లాంటి సత్పురుషుల కాలం నుండీ బహు భార్యత్వము సదాచారము యూరోప్ నేటి భారతదేశంలో కూడా ఒక స్త్రీ అనేక పురుషులతో రతి సంబంధం పెట్టుకొనుట ఏ విధంగానూ ఉచిత విషయంగా భావింపబడలేదు అయినా ద్రౌపదికి ఐదుగురు భర్తలున్న సంగతి మనకు తెలుసు అయినప్పటికీ ద్రౌపది ప్రాత కాలమందు స్మరింపతగిన పంచకన్యలలో ఒకటిగా గౌరవింపబడుతుంది టిబెట్టు హిమాలయ ప్రాంతాల్లోని కొన్ని జాతులలో ఒక స్త్రీ అనేక పతులను సోదరులందరికీ ఒకే భార్య ఉండే ఆచారం అమలులో ఉంది ఆ సమాజ ప్రజలకు కనీసం కలలోకూడా అది దురాచారమన్న తలంపు రాదు ద్రౌపది పంచపుత్రులు తమ తండ్రి పేర్లను చెప్పటానికి సంకోచించని విధంగా ఆ ప్రాంతంలోని గౌరవనీయ పండిత సామంతులు కూడా తమ తల్లి భర్తల పేర్లను చెప్పడానికి సంకోచించరు సమాజానికి వచ్చిన ఆచారమే సదాచారం వేశ్యతో పురుషుని సంబంధాన్ని సమాజం అంగీకరించింది వేశ్యావృత్తి సమాజానుమతి పొందిన వృత్తి గనుక వేశ్యతో సంబంధం పెట్టుకున్న పురుషునికి దండనలేదు అంటే అతనిని సమాజం నుండి బహిష్కరించరు అతనికి ఏ రకమైన రాజ దండన కూడా లేదు మహా అయితే ఇలాంటి వారిని దండించే అధికారం పరలోకంలో ఈశ్వరుని చేతుల్లో ఉన్నదని చెప్పగలరు కాని దొంగతనం విషయంలో సమాజం ఈ నీతిని అంగీకరించలేదు రతి దురాచారము ఐశ్వర్యమునకు మధ్య ఘనిష్ట సంబంధమున్నది ఎంత దురాచారి అయినప్పటికీ వాడి దగ్గర ధనముంటే వాడే చౌధరి వాడే గొప్పవాడు రతి సదాచారము కేవలం మోసపుముసుగు అని మనకు స్పష్టమౌతుంది సామంతుడు అసలు ఈ రతి సదాచార

నియమాన్ని ఎలా పాటించగలడు? పాటించలేడు అసలు వేశ్యావృత్తి పుట్టుకకు కారకుడు అతడే గదా స్త్రీ తన శరీరాన్ని డబ్బు కోసం అమ్ముకొనేటట్లు కేవలం సామంతులే చేశారు ప్రాచీన ఈనాటి సామంతుల రాణీవాసాలను చూస్తే మనకు సతిసదాచార నమూనాలను గూర్చి తెలుస్తుంది

హత్య పెద్ద దురాచారాల్లో ఒకటి కొన్ని ప్రాంతాల్లో మానవ హత్యను దురాచారమని చెబితే మరికొన్ని ప్రాంతాల్లో ప్రాణులను హింసించడం కూడా నిషేధించారు సామంతవాద పాలనా యంత్రాంగం మొదట సైన్యాన్ని సమీకరించింది సామంతులే వేరొక జాతి వారి ధనాన్ని భూమిని అంచడం ఉచితమని చెప్పారు మళ్లీ వారే అదే నోటితో హత్యలను వ్యతిరేకించారు ఇది మోసం కాకపోతే ఇంకేమిటి? నిరర్థకము మరియు స్వార్థంతో కూడుకొన్నది హత్యయని చెప్పి నిర్వచించవచ్చు. కాని అధికారవర్గ స్వార్థం కోసం చేయబడిన హత్య చట్టానికి అనుకూలమైనది గనుక అది సహేతుక హత్యయని కొందరు నిర్వచించవచ్చు సామంత యుగంలో ఒకానొకప్పుడు దొంగతనానికి మృత్యుదండన విధించేవారు అంటే ఒక వ్యక్తి ఆస్తిని రక్షించదానికి మానవ హత్యను కూడా చేయటం చట్టానుకూల విషయం సామంత వాదము కుత్స్యన్యాయము అంటే చిన్న చేపను పెద్ద చేప మింగడం అనేసామెత ప్రకారం కొనసాగింది ఒకవేళ సామంతవాద వర్గం కనుక హత్యను వ్యతిరేకిస్తే అది ఊరికే పైకి మాత్రమే లేకుంటే అంతకు ముందున్న యుగయుగాల నుండి వస్తున్న పిలుపుకు ప్రతిధ్వని మాత్రమే

## స్త్రీ - వివాహము

### స్త్రీ

పితృస్వామిక సమాజంలో స్త్రీ స్థానం ఎందుకు దిగజారిపోయిందన్న విషయాన్ని గూర్చి మేము ఇంతకు ముందే చెప్పాము ధనం కోసం స్త్రీ తన శరీరాన్ని అమ్మే అంగడిని సామంతవాద యుగంతోనే తెరిచింది దీని వలన సామంతవాద యుగంలో స్త్రీ స్థానం ఎంత మేరకు దిగజారిపోయిందో మనకు స్పష్టమవుతుంది ఆ యుగంలో ఉన్నత వర్గీయులు స్త్రీని కేవలం భోగ విలాస వస్తువుగానే చూచేవారు సంపద మీద స్త్రీకి కాకుండా పురుషునికే హక్కు ఉండేది ప్రతి పురుషుడు తన ఇష్ట ప్రకారం సుందర వస్త్రాభరణాలు స్వాదిష్ట భోజనం నూనె అత్తరు తన ప్రియురాలికి సమర్పించేవాడు

బహుశా ఇందుచేత మనువు- యత్ర నార్యస్తు పూజ్యంతే (ఎక్కడయితే స్త్రీను పూజిస్తారో) అని వ్రాశాడు ఈ విధమైన స్త్రీ పూజ కూడా వర్గ స్వార్ధాన్ని పరిరక్షించుకొనుట కోసం సామంతవాద సమాజంలో చాలా పెద్దఎత్తున కొనసాగింది కాని ఉపనిషత్తుల్లో మనువులాగా గాని సామంతవాద సమాజంలాగా గాని కాకుండా స్పష్ట వక్తలయిన ఋషులు ఈ విధంగా వ్రాశారు "ననై జాయాయై కామాయ జాయా ప్రియంభవతి భార్యయందు ప్రేమ చేత భార్య ఇష్టురాలు అవదు కాని తన కోసం భార్య యందు ప్రేమ ఉంటుంది) సమాజంలో ఈ క్రింది వాక్యం ద్వారా సామంతవాద యుగంలో స్త్రీ స్థానం మనకు తెలుస్తుంది

"పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే పుత్రా రక్షతి వార్ధక్యే నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి

కన్యగా ఉన్నపుడు తండ్రి యవ్వనంలో భర్త వార్ధక్యంలో పుత్రుడు స్త్రీకి రక్షకులవుతారు

భారతదేశంలో గుప్త కాలానంతరం భర్త మరణిస్తే అతని చితితోపాటు స్త్రీ కూడా కాలి చచ్చిపోవడం కర్తవ్యమని భావించేవారు ఈ విధంగా ఆ కాలంలో స్త్రీల పట్ల ఒక ఘోర అన్యాయం జరిగింది ఆ తరువాత వేయి సంవత్సరాలకు బ్రిటీషు సర్కారు వారు ఈ క్రూర ఆచారాన్ని భారతదేశంలో రద్దు చేశారు గత 15 శతాబ్దాల్లో హిందూదేశంలో ప్రబలిన సతీ సహగమన ఆచారం వల్ల ఎన్ని కోట్ల మంది స్త్రీలు బలైపోయారో ఆధునిక ప్రపంచ ప్రగతిని గూర్చి బాగా తెలిసిన సంస్కృత పండితుడైన నా మిత్రుడు- ఎలాగూ విధవా వివాహాలు జరగడం లేదు గనుక మృత పతితో పాటు స్త్రీ చితిలో పడి చచ్చిపోవడం చాలా మంచి విషయం మరియు సతీసహగమనాన్ని ఆపడం మంచిదికాదు అని అన్నాడు విధవా వివాహాన్ని నిషేధించడం సమాజంలో స్త్రీ స్థానపు అవనతికి ఒక మచ్చుతునక హింతువులయితే విధవా వివాహాన్ని ఒక పరమైన నిషేధంగా చెప్పారు కాని విధవా వివాహాన్ని నిషేధించని దేశాల్లో కూడా గౌరవనీయులైన కులాల సామంత వంశీయ సంతానవతులైన విధవ స్త్రీలు తరచుగా జీవితాంతం విధవలుగానే ఉంటారు సంతోషంగా కాదు సామాజిక బంధనాల కారణంగా భారతదేశంలోని ఇస్లాం మత పెద్ద జాతుల వారిలో ఇపుడు కూడా విధవా వివాహం నిషేధమనిపిస్తుంది మొగల్ పాదుషాల రాకుమార్తెలు ఎన్నో తరాల

వరకు అవివాహితులుగా ఉండే ఆచారం ఉంది కాని ఔరంగజేబు ఈ ఆచారాన్ని అంతం చేశాడు ఈ విధమైన అనేక ఉదాహరణల వల్ల సామంతవాద సమాజంలో స్త్రీల పాత్ర కేవలం విలాస సామాగ్రిగా గాని లేక పనికత్తెగా ఉండటమేనని తెలుస్తుంది తలెత్తి నడిచే అవకాశం కూడా వారికుండేది కాదు

భారతదేశంలో కంటే లేక ముస్లిం దేశాల కంటే యూరోప్‌లో స్త్రీలు ఎక్కువ స్వేచ్ఛను అనుభవించేవారని పోల్చి చెప్పవచ్చు. వారు భారతీయ స్త్రీలలాగా ఎండముఖం చూడకుండా ఉండేవారు కాదు అంతేగాక రాజుల కాలం నాటి అంతఃపుర రాణులలాగా జనానాఖానాలో బంధితుల్లాగా ఉండేవారు కాదు అక్కడ ఒక స్త్రీ బ్రతికి యుండగా పురుషునికి వేరొక స్త్రీని వివాహమాడే అధికారం లేదు క్రిస్టియన్ మతం విడాకుల ఆచారాన్ని నిషేధించి నాగాని రోమన్ కాధలిక్ క్రిస్టియన్ మతం ఆ విషయం మీద ఇపుడు కూడా గట్టిగా నిలబడింది కాని స్త్రీలకు విడాకుల అధికారం ఇచ్చారు అంతేగాక క్రిస్టియన్ మత అవతరణకు పూర్వమే ఉన్న ఈ అధికారాన్ని పూర్తిగా లాగేయడం శక్యం కాదు ఓటు హక్కు కోసం పార్లమెంటు మెంబర్లవడానికి మరియు ఆక్స్‌ఫర్డ్ కేంబ్రిడ్జి లాంటి విశ్వవిద్యాలయాల్లో విద్యాభ్యాసం కోసం చేరడానికి నిన్న మొన్నటి వరకు అక్కడి స్త్రీలు ఎంతటి ఆందోళన చేశారో మనకు తెలిసిన విషయమే

**వివాహము**

ఆదిమ సామ్యవాద యుగంలో సామాజిక వివాహాలు గణ యుగంలో అనిశ్చిత మైధున వివాహంగా మారింది ఈ రెండు దశల్లోను స్త్రీలకు పురుషుల విషయంలో చాలా స్వేచ్ఛ ఉండేది స్వేచ్ఛ అంటే విచ్చలవిడిగా తిరగటం కాదు ఆ కాలంలో స్వేచ్ఛ అనే శబ్దానికి అర్థం భార్య పురుషుని చరాస్తిగా వ్యవహరింపబడలేదు అని మాత్రమే స్త్రీ పురుషుల మధ్య ఉండే స్వాభావిక భోగలాలస పూరితమైన లోభంతో ప్రేరేపింపబడింది కాక స్వచ్ఛమైన ప్రేమ భావాన్ని పరిచయం చేసేదే వివాహం మనం అలాంటి వివాహ బంధాన్ని హిందూ పురాణ దేవాంగనల స్వేచ్ఛా పూరితమైన ప్రేమతో పోల్చగలము పితృస్వామిక యుగంలో స్త్రీలకున్న స్వాతంత్ర్యం అపహరింపబడింది సహజ బలం చేతగాని లేక అధికారం చేతగాని దాసీలతో సంబంధం పెట్టుకునేటందుకు అపుడు పురుషునికి స్వేచ్ఛ లేదు కాని ప్రపంచంలోని అనేక ప్రదేశాలలో పైన చెప్పిన

వ్యవస్థ వచ్చిన తరువాత పురుషుడు బహు వివాహం చేసుకొనుటకు స్వతంత్రుడయ్యాడు స్త్రీకి ఒకే వివాహమన్న ఆచారం సామంత వాద యుగంలో అలాగే కొనసాగింది

ప్రాచీన ఈజిప్టు దేశ అత్యంత పురాతన సామంతవాద సమాజాన్ని పరిశీలించినట్లయితే ఆ కాలంలో బాహాటంగా బహు వివాహ ఆచారం కొనసాగింది కేవలం ధనవంతులు మాత్రమే బహు వివాహం చేసుకోగలిగేవారు ఈ విధంగా వ్యక్తిగత ఆస్తి హక్కును కల్గియున్న సంపన్నులే ఈ ఆచార నిర్మాతలు వారివద్దనే ఒకరి కంటే ఎక్కువ మంది స్త్రీలను ఉంచుకొని వారికి భోజనం వస్త్రాలు ఇచ్చి వారిని తమ చరాస్తిగా ఉంచుకోగల స్తోమత ఉంది ప్రాచీన ఈజిప్టులో సామంతుల ఇళ్లల్లో స్త్రీలు పరదాల్లో ఉండేవారు కాదు వారు తమ భర్తలతో కలసి ప్రజల మధ్యకు వెళ్లవచ్చు ఇస్లాం మత ప్రచారమయిన తరువాత స్త్రీలను బయట తిరగడం నిషేధించారు 13వ శతాబ్దం వరకు అలాగే వారి పరిస్థితి ఉంది ప్రాచీన ఈజిప్టు సమాజంలోని స్త్రీల పరిస్థితి తరువాత వచ్చిన సామంతవాద సమాజ స్త్రీల పరిస్థితి కంటే మెరుగుగా ఉండేది స్త్రీలకు సంపద మీద హక్కు ఉండేది దానిని వారు దానం చేయవచ్చు లేక అమ్మవచ్చు భారత స్త్రీలకు నేటి వరకు ఆ అధికారం లభించలేదు ఈజిప్టు స్త్రీలు తమ పతులకు ఋణాలిచ్చేవారు వెనకటి నుండి స్త్రీలకున్న ఈ అధికారాలను నేటితో పోల్చి చూస్తే రోజు రోజుకు స్త్రీలు తమకు ప్రాప్తించిన అధికారాలను పోగొట్టుకుంటూ వచ్చారు ఈ నాటికి 4 000 సంవత్సరాల నాటి సింధూ లోయలోని ఆర్యేతర సమాజంతో చాలావరకు సమానత్వం కల్గి ఉన్న బాబుల్ ప్రాంతంలో స్త్రీలతో సంబంధం పెట్టుకొనుటకు అచ్చటి పురుషునికి చట్టపరమైన వివాహం చేసుకొనుట చాలా అవసరం విడాకులు ఇచ్చే అధికారం కూడా ఉండేది స్త్రీ ధనంగానీ లేక మెహర్‌ని నిశ్చయించే అధికారం ఉండేది సంతానవతి అయిన స్త్రీకి గనుక విడాకులు ఇస్తే ఆమె తన పుట్టింటి నుండి తెచ్చుకున్న కట్నం మరియు పతి ఆస్తిలో కొంతభాగం పిల్లల పోషణకు గాను పొందే అధికారం ఉంది ఒకవేళ స్త్రీ తిరుగుబోతు అయి భర్తకు చెడ్డ పేరు తీసుకు వస్తుంటే ఆమెను నీటిలోకి పడవేసే అధికారం ఉండేది కానీ ఒకవేళ భర్త గనుక తిరుగుబోతు అయ్యి ఆమెను అగౌరవ పరిస్తే స్త్రీ నిర్దోషి అని నిరూపించబడుతుంది ఆమె తన స్త్రీ ధనం తీసుకుని పుట్టింటికి వెళ్లిపోవచ్చు.

సామంతవాద యుగంలో ఒక వివాహ వర్ణన (విశాఖ) మేము ఇంతకు ముందే చేశాము ఆ కాలంలో వివాహాన్ని ఒక సామాజిక అవసరంగా భావించకుండా ధార్మిక అంగంగా భావించేవాళ్లు కానీ ఈ అభిప్రాయం ఒక వైపున అంటే స్త్రీకి సంబంధించినదే ఇందులో స్త్రీకి ఉన్నంత నియమాలు పురుషునికి ఉండేవి కావు ముఖ్యంగా సామంత కుటుంబాల్లో జరిగే వివాహాలలో ప్రేమకు స్థానం చాలా తక్కువ పదవి ధనం చూసి వివాహం జరుగుతుంది పత్ని యొక్క ప్రతి ఒక్క చర్యను నిరీక్షించే హక్కు పతికి ఉంటుంది భార్య నడవడిని గురించిన సందేహం కల్గితే ఆమె ప్రాణాన్నయినా తీసే అధికారముంటుంది కాని వివాహిత స్త్రీ తన పతి యొక్క స్వేచ్ఛాయుత నడవడిని మెదలకుండా విషపు చుక్కల్ని త్రాగినట్లు భరించవలసి ఉంటుంది ఎందుచేతనంటే స్త్రీ యొక్క స్వేచ్ఛాయుత నడవడితో సమాజానికి అవమానం కలుగుతుంది కానీ అదే సమయంలో పురుషుడు చేస్తే ఎవరికి ఏమీ ఇబ్బంది ఉండదు ఒక నవ్వు నవ్వి పురుష నడవడికి సంబంధించిన విషయాన్ని ప్రక్కకు నెట్టివేయవచ్చు

# 6వ అధ్యాయము

# నాగరిక మానవ సమాజము -III

## పెట్టుబడిదారీ యుగము (1)

ప్రతి యుగంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండడం మనం గమనించాము జీవితానికి ఉపయోగపడే ఉత్పత్తి శక్తుల ప్రతిస్థితి మీద ఆధారపడి ప్రతి యుగ సమాజంలో పరివర్తన జరగటమే ఆ ప్రత్యేకత ఆదిమ సామ్యవాద సమాజంలో వస్తువులను ఉత్పత్తి చేసే శక్తులు ప్రాథమిక దశలో ఉండేవి ఆ కాలంలో శ్రమ విభజన జరుగలేదు వారివి లోహపు పనిముట్లతో అలవాటు లేని చేతులు ఎక్కువ శ్రమపడినా తక్కువ పని జరిగేది క్రీస్తు శకం 11వ శతాబ్దంలో టిబెట్టులోని అనేక ప్రాంతాల్లో పిండిని విసరడానికి తిరుగలి ఉండేది కాదు దానికి బదులుగా ప్రజలు రాతి రోకలిబండను ఉపయోగించేవారు రాతి రోకలిబండ చాలా మోటుగా బరువుగా ఉండేది చాలా తక్కువ పిండిని విసిరేది ఇటువంటి సాధనాలతో ఎక్కువ శరీర శ్రమ చేసిన తరువాత చాలా తక్కువ మొత్తం పేల పిండి తయారౌతుందనే అంచనా మనం కట్టవచ్చు. ఆదిమ సామ్యవాద సమాజపు ఉత్పత్తి సాధనాలు ఇంతకంటే కూడా అధ్వాన్నంగా ఉండేవి అందుచేత ఆ కాలంలో ప్రజల శ్రమతో పోల్చి చూచినట్లయితే ఉత్పత్తి చాలా తక్కువగా ఉండేదన్న విషయం మనం సులువుగా తెలుసుకోవచ్చు.

ప్రతిసారీ క్రొత్త సాధనాలు కనిపెట్టడంతో ఉత్పత్తి పెరిగింది ఉత్పత్తి పెరగడంతో అంతకు ముందున్న సమాజ పరిస్థితిలో మార్పు జరిగేది నా చిన్నప్పుడు రాతి గానుగల్లో చెరుకును ఆడించేవారు ఆ రాతి గానుగ అనేక వందల మణుగుల బరువుండేది దానిని నేలమీద లాగుకొంటూ తేవడానికి వేలాది మనుష్యులు అవసరమయ్యేవారు చునార్ (మీర్జాపురము) ప్రాంతం నుండి వందలాది మైళ్ల దూరం నెలల కొలదీ నడచి

ఆ రాతిగానుగను తెచ్చేవారు త్రోవలో ఎన్నో నదులను దాటేవారు గానుగ కొనే అతను తన ఊరు నుండి అనేక మంది కూలీలను గానుగ తేవటానికి తీసుకువెళితే గానుగ ధర కంటే ఎన్నో రెట్ల ఖర్చు ఆ కూలీల తిండికి అయ్యేది ఈ కారణం చేతనే మా తాతగారు మా ఇంటి వద్ద రాతిగానుగను పెట్టలేదు కాని కొంతకాలం తరువాత ప్రజలు ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొన్నారు గానుగ తెచ్చే అతను ఒకరిద్దరిని వెంటబెట్టుకుని (వారిలో ఒక వడ్రంగి కూడా ఉండేవాడు) పేలపిండి లాంటి తినుబండారాలతో సహా చునార్ చేరుకునేవాడు రాళ్లను కొట్టించి సగం తయారైన గానుగను కొనేవాడు ఆ రాళ్లు చాలా గట్టివి వాటితో క్రీ పూర్వం 250 సంవత్సరాల నాడు అశోకుడు స్తంభాలను చెక్కించాడు గానుగకు రెండువైపులా రంధ్రాలు తొలిచి కొయ్యను అమర్చి తిరిగే చక్రానికి త్రాడును కట్టేవారు చునార్ నుండి వచ్చే త్రోవలో గానుగను లాక్కొచ్చేటపుడు ఏ ఊరు వస్తే ఆ ఊరు ప్రజలు తమ పనులన్నీ మానేసి ఆ గానుగను లాగుతూ ఊరిబయటకు పంపించేవారు "మహాదేవ బాబా (రాత్రి గానుగను ప్రజలు మహాదేవ బాబా అని పిలిచేవారు దానిని పూజించేవారు) ఊర్లో ఉండగా తాము భోం చేయడం పాపం అనుకునేవారు ఈ విధంగా ఆ గానుక యజమాని నెల రోజుల ప్రయాణంలో ఆ గానుగను లాగటానికి ఒక పైసా కూడా ఖర్చు చేసేవాడు కాదు మహాదేవ బాబా కోపగించుకుని నదిలో గాని లేక బురదలోగాని చిక్కుకుపోకుండా ఉండాలని గానుగ యజమాని చాలా నియమాలు వ్రతాలు ఆచరించేవాడు

ఈ విధంగా రాతి గానుగను తేవటానికి యమయాతన ఉండేది అటువిమ్మట గానుగ తయారు చేసి ఒక చోట అమర్చేవారు అయితే అపుడు దానితో పనిచేయటం ఒక కుటుంబ సభ్యులకు వీలయ్యేది కాదు ఎందుచేతనంటే అది చాలా పెద్దది గదా అపుడు గానుగ ఒక సామూహిక సంస్థది అయ్యేది

కాని వర్తమాన శతాబ్దపు మొదటి భాగంలో ఇనుప గానుగలు గ్రామాల్లోకి ప్రవేశించినవి అందుచేత రాతి గానుగల వాడకం ఆగిపోయింది ప్రజలు వాటిని మరచిపోసాగారు సామూహికంగా చెరుకును గానుగ ఆడించే అలవాటు పోయింది వేల సంవత్సరాల నుండి వాడుకలో ఉన్న మహాబాబాను ఒక గ్రామం నుండి వేరొక గ్రామం చేరవేసే పద్ధతి లేకుండా పోయింది గానుగ కారణంగా సమాజంలో ఉండే ఐకమత్యం లోపించింది ఇనుప గానుగ వాడకంలోకి వచ్చిన చాలా సంవత్సరాల తరువాత కూడా ఈ విధంగా చెబుతూ ఉండేవారు "ఇనుప గానుగ– రాతి గానుగంత మంచిది కాదు రాతి గానుగ వల్ల ఎంతో మంది పొరుగు అతిధులకు గ్రామాల్లో

అతిథి సత్కారాలు జరిగేవి ఇనుప గానుగల్లో తయారైన పానకం అంత రుచిగా ఉండదు "
ఇందులోని చివరి వాక్యం మాత్రం నిజం కాని ఈ రోజుల్లో చాలా తక్కువ మంది ప్రజలకు రాతిగానుగ గుర్తుండవచ్చు ఇన్ని లోపాలున్నా గానీ ఇనుప గానుగ రాతి గానుగను ఎలా తొలగించగల్గింది

ఎందుచేతనంటే చాలా తక్కువ మంది మనుష్యులు దానినుపయోగించి ఎక్కువ పని చేయగలరు గనుక పిల్లలు కూడా చెరుకును గానుగలో వేసి ఎద్దులను తోలగలరు దానిని అతి తేలికగా పొలాలకు తీసుకువెళ్ళి అమర్చవచ్చు ఆ విధంగా రాతి గానుగను మోయటమనే పెద్ద అసౌకర్యం ఇప్పుడు లేదు ప్రతి కుటుంబ సభ్యులు తమ స్వంత గానుగను ఉపయోగించవచ్చు ఈ ఇనుప గానుగను వాడటం చాలా తేలిక దీనిని కడగటానికి దీనితో పనిచేయటానికి రాతి గానుగకు ఉపయోగించే ఏనుగ బలం అవసరం లేదు తియ్యని చెరుకురసం ఈ ఇనుప గానుగలో కొంచెం కూడా వ్యర్థం కాదు క్రొత్త సాధనాలు కనుగొనటం వలన శ్రమ యొక్క ఉత్పాదక శక్తి పెరుగుతుంది అందుచేత తప్పనిసరిగా ప్రజలు ఈ క్రొత్త సాధనాన్ని ఉపయోగిస్తారు ఈ విధంగా క్రొత్త సాధనాన్ని ఉపయోగించుట వలన అంతకు ముందున్న సమాజ స్థితిలో మార్పు వస్తుంది అని చెప్పడానికి పైన చెప్పిన ఉదాహరణ చాలు

అలా ప్రతి మార్పు జరిగిన తరువాత సమాజంలోని పాత స్థితి అంతమవుతుంది క్రొత్త పరిస్థితి తలెత్తుతుంది కొంత కాలం తరువాత ఈ మార్పు సంగతి మరచిపోతాం చెరువులో రాయి వేస్తే అలలు లేచి చెరువు ప్రశాంతతను భంగం చేస్తాయి నెమ్మది నెమ్మదిగా ఆ అలలు తటాకంలో విలీనమౌతవి మళ్ళీ ఆ తటాకం ప్రశాంతంగా మారుతుంది దీనిలో మళ్ళీ రాయి వేసినట్లయితే మొదట గందరగోళం ఆ తరువాత మళ్ళీ ప్రశాంతత నెలకొంటాయి సమాజంలో ఉత్పత్తి శక్తి వృద్ధి అయినపుడు కూడా ఇదే పరిస్థితి ఉంటుంది సమాజం తటాకంలో ఉండే తేడా ఏమిటంటే తటాకంలో లాగా సమాజంలోకి బయట నుండి రాతిని విసరవలసిన పని లేదు అలజడిని సృష్టించే శక్తి స్వయంగా సమాజంలోనే ఉంది

ఉత్పాదక శక్తి పెరగటంతో పాటు వ్యక్తుల మొదటి జీవన పరిస్థితుల్లో మార్పు జరగటం అవసరం అలా జరగనట్లయితే సమాజంలో ఉత్పన్నమయిన సంక్షోభాన్ని తొలగించి సమాజంలో అంతరంగిక సమానత్వము శాంతిని తీసుకురావటం కష్టం ఇంతే కాకుండా ఈ అశాంతి వల్ల వ్యవస్థ మొత్తం నాశనమయ్యే భయం ఉంది పని

విషయంలో శ్రామిక వర్గం అనే ఒక క్రొత్త వర్గావతరణ వలన సమాజపు సామాజిక రాజకీయ స్వరూపములో వ్యక్తులతో కూడిన క్రొత్త వర్గాలు ఎర్పడటం ఎంతైనా అవసరం ఇవి ఏర్పడటం వల్ల పరిపాలనలో ఆచార వ్యవహారాల్లో ఇతర ఆలోచనల్లో మార్పు వస్తుంది అంతరంగిక మార్పు క్రొత్తగా ఉత్పన్నమైన విభేదాల నుండి సమాజాన్ని జీవింపచేయడానికి ఇదే పద్ధతి సామాజిక రాజకీయ రంగాల్లో ఉత్పాదక శక్తి మార్పును ఏ విధంగా తప్పనిసరి అయ్యేటట్లు చేస్తుందో అదే విధంగా సమాజపు మానసిక పరిస్థితి ఆలోచనా ధోరణులలో మార్పును తీసుకొస్తుంది

ఆటవిక మానవ దశ నుండి సామంత వాదం వరకు సింహావలోకనం చేస్తే సమాజమెపుడూ మార్పు చెందుతుందని తెలుస్తున్నది సమాజంలోని ప్రజా వర్గాలు క్రొత్త రూపాన్ని సంతరించుకుంటవి సమాజ రూపంలో గుణాల్లో మార్పు జరుగుతుంది ఉత్పాదక శక్తుల అభివృద్ధితో సమాజ మార్పుకు సంబంధమున్న సంగతిని మనం పరిశీలించాము ఒక వేళ పురుషుడు పశువుల పెంపకంలో నైపుణ్యం చూపించి ఉత్పత్తి శక్తిని పెంచడంలో సఫలీకృతుడు కాకున్నట్లయితే మాతృస్వామికానికి బదులుగా పితృస్వామికం వ్యక్తిగత ఆస్తి మున్నగునవి స్థాపితమయి ఉండేవి కావు వ్యవసాయం గృహ నిర్మాణానికి మానవ శ్రమ అవసరం పెరగక పోయినట్లయితే శత్రువును చంపటానికి బదులుగా వాళ్లను బానిసలుగా చేసుకునే వ్యవస్థ అంటే బానిస వ్యవస్థ స్థాపితమయి ఉండేది కాదు వివిధ రకాల ఉత్పాదక శక్తుల అభివృద్ధి ద్వారా వ్యక్తిగత ఆస్తి తద్వారా వ్యక్తి ప్రభావం లోభం పెరగకున్నట్లయితే సామంత వాద వ్యవస్థ స్థాపితమయి ఉండేది కాదు ఈ విధంగా సమాజ మార్పుకు ముఖ్య కారణం ఉత్పత్తి శక్తుల వికాసమేనని మనకు తెలుస్తున్నది ఇందుచేత మార్క్స్ ఈ విధంగా చెప్పాడు "వికాసం చెందుతూ (ఉత్పత్తి శక్తుల వికాసం) సమాజంలోని ఉత్పత్తి యొక్క భౌతిక శక్తులు అప్పటి వరకు ఆ కాలపు సమాజంలోని పనులన్నీ సవ్యంగా జరగటానికి కారకులైన ఉత్పత్తి సంబంధాలు మరియు అస్తి సంబంధాల మధ్య ఘర్షణ వస్తుంది ఇప్పటి వరకు ఏ విషయాలు ఉత్పత్తి శక్తుల వికాసానికి దోహదం చేసినయ్యో అవే ఇపుడు దానికి సంకెళ్లు అవుతాయి అపుడు సమాజంలో విప్లవం జరిగే సమయం ఆసన్నమౌతుంది సమాజ ఆర్థిక పునాది మారిపోతుంది ఈ మార్పు ద్వారా సమాజ సంపూర్ణ స్వరూపం పరివర్తన చెందుతుంది "

ఈ విధమైన పెద్ద మార్పును విప్లవం అంటారు సాంఘిక సంపత్తికి బదులుగా వ్యక్తిగత ఆస్తి తలెత్తింది మాతృస్వామికం బదులుగా పితృస్వామికం స్థాపితమయ్యింది ఇవి కూడా పైన చెప్పిన విప్లవం లాంటివే మొదటి గణ గణతంత్ర సమాజపు ఉత్పత్తి

పద్ధతి ఆర్థిక పునాది మారడంతో పాటు బానిసత్వము సామంత వాదపు రెండవ మార్పు వచ్చింది ఇది కూడా ఒక రకమైన ఆర్థిక విప్లవమే

మార్క్స్ విప్లవ కారణాలను గురించి తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తం చేశాడు "విప్లవ కారణం ఆర్థిక రాజకీయాల మధ్య సంఘర్షణ కాదు కాని ఉత్పాదక శక్తులకు ఆర్థిక నీతికి మధ్య జరిగిన సంఘర్షణ పరిణామమే విప్లవం రెండింటి మధ్య అంటే ఉత్పాదక శక్తి ఆర్థిక విధానం మధ్య తేడా వుంది "

పశువుల పెంపకం వలన వచ్చే ఉత్పత్తి శక్తి మాతృస్వామిక ఆర్థిక విధానం అనే ఈ రెండు భిన్న విషయాలు కలసి ముందుకు సాగలేవు ఆర్థిక విధానం ఉత్పత్తి సంబంధాలను గూర్చి వివరిస్తుంది మాతృస్వామికం పితృస్వామికం సామంతవాదం ఇవన్నీ వేరు వేరు ఆర్థిక విధానాలు వీటిలో ప్రతి దశకు ఒక ప్రత్యేక ఆర్థిక విధానం ఉంటుంది ఉత్పత్తి శక్తి ఉత్పాదక సంబంధాలకి మధ్య సంఘర్షణ జరిగితే ఆ సంఘర్షణ విప్లవాన్ని తీసుకువస్తుంది ఇటువంటి ప్రతి సంఘర్షణ విప్లవాన్ని తీసుకు వస్తుందని దీని అర్థం కాదు అనేక సంఘర్షణలు కలసి విప్లవాన్ని తీసుకు వస్తవి అంటే ఈ విప్లవం పెద్ద యాతనతో కూడుకున్న ఘటన

"వస్తువులను నేరుగా తయారు చేసే శ్రామికులు ఉత్పత్తి పరిస్థితులనన్నిటినీ తమ చేతులలో పెట్టుకున్న మిల్లుల యజమాన్ల మధ్య ఉన్న యదార్థ సంబంధాన్ని ఆలోచించి చూస్తే యావత్తు సమాజ స్వరూపానికి లోపల దాగి ఉన్న విప్లవ పునాదికి సంబంధించిన అంతు దొరుకుతుంది ఈ విప్లవ పునాది అడ్రసు దొరికిన తరువాత స్వాతంత్ర్యము పరతంత్ర్యానికి మధ్య ఉన్న రాజకీయ సంబంధాలు లేక దానికి సంబంధించిన పాలనావ్యవస్థను గూర్చి తెలుసుకోగలము" (కాపిటల్ 3) రాజకీయ ఆర్థిక విధానాలు వేరు వేరు విషయాలు కావు వేరు వేరుగా వ్యాపించి యున్న ఆర్థిక విధానాన్ని ప్రోగు చేస్తే వచ్చే సారమే రాజకీయ విధానం చివరకు ధనిక వర్గ స్వార్థాన్ని పరిరక్షించడమే రాజకీయానికి ఏకైక లక్ష్యము ఇందుచేత ఏ విప్లవమయినా కేవలం రాజకీయానికి సంబంధించినది కాదు సమాజ విప్లవం ఒక వర్గం నుండి అధికారాలను లాక్కొని వేరొక వర్గానికి అధికారాలను అందిస్తుంది ప్రతి సామాజిక విప్లవాన్ని రాజకీయ విప్లవమని కూడా అనవచ్చు. ఉత్పత్తి సంబంధాలు అంటే ఉత్పత్తి చేసే కార్మికులు ఉత్పత్తి మీద యాజమాన్యం కల్గిన యజమానులకు మధ్య ఉన్న సంబంధమే అన్నిటికి మూలం ఈ మూలంలో మార్పు రావడంతో సంపూర్ణ సమాజ స్వరూపంలో మార్పు వస్తుంది రాజకీయ స్వరూపంలో కూడా ఇదే రకమైన మార్పు వస్తుంది

వస్తువులు ఉత్పత్తి సాధనాల మధ్య ఉన్న విశేష సంబంధం ఆస్తిపరమైన మౌలిక సంబంధాలు ఉత్పత్తి సాధనాల మీద యజమానులకు ఉన్న ఆధిపత్య సంబంధం మున్నగునవి ఆర్థిక ఆధిపత్యానికి ఆధారాలు ఉత్పాదక సంబంధాలలో కూడా ఆర్థిక ఆధిపత్యమే సమాజంలో అనేక మార్పులు తీసుకురావటానికి బాధ్యత వహిస్తుంది పెట్టుబడిదారీ విధానంలో యంత్రాల ఉపయోగము అభివృద్ధి శ్రామికులను సంఘటిత పరచడం ద్వారా ఏవిధంగా ఉత్పాదక శక్తి పెరిగిందో ఆ విషయాన్ని మేము తర్వాత వివరిస్తాము కాని ఉత్పత్తి శక్తి పెరగడంతో అధిక లాభాలు పొందాలనే ఆశ పెట్టుబడిదారులలో పెరిగింది దాని వలన ఉత్పత్తి మందగించి నిరుద్యోగం పెరిగింది యంత్రము ఉత్పత్తి ఈ రెండింటికి యజమాని కావలెననుకొనే పెట్టుబడిదారుని అత్యాశ ముందుకు పోకుండా ఆగిపోయింది

సామాజిక విప్లవం ఎందుకుజరుగుతుందన్న విషయాన్ని గూర్చి ఒక రచయిత ఈ విధంగా వ్రాశాడు "ఉత్పత్తి శక్తులు ఉత్పాదక సంబంధాల మధ్య సంఘర్షణలు పాలకవర్గానికి రాజకీయాల దృష్ట్యా అనుకూలించిన ఈ సంఘర్షణలే విప్లవానికి బీజాలు ఉత్పత్తి శక్తుల అభివృద్ధిలో ఉత్పాదక సంబంధాల వల్ల అంటే యజమానులకు శ్రామికులకు మధ్య ఉండే సంబంధాల వల్ల చాలా తీవ్రమైన అవరోధాలు సంభవిస్తవి అందుచేత సమాజం పురోగమించాలంటే ఈ సంబంధాలను అడ్డంకులను తొలగించవలసి ఉంటుంది ఒకవేళ ఈ సంబంధాల్ని అడ్డంకుల్ని తెగతెంచకపోతే అవే ఉత్పత్తి శక్తుల పురోగమనాన్ని ఆపివేస్తవి సమాజమంతా బంధింపబడిన నీటి ప్రవాహంలా ఆగిపోయి దుర్గంధాన్ని వెదజల్లుతుంది లేక తిరోగామి అవుతుంది అంటే అర్థం సమాజం పతనం వైపుకు పోవడమే "

## పెట్టుబడిదారీ యుగ ప్రారంభం

పెట్టుబడి ద్వారా యంత్రాలతో కార్మికుల మీద పెత్తనం చలాయించి కేవలం లాభాలను దృష్టిలో పెట్టుకుని వస్తువులను ఉత్పత్తి చేసి వితరణ చేయడమే పెట్టుబడిదారీ విధానం మొట్టమొదట ఈ పెట్టుబడిదారీ విధానం ఇంగ్లాండులో ఉత్పన్నమయింది దాని ప్రారంభిక దశను గూర్చి తెలుసుకొనుటకు ఒకసారి ఆ కాలపు బ్రిటను చరిత్రను పరిశీలిద్దాము

క్రీ శకం 1200 సంవత్సరంలో మన భారతదేశంలో విదేశీ పాలకులైన తురుష్కులు తమ పరిపాలనను బలపర్చుకొన్నారు అదే కాలంలో ఇంగ్లాండులోని

మానవ సమాజం హక్కుదారుడు కాని రైతు అంటే అర్థబానిసలు సామంత భూస్వాములు అనే రెండు వర్గాలుగా ఉంది యావత్తు భూమి ఆ భూమి నుండి పండిన పంట చట్టపరంగా భూస్వామిది దేశంలో ఎక్కడ పడితే అక్కడ భూస్వాముల విశ్రాంతి కొరకు సైనికుల కొరకు కోటలుండేవి ఆ కోటల సమీపంలోనే నివసిస్తున్న హక్కులు లేని రైతులు అంటే అర్ధ బానిసల గుడిసెలను ఆ కోటలు పరిహాసం చేస్తున్నట్లుగా ఉండేవి మామూలుగా శాంతి సమయాల్లో అయితే బానిస తన శ్రమను సామంతుని సుఖ జీవనం కోసం ఉపయోగించేవాడు విరోధికి సామంతునికి మధ్య యుద్ధం జరిగితే బానిస తన యజమాని సైన్యంలో చేరి తన యజమాని కొరకు యుద్ధం చేసేవాడు సామంతునికి ఒక చట్టము అర్ధబానిసకు వేరొక చట్టము ఉండేవి సామంతుడు బానిస ఒకే రకమైన అపరాధం చేసి ఉన్నట్లయితే బానిసకేమో మరణశిక్ష విధించేవారు కాని సామంతునికి మాత్రం మామూలు శిక్ష వేసేవారు లేకుంటే కేవలం మందలించేవారు బానిస గౌరవ మర్యాదలు సామంతుల చేతుల్లో ఉండేవి బానిసల యుక్త వయస్కులయిన ఆడ పిల్లలను సామంతులు తమ విలాస వస్తువులుగా వాడుకునేవారు భారతదేశంలో కూడా ఇలాంటి సంగతులు ఇపుడు కూడా ఎన్నో కానవస్తవి పాటియాలా అలవర్ లాంటి సంస్థానాలు ఇపుడు కూడా సామంతవాదాన్ని భారతదేశంలో పరిరక్షించటానికి గట్టి ప్రయత్నం చేస్తున్నాయి ఆ సంస్థానాలు పెట్టుబడిదారీ యుగమనే సముద్రంలో సామంత వాదమనే ద్వీపాలు ఆయా సంస్థానాల్లో ప్రజలమీద అధికారులు జరిపే అత్యాచారాలు న్యాయం పేరిట జరిగే అరాచకత్వాన్ని గూర్చి చెప్పనలవి కాదు అక్కడ చిన్న అధికారులు సైతం తమ ఇచ్చానుసారంగా చట్టాన్ని నియమాల్ని మార్చగలరు క్రీ శకం 1913లో నేను ప్రయాణం చేస్తూ నిజాం సంస్థానంలోని ఒక గ్రామానికి రాత్రి గడపటం కోసం చేరుకున్నాను అక్కడ వారు నన్ను ప్రశ్న మీద ప్రశ్న అడిగారు నా ఏడుతరాల వారిని అనుమానించిన తీరును చూస్తే సామంత రాజులు ఇతరులను గూర్చి కొంచెం కూడా తెలుసుకోకముందే వారిని అపరాధులుగా భావించేవారనే విషయం తెలుసుకున్నాను క్రీ శకం 1929లో మళ్లీ ఇంకొక్కసారి ఎల్లోరా వెళ్లటానికి నేను ఔరంగాబాదులో దిగాను స్టేషనులో ప్రశ్నలు జవాబులు లాంటి తంతు ఏమీ జరగకుండానే అధికారులు నన్ను అరెస్టు చేసి తహసీల్ గారి దగ్గరకు లాక్కువెళ్లారు చివరకు ఎట్లాగో నన్ను నేను రక్షించుకున్నాను దీన్నిబట్టి మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన 20వ శతాబ్దంలోని మొదటి 16 సంవత్సరాల కాలంలో జరిగిన అనేక పరిణామాల ప్రభావం భారతదేశ సామంతుల మీద ఏమీ పడలేదని మనకు తెలుస్తున్నది

13వ శతాబ్దంలో మంగోలీయులు దండెత్తారు దానితో యూరోపీయులు కళ్ల తెరిచారు దీనితోపాటు తుపాకి మందు లాంటి యుద్ధసామాగ్రి అచ్చటకు చేరింది. ఇంతకు ముందే 3 4వ శతాబ్దాల కాలంలో అరబ్బు దేశస్థులు గ్రీకు ఫిలాసఫీని గూర్చి తమ వ్యాపారానికి సంబంధించి అన్వేషణ చేశారు దీని ప్రభావం యూరోప్ మీద పడుతుండేది థామస్ అక్వినా (క్రీ శకం 1225-74)గారు అరిస్టోటిల్ యథార్థ వాదాన్ని స్వీకరించిన తీరు చూస్తే గాలి ఏ వైపుకు పయనిస్తోందో తెలుస్తుంది దీని తరువాత అన్ని రంగాలలో పాత అలవాటును వదలి స్వతంత్ర ఆలోచనా ధోరణులు తలెత్తడం మొదలయ్యింది ల్యునార్డోదే- వించీ (క్రీ శకం 1452-1519) కేవలం తన కాలానికే కాదు అనంత కాలానికి చెందిన మహా కళాకారుల్లో ఒకడు ఆయన పునర్ జాగరణ కాలంలో ఒక దిట్ట ఆయన తన కళా రంగంలో రహస్య వాదాన్ని వదలిపెట్టి వాస్తవ ప్రకృతి వర్ణన చేశాడు తన చిత్రాలల్లో రంగులు షేడ్స్ గీతలు సమన్వయం పరిమాణము మున్నగు వాటిని ఉపయోగించేటపుడు ఆయన ప్రాచీన సంప్రదాయాలను వదలిపెట్టి నగ్న శరీరం అస్థిపంజరాలను చిత్రించడం తన ఆదర్శంగా పెట్టుకున్నాడు పునర్ జాగరణ కాలంలోని ప్రధాన అంశాలయిన వస్తువాదము బుద్ధివాదము వ్యక్తివాదము మున్నగునవి మనకు వించీ కళలో కన్పిస్తాయి

సామంతవాద యుగంలో వ్యాపారం బాగా అభివృద్ధి చెందినదన్న విషయం మేము ఇంతకుముందే చెప్పాము యూరప్‌లో కూడా వ్యాపార వర్గం బాగా అభివృద్ధి చెందింది అరబ్బులు చేసే అంతరాష్ట్రీయ వ్యాపారం వారి సంపదను చూచి వెనిస్ ఫ్లోరెంస్ వ్యాపారులు కూడా తమ దృష్టిని అటు మళ్లించారు అప్పటి వరకు వారు అరబ్బులలాగా గొప్ప వ్యాపారవేత్తలు అవనప్పటికీ ఇచ్చటి వ్యాపారులు కూడా కుబేరులయ్యారు యూరోప్ వాసులందరిలో అరబ్బు వ్యాపారులను అనుకరణ చేయవలెననే బలమైన కోర్కె తలెత్తింది దీని ప్రభావం యూరోప్‌లో ఒక మూలనున్న ద్వీపకల్పం ఇంగ్లాండు మీద పడకుండా ఉండలేదు

క్రీ శకం 1200 సంవత్సర కాలంలో ఉన్న ఇంగ్లాండు దేశపు సామంత వాద సమాజము క్రీ శకం 1550 నాటికి అంతమవుతూ వచ్చింది దీనికి బదులుగా ఇంగ్లాండులో ఇపుడొక క్రొత్తదనము కనిపించడం మొదలయ్యింది పట్టణాలలో పెద్దఎత్తున పరిశ్రమలు వాటితోపాటు రకరకాల పనులు ప్రారంభమయినవి ధనాఢ్యులైన వ్యాపారులు ఆ నగరాలల్లో పెద్ద పెద్ద భవంతులు నిర్మించారు విదేశీ వస్తువులను నింపుకొని ఓడలు రేవు పట్టణాలలోనికి వచ్చేవి సరుకుని దింపి అక్కడ క్రొత్త సరుకు

దొరికితే దానిని నింపుకుని మళ్లీ సరుకు తేవటానికి ఓడలను వెనక్కు మళ్లించేవారు ఈ సరుకును అమ్మటానికి కేవలం పెద్ద పెద్ద దుకాణాలే గాకుండా పెద్ద పెద్ద సంతలను కూడా ఏర్పాటు చేసేవారు అలాంటి చోట్లకు ఏ అవరోధాలు లేకుండా బానిసలు వచ్చి సరుకును కొనుగోలు చేసేవారు నగరాలల్లో వృత్తిపనివారల సంఘాలుండేవి అనేకమంది వ్యాపారులు కంపెనీలను వ్యాపార సంఘాలను స్థాపించారు వారు పాఠశాలలకు ఇతర విద్యా సంస్థలకు విరాళాలిచ్చి జ్ఞానాన్ని ప్రసాదించేవారు నగరాలలో ధనికులే గాక స్వతంత్రులైన మామూలు వ్యక్తులు కూడా ఉండేవారు సామంత వాద యుగ మఠాలు మఠాధీశుల బలం తగ్గిపోయింది వాటి స్థానంలో ఇంగ్లీషు చర్చి అనే క్రొత్త ధార్మిక మత సంస్థను స్థాపించారు ఈ క్రొత్త సంస్థ రోమ్‌లోని పోప్ ఆధిపత్యాన్ని స్వీకరించలేదు రేవు పట్టణాల్లో నావికులు చిన్న వర్తకులు శిల్పులు అక్కడక్కడ తిరిగి అమ్ముకునే చిల్లర వర్తకులు నిపుణులయిన వృత్తి పనివారు నివసిస్తుండేవారు ఫ్లాండర్ ప్రాంతపు నిపుణులైన నేత పనివారు అక్కడ జరుగుతున్న మతపరమైన అత్యాచారాల నుండి తమను తాము తప్పించుకొని ఇంగ్లాండులోని సముద్ర తీరంలో నివసించసాగిరి తమ నేత పనిని చాలా నైపుణ్యంగా కొనసాగిస్తూ వారు అక్కడ ఒక శతాబ్దం కాలం తమ జీవితాన్ని గడిపారు వ్యాపారం చాలా బాగా అభివృద్ధి చెందింది వివిధ దేశాల నుండి స్పెయిన్ దేశపు సముద్ర దొంగలు దోచుకున్న సంపద బ్రిటను వ్యాపారస్థుల దగ్గరకు చేరడం మొదలయ్యింది అక్కడ శక్తివంతమైన వ్యాపార వర్గం వృద్ధి చెందింది మరణాసన్నమైన సామంతవాద సమాజ గర్భం నుండి క్రొత్త సాధనాలతోపాటు ఒక క్రొత్త సమాజం జన్మించింది ఈ క్రొత్త సమాజం క్రొత్తగా ఉద్భవించిన సంపద తన ప్రతిష్ట రక్షణకు అభివృద్ధికి దుర్బలులైన ధనిక సామంతుల దగ్గర నుండి పరిపాలనను లాక్కొనుటకు తయారయ్యింది

క్రీ శకం 1640వ సంవత్సరం నాటికి సామంతులకు వ్యాపారులకు మధ్య విరోధం తీవ్ర రూపం దాల్చింది తిరుగుబాటును లేవదీయటానికి ఏసాకు చెప్పినా ముఖ్యంగా పైన చెప్పిన రెండు వర్గాల స్వార్థమే సంఘర్షణకు ముఖ్య కారణం సామంతులు వారి నాయకుడైన ఇంగ్లాండు రాజుకు లభించిన దైవాంశ సంభూతులను లాగివేయటానికి క్రామ్‌వెల్ (1599-1658) నాయకత్వంలో ప్రజలు వ్యాపార వర్గం కలసి పోరాడిన తీరును చూస్తే పైన చెప్పిన విషయం అంటే సామంత వర్గం వ్యాపార వర్గానికి మధ్య ఉన్న స్వార్థాల సంఘర్షణే తిరుగుబాటుకు వెనుకనున్న ముఖ్య కారణం అని తెలుస్తుంది ప్రథమ చార్లెస్ తలను నరకడం (30 జనవరి 1649) క్రామ్‌వెల్

విజయంతో ఇంగ్లాండులో సామంతరాజుల బలం సమాప్తమయ్యింది క్రొత్త బలాన్ని పుంజుకున్న వ్యాపార వర్గం ప్రపంచం నలుమూలలా భారతదేశంలో కూడా రెట్టింపు ఉత్సాహంతో తమ వ్యాపార కేంద్రాలను స్థాపించారు తమ రక్షణ కొరకు వారు సైనికులను తయారు చేశారు వారి న్యాయ అన్యాయ స్వార్థాన్ని దౌర్జన్యాన్ని అంగీకరించటం సర్కారుకు తప్పనిసరి అయ్యింది క్రీ.శకం 1725లో ఒకసారి ఇంగ్లాండు సామంతులు కామన్‌వెల్త్ తిరుగుబాటును అణచి వేయటానికి ప్రయత్నించారు కాని జయప్రదం కాలేదు క్రీ శకం 1745లో మళ్లీ సామంతులు చివరిసారి తిరుగుబాటును అణచివేయటానికి ప్రయత్నించారు కాని ఈసారి మాత్రం వారి కత్తి శాశ్వతంగా మొక్కపోయింది రాజ్యాధికారాన్ని పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకోటానికి వ్యాపార వర్గానికి ఇంకొక్క శతాబ్దం పాటు ఎదురు చూడవలసి వచ్చినా పైన చెప్పిన తిరుగుబాటు తర్వాత వ్యాపారస్థుల స్వార్థం ఇపుడు రాజ్యపాలనా స్వార్థమే అయ్యింది వ్యాపార వర్గ స్వార్థాన్ని రక్షించడమే పరిపాలకుల ఏకైక కర్తవ్యమయింది వ్యాపారస్థులను పిరికివాళ్లు సంఘగౌరవం లేనివాళ్లు అసమర్థులు అనుకొనేవారు వారే ఇప్పుడు కత్తి బట్టి నాగరికుల సేనలో చేరి యుద్ధంలో ఆరితేరిన సామంతులను వారి అనుచరులను ఓడించారు అంతేకాదు వారిదొక పాలకవర్గం అయింది

ఫ్రాన్సులో కూడా వ్యాపార వర్గ సంపద పెరిగింది కాని ఇంగ్లాండు వ్యాపారులకు పెరిగినంత పెరగలేదు అందుచేత అక్కడ వ్యాపార వర్గం సామంతవాదాన్ని ఎదుర్కొనుటకు క్రీ శకం 1789వ సంవత్సరం వరకు వేచి ఉండవలసి వచ్చింది చట్టాన్ని సంస్కరించుకొని క్రీ శకం 1833లో ఇంగ్లాండులోని వ్యాపార వర్గానికి సామంతులకు మధ్య ఒప్పందం జరిగింది ఆ విధంగా అంతిమ తీర్పునిచ్చారు కాని ఫ్రాన్సులోని ఫ్రెంచి సామంతవాదులు జర్మనీ చేతుల్లో ఓడిపోయిన తరువాత వారిని అయోగ్యులుగా నిర్ణయించి రాజును గద్దెదించి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ప్రజలు స్థాపించారు వ్యవసాయ ప్రధానమైన ఫ్రాన్సు దేశంలో అనేక పరిశ్రమలు కార్ఖానాలు స్థాపించారు

ఇంగ్లండులో మాత్రం పెట్టుబడిదారీ విధానం వంద సంవత్సరాల వరకు ప్రారంభ దశలోనే ఉంది కాని ఫ్రాన్సు 90 సంవత్సరాల వరకే ఈ దశలో ఉంది రష్యాలో క్రీ శకం 1865లో బానిస దురాచారాన్ని తుదముట్టించిన తరువాత సామంతవాదానికి గట్టి దెబ్బ తగిలింది పెట్టుబడిదారీ విధానం ప్రారంభమయింది కానీ పెట్టుబడిదారీ విధానం ప్రభుత్వ యంత్రాంగాన్ని తన స్వంతం చేసుకోదానికి సుమారుగా 50

సంవత్సరాలు పట్టింది (క్రీ శకం ఫిబ్రవరి 1917) ఈ తిరుగుబాటు జరిగిన కొద్ది నెలలకే (నవంబరు 1917) శ్రామిక వర్గం బలపడి చైతన్యవంతమై తమ దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని స్థాపించారు

ఆర్థికాభివృద్ధి అన్ని ప్రాంతాలలో సర్వ కాలాలలో ఒకే విధంగా ఒకే మేరకు జరగదు కనుక సామంతవాద ఏకాధిపత్యము కూడా సర్వత్రా సర్వకాలములందు ఒకే విధంగా అమలు జరుగలేదు గత యుగాల్లో కూడా ఆర్థికాభివృద్ధి పరిస్థితిని మనము గమనించాము ప్రపంచములోని అనేక దేశాలలో సామంత రాజుల ఏకాధిపత్యము 15వ శతాబ్దము నుండి అంతం కాసాగింది ఇంగ్లాండు ఈ విషయంలో మొదటి స్థానం ఎందుచేతననగా అక్కడ క్రీ శకం 1495-1600వ సంవత్సర కాలంలోనే సామంత వర్గం వ్యాపార వర్గ బలాన్ని అంగీకరించిన స్థితి ఏర్పడింది స్కాట్లాండ్‌లో క్రీ శకం 1747వ సంవత్సరంలో జమిందారుల బలాన్ని తగ్గించడం ప్రారంభమయ్యింది ఈ ఘటన ఫ్రాన్సులో 1789వ సంవత్సరంలో జరిగితే జపానులో 1871లో సామంతులను జూమా అంటే ప్రభుత్వాధికారం నుండి తొలగించగల్గారు ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమంటే పెట్టుబడిదారీ విధానం పూర్తిగా స్థాపితమయిన తరువాత కూడా అన్ని ప్రాంతాలలో సామంతవాదం అంతం కాలేదు అది కూడా అంటే సామంతవాదం కూడా పెట్టుబడిదారీ వర్గంతో కలసి క్రొత్త పరిశ్రమలను స్థాపించి అధిక లాభాలను పొందసాగింది వేరొక వైపున సైన్యము పాలనా యంత్రాంగములో ఉన్నత పదవులు పార్లమెంటు భవనాల్లో తన స్థానాన్ని సురక్షితంగా ఉంచుకుంది జర్మనీ దేశంలోని సైన్యము పరిపాలన విదేశ వ్యవహారాల విభాగాల్లో సామంత వంశీయులైన ఫాన్ ల సంఖ్య చాలా ఎక్కువ ఇంగ్లాండు దేశంలో పెట్టుబడిదారులు సామంత కుటుంబీకులు కలసి మెలసి జీవించడం మొదలు పెట్టారు వీరిరువురి స్వార్థాలు ఒకే రకమైనవిగా మారిపోయినవి కాని ఆచారాలు మతం ఇతర అనేక మార్గాల ద్వారా సామంతవాదాన్ని శాశ్వతంగా ఉంచటానికి ప్రయత్నం చేశారు ఈ విధముగా వీరిరువురి స్వార్థాలు ఒకటైనప్పటికీ అపుడపుడు పెట్టుబడిదారీ విధానం ఎనిమిదవ ఎడ్ వర్డ్‌ని పదవీచ్యుతుణ్ణి చేయటం లాంటి చర్యల ద్వారా సామంతవాదపు అవశేషాల్ని పెట్టుబడిదారీ విధానం సహించలేదు అన్న సంగతి ప్రపంచానికి తెలిసింది సామంతవాదము శ్రామికవర్గ సానుభూతిని పొంది తన అధికారాన్ని తగ్గిస్తుందేమోనన్న భయంతో పెట్టుబడిదారీ విధానం సామంతవాద అవశేషాల్ని తొలగించటానికి ప్రయత్నం చేస్తూనే వచ్చింది

## పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి

పెట్టుబడిదారీ విధానపు లక్షణాలు చెప్పేముందు దాని స్వరూపాన్ని గూర్చి క్లుప్తంగా చెప్పటం సమంజసం వాణిజ్యంలో మనం ఏమి చూస్తున్నాం? ఒక వ్యక్తి వస్తువును తయారు చేస్తాడు వేరొక వ్యక్తి దానిని కొంటాడు అమ్మేవానికి కొనేవానికి మధ్య వ్యాపారస్తుడుంటాడు అతను వస్తువును కొని అమ్మేటపుడు తన జీవనోపాధికి సరిపోయే లాభాన్ని మాత్రమే ఆశిస్తాడు అలా వ్యాపారి మరీ ఎక్కువ లాభం ఆశించకుండా వ్యాపారం చేస్తే వస్తువు అమ్ముడుపోయే వరకు దానిని తయారు చేసిన నాడే ఆ వస్తువుకు యజమానిగా చలామణి అయ్యేవాడు వ్యాపారి మాత్రం పెట్టుబడి పెట్టేవాడు చిన్న చిన్న కుటీర పరిశ్రమలలో తయారైన వస్తువులను వ్యాపారి వృత్తి పనివారి నుండి కొన్నప్పుడు తానే ఆ వస్తువులకు యజమాని అవుతాడు ఆ తర్వాత తన సొంతమైన ఆ వస్తువును ఎక్కువ ధరకు అమ్మటానికి ప్రయత్నిస్తాడు తన తిండి ఖర్చులకు పోను ఎక్కువ పైసలు తనకు మిగిలేటట్లుగా వ్యాపారి కొన్న ధర కంటే వస్తువు అమ్మే ధరను చాలా పెంచుతాడు భారతదేశంలో ఊరూరా ఇంటింటా తిరిగి సరకును అమ్ముకునే చిన్న వ్యాపారి పెద్ద సేఠ్ అయిన సంగతిని ఇంకా వ్యాపారుల అభివృద్ధిని గమనించినట్లయితే మనకు ఈ విషయం స్పష్టమౌతుంది ఒక మార్కెట్టులో ఇద్దరు సోదరులు నూనె వ్యాపారం చేస్తుండేవారు వారు తమ నెత్తి మీద నూనె పాత్రలను పెట్టుకొని ఆవాలకు మార్పిడి చేయటానికి ఊరూరా తిరిగేవాళ్లు ఆవాలను తీసుకు వచ్చి మళ్లీ నూనెను తీయటం ఆ నూనెను ఆవాలకు మార్పిడి చేయడం లేక ఆ నూనెను అమ్మకం చేసేవారు కేవలం కొన్ని సంవత్సరాలలోనే తమ కుటుంబ ఖర్చులకుపోను కొంత డబ్బును కూడా వారు పోగుచేయగలిగేవారు ఎందుచేతనంటే వస్తువు కొనుగోలు ధర అమ్మకం ధరకు మధ్య ఉండే తేడా అంటే లాభం చాలా ఎక్కువగా ఉంటుంది వాళ్లు సరుకును మోసేటందుకు గుర్రాన్ని కొన్నారు మార్కెట్టులో ఉప్పు పొగాకు నూనె కొట్టును తెరిచారు లాభాలు ఇంకా అధికం అవటం వలన బట్టలు ఇంకా ఇతర సరుకులను కూడా అమ్మడం ప్రారంభించారు కొన్ని సంవత్సరాలలో నూనె ఉత్పత్తి పరిశ్రమకు అధిక లాభం తగ్గటం వలన వారు ఆ వ్యాపారాన్ని నిలిపివేసి కేవలం బట్టలు పిండి బియ్యము మొదలైన ఆహార సరుకుల వ్యాపారం మొదలుపెట్టారు నాలుగైదు సంవత్సరాల్లో వారు చాలా ధనవంతులై ఎక్కువ వడ్డీకి పదివేలు ఇరువదివేలు రూపాయలు జమిందారులకు అప్పు కూడా పెట్టేవారు కేవలం ఈ విషయాన్ని గూర్చి ఇక్కడ వ్రాసేటపుడే గాకుండా ఇప్పుడు కూడా వారి చుట్టాలు మనుమళ్లు అందరూ

కలిసి వ్యాపారం చేస్తున్నారు వారి దగ్గర లక్షల కొలది ఆస్తి ఉంది ఒక ఎద్దుతో నూనె గానుగను ఆడించే అతి చిన్న వ్యాపారులు ఇపుడు బియ్యపు మిల్లు నూనె మిల్లుల యజమానులు అయ్యారు వీరిరువురి సోదరుల వద్ద ఇంత సంపద ఎక్కడ నుండి ప్రోగయ్యింది? వస్తువును తక్కువ ధరకు కొనడం ఎక్కువ ధరకు అమ్మడం- ఈ రెండింటికి మధ్య ఉన్న తేడా అంటే లాభమే వారికి క్రొత్త పెట్టుబడి అయ్యింది ప్రతిసారీ పెరిగే పెట్టుబడితో ఈ సోదరులు మళ్లీ సరుకును కొనడం మరల లాభాల నార్జించడం మళ్లీ పెట్టుబడి పెట్టడం ఇలా చేసుకుంటూ వెళ్లారు ఇదే వారు పెట్టుబడిదారులవ్వడంలో ఉన్న రహస్యం

పెట్టుబడిదారులు తమ కార్య రంగాన్ని ప్రపంచమంతా విస్తరింపచేశారు వస్తువుల విలువను రూపాయలలో లెక్కకట్టేవారు పెట్టుబడిదారుల దృష్టి వస్తువుల మీద కంటే వాటిని కొని అమ్మేటపుడు వచ్చే లాభం మీద ఎక్కువ కేంద్రీకృతమై ఉంటుంది అందుచేత మార్కెట్టులో వస్తువుల గిరాకి మాంద్యం మీద వత్తిడి ఎక్కువగా ఉంటుంది

అరబ్బు వ్యాపారులను చూచి వెనిస్ ఫ్లోరెన్స్ మొదలైన ఇటలీ నగర సేటులు వ్యాపారం వలన లాభాలార్జించి తమ నగరాలను సమృద్ధం చేశారు అలాగే ఇంగ్లీషు వారు కూడా ఆ పద్ధతినే అనుసరించారన్న విషయాన్ని ఇంతకు ముందే మేము చెప్పాము పోర్చుగీసు స్పెయిను హాలెండు వారు కూడా ఇటలీ వారిని చూచి తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేశారు ఒకానొకప్పుడు ఇంగ్లీషు వారు కూడా వ్యాపార రంగంలో వీరి కంటే వెనుకబడి ఉన్నారు

భారతదేశము ఇంకా ఇతర ఆసియా దేశాల్లో వ్యాపార జోరు చాలా ప్రాచీన కాలం నుండి పెరుగుతూ వచ్చింది ప్రస్తుత అరబ్బులు యూరోపీయుల పేర్లు కూడా వినపడని కాలంలో అంటే చాలా శతాబ్దాల క్రితమే మన భారతదేశానికి జావా చైనా అరేబియా ఆఫ్రికా మున్నగు దేశాలతో వ్యాపార సంబంధాలు ఉండేవి గ్రీకు దేశీయులు భారతదేశంలో వ్యాపార సంబంధాన్ని పెట్టుకోగల్గారు భారతీయ వ్యాపారులు కూడా లాభాలు పెట్టుబడిని పెంచుకున్నారు వారిలో కూడా చాలామంది కుబేరులు ఉండేవారు కాని వారు సమాజంలో అగ్రగాములు కాలేకపోయారు అంటే సమాజ రూపానికి పెట్టుబడిదారీ రూపం ఇవ్వలేకపోయారు వారు అంటే మన పూర్వ కాల వ్యాపారులు కేవలం వస్తువులను కొని అమ్మటం వరకే తమ కార్యరంగాన్ని పరిమితం చేశారు

వస్తువులను ఉత్పత్తి చేయటానికి క్రొత్త క్రొత్త కార్ఖానాలు తెరవలేకపోవడమే సమాజానికి పెట్టుబడిదారీ విధాన రూపాన్ని ఇవ్వకపోవడానికి ముఖ్య కారణం వారి వ్యాపార రంగం మార్కెట్టు వరకే పరిమితం వ్యాపారాన్ని ఇంకా అభివృద్ధి చేయటానికి అవసరమైన జ్ఞానం గానీ లేక సాధనాలు గాని వారి వద్ద లేవు వృత్తి పనివారు సంఘటితమవడం వలన వారి బలం పెరిగింది కేవలం ఆర్థిక సంబంధాల ద్వారానే కాకుండా వివాహ సంబంధాల ద్వారా కూడా ఆ వృత్తి పనివారల నిర్మాణం చాలా బలపడింది పై రెండు కారణాల వలన వ్యాపారాన్ని ఇంకా వృద్ధి చేయటం మన భారతీయ వ్యాపారులకు వీలు కాలేదు తమ ఐక్య సంఘటనను వదిలి ఏ వృత్తి పనివాడు కూడా వ్యాపారుల కార్ఖానాలలోకి వెళ్లి పనిచేయలేడు ఒకవేళ వ్యాపారులు ఏదయినా విభేదాన్ని సృష్టించి వృత్తిపనివారల మధ్య పోట్లాటలు పెట్టి వారి బలాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తే సమాజ స్వరూపమే మారిపోయేది ధర్మపరమైన సంప్రదాయాల మీద దాని ప్రభావం పడేది గనుక భారతీయ పాలకులు అలాంటి ప్రయత్నాల్ని ఒప్పుకునేవారు కాదు ప్రాకృతిక శక్తుల ఉపయోగ అన్వేషణలో చాలా ప్రగతి సాధించినప్పటికీ భారతీయులు ఆ తరువాత ఆ విషయాలలో ప్రవీణులు ఎందుకు కాలేకపోయారో? ఈ విషయాన్ని గూర్చి మేము తరువాత వివరిస్తాము ఇంతే కాకుండా ఇంకా అనేక కారణాల చేత భారతీయులు వ్యాపారవాదం వరకూ వచ్చి ఆగిపోయారు కానీ ఆ తరువాత పెట్టుబడిదారీ విధానం వైపుకు వెళ్లలేకపోయారు

## వ్యాపారవాదం నుండి పెట్టుబడిదారీ విధానం

ఇంగ్లాండులో ఏ విధంగా వ్యాపారులు పెట్టుబడిదారీ విధానం వైపుకు సాగారో మనం గమనించాము పెట్టుబడి పెట్టి ఇంకా ఎక్కువ మంది మనుష్యులకు ఎక్కువ సరుకును అందించవచ్చు. వస్తువులను కొనడానికి అమ్మడానికి క్రొత్త దేశాలకు క్రొత్త దగ్గర మార్గాలను వెతకవలసి ఉంటుంది సాహస వంతులయిన వ్యాపారుల గౌరవం పెరుగుతుంది వ్యాపారులు తమ యాత్రా వివరణలు దేశాల మ్యాపులను తయారు చేయగలరు మార్కోపోలో (క్రీ శకం 1254-1324) 13వ శతాబ్దంలో భారతదేశం చైనాలను సందర్శించి వెళ్లాడు

క్రొత్త దేశాల క్రొత్త మార్కెట్టుల అన్వేషణానంతరం సరుకు గిరాకీ పెరుగుతుంది. వ్యాపారులు వృత్తి పనివారిని ఎక్కువ సరుకు తయారు చేయటానికి వత్తిడి చేస్తారు వాళ్ళు గనుక సరుకును శీఘ్రంగా కోరిన విధంగా తయారు చేయకుంటే శిక్షణ

పొందిన పనివారిని లేక పనివారికి శిక్షణనిచ్చి వ్యాపారులు తమ వద్ద వారిని పనిలో పెట్టుకుని వస్తువులను తయారు చేయిస్తారు కార్మికులు లేక చిన్న దుకాణ దారులున్నచోట ఇపుడు చిన్న కార్ఖానాలను తెరిచారు ఈ కార్ఖానాల్లో కార్మికులు వేతనాన్ని పొందేవారు పని చేయడానికి కావలసిన పనిముట్లు ముడిసరుకు పనిచేయడానికి ఒక ఇల్లు యజమాని ఇచ్చేవాడు ఇపుడు వ్యాపారి కేవలం వ్యాపారిగానే కాక కార్మికులను కూలీలను తన ఆధీనంలో పెట్టుకోగల్గాడు మొదట కార్మికులు వ్యాపారి అజమాయిషీలో ఉండేవారు కాదు ఉత్పత్తికి పనికివచ్చే ముడిసరుకు పనిముట్టు వారి స్వంతం వ్యాపారులు వారి వద్ద నుండి వస్తువులను కొనేవారు కాని నేటి పరిస్థితి దీనికి పూర్తిగా వ్యతిరేకం కార్ఖానా అందులో పనిచేసే కార్మికులకు ఈనాడు వ్యాపారులే యజమానులు బయట స్వతంత్రంగా వస్తువులను తామే చేసి అమ్ముకునే వృత్తి పనివారు కూడా ఇపుడు స్వతంత్రంగా తమ పనిని తాము చేసుకోలేరు ఎందుచేతనంటే వ్యాపారులు తమ కార్ఖానాల్లో తయారైన వస్తువులను చౌక ధరకు అమ్మి స్వతంత్ర వృత్తి పనివారికి ఇబ్బంది కలుగజేసేవారు ఈస్టిండియా కంపెనీ మన దేశానికి వచ్చిన మొదటి రోజుల్లో ఇంగ్లీషువారు మనదేశంలో అనేక కార్ఖానాలను తెరిచారు ముఖ్యంగా మల్ మఖ కంబళ్ల తయారు చేసే మిల్లులు మొదలైనవి ఈస్టిండియా చేతుల్లోకి దేశీయ పరిపాలనా యంత్రాంగం వచ్చిన తరువాత స్వతంత్ర వృత్తి పనివారు చాలా ఇబ్బందులకు గురయ్యారు ఆ సమయంలోనే ఎంతో మంది పనివాళ్ళ బొటన వ్రేళ్లు నరికి వేయబడిన ఎన్నో ఉదంతాలు మనం వింటూనే ఉన్నాము

పెట్టుబడిదారీ విధానంలో వ్యాపారస్తులు మిల్లుల యజమానులయ్యారు వ్యాపార వర్గం ఇపుడు తయారైన వస్తువులను కొనడం అమ్మటం వరకే తన అధికార క్షేత్రాన్ని సీమితం చేయకుండా చౌక ధరలో ముడిసరుకును కొనడం చౌక ధరలో వస్తువులను తయారు చేయించడం చాలా తక్కువ జీతం ఇచ్చి కార్మికులను నియమించడం చాలా ఎక్కువ ధరకు వస్తువులను అమ్మడం మున్నగు పనులను చేపట్టింది ఒకవేళ ఎక్కడైనా స్వతంత్ర పనివారలను వారు ఎదుర్కోవలసి వస్తే తాము తయారు చేయించిన వస్తువు ధరను కేవలం కొంత కాలం వరకు తగ్గించి వారి నడ్డి విరగ్గొట్టేవారు ఆ విధంగా స్వతంత్ర వృత్తి పనివారలకు మిల్లుల్లో చేరి కార్మికులవడం తప్ప వేరొక ఉపాయం లేదు బీహార్ ప్రాంతపు నేత పనివారిని లేకుంటే బుందేల్‌ఖండ్ మధ్యప్రదేశ్ నేత పనివారు మిల్లు బట్టలు వచ్చిన తరువాత నిరుద్యోగులయ్యారు వాళ్లు ఇప్పుడు ఆర్థాకలితో మాడి వ్యవసాయం కూలి పని లేకుంటే కలకత్తా బొంబాయిలోని జూట్ మిల్లుల్లో

బట్టల మిల్లుల్లో పనిచేస్తున్నారు

17-18వ శతాబ్దంలో కూడా చేతి యంత్రాలు పని చేస్తుండేవి కాని 18వ శతాబ్దపు చివరి భాగంలో ఆవిరి యంత్రాలను కనిపెట్టారు 19వ శతాబ్దం నుండి ఆవిరి యంత్రాలను ఉపయోగించడం ప్రారంభమయ్యింది దీనితో చేతి యంత్రాల అవసరం లేకపోయింది

వ్యాపార వాద పెట్టుబడిదారీ విధాన స్వరూపాలను గూర్చి మేము ఇంతకు ముందే చెప్పాం వ్యాపారుల పని కేవలం వ్యాపారమేనని పెట్టుబడిదారుడు కూడా తన మిల్లుల్లో వస్తువులను తయారు చేయించే ఒక వ్యాపారుడేనని ఇందుమూలమున మనకు తెలుస్తుంది

## కార్మికులు

శరీర శ్రమ అవసరం పెరగడంతో యుద్ధ ఖైదీలను చంపడానికి బదులుగా వారిని బానిసలుగా చేశారనే విషయం బానిస యుగంలో మనం తెలుసుకున్నాము సామంత వాద యుగంలో బానిస వ్యవస్థ సమసి పోలేదు ప్రస్తుతం కూడా అనేక దేశాలలో ఆ విధానం ఇంకా కానవస్తున్నది కాని తప్పించుకోవటానికి వీలుకాని మార్పు జరిగింది- బానిసలలాగా అమ్మబడని అనేక వ్యక్తులు సామంతుల ఆధీనంలో ఉంటూ తమ ఇళ్లల్లోనే ఉండి తమ పనిముట్లతో వస్తువులను తయారు చేసేవారు వారు సంవత్సరంలో కొన్ని రోజులు ఊరికినే గాని లేక నామమాత్రపు డబ్బు తీసుకొని తమ పనిముట్లతో వస్తువులను తయారు చేసి తమ సామంతులకు ఇవ్వవలసి ఉండేది ఇపుడు కూడా టిబెట్టులో సామంత వాదం అమలులో ఉంది అక్కడ దలైలామా చిత్రకారులు తమ ఇళ్లల్లో ఉండి తమ కుంచెలతో పనిచేసేవారు ఆర్డరు తీసికొని లేక అమ్ముకొనుటకు చిత్రాలను చిత్రించేవారు కాని రాజ దర్బారు నుండి పిలుపు రాగానే వారు అక్కడకు వెళ్లి తప్పక పని చేయవలసి వచ్చేది పని చేసినందుకు భోజనం దొరికేది లామా గనుక వీరి పనితో సంతృప్తి పడితే వీరికి బహుమానం కూడా ఇచ్చేవారు ఒక వేళ రాజదర్బారులో పని అవసరం లేకున్నట్లయితే సంవత్సరంలో ఒక నిర్ణీత సంఖ్య ప్రకారం స్వహస్తాలతో స్వంత పనిముట్లతో తయారు చేసిన వస్తువులను దర్బారులో బహుమాన రూపంగా ఇవ్వవలసి ఉండేది నిపుణులయిన చిత్రకారుల సంగతి ఇది ఇక చిన్న చిత్రకారుల చిత్రాలు దర్బారు వారికి నచ్చేవి కావు అందుచేత వారు చిత్రాలు గీయడానికి కావలసిన రంగులు వస్త్రము ఇంకా ఇతర సామాగ్రిని

వారికి ఇవ్వవలసి ఉండేది దర్బారు వారి అనుమతి లేకుండా చిత్రకారుడు ఎక్కడికీ వెళ్లకూడదు ఇలాంటి అర్ధ బానిసత్వము బానిస యుగం యొక్క అవశేషమే బానిసలు పనిచేస్తారు కాని వారి ఉత్పత్తి శక్తి మాత్రం తక్కువగానే ఉంటుంది బానిసలు కేవలం తక్కువ ఉత్పత్తిని చేయడమే గాకుండా వారు తాము చేసే పనిలో కూడా ఎక్కువ నైపుణ్యం చూపించరు అంటే వారి ఆలోచనా సరళి కూడా చాలా పరిమితంగానే ఉంటుంది నైపుణ్యవంతుడైన ఖైదీ కూడా పనిచేయకుండా తప్పించుకొంటాడనే విషయం జైలు జీవితంలో అనుభవమున్న ఏ ఖైదీకయినా తెలుసు తిండి బట్టలు మినహా తమకింకా ఏమీ లభించవని ఖైదీలకు తెలుసు అందుచేత ఎక్కువ సమయాన్ని శ్రమను ధ్యాసను వస్తువుల ఉత్పత్తి కోసం వినియోగించడానికి ఎవరు ఇష్టపడతారు? తమ వళ్లు సరిగా వంచకుండా వాళ్లు ఏదో ఇంత పని చేస్తారు ప్రాణం పోతుందనే భయం అంటే చంపుతారనే భయం బానిసలకు ఉండదు ఎందుచేతనంటే యజమాని ఆ బానిసల కోసం తన ధనాన్ని వెచ్చించాడు కదా కోపం వచ్చి తన ఎద్దును తానే చంపుకునే రైతు చాలా తెలివి తక్కువవాడు

ఒకవేళ బానిస నుండి బాధ్యతాయుతమైన పనిని చేయించాలనుకుంటే ఆ బానిసకు కొంత స్వేచ్ఛ ఉండాలి తన శ్రమతో ప్రాప్తించిన పారితోషికాన్ని స్వేచ్ఛాయుతంగా అనుభవింపగలడు బానిసల కంటే కొంత ఉన్నత దశలోనున్న (అర్ధ బానిస వర్గం)వారు అమ్మకానికి కొనడానికి బానిసలుగా పనికి వచ్చేవారు కాదు కాని వీరిలో అధికులు వ్యవసాయదారులు సామంతుని ఇష్టం ఉన్నంత వరకే వారు భూమిని దున్నేవారు

ఇంగ్లాండులో సామంతయుగ అంతిమ దశలో వ్యాపారం అభివృద్ధి చెందినపుడు సరుకులాగా వ్యాపారుల అవసరం కూడా పెరిగిపోయింది అలాంటపుడు సామంతులు రైతుల నుండి (అంటే కమ్మీ వర్గం నుండి) భూమిని లాక్కొని గొర్రెల కొరకు పచ్చిక బీళ్లను తయారు చేయసాగారు గ్రామాలకు గ్రామాలే నిర్మానుష్యమయిపోయినవి నిరాశ్రితులయిన రైతులు పిల్లా జెల్లతో ఊరూరా తిరుగసాగారు వ్యాపారులు క్రొత్తగా తమ చేతికి వచ్చిన మార్కెట్టు కోసం వస్తువుల తయారీకి చేతితో పనిచేసే కార్ఖానాలు స్థాపించిన సమయమిది ఇలాంటపుడు నిస్సహాయులైన ఆ రైతులు ఫ్యాక్టరీలలో కూలీలుగా చేరారు ఆసియా ఖండమంతటా ఆఫ్రికా అమెరికా దేశాలలో బ్రిటన్ సామాగ్రికి గిరాకీ చాలా ఎక్కువగా ఉండేది కాని సామంతులు రైతులను తమ పొలాల నుండి వెళ్లగొట్టినంత తొందరగా అందరికీ పని దొరకటం అంతసులభం కాదు అందుచేత నాడు లక్షలాది రైతుల పరిస్థితి ఎలా ఉన్నదో మనం అంచనా కట్టవచ్చు.

18వ శతాబ్దంలో కొంతకాలం గడచిన తరువాత వ్యాపారాభివృద్ధి జరిగిన కొలది ఈ పరిస్థితి స్థిరపడుతూ వచ్చింది ఇదే సమయంలో మళ్లీ ఆవిరి యంత్రాలు వాడుకలోకి వచ్చిన కారణంగా శ్రామికులు నెత్తిమీద మళ్లీ పిడుగుపడినట్లు అయ్యింది ఆవిరి యంత్రాలను ఉపయోగించడం తేలిక మళ్లీ అవి ఎక్కువ పని చేయగలవు అంతకు ముందు వంద గజాల బట్టను నేయటానికి 15 మంది నేత పనివారు అవసరమయితే ఇపుడు అయిదుగురు నేత పనివాళ్లు చాలు క్రొత్త మగ్గాలను ఉపయోగించి మిల్లుల్లో కార్మికులు పని చేయసాగారు ఎంత మందో కుటుంబీకులు ఆకలితో మలమలమాడిపోయారు ఈ విపత్తు కేవలం యంత్రాల కారణంగానే వచ్చిందని తెలుసుకున్నారు అందుచేత వారు అనేక చోట్ల మిల్లుల మీద దాడి చేసి యంత్రాలను విరగ్గొట్టారు

యంత్రాల ఉపయోగం వలన వస్తువుల ధర తగ్గసాగింది చేతితో చేసిన వస్తువులు యంత్రాల్లో తయారైన వస్తువుల కంటే ప్రియంగా ఉంటాయి చేతితో తయారైన ప్రతి వస్తువు యంత్రాలతో తయారైన వస్తువుల కంటే బాగుంటవని కూడా చెప్పలేము వస్తువును తయారు చేయటానికి ఉపయోగపడిన మానవ శ్రమ మీద దాని ధర ఆధారపడి ఉంటుంది మట్టి అంటే ఊరికే దొరికే వస్తువే కాని మట్టి పాత్రను తయారు చేయటానికి కుమ్మరి పడిన శ్రమ మీద ఆ వస్తువు ధర ఆధారపడి ఉంటుంది ఒక వస్తువు దొరకడం దుర్లభం అయినపుడు కూడా వస్తువు ధర పెరుగుతుంది కాని వస్తువు దొరక్కపోవటమనే విషయాన్ని ఆసరాగా తీసికొని పెట్టుబడిదారు తన పనిని కొనసాగించాడు పెట్టుబడిదారుని పని పెద్ద మొత్తంలో వస్తువులను తయారు చేసి సులభంగా అవి అందరికీ అందుబాటులో ఉండేటట్లు చేయటం వస్తువుల తయారీలో చాలా శ్రమ వృధా అవుతుంది ఈ వృధా శ్రమను కూడా కలిపి లెక్కకట్టి పెట్టుబడిదారుడు వస్తువుల ధరను పెంచుతాడు ఒకవేళ ఒకే ఒక్క పొలుగు దెబ్బతో వజ్రాన్ని గని నుండి వెలుపలకు తీసుకురాగలిగితే ఆ వజ్రానికి ఇంత ధర ఉండేది కాదు దానిని వెలుపలికి తీయటం చాలా తేలిక పని అయినట్లయితే దాని ధర కంచు కన్నా చాలా తక్కువగా ఉండి ఉండేది

## "లాభము- శుభదాయకము" పెట్టుబడిదారుడు

సరుకుల ఉత్పత్తి సమాజ హితవును దృష్టిలో పెట్టుకుని చేస్తున్నట్లయితే యంత్రాల ఉపయోగం వలన మనుష్యుని శ్రమ శక్తి పెరుగుతుందని చెప్పగలం కాని ఇక్కడ

అంటే పెట్టుబడిదారీ విధానంలో అధిక లాభాలు పొందడం కోసం అధిక పెట్టుబడి పెట్టడమే వారి లక్ష్యం పెట్టుబడిదారీ విధానంలో ఒక వస్తువు మీద అధిక లాభం పొందడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తారు లాభం అంటే అర్థం ఒక వస్తువును వాస్తవిక ధర కంటే చాలా చౌకగా కొనటం వాస్తవిక ధరకంటే చాలా ఎక్కువ ధరకు అమ్మటం అతి తక్కువ వేతనమిచ్చి కార్మికులతో ఎక్కువ పని చేయించుకోవటమే శ్రామికులను తమ మిల్లుల్లో పనికి వినియోగించేటపుడు పెట్టుబడిదారుని ఉద్దేశ్యం అదే పెట్టుబడిదారుడు కార్మికునికి చెల్లించిన వేతనం తిరిగి అతని వద్దకే చేరుకుంటుంది కార్మికుడు తనకు వేతనం చెల్లించిన పెట్టుబడిదారు నుండి తనకు కావలసిన వస్తువులను కొనుక్కుంటాడు కార్మికుడు తన వేతనాన్ని వస్తువులతో మార్పిడి చేస్తాడు పెట్టుబడిదారుడు తను చేసే ప్రతి విక్రయాన్నుండి లాభాన్ని ఆశిస్తాడు అందుచేత కార్మికుడు తన శ్రమకు తగ్గ వేతనం పొందరు ఇంతేకాదు ప్రతి క్రొత్త వస్తువును కొనేటప్పుడు పెట్టుబడిదారుకు కొంత లాభం చేకూర్చుతాడు ఈ విధంగా వేతన రూపంగా మారిన కొంత శ్రమను ఊరికే సమర్పించవలసి ఉంటుంది మానవ శ్రమకు అనుగుణంగానే ప్రతి వస్తువు ధర ఉంటుందని ఇంతకు ముందే మేము చెప్పాము గాలి నీరుకు మూల్యం లేదు ఎందుచేతనంటే వాటి కోసం మానవ శ్రమ ఖర్చు కాదు గనుక పట్టణాల్లో ఎడారి ప్రదేశాల్లో బిందె నీటికి ఎంతో కొంత ధర నిర్ణయింపబడుతుంది ఎందుకనంటే ఆ నీటికోసం అక్కడ మానవ శ్రమ వినియోగించబడింది కష్టపడకుండా లభించిన వస్తువులకు మూల్యం ఉండదు కాని ఒక వస్తువు మూల్యం మాత్రం దాని తయారీకి ఉపయోగింపబడిన శ్రమ మొత్తం మీద ఆధారపడి ఉంటుంది ఈ విధంగా వస్తువును తయారు చేసేటపుడు మూల్యము శ్రమ ఈ రెండింటిని తరాజు రెండు సిబ్బెలలో పెడతారు శ్రమకు యజమాని కార్మికుడు అంటే శ్రమ అతని స్వంతం ఒక వస్తువును తయారు చేయటానికి కార్మికుడు ఉపయోగించిన శ్రమను బట్టి ఆ వస్తువు ధరకు సరిపడ్డ ధనాన్ని అతనికివ్వడం సబబు కాని అలాచేస్తే పెట్టుబడిదారుకు లాభాలు ఎక్కడనుండి వస్తవి? పెట్టుబడిదారుడు దానధర్మాలకు తన పరిశ్రమను తెరవలేదు కారు పెద్దమేడ భార్యాపిల్లలకు మంచి నగలు అధికారులకు విందులు ఇవ్వడం వీటన్నిటికీ డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? పెట్టుబడిదారుడు చిన్న మిల్లులకు బదులుగా పెద్ద మిల్లులకు పది లక్షల నుండి పది కోట్ల రూపాయలకు యజమాని అవుతాడు? పెట్టుబడిదారుడు కార్మికునితో ఎనిమిది గంటల పని చేయిస్తాడు ఈ సమయంలో కార్మికుడు ఒక రూపాయి విలువగల

ప్రత్తిని నాల్గు రూపాయల విలువగల వస్త్రంగా మారుస్తాడు యంత్రము ఇతర ఖర్చుల కోసం కొంత మినహాయించి కార్మికుని శ్రమకు సరిపోయిన కూలి అంటే కనీసం రెండు రూపాయలు అతనికి ఇవ్వడం సబబు కాని కార్మికునికి వేతన రూపంలో అర్ధరూపాయి ఇస్తారు దీని అర్థం ఏమిటంటే పత్తిని వస్త్రంగా మార్చటానికి ప్రతి గంటకు అతను 25 పైసలు చొప్పున తన శ్రమను వినియోగిస్తున్నాడు కాని అతనికి వచ్చే వేతనం మాత్రం రెండు గంటలపాటు చేసిన పనికి మాత్రమే మిగిలిన ఆరు గంటల శ్రమ మూల్యము ఎక్కడికి వెళ్లింది? పెట్టుబడిదారుని జేబులోకి ఆ లాభాలతో అతనికి ప్రాప్తించిన దర్జా పెరుగుతున్న కారుల గీరుల సంఖ్యను మీరు చూస్తూనే ఉన్నారు ఈ కాలంలో కుబేరులైన పెట్టుబడిదారుల భవనాలు భోగవిలాసాల ముందు చక్రవర్తుల డాబూ దర్పం దిగదుడుపే అని చెప్పవచ్చు. ఒక షావుకారు తన నలుగురి పిల్లల చదువు కోసం సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రతి యేటా తన భార్యను వెంటపెట్టుకొని యూరప్ అమెరికా జపాన్ దేశాలు టూర్ చేసి వచ్చేవాడు ఈ టూర్‌లో అతను విమానము రైలు ఓడలలో ఫస్ట్‌క్లాస్‌లోనే ప్రయాణం చేసేవాడు అదృష్టమో లేక దురదృష్టమో మన సేరుల్లో చాలామంది మాంసాహారులే అందుచేత యూరప్‌లో కూడా అతను తిండికి కూడా చాలా ఖర్చు చేస్తాడు ప్రతిసారీ టూర్ చేసేటపుడు నీళ్లలా ఖర్చుచేసే వేలకొలది రూపాయలు కార్మికుల నుండి కాజేసిన 6 గంటల శ్రమ నుండి వచ్చిన లాభాలే ఇంత ఖర్చు చేసే సేర్‌గారు కూడా కార్మికులు న్యాయసమ్మతమైన అధిక కూలీ అడిగితే పోలీసు బలాన్ని పిలిపిస్తానికి ఫైరింగ్ జరిపించడానికి లారీల క్రింద కార్మికులను త్రొక్కించటానికి సంకోచించడు సేర్‌గారి ఖర్చు ఇంతటితో ఆగిపోలేదు ప్రతి సంవత్సరము ఆయన తన మేడ అలంకరణకో లేక కట్టడంలో ఏదో ఒక మార్పుకో ఖర్చు చేస్తూ ఉండేవాడు చౌకీదారు తోటమాలి కలసి ఆ భవనాన్ని చక్కగా అలంకరించినప్పటికీ సంవత్సరంలో కేవలం కొంత భాగమే సేర్‌గారు ఆ భవనాన్ని వాడుకుంటున్నప్పటికీ సేర్‌గారు ఆ ఇంటికోసం ఖర్చు పెట్టడం మానుకోడు సిమ్లా డార్జిలింగ్ లాంటి పట్టణాల్లో సేర్‌గారికి భవంతుల్లాంటివి రాజభవనాలుండేవి వేసవి కాలంలో విదేశాలకు వెళ్లకున్నట్లయితే సేర్‌గారు ఆ భవనాల్ని వేసవి విడుదులుగా కేవలం కొంతకాలం మాత్రమే వాడేవారు ఇప్పటి వరకు చెప్పినదంతా సేర్‌గారు తన శారీరక విలాసాల కోసం ఖర్చు పెట్టే దానిని గురించి మాత్రమే కార్మికుని 6 గంటల శ్రమను దొంగిలించుట ద్వారా చేరిన లాభం ఇంతటితో అయిపోలేదు అప్పుడప్పుడు సేర్‌గారు తన ఇంటిలోగాని లేక సిమ్లా డార్జిలింగ్‌లోగాని గవర్నర్‌కు

వైస్రాయికి విందులు ఇస్తారు జిల్లా కలెక్టరు పట్టణ కమిషనర్‌తో ఆయనకు సోదర సంబంధము లాంటిది ఉండేది వాళ్లకెప్పుడు టీ పార్టీలు డిన్నర్ పార్టీలు ఇస్తూ ఉండేవాడు మోటార్లు లాంచీలు ఆయనకు ఎప్పుడు పడితే అప్పుడు ఉపయోగపడటానికి సిద్ధంగా ఉండేవి వైస్రాయిగాని గవర్నరుగాని ఎప్పుడయినా నిధులు అడిగితే సేర్‌గారు ఇవ్వటానికి ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటారు జిల్లా అధికారులు కూడా ఏదయినా ఒక ప్రణాళికను అమలు పరచటానికి డబ్బు కావలసి వస్తే సేర్‌గారిని అడిగేవారు ఉత్తచేతులతో వెళ్లేవారు కాదు ఆ ధనం అంతా ఎక్కడి నుండి వస్తుంది? ఆ ఆరు గంటల శ్రమ నుండే

సేర్‌గారి బట్టల జనపనార పంచదార మిల్లుల్లో 20 వేలకుపైగా కార్మికులు పనిచేస్తారు అంటే వారి శ్రమలో ఒక లక్ష ఇరువది వేల గంటలను దొంగిలిస్తాడు లేక రోజుకు 30 వేల రూపాయలు దొంగిలిస్తున్నాడు అదృష్టం లేక లక్ష్మీదేవి సేర్‌గారిని కరుణించటానికి వెనుకనున్న రహస్యమేమిటో ఇప్పటికైనా బోధపడి ఉంటుంది సేర్‌గారు మహాత్మాగాంధీకి పరమభక్తులు ఖాదీ ఫండు కోసం ఆయన వేల కొలది రూపాయలు విరాళం ఇస్తారు ఆయన ఖాదీ ధరిస్తాడు గాంధీగారు ఖాదీ మహత్తును వివరిస్తూ అది చిన్న పెద్దల మధ్య తారతమ్యాన్ని తగ్గిస్తుందని చెప్పారు కాని గంజి పెట్టించి ఇస్త్రీ చేయించిన కొంగ రెక్కల్లాంటి తెల్లని వస్త్రాలను సేరుగారు ధరించడం చూసిన సామాన్యుడు సైతం చిన్న పెద్దల మధ్య తేడాలను తొలగించడంలో ఖాదీ విఫలమయ్యిందని చెప్పగలడు ఆంధ్రా ఖాదీ ధరించే ఎంతో మందిలో ఆయన చాలా విశ్వాస పాత్రుడయిన ఖాదీ భక్తులలో ఒకడనిపించుకోడానికి జత 15 రూపాయల కంటే తక్కువ ఖరీదు చేసే ఖాదీ వస్త్రాలకు ఆయన ఎక్కువ ఖర్చు చేసేవాడు అదీగాకపోతే జత మూడు రూపాయలకు దొరికే ఎక్కువ కాలం మన్నికగల మిల్లు వస్త్రాలను కొని అవే ఆంధ్రా ఖాదీ వస్త్రాలని ఆయన అందరి కళ్లల్లో దుమ్ము కూడా కొట్టవచ్చు. కానీ ఆయన అలాంటి మోసం చేయడు సేర్ గారు గాంధీగారి పరమ భక్తుడు ఆయన చేసిన ప్రతి విజ్ఞప్తికి సేర్‌గారు తప్పక విరాళం ఇచ్చేవారు గాంధీగారి మిత్రుల సిఫార్సును కూడా ఆయన అంగీకరించేవాడు తన భవనము బంగ్లా సమయాన్ని ఆయన గాంధీగారి స్వాగతం కోసం వినియోగించడానికి ఆయనెపుడూ సిద్ధంగా ఉండేవాడు ఆయన ఒక్క రోజున హరిజనుల నిధి కోసం ఇరువది వేల రూపాయలు విరాళం ఇచ్చారు ఒక రోజున ఆయన సార్వజనిక పారిశుధ్యం కోసం బజార్లను కూడా ఊడ్చాడు గాంధీగారి భక్తులలో సేర్‌జీ మేరు పర్వతం లాంటివాడు కాని వీటన్నిటి వెనుకనున్నది దొంగిలించిన ఆ ఆరుగంటల శ్రమ

సేఠ్ ఆస్తికుడు పాపభీతి కలవాడు అనేక భగవద్గీత ప్రతులను ముద్రించి ప్రజలలో పంచిపెట్టాడు వారు ఒక పెద్ద మిల్లులో అందమైన దేవాలయాన్ని నిర్మించారు కార్మికుల క్షుద్బాధ వైపు వారికి ధ్యాస ఉండదు కాని తమ ఆత్మను గూర్చిన ధ్యాసే వారికి చాలా ఎక్కువ ఈ లోకాన్ని కాకుండా పరలోకాన్ని సంస్కరించుటకు వారికి సహాయం చేయవలెననుకుంటాడు ఆయన కట్టించిన దేవాలయాల్లో హరిజన ప్రవేశం నిషిద్ధం కాదు వారు అక్కడ తమ ఇష్టానుసారం భజనలు పూజలు సల్పవచ్చు. పరమ పూజ్యనీయులైన మాలవీయ గారితో ఆయన ఆ మందిరానికి ప్రారంభోత్సవం చేయించాడు మదనమోహన మాలవీయగారు సేఠ్‌గారి ధర్మ పరాయణత్వాన్ని హిందూ మతాభిమానాన్ని ఘనంగా కొనియాడారు ఈ విషయం ఇంగ్లీషు - హిందీ పత్రికలన్నింటిలో పడింది గాంధీగారు ఈ ఉత్సవానికి రాతపూర్వకంగా ఆశీస్సులు పంపారు వీడ్కోలు ఇచ్చేటపుడు సేఠ్ గారు హిందూ విశ్వవిద్యాలయములోని ఆయుర్వేద రసాయన శాలకు 25 000 రూపాయల చెక్కు ఇచ్చాడు ఇందుకుగాను ఆ సంవత్సరం జరిగిన వైద్య మహాసభలో ప్రత్యేకంగా సేఠ్‌గారిని ప్రశంసిస్తూ తీర్మానం చేశారు సేఠ్‌జీ ఇంగ్లీషు చదువులు చదివిన వ్యక్తి అందుచేత విదేశాల్లో పర్యటించేటపుడు ఆయన ఇంగ్లీషు డ్రస్ ధరించవలసి వచ్చేది (అక్కడ కూడా ఆయన సూట్‌కేస్‌లో ఒక దేశీయ ఖాదీ సూట్ తప్పకుండా ఉండేది) అందుచేత ఆయన ధర్మ పరాయణత్వం (గుడ్డిగా ఉన్నదనటానికి వీలులేదు అప్పుడప్పుడూ ఆయన అరవింద యోగి వారి దర్శనం చేసికొని వచ్చిన పిమ్మట ఈ విధంగా చెబుతుండేవాడు- "ఆ దివ్య పురుషుని ముఖం నుండి దివ్య తేజస్సు శాంతికిరణాలు నలుదిశలకు ప్రసరిస్తున్నవి ఆయన తిరుమన్నామలైలో ఋషిగారిని కూడా సందర్శించి తిరిగి వచ్చి ఇలా చెబుతుండేవాడు- "ఆయనను దర్శించక ముందు నాకు యోగ శక్తుల మీద అంతర్యామి మీద అంత నమ్మకం ఉండేది కాదు " మేలిమి ఛాయ గల వాసంతి మాత నోటి నుండి జగద్గురు గారి ఆగమన వార్త వినగానే ఆయన స్టార్ - ఆర్డరు సదస్యులయ్యారు ఆయనకు విద్యాభ్యాస దశ నుండే థియోసఫీ అంటే మక్కువ ఉండేది. జగద్గురు గారి కోర్టు వ్యవహారంలో ఆయన వాసంతి మాతకు సహాయం చేశాడు

సేఠ్‌గారి భార్య కూడా ధార్మిక విషయాల్లో తన భర్తకు ఏమీ తీసిపోదు ఈసారి ఆమె హరిద్వారం నుండి బదరీనారాయణకు విమానం మీద వెళ్లింది పూజ చేసేటపుడు ఆమె దేవునికి ఒక బహు మూల్యమైన హారాన్ని సమర్పించింది. ఇంతేకాక పూజారులకు పండాలకు దానదక్షిణలు చాలా ఎక్కువ ఇచ్చింది కాలీకమలీ క్షేత్రానికి ఆమె పదివేల

రూపాయలు దానం ఇచ్చింది తన స్వర్గీయ తల్లిపేరిట తప్తకుండములో పాలరాతిని ప్రతిష్టించాలని ఆవిడ అభిప్రాయం వ్యక్తం చేసింది కాని బదరీనారాయణలో ఉండే మంచు తప్తకుండములోని వేడిధాటిని పాలరాయి తట్టుకోలేదేమోనన్న అనుమానాన్ని పెద్దలు వెలిబుచ్చగా ఆ ప్రస్తావనను వదిలివేసింది సేర్‌గారి ఆడపిల్లలు కూడా ధారాళంగా ఇంగ్లీషు మాట్లాడగలరు వారిలో ఇద్దరు విదేశాల్లో చదువుకుంటున్నారు సేర్‌గారి భార్య మాత్రం పుట్టింట్లో వున్నపుడు కేవలం రామాయణం చదువుకోగలిగే మామూలు చదువు నేర్చుకుంది అందుచేత విదేశాలు వెళ్లినపుడు మాట్లాడటానికి మాత్రమే ఇప్పుడు ఇంగ్లీషు నేర్చుకుంది సేర్‌గారు ఒక టీచరును నియమించి ఆమెకు ఇంగ్లీషు నేర్పించటానికి ప్రయత్నము చేశారు కాని ముసలి చిలుక 'రామ రామ అని అనడం ఎట్లా నేర్చుకోగల్గుతుంది? మొదట ఆమె అస్పృశ్యతను చాలా ఎక్కువగా పాటించేది ఒకానొకప్పుడు విదేశాలు తిరిగి వచ్చిన తన భర్తను ఆమె ధర్మభ్రష్టునిగా భావించేది అందుచేత ఆమె తన వంటకు వేరు ఏర్పాట్లు చేసుకుంది ఒక రోజున ఆమె కుతూహలంతో సేర్‌గారి పేర వచ్చిన ఉత్తరం తెరిస్తే అందులో ఒక తెల్లదొరసానిగారి ఫొటో ఉంది సేర్‌గారి భార్యకు పాము కరచినంత పని అయ్యింది ఆవిడ మళ్లీ యధాప్రకారం ఉత్తరాన్ని అంటించింది కాని ఆమె అపరిమితమయిన బాధను అనుభవిస్తూనే ఉంది సేర్‌గారు ఇంగ్లీషు నేర్పిస్తానన్నపుడు నేను ఎందుకు వద్దన్నానా అని ఆమె బాధపడుతూ ఉండేది ఇంగ్లీషు నేర్చుకున్నట్లయితే ఈ నాగిన్ కుట్రను తెలుసుకునేదాని గదా " అని అనుకునేది సేర్‌గారి భార్య ఎప్పుడూ కూడా ఈ విషయాన్ని గూర్చి సేర్‌గారితో చర్చించలేదు మరుసటి సంవత్సరం సేర్‌గారు విదేశాలకు వెళ్లే ప్రసంగం ప్రారంభించగానే తాను కూడా విదేశాలకు వస్తానని ఆమె తన అభిప్రాయం వ్యక్తం చేసింది ఆమెలోని ఈ మార్పును చూసి సేర్‌గారు చాలా ఆశ్చర్యపడ్డారు కాని అసలు రహస్యం ఆయనకు బోధపడలేదు పైపెచ్చు స్త్రీకి తన భర్తను మించిన దైవం ఏమీలేదని చెప్పి ఆయనను సంతుష్టుణ్ణి చేసింది. నీ ఉంపుడుకత్తె సంగతి తెలుసుకొనుట కొరకే నేను వస్తున్నాను అని ఆమె చెప్పలేదు ఆ రోజునే ఆమెకు ఇంగ్లీషు నేర్పించటానికి నెలకు మూడు వందల వేతనమిచ్చి ఒక మేడమ్‌ను నియమించారు సేర్‌గారి భార్య విదేశీ యాత్ర కొనసాగించినంత కాలం ఆమె సేర్‌గారి భార్యతోనే ఉంది సేర్‌గారి భార్యకు దానధర్మాలమీద మంచి మోజు కల్యాణము అనే ఒక పుస్తకానికి తానే ఖర్చు భరించి వేయి ప్రతులను అందరికీ పంచి పెట్టింది

వారి తాతల కాలం నుండి సేర్‌గారి కుటుంబీకులకు వారి ఆదాయంలో కొంత భాగం ధర్మ కార్యాల కోసం వినియోగించే సంప్రదాయం ఉంది ఆ సంప్రదాయం

ఇప్పుడు కూడా అలాగే కొనసాగుతుంది ఒకసారి ఆయన గారు ఆ సంప్రదాయాన్ని తెలివి తక్కువగా పరిగణించి దానికి స్వస్తి చెప్పాలనుకున్నాడు కాని ఇంట్లో తల్లి, భార్య మరియు సమాజం నుండి రానున్న వ్యతిరేకభావానికి భయపడి సేఠ్‌గారు తన ఆలోచనకు కార్యరూపం ఇవ్వలేదు అంతేకాకుండా ఇప్పుడు ఆ ఆలోచనను పూర్వీకుల ముందు చూపు అని అనుకోవడం మొదలుపెట్టాడు చివరకు ఈ ధర్మ కార్యాల భారం కూడా కొనుగోలుదారు మీద వేయవచ్చు కదా కేటాయించిన డబ్బును తీర్థయాత్రలకు పండుగలకు బ్రాహ్మణ భోజనాలకు ధర్మశాలల నిర్మాణానికి ఖర్చు చేసేవారు ఇంకేమయినా డబ్బు మిగిలితే దానిని పెట్టుబడిగా మార్చి మళ్లీ ఆ పెట్టుబడి మీద వచ్చిన లాభాలను ఎప్పుడూ వ్రతాలకే వినియోగించేవారు ఇప్పుడు సేఠ్‌గారి వ్యాపారం లక్షలను దాటి కోటి రూపాయలకు చేరింది ఇప్పుడు ఆయన వ్యాపారస్తుడు కాక మిల్లు యజమాని అయ్యాడు ఆయన లాభం ఎన్నో రెట్లు పెరిగింది దానితోపాటు ధార్మిక విషయాల కోసం కేటాయించిన ధర్మనిధి కూడా ఆదాయంతోపాటు పెద్ద మొత్తంలో పెరుగుతూ వచ్చింది ఈ డబ్బుతోనే సేఠ్‌గారు తన మిల్లు లోపల దేవాలయాన్ని కట్టించారు మాలవీయ గార్కి 50 వేల రూపాయల చెక్కు ఇచ్చారు పై మొత్తం నుండే గాంధీగారి ఖాదీ ఫండ్ హరిజన ఫండ్ ఇంకా ఇతర విజ్ఞప్తులకు విరాళాలిచ్చేవారు వైస్రాయి గవర్నరుగారి ఫండ్సులకి కూడా ఇందులో నుండే పైకం సర్దేవారు హిందూ దేశంలోని క్రిస్టియన్ల చర్చి నిర్మాణానికి చీఫ్ జస్టిస్‌గారు ఒకసారి చందా అడగగానే సేఠ్‌గారు ఆదర్శ నిధి నుండే పదివేల రూపాయలు చెక్కు ఇచ్చారు రెడ్ క్రాస్‌కు యుద్ధనిధికి లండన్‌లోని వై యమ్ సి ఎ భవన నిర్మాణానికి చందాను ఇంకా అనేక దానాలను సేఠ్‌గారు ఈ కేటాయించిన ధనం నుండే ఇచ్చేవారు ఇంత దానధర్మం చేసినా కూడా ఇంకా డబ్బు మిగిలితే లండన్‌లో శివాలయ నిర్మాణానికిగాను 5 లక్షల రూపాయలు వ్యయం చేయుటకు సేఠ్‌గారు వెళుతున్నాడు

ఈ దానధర్మాలకు అన్నసత్రాల నిర్మాణానికి డబ్బు ఎక్కడనుండి వచ్చింది. కార్మికుని 6 గంటల శ్రమను దోచుకోవటం వల్లనే ఈ విలాసాలన్నీ సేఠ్‌గారు అనుభవిస్తున్నారు సొమ్మొకళ్లది సోకొకళ్లది

కార్మికుల ఆరుగంటల శ్రమ ఫలితాన్ని దోపిడీ చేయడం వలన సేఠ్‌గారి కుటుంబ ఖర్చు దాన పుణ్యాల కోసం చేసిన ఖర్చే కాకుండా సేఠ్‌గారు మిల్లుల సంఖ్య 6 నుండి 8కి పెరగడం పెట్టుబడి ఇరువది రెట్లు అవడం కూడా జరిగింది ఇంతేగాక సేఠ్‌గారి కార్ఖానాలో తయారైన సామాగ్రిని వినియోగదారులకు పంపిణీ చేయటానికి దళారులు

అంటే ఏజంట్లు సబ్ ఏజంట్లు మొదలైన వారికిచ్చే కమీషన్ పెద్ద పెద్ద దుకాణదారులకు వచ్చే లాభాలు కూడా ఈ ఆరుగంటల శ్రమ ఫలితాన్ని దోపిడీ చేయడం నుండి వచ్చినవే

పెట్టుబడిదారు తాను దోపిడీ చేసిన కార్మికుని కూలిని మళ్లీ పెట్టుబడిగా ఉపయోగిస్తాడని మనం నిస్సంకోచంగా చెప్పగలం వస్తువు యొక్క వాస్తవిక ధర నుండి కూలిని మినహాయించగా మిగిలిన అదనపు విలువలో పెద్ద భాగమే పెట్టుబడి ఆ అదనపు విలువను సంపాదించడమే పెట్టుబడిదారుని లక్ష్యము ఈ అదనపు విలువ నుండి వచ్చిన ధనంతో అతను యంత్రాలను కొంటాడు ఇల్లు కట్టుకుంటాడు ముడిసరుకును వినియోగయోగ్యమైన వస్తువులుగా మారుస్తాడు ఎక్కువ ధరకు అమ్ముతాడు అందులో కొంతభాగం కార్మికునికి ఇచ్చి మిగతాది తన ఖర్చుకు ఫ్యాక్టరీని పెద్దది చేయటానికి క్రొత్త యంత్రాలను కొనటం మొదలైన వాటికోసం ఖర్చు చేస్తాడు పెట్టుబడిదారీ విధాన వ్యాపారమంటే వస్తుత్పత్తి శక్తిని పెంచి సరుకు ఉత్పత్తి చేయడం వాటిని విక్రయించడం లాభం పొందటం

## మాంద్యం

చేతితో పనిచేసే యంత్రాలకు బదులుగా ఆవిరి యంత్రాలతో తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తి అవుతుంది గనుక వాటి వాడుక అధికమయ్యింది వంద సంవత్సరాల క్రితం మిల్లు యజమానులు ఉపయోగించిన మగ్గాలను ఏదయినా మ్యూజియంలో భద్రపరచిన వాటిని చూచినట్లయితే ప్రస్తుత మగ్గాలకు ఆనాటి మగ్గాలకు మధ్య భూమ్యాకాశాలకు మధ్య ఉన్న తేడా ఉంటుంది వంద సంవత్సరాలేమిటి? ఇరువది సంవత్సరాల నాటి దారం వడికే బట్టలు నేసే యంత్రాలతో నేటి యంత్రాలను పోల్చి చూచినట్లయితే నాటి యంత్రాలకన్నా నేటి యంత్రాలతో తక్కువ మానవ శ్రమతో చాలా శీఘ్రంగా ఎక్కువ మొత్తంలో సరుకు ఉత్పత్తి అవుతున్నది గత పది పన్నెండు సంవత్సరాల కాలంలో భారతదేశంలో అనేక పంచదార మిల్లులను స్థాపించారు కాని గత 5 6 సంవత్సరాల నుండి మిల్లుల యజమానులు పంచదార విక్రయానికి భారతదేశం వెలుపల కూడా మార్కెట్టు వెతకవలసి వచ్చినంతగా పంచదార ఉత్పత్తి అధికమయ్యింది గత రెండు సంవత్సరాల కాలంలో పంచదార ఉత్పత్తి చాలా ఎక్కువ అవడం వలన మిల్లు యజమానులు రైతుల నుండి లక్షల టన్నుల కొలది చెరుకును కొనుగోలు చేయడానికి తిరస్కరించారు పంట నాశనమయ్యింది అందుచేత రైతుల భారాన్ని తగ్గించటానికి ఉత్తరప్రదేశ్ బీహారు గవర్నమెంటు వారు రైతులకు లక్షల కొలది

రూపాయలను పంచిపెట్టారు యంత్రాలను కనిపెట్టడం ఆ యంత్రాలల్లో రోజు రోజుకి క్రొత్త మార్పులు తేవడం వలన మార్కెట్టు వస్తువులతో నిండిపోతుంది వస్తువులు చౌకగా లభిస్తవి కొనుగోలు దారులు కూడా తగ్గిపోతారు ఎందుచేతనంటే పంటలు తగ్గిపోవడం వలన రైతులకు ఎదురయ్యే నిరుద్యోగ సమస్య తక్కువ కూలి వలన కార్మికుని ఆదాయం తగ్గడం మొదలైన కారణాల వలన బజారులో సరుకు నిల్చి ఉంటుంది కాని ఏం చేయగలం అంగట్లో అన్నీ ఉన్నా గాని అల్లుని నోట్లో శని అన్నట్లుంటుంది ఆ పరిస్థితి అసలు పెట్టుబడిదారీ విధానపు పరిణామమే ఇంత ఫ్యాక్టరీలో వస్తువుల తయారీలో మాంద్యం ఏర్పడుట వలన రైతుల సరుకును అంటే ధాన్యాన్ని ఆహారం కోసం గాని లేక ముడి సరుకుగా గాని కొనుటకు ఇదివరకటి లాగా ఇపుడు ఎక్కువ మంది కొనుగోలుదారులుండుట లేదు అందుచేత రైతు తన ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముతాడు అతని చేతులు డబ్బు లేకుండా ఖాళీ అవుతవి మిల్లుల్లో తయారైన సరుకు గోడౌన్స్‌లోనో లేక మార్కెట్టులోనో అమ్ముడుపోక స్థంభించిపోయినపుడు చౌకగా అమ్మదలచినాగాని వస్తువులు అమ్ముడు పోనపుడు కార్మికునికి పని చూపించేటందుకు గాను ఏ మిల్లు యజమాని తన మిల్లును తెరచి పెట్టడానికి సిద్ధంగా ఉంటాడు? చిత్రమైన తికమక ఇది కార్మికుడు ఎందుకు నిరుద్యోగి అయ్యాడంటే మిల్లులో తయారైన సరుకు అమ్ముడుపోలేదు మిల్లు వస్తువులు ఎందుకు అమ్ముడుపోవు? రైతు దగ్గర కార్మికుని దగ్గర సరుకు కొనడానికి డబ్బు లేదు డబ్బెందుకు లేదు? ఎందుకంటే వారి పంటలను శ్రమను ఫ్యాక్టరీ యజమాని కొనుట లేదు కొనుగోలుదారులు కూడా లేనంత పెద్ద మొత్తంలో మిల్లుల్లో వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయా అని ప్రశ్నించుకుంటే? దానికి సమాధానం ఏమంటే – కేవలం అవసరం దృష్ట్యా ఆలోచించి చూచినట్లయితే ఇంతకంటే పది రెట్లే కాదు ఇరవై రెట్ల వస్తువులయినా సమాజానికి అవసరం ఉంది ఎందుచేతనంటే ఈ ప్రపంచంలో ఆకలిగొన్న వారు ఇంకా తదితర అవసరం ఉన్నవాళ్లకు కొదువ లేదు కాని వారు వస్తువులను ఎలా ఉపయోగించుకోగలరు? పెట్టుబడిదారుడేమో కార్మికునికి రెండు రూపాయల కూలి బదులుగా అర్థ రూపాయి ఇచ్చి తతిమ్మా రూపాయిన్నరను తను దోపిడీ చేస్తాడు ఈ రూపాయిన్నర కూడా కార్మికునకు ముట్టినట్లయితే అతను మొదటి కంటే నాల్గురెట్ల వస్తువులను కొనగలడు పాలు పెరుగు దర్జాగా త్రాగగలడు పాలవాడు ఎక్కువ డబ్బు సంపాదించగలడు ఆ పాలవాడు మన సేర్‌గారి మిల్లులలో తయారైన వస్త్రాలు పంచదార సిగరెట్టు లాంతర్లను ఎక్కువ కొనగలడు అర్ధాకలితో మాడటానికి బదులుగా

కార్మికుడు పొట్టనిండా తిండి తినగలడు ఇంట్లో వాళ్లందరికీ పొట్టనిండా తిండి దొరుకుతుంది దీనితో కూరగాయల వాని కూరగాయలు బాగా అమ్ముడుపోతవి గొల్లల దగ్గర నుండి మాంసముగా ఉపయోగపడేటందుకు ఎక్కువ గొర్రెలు మేకలను కొంటారు మత్స్యకారుడు తన చేపల పెంపకాన్ని పెంపొందించాలి పండ్ల పెంపకందారుకు జామ రేగు యాపిల్ నారింజ నాస్పాతి మున్నగు పండ్ల తోటలను అభివృద్ధి అవసరం ఉంటుంది కార్మికుని ఇంటి నిండా చెప్పులు మేజోళ్లు పరుపులు దిండ్లూ దుప్పట్లు ఒకటేమిటి? ఏ వస్తువుకు కొదువ ఉండదు వాళ్ల ఇంట్లో కోటు చొక్కా చీరెలు ధోవతులను కట్టుకుంటారు దీనితో మిల్లు వస్తువుల ఉపయోగం ఎన్నో రెట్లు పెరుగుతుంది పెట్టుబడిదారుడు కార్మికుని ఆరు గంటల శ్రమను దోపిడీ చేయటం వలననే మార్కెట్టులో వ్యాపార మాంద్యం రైతుల ఆర్తనాదాలు కార్మికుల నిరుద్యోగము పెరిగిపోవుతున్నదని ఈ ప్రకారం మనకు తెలియుచున్నది

క్రీ శకం 1929-33 సంవత్సరాల మధ్యకాలంలో యావత్తు ప్రపంచంలో వ్యాపించియున్న వ్యాపార మాంద్యాన్ని గూర్చి చదువులేని గ్రామీణుడు కూడా తెలుసుకోగలడు కాని వ్యక్తిగత దృష్టితో కాదు ఈ మాంద్యం వలననే రూపాయి విలువ పడిపోయిన సంగతి అతనికేం తెలుసు? దేశాలు తాము తీసుకున్న అప్పు మీద వడ్డీ ఇవ్వడం మానివేశాయి పెట్టుబడిదారీ దేశాల వద్ద వెనుకబడిన దేశాలలో పెట్టుబడి పెట్టడానికి పెట్టుబడి లేకపోయింది ఇంతేకాకుండా తేయాకు తోటలలో అనేక తేయాకు మొక్కల వరుసలను పెరికి వేయటం మొదలుపెట్టారు రబ్బరు పాల కోసం రబ్బరు చెట్లకు రంధ్రాలు పెట్టడం మానివేశారు ఓడల కొలది ఉన్న నారింజ పండ్లను సముద్రంలోకి విసరివేశారు 1933వ సంవత్సరంలో అమెరికా దేశంలో 50 లక్షల పందులను కొని వాటిని ఎవరూ తినటానికి వీలులేని విధంగా నాశనం చేశారు డెన్మార్కులో ప్రతి వారము 1500 అవులను చంపి ఆ మాంసాన్ని కుళ్లబెట్టి పారవేశారు అర్జెంటైనాలో లక్షల కొలది గొర్రెలను చంపి నాశనం చేశారు కసాయి దుకాణం దగ్గరకు వాటిని తీసుకుని వెళితే అయ్యే ఖర్చు కంటే మాంసము అమ్మితే తక్కువ డబ్బే వచ్చేది అందుచేత గొర్రెలను చంపే పనిని వారు పచ్చిక బయళ్లలోనే చేసేవారు గోధుమ రాశికి నిప్పంటించేవారు పెట్టల కొలది కాఫీ పొడిని నీళ్ళ పాలు చేశారు అంటే ఉత్పత్తి అయిన సామాగ్రిని నష్టపరచడం పరిశ్రమల్లో కార్యక్రమంలో వీలైనంత తక్కువ కార్మికులను ఉపయోగించడం ఆనాటి పెట్టుబడిదారుల విధానం ఆ వివాదాన్ని వారు ఎప్పుడిచ్చారు? కోట్లకొలది స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటూ ఆకలితో ఆర్తనాదాలు చేసేటపుడు

## పెట్టుబడి పెరగటం

వివిధ ప్రదేశాల్లో పడి ఉన్న వస్తువులను సమీకరించి సంఘటితము చేస్తే బలము పెరుగుతుందని ఇంతకు ముందే మేము చెప్పాము ఆదిమ సామ్యవాదం నుండి (కమ్యూనిజం) గణతంత్ర వ్యవస్థ అధిక శక్తులను సమీకరించగలిగింది అందుచేత అది పోరాటాల్లో ఆదిమ సామ్యవాదము అమలులో ఉన్న సముదాయాలను అణచి వేయగలిగింది ఇదే విధంగా అంతకంటే అధికంగా పితృస్వామికం పితృస్వామికం కంటే ఎక్కువగా సామంతవాదం ఎక్కువ శక్తులను కేంద్రీకృతం చేయగలిగింది ఇదే వాళ్ల విజయ రహస్యం రాజకీయాలు యుద్ధం వీటిని దృష్టిలో పెట్టుకుని మనం ఈ విషయాన్ని గూర్చి చెప్పాము కాని భౌతిక సాధనాలు లేక శక్తులకంటే ఆర్థిక కారణాలు అన్నిటికంటే బలమయినవని మనకు తెలుసు కేంద్రీకరణ ఉత్పత్తిని పెంచుతుందన్న విషయాన్ని ఆర్థిక రంగంలో కూడా మనం చూస్తున్నాము వ్యాపారవాద కాలములో వస్తువులను తమ గృహాలలోనే వృత్తి పనివారలు తయారు చేసేవారు కాని వ్యాపారముగ చివరలో వస్తువుల అవసరాన్ని తీర్చడం కష్టతరమవడం వలన వ్యాపారులు ఫ్యాక్టరీలను స్థాపించారు వారు కేవలం ముడిసరుకు పనిముట్లు సాధారణ మరియు నిపుణులయిన వృత్తి పనివారలను సమీకరించడమే కాకుండా తయారైన వస్తువులను అమ్మే బాధ్యతను కూడా తీసుకున్నారు పోర్చుగీసు వారిలాగా ఆంగ్లేయులు కూడా ఇండియా చైనా అమెరికా ఆఫ్రికా మున్నగు అనేక దేశాలలో తమ ఆఫీసుల్ని తెరచి ఉద్యోగస్తుల్ని నియమించి వస్తువులను అమ్మే ఏర్పాటు చేశారు ఇందువలన మొదటికంటే ఉత్పత్తి బాగా పెరిగింది వస్తువులు కూడా మొదటి కంటే మేలైనవిగా ఉండేవి చౌకగా దొరికేవి. తమ దగ్గర అవసరమయినవన్ని సాధనాలు లేనివారు దివాళా తీసి పెట్టుబడీదారుని వద్ద నౌకరుగా ఉండటం తప్ప వేరొక ఉపాయమేముంది? చెల్లాచెదురుగా అక్కడొకటి ఇక్కడొకటి ఉన్న చిన్న చిన్న పరిశ్రమలు పెద్ద కార్ఖానాగా రూపొందసాగాయి వ్యక్తిగత ఉత్పాదన- తన రాట్నము తన మగ్గము అనేవి పోయి ఉత్పత్తి సామాజిక రూపాన్ని సంతరించుకుంది పెట్టుబడిదారీ విధానముతో ఆరంభమైన ఈ కేంద్రీకరణ లేక సామాజీకరణ అలా కొనసాగవలసిందే వేరే ఉపాయం లేదు ఫ్యాక్టరీల్లో కూడా చిన్న యంత్రాలు పెద్ద యంత్రాల మధ్య పోటీ ఉండేది ఈ రెండింటిలో ఏ ఫ్యాక్టరీలో తయారైన వస్తువులు త్వరగా చౌకగా అమ్ముడవుతాయో ఆ ఫ్యాక్టరీ యజమాని మార్కెట్టుకు యజమాని అవుతాడు చిన్న వ్యాపారస్తులు దివాళాతీయటం పెద్ద పెట్టుబడిదారు వారిని కూడా జీర్ణించుకొనడం దీని పర్యవసానమని నిశ్చయంగా తెలుస్తుంది చిన్న చేపలను పెద్ద చేపలు మింగుతవి అనేది నిజం

ఆవిరి యంత్రాలు విద్యుత్ యంత్రాలు రాకతో కేంద్రీకరణ ఇంకా భారీగా మొదలైంది కారణం అయిదారు సంవత్సరాలకు యంత్రాల్లో క్రొత్త మార్పులు వస్తవి వీటితో ఎక్కువ పనిచేసే యంత్రాలను తయారు చేస్తారు ఏ వ్యాపారి అయినా క్రొత్త యంత్రాలను ఉపయోగించకపోతే ఎక్కువ మంది పనివారలను పెట్టుకోవలసి వస్తుంది వారికి ఎక్కువ జీతం ఇస్తాడు దీని వలన తప్పనిసరిగా యజమాని వస్తువులు ప్రియమవుతవి అలాంటప్పుడు అటువంటి కార్ఖానాలు మార్కెట్టు పోటీని తట్టుకుని ఎన్ని రోజులు నిలబడగలవు? అందుచేత వెనుకటి పద్ధతి ప్రకారం నడిచే ఆ మిల్లుని యజమాని అమ్మేస్తాడు పెద్ద పెట్టుబడీ దారుడు దానిని చౌకగా కొంటాడు వీలుంటే సన్నకారు పెట్టుబడి దారునికి ఏదయినా ఉద్యోగం దొరుకుతుంది పెద్ద పెట్టుబడిదారు పాత యంత్రాల స్థానంలో క్రొత్త యంత్రాలను అమర్చి ఆ మిల్లును సరిక్రొత్తదిగా మారుస్తాడు దానితో ఉత్పత్తి పెరుగుతుంది మళ్లీ కాళ్లు భూమిమీద నిలవడం మొదలవుతుంది

యంత్రాల్లో వచ్చే క్రొత్త మార్పులే కాకుండా సన్నకారు పెట్టుబడిదారులకు వేరొక ప్రమాదం కూడా సంభవించవచ్చు మార్కెట్టులో వస్తువుల కొనుగోలుకు సంబంధించిన మాంద్యాన్ని గూర్చి ఇంతకుముందే వర్ణించాం మార్కెట్టులో సరుకు అమ్ముడుకాకపోవడం కార్మికులు నిరుద్యోగులవడం ఈ రెండింటి వలన ఆదాయమూ వస్తువుల కొనుగోలు ఈ రెండూ తగ్గిపోతవి వస్తువుల కొనుగోలు మందగించిన సమయంలో సన్నకారు పెట్టుబడిదారుకు ఒకవైపు ఆదాయం తగ్గిపోతుంది రెండవవైపు ఇంటి అద్దె యంత్ర మరమ్మత్తు నడిపే ఖర్చులు నెల అద్దె తన కుటుంబ ఖర్చు తన ఖర్చు బ్యాంకు నుండి తీసికొన్న రుణం మీద వడ్డీ తదితర ఖర్చులు పెరుగుతూ ఉంటవి అలాంటప్పుడు సన్నకారు పెట్టుబడిదారు అన్నీ పోగొట్టుకుని దివాలా అయినా తియ్యాలి లేక ఏదో కొంచెం ఆర్థిక వెసులుబాటును చూచుకుని తన మిల్లును పెద్దమిల్లు యజమానికి అమ్మనన్నా అమ్మాలి ప్రతి ఎనిమిది పది సంవత్సరాలకొక్కసారి వచ్చే వస్తువుల కొనుగోలుకు సంబంధించిన మాంద్యంతో లేక అర్థాకలితో వున్న వేలకొలది చేపలను పెద్ద చేపలు మింగేస్తాయి ఎక్కువ మంది వ్యక్తుల దగ్గర ఉన్న పెట్టుబడి కేవలం కొంతమంది వ్యక్తుల వద్దనే పోగవుతుంది

పెట్టుబడి పెరిగి పెద్దవ్యాపారులైన ఇద్దరు సోదరుల ఉదాహరణ మేము ఇంతకు ముందే ఇచ్చాము ఆ ఉదాహరణ ద్వారా మితవ్యయము వ్యాపార చాతుర్యాన్ని బట్టి పెట్టుబడి పెరుగుతుంది అనే అభిప్రాయము మనకు కలుగుతుంది కాని యూరప్‌లో

పెట్టుబడిదారీ దేశాలు ముఖ్యంగా ఇంగ్లండులో పెట్టుబడి పెరిగిన ప్రారంభదశను చూచినట్లయితే పెట్టుబడిని పెంచటానికి అక్కడ వేరే పద్ధతులు ఉపయోగించారని తెలుస్తుంది 18వ శతాబ్దపు ఈస్టిండియా కంపెనీ కాల పరిస్థితిని పరిశీలించండి కంపెనీ తన సైనికులను పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుని ఇతరులకు కిరాయికిచ్చేది తన బలాన్ని గురించి అంచనా వేసుకొని తన స్వార్థం కోసం ఆ కంపెనీ యుద్ధాలు చేసేది 18వ శతాబ్ది చివర భాగంలో క్లైవు వారన్ హేస్టింగ్సు కార్నవాలిస్‌ల పరిపాలనా కాలాన్ని పరిశీలించినట్లయితే కేవలం భూమిశిస్తు పన్నులు వ్యాపారం కార్ఖానాలే వారి ఆదాయపు మార్గం కాదు వ్యాపారం ద్వారా ప్రజలను దోపిడీ చేయటం అయోధ్యబేగమ్‌ల ఖజానాను ఖాళీ చేయడం వేరొకచోట చేత్ సింహారాణుల సర్వస్వాన్ని హరించడం మున్నగు అనేక మార్గాల ద్వారా వారి ఆదాయం విపరీతంగా పెరిగింది పెద్ద పెద్ద రాజులు నవాబుల నుండి వసూలు చేసిన పెద్ద మొత్తాల డబ్బుకు లెక్కలేదు ఏదో వంకతో అనేక మార్గాల ద్వారా కంపెనీ అయినప్పటికీ ఇలా ధనాన్ని దోచుకుని ఉండవచ్చు. లేక చిన్నా పెద్దా ఉద్యోగస్తులు ఆ ధనాన్ని కాజేసి తమ జేబునయినా పెట్టుకుని ఉండవచ్చు. కాని ఇలా లభించిన పెట్టుబడి ద్వారా ఇంగ్లాండు పెట్టుబడి మాత్రం విపరీతంగా పెరిగిందని నిస్సందేహంగా చెప్పగలము

19వ శతాబ్దపు మొదటి భాగంలో కూడా ధన దోపిడీ పద్ధతి భారతదేశంలో ఇంచుమించు అలాగే ఉంది ఇంగ్లాండు దేశ పెట్టుబడిదారీ వర్గము భారతదేశాన్ని పరిపాలిస్తుంది గనుక ప్రత్యక్షంగా దోచుకోవటానికి బదులు ఇతర వేలకొలది మార్గాల ద్వారా ధన దోపిడీ చేయసాగారు ఈ క్రింద వ్రాసిన విధంగా బ్రిటను సంపత్తి పెరిగింది.

క్రీ శకం 1814-230 కోట్ల పౌండ్లు

క్రీ శకం 1865-6100 కోట్ల పౌండ్లు

క్రీ శకం 1875-8500 కోట్ల పౌండ్లు

ఉత్పత్తి సాధనాలను పెద్దమొత్తంలో సమాయత్తం చేయటంతోనే పెట్టుబడిదారీ విధానం విజయవంతమవుతుంది. మొదట సన్నకారు వృత్తిపనివారు వర్తకులుండేవారు. పెద్ద సంఖ్యలో వ్యాపారులు సంఘటితమవడం వలన ప్రపంచ వ్యాపారవేత్తలు పైకి వచ్చారు వారు ప్రతి దేశంలోను తమ వ్యాపార రంగాన్ని తెరచారు తమ ఓడలలో సరుకును చేరవేశారు తరువాత వారు ఆయా దేశాల్లో స్వంత మిల్లులను యంత్రాలను కూడా తెరచారు క్రొత్త యంత్రాలను కనుగొనడం వలన చిన్న మిల్లులు పెద్ద మిల్లులుగా

మారిపోయినవి మిల్లులన్నింటినీ ఇంచు మించు ఒకేచోట ఉండేటట్లు ఏర్పాటు చేశారు మళ్లీ యంత్రాలల్లో క్రొత్త మార్పు వచ్చినవి అందుచేత కార్మికులను తగ్గించసాగారు వ్యాపార వ్యవహారాలన్ని చూసే కార్యాలయాలను కూడా తెరచారు వాటిని తక్కువ ఖర్చుతో ఎక్కువ పని చేయగలిగేవిగా కూడా మార్పులు తీసుకువచ్చారు విక్రయ విభాగంలోని చిన్న దుకాణాలకు బదులుగా టోకు చిల్లర దుకాణాలు తెరిచారు ప్రతిచోట ఈ దుకాణాలనే వలలను పన్నినట్లు పన్ని వాటిని విస్తరింపజేసి ఇప్పుడు కూడా వాళ్ళు తమ విజయ పరంపరను కొనసాగిం పవచ్చు. ఈ కంపెనీలను తెరచి వృద్ధి చేసి అపార సంపదను పోగుచేసి ట్రస్టులను ఏర్పరచారు ఉత్పత్తి విక్రయము కార్యక్షమత పోటీలో దృఢంగా నిలబడగల టోకు రిటైలు దుకాణాలు క్రొత్తగా ఏర్పాటు చేసి ఫ్యాక్టరీలను బ్యాంకులను యజమానుల అండదండలతో సమాయత్తం చేశారు ఈ విధంగా

| వృత్తిపనివారు | | చిన్న దుకాణదారులు |
|---|---|---|
| చిన్న మిల్లులు | | చిన్న దుకాణాలు |
| పరస్పర సంబంధ మున్న ఫ్యాక్టరీలు | | దుకాణాల వల |
| క్రొత్తగా సమాయత్తం చేసిన ఫ్యాక్టరీలు | | ట్రస్టులు |
| కార్మికుల సంఖ్య పంచంధకుల సంఖ్య | | |
| తక్కువ ఎక్కువ చురుకుగా పనిచేయువారు | | |
| టోకు ఉత్పత్తి | టోకు | చిల్లర విక్రయం |

(బ్యాంకువారి ఆధిపత్యంలో)

## ఉత్పత్తి సాధనాలు

### యంత్రాల అభివృద్ధి

ఉత్పత్తి సాధనాలు వస్తువులు తయారుచేయు పనిముట్లలో గత 2500 సంవత్సరాల కాలంలో ఎంత మార్పు జరిగిందో ఎంత అభివృద్ధి జరిగిందో దానిని దేనితోను పోల్చి చెప్పలేము మనిషి పరికరాలను ఉపయోగించి పనిచేసే జీవి నేటికి

2500 సంవత్సరాల కాలం నాడు మనిషి రాతి కర్ర పనిముట్లతో పనిచేయసాగాడు. ఆ తరువాత లోహపు పనిముట్లను వాడటం మొదలుపెట్టాడు అవి మొదటి రాతి పనిముట్ల కంటే చాలా శక్తి కలవి వీటి సంఖ్య కూడా ఎక్కువే కాని నేటి పరికరాల ముందు అవి కూడా పనికిరావు బుద్ధుని కాలం నాటి భారతదేశంలోను అరిస్టోటిల్ కాలం నాటి గ్రీకు దేశంలోను ఎటువంటి పనిముట్లు ఉండేవో చూడండి

| | | |
|---|---|---|
| నీరును తోడే బొక్కెన | ఉలిలాంటి సాధనం | బాణము |
| రెండు సిబ్బెల తక్కెడ | బాడిత | ధనస్సు |
| ఒక సిబ్బె ఉన్న తక్కెడ | గొడ్డలి | ఉట్టి |
| సడాంసి | రంపము | కావిడి |
| పట్టకారు | అప్పడాలపీట | చుక్కాని |
| సుత్తి | బండి | కుమ్మరిసారె |
| రంపము | కొనదేలిన కర్ర | రాగి-ఇనుప చక్రాలు |
| కమ్మరులు వాడే కొలిమితిత్తి | చక్రము | పార |
| మేకు | నాగలికర్ర | పలుగు |

ఈ పాతకాలపు పనిముట్ల పట్టిక నుండి నేటి క్రొత్త పనిముట్ల పట్టికను తయారుచేయగలమా? ఈనాటి యుద్ధంలో నలుబది వేలకంటే ఎక్కువ రకాల చీలలు నట్టులు ఇతర పనిముట్లు అవసరము ఉంటుంది వాటి వలన యుద్ధానికి అవసరమైన వేలకొలది పరికరాలు తయారు అవుతాయి ఈ పనిముట్లను లెక్కపెట్టటం కష్టం ఇక్కడ మేము సాధారణ యంత్రము విద్యుత్‌శక్తితో నడిచే యంత్రాల భాగాల గురించి కొంచెము వివరిస్తాము -

**యంత్రాలు- భాగాలు పరికరాల నిర్మాణము**

క ఆవిరి లేక ఆయిల్ యంత్రాలు

(1) నడిచేవి - ఇంజన్లు (రైలు-మోటరు)

(2) నడవనివి - ఇంజన్లు (ఫ్యాక్టరీలవి)

(3) ఇతర శక్తులతో నడిచే యంత్రాలు

ఖ  సాధారణ ఉపయోగానికి ఎంతో శక్తి గల యంత్రాలు

(1) లోహాలు  కఱ్ఱ  రాయి  ఇతరములతో పనిచేసే యంత్రాలు

(2) పంపులు

(3) క్రేనులు- ఒక చోట నుండి వేరొక చోటకు చేరవేసే యంత్రాలు

(4) ఇతర యంత్రములు

గ. ప్రత్యేక విభాగాలకు చెందిన శక్తివంతమైన యంత్రాలు

(1) నూలు వడికే యంత్రాలు

(2) వ్యవసాయ యంత్రాలు

(3) కొత్త సామాను తయారు చేసే యంత్రాలు

(4) అతి చిన్న వస్తువులను తయారు చేసే ప్రత్యేక యంత్రాలు

(5) యుద్ధ సామాగ్రిని తయారు చేసే యంత్రాలు

(6) రకరకాల యంత్రాలను తయారు చేసే యంత్రాలు

ఘ  మరమ్మతులు చేసే ఫ్యాక్టరీ యంత్రాలు

ఙ  బాయిలర్  ఇతర యంత్రాలు

(1) ఆవిరి బాయిలర్

(2) ప్రత్యేక బాయిలర్  ఇతర యంత్రాలు

చ యంత్రాల పరికరాలు- భాగాలు

(1) యంత్రాలు- పరికరాలు

(2) యంత్రాలు- భాగాలు

ఛ  మిల్లును నెలకొల్పటానికి పనికివచ్చేవి

జ  ఓడల నిర్మాణము  యంత్రాలను తయారు చేసే యంత్రాలు

ఝ విమానము దాని భాగాలను తయారు చేయు యంత్రాలు

ఞ గ్యాస్ టాంకర్లు

ట వాహన నిర్మాణము

(1) సైకిలు

(2) మోటరు బస్సు

(3) రైలు

(4) ఇతర ప్రయాణ సౌకర్య సాధన నిర్మాణము

ర గోడ గడియారము టేబిల్ గడియారము చేతి గడియారము వాటి భాగాల నిర్మాణము

డ పియానో హార్మోనియం గ్రామఫోను మున్నగు వాయిద్యాల నిర్మాణము

ఢ కళ్లకు సంబంధమున్న యంత్రాలు ఇతర సూక్ష్మ యంత్రాలు టెలిఫోను టి వి లు సూక్ష్మదర్శినులు

1 ఫొటోగ్రఫీ కెమేరా రేడియో సినిమా యంత్రము ఇతర పరికరాలు

2. డాక్టర్ల ఆపరేషన్ పరికరాలు యంత్రాలు

3 సూక్ష్మ జీవుల పరిశోధనకు సంబంధించిన యంత్రాలు

4 లాంతరు చిమ్నీ

2 విద్యుత్ శక్తితో సంబంధమున్న పరిశ్రమలు

క డైనమో మోటరు

ఖ డ్రైబ్యాటరీ సెల్స్ నిర్మాణము

గ. కేబుల్స్ తీగల తయారు

ఘ విద్యుత్ శక్తిని కొలిచే యంత్రాల నిర్మాణము గడియారాలు లెక్కల యంత్రాలు

ఙ బల్బులు టార్చిలైట్ల నిర్మాణము

చ చికిత్స కొరకు విద్యుత్‌శక్తితో పనిచేసే యంత్రాలు

ఛ కిరణాలను శరీరములోకి ప్రసరించే యంత్రాలు

జ విద్యుత్ శక్తిని స్పర్శిస్తే జరిగే అనర్థాల నుండి కాపాడుట కొరకు చేసే యంత్రాల నిర్మాణము

ఝ భారీ కర్మాగారాల్లో అవసరమైన విద్యుత్ శక్తితో నడిచే వస్తువుల నిర్మాణము

ఞ విద్యుచ్ఛక్తి యంత్రాలు సామానుల మరమ్మతు చేసే కార్ఖానాలు

ప్రాచీన సమాజంలో కేవలం కమ్మరి కంసాలి వడ్రంగి లాంటి మూడు నాలుగు రకాల చేతి వృత్తులవారే ఉండేవారు కాని ప్రస్తుత పనివాళ్ల పట్టికను చెప్పలేము ఈ అసంపూర్ణ పట్టికను చూడండి

విద్యుచ్ఛక్తి మెకానిక్కు - యంత్ర నిర్మాత - ఇంజను నిర్మాత

సాంకేతిక నిపుణుడు- బాయిలర్ నిర్మాత - ఇంజను కొలిమిలో పెట్టి

సున్నితముగా చేసే నిపుణుడు

ప్రెజర్ - ఆవిరి- సుత్తితో పనిచేసేవాడు- ఆవిరి బాయిలర్ విశేషజ్ఞులు

కళ్ల సంబంధ యంత్రాల నిర్మాత- భూమిని దున్నే యంత్రాలతో పనిచేసే

కంకర జాతివాళ్లు కంపోజిటర్ టైపిస్టు

లిథోగ్రాఫర్- గడ్డిని తృణాన్ని బంధించే యంత్రంతో పనిచేసే

కంకర జాతివాళ్లు కాంపౌండర్

కంపోజిటర్- విమానపు యంత్రాల్లో పనిచేసే కార్మికులు

ఫోటోగ్రాఫర్ మెకానిక్కు రేడియో

రైలు ఇంజను డ్రైవర్ - విద్యుచ్ఛక్తి ఇంజనీరు- లైను మెకానిక్కు

ఫైర్‌మన్ యాంత్రిక సాధనాలు మున్నగునవి

పెట్టుబడిదారీ యుగంలో ఉత్పత్తి సాధనాలు ఎంత పెద్దవో పై వివరణ ద్వారా తెలుస్తుంది మనం మానవ శ్రమ నుండి అధికోత్పత్తి ఎంతగా పొందాలనుకుంటామో-అంత ఎక్కువగా యంత్రాలను ఉపయోగించవలసి ఉంటుంది యంత్రాల ఉత్పత్తి శక్తిని ఎంత పెంచాలో ఆ మేరకు పని విభజన చేయవలసి ఉంటుంది ఒక చిన్న సూదిని ఒకే పరికరంతో ఒక కమ్మరి చేయాలి అనుకుంటే దానికి ఎన్నో రెట్లు మానవ శ్రమ అవసరం ఏర్పడుతుంది కాని ఈనాడు సూదులు గుండుసూదులు ఇంత చౌకగా ఎందుకు లభిస్తున్నవి అంటే ఇనుమును లేక ఇత్తడిని విడదీసిన తర్వాత దాని తయారు ప్యాకింగు అయ్యేందుకు అనేక వందల మిషన్లలో అది శీఘ్రంగా తిరిగి వస్తుంది ప్రతి క్రొత్త అన్వేషణ మిషన్లు పరికరాల సంఖ్యను పెంచుతుంది విమానాన్ని కనిపెట్టటంతో పాటు దాని తయారీకి వెయ్యికిపై చిలుకు పరికరాలను తయారు చేయవలసి వచ్చింది. రేడియో ఉపయోగంతోపాటు వందల కొలది పార్ట్సును తయారు చేయటం పరికరాలు మిషన్ల వృద్ధి అయింది ఈ అభివృద్ధితో ఉత్పత్తి పెరిగింది ఒకే వ్యక్తి చేతిలో అన్ని దశలను దాటుకొని ఒక సూది తయారైతే ఆ మెకానిక్కు చేతులు ఎంత నైపుణ్యవంతంగా ఉంటాయో ఆ విధంగా ప్రస్తుతం సూదిని తయారు చేసే కార్మికులు నిపుణులవ్వలేరు ఏ సమయంలో సూదికి కావలసిన ముడిసరుకు మిషన్లో పడింది మరి అది ఎపుడు సూదిలాగ తయారయింది అన్న విషయాన్ని కూడా కార్మికుడు సరిగా చూడలేదు తన పనిలో తన మేధస్సును ఉపయోగించనవసరం లేకుండా పెట్టుబడిదారుడు కార్మికుణ్ణి ఒక కదలిక ఉన్న మిషను ఫ్యాక్టరీలాగ చేశాడనిపిస్తుంది

# 7వ అధ్యాయము

# నాగరిక మానవ సమాజము - IV

## పెట్టుబడిదారీ యుగము - (2)

## సామ్రాజ్యవాదము - ఏకాధిపత్యము

పెట్టుబడిదారుల్లో మత్స్యన్యాయము ఎలా అమలు జరుగుతుందో పైన చెప్పాము పోటీలో నిలబడలేడు గనుక సన్నకారు పెట్టుబడిదారుణ్ణి పెద్ద పెట్టుబడిదారుడు మింగేస్తాడు ముఖ్యంగా వస్తువుల కొనుగోలుకు సంబంధించిన మాంద్యం వచ్చినపుడు చాలా మంది సన్నకారు పెట్టుబడిదారులు దివాళా తీస్తారు పెద్ద పెట్టుబడిదారునికి రొట్టె విరిగి నేతిలో పడినట్లు అవుతుంది ఈ విధంగా సన్నకారు పెట్టుబడిదారులను కబళించుతూ కేవలం కొంతమంది పెద్ద పెట్టుబడిదారులు ప్రపంచంలోని ముడిసరుకు మార్కెట్టుపై ఇష్టమొచ్చినట్లు పెత్తనం చెలాయించగలరు దీనినే ఏకాధిపత్యం లేక సామ్రాజ్యవాదం అంటారు

కొద్ది మాటల్లో సామ్రాజ్యవాద లక్షణాన్ని చెప్పబోయే ముందు దాని పుట్టుక అభివృద్ధిని పరిశీలించుట మంచిది పెట్టుబడిదారీ విధానం వచ్చిన తర్వాత మార్కెట్టు ముడి సరుకుకు మధ్యనున్న పోటీ పెట్టుబడిదారుల చేతుల్లోకి వచ్చింది కావలసినంత ముడి సరుకును కొనటానికి తమ వస్తువులను అమ్మటానికి ఏ ఇబ్బంది లేకుండా మార్కెట్టు అందరికీ అందుబాటులో ఉండే వ్యాపార విధానాన్ని స్వేచ్ఛా వ్యాపార విధానం అంటారు అటువంటి స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని శక్తివంతమైన ప్రాచీన పెట్టుబడిదారీ దేశం అంగీకరిస్తుంది కాని ఇంగ్లాండు తన ఆధీనంలో ఉన్న దేశాల నుండి లాభాల నాశింపదని దీని అర్థం కాదు అయినప్పటికీ క్రీ శ 1860-70వ సంవత్సరాల మధ్యకాలం పెట్టుబడిదారీ విధాన బాహాటపు పోటీకి చివరి దశ ఇంతేకాక పోటీ తీవ్రంగా ఉన్న సమయంలోనే ఈ ఏకాధిపత్యం ప్రారంభమయ్యింది క్రీ శ 1873లో

పెద్ద మాంద్యం ఏర్పడింది మిల్లులు ఎక్కువ కావటం అధికోత్పత్తి క్రొత్త మార్కెట్ల కొరత మున్నగునవి దానికి కారణాలని మనం చెప్పవచ్చు. ఈ మాంద్యం వలన సన్నకారు పెట్టుబడిదారులు దివాళా తీయటం మొదలైంది చాలా మంది మధ్యకారు సన్నకారు పెట్టుబడిదారులు దివాళా తీశారు మరి వారి వ్యాపారం పెద్ద పెట్టుబడిదారుల హస్తగతం అయ్యింది కేవలం కొంతమంది పెద్ద పెట్టుబడిదారుల చేతుల్లో అపార ధనము ప్రపంచ మార్కెట్టు వచ్చేసింది స్వేచ్ఛాయుత పోటీ తగ్గిపోయింది దానికి బదులుగా ఏకాధిపత్యం ఎక్కువ అయింది పెట్టుబడిదారీ విధానం బాగా అభివృద్ధి చెంది సామ్రాజ్యవాదంగా మారింది

## స్వేచ్ఛాయుత పోటీ నుండి ఏకాధిపత్యము

ఏకాధిపత్యం అంటే ఒకే ప్రాంతపు ముడిసరుకు తయారైన సరుకుల క్రయ విక్రయ పూర్తి అధికారాలను తన చేతుల్లో ఉంచుకోవటమే సామ్రాజ్యవాదమంటేనే ఏకాధిపత్యంతో కూడుకొన్న పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారులు కోరుండి కావాలని ఏకాధిపత్యాన్ని పైకి తీసుకువచ్చారు అనటానికి వీలు లేదు పెట్టుబడిదారీ విధానం ఏర్పడిన తర్వాత ఏకాధిపత్యం పరిస్థితుల ప్రభావం వలన పుట్టింది పెట్టుబడి కేవలం కొందరి వ్యక్తుల చేతుల్లోనే కేంద్రీకృతమైంది మార్కెట్టు కూడా కేవలం కొందరి వ్యక్తుల చేతుల్లోకి వచ్చేసింది ఈ విధంగా ఏకాధిపత్యం కార్యరంగంలోకి ప్రవేశించినది. పెద్ద పెట్టుబడిదారులు ఏ విధంగా పెద్దవాళ్ళు అయ్యారో క్రింద లెక్కలు చూడండి. క్రీ శ 1882లో జర్మనీలో ప్రతి వెయ్యికి మూడు పెద్ద కంపెనీలు ఉండేవి క్రీ శ. 1895లో అవి ఆరు అయ్యాయి 1907లో తొమ్మిది 1925లో పదునెనిమిది ఆ కార్ఖానాల్లో పనిచేసే కార్మికుల సంఖ్య ఈ విధంగా ఉండేది

**ప్రతి వేయికి పెద్ద కంపెనీలు - ప్రతి వందకు కార్మికులు**

| | | | | |
|---|---|---|---|---|
| క్రీ శకం | 1883లో | 3 | - | 22 |
| క్రీ శకం | 1895లో | 6 | - | 34 |
| క్రీ శకం | 1907లో | 9 | - | 48 |
| క్రీ శకం | 1925లో | 18 | - | 55 |

క్రీ శ 1925లో జర్మనీ దేశంలోని కార్మికులలో సగానికిపైగా పెద్ద కంపెనీల కార్ఖానాల్లో పనిచేస్తుండేవారు క్రీ శ 1925లో లెక్కల ప్రకారం జర్మనీ దేశంలో అనేక శక్తులతో నడిచే మిల్లులో (ఆవిరి విద్యుచ్ఛక్తి లేక ఆయిల్) నూటికి 80వ వంతు మిల్లులు 2/100 మిల్లుల యజమానుల చేతులలో ఉండేవి మిగిలిన 20 శాతము కార్ఖానాలు 98% యజమానుల చేతుల్లో ఉండేవి 80% కార్ఖానాలు చాలా శక్తివంతమైనవి

ఇంగ్లాండులో కూడా క్రీ శ 1884-1922వ సంవత్సరాల మధ్య కాలంలో సాధారణ బట్టల మిల్లులలో రెండు రెట్లు పని జరిగేది 25 వేల నుండి 60 వేల కదుళ్లను బట్టల మిల్లుల్లో పెంచారు మామూలు ఇనుప కార్ఖానాల ఆకారం కూడా క్రీ శ 1882 నుండి 1913 వరకు రెండు రెట్లు క్రీ శ 1882 నుండి 1924 వరకు సుమారు మూడు రెట్లు పెరిగింది

క్రీ శ 1914లో అమెరికా దేశంలో పెద్ద కార్ఖానాలు ప్రతి వెయ్యి కార్మికులలో ఏడువందల ఆరు కార్మికులకు పని ఇచ్చేవి మిగిలిన 294 కార్మికులు చిన్న మిల్లుల్లో పనిచేశారు దీని వలన అమెరికా దేశంలో సన్నకారు పెట్టుబడిదారులు ఏవిధంగా పతనాన్ని పెద్ద పెట్టుబడిదారులు ఏవిధంగా అభివృద్ధి చెందారన్న విషయం తెలుస్తుంది పది లక్షల డాలర్ల (సుమారు మూడు కోట్ల రూపాయలు) విలువల గల సరుకు కంటే అధిక సరుకు తయారు చేసే కార్ఖానాల్లో దేశంలోని మొత్తం కార్మికులు పనిచేసేవారు పెద్ద మొత్తంలో ఉత్పత్తి జరిగేది ఆ కార్మికులు ఉత్పత్తి- ఎంతశాతం యజమానుల చేతుల్లో ఉన్నవనే విషయం ఈ క్రింది లెక్కల వలన తెలుస్తుంది

| క్రీ శకం | - | కార్మికులు | - | ఉత్పత్తి |
|---|---|---|---|---|
| 1904 | - | 25 6% | - | 38% |
| 1921 | - | 48 4% | - | 59% |

ప్రతిసారి వస్తువుల కొనుగోలుకు సంబంధించిన మాంద్యం తరువాత పెద్ద పెట్టుబడిదారులు దివాళా తీయటం గురించి ఇంతకుముందే చెప్పాము పెద్ద కంపెనీలు తమ వ్యాపారాన్ని ఒక క్రమ పద్ధతిలో చేస్తుంటారు ఇంతేకాక ముడిసరుకు మార్కెట్టు

విషయంలో వారిలో వారు ఒప్పందం చేసుకోగలరు కాని సన్నకారు పెట్టుబడిదారుల వేలాది చిన్న కంపెనీలు అలా ఒప్పందం చేసుకొనడంలో విజయాన్ని సాధించలేవు. మార్కెట్టు ముడిసరుకుకు సంబంధించిన ఈ ఒప్పందమే ఏకాధిపత్యానికి దారి తీస్తుంది.

పెట్టుబడిదారీ విధాన మూలంలోనే వ్యక్తిగత స్వార్థం ఇమిడి ఉంది వ్యక్తి వెనుక ఉండటం సంఘటిత జనసమూహము ముందుండటం దాని తీరు ఒకానొకపుడు ఒక్కొక్క ఇంటిలో ఒక రకమైన వృత్తులుండేవి కేవలం భారతదేశంలోనే కాకుండా యూరప్‌లో పరిస్థితి కడా ఇదే కానీ తర్వాత వ్యాపారులు వేరు వేరు వ్యాపారాలను చిన్న ఎత్తున చేసి ఉండవచ్చు. కాని పెద్ద సమాయత్త పరచిన వ్యాపారమే నిలబడగలదు పెట్టుబడిదారుల చేతుల్లోకి పరిపాలనా యంత్రాంగం వచ్చిన తర్వాత జాయింట్ స్టాకు కంపెనీలను స్థాపించి లాభాలనార్జించే కొత్త పద్ధతులు కనిపెట్టారు ఒకవేళ ఒక కంపెనీ కనుక దివాళా తీస్తే ఆ కంపెనీ మెంబర్లతో ఏమి ప్రమేయం లేకుండా కేవలం కంపెనీ ఆస్తిని మాత్రమే జప్తు చేస్తారు అలాంటి సదుపాయం లేకున్నట్లయితే అప్పు తీసుకున్న వాని ఆస్థిని అప్పు ఇచ్చిన షావుకారు వేలం వేయించగలడు మీ దగ్గర పదివేల రూపాయలుంటే వాటిని పది కంపెనీల్లో పెట్టారనుకోండి ఆ పది కంపెనీలలో ఏదైనా ఒక కంపెనీ దివాళా తీస్తే మీ పది వేల రూపాయలు గల్లంతు అవవు కాని ఆ ప్రత్యేక కంపెనీలో పెట్టిన ఒక వెయ్యి రూపాయలు మాత్రమే పోతాయి మిగిలిన మీ తొమ్మిది వేల రూపాయలు పదిలంగా ఉంటాయి ఈ పద్ధతి ఆకర్షణీయంగా ఉన్నందు వలన పెట్టుబడిదారులు ఒంటరిగా వ్యాపారం చేసే బదులు ఉమ్మడిగా వ్యాపారం చేయనారంభించారు

సేర్ రామ్‌కుమార్ ఒక సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పాదని అనుకుందాము సేర్ అంత డబ్బు పెట్టుబడి పెట్టలేడు లేక పూర్తి ఖర్చును భరించటానికి సిద్ధంగా లేడు అతను ఇతరులతో మిల్లులో రాబోయే లాభాల గూర్చి నచ్చచెప్పి వారిని భాగస్తులుగా చేర్చుకోవటానికి ఒప్పందము కుదుర్చుకుంటాడు సేర్ రామ్‌కుమార్ ఆ కంపెనీలో 5 లక్షల పెట్టుబడి పెట్టాలనుకుంటాడు ఈ 5 లక్షల పెట్టుబడిని ఒక్క షేరుకు పది రూపాయల చొప్పున 50 వేల షేర్లుగా విభజిస్తాడు షేర్ కొనే అతను షేర్‌కు పది రూపాయల చొప్పున అప్పటికప్పుడే డబ్బు కట్టవలసి ఉంటుంది కేవలం ఒకేషేరు కొన్న అతను ఆ కంపెనీలో 1/10000 భాగస్తుడని దీని అర్థం సాధారణంగా రెండు రకాల షేర్సు ఉంటవి (స్పెషల్ షేర్స్) ప్రత్యేక రకమైన షేర్సు. వీటి మీద కొంత శాతము లాభం ఇస్తామని ముందే ఖచ్చితంగా నిర్ణయం జరుగుతుంది సాధారణ

షేర్పు మీద వాటాల దామాషాలో లాభాన్ని పంచుతారు సాధారణ షేర్పు కొన్నవారికి నష్టం సంభవించే అపాయము కూడా ఎక్కువే దానితోపాటు ఎక్కువ లాభం కూడా పొందటానికి అవకాశం కూడా ఉంది లాభం అయినా రావచ్చు నష్టం అయినా రావచ్చు. షేరుదార్లు కంపెనీ నియమాలను నిర్ణయిస్తారు ఇంతేకాక డైరెక్టర్లను ఎన్నుకొనడంలో వారికి ఓటు హక్కు ఉంటుంది ఎక్కువ షేర్స్ కొన్నవారికి ఎక్కువ ఓట్లు ఉంటవని దీని అర్థం సేర్ రామ్‌కుమార్ ఒక వేళ కనుక తన చేతిలో కంపెనీ ఉంచుకోవలెననుకుంటే తేలికగా 51% షేర్పును తాను అయినా కొంటాడు లేక తన విశ్వాసపాత్రులచేత కొనిపిస్తాడు తను స్వయంగా డైరెక్టరయి కేవలం కంపెనీ అజమాయిషీనే కాకుండా పెద్ద మొత్తంలో జీతం బత్తెం ప్రయాణపు ఖర్చులు తదితరములు అనుభవిస్తాడు

కంపెనీ తన డబ్బును సురక్షితంగా ఉంచుకోవటానికి కూడా బ్యాంకు అవసరం లేదు అవసరం వచ్చినప్పటికి బ్యాంకు కంపెనీకి ఋణమివ్వదు కాని బ్యాంకు లేక డైరక్టర్లు కంపెనీని స్థాపించటానికి మాత్రం పెద్ద మొత్తంలో సహాయం చేస్తారు ఈ సహాయం పెరిగిన కొలది కంపెనీ మీద బ్యాంకు పెత్తనం పెరుగుతూ ఉంటుంది బ్యాంకు లేకుండా షేరుదార్లు కూడా వడ్డీ రేటు నిర్ణయించి కంపెనీకి అప్పులిస్తారు వీటినే డిబెంచర్స్ అంటారు ఇల్లు నేల అద్దె డైరెక్టరు ఫీజు మొదలైనవి పోగా మిగిలిన లాభం సుమారుగా తొంబై వేల రూపాయలు అనుకుంటే ఈ మొత్తం నుండి మొదట బ్యాంకుకు జమకట్టవలసి ఉంటుంది తరువాత డిబెంచర్‌కు ఆ తర్వాత ప్రత్యేక షేరు హోల్డరుకు చివరకు సాధారణ షేరు హోల్డరుకు చెల్లించవలసి ఉంటుంది ఈ క్రింద ఇచ్చిన లెక్కల వలన ఒక కంపెనీలోని వాటాల వివరాలు తెలుస్తవి

| | | తీసుకున్న ఋణం | | | జమ కట్టినది |
|---|---|---|---|---|---|
| బ్యాంకు | - | 12 00 000 | 7% | - | 14 000 |
| డిబెంచరు | - | 2 00 000 | 5% | - | 10 000 |
| ప్రత్యేక షేరు | - | 3 00 000 | | - | 18 000 |
| సాధారణ షేరు | - | 3 00 000 | | - | 40 000 |
| | | | | మొత్తం | 82 000 |

కంపెనీ పెట్టుబడిని పెంచుట ముందు రాబోయే ఖర్చుల కోసం డబ్బును ఎత్తిపెట్టడం కోసం సాధారణ షేరు హోల్డరుకు లాభాలు తగ్గించటం కూడా అపుడపుడు జరుగుతుంది

భారతదేశంలో ఉమ్మడి స్టాల్ కంపెనీలు శీఘ్రంగా పెరిగిన విషయం తెలుసుకోవడానికి ఇంగ్లాండులోని ఈ ఉదాహరణ చూడండి

| సంవత్సరము | - | కంపెనీల సంఖ్య | - | చెల్లించిన పెట్టుబడి లక్షలు |
|---|---|---|---|---|
| 1884 | - | 8 692 | - | 4 750 పౌండ్లు |
| 1900 | - | 29 730 | - | 16 230 పౌండ్లు |
| 1905 | - | 39 616 | - | 19 540 పౌండ్లు |
| 1913 | - | 60 754 | - | 24 260 పౌండ్లు |
| 1919 | - | 79 341 | - | 30 830 పౌండ్లు |
| 1924 | - | 90 918 | - | 43 560 పౌండ్లు |
| 1929 | - | 1 08 698 | - | 52 000 పౌండ్లు |
| 1931 | - | 1 14 295 | - | 55 150 పౌండ్లు |

అంటే 1884 నుండి 1931 వరకు సుమారుగా 12 రెట్ల పెట్టుబడి పెరిగింది సామ్రాజ్యవాద ఏకాధిపత్యాన్ని జాయింట్ స్టాకు కంపెనీ విధానం రెండు రకాలుగా సహాయపడింది

1 కంపెనీలు ఒకే వ్యక్తి లేక కుటుంబానికి కాకపోవుట వలన అనేక కంపెనీలకు కలిపి గ్రూప్‌లుగా చేయటం ఒకే పర్యవేక్షణ క్రింద వ్యాపారాన్నంతా తీసుకురావటానికి వీలు కలిగింది

2. నిద్రపోయే భాగస్తుల నుండి (ఈ షేర్లదార్లు కనీసం తమ కార్ఖానా ఎక్కడ

ఉందో తెలియనివారు వారి దృష్టి కేవలం లాభాల మీదనే ఉంటుంది) డబ్బును గోల్‌మాల్ చేయటానికి డైరెక్టర్లకు మంచి అవకాశం దొరుకుతుంది

పేరుకు మాత్రం ఈ కంపెనీల లాభాలు వేలాది వాటాదార్లవి కాని వాస్తవానికి ఇద్దరు లేక ఒక డైరెక్టరు ఆ కంపెనీలకు ప్రభువు ప్రస్తుత యావత్తు యంత్రాంగాన్ని నడిపించటానికి ఒకళ్ళు లేక ఇద్దరు మేనేజర్లు (ఉత్పత్తి మేనేజరు వ్యాపార మేనేజరు) ఉంటారు డైరెక్టర్లు కంపెనీని తమ కుటుంబ సంబంధమైన వ్యాపార సంస్థగా తయారు చేస్తారు తమ పిల్లల్ని అల్లుళ్లను అన్న కొడుకులను ఇంకా ఇతర బంధువులను అవకాశం చిక్కగానే ఆ కంపెనీ పర్యవేక్షణ విభాగంలో చేర్చుకుంటారు డైరెక్టరు తన అధికారం తన కంపెనీ అభివృద్ధిని పరిరక్షించుకోవలసిన అవసరం వస్తే ఏదైనా రాజకీయవేత్త లేక గవర్నమెంటు అధికారిక తమ కంపెనీలో వాటా ఇచ్చి వారిని కూడా తన చేతుల్లో ఉంచుకుంటారు స్ట్రైకు సమయంలో గవర్నమెంటుతోను ఇతరులతోను పని చేయించుకోవలసినపుడు ఈ వ్యవస్థ చాలా లాభదాయకముగా కన్పడుతుంది ఫలాని కంపెనీ ఒక రాజకీయవేత్త యొక్క కొరగాని కుమారునికి నెలకు 500 రూపాయల జీతం మీద ఉద్యోగం ఇచ్చింది ఫలాని కంపెనీ జడ్జి కలెక్టరు లేక మినిష్టరు గారి అన్న కొడుక్కి అల్లునికి నెలకు 700 రూపాయల జీతము మీద ఉద్యోగం ఇచ్చింది ఈ విధంగా చేసిన పనులన్నీ పై ఉద్దేశ్యంతోనే చేయబడినవి

సోమరిగా వున్న వాటాదారు కంపెనీలు దివాళా తీస్తాయన్న భయంతో అనేకం కంపెనీలలో షేర్లు కొంటాడు అందుచేత తనకు స్వయంగా ఇష్టమున్న కంపెనీ తరపున జరిగే వార్షిక సమావేశాల్లో పాల్గొనడు వోట్లు వేయడానికి కూడా పెద్ద అభిరుచిని చూపించడు తన షేర్ల మీద లాభం ముట్టుతున్నంతవరకు అతను డైరెక్టరుకు జమ్ జమ్ అంటూనే ఉంటాడు కేవలం కొంత పెట్టుబడిని మాత్రమే పెట్టిన పెట్టుబడిదారుల ఒక చిన్న బృందం కంపెనీనంతా తన స్వార్థానికి అనుగుణంగా నడిపించగలదు టాటా డాల్మియా జుగ్గీలాల్ బిర్లా హుకుమ్‌చంద్‌ల కంపెనీలన్నింటినీ ఈ దృష్టితో పరిశీలిస్తే మీకు నిజం తెలుస్తుంది

ఒకరిద్దరు డైరెక్టర్లు కంపెనీనంతా తమ చేతుల్లో ఏ విధంగా పెట్టుకోగలరో మేము పైన వివరించాము అనేక రకాలైన కంపెనీలను తమ చేతుల్లో ఏవిధంగా పెట్టుకోగలరో మేము పైన వివరించాము అనేక రకాలైన కంపెనీలను తమ పెట్టుబడిదారులను ఓడించి వారిని దివాళా తీయించటమో లేక వారి వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమో జరుగుతుంది అప్పుడు మార్కెట్టులో పోటీ కొరత

ఏర్పడుతుంది కనుక ఏకాధిపత్యము (Monopoly)0 స్థాపించబడుతుంది ప్రతి పెట్టుబడిదారుని వ్యాపారంలో ఏకాధిపత్య ప్రాబల్యం ఉంటుంది ఈ విషయం కేవలం పెట్టుబడిదారీ దేశాల్లో తమ అంతరంగిక వ్యాపార విషయాల్లోనే అమలు జరగటం కాకుండా వాటి అధీనంలో ఉన్న దేశాల్లో కూడా ఈ రకమైన ఏకాధిపత్యమే అమలు జరుగుతుంది ఓడలు రైళ్లు బస్సులు విమానాలు మొదలగు ప్రయాణ సౌకర్యాలు ఇనుము ఉక్కు ఉత్పత్తి పాలు ఇంకా ఇతర వస్తువుల వితరణ మున్నగు వాటిలో కేవలం ఇంగ్లాండులోనే భారీ ఏకాధిపత్యము చోటు చేసుకోవటమే కాకుండా భారతదేశం ఆఫ్రికాలో కోట్ల కొలది కార్మికులు తయారు చేసిన వస్తువుల్లోను వాణిజ్యంలో కూడా ఏకాధిపత్యం చోటుచేసుకుంది ఇంగ్లాండులోని పి ఓ కంపెనీ ప్రపంచమంతటా తన నావలను నడుపుతుంది ఆ కంపెనీ విస్తృత వ్యాపార రహస్యాన్ని తెలుసుకున్నట్లయితే అనేక చిన్న కంపెనీల శిధిలాలు దాని క్రింద ఉన్నట్లు మనకు బోధపడుతుంది అంటే అనేక చిన్న కంపెనీలను నాశనం చేసి అది అంత పెద్ద కంపెనీ అయ్యిందన్న మాట భారతదేశ కోస్తా తీరంలో పెద్ద నదులలో ఓడలను నడపటానికి బ్రిటీష్ ఇండియా నేవిగేషన్ కంపెనీ అనే క్రొత్త కంపెనీని తెరచింది ఇతర విదేశీయ కంపెనీలతో యుద్ధం చేసి లేక కొన్నిసార్లు ఒప్పందం కుదుర్చుకొన్న మీదట ఫలాని హద్దు వరకే తన ఏకాధిపత్యమన్న విషయం ఆ కంపెనీ నిర్ణయించుకుంది

భారతదేశపు పెట్టుబడిదారులు కూడా కంపెనీలు తెరచి ఓడలను నడపడం ప్రారంభించినపుడు పైన చెప్పిన కంపెనీ లక్షల కొలది రూపాయల బాడుగ రేటును తగ్గించి వారిని దివాళా తీయించింది లేక ఆ క్రొత్త కంపెనీలు తనకు అమ్మేటట్లు వారిపై వత్తిడి తేగలిగింది ఆ కంపెనీలు కలకత్తా నుండి రంగూన్‌కు కిరాయి కేవలం ఒక్క రూపాయే తీసుకునేది కోట్ల కొలది రూపాయల పెట్టుబడి గల కంపెనీలు ఒక లక్ష రెండు లక్షల నష్టాన్ని తట్టుకోగలవు కాని చిన్న చిన్న భారతీయ కంపెనీలకు అంత పెద్ద నష్టం రాగానే వాటి నడ్డి విరిగింది ఇందుచేత భారతీయ కంపెనీలు చేసిన అనేక ప్రయత్నాలు వ్యర్ధమైపోయాయి ఎక్కువ పెట్టుబడితో నెలకొల్పారు గనుక సింధియా కంపెనీ ఈ ఒత్తిడి నుండి బ్రతికి బయటపడింది ఇంతేకాకుండా ఇంగ్లాండు దేశము ఈ బాడుగకు సంబంధించిన యుద్ధం ప్రారంభించినప్పుడల్లా భారత నాయకులు ఈ కౌన్సిల్ సభ్యులు గొడవ పెట్టేశారు ఆంగ్లేయ పాలకుల స్వార్థాన్ని బట్టబయలు చేసేవారు దేశంలో ఉవ్వెత్తుగా జరుగుతున్న జాతీయ ఉద్యమాన్ని చూచిన ఆంగ్లేయ పాలకులు భారతీయ నాయకులు చేసే గొడవలు చేయడం మున్నగువాటిని పట్టించుకునేవారు కాదు

వార్తలను దేశ విదేశాలకు పంపటానికి రాయిటర్ వార్తా సంస్థ యావత్తు బ్రిటీష్ సామ్రాజ్యంలోను ఇంకా ఇతర దేశాల్లో కూడా వ్యాపించి ఉంది అది భారతదేశంలో ఎసోసియేటెడ్ ప్రెస్ పేరిట ఒక క్రొత్త బ్రాంచిని తెరచింది రాయిటర్ కోట్లాది రూపాయల వ్యాపారం ఆ సంస్థ వద్ద పాలకులను చేరటానికి వత్తిడితో కొన్ని విషయాలను సమాయత్త పరచటానికి కావలసిన సాధనాలున్నాయి భారతదేశంలో తనదైన ఒక సొంత స్వతంత్ర వార్తా ఏజెన్సీని తెరవటానికి అనేకసార్లు ప్రయత్నాలు జరిగినవి కాని రాజకీయ ఉద్యమ భయం ఛాయలో అతి కష్టం మీద యునైటెడ్ ప్రెస్ కి మాత్రం గవర్నమెంటు సహాయం లభించేది దానికి పోలీసులు మున్నగువారి అవరోధాలు ఉండేవికావు ఇంతేకాకుండా భారతదేశ వార్తలను విదేశాలకు పంపటానికి రాయిటర్ సంస్థ ఏసోసియేటెడ్ సంస్థ ద్వారా వార్తలను సేకరించేది

మొదట భారతీయ వ్యాపారులు ఏజెన్సీ లాంటి వ్యాపారం చేసేవారు విదేశీ ఫ్యాక్టరీలలో తయారైన సరుకును అమ్మటానికి ఏజెన్సీ తీసుకుని వాటిని అమ్మి లాభాలను పొందేవారు ప్రపంచ యుద్ధానికి ముందు బహుశా వ్యాపార వర్గమంతా ముఖ్యంగా మార్వాడీలు వ్యాపార విధానానికి అనుగుణంగానే ఉండేవారు కాని ఇపుడు ఆ పరిస్థితి లేదు

కాన్పూర్‌లోని సింహానియా (పదమపత్ కైలాసపత్ లక్ష్మీపతి) కుటుంబ మిల్లులను చూడండి

1 జుగ్గీలాల్ కమలాపతిప్రత్తి నూలు మిల్లు నేతమిల్లు (కాన్పూరు)

2. జు క జూట్ మిల్లు (కాన్పూరు)

3 జు క ఇనుము- ఉక్కు కంపెనీ

4 లక్ష్మీనారాయణ పత్తి మిల్లు (కాన్పూరు)

5 పండ్ల ఉత్పత్తి లిమిటెడ్ (భోపాల్)

6 పండ్ల ఉత్పత్తి లిమిటెడ్ (భోపాల్)

7 ప్లాస్టిక్కు ప్రొడక్ట్సు (కాన్పూరు)

8 మోతిలాల్ పదమపత్ షుగరు మిల్సు (కాన్పూరు)

9 కమలాపత్ మోతీలాల్ షుగర్ మిల్సు (కాన్పూరు)

10 జు క హోసియారీ ఫ్యాక్టరీ (కాన్పూరు)

భారతదేశ పెట్టుబడిదారులు బట్టలు ఇనుము పంచదార సిమెంటు మున్నగు వేలకొలది ఫ్యాక్టరీలను నెలకొల్పారు టాటా బిర్లాల పేర్లు భారతదేశ వెలుపల కూడా వినపడసాగాయి ఇంతకు ముందయితే మార్వాడీలు వారిజాతి భ్రష్టై పోతుందనే భయంతో కనీసం శ్రీలంక అయినా వెళ్లేవారు కాదు కాని ఇపుడు వారు లండను న్యూయార్క్ టోకియా మున్నగు నగరాలలో వ్యాపార యాత్ర ప్రారంభించారు ప్రపంచ పెట్టుబడిదారీ వర్గంలో చేరి క్రొత్త రంగాల్లో అధికారం కొనసాగించసాగారు ఆంగ్లేయ పత్రికా వ్యాపారం కూడా మొదట బ్రిటన్ పెట్టుబడీదారుల చేతుల్లోనే ఉండేది వాటి పని కేవలం తాజా వార్తలను అందించడం వరకే పరిమితం కాదు దానితోపాటు పెట్టుబడిదారీ విధానం దాని పరిపాలనకు బలం చేకూర్చడం ఏ ఒక్క రకమయిన జాతీయ జాగ్రుతిని తలెత్తకుండా చేయటం మున్నగునవి భారతదేశ మేలును సమర్థిస్తూ భారతీయ పెట్టుబడితో నడిచే ఒకటి రెండు పత్రికలు మందకొండిగా అమ్ముడు పోయేవి ఇంగ్లీషు పేపర్లకు ప్రచారం మాత్రం ఎక్కువగా ఉండేది కారణం ఇంతకు ముందు రాయిటర్ వార్తా సంస్థను గూర్చి వ్రాసేటపుడు ఇంగ్లీషు పేపర్లకున్న సదుపాయాల్ని గూర్చి వ్రాశాము ప్రపంచ యుద్ధము తర్వాత దేశంలో నవజాగృతి ప్రారంభంతో దేశీయ పత్రికల గిరాకీ పెరిగింది ఎన్నో ఇంగ్లీషు పత్రికలు నిలచిపోయాయి కాని స్టేట్‌మన్ ఇంగ్లీషు పత్రిక శక్తి ఇంకా పెరిగింది కలకత్తాలోనే కాకుండా ఢిల్లీ నుండి కూడా ఆ పత్రికను ప్రచురించటం మొదలుపెట్టారు ప్రస్తుతం గవర్నమెంటుకు సంబంధించిన కొనుగోలుదార్లలో దాని ఏకాధిపత్యము ఉంది మిగిలిన సాధారణ ప్రజలు కూడా ఆ పత్రికను ఎక్కువగా చదువుతారు కారణం ఆ పత్రికలో సర్కారు సర్కారేతర తాజా వార్తలు ప్రచురితమవుతాయి దాని ఆదాయం ఎక్కువ కావటం చేత సమర్థులైన సంపాదక వర్గం మీద ఎక్కువ డబ్బును ఖర్చు చేసి ఆ పత్రికను మంచిగా రూపొందించి ప్రచురించేవారు తమకు మేలు కల్గించే ప్రసారం ఎక్కువ ఉంటుంది కనుక సర్కారు వారు తమ ప్రకటనలన్నింటినీ ఈ పత్రికకే ఇచ్చేవారు కాని ఇపుడు పత్రికారంగంలోనికి భారతీయ పెట్టుబడిదారులు కూడా ప్రవేశించారు పత్రికలు కేవలం లాభాల్ని ఆర్జించి పెట్టే సాధనాలే కాదు పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించేటందుకు స్వతంత్ర ఆలోచనాశక్తి కల్గిన మేధావుల విమర్శలు కార్మికుల సంఘర్షణ దెబ్బల నుండి నాటి ప్రభుత్వాన్ని కాపాడుటకు తెల్లదొరల నుండి ఎక్కువ రక్షణ పొందుటకు పత్రిక చాలా అవసరమైన సాధనం హిందూస్తాన్ టైమ్స్ పత్రిక (ఢిల్లీ) వలన కలిగిన అనుభవాలు భారతదేశపు పెద్ద పెట్టుబడిదారులకు విశ్వాసాన్ని కలుగజేసినవి హిందూస్తాన్ టైమ్స్ వారి హితం కోసం అహర్నిశలు పాటు పడుతూనే ఉంది అప్పుడప్పుడు ఆ పత్రికలో

ఇంగ్లీషు సర్కారుకు వ్యతిరేకంగా సంపాదకీయ లేఖలు కార్టూన్లు అచ్చయ్యేవి అప్పుడప్పుడూ కార్మికుల స్ట్రైకుకు వ్యతిరేకంగా వారి కోర్కెలకు వ్యతిరేకంగా ఆ పత్రిక గట్టిగా వాదించేది ఆ పత్రిక సోవియట్ రష్యా కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా విషం కక్కటానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉండేది జర్మనీ దేశము సోవియట్ రష్యా మీద ఆక్రమణ చేసినపుడు జర్మనీ చేతుల్లో సోవియట్ పరాజయమవుతుందని అమెరికా పలుకుబడికి హాని వాటిల్లుతుందని వారు రంగు జాతి భేదాన్ని తీవ్రంగా ప్రచారం చేసేవారు విదేశీ పాలన ఉన్న దేశాల్ని నిర్దయగా దోచుకునే నాజీవాదులైన జర్మనీ కిందకు హిందూస్తాన్ కూడా వెళుతుందని వారికి అంటే పత్రికాధిపతులకు తెలుసు నాజీల చేతిలో నుండి భారతదేశం బయటపడటం కూడా కష్టమని వారికి తెలుసు కాని 'స్టేట్స్‌మన్ హిందూస్తాన్ టైమ్స్ పత్రికల్లో పడిన సోవియట్ యూనియన్‌కు సంబంధించిన యుద్ధ వార్తలను పోల్చి చూచినట్లయితే భారతదేశ పెట్టుబడిదారులు పెట్టుబడిదారీ విధానం నాజీవాదం వలన పెద్ద అపాయం జరగనున్నదని అనుకున్నట్లు మనకు బోధపడుతుంది

నేను ఇక్కడ పత్రికా రంగంలోని పత్రిక ఏకాధిపత్యాన్ని గూర్చి చెప్పాలనుకుంటున్నాను ఒక రంగంలో కలిగిన అనుభవాన్ని చూచి ఇపుడు భారతీయ పెట్టుబడిదారులు పత్రికా వ్యాపారాన్ని ఉపేక్షించలేరు ఇపుడు పత్రికా వ్యాపారం క్రొత్త రాజధాని ఢిల్లీ నుండి భారతదేశ ప్రాచీన రాజధాని పాట్నా వరకు వ్యాపించింది అందుచేత కాంగ్రెసు వారి దేశీయ పత్రిక 'సెర్చ్‌లైట్' పెద్ద ఆకారంలో అందంగా వెలువడసాగింది సెర్చ్‌లైట్ పత్రిక ఇపుడు చేతితో కంపోజ్ చేసి ముద్రింపబడేటంత చిన్న పత్రిక గాదు కార్టూన్లు బొమ్మలతో ఆ పత్రిక ఇపుడు చాలా ఆకర్షణీయంగా తయారైంది అది వరకటి లాగా ఇపుడు ఈ పత్రిక కేవలం జమీందార్ల పత్రిక మాత్రమే కాదు దీని ద్వారా ఇపుడు మనకు ప్రజల మనోభావాలు గాలివాటు కూడా తెలుస్తున్నది ఎక్కువ సమయం గడవకముందే ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్‌లో పెద్ద చేపలు చిన్న చేపలను మింగటం చూడవచ్చు. ఇంగ్లీషు పత్రికారంగంలో కాకుండా హిందీ పత్రికారంగంలో కూడా సెన్సార్ విధించడం ప్రారంభించారు కొంతకాలం గడచిన తరువాత రైతు కూలీల పోరాటానికి సంబంధించిన పిలుపు పీక నొక్కబడింది (యుద్ధం తరువాత సమాచార పత్రికల మీద పూర్తి సెన్సార్ విధింపబడింది )

పత్రికారంగంలో ఉన్న ఏకాధిపత్యం మన పత్రికలను ఎటువైపుకు తీసుకువెళుతుందో మనం అంచనా వెయ్యవచ్చు.

పెట్టుబడిదారులు తక్కువ ధరకు కొన్ని విక్రయ వస్తువుల గురించి ఒప్పందము మార్చుకొన్నపుడు 19వ శతాబ్దాంతానికి ముందే పెట్టుబడిదారీ రంగంలో ఏకాధిపత్యము

ప్రారంభమయ్యింది అనేక కంపెనీలు కలసి ఒక కంపెనీగా మారినపుడు రెండవ దశ ప్రారంభమయ్యింది ఈ విధమైన పెద్ద కంపెనీలలో షేర్సు అన్నింటిని పెద్ద పెట్టుబడిదారుడు కొంటాడు డైరెక్టర్లను నియమించుతాడు లేకుంటే స్వతంత్ర బలం కల్గి పోటీలో నిలబడవలెననుకొన్న కంపెనీల వస్తువుల ధర తగ్గింపు షేరు మార్కెట్స్‌లోని గందరగోళ పరిస్థితి ఇంకా ఇతర అనేక మంచి చెడు పద్ధతుల ద్వారా చిన్న కంపెనీలను దివాళా తీయించటం లేక వారిని వంచి జీ హుజూర్ అనేటట్లయినా చేసి పెద్ద కంపెనీలను నెలకొల్పుతాడు భారతదేశంలో ఎన్నో చిన్న సిగరెట్లు కంపెనీలు ఈ ఆయుధానికి బలి అయిపోయాయి ఇపుడు ఈ రంగంలో కేవలం ఒక ఆంగ్లేయ కంపెనీదే ఏకాధిపత్యము

ఈ విధంగా విస్తృత రూపంలో జరిగిన కేంద్రీకరణ పెట్టుబడిదారునికి లాభము శక్తిని సమకూరుస్తుంది అతని కార్యరంగం చాలా పెద్దది అవుతుంది పెట్టుబడిదారి ప్రపంచంలో ప్రస్తుతం పత్రికను వెలువరించుటకు కావలసిన కాగితం ఇంకా ఇతర ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసే ఫ్యాక్టరీలనన్నింటినీ స్వయంగా చూచుకొనుటకు అనేక వ్యక్తుల సముదాయాలు ఏర్పడ్డాయి ఇంగ్లాండులో గెస్ట్ కీన్ నేటల్‌ఫోల్డ్ మున్నగువారు కేవలం ఇనుప ఫ్యాక్టరీలకు యజమానులే కాకుండా వారికి తమ స్వంత ఇనుప బొగ్గు గనులున్నవి తమ ఇంజనీరింగు కార్ఖానాలు కూడా ఉన్నవి

## బ్యాంకు యజమానుల ప్రాబల్యం

బ్యాంకులు మొదట వ్యాపారం చేసుకునేటందుకు వడ్డీకి వ్యక్తులకు అప్పులిచ్చేవారు సహకార ఆధునిక బ్యాంకులంత కఠినంగా ఉండేవారు కాదు పెట్టుబడిదారీ యుగాంతానికి సామ్రాజ్యవాద కాలములో సమాజ ఆయువుపట్టు బ్యాంకుల చేతుల్లో ఉండేటంత ఎక్కువగా బ్యాంకుల శక్తి పెరిగిపోయింది పరిశ్రమకు ఎపుడూ అప్పు అవసరం ఉంటూనే ఉంటుంది దీర్ఘకాలిక రుణాలే పరిశ్రమకు చాలా అవసరం ఈ అవసరాన్ని బ్యాంకు తీర్చగలదు బ్యాంకు పెట్టుబడి మీద లాభాన్ని ఆర్జించటానికి పనిచేయగలదు తన దగ్గర ఉన్న మూలధనం వడ్డీల వలన వచ్చిన సొమ్ముతో బ్యాంకుల వ్యాపారం పెరిగిన కొలదీ బ్యాంకుల లాభాలు పెరుగుతవని మనం ఖచ్చితంగా చెప్పగలం బ్యాంకులో పెద్ద మొత్తంలో పెట్టుబడి ఉంటే దాని శాఖలను కూడా ఎక్కువ చేస్తారు వడ్డీ పొందేటందుకు బ్యాంకుల్లో డబ్బు దాచుకొన్న వారు కూడా ఎక్కువ అవుతారు ఒక రూపాయి ఇంకొక్క రూపాయిని తెస్తుంది అనే సామెత ఉందిగదా

గత 50 సంవత్సరాల కాలంలో బ్యాంకుల కేంద్రీకరణ చాలా విస్తృతంగా జరిగింది ఇంగ్లాండులో పెట్టుబడిదారులు యునైటెడ్ బ్యాంకుల్లో పెట్టుబడిలో 90%

ఇక్కడ కేవలం ఐదు బ్యాంకుల్లోనే ఉంది. ఈ ఐదు పెద్ద బ్యాంకులు - లాయిడ్స్, నేషనల్ ప్రావిన్షియల్ వెస్ట్‌మినిస్టరు బార్క్లే మిడ్ లాండు బ్యాంకుల్లో ప్రత్యేకస్థానము ఇంకా ఎక్కువ కానున్నది. క్రీ.శకం 1890లో ఇంగ్లాండులో ఉమ్మడి పెట్టుబడి కలిగిన 104 బ్యాంకులు తమ 2203 శాఖల్లో 678 లక్షల పౌండ్ల పెట్టుబడితో పనిచేస్తుండేవి. 1932లో వాటి సంఖ్య 16కు తగ్గిపోయింది. వీటిలో కూడా రెండు స్వతంత్రమైనవి కావు. ఈ నలబది రెండు సంవత్సరాల కాలంలో శాఖల సంఖ్య 10178 అయ్యింది. అంటే నాలుగింతలు అయ్యాయి. వీటిలో పెట్టుబడి 1345 లక్షల పౌండ్లు అంటే రెండు రెట్లు పెరిగింది అన్నమాట. వాటి అభివృద్ధిని తెలుసుకోవటానికి ఈ క్రింది అంకెలను చూడండి.

| సంవత్సరము | బ్యాంకులశాఖలు సంఖ్య | | బ్యాంకు మూలధనం లక్షల పౌండ్లు | బ్యాంకులో జమలు నిల్వఉంచుకొన్న పెట్టుబడి (ల పౌ) |
|---|---|---|---|---|
| 1890 | 10 | 2203 | 678 | 3687 |
| 1900 | [illegible] | 3757 | 738 | 5867 |
| 1910 | 45 | 5202 | 809 | 7207 |
| 1915 | 37 | 6027 | 817 | 9926 |
| 1920 | 20 | 7612 | 1282 | 19615 |
| 1925 | 18 | 8237 | 1348 | 18068 |
| 1930 | 16 | 10682 | 1443 | 19768 |
| 1931 | 8 | 10178 | 1345 | 18210 |
| 1932 | 16 | 10066 | 1352 | 20643 |

క్రీ.శకం 1894లో స్విట్జర్లాండులో 10 బ్యాంకులుండేవి. కాని 1931 నాటికి వాటి సంఖ్య 8కి తగ్గింది. ఈ బ్యాంకుల్లో 4 5 పెద్ద బ్యాంకులు [illegible]

ఈ మధ్య కాలంలో శాఖలు 975 నుండి 1663 వరకు పెట్టుబడి మరియు ఫిక్సిడ్ డిపాజిట్లు 148 లక్షల నుండి 307 లక్షల పౌండ్లకు పెరిగింది

ఉమ్మడి పెట్టుబడులు కలిగిన ఈ బ్యాంకులు కాకుండా రోధచాయిల్డ్ మోర్గన్ మున్నగు ఎన్నో ప్రయివేటు బ్యాంకులు కూడా ఉండేవి వీటిలో కొన్ని ఐదు పెద్ద బ్యాంకుల కలయిక వలన ఏర్పడినవి ఈ క్రింది లెక్కల ద్వారా వాటి పతనాన్ని గూర్చి తెలుసుకోవచ్చు

| సంవత్సరము | బ్యాంకుల సంఖ్య | ఫిక్సిడ్ డిపాజిట్లు పెట్టుబడి |
|---|---|---|
| 1895 | 38 | 118 లక్షలపౌండ్లు |
| 1913 | 8 | 36 లక్షల పౌండ్లు |
| 1920 | 5 | 31 లక్షల పౌండ్లు |
| 1931 | 4 | 32 లక్షల పౌండ్లు |
| 1932 | 4 | 24 లక్షల పౌండ్లు |

మిగిలిన ఎన్నో ప్రైవేటు బ్యాంకులు ఇదే విధంగా 5 పెద్ద బ్యాంకులలో విలీనమయ్యాయి

కేవలం వడ్డీకి అప్పివ్వడం వడ్డీ రేటుకు అప్పు తీసుకోవడమేగాకుండా బ్యాంకులు ఎన్నో కార్ఖానాలకు యజమానులు కూడా అవుతాయి ఈ విషయాన్ని గూర్చి ఇంకా విశదీకరించి చెప్పనవసరం లేదు బ్యాంకుల యొక్క పెద్ద పెద్ద భవనాలు లంకెలబిందెలలోని బంగారపు ఇటుకలతో కట్టినవి కాదు కాని ఆ భవనాలు యజమానుల డైరెక్టర్ల స్వార్థాలకు బాహ్యరూపాలే బ్యాంకుల డైరెక్టరు తన స్వార్థం కోసం ఏ విధంగా బ్యాంకుతో సంబంధం పెట్టుకుంటాడో అదేవిధంగా ఇతర పారిశ్రామిక కంపెనీలతో కూడా సంబంధం పెట్టుకుంటాడు క్రీ శకం 1932లో బ్రిటనులోని 6 పెద్ద బ్యాంకుల 174 మంది డైరెక్టర్లు ఇతర కంపెనీలలోని 1275 డైరెక్టర్ల మీద అధికారం చలాయించేవారు

| బ్యాంకు | డైరెక్టర్లు | ఇతర కంపెనీలలో | వివరణ |
|---|---|---|---|
| బర్క్లే | 38 | 202 | 21 నౌకాసంబంధమైనవి<br>20 రుణదాతలవి 24 బీమావి |
| వెస్ట్‌మినిస్టరు | 25 | 211 | వీటిలో 37 విదేశీ బ్యాంకుల్లో<br>29 రుణదాతలవి |
| నేషనల్ ప్రావింశియల్ | 21 | 152 | 17 బీమా కంపెనీలు |
| మిడ్‌లాండ్ | 32 | 291 | 21 బట్టల మిల్లులు 65 రుణదాతలవి<br>24 బ్రిటీష్ బ్యాంకులు 24 ఇనుముబొగ్గు |
| లాయిడ్ | 25 | 175 | 16 విదేశీ బ్యాంకులు 25 రుణదాతలవి<br>22 బీమా 14 ఇనుముబొగ్గు 9 విద్యుచ్ఛక్తి |
| బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు | 33 | 245 | 12 ఇనుము బొగ్గు<br>11 ఓడల సంబంధమైనవి<br>22 రుణదాతలవి |

"బ్యాంకుల అభివృద్ధి యొక్క అంతిమ రూపం ఏకాధిపత్యము లేక మోనాపలి"- ఈ విధంగా చెప్పడం ఎంతటి సత్యం

జర్మనీలో కూడా ఇదే విషయం మనకు కనపడుతుంది క్రీ శకం 1913లో 40 పెద్ద బ్యాంకుల్లో ఎంత పెట్టుబడి ఉందో అందులో సగంపై చిలుకు పెట్టుబడి 8 పెద్ద బ్యాంకుల్లో ఉండేది క్రీ శకం 1926లో 17 పెద్ద బ్యాంకులుండేవి వాటిలో ఆరు 70% పెట్టుబడి కల్గిన చాలా డబ్బున్న బ్యాంకులు

క్రీ శకం 1938లో ప్రెసిడెంటు రూజ్‌వెల్టు ఈ విధంగా చెప్పాడు- "ప్రస్తుతం లాగా కేవలం కొంతమంది వ్యక్తుల చేతుల్లో వ్యక్తిగత ఆస్తి ఇలా పోగవడానికి చరిత్రలో దృష్టాంతరమే లేదు 5% పెద్ద వ్యాపారస్తులు 87% పెట్టుబడి సంపదకు యజమానులు 4% మిల్లు యజమానులు దేశంలోని 84% లాభాన్ని దోచుకుంటున్నారు హార్ట్స్, రాక్‌ఫెలర్ మెలోన్ ఫోర్డ్ మోర్గన్ (మోర్గన్ వంశంలోని 167 మంది సభ్యులు బ్యాంకు డైరెక్టర్లు) అమెరికాలోనే కాకుండా ప్రపంచంలోకెల్లా చాలా ధనవంతులయిన కుటుంబాలు క్రీ శకం 1929లో అమెరికా దేశపు జాతీయ సంపద 42 500 లక్షల (డాలరు=30 రూపాయలు) డాలర్లు (లేక $13^3/4$ లక్షల నూరుకోట్ల రూపాయలు ఈ ధనాన్ని ప్రతి స్త్రీకి పురుషునికి బిడ్డకు సమానంగా పంచి ఇస్తే ఒక్కొక్కరికి 3500 డాలర్లుగాని లేకుంటే 10 /2 వేల రూపాయలు వస్తవి కాని అసలు వాస్తవికత ఏమిటి? అమెరికా దేశంలోని 1% ధనవంతులు యావత్తు ధనంలోని 83% ధనానికి యజమానులు మిగతా 99% ప్రజలు 17% ధనాన్ని కలిగి ఉన్నారు క్రీ శకం 1930-37లకు మధ్య కాలంలో 17 లక్షల రైతులకు (అంటే మొత్తం రైతుల్లో నాల్గవ భాగం) తమ పొలాన్ని అమ్మివేయవలసిన పరిస్థితి ఏర్పడింది

ఫ్రాన్సు దేశంలోని పెట్టుబడి అంతా కేవలం 200 కుటుంబాల చేతుల్లోనే ఉండేది ఇంగ్లాండులో 10 వేల పౌండ్ల (130 వేల రూపాయలు) సంవత్సర ఆదాయం కలవారు 8 వేల మంది కంటే కూడా తక్కువే మరి వీరిలో ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించేవారు 1% మాత్రమే వీరి నగటు ఆదాయం సంవత్సరానికి 22 000 పౌండ్లు (28000 రూపాయలు)

ఇక్కడ మన భారతదేశ బ్యాంకులను గూర్చి చెప్పటం కూడా తప్పనిసరి భారతదేశంలోని కొత్త పెద్ద బ్యాంకు రిజర్వు బ్యాంకు దీనిని 1934లో 5 కోట్ల పెట్టుబడితో స్థాపించారు పేరుకు మాత్రం అది గవర్నమెంటు బ్యాంకు ఈ బ్యాంకులోని అతిపెద్ద అధికారిని కూడా ప్రభుత్వం వారే నియమించుతారు కాని ఈ బ్యాంకులో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడి పెద్దమొత్తంలో ఉంది విదేశీ గవర్నమెంటుకు మన గవర్నమెంటు ఏ విధంగా బానిస అయ్యిందో అదేవిధంగా ఈ విదేశీ పెట్టుబడిదారులకు కూడా మన సర్కారు ఒక రకంగా బానిసయేనని చెప్పాలి ఇతర ఐదు పెద్ద బ్యాంకులు-

| స్థాపితం | పెట్టుబడి |
| --- | --- |
| 1 ఇంపీరియల్ బ్యాంకు-1921 | 562 లక్షల రూపాయలు |
| 2 అలహాబాదు బ్యాంకు-1865 | 562 లక్షల రూపాయలు |
| 3 సెంట్రల్ బ్యాంకు-1911 | 168 లక్షల రూపాయలు |
| 4 బ్యాంక్ ఆఫ్ ఇండియా-1906 | - |
| 5 బ్యాంక్ ఆఫ్ బరోడా | - |
| 6 భారతీయ బ్యాంకు-1942 | - |

ఇంపీరియల్ బ్యాంకు కూడా సర్కారు వారి బ్యాంకే అంటే దాని మీద కూడా విదేశీ పెట్టుబడిదారుల ఆధిపత్యము ఉన్నది సెంట్రల్ బ్యాంకు అన్నింటికంటే పెద్ద సర్కారేతర భారత బ్యాంకు దీనిని సోరాన్ జీపోభనావాలా అనే ఆయన స్థాపించారు విదేశీ పోటీ నుండి తప్పించినారు

ప్రైవేటు బ్యాంకులు కూడా చాలా ఉన్నవి ఇతర బ్యాంకులు బ్యాంకు యజమానుల దయలేకుండా వీటి మనుగడ కొనసాగదు

బ్యాంకు యజమానులు ఆహారపదార్థాలు ఫ్యాక్టరీలు మున్నగు వ్యాపారాల్లో కూడా పాల్గొంటారనే విషయం మేము పైన చెప్పి ఉన్నాము బీమా కంపెనీ రైల్వే నౌక మున్నగు వ్యాపారాల మీద ఆధిపత్యం చేయకుండా పెట్టుబడి పెట్టినా పరిశ్రమలనన్నింటినీ ఒకే చోటకు సమీకరించకుండా పూర్తి లాభాలను పొందడం పోటీసమయాల్లో కూడా నిలబడగల్గడం కష్టం ఇందుచేత జనపనార వస్త్రాలు పంచదార మిల్లులతో పాటు బీమా కంపెనీలను బ్యాంకులను బిర్లాలు నడపటం మనం చూస్తున్నాం డాల్మియా వాళ్లవి సిమెంటు కాగితము పంచదార మిల్లులతో పాటు భారతీయ బీమా కంపెనీలు కూడా ఉన్నవి హుకుమ్‌చంద్ తదితర పెట్టుబడిదారులు కూడా ఇదేవిధంగా అనేక కంపెనీలతోపాటు బీమా బ్యాంకింగు మున్నగునవి నడిపిస్తున్నారు

భారతదేశం అస్వతంత్ర్యదేశం అవడం వలన ఇక్కడి పెట్టుబడిదారులు పెద్దఎత్తున తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేయలేకపోయారు కాని మనదేశ బ్యాంకులు బీమా

కంపెనీలు ఇంకా ఇతర కంపెనీల డైరెక్టర్ల పట్టికను చూచినట్లయితే వారిలో చాలామంది సుపరిచితులయిన రాజకీయ నాయకులు కౌన్సిల్స్ అసెంబ్లీ సభ్యులు ఇంతేకాకుండా అక్కడ పనిచేసే ఉద్యోగస్తులలో చాలామంది ఉన్నతాధికారుల మంత్రుల బంధువులేనన్న విషయం చూడగల్గుతాం

ఇంగ్లాండు అమెరికా జర్మనీ ఫ్రాన్స్ మొదలైన దేశాల్లో ప్రభుత్వం ధన బలానికి మధ్య విడతీయరాని చాలా గట్టి బంధం ఉండేది బ్రిటన్‌లోని ఎగువ సభలోని సభ్యులు పెద్ద బ్యాంకుల్లో కార్ఖానాల్లో రైల్వేల్లో డైరెక్టర్లుగా ఉండేవారు ఏ సమయంలో వారు మంత్రులు అవుతారో ఆ సమయంలో వారు తమ డైరెక్టరు పదవికి రాజీనామా చేయవలసి ఉండేది కంపెనీ నుండి తన పదవికి రాజీనామా చేసి మినిష్టరు అయిన సంగతి మినిష్టరు కాక పోయినా దొడ్డిదారుల్లో కేవలం స్వదేశంలోనే గాక విదేశాల్లో కూడా బాగా విస్తృతం చేయగలడని కంపెనీలకు బాగా తెలుసు అందుచేత మినిష్టరు పదవి నుండి వైదొలగిన తరువాత ఆయన వెంటనే మాజీ మంత్రి హోదాలో మళ్లీ కంపెనీ డైరెక్టరు అవ్వగలిగాడు బ్రిటన్‌లో అర్థిక శాఖలో పనిచేసే ఉన్నతాధికారులు అవకాశం దొరికిన వెంటనే బ్యాంకుల్లో ఉన్నతాధికారులు అయ్యేవారు రక్షణ విభాగంలో పింఛను తీసుకున్న అధికారులు తుపాకి గుళ్లు తుపాకి మందు తయారు చేసే ఫ్యాక్టరీల్లో డైరెక్టర్లుగా ఎందుకు నియమితులవుతారు? పెద్ద మొత్తంలో ప్రభుత్వ సహాయం పొందుటకొరకే కంపెనీ యజమానులు ఈ విధంగా రిటైరైన ప్రభుత్వోద్యోగులను డైరెక్టర్లుగా నియమించేవారు

గెస్ట్ కీన్ నేటల్ ఫీల్డ్ 120 లక్షల పౌండ్లు (1560 లక్షల రూపాయలు ప్రోగుచేసి ఆ పెట్టుబడిని ఇనుము- బొగ్గు వ్యాపారంలో వినియోగించి దానిమీద చెంబర్‌లీన్ వంశంవారి ఆధిపత్యాన్ని నెలకొల్పారు గెస్ట్ కీన్‌లకు దక్షిణవేల్స్‌లోని బాల్డవియన్ వ్యాపారంతో సంబంధం వుంది నేవిల్ చేంబర్‌లేన్ తండ్రి జోసఫ్ చెంబర్లేన్ అనే ఆయన నేటర్ ఫీల్డ్ చెంబర్‌లేన్ వ్యాపారాన్ని అభివృద్ధి పరచి బ్రిటన్‌లోని స్క్రూ వ్యాపారాన్ని అభివృద్ధి పరచి ఏకాధిపత్యాన్ని స్థాపించగలిగాడు జోసఫ్ చెంబర్‌లీన్ కుటుంబ పెద్ద అతను వ్యాపారానికి గట్టి పునాది వేశాడు జోసఫ్ చెంబర్లేన్ బోయర్ యుద్ధ సమయంలో వలస రాజ్యాల మంత్రి అని మనకు తెలుసు క్రీ శకం 1900లో చెంబర్లేన్ కుటుంబాన్ని ప్రజలు తీవ్రంగా నిరసించారు వారి ఇలియట్ మెటలు అండ్ ట్యూబ్ లిమిటెడ్ కంపెనీ యుద్ధం వలన చాలా లాభం పొందిందని ప్రజలు గొడవచేశారు బ్రిటీషు సామ్రాజ్యం విస్తరించినంత మేరకు చెంబర్లేన్‌కు లాభము

కల్గుతుంది అనేది సర్వ సాధారణ సామెత అయిపోయింది బాల్డవిన్ లాగా చెంబర్లేన్ కూడా రాజకీయపరంగా కాకుండా వ్యాపార విధానం మీద తన జీవితాన్ని ఆరంభించాడు క్రీ శకం 1920వ సంవత్సరం వరకు ఆయన ఇలియట్ మెటల్ అండ్ ల్యూబ్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టరుగా ఉండినారు ఆయన ఇపుడు ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీ బర్మింగ్ హాంస్మాల్ ఆరమ్స్ లిమిటెడ్ హాస్కిన అండ్ సన్స్ కంపెనీలకు డైరెక్టరు అయ్యారు చెంబర్లేన్ గారు బర్మింగ్ హమ్‌స్మాల్ అమ్స్ కంపెనీ డైరెక్టరుగా ఉన్నప్పుడు దాని లాభం 189000 పౌండ్లు (క్రీ శకం 1913 సం లో) 408000 పౌండ్లు (క్రీ శకం 1915లో) 43500 (1918లో) అయ్యింది 1915-19 సంవత్సరాల మధ్యకాలంలో 20% లాభం పెంచబడింది క్రీ శకం 1935లో ఈ కంపెనీకి 20 000 పౌండ్ల లాభం వచ్చింది కాని క్రీ శకం 1938లో 4 /2 లక్షల పౌండ్లు అయ్యింది ఈ ఆయుధీకరణ యుగంలో ఆయుధాలను ఉత్పత్తి చేసే ఇతర కర్మాగారాలకు కూడా చాలా బాగా లాభాలు వచ్చినవి బ్రిటనులోని 12 పెద్ద కంపెనీలకు క్రీ శకం 1938లో 41 1/2 లక్షల పౌండ్లు అయ్యింది దేశం మొత్తం ఆదాయంలో 95% ఆదాయాన్ని కల్గి ఉన్న 5% ధనవంతులను దృష్టిలో పెట్టుకునే చెంబర్‌లేన్ దేశ అభివృద్ధిని గూర్చి నొక్కి వక్కాణించాడు

గత పాతిక సంవత్సరాల నుండి యూరోప్ ప్రభుత్వాలు చేసిన దాన కార్యాలను మనం పరిశీలించినట్లయితే మంత్రులు ఉన్నత అధికారులు పెట్టుబడిదారులు చేసిన అనేక నీతి విరుద్ధ చర్యలు బట్టబయలు అవుతాయి వాటి వర్ణన చేయాలనుకుంటే వేరొక పుస్తకం వ్రాయవలసిందే వెల్లడయిన రహస్యాలు ఎన్నో రెట్లు ఉంటవి చట్టపు పరిధిలోనికి రాని అనేక పద్ధతులున్నవి వీటి ద్వారా ఆ పెద్ద మనుష్యులు తమ చర్యలను కప్పి పుచ్చుకోవచ్చు చివరకు వ్యక్తిగత ఆస్తి కల్గిన యజమానులు పని దొంగలైన పరిపాలకులే చట్టాన్ని తమ లాభాలకు అనుగుణంగా తయారు చేసేది

## పెట్టుబడిని దేశం వెలుపలకు చేరవేయటం

పెట్టుబడి సమీకరింపబడుట వలన బ్యాంకులు కార్ఖానాలకు మధ్య అవినాభావ సంబంధం ఏర్పడి ఏకాధిపత్యము స్థాపితమవుతుంది మొదటి దశలో పెట్టుబడిదారులు వెనకబడిన దేశాల నుండి ముడిసరుకును కొని తయారైన సరుకును విక్రయం చేసేవారు ఇంతేకాకుండా ఆ పెట్టుబడిదారులు వెనుకబడిన దేశాల వారికి రైళ్లను నడిపించుకోవటానికి రుణాలిచ్చేవారు ఇలా చేయటంలో వారి ఉద్దేశ్యం వెనుకబడిన దేశాలను వారి చేతుల్లో పెట్టుకొనుట కొరకే కాని ఏకాధిపత్యము స్థాపితమయ్యాక

వారు వారు తమ పెట్టుబడితో అక్కడ స్వంత కార్ఖానాలు నెలకొల్పడం మొదలుపెట్టారు భారతదేశంలో పండిన పత్తిని అక్కడే వస్త్రంగా తయారు చేస్తే పత్తిని విదేశాలకు తీసుకువెళ్లడం మళ్లీ అక్కడ తయారైన బట్టను భారతదేశం తీసుకు రావడానికి అయ్యే రవాణా ఖర్చులు మిగులుతవి ఇంతేకాకుండా బ్రిటనులోనయితే కార్మికులకు రోజుకూలి 3 రూపాయలు ఇవ్వవలసి ఉండేది కాని భారతదేశంలో బట్టల కార్ఖానాలో పనిచేసే కార్మికునికి రోజు కూలి 8 అణాలిస్తే చాలు ఈ కారణం చేతనే ఆంగ్లేయ పెట్టుబడిదారులు కాన్పూరు బొంబాయిలో బట్టల మిల్లులు తెరవడం ప్రారంభించారు

ముఖ్యంగా మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఈ పైన చెప్పిన విధంగా చేయుట వలన భారతీయ పెట్టుబడిదారులు కూడా లాభాలనార్జించారు పెట్టుబడిని విదేశాలలో పెడితే తమ మాతృభూమిలోని కార్మికులు వాళ్ల మీద ఆధారపడిన ప్రజల జీవనోపాధి హరింపబడుతుంది కాని పెట్టుబడిదారులు దీనినెందుకు పాటించరు కాని లాభాలు పొందటానికి వ్యాపారం చేస్తారు

క్రీ.శకం 1882వ సంవత్సరంలో బ్రిటను విదేశాల్లో 125 కోట్ల పౌండ్లు (పదహారు వందల కోట్ల రూపాయలు) పెట్టుబడిని పెట్టింది దీనినుండి సంవత్సరానికి 5 20 కోట్ల పౌండ్లు (57 60 కోట్ల రూపాయలు) లాభం పొందేది క్రీ శకం 1915వ సంవత్సరంలో 380 కోట్ల పౌండ్ల పెట్టుబడి మీద 20 కోట్ల పౌండ్ల (200 60 కోట్ల రూపాయలు) లాభం పొందేది పై విషయాన్ని పరిశీలించినట్లయితే పెట్టుబడిదారులకు ఎంత శీఘ్రంగా విదేశాలలో పెట్టుబడి పెడుతున్నాడనే విషయాన్ని మనం అంచనా వేసుకోగలం క్రీ శకం 1929వ సంవత్సరంలో ఇంగ్లాండు దేశము విదేశాలలో పెట్టుబడిని పెట్టినందువల్ల 30 కోట్ల పౌండ్లు లేక సుమారుగా 400 కోట్ల రూపాయలు లాభం వచ్చింది విదేశాలలో పెట్టిన పెట్టుబడితో సగం పెట్టుబడి భారతదేశంలోనే పెట్టారు సామ్రాజ్యవాదమంటే అర్థం ముడిసరుకును కొనడం తయారైన సరుకును అమ్మడం కాదు పెట్టుబడితో ఆయా దేశాల్లో వ్యాపార రంగాన్ని ప్రారంభించటం కూడా కదా రాజకీయ దృష్టితో అమెరికా రాజ్యాల్ని సంపాదించలేక పోయినా గానీ ఆర్థిక సామ్రాజ్యాన్ని మాత్రం స్థాపించింది ముఖ్యంగా మొదటి ప్రపంచ యుద్ధానంతరం అమెరికా దేశం నుండి పెట్టుబడి పెట్టుబడిదారులు శీఘ్రాతి శీఘ్రంగా విదేశాలకు చేరడం మొదలైంది ఎలాగంటే -

క్రీ శకం 1923 - 2 670 లక్షల డాలర్లు (70 10 కోట్ల రూ )
క్రీ శకం 1924 - 9 970 లక్షల డాలర్లు (299 1 కోట్ల రూ )
క్రీ శకం 1925 - 10 860 లక్షల డాలర్లు (325 8 కోట్ల రూ )
క్రీ శకం 1926 - 11 450 లక్షల డాలర్లు (343 5 కోట్ల రూ )
క్రీ శకం 1927 - 15 670 లక్షల డాలర్లు (470 1 కోట్ల రూ )

## భారతదేశము

బ్రిటను వ్యాపారం చేసుకునేటందుకు భారత దేశంతో సంబంధాలు పెట్టుకుంది ఆ కాలంలో ఆంగ్లేయ వ్యాపారులు- ఈస్టిండియా కంపెనీ ద్వారా ఒక ప్రాంతపు సరుకును రెండవ ప్రాంతానికి పంపి లాభాన్నార్జించేది నెమ్మది నెమ్మదిగా భారతీయ బలహీనతలను ఆసరాగా తీసుకుని అది దేశాన్ని పాలించటం మొదలుపెట్టింది వ్యాపార భావంతోనే అది దేశ పాలనను కొనసాగించింది ఈ వ్యాపార భావ ఫలస్వరూపాన్నే మనం బెంగాల్లో చూస్తున్నాము కంపెనీ పరిపాలన మొదలు పెట్టడానికి (క్రీ శకం 1864 65లో) ప్రజల నుండి దేశీయ సర్కారుకు వచ్చిన శిస్తు 10 000 పౌండ్లు (నేటి విలువను బట్టి 1 06 34 000 రూపాయలు) ఉండేది కాని కంపెనీ పరిపాలన కొనసాగించిన మొదటి సంవత్సరంలో ప్రజలు కంపెనీకి కట్టిన శిస్తు 14 70 000 పౌండ్లు- అంటే $1^3/4$ రెట్లు అయ్యింది ప్లాసీయుద్ధము తరువాత తొమ్మిది సంవత్సరాలలో (క్రీ శకం 1757-66) కంపెనీకి 60 లక్షల పౌండ్లు లేక 8 కోట్ల రూపాయల బహుమానాలు లభించినవి వ్యక్తులకు లభించే నజరానాలు ఇవి గాక ఇంకా వేరుగా ఉండేవి అప్పటి నుండి కంపెనీ పరిపాలనా కాలంలో ఆ శిస్తు ఏ విధంగా పెరిగిందోనన్న విషయం క్రింది అంకెల ద్వారా తెలుస్తుంది •

| | |
|---|---|
| 1764-65 | 1 18 000 పౌండ్లు |
| 1765-66 | 14 70 000 పౌండ్లు |
| 1790-91 | 26 80 000 పౌండ్లు |
| 1822-23 | 1 26 00 000 పౌండ్లు |
| 1857-58 | 1 72 00 000 |

అంటే కంపెనీ యొక్క 93 సంవత్సరాల కాలంలో బెంగాల్ శిస్తు 20 రెట్లు పెరిగిందన్నమాట ఎంత పెద్దమొత్తంలో బేరము చేశారు ఈ విధంగా ప్రజలను పీల్చి పిప్పిచేయటం ఫలితంగానే కంపెనీ పరిపాలన కొనసాగిస్తున్న ఆరవ సంవత్సరంలోనే (క్రీ శకం 1770వ సంవత్సరంలో) బెంగాల్‌లో ఒక భయంకరమైన కరువు వచ్చింది దాని వలన బెంగాల్లో ఒక కోటి ప్రజలు ఆకలితో అలమటించి చనిపోయారు క్రీ శకం 1770 నుండి 1900వ సంవత్సరాల వరకు అంటే 130 సంవత్సరాల కాలంలో భారతదేశంలో 22 పెద్ద కరువు కాటకాలు వచ్చినవి గత మూడు శతాబ్దాల కాలంలో జరిగిన యుద్ధాః న్నింటిలో మరణించిన ప్రజలకంటే ఎక్కువ ప్రజలు ఈ కరువుల వలన చనిపోయారు

సామంతవాద బ్రిటను దేశంలో వ్యాపార పరిస్థితి ఇది 19వ శతాబ్దం నుండి ఆవిరి యంత్రాల యుగం ప్రారంభమయ్యింది కార్ఖానాలను తెరవడంలో బ్రిటను ఇతర దేశాలన్నింటికీ అగ్రగామి అయ్యింది ఇంగ్లాండు దేశానికి ఈ కార్ఖానాలన్నింటినీ తెరవడానికి పెట్టుబడిలా వచ్చింది? దీనికి సమాధానం ఈస్టిండియా కంపెనీకి వచ్చిన నజరాలను పన్నును పరిశీలించినట్లయితే మనకు చాలా బాగా అర్థమవుతుంది 19వ శతాబ్దారంభంలో కంపెనీ ద్వారా భారతదేశం నుండి ఇంగ్లాండుకు ఏటా 3 లక్షల పౌండ్లు (4 కోట్ల రూపాయలు) ధనం చేరుకుంటుండేది తరువాత ఆ దేశ పెట్టుబడిని పెంచే ఈ ద్వారం ఇంకా బాగా తెరచుకోవడం మొదలయ్యింది

1835-39 - 53 47 000 పౌండ్లు (7 కోట్ల రూ )

1855-59 - 77 30 000 పౌండ్లు (10 కోట్ల రూ )

ఇది కంపెనీ ఆదాయానికి సంబంధించిన విషయం ఇదే కాకుండా వ్యక్తుల ఆదాయం వేరే వున్న సంగతి తెలుసుకోవాలె

వ్యాపార వాదియైన బ్రిటను పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరించే ప్రధాన దేశమయినప్పటి నుండీ భారత దేశం నుండి ఇంగ్లాండుకు తయారైన సరుకు తక్కువ ఎగుమతి అయ్యేది మరి ఇంగ్లాండు నుండి భారతదేశానికి తయారైన సరుకు ఎక్కువ దిగుమతి అయ్యేది.

బ్రిటను దిగుమతులు

| | |
|---|---|
| క్రీ శకం 1814 -12 66 608 ధానులు | 8 18 208 గజాలు |
| క్రీ శకం 1821 - 5 34 495 ధానులు | 1 91 38 726 గజాలు |
| క్రీ శకం 1828 - 4 22 504 ధానులు | 4 28 22 077 గజాలు |
| క్రీ శకం 1835 - 3 06 086 ధానులు | 5 17 77 277 గజాలు |

అంటే ఈ ఇరువది సంవత్సరాల కాలంలో భారతదేశం నుండి బ్రిటనుకు ఎగుమతయ్యే వస్త్రము నాల్గవ వంతుకు తగ్గిపోయింది కాని ఇంగ్లాండు నుండి భారతదేశానికి దిగుమతి అయ్యే వస్త్రం 60 రెట్లు కంటే కూడా ఎక్కువ అయ్యింది ఇదే సంగతి పట్టు ఉన్ని వస్త్రాల విషయంలో కూడా నాటికి భారతదేశంలో తయారైన సరుకు ఇంగ్లాండు వెళ్లడం పూర్తిగా ఆగిపోవడం మనం చూస్తూనే ఉన్నాం దీని తర్వాత భారతదేశం బ్రిటను పెట్టుబడిదారులకు ముడిసరుకు సరఫరా చేసే దేశంగా తయారయ్యింది ప్రతి సంవత్సరం భారతదేశం నుండి ఇంగ్లాండుకు ఎగుమతి అయ్యే పత్తి జనపనార ధాన్యానికి సంబంధించిన ఈ క్రింది అంకెల ద్వారా మనకు తెలుస్తుంది

| సంవత్సరము | పత్తి | జనపనార | ధాన్యము |
|---|---|---|---|
| 1849 | 17 75 309 పౌండ్లు | 68 717 | 8 58 691 |
| 1858 | 43 01 768 పౌండ్లు | 3 03 292 | 37 90 374 |
| 1901 | 1 01 29 717 పౌండ్లు | 1 08 77 756 | 1 40 69 509 |

19వ శతాబ్దంలో మూడు వంతులు పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద రూపంగా పరిణతి చెందకముందు భారతదేశము ఇంగ్లాండు కొరకు కేవలం ముడిసరుకు

పంపడానికి మంచి మార్కెట్టుగా రూపొందింది కాని బ్రిటను దేశము సామ్రాజ్యవాదం వైపుకు మొగ్గటం మొదలయ్యింది ఏకాధిపత్యంతోపాటు బ్రిటను పెట్టుబడి భారతదేశం రావడం మొదలయ్యింది అప్పటి నుండి భారతదేశంలో కూడా అనేక కార్ఖానాలు స్థాపించబడ్డాయి 1876 నుండి బట్టల మిల్లుల సంఖ్య ఎలా పెరిగిందో చూడండి -

| సంవత్సరం | మిల్లులు | మగ్గాలు | పెట్టుబడి |
|---|---|---|---|
| 1876 | - | 9 139 | - |
| 1913 | 172 | 94 136 | - |
| 1932 | 340 | 1 186 407 | - |
| 1934 | 350 | - | 36 46 కోట్ల లక్షలపౌండ్లు |
| 1938 | 384 | - | 37 90 కోట్ల రూ |

**భారతదేశంలో తయారైన వస్త్రము**

| | |
|---|---|
| 1899 | 10 కోట్ల లక్షల పౌండ్లు |
| 1914 | 27 కోట్ల లక్షల పౌండ్లు |
| 1931 | 59 కోట్ల పౌండ్లు |

**జనపనార**

| సంవత్సరం | మిల్లులు | మగ్గాలు | రాట్నాలు |
|---|---|---|---|
| 1876-80 | 22 | 4 946 | 70 840 |
| 1913-14 | 64 | 36 050 | 7 44 289 |
| 1930 | 100 | 61 834 | 12 24 782 |
| 1935 | 100 | 63 000 | 12 79 000 |
| 1938 | 105 | 67 000 | 13 38 000 |

ఇనుము సంగతి ? క్రీ శకం 1907లో టాటా వాళ్లు ఇనుము ఉక్కు పరిశ్రమను జంషెడ్‌పూర్‌లో స్థాపించారు బెంగాల్ ఇనుము ఉక్కుపరిశ్రమ క్రీ శకం 1925లో ఈ కంపెనీతో కలిసిపోయింది ఇది కాకుండా భద్రావతి (మైసూర్) మున్నగు కార్ఖానాలు ఉన్నవి టాటా కార్ఖానాల్లో ఉత్పత్తి ఈ విధంగా పెరిగింది

| సంవత్సరము | ముడి ఇనుము | ఉక్కు |
|---|---|---|
| 1914 | 2 40 000 టన్నులు | 70 000 టన్నులు |
| 1930 | 11 400 00 టన్నులు | 6 16 000 టన్నులు |
| 1939 | 18 38 000 టన్నులు | 28 75 000టన్నులు |

బొగ్గు

| | |
|---|---|
| క్రీ శకం 1913 | 1 కోటి 62 లక్షల టన్నులు |
| క్రీ శకం 1919 | 2 కోట్ల26 లక్షల టన్నులు |
| క్రీ శకం 1929 | 2 కోట్ల 30 లక్షల టన్నులు |
| క్రీ శకం 1939 | 2కోట్ల 77 లక్షల టన్నులు |

జనపనార బొగ్గు పరిశ్రమలలో చాలా వరకు ఆంగ్లేయ కంపెనీల చేతుల్లోనే ఉండేవి భారతదేశంలో క్రీ శకం 1916లో 36 /2 కోట్ల పౌండ్లు లేక 575 కోట్ల రూపాయల పెట్టుబడిని పెట్టారు 1931-32 నాటికి అట్టి 1082 కోట్ల రూపాయలు అంటే సుమారుగా రెండు రెట్లు అయ్యింది క్రీ శకం 1934లో భారతదేశంలోని యంత్రాలు మిల్లుల్లో పెట్టిన పెట్టుబడిలో సగం పెట్టుబడి ఆంగ్లేయులది యుద్ధానంతరం ఆంగ్లేయుల పెట్టుబడి ఎట్లా పెరిగిందో చూడండి

| సంవత్సరము | కంపెనీలు | పెట్టుబడి |
|---|---|---|
| 1922-23 | 720 | 4 870 లక్షల పౌండ్లు |
| 1931-32 | 911 | 7 560 లక్షల పౌండ్లు (1008 కోట్ల రూపాయలు) |

పెట్టుబడి వివరణ ఈ విధంగా ఉంది

| | కంపెనీలు | పెట్టుబడి |
|---|---|---|
| బ్యాంకులు రుణాలు | 29 | 993 లక్షల పౌండ్లు |
| నౌకా | 18 | 413 లక్షల పౌండ్లు |
| బీమా | 143 | 413 లక్షల పౌండ్లు |
| రైల్వే | 18 | 804 లక్షల పౌండ్లు |
| వ్యాపారము | 359 | 3 098 లక్షల పౌండ్లు |
| తేయాకు | 180 | 282 లక్షల పౌండ్లు |
| ఆహారపదార్థాలు | 34 | 1 134 లక్షల పౌండ్లు |
| జనపనార | 5 | 28 లక్షల పౌండ్లు |

ఒక అమెరికన్ ప్రొఫెసర్‌గారు భారతదేశంలో బ్రిటిష్ పాలకుల స్వార్థాన్ని గూర్చి ఈ విధంగా వ్రాశారు (Imperialism & world politics by parkert moon 1939 page 291)

(ఆసియా ఆఫ్రికాలతో యుద్ధం చేసేటప్పుడు ఈ ధనం ఖర్చయింది ) పబ్లికు రుణంలోని అధికభాగము ఆంగ్లేయ పెట్టుబడిదారులది వారి పెట్టుబడి 350 కోట్ల డాలర్లు (సర్ జార్జ్‌పెస్‌గారి కధనం ప్రకారం యుద్ధానికి ముందు భారతదేశంలో 3790 లక్షల పౌండ్ల ఆంగ్లేయుల పెట్టుబడి ఉంది). 634 విదేశీ కంపెనీలతో అధిక భాగం కంపెనీలు ఆంగ్లేయులవి ఈ కంపెనీలలో 250 కోట్ల డాలర్లు పెట్టుబడి ఉంది భారతదేశంలో సమాయత్త పరచిన 5114 కంపెనీలలోని ఒక కోటి డాలర్ల పెట్టుబడిలో ఎక్కువ భాగం పెట్టుబడి ఆంగ్లేయులదే

ఇక వ్యాపారాన్ని పరిశీలిద్దాం బ్రిటను ప్రతి ఏటా ఇండియాకు 1 కోటి డాలర్ల విలువగల సరుకుని అమ్మేది ఇది ఇంగ్లాండు చేసే ఎగుమతి వ్యాపారంలో 1/10వ వంతు మరి హిందూ దేశము నుండి బ్రిటను 40 కోట్ల డాలర్ల విలువగల ముడి సరుకును కొంటుంది భారతీయ ఎగుమతులలో అది 1/10 వ వంతు ఇంగ్లాండు బట్టల మిల్లుల యజమానులకు సంవత్సరానికి 22 /2 కోట్ల డాలర్లు 67 /2 కోట్ల రూపాయలు) ఇంకా ఇనుము ఉక్కు రైళ్ళు మోటరు ఇంకా ఇతర యంత్రాల నుండి 10 కోట్ల డాలర్ల ధనం భారతదేశం నుండి మిగులుతుంది 12 కోట్ల డాలర్ల విలువగల తేయాకు కోట్ల కొలది విలువగల జనపనార పత్తి చర్మము తదితర వస్తువులను ఎగుమతి చేసే వ్యాపారం కూడా ఆంగ్లేయ కంపెనీల చేతుల్లోనే ఉంది

ఆర్థిక లాభము మరియు వ్యాపారం జరిపేటందుకు ఆంగ్లేయులు తమ రాజ్యాన్ని విస్తరింపచేశారన్న విషయాన్ని గూర్చి మూన్ ఈ విధంగా వ్రాశాడు

ఎవరైనా భారతీయ రాజు నిస్సంతానుడయితే బ్రిటిష్ పాలకులు ఆ రాజ్యాన్ని తీసుకుని తమ సామ్రాజ్యంలో కలుపుకునేవారు కాని సిపాయి తిరుగుబాటు తరువాత ఈ పాలసీని ఎత్తివేశారు అయినాగానీ అనేక సంస్థానాలు ఉన్న భారతదేశంలోని అనేక ప్రాంతాలు బ్రిటీషు వారి ఆధీనంలోకి వచ్చినవి ఆ వివరాలను గమనించండి

| | | |
|---|---|---|
| కొత్త ప్రదేశము | 1861-1871 | 4 000 చదరపుమైళ్ళు |
| - | 1871-1881 | 15 000 చదరపు మైళ్ళు |
| - | 1882-1891 | 90 000 చదరపుమైళ్ళు |
| - | 1891-1901 | 1 33 000 చదరపుమైళ్ళు |

క్రీ శకం 1901 తరువాత బ్రిటిష్ సామ్రాజ్యాభివృద్ధి వేరొక రూపాన్ని సంతరించుకుంది మహారాజులు రాజులు నిజాంనవాబు ఇంకా ఇతర దేశీయ పాలకులు ఇపుడు భగవంతుని దయతో కాకుండా ఇంగ్లాండు దయతో పరిపాలించేవారు వారి నిరంకుశ పరిపాలన బ్రిటీషు వారి మద్దతు మీద ఆధారపడి ఉండేది కనుక ఈ దేశీయ పాలకులు బ్రిటీషు పాలక యంత్రాంగాన్ని తమకు అత్యంత ఉపయోగకరమైన పాలనా యంత్రాంగాన్ని పరిగణించేవారు

క్రీ శకం 1857లో సామ్రాజ్యవాద ఉదయ బాల భాస్కరుడులాంటి మహారాణి విక్టోరియాను భారత సామ్రాజ్ఞిగా చేయడానికి పార్లమెంటు ఆమోద ముద్రను ఇప్పించాదు "ఇంగ్లాండు దేశరాణి ప్రాచ్యదేశాల్లో అత్యంత శక్తి సంపన్నమయిన దేశానికి (భారత కూడా రాణి అయ్యింది"– ఇలా ప్రకటన చేయటానికి పార్లమెంటు తన ఆమోద ముద్ర నిచ్చింది ఈ ఉద్దేశ్యంతోనే క్రీ శకం 1911లో జార్జిరాజు మేరిరాణి భారతదేశం వచ్చారు ప్రాచ్యదేశాలకు అలవాటైన అట్టహాసం తళుకు బెళుకులతో భారతదేశ ప్రాచీన రాజధాని ఢిల్లీలో విక్టోరియా మహారాణికి పట్టాభిషేకం జరిగింది ఢిల్లీని ఓడించి ఇంగ్లాండు రాజ్యాధికారాన్ని చేపట్టిందని ప్రపంచానికి తెల్పటానికే పట్టాభిషేక మహోత్సవాన్ని కళ్లను మిరిమిట్లుగొల్పేటంత వైభవోపేతంగా జరిపారు ప్రజాస్వామ్యము రాజకీయ స్వాతంత్ర్యానికి జన్మభూమి అయిన గ్రేటు బ్రిటను ఈ విధంగా మృతప్రాయమైన ప్రాచ్య సంప్రదాయ (బాహ్య ప్రదర్శన)లను పునర్జీవింప చేయటం ఢిల్లీ చారిత్రక దర్బారులోని కొంతమంది తత్వవేత్తలకు మంచిగ అనిపించలేదు

తాము భారతదేశం మంచికోరే వారమని ఇంగ్లీషు వారు వేయించిన చాటింపును గూర్చి అమెరికా దేశస్తుడు మూన్ (మూన్ పేజీ 300) ఈ విధంగా చెప్పాదు

యుద్ధంలో జయించటానికి భారతదేశం 150 కోట్ల పౌండ్లు (1200 కోట్ల రూపాయలు) 8 లక్షల సైనికులను 4 లక్షల కూలీలను తమ దేశానికి మద్దతు ఇచ్చేటందుకు పంపిందని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు అభిమానంతో చెప్పాలనుకునేవారు ఈ విషయం తప్పకుండా చెప్పతగ్గ విషయమే దీన్ని అమాయకత్వం అనుకోవడానికి మాత్రం వీలులేదు ఎందుచేతనంటే పట్టణాలలోని శిక్షిత వ్యక్తులతో ఏమి సంబంధం లేని తరగతి ప్రజల నుండి జాతుల నుండి వారు సైన్యాన్ని ఎన్నిక చేసుకునేవారు వారికి మన పాలకులు ఇచ్చింది కాదుగాని బ్రిటీష్ పాలకులు నియంతృత్వ శాసనానికి భయపడి ఆర్థిక సహాయం చేశారు కొంతమంది మన దేశీయ రాజులు ఎక్కువ మొత్తం సహాయం చేశారు మెకడానల్డ్ మాటల్లో చెప్పాలంటే అటువంటి ఆర్థిక సహాయానికి

కారణం- "తమ స్వేచ్ఛాయుత పరిపాలన బ్రిటీష్ వారి ఆధిపత్యం పైన ఆధారపడి ఉన్నదని వారు అనుకునేవారు

పెట్టుబడిదారీ దేశమైన బ్రిటను భారతదేశాన్ని దోచుకుంటుందని చెప్పే వర్ణనను ముగించే ముందు ఇంకొక్కసారి బ్రిటీషు వారి శాసన వ్యయ వర్ణన చేయడం తప్పనిసరి భారతదేశంలో ఒప్పందాలు చేసుకునేటప్పుడు ఆంగ్లేయ ఉద్యోగస్తులు తమ దేశ ఆర్థిక స్వార్థాన్ని పదిలపరచటానికి ప్రయత్నం చేశారని నిస్సందేహంగా చెప్పవచ్చు క్రీ శ 1876 నుండి 1929 వరకు పరిపాలనా వ్యయం పెరిగిన విషయం క్రింద ఇచ్చిన అంకెల ద్వారా స్పష్టమౌతుంది -

| | సైన్యము (ప్రతి సైనికునికి రూపాయలలో) | | ప్రజాహితం ప్రతి వ్యక్తికి రూపాయలు |
|---|---|---|---|
| 1876 | 1 860 | - | 159 |
| 1886 | 2 108 | - | 166 |
| 1896 | 2 142 | - | 201 |
| 1906 | 2 462 | - | 277 |
| 1912 | 2 524 | - | 302 |
| 1921 | 4 511 | - | 880 |
| 1929 | 4 210 | - | |

సైనిక పరిపాలనా విభాగంలో పెద్ద పెద్ద ఉద్యోగస్తులలో చాలా మంది ఆంగ్లేయులే ఉండేవారు సైనికులకు కావలసిన పరికరాలు కూడా సాధారణంగా బ్రిటన్ నుండే వచ్చేవి ఇందువలన ఎవరికి ఎక్కువ లాభమో మనం సులభంగా తెలుసుకోవచ్చు.

## సామ్రాజ్యవాదానికి కారణాలు మరియు సహాయకులు

మొదటి నుండి తర్కవితర్కములు చేసిన తరువాత సామ్రాజ్యవాదాన్ని అనుసరించలేదు కాని ఆర్థికము వల్ల ఆర్థిక పరిస్థితుల నుండి ఉద్భవించిన రాజకీయ

పరిస్థితులు సామ్రాజ్యవాదమునకు అవకాశం కల్గించాయి ప్రాచీన వ్యవస్థ మారిపోయింది క్రొత్త అవకాశము క్రొత్త ఆధారం తప్పకుండా కనపడటం మొదలయ్యింది

## యంత్రములు

పారిశ్రామిక విప్లవం తీసుకు వచ్చిన అనేక క్రొత్త అన్వేషణల నుండి మొదట ఎక్కువ లాభం పొందిన దేశం గ్రేటు బ్రిటను ఇతర దేశాలు ఇంకా చేతి పనులు చేస్తున్న కాలంలోనే ఇంగ్లాండు ఆవిరి యంత్రాలు మిషన్లతో పని చేయనారంభించింది అపుడు దానికి 'పోటీ భయము లేకపోయింది ఇతర దేశాలు మిషన్లనుపయోగించటానికి సుముఖంగా ఉండేవి కావు పెట్టుబడి కొరత ఇందుకు కారణమయ్యింది 19వ శతాబ్దానికి ముందు బ్రిటీషు పరిశ్రమలతో పోల్చి చూచినట్లయితే మూడువంతుల ప్రపంచంలో పరిశ్రమలు లేనట్లే లెక్క క్రీ శ 1870లో ఇంగ్లాండులో ప్రపంచంలోని 60% ఇనుమును ఉత్పత్తి చేసేది సగం నూలు వస్త్రాలు అక్కడే తయారయ్యేవి దానితో విదేశాల్లో పోటీకి నిలబడే దేశం లేకపోయింది కాని 19వ శతాబ్దపు చివరి భాగంలో పరిస్థితి తారుమారయ్యింది జర్మనీ అమెరికా ఫ్రాన్సు ఇంకా ఇతర ఐరోపా దేశాలలో కూడా పరిశ్రమలు బాగా ముందుకు వచ్చినవి ఇపుడు ఇంగ్లాండు దేశ ఇనుప పరిశ్రమ ఇతర దేశాల ఇనుప పరిశ్రమ కారణంగా వెనుకబడింది 19వ శతాబ్ద చివరి భాగంలో అమెరికాది అగ్రస్థానమయ్యింది ఇంగ్లాండుది రెండవ స్థానమయ్యింది అది ఎలా జరిగిందో ఈ క్రింది అంకెల వలన మనకు తెలుస్తుంది

**ముడి ఇనుము లక్షల టన్నులు**

| సంవత్సరం | 1870 | 1896 | 1897 | 1903 |
|---|---|---|---|---|
| బ్రిటను | 59 60 | 86 6 | 87 66 | 89 35 |
| అమెరికా | 16 70 | 86 23 | 96 53 | 180 09 |
| జర్మనీ | 13 9 | 62 3 | 67 3 | 96 6 |

అంటే క్రీ శ 1870 నుండి 1903కు మధ్య కాలంలో బ్రిటనులో ఇనుము ఉత్పత్తి కేవలం 52% పెరిగితే అమెరికాలో 966% పెరిగింది జర్మనీలో 609% పెరిగింది

ఈ విధంగా బట్టల మార్కెట్టులో కూడా అమెరికా (జపాను కూడా) బ్రిటన్‌తో పోటీ పడేది ఆయా దేశాల బట్టల పరిశ్రమ ఏ విధంగా పెరిగిందో ఈ క్రింద వ్రాసిన అంకెల ద్వారా తెలుస్తుంది

| క్రీ శకం | 1870-80 | 1880-90 | 1890-1900 |
|---|---|---|---|
| బ్రిటను | 19 | 18 | 3 |
| అమెరికా | 29 | 42 | 50 |
| ఐరోపా | 33 | 53 | 25 |

ఇదే విధంగా ఎగుమతుల విషయంలో కూడా జరిగింది క్రీ శ 1870 నుండి 1900 సంవత్సరాల మధ్య కాలంలో అంటే 30 సంవత్సరాల కాలంలో అమెరికా ఎగుమతులు నాల్గు రెట్లు పెరిగితే జర్మనీ ఎగుమతులు రెండు రెట్లు పెరగగా ఇంగ్లాండు ఎగుమతులు కనీసం సగం కూడా పెరగలేదు (45%)

దీని పర్యవసానం ఏమిటంటే మార్కెట్టులో తీవ్రమయిన పోటీ ఏర్పడింది ప్రతి పెద్ద పారిశ్రామిక దేశము కూడా బట్టలు ఇనుము ఉక్కు ఇతర సరుకులను తన అవసరాలకు మించి ఎక్కువ ఉత్పత్తి చేసేది అన్ని దేశాల వద్ద సరుకు నిల్వలు పెరిగిపోయాయి కాని ఏ పారిశ్రామిక దేశం కూడా ఇతర దేశ సరుకును తన దేశంలో అమ్మకానికి ఇష్టపడేది కాదు ఇంగ్లాండు కాకుండా ఇతర దేశాలన్నీ కూడా తమ హద్దుల దగ్గర అక్రాయి విభాగాన్ని తెరవడంలో ఉద్దేశ్యము విదేశీ సరుకును ప్రియము చేయటమే అంతరంగిక కలహాల తరువాత అమెరికా తన దేశంలో క్రొత్తగా తలెత్తిన పరిశ్రమను రక్షించుకోవటం కోసం అక్రాయి డ్యూటీని విధించినది 1890-1897 మధ్య కాలంలో ఈ అక్రాయిని ఇంకా ఎక్కువ చేసింది రష్యా కూడా క్రీ శ 1877 నుండి అక్రాయి పెంచటం మొదలు పెట్టింది 1879లో జర్మనీ 1882లో ఫ్రాన్సు ఇంకా ఇతర దేశాలు వీరిని అనుకరించారు ఫ్రాన్సు ప్రధానమంత్రి ఫేరీ క్రీ శ 1885లో ఈ పరిస్థితిని గూర్చి ఈ విధంగా వర్ణించారు

మా భారీ పరిశ్రమలకు ఏ వస్తువుల కొదువ ఉంది? వాటికి ఉన్న కొరత అల్లా మార్కెట్టు అమెరికా అక్ట్రాయిని సమర్ధిస్తుంది గనుక ఆ సమర్ధించటం కూడా తారాస్థాయికి చేరుకుంది గనుక జర్మనీ కూడా తన దేశ ఎల్లల వద్ద అక్ట్రాయి అనే గోడను నిలబెట్టుచున్నది "

ఇపుడు ఈ చీకటి సమయంలో కేవలం ఆక్రమిత దేశాల నుండే ప్రకాశ కిరణాలు ప్రసరిస్తుండేవి ఒక ఆంగ్లేయ సామ్రాజ్యవాది తన గ్రంథం తూర్పు ఆఫ్రికా దేశాలలో మన సామ్రాజ్యాభివృద్ధి లో క్రీ శ 1893లో ఈ విధంగా వ్రాశారు

మన స్వేచ్ఛావ్యాపార నీతిననుసరించి వ్యాపారం కొనసాగినంత వరకు మనం తప్పకుండా మార్కెట్టులను వెదకవలసి ఉంటుంది కారణం అక్ట్రాయి అనే విరోధి వలన అంతకుముందు మనకు ప్రాప్తించిన మార్కెట్టు మూతపడుతుంది మన సరుకును కొనే మన పెద్ద పెద్ద వలసదేశాలు ఇపుడు మన వ్యాపారానికి విరోధులు అవుతున్నాయి "

ఐరోపా 19వ శతాబ్దాంతానికి తమ దగ్గర నిల్వ సరుకును అమ్మటం కోసం మార్కెట్టును వెదుక్కుంటూ సామ్రాజ్య విస్తరణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది దీని పర్యవసానముగా ఏర్పడిన చిన్నా పెద్దా సామ్రాజ్యాల విస్తీర్ణాన్ని ఈ క్రింది విధంగా గమనించగల్గుతున్నాము

| | ఆఫ్రికా | ఆసియా | పసిఫిక్ మహాసాగరం | అమెరికా | మొత్తం చ మై |
|---|---|---|---|---|---|
| బ్రిటను | 42 03 000 | 2 16 000 | 30 79 000 | 40 08 000 | 1 36 16 000 |
| పోర్చుగీస్ | 9 27 000 | 7 000 | 1 600 | – | 9 36 000 |
| ఫ్రెంచ్ | 37 73 000 | 3 17 000 | 10 000 | 36 000 | 64 00 000 |
| బెల్జియమ్ | 9 31 000 | 7 000 | – | – | 9 37 000 |
| అమెరికా | 37 000 | 1 22 000 | – | 7 52 000 | 9 11 000 |
| హాలెండు | – | – | 7 34 000 | 55 000 | 7 89 000 |
| ఇటలీ | 78 000 | – | – | – | 7 80 000 |
| జపాన్ | – | 86 000 | 28 000 | 1 14 000 | 2 87 42 000 |

సామ్రాజ్యవాద విస్తరణ గతిని తెలుసుకొనటానికి ఇంగ్లాండు ఉదాహరణను తీసుకోండి క్రీ శ 1860లో బ్రిటీషు సామ్రాజ్య ఆధీనంలో 25 లక్షల చదరపు మైళ్లు విస్తీర్ణము కల్గిన దేశాలుండేవి నాటి జన సంఖ్య 14న్నర కోట్లు కాని 1900వ సంవత్సరం నాటికి ఆ దేశ విస్తీర్ణం 136 లక్షల చదరపు మైళ్లు ఫ్రెంచి దేశ సామ్రాజ్య విస్తరణను చూడండి

| సంవత్సరం | చదరపుమైళ్లు | జనసంఖ్య |
|---|---|---|
| 1860 | 2 00 000 | 34 00 000 |
| 1880 | 7 00 000 | 75 00 000 |
| 1900 | 37 00 000 | 5 64 000 |
| ప్రపంచ యుద్ధం తరువాత | 64 00 000 | 5 90 000 |

ప్రపంచ యుద్ధం తరువాత ఓడిపోయిన దేశాల ఆధీనంలోనున్న వలస దేశాలను పంచి పెట్టడం జరిగింది ఆ పంపిణీలో ఎక్కువ వాటా బ్రిటను ఫ్రాన్సుకు లభించినది పశ్చిమ ఆసియాలో టర్కీల ఆధీనంలోనున్న పాలస్తీనా ఇరాన్ ఆంగ్లేయుల ఆధీనములోనికి వచ్చింది సిరియా ఫ్రాన్సు ఆధీనంలోకి వచ్చింది మిగిలిన వలస దేశాల పంపిణీని చూడండి

| | ఆఫ్రికా | విస్తీర్ణము | జన సంఖ్య |
|---|---|---|---|
| ట్యాగోలాండ్ | బ్రిటీషు టోగోలాండ్ | 12 600 | 1 85 000 |
| | ఫ్రెంచ్ టోగోలాండ్ | 22 000 | 7 47 000 |
| కెమరోన్ | బ్రిటీషుకెమరోన్ | 31 000 | 1 50 000 |
| | ఫ్రెంచ్ కెమరోన్ | 1 66 000 | 27 71 000 |
| జర్మనీ | టాంగానికా | 3 65 000 | 41 25 000 |
| తూర్పు ఆఫ్రికా | బెల్జియం | 21 235 | 30 00 000 |

## రవాణా సౌకర్యాలు

యూరోపియుల పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద రూపాన్ని సంతరించుకొనటంలో 19వ శతాబ్దపు తుది భాగంలో అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు చాలా తోడ్పడినవి అని చెప్పవచ్చు వలస దేశాలలో పండిన పంటల మీద లాభాలను సంపాదించటానికి ఆవిరితో నడిచే ఓడల అవసరం కల్గింది ఆసియా ఆఫ్రికాలోని సుదూర ప్రాంతాలకు సైన్యాన్ని చేరవేయటానికి రైళ్లు కావలసి వచ్చింది. వలస దేశాలను ఆక్రమించుకొన్న ఆక్రమిత దేశాలలో సన్నిహితంగా ఉంచేటందుకు ఫోన్ల అవసరం ఏర్పడింది ఆవిరితో నడిచే ఓడలు రైళ్లు ఇంజన్లు టెలిఫోన్లను ఇంతకుముందే కనిపెట్టడం జరిగినాగానీ 19వ శతాబ్దం చివరిలో వీటి వ్యాప్తి జరిగినంతగా ఇంతకుముందెన్నడూ జరగలేదని క్రింద ఇవ్వబడిన లెక్కల ద్వారా తెలుస్తుంది

| | 1850 | 1900 |
|---|---|---|
| రైల్వే (వెయ్యి మైళ్లు) | 24 | 500 |
| ఆవిరితో నడిచే ఓడలు | 25 | 77 |
| టెలిఫోను వెయ్యి మైళ్లు | 5 | 1180 |

## ముడిసరుకు అవసరం

ఉష్ణదేశాల నుండి సమశీతోష్ణ దేశాల నుండి పారిశ్రామిక దేశాలకు ముడి సరుకు అవసరం ఏర్పడింది హిందూ దేశం నుండి ఏ విధంగా ముడిసరుకు ఇతర దేశాలకు ముఖ్యంగా బ్రిటనుకు ఎగుమతి అవ్వసాగిందో ఇంతకుముందే మేము చెప్పాము మొదట బ్రిటను పొడుగు పింజ పత్తిని అమెరికా నుండి కొనుగోలు చేసేది. కాని అమెరికా స్వయంగా నూలు వస్త్రాలను తయారు చేయటం మొదలు పెట్టినపుడు బ్రిటను పొడుగు పింజ పత్తిని అమ్మే బాధ్యతను ఈజిప్టుకు అప్పగించింది క్రీ శ. 1865లో ఈజిప్టు 348 వేల మణుగుల పత్తిని పండించినది అదే 1890లో 9 రెట్లు

అయ్యింది రబ్బరు కోకో తేయాకు పంచదార కొబ్బరికాయలు కూడా వారికి కావలసి వచ్చినవి ఆ వస్తువులను సంపాదించటానికిగాను కాంగో మలయా శ్రీలంక జావా దక్షిణ మహాసాగరంలోని అనేక ద్వీపాలకు బ్రిటను బానిసత్వమనే సంకెళ్ళను బిగించినది ఎరువుల తయారీకి ఉపయోగపడే పాస్పేట్ కోసం ఫ్రాన్సు ఉత్తర ఆఫ్రికాలోనే తన వలసలను గట్టిగా పట్టుకు కూర్చుంది ఇదే విధంగా టిన్ను కోసం ఫ్రాన్సు దక్షిణ చైనా మీద తన అధికారాన్ని పెట్టి ఉంచింది ట్రాన్స్‌వాల్‌లో బంగారు గనులున్నవి అందుచేత బ్రిటను ట్రాన్స్‌వాల్‌ను జయించటం తప్పనిసరి అని అనుకున్నది ఇనుము బొగ్గు పత్తి చైనాలో ఎక్కువ దొరుకుతవి గనుక జపాను చైనాను ఆక్రమించసాగింది చమురు అంతర్జాతీయ తగాదాలకు ఒక ముఖ్య కారణమని చెప్పవచ్చు. మోసల్ ఇరాన్ బర్మాలో చమురు బావులు ఉన్నంతవరకు ఈ చిన్న దేశాలు తమ ఆత్మరక్షణను తాము చేసుకోనంత కాలం ఇవి సామ్రాజ్యవాద దేశాల ఉక్కు పిడికిళ్ల నుండి విముక్తి పొందే అవకాశం లేదు

పెట్టుబడి తన స్వదేశాన్నుండి ఇతర దేశాలకు చేరుకోవటమనే నాల్గవ విషయాన్ని గూర్చి ఇంతకు ముందే మేము చెప్పాము

లెనిన్ సామ్రాజ్యవాద వలస రాజ్యాలను గూర్చి ఈ విధంగా వ్రాశారు– వలసల మీద అధికారము మాత్రమే (అలాంటి విషయం) విరోధులతో పోటీ పడే అపాయం నుండి ఏకాధిపత్యాన్ని పొందటానికి గ్యారంటీ ఇవ్వగలదు పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందిన కొలది ముడిసరుకు అవసరమవుతుంది పోటీ తీవ్రమైన కొలది సంపూర్ణ భూమండలంలో ముడిసరుకు కొరకు తీవ్ర అన్వేషణ ప్రారంభమవుతుంది దానితోపాటు వలసలను సంపాదించటానికి సంఘర్షణ తీవ్రతరమవుతుంది ”

“గుడ్డివాడు తనలాంటి గుడ్డివాళ్లనే పంచుతాడు ”

ఇంతే కాకుండా అక్ట్రాయి డ్యూటీ నుండి తప్పించు కొనుటకు పారిశ్రామిక దేశాలకు వలస దేశాలలోని మార్కెట్టు ముడిసరుకు చాలా అవసరం కాని ఉన్నత జాతీయులకు నిమ్న జాతీయుల మీద అధికారం ఉంది ఉన్నత జాతీయుల అధికారం నిమ్న జాతీయులను నాగరికులుగా మార్చటమే వారి కర్తవ్యం ఫ్రాన్సు దేశము ఆఫ్రికా దేశాల నుండి బానిసత్వమనే కళంకాన్ని రూపుమాపవలె నాగరిక శ్వేత జాతీయుల నెత్తిన భగవంతుడు ఒక పెద్ద కర్తవ్య భారాన్ని మోపాడని ఆంగ్లేయ సామ్రాజ్యవాద కవి కిప్‌లింగ్ క్రీ శ 1899లో ఈ విధంగా వ్రాశాడు

ఓ శ్వేతజాతి కర్తవ్య భారాన్ని మీద వేసుకో

ఉత్తమమైన నీ సంతానాన్ని బయటకు పంపించు

బైబిలుకు కట్టుబడి ఉంటూ బందీలకు మేలు చేయి

ఆ దేశీయులు నిరంతరం కరిన కర్తవ్య పంజరంలో నిమగ్నమై ఉంటారు

అక్కడ అనాగరికులు భయగ్రస్తులు జీవిస్తున్నారు వారు సగం రాక్షసులు సగం పసిపాపలు ”

---

| | |
|---|---|
| కాగితం | 18 58 000 పౌండ్లు |
| ఇత్తడి కంచు వస్తువులు | 18 13 000 పౌండ్లు |
| ఉన్ని బట్టలు ఉన్ని | 16 00 000 పౌండ్లు |
| పొగాకు | 10 60 000 పౌండ్లు |
| ఇతర సామాన్లు | 10 23 000 పౌండ్లు |
| | మొత్తం **58 26 28 000** పౌండ్లు |

---

లేక 775 కోట్ల రూపాయలు ముడిసరుకు తయారైన సరుకు ఆయుధాల వ్యాపారం బ్యాంకుల ద్వారా మరో దేశానికి నేరుగా సంబంధం ఉంటుంది కాని దోపిడీదారుడు వీటికి శాశ్వతమైన లాభం కోసం చూస్తాడు ఇందుచేత పారిశ్రామికవేత్తలు రెండవ విలియమ్ రెండవ నికోలా రాజవంశీయ డ్యూక్‌లు (“రాజులో-బెంగులా దేశంలో (వర్తమాన రాడొషియా) రోడోస్ పెట్టిన కంపెనీలో అధికారం స్వీకరించటానికి ప్రధాన మంత్రి సాలిస్‌బరీ తిరస్కరించినపుడు రోడ్స్‌గారు ఫా ఇఫ్ మరియు ఇతర డ్యూకులను తన కంపెనీకి డైరెక్టరు డిప్యూటీ డైరెక్టరుగా చేశాడు ) ప్రధానమంత్రి మంత్రి బంధువులతో వలస దేశాల్లో రైళ్లు ఓడలు ఇంకా ఇతర వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టటానికి ఒడంబడిక కుదుర్చుకొన్నారు

అధ్యక్షుని బావమరిదినో లేక బావగారినో మెక్సికోలోని నూనె పరిశ్రమలో వాటాదారు చేసేవారు దీనితో అధ్యక్షుని భవనంపై ఆ వ్యాపారం తన ప్రభావాన్ని

స్థాపించగలదనే ఉద్దేశ్యంతోనే అలా చేసేవారు దక్షిణ ఆఫ్రికాలోని వజ్రాల రాజు మరియు గొప్ప పెట్టుబడిదారు ఐదుగురిలో ఒకడైన సెసిల్ రోడ్స్ ఈజిప్టు మీద తనకున్న అధికారాన్ని లాగివేసుకొనకుండా ఉంచటానికిగాను పార్లమెంటులోని లిబరల్సుకు చాలా ఆర్థిక సహాయం చేశాడు సాధారణ పద్ధతుల్లో పెట్టుబడిదారులను తనను ప్రశంసిస్తుందని రోడ్స్ హిందూస్తాన్ టైమ్స్ అనే పత్రికపై వత్తిడి తీసుకుని వచ్చి మరీ కొన్నాడు విశ్వవిద్యాలయాలకు ఆసుపత్రులకు గ్రంథాలయాలకు పెద్ద పెద్ద దానాలివ్వడం కూడా ఒక రకమైన వ్యాపార భాగమేనని చెప్పవచ్చు. ఇంకొక రకంగా చెప్పాలంటే అది కూడా తమ వ్యాపార ప్రచారం కోసం చేసుకున్న ప్రకటనే అవుతుంది

1 పెట్టుబడిదారులు తమ దోపిడీ యంత్రాంగంలో అనేక రకమైన వ్యక్తులను చేర్చుకున్నారు సైనిక ఆఫీసర్లను ఆయుధ ఉత్పాదక పరిశ్రమలో భాగస్తులుగా చేర్చుకొనటమేగాక సైన్య విస్తరణ దాని వ్యయము మీద కూడా పెట్టుబడిదారుల స్వార్థపూరిత దృష్టి పడటం తప్పనిసరి

2 రాజదూతలు వలస రాజ్యాల పెద్ద ఉద్యోగస్తులు వారి కుటుంబాల్లో కూడా ఇదే విషయం కనపడుతుంది కారణం వాళ్ల జీవనోపాధి వేతనం పెన్షను ఎక్కడ నుండి వస్తుందో వారికి తెలుసు

3 పైతృక సంపత్తి మీద అధికారం లేని లార్డ్ వంశంలోని చిన్న కొడుకులది కూడా ఒక కఠిన సమస్య అని చెప్పవచ్చు. కాని పార్లమెంటులో సభ్యత్వం ఫాదరీపదవి ఆకాశ జల స్థల సేనల్లోనే కాకుండా వలస దేశాలలో ఉద్యోగాలిచ్చి వారి కఠిన సమస్యలను పరిష్కరించారు

4 వ్యాపారము సైన్యము మరియు చిన్న కొడుకులే కాకుండా పాదరీల వ్యాపారం కూడా సామ్రాజ్యవాద దేశానికి ఆకర్షణదాయకమైన సంగతే 19వ శతాబ్దంలో ఒకవైపున మతం పట్ల అశ్రద్ధ సందేహాలు పెరిగిపోయాయి రెండవ ప్రక్క ఐరోపా అమెరికాలలో ధార్మిక పునర్జీవనం కోసం ఉత్సాహం పెరిగింది నిజంగా ఇది చెప్పుకోదగ్గ విషయమే మిషనరీలు వివిధ దేశాలకు వెళ్లి ప్రభువు సన్నిధిన స్వర్గంలో ఆ ప్రజల కొరకు సామ్రాజ్యాన్ని స్థాపించటానికే వచ్చామని చెప్పేవారు కాని చాలాసార్లు ఇహలోక సామ్రాజ్య స్థాపనలో విస్తరణలో వారు సహాయకులుగా ఉండటాన్ని నిరూపించుకున్నాడు తమకు తెలియకుండానే వారు ఈ పని చేశారు ఇరువురు జర్మనీ దేశపు మిషనరీలు హత్య కావింపబడుట వలన జర్మనీకి ఒక పెద్ద ఓడ రేవును ఆక్రమించుకోవటానికి అవకాశం లభించినది

5 సాహసవంతులైన యాత్రికులు భౌగోళిక వైజ్ఞానిక అన్వేషణలు కేవలం విజ్ఞానాన్ని విస్తరింపచేయటానికే తోడ్పడలేదు దానితోపాటు వారు తెలిసో తెలియకో కొన్నిసార్లు తెలిసి కూడా వలస దేశాధిపతుల సామ్రాజ్య విస్తరణకు పెద్దఎత్తున సహాయం చేశారు ఈ కారణం చేతనే సర్కారు వారు మనస్ఫూర్తిగా వారికి సహాయం చేస్తుండేవారు హెన్రీ మోర్గాన్ స్టెన్‌లీ కేవలం భౌగోళిక అన్వేషణకుడే కాదు ఆయన 1874-77వ సంవత్సరం మధ్య కాలంలో ఆఫ్రికాలోని అజ్ఞాత భాగంలో చేసిన యాత్ర వలన అచటి భూగోళ పరిజ్ఞానము కల్గింది ఇంతేకాకుండా వీరి సహాయంతోనే బెల్జియం కాంగోను వశపరచుకున్నది మొట్టమొదట ఆయన తన జన్మభూమి అయిన ఇంగ్లాండు ఆయన మాటను అంతగా పట్టించుకోలేదు అపుడు స్టెన్లీ బెల్జియం రాజు దగ్గరకు వెళ్లారు మాంచెస్టరులోని పారిశ్రామిక వేత్తలను ఉత్తేజపరుస్తూ స్టెన్‌లీ క్రీ శ 1884లో ఈ విధంగా చెప్పాడు

"కాంగోలో నదీముఖ ద్వారం వద్ద నాల్గు కోట్ల ప్రజలు నివసిస్తున్నారు వారికి వస్త్రాలు సరఫరా చేయటానికి మాంచెస్టర్‌లోని నేత పనివారు ప్రతీక్షిస్తున్నారు బర్మింగుహమ్‌లోని కరిగిన ప్రకాశవంతమైన ఎర్రని లోహము వారి కొరకు ఇనుప కార్ఖానాను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది అక్కడి గాజు ఎర్రుబుబుబుబుపూసలు గవ్వలతో చేసిన నగలు వారి మురికి మెడలను అలంకరించటానికి సిద్ధంగా ఉన్నవి క్రిష్టియన్ మిషనరీలు ఆ పేద దురదృష్టవంతులైన కాఫిర్లను క్రిష్టియన్ మతంలో చేర్చుకొనుటకు సిద్ధంగా లేరు "

## అంతర్జాతీయ సంఘర్షణలు

సామ్రాజ్యవాదం తలెత్తగానే అత్యంత శీఘ్రంగా వివిధ సామ్రాజ్యాలుగా భూమండల విభజన జరగడం మనం గమనించాము ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం కొద్దిగా మిగిలి యున్న భూమి పంపిణీ కూడా పూర్తయ్యింది ఇక ఇపుడు దోపిడీదారులైన సామ్రాజ్యవాద దేశాలు ఆక్రమించుకోవడానికి ఎక్కడా భూమి మిగలలేదు భూమండలం విభజన అంతకుముందే పూర్తయ్యింది ముడి సరుకు మార్కెట్టు ఈ రెండూ పెట్టుబడిదారీ విధానం యొక్క రెండు ముఖ్య లక్షణాలు ఈ రెండింటినీ పొందుట కొరకే ఏకాధిపత్యాన్ని స్థాపించని బడుగు దేశాల వారు మళ్లీ భూమండల విభజనకు అనువైన పరిస్థితులను వెదకసాగారు

సామ్రాజ్యవాదులకు యుద్ధం చాలా అవసరం యుద్ధం ద్వారానే వారు భూమండలములో క్రొత్త విభజన క్రొత్త మార్కెట్లు ముడిసరుకు దొరికే మార్గాలు పొందగలరు పెట్టుబడి పెట్టే ప్రాంతాలను క్రొత్త పద్ధతిలో విభజించగలరు "

## మొదటి ప్రపంచ యుద్ధము (క్రీ.శ. 1914-1918)

### యుద్ధకారణాలు

క్రీ.శ 1914-1918 మధ్య జరిగిన ఈ యుద్ధం పునర్విభజన కోసమే జరిగింది

కేవలం ఫ్రాన్స్, బ్రిటన్ కాకుండా బెల్జియం హాలెండు కూడా విశాల భూమండలం మీద తమ ఆధిపత్యాన్ని స్థాపించిన సమయంలో కూడా జర్మనీ ఇంకా నిద్రావస్థలోనే ఉన్నది క్రీ శ 1866-70ల మధ్య కాలంలో జర్మనీ ఒకే దేశంగానున్నపుడు ఆ దేశంలో పారిశ్రామికీకరణ పెద్దఎత్తున జరుగుతున్నప్పుడు వారికి కూడా ముడిసరుకు మార్కెట్టు అవసరం ఏర్పడినపుడు వారు సరిహద్దులను మూసివేశారు అక్ట్రాయి పక్కనే ఎత్తైన గోడను నిర్మించటం మొదలు పెట్టారు 20వ శతాబ్ద ప్రారంభంలో జర్మనీలో పారిశ్రామిక ప్రగతి వేగంగా జరిగింది ఈ మేరకు ముడిసరుకు మార్కెట్టు కొరతల వల్ల జర్మనీలో పారిశ్రామిక యంత్రాలు పనిలేక నిలచిపోతాయేమోననే భయం ఉండేది ఇందుచేత యుద్ధం తప్ప వేరే మార్గం లేదు

భూమండలాన్ని పునర్విభజన చేయడం తద్వారా జర్మనీకి జరిగిన చారిత్రాత్మక అన్యాయాన్ని తొలగించడమే మొదటి ప్రపంచ యుద్ధం ఉద్దేశ్యం

రెండవ వైపున సామ్రాజ్యవాద బ్రిటను దేశము దాని సహాయకులు అడుగడుగున జర్మనీ వ్యాపారాన్ని ఎదుర్కోవలసి వచ్చింది అక్ట్రాయి డ్యూటీ ఉన్నప్పటికీ జర్మనీ సరుకు ప్రపంచమంతా వ్యాపించినది పరిమాణంలో కాకపోయినా నాణ్యత చౌకదనం కారణంగా ఆ సరుకు ఆంగ్లేయ పెట్టుబడిదారుల లాభాలను దెబ్బ తీసింది ఇంతే కాకుండా రంగులు రసాయన పదార్థాలు మందులు మున్నగు వాటిలో అది ఏకాధిపత్యాన్ని స్థాపించుకుంది ఈ విధంగా బ్రిటీషు సామ్రాజ్యవాదము దాని సహాయకులు గాలివాటును చూస్తూ ఉండిపోయారు యుద్ధం జరగడం తప్పనిసరి అనుకునేవారు తమ ఏకాధిపత్య స్థాపన కోసం జర్మనీ బ్రిటన్ ఫ్రాన్స్‌లు ఈ రెండు వర్గాల మధ్య యుద్ధం ప్రారంభమయ్యింది

యుద్ధంలో జర్మనీ ఓడిపోయింది చిన్న చిన్న వలస దేశాలు జర్మనీ చేతిలో నుండి జారిపోయి బ్రిటను ఫ్రాన్సు, జపాను దేశాల హస్తగతమైపోయినవి యూరోప్‌లో

కూడా జర్మనీ తన 75 300కిలో మీటర్ల భూమిని వదలుకొని చేతులు కడుక్కుంది దాని పని జానెడు ఎగిరి మూరెడు క్రుంగినట్లు అయింది

## జననష్టం - ధన నష్టం

మొదటి ప్రపంచ యుద్ధం భూమండలాన్ని పునర్విభజించటం కోసమయితే జరిగింది కాని ఆ పునర్విభజన మాత్రం జరగలేదు కాని సామ్రాజ్యవాద దేశాల మధ్యనున్న విరోధం ఈ యుద్ధంతో అంతం కాలేదు పైపెచ్చు అది ఇంకా విస్తృత రూపం దాల్చింది జపాను దేశానికి ముట్టవలసినంత యుద్ధఫలితం ముట్టలేదు పసిఫిక్ సముద్రంలోని కొన్ని చిన్న చిన్న ద్వీపాలను ఇచ్చి దానిని వదిలించుకున్నారు అందుచేత అది ఇపుడు బ్రిటను పక్షంలో చేరలేదు ఇటలీలో కూడా ఇదే పరిస్థితి

గత యుద్ధ తయారీ కేవలం ఒక్క రోజున యుద్ధం జరగవచ్చునన్న సంగతి దేశాలన్నింటికీ తెలిసింది అవి యుద్ధ తయారీలను చాలా తీవ్రంగా చేస్తుండేవి క్రింద వ్రాసిన అంకెల ద్వారా క్రీ శ 1880 నుండి 1913 వరకు యుద్ధం వ్యయం ఎలా పెరిగిందో మనకు తెలుస్తుంది

| - | 1880-89 | 1890-99 | 1900-13 |
|---|---|---|---|
| - | సంవత్సర సగటు | వృద్ధిశాతం | సం సగటు వృద్ధి శాతం |
| జర్మనీ | 225 | 315+40 | 673 5+114 |
| బ్రిటను | 273 | 370+65 5 | 543 3+62 |
| ఫ్రాన్సు | 314 | 328+4 | 420+30 |
| ఇటలీ | 120 | 130+8 3 | 209+61 |
| జాక్‌చక్రవర్తుల నాటి | | | |
| రష్యా | 246 | 341+8 | 530 7+73 |

ఈ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదము లేకుంటే ఏకాధిపత్యము ఏర్పడిన తరువాత సైనిక వ్యయము చాలా ఎక్కువగా పెరిగిందని పై పట్టిక వలన మనకు తెలుస్తుంది

క్రీ శ 1907 నుండి 1912 వరకు జార్ చక్రవర్తి పరిపాలనలో రష్యాలో సైనిక వ్యయము 56 శాతము పెరిగింది బడ్జెట్ మొత్తంలోని 18% 1907లో యుద్ధ యంత్రాల కోసం ఖర్చయ్యింది 1912లో అది 23% 1919లో (ప్రపంచ యుద్ధం ప్రకటించబడిన తరువాత) అది 28% వరకు పెరిగింది

ఫ్రాన్సులో కూడా ఇదే జరిగింది క్రీ శ 1910వ సంవత్సరములో ఫ్రాన్సు దేశ సైనిక ఖర్చు 103 కోట్ల రూపాయలయితే 1914లో 200 కోట్ల రూపాయలయ్యింది బడ్జెటు మొత్తంలో సైనిక వ్యయం 32% నుండి 38%కు పెరిగింది

## మరలా అదే దిశకు

ప్రపంచ యుద్ధానంతరం క్రీ శ 1924లో జర్మనీ తన సైన్యం కోసం 45 85 కోట్ల మార్కులు ఖర్చు పెట్టింది కాని క్రీ శకం 1931లో ఆ సైనిక ఖర్చు 75 కోట్ల మార్కుల వరకు పెరిగింది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన జర్మనీ 1930లో తన బడ్జెట్‌లో 14 6% లేక 121 56 కోట్ల మార్కులు సైన్యం కోసం ఖర్చు చేసింది 30 జనవరి 1933లో హిట్లరు అధికారాన్ని చేబట్టిన తరువాత వారు వెన్నకు బదులుగా తుపాకి అనే నినాదాన్నిచ్చారు జర్మనీ తన సైనిక వ్యయాన్ని బహిర్గతం చేయటానికి ఇష్టపడక పోయినప్పటికీ దాని సైనిక వ్యయము ఎన్నో రెట్లు పెరిగిందని బడ్జెట్‌లో సైనిక వ్యయము కొరకు కేటాయించిన ధనం చాలా ఎక్కువ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇతర దేశాల్లో సైన్యానికి కావలసిన తయారీలు ఏవిధంగా ఉన్నాయో ఈ క్రింది పట్టిక వలన తెలుస్తుంది (Duetsch Wehr ఫిబ్రవరి 1939)

| - | యుద్ధవిమానాలు | టాంకులు | తుపాకులు | మెషీన్‌గన్స్ | సైనికులు |
|---|---|---|---|---|---|
| జర్మనీ | - | - | - | - | - |
| ఫ్రాన్సు | 5 000 | 4 500 | 1 200 | 16 000 | 7 60 000 |
| బ్రిటను | 5 000 | 600 | 1 900 | 10 000 | 5 29 000 |
| ఇటలీ | 4 000 | 1 000 | 1 900 | 14 000 | 4 00 000 |
| అమెరికా | 3 700 | 400 | 3 300 | 25 000 | 3 84 000 |
| జపాన్ | 2 700 | 270 | 600 | 6 000 | 3 28 000 |
| పోలెండు | 1 600 | 700 | 1 050 | 7 000 | 3 02 000 |

సైనిక వ్యయము ఆయుధాల ఫ్యాక్టరీల యజమానుల స్వార్థం వేరన్న సంగతి ఇంతకు ముందే మేము చెప్పాము

జర్మనీలో పెద్ద ఆయుధ కర్మాగారము క్రు స కా ఫ్రాన్సు జర్మనీకి మధ్య యుద్ధం జరిగే సమయంలో అంటే క్రీ శ 1870-71లో క్రు స కా కార్ఖానాలో పనిచేసే కార్మికుల సంఖ్య 9 000 ఉండేది 1885లో 32 000 1902లో 22 000 1913లో 88 000 వరకు పెరిగింది 1902లో పనిచేసిన కార్మికుల సంఖ్య 88 000 అవ్వడం అంటే నాల్గు రెట్లకు పెరగడం ముఖ్యంగా సామ్రాజ్యవాద యుగంలోనే పెరిగింది క్రీ శ 1939లో క్రుపకా కార్ఖానాలో ఒక లక్ష కార్మికులు పనిచేస్తుండేవారు హిట్లరుకు క్రుపకా ఆయుధ కర్మాగారం చాలా సహాయం చేసింది అందుచేత అధికారాన్ని చేపట్టిన తరువాత హిట్లరు వాదం క్రుపకాను అభివృద్ధి చేయటం స్వాభావికమైన విషయం క్రీ శకం జూన్ 1934లో నాజీ పార్టీ అర్ధ సమాజవాదము తన చేతికి ఎర్రని రక్తముతో పూసుకున్నపుడు ఆయన ఎసేన్‌లోని కృపకా బంగ్లాలోనే కూర్చుని ఉండెను క్రీ శ 1870 నుండి 1939 వరకు మిషన్ల ఉత్పాదక శక్తిలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిన సంగతి మనం గుర్తుంచుకోవలె

చెంబర్లేన్ ఆయుధ కర్మాగారము స్మాల్ ఆమ్స్ లిమిటెడ్‌ను గురించి మేము కొంత వివరించాము చివర్ మెక్సిమ్ కంపెనీ వేరొక ఆయుధాలను తయారు చేసే కంపెనీ దీనికి గవర్నమెంటుతో చాలా దగ్గర సంబంధముండేది దీని పెట్టుబడి పెరుగుదలను చూడండి

---

| | | |
|---|---|---|
| క్రీ శకం 1870 | - | 1 65 000 పౌండ్లు |
| 1907 | - | 62 00 000 పౌండ్లు |
| 1912 | - | 85 00 000 పౌండ్లు |

---

ఆయుధ కర్మాగారాలు యుద్ధము మీద యుద్ధ భయము మీదనే జీవిస్తవి బ్రిటీషు మంత్రి ఈ ఆయుధ కర్మాగారం నుండి రాజీనామా చేసినాగాని ఆయన పెట్టుబడి గనుక కంపెనీలో ఉంటే కంపెనీ నుండి వచ్చే లాభాలను ఆయన రాజీనామా చేయలేదు అన్నమాట యుద్ధం వస్తుందన్న పుకారు పుట్టించిన తరువాత ఆర్మ్‌స్ట్రాంగ్ 82%

వికరన్ 84% లాభాలను తన వాటాదార్లకు పంచాయి ఆ తరువాత క్రీ శకం 1909లో వలస రాజ్యాల మంత్రి హాబ్‌హౌస్ ఈ కంపెనీలో వాటాదారు అయ్యాడు ఆ కాలంలో ఆర్మ్‌స్ట్రాంగ్ వాటాదారుల్లో 6గురు లార్డులు 20 మంది ఉన్నత సైనికాధికారులు పార్లమెంటు మెంబర్లు (యం పి) 8 మంది పత్రికల వారు 15 మంది సెనేటర్లు ఇంకా 20 మంది పదవుల్లోని వారు ఉన్నారు

వీటన్నిటి పరిణామమే గత ప్రపంచ యుద్ధంలో భయంకర సంహారము జరిగింది దీనిలో

| - | మృతులు | గాయపడినవారు |
|---|---|---|
| బ్రిటీష్ సామ్రాజ్యం | 10 89 929 | 24 00 988 |
| ఫ్రాన్సు | 4 93 388 | 4 90 000 |
| జర్మనీ | 20 50 466 | 42 02 030 |
| అమెరికా | 1 15 660 | 2 45 200 |

గత ప్రపంచ యుద్ధంలో 400 కోట్ల పౌండ్లు లేక 5200 కోట్ల రూపాయలు ఖర్చయినట్లు అంచనా వేశారు క్రీ శకం 1793 నుండి 1905 వరకు యుద్ధ ఖర్చంతా కలసి 415 కోట్ల పౌండ్లు మాత్రమే ఈ కాల వ్యవధిలో చచ్చిన జనాభా కంటే ఈ ప్రపంచ యుద్ధంలో 10 రెట్ల మంది చచ్చిపోయారు

పెట్టుబడిదారులు మార్కెట్టు ముడిసరుకు భూభాగ పునర్విభజన కోసం ఇంత పెద్ద ఖర్చు నరసంహారముతో కూడిన యుద్ధాన్ని లేవతీశారు ఆ పునర్విభజన అయితే జరగలేదు చివరకు ప్రపంచంలో 1/6వ వంతు భాగంలో పెట్టుబడిదారుడనే రాక్షసుడు అంతరించలేదు ఆ యుద్ధం నిజంగా రక్తపిపాసతో కూడుకొన్న దోపిడీ కోసమే ప్రారంభింపబడింది ఆ మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత రెండవ ప్రపంచ యుద్ధానికి కూడా తయారీలు ప్రారంభమయ్యాయి

## రెండవ సామ్రాజ్యవాద యుద్ధం ప్రారంభం

వలస రాజ్యాల విభజన కోసం జపాను అందరి కంటే ముందడుగు వేసింది క్రీ శకం 1922లో జపాను బ్రిటనుకు మధ్యనున్న మైత్రీ సంబంధాలు తెగతెంపులయినవి యుద్ధం ముగిసిన తమ తమ స్వార్థాల కోసం ఫ్రాన్సు ఇంగ్లాండు అమెరికా దేశాలకు మధ్య వచ్చిన మనస్పర్థల నుండి పూర్తిగా లాభం పొంది 18 డిసెంబరు 1931లో జపాను మంచూరియాకు సైన్యాన్ని పంపి రెండవ సామ్రాజ్యవాద ప్రపంచ యుద్ధానికి నాందిపలికింది 4 60 000 చదరపు మైళ్లు విస్తీర్ణం 3 కోట్ల జనాభా కల్గిన మంచూరియాను జయించినా గాని జపాను సంతృప్తి పొందలేదు క్రీ శకం 1932లో జపాను షాంఘైని సర్వనాశనం చేసింది షాంఘైషేక్ అణగిమణిగి ఉండి జపానును సంతోషపెట్టటానికి 5 సంవత్సరాల వరకు ప్రయత్నం చేశాడు కాని పెట్టుబడిదారుల మార్కెట్టు అనే పిశాచము ముడిసరుకు పట్ల ఉన్న ఆకలి షాంఘైషేక్ సలాములు పెడితే తగ్గుతుందా? చివరకు 7 జూలై 1937లో పెకింగ్ మీద జపాను సైనికులు తుపాకి గుళ్లు పేల్చటంతో చైనా- జపాను యుద్ధం ప్రారంభమయ్యింది అందులో 19 ఫిబ్రవరి 1940 వరకు 6 లక్షల జపాను దేశ సైనికులు చైనాదేశ 17 లక్షల సైనికులు హతులయ్యారు జపాను చైనా దేశంలో అత్యధిక జనాభా కల్గిన చాలా భాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ యుద్ధం చేసి మరణించటానికి సిద్ధంగానే ఉన్నారు ప్రపంచ ప్రజల స్వేచ్ఛ కోసం సహాయం చెయ్యవలె ఇంకొకవైపున చైనాతో 45 కోట్ల పౌన్లు (585 కోట్ల రూపాయలు) పెట్టుబడి పెట్టిన బ్రిటను 40 కోట్ల డాలర్ల (120 కోట్ల రూపాయల) పెట్టుబడి పెట్టిన అమెరికా తన పెట్టుబడి గల్లంతవుతుంటే చూస్తూ ఊరుకోలేవు అందుచేత ఈ రెండు సామ్రాజ్యవాద శక్తులు తమ స్వార్థాల పరిరక్షణ కోసం చైనాకు సహాయం చేయసాగాయి

### ఇటలీ

ఇటలీ మొదట్లో జర్మనీ ఆస్ట్రియా పక్షంతో కలసి ఉండేది కాని మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటను ఫ్రాన్సు శక్తివంతమయిన దేశాలని తెలుసుకున్న తరువాత కేవలం కొంతకాలం వరకే కొనసాగించిన తన తటస్థ విధానానికి స్వస్తి పలికి బ్రిటను-ఫ్రాన్సు పక్షంలో కలిసింది కాని యుద్ధంలో గెలుపొందిన తరువాత లూటీ చేసిన ఆస్తి పంపిణీలో ఆ దేశాలు ఇటలీని పట్టించుకోలేదు కమ్యూనిజం భయంతో గడగడలాడిపోయిన పెట్టుబడిదారుల సహాయంతో ముసోలిని ఫాసిస్టులు ప్రభుత్వ యంత్రాంగం మీద అధికారం సంపాదించారు పైన చెప్పిన కారణాలన్నింటి వలన

జపాను లాగా ఇటలీ దృష్టి కూడా పునర్విభజన వైపుకు మళ్లింది 2 అక్టోబరు 1935న యుద్ధం ఆరంభించి విషవాయువుతో నరసంహారము కావించి అబిసీనియాలోని 3 లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణం కల్గిన భూమిని 75 లక్షల వ్యక్తులను ఫాసిస్టు బానిసలుగా చేసి వారిని బానిసత్వ సంకెళ్లతో బంధించి 9వ తారీఖు మే 1936న ఇటలీ అబిసీనియా తన ఆధీనంలోకి వచ్చినట్లు ప్రకటించింది ఇది జరిగిన సంవత్సరము తర్వాత ఐరోపా దేశాలు ముసోలిన్ విజయాన్ని అంగీకరించుట ద్వారా ఆ దేశాన్ని దోచుకునే సహజ హక్కును ఇచ్చాయి రెండవ ప్రపంచ యుద్ధానికి కారణమైన రాజ్యాల్లో ఇటలీ రెండవది

## స్పెయిన్

ఈ భూ ప్రపంచం నుండి యుద్ధాన్ని ఆకలిని తొలగించటానికి ఇక్కడ ఉన్న ధనమనే సార్వభౌమత్వాన్ని అంతం చేయటం ఒక్కటే ఉపాయము సోవియట్ రష్యా ఈ ధన సార్వభౌమత్వాన్ని రూపుమాపి తన దేశంలోని ప్రజలను సుఖవంతులుగా చేయటమేగాక ఇతర దేశాలలోని పీడిత ప్రజానీకానికి ఉత్సాహం ఆశను పురిగొల్పింది జర్మనీ హంగేరీ ఆస్ట్రియాలో కూడా సామ్యవాద వ్యవస్థను స్థాపించడానికి ప్రయత్నాలు జరిగినయ్యి కాని బయట ఉన్న పెట్టుబడిదారీ దేశాలు అక్కడ సంభవించనున్న ఘటనను తమకు అపాయకరమైనదిగా భావించి తామే సహాయం చేసి పైన చెప్పిన దేశాలలో ధన సార్వభౌమత్వాన్ని శక్తివంతం చేసుకొన్నాయి స్పెయిన్‌లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో ఎక్కువ మంది రైతు కూలీల అభిప్రాయాన్ని చూచి ఆ దేశపు దోపిడీ జలగలు జమీందారులు పెట్టుబడిదారులు మతాధిపతులు వీరి కంగారును చూచి జర్మనీ ఇటలీ దేశ ఫాసిస్టు శక్తులు కూడా ప్రభావితులయ్యారు బ్రిటను ఫ్రాన్సు దేశ పెట్టుబడిదారీ విధానం మూడు పువ్వులు ఆరు కాయలు కావాలని చేసే ప్రయత్నంలో యుద్ధ వాతావరణాన్ని ఆపలేదు పునర్విభజనతో అంతర్రాష్ట్రీయ యుద్ధం ప్రారంభమవుతుంది దీనితో ధన ప్రాణ నష్టం ఎక్కువ అవుతుంది కాని యుద్ధాన్ని తొలగించితే ఒక రకంగా పెట్టుబడిదారుల సుఖ విలాసమయ జీవితం అంతమవుతుంది కనుక వారు వారి స్వార్థం యుద్ధాన్ని తొలగించటానికి ఎందుకు ఇష్టపడతారు? ఇందుచేత జర్మనీ ఇటలీ దేశాలు చేసిన ప్రత్యక్ష సహాయం బ్రిటను ఫ్రాన్సు దేశ పెట్టుబడిదారులు చేసిన పరోక్ష క్రియాశూన్య సహాయంతో జులై 1936లో ఫ్రాంకో విప్లవం మొదలు పెట్టాడు 1939 వరకు అంటే $2^3/4$ సంవత్సరాలు యుద్ధం చేసిన తరువాత ఎన్నికలలో ఎన్నుకోబడిన పరిపాలకులను తొలగించి కత్తిపాలన స్థాపించాడు

# ఫాసిస్టు జర్మనీ

సామ్రాజ్యవాద యుగంలో వలస దేశాలు ముడిసరుకు మరియు మార్కెట్టు దొరకని పెద్ద దేశాలలో జర్మనీ ఒకటి లండన్‌లో జర్మనీ రాజదూత ప్రిన్స్ మెటర్నిచ్ ఈ విధంగా చెప్పాడు క్రీ శకం 1866–1870ల మధ్య కాలంలో జర్మనీ ఒక గొప్ప దేశము కాని దాని చేతిలో ఓడిన ఫ్రాన్సు ఇంగ్లాండులు ఈనాడు ప్రపంచాన్ని పంచుకున్నవి జర్మనీకి ఒకటి లేక అరముక్క మిగిలింది జర్మనీ ఇపుడు తనకు న్యాయంగా రావలసిన దాన్ని అడిగే సమయం వచ్చింది

జర్మనీ దేశ న్యాయ సమ్మతమైన కావాలని అడిగే ఈ హక్కే మొదటి ప్రపంచ యుద్ధానికి కూడా కారణమయ్యింది

## హిట్లరు పిలుపు

గత ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన తరువాత జర్మనీలో ధన సార్వభౌమత్వాన్ని తొలగించాలనే అభిప్రాయం బలపడింది కాని దేశ విదేశాల ధనవంతులు దీనికి వ్యతిరేకంగా గట్టి కుట్రను చేయసాగారు పెట్టుబడిదారీ విధానాన్ని కమ్యూనిజంగా పరిణతి చెందించుతామని చెప్పే ప్రజాస్వామ్య సోషలిస్టులు ఈ కుట్ర వల్ల వాళ్ల చేతుల్లో కీలుబొమ్మలు లాంటివారని నిరూపించుకున్నారు ఈ సోషలిస్టులు నెమ్మదిగా రానున్న సోషలిజం కోసం నిరీక్షించవలసి ఉంటుందని ప్రజలతో చెప్పారు కాని ప్రజలలో నిరుత్సాహం పెరిగింది ఈ నిరుత్సాహాన్ని హిట్లరు తన ప్రయోజనాల కోసం వాడుకున్నాడు అయన జాతీయ సమాజవాదమనే కొత్తపేరుతో ప్రజలను మురిపించి పెట్టుబడిదారీ విధానాన్ని ప్రచారం చేశాడు దానిని సమీకరించడం మొదలుపెట్టాడు

క్రీ శ 1933లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన 15 సంవత్సరాల తరువాత ప్రజలు ఆ భయంకర నరసంహారాన్ని ఆ చెడ్డ కాలాన్ని మరచిపోయారు దీనితోపాటు విప్లవాన్ని వ్యతిరేకించే సోషలిస్టుల జోరు తగ్గి విప్లవకారులైన కమ్యూనిస్టుల ప్రభావం ప్రజల్లో పెరిగిపోతున్నదని జర్మనీ దేశ పెట్టుబడిదారులు గ్రహించారు అందుచేత వారికి దిగులు ఇంకా ఎక్కువ అయ్యింది పెట్టుబడిదారులు జమీందారులు మొదటి నుండి హిట్లరుకు సంరక్షకులు సహాయకులుగా ఉండేవారు క్రుప్ థాయిసన్ మున్నగు వారు తమ ధనాన్ని ఎప్పుడు ఫాసిస్టు పార్టీని సమాయత్తం చేసే నిమిత్తం వాడటానికి సిద్ధంగా ఉండేవారు క్రీ శ 1928 వరకు హిట్లరు పలుకుబడి చాలా నెమ్మదిగా పెరిగింది. ఆ సంవత్సరం జరిగిన ఎన్నికలలో అతనికి 8 లక్షల ఓట్లు వచ్చాయి తన

12 మంది సభ్యులను జర్మనీ దేశ పార్లమెంటు రాయిఖ్ స్టాగ్‌కు పంపగలిగాడు క్రీ శ 1939లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం మార్కెట్టుకు కావలసిన సరుకుకంటే ఎక్కువ సరుకు ఉత్పత్తి అవడం వలన జర్మనీకి పెద్ద గట్టి దెబ్బ తగిలింది కమ్యూనిస్టుల గాలి అక్కడ కూడా త్వరగానే సోకింది డబ్బున్న వారు భయపడి అటూ ఇటూ చూడసాగారు ఆ సమయంలో తమ అస్తిత్వాన్ని పదిలపరచుకొనుటకు వేరొక ఉపాయం లేదనుకున్నారు దీని పరిణామమే క్రీ శ 1930 ఎన్నికలలో హిట్లరుకు 64 లక్షల ఓట్లు వచ్చినవి ఆయన పార్టీ నిలబెట్టిన అభ్యర్థులలో 106 మంది గెలిచి పార్లమెంటు సభ్యులయ్యారు 15 సంవత్సరాల నుండీ సంస్కర్తలు సోషలిస్టులు ఇచ్చిన భరోసా మీద నమ్మకం పెట్టుకున్న ప్రజల్లో నిరాశ వచ్చేసింది పరిపాలనా యంత్రాంగం సోషలిస్టుల చేతుల్లోకి వచ్చేసినప్పటికీ వారు ఏమీ చేయలేరని ప్రజలు గ్రహించారు అటువంటి సమయంలో ధనవంతులు చేసిన లోపాయికారి సహాయంతో హిట్లరు నేషనలు సోషలిజం పేరిట ధైర్సాయి సంధిని కుదుర్చుకుని ప్రజాతంత్రము యూదులు మరియు మార్క్స్ వాదాన్ని గురించి ప్రచారాన్ని మొదలు పెట్టాడు ఆ తరువాత ఆయనకు ఈ విధంగా ఓట్లు పడ్డాయి

10ఏప్రిల్ 1932– 1 34 00 000 (హిండన్ బర్గ్‌కు వచ్చిన ఓట్లు బదులుగా)
31 జులై 1 37 00 000 (సాధారణ ఎన్నికలలో)

హిట్లరు మెజారిటీ పార్టీ గనుక ఆయన ఛాన్సలర్ పదవి తనకిమ్మని కోరాడు కాని హిండన్‌బర్గ్ తిరస్కరించాడు మళ్లీ ప్రజలు హిట్లరన్నా నిరాశ కలిగింది దాని ఫలితం

6 నవంబరు 1932 ఆయన వచ్చిన ఓట్లు 1 17 00 000

డిసెంబరు 1932లో హిట్లరును గూర్చి ఈ పంక్తులు వ్రాసిన లేఖకుడు జర్మనీలో ఉన్నపుడు హిట్లరు స్టారు వెనక్కు నడవసాగింది భూగర్భ రైలు స్టేషన్లో హిట్లరు నిర్ణయించిన బూడిద రంగు డ్రెస్ వేసుకున్న వారిని పశువుల పాకల నుండి వచ్చిన భిక్షగాణ్ణి చూచినట్లు చూచి ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేసేవారు వస్తువుల మాంద్యం కారణంగా సగం దివాళా తీసిన జమీందార్లు ఉక్కు రాజులు బ్యాంకర్లు ఫ్యాక్టరీ వారు బరువు తగ్గటం వలన పైకి వెళ్ళే హిట్లరు తరాజు సిబ్బెను బరువుగా ఉండి క్రిందికి వచ్చే కమ్యూనిస్టుల సిబ్బెను చూచి తమకేమవుతుందోనని వారు దిగులు పడేవారు వీరందరూ మాజీ ఛాన్సలర్ పాపేన్ ప్రేరణ వల్ల కోలోన్‌లో శ్రోయిదర్ ఇంట్లో ఒక ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు హిట్లరు వారికి వ్యతిరేకంగా వెళ్లడని వారి గుప్పెళ్లలోనే ఉంటాడని పెట్టుబడిదారులకు జమీందార్లకు తెలుసు వారు హిట్లరును ఛాన్సలర్

చేయడానికి నిశ్చయించుకున్నారు హిండన్‌బర్గ్ సామంతవాద జమీందారీ పరివారంలోని వాడు అవడం వలన వారి కోరికకు అభ్యంతరం చెప్పకుండా ఒప్పుకున్నాడు కనుక 30వ తారీఖు జనవరి 1933లో హిట్లరు జర్మనీ దేశ ఛాన్సలర్ అయ్యాడు

## హిట్లరు పరిపాలన

అధికారాన్ని స్వీకరించగానే హిట్లరు మొదట కమ్యూనిస్టులపైన దుష్ప్రచారము తీసుకువచ్చి వారికి చెడ్డపేరు తీసుకువచ్చాడు తన పలుకుబడిని పెంచుకొనుటకు "రాయిఖ్ స్టాగ్" భవనంలో నిప్పంటించాడు

అయన ఈ ప్రచారాన్ని అడ్డం పెట్టుకుని పార్లమెంటులో తనకు మెజారిటీని సంపాదించుకొనుటకు ఎన్నికలను ప్రకటించాడు కాని 5వ తారీఖు మార్చి 1933న ఎన్నికలలో అయనకు 1 72 70 000 లేక 44% ఓట్లు వచ్చినవి నేషనలు పార్టీ మద్దతు లేకుండా (8%) హిట్లరు పార్లమెంటులో మద్దతు సంపాదించలేకపోయాడు

పెట్టుబడికి ప్రాధాన్యమిచ్చిన పరిపాలనలో హిట్లరు ఆకలితో బాధపడేవారికి నిరుద్యోగులకు తిండి బట్టా ఇవ్వలేదు అందుచేత భవిష్యత్తులో రానున్న విజయ పరంపర ఆశను చూపించి ప్రజలకు ధైర్యాన్ని కలిగించేటందుకు సైన్యాన్ని పెంచనారంభించారు బ్రిటను అమెరికా ఫ్రాన్సు దేశాల గవర్నమెంటులు పెట్టుబడిదారులు హిట్లరును అణగత్రొక్కడానికి బదులుగా ఆయనను ఉత్సాహపరిచేవారు కారణం జర్మనీ దేశ జమీందార్లు పెట్టుబడిదారుల లాగ వారు కమ్యూనిజం అనే బూచి భయం వలన నిద్రను పోగొట్టుకున్నారు వారు జర్మనీ దేశ హిట్లరు ద్వారా ప్రపంచం నుండి కమ్యూనిజాన్ని కూకటి వేళ్లతో పీకిపారవేయవలెననుకున్నారు హిట్లరేమో వారికున్న ఈ ఉద్దేశ్యంతో లాభం పొందుతూ తన శక్తిని రోజు రోజుకూ దృఢతరం చేసుకోసాగాడు. 1 /2 సంవత్సర కాలం పాటు కొనసాగిన హిట్లరు పరిపాలనలో ధనవంతుల జమీందార్ల ఆధిక్యాన్ని చూచి జాతీయ సోషలిజాన్నే కమ్యూనిజం అనుకునే హిట్లరు సన్నిహితులు అసంతుష్టులయ్యారు వారి అసంతృప్తి భయంకర రూపంగా మారుతున్న సమయంలో ఎసేన్‌లో ఉక్కు పరిశ్రమ సార్వభౌముడయిన క్రుప్ బంగళాలో 1934లో హిట్లరు ఎవరి సహాయంతో తాను నాయకుడు అయ్యాడో వారిని హతమార్చాడు ఈ రక్త తర్పణంలో హిట్లరు వేయికి పైగా వ్యక్తులను చంపి వేశాడు కెప్టెన్ రూమ్‌హిట్లరుకు కుడి భుజం ఆయనతో పాటు ఇతర నాజీ నాయకులు జనరల్ ఫాన్ శ్లాయిఖేర్ (హిట్లరుకు ముందున్న ఛాన్సలర్) మున్నగు అనేక నాజీయేతరులు కూడా చంపబడ్డారు.

రెండు సంవత్సరాల తయారీ తరువాత హిట్లరు ధేర్సాయి సంధిని బాహాటంగా వుల్లగించటం ప్రారంభించాడు మార్చి 1935లో ఆయన సంధికి వ్యతిరేకంగా సైనిక శిక్షణ మొదలుపెట్టాడు బ్రిటను ఫ్రాన్సు అమెరికా పెట్టుబడిదారీ పాలకులు ఉష్ణపక్షి నీతిని అనుసరిస్తుండేవారు ఎందుచేతనంటే ఒక వైపు విశ్వమంతా వ్యాపించి ఉన్న వస్తువుల మాంద్యంతో వారు సతమతమై ఇపుడే ఊపిరి పీల్చటం మొదలుపెట్టారు యుద్ధమనే అభిప్రాయాన్ని వారు తమ మనసుల్లోకి రానివ్వడానికి ఇష్టపడలేదు తమ తమ స్వార్థాల కోసం వారిలో విభేదాలు ఉత్పన్నమయ్యాయి ఒక సంవత్సరంపాటు యుద్ధ తయారీ చేసిన మీదట 7 మార్చి 1936లో హిట్లరు రాయిన్‌లాండ్ ప్రాంతానికి సైన్యాన్ని పంపించాడు ఇది పాత సంధికి విరుద్ధమయిన విషయం కాని ఫ్రాన్సు మొట్టమొదట ఉత్సుకత చూపించినప్పటికి బాల్డవిన్ గవర్నమెంటు ఈ విషయంలో కొంచెం కూడా అడ్డుపడలేదు

హిట్లరు సైనిక శక్తిని పెంచటం కోసం యుద్ధ సామగ్రి ఉత్పత్తిని పెంచాడు స్త్రీలను ఇళ్ల నుండి బయటకు రానివ్వకుండా చాలా మంది నిరుద్యోగ పురుషులకు పని కల్పించాడు వెన్నకు బదులుగా తుపాకి అనే నినాదాన్ని లేవతీసి భూభాగ పునర్విభజన కోసం చాలా గట్టిగా రెండవ ప్రపంచ యుద్ధానికి తయారీలు మొదలుపెట్టాడు

## బ్రిటను దేశ ధన సార్వభౌమత్వము దాని కుతంత్రం

ఇనుప ఆయుధాల కర్మాగారాలకు అధిపతి అయిన బాల్డియన్ గవర్నమెంటు హిట్లరు గవర్నమెంటును ప్రోత్సహిస్తుండేది హిట్లరు సామ్రాజ్య కాంక్షను తీర్చడానికి సోవియట్ భూమి ఫ్రాన్సు, స్పెయిన్ లేక బెల్జియం దేశాలు చాలు అది ఉన్నంత కాలం అంటే జర్మనీ ఉన్నంత కాలం బ్రిటను భయపడవలసిన పనిలేదు ఈ పాలసీని అనుకరిస్తూ అమెరికా సంకేతం చేసినా గానీ ఇంగ్లాండు మంచూరియా మీద దెబ్బ కొట్టిన జపాను చర్యకు వ్యతిరేకంగా ఏమి చేయలేదు 31 ఆగస్టు 1937న చెంబర్‌లేన్ ఇంగ్లాండు దేశ ప్రధానమంత్రి గద్దెపై కూర్చున్నాడు చెంబర్‌లేన్ ధనిక స్వార్థ ఆదర్శ పురుషుడు ఆయన ధ్యేయము- ధనమే తల్లి ధనమే తండ్రి ధనమే బంధువులు ధనమే స్నేహితులు ధనం మూలం జగత్తు దూరదృష్టికి ఆయన తీవ్ర శత్రువు ఎపుడయినా దూరదృష్టి ఆయన మనస్సులోకి వచ్చిందంటే అది కేవలం ధనాన్ని గూర్చిన ధ్యాసతోనే వచ్చిందన్న మాట ఆయన దృష్టిలో ధనవంతుల శ్రేయస్సే దేశ శ్రేయస్సు.

పార్లమెంటులో ధనాధిపతులకు మెజారిటీ వుంది చెంబర్‌లేన్ వారి దృష్టిలో హిట్లరు లాంటివాడు కాదు కాని వ్యాపార రాజు చెంబర్‌లేన్ దగ్గర అగ్నిలో దూకగలిగే ధైర్యం కల మనస్సు ఎక్కడుంది?

ఇంగ్లాండులోని చెంబర్‌లేన్ ప్రభుత్వం- స్వార్థపరుల ప్రభుత్వం హిట్లరుకు ఒక మంచి అవకాశం లభించింది 12 మార్చి 1938న హిట్లరు ఆకస్మికంగా ఆస్ట్రియా మీద దండెత్తాడు ఇంగ్లాండు ఫ్రాన్సు దేశాలు కంగుతిన్నవి ఇటు కొంతకాలం నుండి ఇంగ్లాండు హిట్లరు వైపుకు మొగ్గటం చూసి ఫ్రాన్సు ముస్సోలిన్‌కు సహాయము చేయటం మొదలుపెట్టింది ఈ కారణం చేతనే ఒంటరిగా ముసోలిన్ అబిసీనియాను మ్రింగివేయటం చూసి ఏమి చేయలేకపోయింది ఇపుడు ఆస్ట్రియా వ్యవహారంతో అది తొందరపడి చర్య తీసుకోలేకపోయింది ముసోలిని జోక్యం చేసుకుంటాడని ఫ్రాన్సు ఆశపడింది కాని అక్కడ "దొంగలూ దొంగలూ ఊళ్లు పంచుకున్నట్లు అయ్యింది.

## హిట్లరు ప్రపంచ విజయం

సంపూర్ణ ప్రపంచం మీద జర్మనీ తిరుగులేని సామ్రాజ్యాన్ని స్థాపించటానికి హిట్లరు ముందుకు సాగాడు ప్రపంచ పునర్విభజనలో పరాజయం పొందిన జర్మనీ 20 సంవత్సరాల తరువాత మళ్లీ అదే పనిలో భారీ ఏర్పాటులలో నిమగ్నమయింది. ఆయన డిసెంబరులో సుడెటన్ ప్రాంతాన్ని జర్మనీకి అప్పచెప్పమని చెకోస్లోవియాను బెదిరించాడు వెంటనే యుద్ధం ఆరంభం కానున్నది చెంబర్‌లేన్ రెండుసార్లు విమానం మీద పయనించి హిట్లరు దర్బారుకు వెళ్లాడు చెకోస్లోవేకియా వ్యతిరేకించినాగాని దానిని లెక్కచేయక డలాదియే చెంబర్‌లేన్‌ల సలహా ప్రకారం ముసోలినీ 19 డిసెంబరు 1938న చెకోస్లోవేకియాకు ఒక బెదిరింపు పత్రాన్ని వ్రాసి పంపించాడు అక్టోబరు ఫస్టున జర్మనీ సేనలు చెకోస్లోవేకియాలోకి ప్రవేశించాయి చెకోస్లోవేకియా స్వాతంత్ర్యాన్ని తాను హస్తగతం చేసుకోనని హిట్లరు ప్రతిజ్ఞ చేశాడు ధనవంతుల ప్రతినిధి హిట్లరు నిజాయితీని నమ్మిన ఇంగ్లాండు మున్నగు దేశాలు ముగ్ధులై నిశ్చింతగా ఉండసాగినవి. చెకోస్లోవేకియాను రక్షించగల సోవియట్ ప్రభుత్వాన్ని వాళ్లు అసలు సహాయం అడగనైనా అడగలేదు హిట్లరుకి వంకాల కొరతేమి లేదు శాంతి వ్యవస్థల పేరిట హిట్లరు 15 మార్చి 1939కి లిధుయానియా నుండి మేమెల్‌ను లాక్కున్నాడు జర్మనీ ఏ అడ్డం లేకుండా భూఖండాన్ని పునర్విభజన చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యింది ఇంగ్లాండు, ఫ్రాన్సు అమెరికాలోని సంపన్నులు కళ్లు నులుముకొని ఉన్నారు ఆస్ట్రియా

చెకోస్లోవేకియాను జయించిన తరువాత జర్మనీ తాను పోగొట్టుకున్న భూమిని తిరిగి సంపాదించుకొంది ఇపుడు దానికి ఇంకా ఏ కోర్కె లేదు అని రెండవసారి కూడా హిట్లరు చెప్పాడు

## హిట్లరు దెబ్బ

ఈ విజయం సాధించిన నాల్గు నెలలకే హిట్లరు 30 ఆగస్టున డెన్జింగు రెండో మార్గం కొరకు పోలెండు దేశానికి అల్టిమేటమ్ ఇచ్చాడు 1 డిసెంబరు 1939న అయన డెన్ జంగును జయించి పోలెండుపై దండెత్తాడు బ్రిటన్ ఫ్రాన్సులు సోవియట్ యూనియన్ పట్ల తమ తప్పుడు అవగాహనను సరిదిద్దుకోవలెననుకున్నారు చాలా దినాల వరకు ముఖ్యంగా చెంబర్‌లేన్ వర్గీయులు హిట్లరుచేత ఈ పని చేయించటానికి ప్రతిసారీ ఆయనను రెచ్చగొట్టేవారు కాని గత అర్థశతాబ్ద కాలంలో సైనిక విజ్ఞాన రంగాల్లో వచ్చిన అభివృద్ధిని అందరికంటే ఎక్కువగా ఉపయోగించుకున్న దేశం రష్యా అని హిట్లరుకు తెలుసు ధన ప్రాబల్యం లేని పరిపాలన వల్ల రష్యన్లు తమ జీవితాల్లో ఆనందం అనుభవించారు ఇందువల్ల వారు తమ మాతృభూమి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనుటకు తమ ప్రాణాలయినా అర్పిస్తారని హిట్లరుకు తెలుసు అందుచేత సోవియట్ యూనియన్‌తో యుద్ధం ఆరంభించటానికి బదులు హిట్లరు ఆగస్టు 1939న సోవియట్ యూనియన్‌తో నిరాక్రమణ సంధి చేసుకున్నాడు

ఈ విధంగా పోలెండు ఒంటరిగా జర్మనీ చేతుల్లో బలి అవడం చూచి తమకు రానున్న ప్రమాదానికి ఎదురుచూడకుండా 3 డిసెంబరు 1939న ఇంగ్లాండు ఫ్రాన్సుకు జర్మనీకి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రకటించాయి

ముడిసరుకు మార్కెట్టును తమ చేతుల్లో పెట్టుకొనుట కోసం పెట్టుబడిదారులు భూఖండాన్ని పునర్విభజించుట కోసం రెండవ సామ్రాజ్యవాద యుద్ధాన్ని మొదలుపెట్టారు ఆ మొదలు పెట్టడం కూడా ఎలా మొదలు పెట్టారు? చాలా భారీఎత్తున వైజ్ఞానిక సహాయంతో కనిపెట్టిన కొత్త కొత్త ఆయుధాలతో యుద్ధం మొదలుపెట్టారు ఒకానొక సమయంలో రాతితో కర్రతో జరిగిన యుద్ధమెక్కడ? ఆనాటి యుద్ధానికి శారీరక బలం నైపుణ్యం చాలా అవసరం దాని తరువాత ధనుర్బాణాలు రాగి కత్తులతో యుద్ధం చేసిన యుగం వచ్చింది అలాంటి యుద్ధాల్లో కొన్ని వేల మంది యుద్ధం చేసేవారు యుద్ధం ఎదురుబొదురుగా జరిగేది ఆ తరువాత ఇనుప యుగంలో ఈ

పరికరాలను అంటే యుద్ధ సామాగ్రిని ఇనుముతో చేసేవారు అపుడు దారా అలెగ్జాండరు చంద్రగుప్త మౌర్యుని సామ్రాజ్యాల్లాంటి విస్తృత సామ్రాజ్యాలు స్థాపితమయ్యాయి వారి యుద్ధాలలో పెద్ద సంఖ్యలో యుద్ధ వీరులు పాల్గొనేవారు 'రాజుల ఉప్పు పులుసూ తిన్నాము గనుక వారి కోసం యుద్ధం చేస్తున్నాము అనే సంగతి మాత్రం ఆనాటి సైనికులకు తెలిసేది నమ్మక ద్రోహం చేసినవాడు తన ధర్మాన్ని ఈ ప్రపంచాన్ని అంటే ఈ ప్రపంచంలో మంచిపేరును పోగొట్టుకోవడమే 13వ శతాబ్దంలో గంధకపు పొడిని కనిపెట్టారు ఇపుడు తుపాకులు ఫిరంగులు తయారు చేయడం మొదలుపెట్టారు సైనిక నిర్వహణలో మంచి క్రమశిక్షణ నిర్మాణం అవసరమయ్యాయి రాజ్య విస్తరణ కొరకు దోపిడి కొరకు- శ్రామికుల ఆదాయాన్ని దోచుకొనుట కొరకు యుద్ధాలు ఇంకా భయంకర రూపాన్ని దాల్చినవి వ్యాపార యుగంలో గంధకపు ఆయుధాలు ఇంకా అభివృద్ధి చేయబడినవి తుపాకిలో ఉపయోగించే గుండ్రని తూటా వేగంగా దూర ప్రాంతాలకు చేరగల మార్గాలను ఎలాంటి లోహాల మిశ్రమాన్ని ఉపయోగిస్తే తుపాకి తూటా బాగా శక్తివంతంగా పని చేస్తుందనే అనేక విషయాల మీద వైజ్ఞానికులు అన్వేషణలు కొనసాగించారు

తరువాత మనము పెట్టుబడిదారీ యుగపు యుద్ధ పద్ధతులను చూస్తున్నాం పెట్టుబడిలాగానే వినాశనం కొరకు కనిపెట్టిన ఆయుధాలు ఇప్పుడు పెట్టుబడిదారీ పాలనలో ఉన్నవి తన వ్యాపారాన్ని తన పెట్టుబడిని సురక్షితంగా ఉంచుకోవటానికి ఎక్కువ లాభం పొందటానికి వారు పెద్దఎత్తున యుద్ధాలు చేయసాగారు ప్రపంచ పంపిణీ చాలా వేగంగా జరగటం మొదలు అయ్యింది 20వ శతాబ్ద సామ్రాజ్యవాద యుద్ధాల ముందు ప్రాచీన యుద్ధాలలో ఉపయోగించిన ఆయుధాలు సైనికుల సంఖ్య యుద్ధ కౌశలము వెలావెలాపోతాయి ఈ యుద్ధంలో కేవలం 70 మైళ్ల దూరం వరకు వెళ్లగల తూటాలను పేల్చగల తుపాకులు సబ్‌మెరీన్లు వైర్‌లెస్‌ను ఉపయోగించటం మొదలయ్యింది కాని యుద్ధ సమాప్తికి ముందు విమానాలు టాంకులు ఆటమ్‌బాంబులను కూడా ఉపయోగించలేదు కొయ్య రాతితో చేసిన ఆయుధాలు పట్టుకొని యుద్ధం చేసిన మానవుడు ఇపుడు టాంకులు విమానాలతో యుద్ధం చేస్తున్నాడు ఇంతకు ముందున్న ఆయుధాలన్నీ నిరుపయోగమని నిరూపింపబడింది. ప్రాచీన ఆయుధాలు ప్రాచీన యుద్ధ కౌశలం మీద ఆశలు పెట్టుకున్న వారి ఆశలు అడియాసలైనవి పోలెండు హాలెండు ఫ్రాన్సు మున్నగు దేశాలు హిట్లరు రక్కసి దెబ్బకు

గురి అయిన విషయం ప్రపంచంలోమేటి యుద్ధ బలం కల్గిన జర్మనీ ముందు ఫ్రాన్సు తల ఒగ్గిందని చెప్పుకున్న దానికి ఒక మంచి ఉదాహరణ బెల్జియం హాలెండు ఫ్రాన్స్ ప్రస్తుతం నాజీవాదము క్రింద నలిగిపోతున్నవి ఇటలీ ఇప్పుడు కూడా పంపిణీలో వెనకబడి ఉండాలనుకోలేదు అది ఒంటరిగా గ్రీకు దేశాన్ని జయించాలనుకుంది కాని హంగేరి రుమేనియా యుగోస్లోవేకియా బల్గేరియాలను జయించి హిట్లరు అక్కడకు వచ్చేసరికి ఇటలీ వెనుకంజ వేసింది జర్మనీ గ్రీసును జయించి యూరోప్‌లో సముద్ర తీరమంతటా తన ఎల్లలను విస్తరించుకుంది ఈనాటి యుద్ధ ఆయుధాలు విమానాలు గత యుద్ధకాలం నుండి ఉపయోగిస్తున్న ఆయుధాలను యుద్ధ నౌకలను ఎదుర్కొనే యుద్ధం మాత్రమేనని చెప్పవచ్చు. క్రొత్త ఆయుధాలు పురాతన ఆయుధాల మీద జయం సాధించినవి

## సోవియట్ యూనియన్‌పై దండయాత్ర

పెట్టుబడిదారుల మధ్య ముడిసరుకు మార్కెట్టు పంపిణీ కోసం ఇప్పటి వరకూ యుద్ధాలు జరిగేవి ఒకవైపు ఐరోపాలోని చిన్నా పెద్దా రాజ్యాలు ఆ రాజ్యం సంపన్న పాలకులు హిట్లరు లాగ నియంతలై ప్రపంచమంతటినీ దోపిడీ లూటీ అవమానము అత్యాచారము క్రూరత్వపాలనను స్థాపించాలనుకున్నారు రెండవ వైపున మొదటే ప్రపంచపు అనేక భాగంపై అధికారాన్ని స్థాపించిన ఇంగ్లాండు అమెరికా దేశాలు గట్టిగా నిలబడినవి పెట్టుబడి ప్రాధాన్యత గల ప్రభుత్వమేగాక కమ్యూనిస్టుల ప్రభుత్వం ఈ ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో ఉన్న సంగతి ఫాసిస్టు హిట్లరు గమనించాడు ఆ కమ్యూనిస్టుల రాజ్యం కేవలం శక్తివంతమైన ఆయుధాలను కల్గి ఉండటంలోనే కాదు అన్ని సమస్యలను పరిష్కరించుకోవడానికి ఒక క్రొత్త ఆదర్శాన్ని ప్రజల ముందు ఉంచింది ఆ ఆదర్శాన్ని కేవలం కొంత మంది స్వార్థాంధులు వారి అనుచరులు తప్ప ప్రపంచంలోని శ్రామిక ప్రజలు ఆశాపూరిత దృష్టితో చూస్తున్నారు దీన్ని హిట్లరు బాగా గ్రహించాడు ఈ క్రొత్త పరిష్కార మార్గంలో ప్రపంచంలో తెల్లవారు నల్లవారు అన్న సమస్య ఉండదు యూదులు యూదులు కాని హిందూ మహ్మదీయ జమీందారులు రైతులు పెట్టుబడిదారులు కార్మికులు విద్యావంతులు నిరక్షరాస్యులు స్వాతంత్ర్యం పారతంత్ర్యం గిరాకీ – మాంద్యం శోషకులు శోషితులు అనే భేదభావమే ఉండదు కుటుంబాలన్నింటినీ సంఘటితపరచి గణ సమాజాన్ని ప్రారంభించారు ఆ సంఘటిత మానవ సమాజ పదభ్రష్టుడైన మానవుడు రాక్షస క్రూర పెట్టుబడిదారీ

విధానాన్ని చివరకు ఫాసిస్టు విధానాన్ని చూశాడు నేటి భయంకర పరిస్థితుల్ని కూడా చూశాడు. అలాంటి మానవుణ్ణి మానవ సమాజాన్ని సమాజంలోని భేద భావాలను తొలగించి విశ్వమానవ సమాజాన్ని విజ్ఞానయుతమైన విజ్ఞానంతో పోషించబడుతున్న కమ్యూనిస్టు సమాజంగా మార్చాలన్నదే సోవియట్ యూనియన్ ధ్యేయం అలాంటి సోవియట్ యూనియన్‌తో రెండు సంవత్సరాల క్రితం హిట్లరు శాంతి స్థాపనకు కాకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఒప్పందం కుదుర్చుకున్నాడు ఆయన యుద్ధం చేసి క్రొత్త ప్రాంతాలను జయించనట్లయితే తన శక్తి ఊరికే వ్యర్థమవటం చూశాడు విజయ పరంపర ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు ఆయన క్రింద కేవలం అణగద్రొక్కబడిన దేశాల ప్రజలే కాకుండా జర్మనీ ప్రజలు కూడా ఫాసిజం అనే కాళరాత్రిలో పడి ఉన్నారు కమ్యూనిజం దాని జండాకు నాయకత్వం వహిస్తున్న సోవియట్ ప్రజాతంత్రం ఒకే ఒక ఆశాకిరణంలాగా ప్రజలకు కనబడింది

22, జూన్ 1941న హిట్లరు రష్యా మీద యుద్ధం ప్రకటించాడు అతను మొదట యుద్ధ సంబంధమైన ఏ సూచన చేయలేదు అంతేగాక పది సంవత్సరాల కాలం వరకు కొనసాగించవలసిన సంధి పత్రములోని ఒప్పందాలను గురించి పట్టించుకోనూ లేదు ఇది నిజంగా విశ్వాసఘాతుకమే కాని హిట్లరుకు ఇటువంటి మాటలకు అర్థాలు తెలియవు. సాంఘిక సంపదకు బదులుగా వ్యక్తిగత ఆస్తిని స్థాపించడం మానవత్వాన్ని ఉన్నత దశకు మళ్ళించటానికి బదులు హేయమైన స్వార్థం లోభం వైపుకు మళ్ళించటం సమాజాన్ని నిప్పులోకి త్రోసివేసి వ్యక్తి కోర్కెను నెరవేర్చటమే ఆయన ఏకైక ఉద్దేశ్యము స్వార్థపరులైన పాలకవర్గము కాలం గడచిన కొలది మానవుల మంచి గుణాల నుండి వారిని వేరు చేస్తూ వచ్చింది ఒకానొకప్పుడు శత్రువులకు కూడా తమకున్నటువంటి సమాన బలంగల ఆయుధాలు లేనట్లయితే వారితో యుద్ధం చేయడం తమ శూరత్వానికి కళంకంగా భావించేవాడు కాని ప్రస్తుతం చెప్పకుండా శత్రువులపై దెబ్బతీయడం పిరికితనంగా భావించేవారు కాని నేడో? ఒకానొకప్పుడు నిరాయుధులైన వీరులపై అస్త్రాలను వేయడం అమానుషత్వమనుకునేవారు కాని మానవుని ఈ పతనానికి నికి కారణాలు మనం అనుకునే కృతయుగం లేకపోవటం కాదు

ఫాసిస్టు రాక్షససేన సోవియట్ యూనియన్ మీద దండెత్తిన (నవంబరు 1943 29వ రోజున ఫ్రాన్సును ఓడించినట్లు రష్యాను కూడా కేవలం కొన్ని వారాలలోనే

జయించగలనని హిట్లరు అనుకున్నాడు సామ్యవాద ప్రజాప్రభుత్వానికి బదులుగా రష్యాలో పెట్టుబడి ప్రాధాన్యంగల రాజ్యముంటే హిట్లరు కోర్కె ఇంకా త్వరగా నెరవేరేది హిట్లరు ఇంకా ముందుకు సాగాడు కాని ఎంత నష్టం జరిగిన తరువాత తనకు విజయం లభిస్తుంది? ఆ ఆశ అంతమైపోతుంది ప్రపంచాన్నంతా జర్మనీ యువకుల రక్తంతో తడిపి హిట్లరు ప్రపంచ విజయాన్నయినా పొందవలె లేకుంటే తాను రగిల్చిన చిచ్చులోపడి తాను కాలి చావనయినా చావవలె కాని ఈ రెండింటిలో ఏది జరుగుతుందో ఎవరికి తెలుసు? హిట్లరు దురాశకా? లేక ఆయనకా పరాజయం? చివరకు హిట్లరు తాను రగిల్చిన చిచ్చులో తానే కాలి చచ్చిపోయాడు ఈ హిట్లరును అంతం చేయటానికి సోవియట్ రష్యా 70 లక్షల స్త్రీ పురుషులను బలి చేయవలసి వచ్చింది

సామ్రాజ్యవాదుల ద్వారా ఎగద్రోయబడిన యుద్ధాన్ని సామ్రాజ్యవాదానికి విరోధులైన దేశాల వరకు వ్యాపించటం స్వాభావికమే కదా ఎందుకంటే పృధ్వి అఖండము సైన్సు ఒక దేశానికి ఇంకొక దేశానికి మధ్యనున్న దూరాన్ని తగ్గించింది ఢిల్లీ నుండి లండను నాల్గు రోజుల్లో వెళ్లగలము అదే గనుక రాత్రిపూట విమాన ప్రయాణమయితే రెండు దినాలే పడుతుంది సామ్రాజ్యవాదులు సోవియట్ యూనియన్ మీద దండెత్తగానే యుద్ధ రూపము మారి అది ప్రజా యుద్ధం అయ్యింది ఎందుచేతనంటే దీని ఫలితం మీద ప్రజల భవిష్యత్తు వుంటుంది గనుక

## దేశము- పరిపాలన

వర్గ స్వార్ధ పరిరక్షణ కొరకు వర్గ- పరిపాలన ప్రారంభమయిన సంగతి పితృస్వామిక యుగంలోనే చూశాం పురుషుడు పశుపాలన ద్వారా సంపదను ఉత్పత్తి చేయడం ప్రారంభించిన తరువాత మాతృస్వామిక స్త్రీ సమానత్వాన్ని స్వీకరించడం ఎలా? ఆ తర్వాత బానిస సామంత యుగాల్లో ఏ బాధ లేకుండా ఉండేటందుకుగాను ఖజానా చట్టము శాస్త్రాలను పురుషులు చేపట్టవలసిన అవసరం ఏర్పడింది సామంతవాద యుగంలో సామంతులు భూస్వాముల సర్దార్ల పాలన ఉండేది తమ సుఖ విలాసాలకు అయ్యే ఖర్చు కోసం బంగారం మసాలా దినుసులు పట్టు ఆభూషణాలు మున్నగునవి మోసం చేసి కాజేయటానికి వారు వర్తకులను ఇతర ప్రాంతాలకు పంపించారు ధనంలో శక్తి ఉన్నదన్న సంగతి వ్యాపారులు అనుభవం మీద తెలుసుకున్నారు కాని పెట్టుబడిదారీ యుగంలో వాళ్ల కార్ఖానాల్లో లక్షలాది కార్మికులు ఒకచోట చేరటం మొదలు పెట్టినంతవరకు అంతటా వ్యాపించి యున్న సామంతుల

ప్రభుత్వాలు ఒక్కచోట కేంద్రీకృతమవ్వనంత వరకు సామంతుల చేతిలో నుండి అధికారాన్ని లాక్కోటానికి వ్యాపారులు ప్రయత్నం చేయనేలేదు క్రామ్‌వెల్ నాయకత్వంలో అపుడే పైకి లేస్తున్న పెట్టుబడిదారీ సమాజం రక్తపాతము కత్తిబలం ద్వారా సామంత ప్రభువుల నిరంకుశ పరిపాలనను అంతమొందించిన విషయాన్ని గూర్చి మేము ఇంతకుముందే చెప్పాం కాని దానితో ఇంగ్లాండులో పెట్టుబడిదారీ వర్గపాలన స్థాపితమవలేదు దీని కొరకు క్రొత్త కార్మికవర్గ సహాయంతో పెట్టుబడిదారులు పెద్దఎత్తున ఉద్యమించవలసి వచ్చింది అపుడు అంటే క్రీ శకము 1933లో సవరించిన చట్టం పాసయ్యింది దానితో అక్కడ పాలక యంత్రాంగము మీద పెట్టుబడిదారుల ఆధిపత్యం స్థాపితమయ్యింది

ఇప్పుడు కూడా ప్రపంచంలో అక్కడక్కడ సామంత రాజులు దేశ పరిపాలనను కొనసాగిస్తున్న సంగతి మనకు తెలుసు కాని భారతదేశ సంస్థానాధిపతుల లాగా అక్కడ పెట్టుబడిదారుల సలహా ప్రకారం నడిచే పద్ధతి లేదు లేకుంటే అరేబియా ఆఫ్ఘనిస్తాన్ టిబెట్టు లాంటి దేశాల్లో తమ విరోధులైన పెట్టుబడిదారుల సంఘర్షణ నుండి తప్పించుకొనుటకు భూస్వాములు తమ భూమిని వదలిపెట్టినట్లు వారు కూడా తమ రాజ్యాల్ని వదలిపెట్టారు కాని దీని అర్ధం వారు పెట్టుబడిదారుల ప్రభావం దోపిడీ నిరంకుశత్వం నుండి విముక్తులయ్యారని కాదు

అనేక ఇతర దేశాల్లో పెట్టుబడిదారులు ప్రజా ప్రభుత్వ పరిపాలన కొనసాగిస్తున్నారు అమెరికా హాలెండు ఉదాహరణలు

క్రూర పెట్టుబడిదారీ విధాన నికృష్ట తమ శాసన వ్యవస్థ యొక్క మూడవ శాసన విధానం ఫాసిస్టు విధానం జర్మనీ ఇటలీ జపాను దేశాల్లో ఈ విధానం అమలులో ఉంది

నాల్గవ శాసనావిధానం సోవియట్ రష్యాలో కొనసాగించబడుతోంది అక్కడ పాలనలో దోపిడీ వర్గానికి అదృష్టవంతులకు ప్రాతినిధ్యము లేదు స్వయంగా ఉత్పత్తి చేసిన సంపద ఆ ఉత్పత్తిదారుల మేలు కోసమే ఉపయోగపడుతుంది కార్మిక ప్రతినిధులే ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారు

ఇప్పుడు మనం ఈ నాలుగు రకాలైన పాలనా పద్ధతులను పరిశీలిద్దాం

## ఆధునిక కాలంలో సామంతరాజుల పాలన

### టిబెట్టు

తన పరిస్థితులు మరాలు ధర్మాధిపత్యము శత్రు రాజ్యాలు సరిహద్దుల ప్రక్కన ఉండుట వలన టిబెట్టు ఈ రోజున కూడా 5వ శతాబ్దపు వెనకటి యుగానికి ఒక చిహ్నం టిబెట్టు సముద్ర మట్టానికి 12 000 అడుగుల ఎత్తున ఉన్నా దాని నదీతీరాలు చాలా వెడల్పయినవి రాతి నేలతో కూడిన ప్రదేశాలు రోడ్ల నిర్మాణానికి అనువైనవి అక్కడ అటువంటి నేలలో రోడ్లను నిర్మించటానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది కాని ఈ రోజు వరకు అక్కడ ఒక మోటరు కూడా నడవదు ఇంతేకాక చక్రాలున్న బండి కూడా నడవదు ఆధునిక ప్రింటింగు ప్రెస్సు వార్తా పత్రికలు అక్కడ చాలా వింత సంగతులు యంత్రాలు ఫ్యాక్టరీల మాట అలా ఉంచండి అక్కడ ఈ రోజు వరకూ ఎక్కువ పొడవు వెడల్పయిన ముతక నూలు బట్ట తయారవడం తప్ప అక్కడి ప్రజలకు సన్నని వస్త్రాలను తయారు చేసే మర మగ్గాల సంగతి తెలియదు పశుపోషణ వ్యవసాయం వారి జీవనాధారం చాలా ప్రాంతాల్లో కేవలం పశువుల పెంపకమే వాళ్ల జీవనోపాధికి మార్గం వ్యవసాయయోగ్యమైన భూమంతా సామంతుల ఆధీనంలో ఉంది దానిలో సగం భాగం మరాలు మరాధిపతుల చేతుల్లో ఉండేది పరిపాలన ప్రధానాధికారి అయిన దలైలామాధిపతి మరసామంతుడు మిగిలినవారు కమ్మీలు లేక (serfs) అర్ధరైతులు ప్రాణదండన విధించే అధికారం తప్ప మిగిలిన అన్ని రకాలైన దండనలు సామంతులు వీరికి విధించవచ్చు ప్రాణం తీసినాగాని సామంతులకు దండన విధించుతారనేది లేదు కారణం పాలనాయంత్రాంగం అంతా సామంతుల చేతుల్లో ఉంది కమ్మీ శ్రామికులను సామంతులు తమ ఇష్టానుసారంగా ఉపయోగించుకోవచ్చు. కూలి డబ్బు దొరుకుతుందనే ఆశ లేకుండానే కమ్మీలు అర్ధరాత్రి సమయంలో కూడా వంద రెండు వందల మైళ్లు పయనించటానికి సిద్ధంగా ఉండాలి అతని కొడుకు చస్తున్నాగానీ వ్యవసాయం సర్వనాశనమైపోతున్నాగాని కమ్మీలు ఎల్లప్పుడూ సామంతులకు సహాయం చేయటానికి సిద్ధంగా ఉండాలి అతని కూతురు లేక భార్య సామంతుల ఇంటిలో కూలి పనితోపాటు సామంతునికి కామతృప్తిని ఇవ్వాలి నాట్యం చేయటం పాటపాడటం శారీరక శ్రమ వడకటం నేయటం మొదలగు వృత్తులను చేయటానికి ఎపుడూ సిద్ధంగా ఉండాలి మేలురకమైన ఉన్ని ఖరీదైన బొచ్చుతో తయారైన

కోటు కస్తూరి మాంసం వెన్న టిబెట్టులో లభిస్తవి వీటిలో మొదటి మూడు వస్తువులను టిబెట్టు విదేశాలకు ఎగుమతి చేసేది వీటికి బదులుగా విదేశాల నుండి తేయాకు(తక్కువ), పట్టుబట్టలు ముత్యాలు ఆభరణాలు ఆకర్షవంతమైన ఇంకా ఇతర వస్తువులు ఇనుము పంచదార గాజు సామానులను నాణాలను తయారు చేయడానికి రాగి వెండి మున్నగు వస్తువులను దిగుమతి చేసుకునేది పెట్టుబడిదారీ జగత్తులోని ఈ వస్తువులతోపాటు టిబెట్టు రాజధాని ల్హాసాలో టెలిఫోను విద్యుచ్ఛక్తి కూడా ప్రవేశించినది ఇపుడు టిబెట్టు భూభాగము కుంచుకుపోయి చిన్నదిగా అయింది ఇపుడు టిబెట్టు ఆకాశంలో దేవతలు పిశాచాలు తిరుగుతున్నాయి

టిబెట్టు ప్రధాన పాలకుని దలైలామాలంటారు క్రీ శకము 1642లో మంగోలు సర్దారు గుశ్రీఖాన్ టిబెట్టులో చిన్న రకం సర్దార్లను ఓడించి టిబెట్టునంతా ఒక రాజ్యంగా చేశాడు తన ధర్మాపరణత్వాన్ని ప్రదర్శించటానికి ఆయన మఠాన్ని పలుకుబడి కల్గిన మఠాధిపతికి అర్పించాడు ఈలామా ఈయన వారసుల పేర్ల చివర గ్యంఛో "సాగర్ (మంగోలులోతాలే) శబ్దం వస్తుంది దీనితో ఆయనను తాలేలామా (ఇంగ్లీషులో దలైలామా) అంటారు దలైలామాను ఎన్నికలలో ఎన్నుకోరు ఆయన ఇంతకు ముందున్న శిష్యుడు లేక కొడుకు కాదు దలైలామా మరణించగానే పునర్జన్మిస్తాడు అనే నమ్మకం టిబెట్టులో ప్రచారంలో ఉంది టిబెట్టులోని దివ్యశక్తి సంపన్నులయిన లామాలు ఆ పిల్లవాడిని వెతకుతారు ఆ బాలకుడే టిబెట్టు దలైలామా అవుతాడు ఆ దేశ సింహాసనాన్ని అధిరోహించి పాలకుడు అవుతాడు తరచుగా దలైలామా ఏదో ఒక పలుకుబడి గల సామంత కుటుంబములోని వ్యక్తి అవుతాడు ఒకవేళ ఎపుడయినా ఒక సాధారణ కుటుంబంలోని బాలకుని దలైలామా చేయవలసి వస్తే ఆ బాలకుని తల్లిదండ్రులకు జాగీరు దేశంలోని సర్వోత్తమ డ్యూక్ పదవినిచ్చి వారి కుటుంబాన్ని కూడా కలిపి వేసేవారు ఈ విధంగా టిబెట్టు దేశ ప్రధాన పాలకుడు మరియు మఠాధిపతి కూడా సామంతులే అయ్యేవారు

రాజ్యంలో మఠాధిపతులకు ప్రాధాన్యత ఎక్కువగా ఉండుటచేత ప్రభుత్వ ఉద్యోగులు మంత్రుల్లో చాలామంది సన్యాసులు ఉండేవారు దలైలామా క్రింద లోన్-చేన్‌లౌక ప్రధానమంత్రి ఆయనకు కూడా పలుకుబడిగల సామంతులు నల్గురు మంత్రులుగా ఉండేవారు వారిలో ఒకడు లామా లేక సన్యాసి అయి ఉంటాడు లోన్‌ఛేన్ మరియు ఈ ఐదుగురితో కూడిన టిబెట్టు దేశ మంత్రి మండలి లేక క శీని నిర్మించడం

లేక రద్దు చేయడం దలైలామా జన్మించేసరికి కనీసం 9 మాసాలు పడుతుంది ఆ పిల్లవానికి 18 సంవత్సరాల ప్రాయం వచ్చే వరకు మఠాధిపతులలో ఒకడు ఉప రాజుగా పనిచేస్తాడు పరిపాలనా సౌలభ్యం కోసం దేశాన్ని 108 జిల్లాలుగా విభజించారు ఒక్కొక్క జిల్లాలో ఇద్దరు అధికారులు ఒక సన్యాసి ఒక గృహస్థు ఉంటారు గృహస్థు కూడా సామంత కుటుంబంలోని వాడే ఆ సన్యాసి మాత్రం సామాన్య ప్రజల నుండే ఎన్నుకోబడతాడు 20 సంవత్సరాల వరకు మఠాలలో విద్యను అభ్యసించిన తరువాత వారు మళ్లీ జనంలో మామూలు మనిషిగా ఉండడు సైనికాధికారులు ఇంకా ఇతర ఉద్యోగస్తులలో కూడా సామంతుల పలుకుబడిగల మఠాధిపతులు సభ్యులుగా ఉంటారు అక్కడ చట్టానికి సంబంధించిన ఏ గ్రంథమూ లేదు సాధారణ తెలివి అనేక సమయాల్లో దలైలామా లేక ఉన్నత అధికారుల ఆదేశాలే ఆదేశ చట్టాలు

జాంగో పోన్ ఇంకా ఇతర జిల్లా అధికారులకు చాలా అధికారాలుంటాయి వారు న్యాయపర్యవేక్షణ విభాగాల్లో ప్రధానాధికారులు ఏదో ఒక బహుమానం సమర్పించకుండా ప్రజలు ఏదయినా అర్జీగానీ దావాగానీ ఈ అధికారుల ముందు పెట్టగూడదన్నది అందరికి తెలిసిన సత్యము వ్యాజ్యంలో ఎవరయినా తప్పక గెలవాలని కోరుకుంటే వారు ఇంకా పెద్దమొత్తంలో రహస్యంగా బహుమానాలను సమర్పించవలసి ఉంటుంది ఎంతోమంది జొంగోపోన్‌లు (జిల్లాధికారులు) తమ పనిని తమ నౌకర్ల మీద వదలి హాయిగా ఇళ్ల వద్ద కూర్చునేవారు ల్హాసాలో అందరికంటే పెద్ద డబ్బున్న గౌరవం గల కుటుంబంలోని ఒక పుత్రుడు ఒక ప్రాంతపు జోంగోపోన్‌గా పనిచేసేవాడు నేను ప్రయాణం చేసే త్రోవలో జోంగ్‌పోన్ నాకు కనబడతాడని విన్నాను ఆయనను నేను జోంగ్ ఎక్కడ ఉన్నదని అడిగాను అక్కడ అని ఆయన చెప్పాడు

టిబెట్టులో ప్రభుత్వం అచ్చటి సామంత వర్గపు స్వార్థాల కోసమే ఏర్పడింది పాటుపడుతుంది అని క్లుప్తంగా చెప్పవచ్చు. శ్రామిక వర్గం కేవలం సామంత వర్గానికి కష్టపడి పని చేయడానికి ఉంది ఇతర దేశాల పెట్టుబడిదారులకు టిబెట్టు దేశం 20వ శతాబ్ది పరిస్థితుల్లోకి ప్రవేశించడం ఇష్టం ఉండదు తమ వ్యాపారం చేసుకునేటందుకు కావలసిన సౌలభ్యానికి వారు అన్ని ఏర్పాటులు చేసిపెట్టుకున్నారు

## నేపాల్

నేపాల్ ప్రభుత్వం సామంతవాద పరిపాలనకు రెండవ ఉదాహరణ టిబెట్టు ప్రభుత్వ పాలనలో మతం మఠాల ప్రభావం ఉంటే నేపాల్‌లోని సామంత వర్గము శుద్ధ సామంతవాద పద్ధతికి అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తున్నది 18వ శతాబ్దం

అంతంలో ఈస్టిండియా కంపెనీ నెమ్మది నెమ్మదిగా భారతదేశాన్ని కబళించుతున్నపుడు గోర్ఖాగ్రామ పృధ్వీనారాయణుడనే ఒక చిన్నరాజు పర్వతప్రాంత చిన్నచిన్న రాజ్యాలను ఓడించి తన రాజ్యాన్ని విస్తరించుకున్నాడు గోర్ఖా గ్రామం నుండి రాజవంశం ఉద్భవించుట కారణంగా నేపాల్ రాజ్యాన్ని గోర్ఖా రాజ్యం అని కూడా అంటారు పృధ్వీనారాయణ వంశం అర్ధశతాబ్దం వరకు నేపాల్‌ను పాలించింది ఆ తరువాత మళ్లీ రెండవ మార్పు జరిగింది జంగబహదూర్ అనే పేరుగల ఒక సామంత వంశ యువకుడు రాజ భవనంలోని మంత్రులను ఇతర ఉన్నతాధికారులను హత్యచేసి ప్రభుత్వ పాలనను హస్తగతం చేసుకున్నాడు ఆయన రాజ్యసింహాసనం జోలికి పోలేదు ఆ సింహాసనం మీద పృధ్వీనారాయణ వంశం వారిని కూర్చుండనివ్వలేదు కాని స్వయంగా ప్రధానమంత్రి లేక తానే ప్రభుత్వ అధికారాన్ని తన హస్తగతం చేసుకున్నాడు మహారాజాధిరాజును లేక ఐదుగురు ముఖ్యులతో కూడిన సర్కారును గుళ్లోపూజారులుగా చేశాడు

జంగ్ బహదూర్ కత్తి బలంతో ప్రభుత్వ పాలనను హస్తగతం చేసుకున్నాడు అందుచేత అధికారంలో వారిని కూడా భాగస్వాములు చేసుకొనడం తప్పనిసరి ప్రధానమంత్రి మరణానంతరం తన సోదరులు లేక ఆ తర్వాత తరంలోని పెద్దవాడు ప్రధానమంత్రి అవుతాడు అప్పటి నుండి ఆ దేశంలో ఇదే పద్ధతి ప్రకారం జరుగుతోంది పంచాయతీ కౌన్సిల్ పార్లమెంటు లాంటివి అక్కడ లేవు భగవంతుడు పృధ్వీనారాయణ వంశీయుల్ని- ఐదుగురుతో కూడిన సర్కారును ఏర్పర్చటానికి జంగ బహదూర్ రాణీ వంశీయుల్ని- ముగ్గురుతో కూడిన సర్కారును ఏర్పర్చడానికి ఇక్కడకు పంపించాడు అందుచేత వారు పరిపాలిస్తున్నారు రాణా వంశీయులు ఇతర రాజుల లాగా పది మంది రాణులను పొందటానికి చాలా ఇష్టపడేవారు ఇందుచేత వారి వంశాభివృద్ధి తప్పక జరిగేది వంశాభివృద్ధితోపాటు పోటీ చేసేవారి సంఖ్య (అధికారం కొరకు ఎక్కువ అవుతుంది ఇందుచేత అధికారానికి ఎదురు చూచే వారు నిరాశ చెందుతారు ఇందుచేత తప్పకుండా కుట్రలు జరుగుతాయి రాణావంశంలోని ముగ్గురు- ప్రభుత్వాన్ని చేపట్టేటందుకు ఈ రకమైన ఎన్నో కుట్రలు చేశారు మొదటి పది సంవత్సరాల కాలంలో అనేక కుట్రలు జరిగాయి వాటి రహస్యం కూడా బయటపడింది అనేకమంది ప్రధానమంత్రి పదవి నుండి వంచించబడ్డారు దేశం నుండి బహిష్కరింపబడ్డారు

క్రీస్తుశకం 1925 వరకు నేపాల్‌లో బానిసత్వం అమలులో ఉన్న సంగతిని ముందే చెప్పాము ప్రధానమంత్రి షంషేర్ బానిసత్వాన్ని రద్దు చేశారు ఆయనే

పరిపాలనకు సంబంధించిన గ్రంధాన్ని రూపొందించారు కాని ఆ గ్రంధం మాత్రం భారతీయ సర్కారుకు నకలు మాత్రమే నేపాల్ దేశ చట్టము అచ్చటి పరిపాలకుల న్యాయబుద్ధిపైన ఆధారపడి ఉంటుంది ఖాట్మండులోను పరిసర ప్రాంతంలో నివశించే నేపాల్ వంశీయులు ఒక చిన్న వ్యాపార వర్గము ఇతర ప్రజలలాగ వీరు కూడా రాజ్య కార్యాలను పెద్దగా పట్టించుకునేవారు కాదు నిరంకుశ ప్రభుత్వ పాలన కొనసాగుతున్న ప్రదేశంలో పెద్ద పెట్టుబడి పెట్టి యంత్రాలు ఖార్ఖానాలు తెరవడం వీలుకాదు అందుచేత చౌకగా విద్యుచ్ఛక్తి ముడిసరుకులు లభిస్తున్నాగాని నేపాల్‌లో పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు ఇతర దేశాల నుండి వచ్చే సరుకును మోయటానికి రోప్ మార్గాలు మోటారు బండ్ల ప్రచారము ముమ్మరంగా చేసి బయట ప్రాంతాల నుండి తయారైన సామాగ్రిని తీసుకురావటానికి మార్గాన్ని తెరచి ఉంచారు ఇందుచేత గత 20 సంవత్సరాల నుండి నేపాల్ దేశ గృహ పరిశ్రమలు అదృశ్యమైపోయాయి అనేక నగరాలు బస్తీలలోని ప్రజలు తమ దురదృష్టాన్ని తిట్టుకోసాగారు దీనితో ఆక్ట్రాయిల్ పన్ను విలాస వస్తువులను పొందటానికి పాలకవర్గానికి మంచి లాభం వచ్చింది

నేపాల్ దేశ ప్రభుత్వం ప్రపంచంలోని నిరంకుశ పరిపాలనా విధానానికి ఒక అవశేషం ఈ ప్రభుత్వము దేశంలోని ఉత్పత్తినంతా ఒకే ఒక్క సామంత వర్గ సుఖ విలాసాల కోసం పదిలం చేసింది అక్కడ ప్రజల వాక్‌స్వాతంత్రాన్ని పూర్తిగా అణచివేశారు అక్కడి ప్రజలకు తమ రాజకీయ అభిప్రాయాలను వ్యక్తం చేయటానికి సభలు జరుపుకొనుటకు పేపరు వెలువరించటానికి లేక పుస్తకం అచ్చు వేయటానికి హక్కులేదు

నేపాల్ ఈ విధంగా ఎందుకు ఇంకా సామంతవాదపు యుగంలో ఉంటూ కుళ్లిపోతుంది? బ్రిటీషు సామ్రాజ్యపాలన ఈ దేశాన్ని బయటి నుండి వచ్చే ఆక్రమణల నుండి సురక్షితంగా ఉంచింది అంతేకాక తమ ఆత్మరక్షణ కోసం ధనం సైనికుల సహకారం పొందుట కొరకు వారికి ప్రజలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం ఇవ్వవలసిన అవసరం లేదు సామంత రాజులున్నటువంటి ఆధునిక పెట్టుబడిదారీ విధానాన్ని స్థాపించటం బ్రిటీషు సామ్రాజ్యానికి ఇష్టం లేదు ప్రస్తుతం కూడా నేపాల్ సైన్యంలో ఒక సైనిక విమానము లేదు ఒక టాంకు లేదు రేడియో లేదు ఇతర ఆధునిక ఆయుధాలు లేవు నేపాల్ బ్రిటన్ నుండి తయారైన సరుకును ఎక్కువగా కొనుగోలు చేసేది అంటే బ్రిటను పెట్టుబడిదారుల ఏకాధిపత్యాన్ని స్వీకరించిందన్నమాట అది తన దగ్గర నుండి కేవలం ముడిసరుకును పంపిణీ చేయటమేగాక యుద్ధంలో

ఉపయోగపడే తుపాకులకు సంబంధించిన ఉపాయాలను చెప్పేది దానికి ప్రపంచ జ్ఞానము కొంచమయినా తెలియదు కాని లెఫ్టరైట్ అన్న సంకేతాలకు అనుగుణంగా ఒక కీలుబొమ్మలాగా నాట్యం చేయగలదు నేపాల్ నిద్రావస్థ నుండి మేల్కొని 20 శతాబ్దంలో ప్రవేశించడం బ్రిటను ఎందుకు కోరుకుంటుంది? భారతదేశ సంస్థానాలలోని సామంతరాజుల పరిపాలనా విధానాన్ని గూర్చి మేము ఇంతకుముందే చెప్పాము.

## పెట్టుబడిదారీ విధాన పాలన ఇంగ్లాండు

క్రామ్‌వెల్ సామంతరాజుల నిరంకుశత్వాన్ని తొలగించాడు క్రీ శ 1932లో సవరించిన చట్టము పెట్టుబడిదారులకు అధికారం కట్టబెట్టింది ప్రస్తుతం ఇంగ్లాండులో పరిపాలనను పార్లమెంటు కొనసాగిస్తున్నది. నామమాత్రానికి ఈ పార్లమెంటు రాజుగారి ఆధీనంలో ఉంటుంది సంపన్నుల నాయకుడు క్రామ్‌వెల్ ఆజ్ఞతో ప్రథమ చార్లెస్ శిరచ్ఛేదన చేసిన రోజునే పార్లమెంటు రాజుగారి ఆధీనం నుండి విముక్తి పొందింది. సంపన్నుల క్రొత్త నాయకుడు బాల్డవిన్ ఆజ్ఞతో ఎనిమిదవ ఎడ్వర్డు తన ఇష్టప్రకారం వివాహం చేసుకోవడానికి బలవంతం చేసి గద్దెను కూడా త్యజించటం పార్లమెంటు మీద రాజ్యాధికారం తగ్గిందని చెప్పడానికి ఒక తాజా ఉదాహరణ ఇంగ్లాండు పాలన పార్లమెంటు చేస్తోంది ఉద్యోగస్తులు మంత్రుల ద్వారా పార్లమెంటు పరిపాలన కొనసాగిస్తోంది కాని తానే నేరుగా చట్టాన్ని చేస్తుంది పార్లమెంటులో రెండు సభలున్నాయి- లార్డుల సభ సాధారణ సభ

### పార్లమెంటు

లార్డుల సభలోని సభ్యులందరూ శాశ్వత సభ్యులు వారు స్వయంగాగాని లేక తమ తల్లిదండ్రుల ద్వారా ప్రాప్తించుకుని ఛైర్మన్ బాయికౌంట్ మార్క్విస్ లేక డ్యూక్ పదవిని తరతరాలుగా కొనసాగిస్తున్నారు ఐర్లండు స్కాట్‌లాండ్‌లకు ఈ నియమము వర్తించదు లార్డులే కాకుండా ఇంగ్లాండు దేశ చర్చిల్లోని ఫాదర్లు కూడా ఈ లార్డ్ భవనంలోని మెంబరుగా ఉంటారు లార్డుల్లో చాలా మంది ఇంగ్లాండులోని ప్రాచీన సామంత వంశీయులు బాల్డవిన్‌లాంటి ఎంతో మంది పెట్టుబడిదారులు కూడా లార్డు భవనంలో సభ్యులు మొదట లార్డుల సభ సాధారణ సభల అధికారాలు సమానంగా ఉండేవి. కాని పెట్టుబడిదారులు అధికారాన్ని హస్తగతం చేసుకున్న తరువాత ఎన్నోసార్లు లార్డుల సభ అనేక బిల్లులను తిరస్కరించింది. కాని పెట్టుబడిదారులకు ఈ విషయం నచ్చలేదు. అందుచేత వారు క్రీ.శకం 1911లో సాధారణ సభలో మూడుసార్లు పాసయ్యిన

బిల్లు లార్డు సభ కూడా తప్పకుండా ప్యాసైనట్లు అంగీకరించవలె సాధారణ సభ అధ్యక్షులు ఏ బిల్లునయినా ఆర్థిక విషయాలతో సంబంధమున్న బిల్లు అని చెప్పినమీదట ఆ బిల్లును సాధారణ సభ ఒక్కసారి ప్యాస్ చేస్తే ఆ బిల్లును లార్డుల సభ ఒప్పుకోవలెనని శాసనం చేశారు లార్డుల సభ సభ్యులను పెంచే అధికారం రాజు చేతుల్లోనే ఉంది కాని దాని పనితీరు ఇప్పటివరకు నిర్ణయింపబడలేదు ప్రస్తుత లార్డుల సంఖ్య చాలా ఎక్కువ చేశారు వారందరూ గనుక లార్డ్సు సభలో ఒకేసారి హాజరయితే కూర్చోవడానికి స్థలము కూడా సరిపోదు కాని హాజరయ్యే లార్డుల సంఖ్య చాలా తక్కువ చాలామంది లార్డులు అసలు అక్కడకు వెళ్లనే వెళ్లరు

సాధారణ సభ (House of Commons)లో 640 మంది సభ్యులుంటారు ఏదైనా కారణం చేత అధికారపార్టీ సలహా మీద రాజు సాధారణ సభను రద్దుచేయక పోయినట్లయితే ఒక్కసారి ఎన్నుకోబడిన సభ సాధారణంగా 5 సంవత్సరాల కాలం వరకు కొనసాగుతుంది మొదట కేవలం పురుషులకే ఓటు హక్కు ఉండేది క్రీ శకం 1928 నుండి 21-60 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన స్త్రీలకు ఓటు హక్కు వచ్చింది సాధారణ సభలోని మెజారిటీ పార్టీ నాయకుడు ప్రధానమంత్రి అవడానికి అర్హుడు సాధారణ సభ ఏదయినా బిల్లును మూడుసార్లు ప్యాస్ చేస్తే అది చట్టమవుతుంది సాధారణ సభ పరిపాలనకు ముఖ్య ఆధారమని మనకు స్పష్టంగా తెలుస్తుంది అయినప్పటికీ సాధారణ సభలో ప్యాసైన బిల్లును రాజు మూడు సంవత్సరాల కాలంపాటు తన సమ్మతిని ఇవ్వకుండా ఆపగలడు

సాధారణ సభకు ఎన్నికలు జరపడం ద్వారా ప్రజాధికారం ఇవ్వబడిందని చెప్పవచ్చు. కాని ప్రజలందరికీ ఓటు హక్కు ఇచ్చినంత మాత్రాన ప్రజాస్వామ్యము ఇచ్చినట్లు కాదు దేశంలోని ధనమంతా కేవలం కొంతమంది వ్యక్తుల చేతుల్లో ఉన్నంతకాలం ప్రెస్ పెట్టుబడిదారులది అయినంతకాలం ఎన్నికల్లో వాళ్లే ఖర్చు పెట్టగలరు గనుక ఓటు హక్కు ఇచ్చినంత మాత్రాన ప్రజలకు అధికారం ఇచ్చినట్లు లెక్క కాదు సాధారణ మానవుడు గనుక ఎన్నికలలో నిలబడితే అతనికి తన ఓటర్ల దగ్గరకు వెళ్లడం కూడా కష్టమే ఆర్థిక సమానత్వం లేకుండా ఓట్ల సమానత్వం ఇస్తే ప్రచార దృష్టిలో అది చాలా విలువైన విషయం కాని దీనితో ప్రజాస్వామ్యాన్ని సంపాదించలేము ఈ కారణం చేతనె ప్రజలకు ఓటు హక్కు ఇచ్చినా గాని పార్లమెంటు సంపన్నుల హస్తగతమవుతోంది అక్కడ రెండుసార్లు కార్మిక పక్షము అధికారంలోకి వచ్చింది కాని అది పెట్టుబడిదారి వ్యవస్థ మూలం మీద దెబ్బతీయగలిగేటంత శక్తివంతమయినది కాదు ఒక వేళ లేబరు పార్టీ ఆ విధంగా చేయతలచుకుంటే లార్డుల కామను సభలోని పెట్టుబడిదారులు రాజు దానిని ఒప్పుకుంటారనే విషయం సందేహాస్పదమే

## అమెరికా

అమెరికా సంపదలో 83% కేవలం 1% వ్యక్తుల చేతుల్లో ఉంది మిగిలిన 99% జనాభా 17% సంపదతో తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు పెద్ద పెద్ద బ్యాంకర్లు పెట్టుబడిదారులకు అమెరికాలో చాలా పలుకుబడి ఉంది క్రీ శకం 1930-37లో వచ్చిన ఆర్థిక మాంద్యములో 17 లక్షల రైతుల భూమిని వేలము వేసినపుడు ఎక్కవ భూమిని ఈ సంపన్నులే కొన్నారు అమెరికా దేశం ధన ప్రాబల్యంకల ప్రభుత్వానికి మంచి ఉదాహరణ ఇంగ్లాండు ఇంకా ఇతర ప్రాచీన దేశాల్లోలాగా అక్కడ పురాతన సామంతులు లేరు అయినాగాని ఒకతరం కాలంలోనే ఉన్నత వర్గాన్ని సృష్టించగలిగే శక్తి దాలరులలో ఉంది ఆఫ్రికా నుండి వచ్చిన నీగ్రోలను బానిసలు చేసి ఆ ప్రభుత్వం వారికి ఎన్నో అధికారాలను లేకుండా చేసింది

48 రాష్ట్రాల కలయిక వలన అమెరికా దేశం ఏర్పడింది విస్తీర్ణం 30 26 798 చదరపు మైళ్లు హవాయి ద్వీపాన్ని కూడా దానితో కలిపి వేయడం వలన దాని విస్తీర్ణం 37 38 395 చదరపు మైళ్లు అయ్యింది జన సంఖ్య 13 కోట్లు ఇవే కాకుండా అలాస్కా హవాయికి కూడా సభ్యత్వముంది దీనితో 50 రాష్ట్రాలు ఆ దేశ పార్లమెంటు లేక కాంగ్రెస్‌కి తన ఎన్నుకోబడిన సభ్యులను దించే అధికారం లేదు అమెరికా రాష్ట్ర విధానాన్ని సాంఘిక విధానం అంటారు అంటే రాష్ట్రాలు ఇచ్చిన అధికారాలే సంఘ సర్కారుకు ఉన్నవని ఈ శబ్దాల అర్థం క్రీ శకం 1777లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటన చేసినప్పటి నుండి ఇప్పటి వరకు ఆ దేశంలో చాలా తక్కువ మార్పులు వచ్చినవి క్రీ శకం 1786లో అమెరికా దేశ పాలనా విధానాన్ని తయారు చేశారు 1789 నుండి ఆ విధానం అమలులోకి వచ్చింది సామాజిక ప్రగతిని ఆపటానికి చేయబడిన ప్రయత్నాలన్నీ అచ్చటి పెట్టుబడిదారుల సంక్షేమం కొరకే చేయబడినవని గత 150 సంవత్సరాల కాలంలో చేయబడిన 21 సవరణల వలన (వాటిలో పది సవరణలు చేసిన తర్వాతే అంగీకరింపబడినవి) పెట్టుబడిదారులకే లాభం కల్గిందని తెలుస్తున్నది అందుచేత ఉత్పత్తి రంగంలో క్రొత్త వాటిని కనుగొనడాన్ని ఏమీ అడ్డంకులు లేకుండా అనుసరించారు తమ సామాజిక నీతిని మాత్రం యధాతథంగా ఉంచారు

# అమెరికా దేశ శాసన యంత్రాంగం

ప్రెసిడెంటు కాంగ్రెసు సుప్రీంకోర్టు

**ప్రెసిడెంటు**

అమెరికా దేశ ప్రెసిడెంటు నామమాత్ర అధికారి కాదు పరిపాలనలో ఆయనకు ప్రముఖ పాత్ర ఉంది అక్కడ రెండు పార్టీలు- రిపబ్లికన్ మరియు డెమక్రటిక్ పార్టీలు ప్రెసిడెంటును ఎన్నుకొనుటకు తమ అభ్యర్థులను నిలబెడతారు ఈ రెండు పార్టీలు పెట్టుబడిదారీ విధానాన్ని పోషించడమే గాకుండా రెండింటి సాధారణ రాజకీయ ప్రోగ్రామ్స్‌లో కొంచెము తేడా అయినా లేదు ఇందుచేత చాలా విషయాలలో రెండు పార్టీలలోని అనేక సభ్యులు అనేక విషయాల మీద తమ స్వతంత్ర అభిప్రాయం ఇస్తుంటారు నాల్గు సంవత్సరాలకొక్కసారి ప్రెసిడెంటును ఎన్నుకుంటారు మూడవసారి ఎన్నికలలో నిలబడిన ప్రెసిడెంటు వాషింగ్‌టన్‌ను ఓటర్లు ఎన్నుకోకుండా తిరస్కరించిన తరువాత ఫ్రాంకిలిన్ రూజ్‌వెల్టు మాత్రమే మూడవసారి ఎన్నుకోబడిన ప్రెసిడెంటు ప్రజలు ప్రత్యక్షంగా ప్రెసిడెంటును ఎన్నుకోరు కాని ఎలక్టోరల్ కాలేజి ప్రెసిడెంటును ఎన్నుకొంటుంది ప్రతి రాష్ట్రము 'కాంగ్రెస్ లోని రెండు సభలకు ఎంత మంది సభ్యులను పంపుతుందో ఆ సభ్యులందరికీ ప్రెసిడెంటును ఎన్నుకునే ఓటు హక్కు ఉంటుంది అమెరికాలోని ఎగువసభ సెనేట్‌లో 96 సభ్యులను ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరేసి చొప్పున ఎన్నిక చేసి పంపిస్తారు కాని ప్రతినిధుల సభలో సభ్యుల సంఖ్య పెరుగుతూ ఉంటుంది క్రీ.శకం 1938లో ఆ సభలోని సభ్యుల సంఖ్య 435 ప్రెసిడెంటును ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో ప్రజల ద్వారా ఎన్నుకోబడిన 96+435=531 మంది సభ్యులుంటారు ప్రెసిడెంటు ఎన్నికలలో లెక్కింపు చేసే ఓట్లు ఈ ఓటర్ల మొత్తం ఓట్లను కలుపుకునే చేస్తారు

చట్ట ప్రకారం ప్రెసిడెంటుకు కాంగ్రెస్ సుప్రీంకోర్టు మీద అజమాయిషీ చేసే హక్కు లేదు ఆయన వాటిని రద్దు చేయలేదు వాటిముందు చట్టపరమైన బిల్లును ప్రవేశపెట్టనూ లేదు కాంగ్రెసు ప్యాసు చేసిన చట్టాన్ని కావాలనుకుంటే పది రోజుల లోపల రద్దు చేయగలడు కాని మంత్రిమండలిని ఏర్పర్చడానికి ఆయనకు పూర్తి స్వాతంత్ర్యం ఉంటుంది ఆయన అమెరికా దేశ ప్రధానమంత్రి ప్రధాన సేనాపతి కూడా సైనికుడు కానందువల్ల ప్రెసిడెంటుకున్న ఆ రెండవ పదవిని గౌరవ

సూచకమైనదిగా భావించవచ్చు. కాని మొదటి అధికారం మాత్రం చర్చిల్‌కున్న అధికారం కంటే చాలా పెద్దది ఈ కారణం చేతనే సెనేట్ సెక్రటరీలు ప్రెసిడెంటు వద్ద ఉద్యోగం చేసే ఉద్యోగస్తులు లాంటివారు మంత్రిమండలిలోనే కాకుండా రాజకీయ ఉద్యోగులన కూడా ఆయన ఎవరిని వద్దనుకుంటే ఆయనను తొలగించగలడు ఎవరిని కావాలనుకుంటే వారిని ఉంచగలడు ప్రతి క్రొత్త ప్రెసిడెంటు వచ్చిన తరువాత ఉద్యోగస్తులను పనిలో ఉంచడం తీసివేయడం చాలా వేగంగా జరుగుతుంది ప్రతి క్రొత్త ప్రెసిడెంటు పదవిలోకి వచ్చిన తరువాత సివిల్ ఉద్యోగస్తుల పటాలమంతా నిరుద్యోగులవుతారు వారికి బదులుగా క్రొత్త కలెక్టర్లు కమిషనర్లు డైరెక్టర్లు ఇన్‌స్పెక్టర్ల నియామకం జరుగుతుంది రాజస్థాన్‌లోని కొన్ని సంస్థానాలలో కూడా నియామకాలు అలాగే జరుగుతాయి

ప్రెసిడెంటు తన పదవి కారణంగా అక్కడ సైన్యాధ్యక్షుడే కాకుండా ఇతర దేశాలతో క్రొత్త సంధులు చేసుకోవచ్చు. కాని ఆ సంధికి సెనేట్‌లోని 2/3వ వంతు సభ్యుల సమ్మతి కావాలి ప్రెసిడెంటు సుప్రీంకోర్టు జడ్జీలను కూడా నియమిస్తాడు కాని వారిని తొలగించే అధికారం ఆయనకు లేదు ఈ రెండవ రూజ్‌వెల్టు చేసిన ఎన్నో చట్టపరమైన సంస్కరణలను జడ్జీలు రద్దు చేశారు

ప్రెసిడెంటు ఎన్నిక సమయంలోనే ఒక ఉపరాష్ట్రపతిని కూడా ఎన్నుకుంటారు. ఆయన సెనేట్‌కు ప్రధాని మరియు ప్రెసిడెంటు అధికారంలో ఉండగా ప్రెసిడెంటు మరణిస్తే ఆయనకు బదులుగా ఉపరాష్ట్రపతి ప్రెసిడెంటు అవుతాడు ప్రథమ రూజ్‌వెల్ట్ మాత్రమే ప్రెసిడెంటు మరణానంతరం ప్రెసిడెంటయిన ఒకే ఒక్క ఉపరాష్ట్రపతి

**కాంగ్రెసు**

అమెరికా దేశ పార్లమెంటులో రెండు సభలుంటాయి ఎగువ సభను సెనేట్ దిగువ సభను ప్రతినిధుల సభ అంటారు మేజరయిన ప్రతి ఒక్క అమెరికా దేశ పౌరుడు రెండవ సభలోని ప్రతినిధులను ఎన్నుకుంటాడు కాని చాలామంది నీగ్రోలను ఈ హక్కును వినియోగించకుండా చేస్తారు ప్రతినిధుల సభలోని సభ్యుల సంఖ్య 8 నవంబరు 1938 ఎన్నికలలో 435 కాని రాష్ట్ర జనాభా లెక్కల ప్రకారం ప్రతినిధుల సభలోని సభ్యుల సంఖ్య పెరగడం తరగడం జరుగుతుంది ఎన్నుకొన్న ప్రతినిధులు రెండు సంవత్సరాల కాలం పాటు వుంటారు ప్రతినిధుల సభలో 261 మంది డెమక్రటిక్ పార్టీ సభ్యులు 189 మంది రిపబ్లికన్ పార్టీ సభ్యులు ఉండేవారు రైతు కూలీల పార్టీ సభ్యుడొకడు అమెరికన్ కార్మిక పార్టీ సభ్యుడు ఒక్కడు ఉండేవాడు ప్రతినిధిత్వంలో గ్రామాల పలుకుబడి చాలా ఎక్కువగా ఉండేది ప్రతినిధుల సభలో ఆ సభ్యులతో

పలుకుబడి చాలా ఎక్కువగా ఉండేది ప్రతినిధుల సభలో ఆ సభ్యులతో ఎన్నుకోబడిన సభాపతి ఉంటాడు సెనేట్‌లో ఉన్నంత నిరంకుశత్వం ప్రతినిధుల సభలోని సభ్యులు ఉపన్యాసాలిచ్చేటప్పుడు ఉండదు

## సెనేట్

సెనేట్‌లో 96 మంది సభ్యులుంటారు (ప్రతి రాష్ట్రము నుండి ఇద్దరేసి చొప్పున) వీరిని 6 సంవత్సరాల కొక్కసారి ఎన్నుకుంటారు కాని ప్రతి రెండు సంవత్సరాల తర్వాత 1/3వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు సెనేట్‌లో ప్రతి రాష్ట్రానికి ఉండే సభ్యుల సంఖ్య సమానం అవడం చేత (రెండు) ప్రతి సెనేట్ సమాన జన సంఖ్యకు ప్రతినిధి కాదు ఉదాహరణకు డెల్టా బెల్ న్యూయార్క్ విషయాన్ని చర్చించవచ్చు. ఒకే ఒక్క ప్రతినిధిని పంపడానికి అర్హత కల్గిన డెలాబెర్ రాష్ట్రము 45 మంది సభ్యులను పంపడానికి అర్హత కల్గిన న్యూయార్క్ రాష్ట్రము కూడా ఇద్దరేసి సభ్యుల చొప్పునే పంపుతాయి సెనేట్‌లో సభ్యత్వం పొందడానికి అభ్యర్థులలో ఎక్కువ ఉత్సుకత ఉంటుంది కారణం ఈ సభకు ఎన్నుకోబడిన సభ్యుల కాలపరిమితి మూడు రెట్లు మాత్రమేకాక వారి అధికారాలు కూడా ఎక్కువ అమెరికాలోని సుప్రసిద్ధ రాజకీయవేత్తలు దిగువ సభ ప్రతినిధులు మాత్రమే కాకుండా సెనేటర్లు అవుతారు సెనేట్‌లో ప్రాతినిధ్యం కోసం వంశపారంపర్యం కొనసాగించటానికి ప్రయత్నాలు చేస్తుండటం మనం గమనిస్తున్నాము సెనేటరు ఏ అవరోధం లేకుండా తన ఇష్ట ప్రకారం ఉపన్యాసమివ్వవచ్చు. ఏ విషయం మీదనయినా ఆయన తన ఇష్టం వచ్చినంతసేపు మాట్లాడి స్వయంగా ముగించవచ్చు దీనితో పాటు ఏ దేశంలోనయినా సంధి కుదుర్చుకోవటానికి సెనేట్‌లోని 2/3వ వంతు సభ్యుల సమ్మతి అవసరమవడం సుప్రీంకోర్టు జడ్జీలను నియమించేటపుడు వారి సలహా తప్పనిసరి కావడం వలన సెనేట్ అధికారాలు హెచ్చు ఇంగ్లాండులో దిగువ సభకు ఎక్కువ అధికారాలు ఉంటే అమెరికాలో ఎగువ సభ- సెనేట్ ఎక్కువ ప్రాధాన్యం కల్గిన సభ

## సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టులో 9 మంది జడ్జిలుంటారు ఈ జడ్జిలను సెనేట్ సలహా ప్రకారం ప్రెసిడెంటు నియమించుతాడు ఒక్కసారి నియమితులైన జడ్జీలను తొలగించే అధికారం లేదు కాంగ్రెసు ప్యాస్ చేసిన ఏ బిల్లునయినా దేశ విధానాలకు వ్యతిరేకమని చెప్పి సుప్రీంకోర్టు తిరస్కరించవచ్చు. (1787లో అలాగే జరిగింది) రూజ్‌వెల్ట్-II చేసిన చట్టసవరణ విషయంలో ఆయన సుప్రీంకోర్టు వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న సంగతి నిన్నమొన్నటిదే గదా

పరిస్థితులకు అనుగుణంగా సమాజంలో వచ్చే ప్రతి ఒక్క మార్పును నిలిపి వేయడం దానిని గట్టిగా బంధించి ఉంచాలని కోరుకుంటున్నట్లు అమెరికా పాలనా యంత్రాంగాన్ని చూస్తే మనకు తెలుస్తుంది ఈ విషయంలో అది ఇప్పటివరకు జయప్రదం అయ్యింది కారణం ప్రజలు నివసించని సారవంతమైన భూమి చాలా వుంది దేశ ప్రజలు ఇతర దేశాల నుండి వచ్చే ప్రజల కొరకు యంత్రాలు కార్ఖానాలు తెరవడానికి చాలా అవకాశం ఉంది కాని ఇపుడు జన సంచారం లేని భూమి అంతా హరించుకుపోయింది దీనితోపాటు అంతకు ముందు వచ్చిన వస్తువుల మాంద్యము వలన (1930-33) నాల్గవవంతు రైతులు తమ ఇళ్లు గిళ్లు అమ్మివేశారు బయట నుండి మార్కెట్టు కోసం తీవ్రమైన సంఘర్షణ ఉండుట వలన నిరుద్యోగుల సంఖ్య ఒక కోటి కంటే ఎక్కువ అయ్యింది అటువంటి పరిస్థితుల్లో క్రీ శకం 1787లో ఏర్పడిన శాసన విధానం బహుకాలం వరకు అమెరికా దేశం వేసే ముందంజను ఆపగల్గటం సంభవం కాదు

రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా తటస్థ రాజనీతిని అనుసరించి యుద్ధ సామగ్రిని ఎక్కువగా అమ్మటం ద్వారా ప్రపంచ మార్కెట్టులో తనపైచేయిని సంపాదించవలసి ఉంది కాని జర్మన్ పొందిన అనేక విజయాలను చూచి తన భవిష్యత్తు ప్రమాదంలో పడిన సంగతి అమెరికా గ్రహించింది జర్మనీ విజయం పొందిన తరువాత పెట్టుబడిదారీ దేశమైన అమెరికా తన 13 కోట్ల జనాభాతో ఒంటరిగా నిలబడి ఫాసిస్టు దేశాలలోని-

| | విస్తీర్ణము | జనసంఖ్య |
|---|---|---|
| అల్బేనియా | 10 600 | 10 లక్షలు |
| బెల్జియం | 11 775 | 83 లక్షలు |
| బల్గేరియా | 39 000 | 60 లక్షలు |
| డెన్మార్కు | 16 500 | 38 లక్షలు |
| గ్రీకు | 1 30 000 | 63 లక్షలు |
| ఇటలీ | 1 119 700 | 440 లక్షలు |
| లక్సెమ్‌బర్గ్ | 999 | 3 లక్షలు |
| జర్మనీ | 2 10 000 | 87 లక్షలు |
| హాలెండు | 12 500 | 87 లక్షలు |

34 కోట్ల కంటే అధిక జనాభా కల్గిన దేశాలను ఎదుర్కొని ఏ విధంగానయినా మార్కెట్టు ముడిసరుకు మీద అధికారాన్ని స్థాపించడం అసంభవం దీనితో పాటు హిట్లరు అమెరికా స్వాతంత్ర్యాన్ని కూడా హరించవచ్చు ఈ కారణం చేతనే అమెరికా హిట్లరుకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో ఏవిధమైన ప్రకటన చేయకుండా ఊరుకుంది నిజం చెప్పాలంటే విప్లవాన్ని బలపర్చటానికి చేసే ప్రయత్నమే నిరుద్యోగులు పీడితుల దశను ఉద్ధరించటానికి చేసే ప్రయత్నము కాని పెట్టుబడిదారులు పైన చెప్పిన వర్గాలను ఉద్ధరించటానికి ఎప్పుడూ వప్పుకొనేవారు కాదు ఆ పెట్టుబడిదారులే ఇప్పుడు అమెరికా జర్మనీకి వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటాన్ని ఆపటానికి ప్రయత్నం చేయుచుండిరి కాని జర్మనీకి వ్యతిరేకంగా బాగా ముందుకు వెళ్లలేదు జర్మనీ గనుక జయిస్తే అమెరికా దేశ ఉనికి ప్రమాదంలో పడుతుంది (చివరకు అమెరికా యుద్ధరంగంలో ప్రవేశించింది కాని సోవియట్ యూనియన్ ఇతర యూరోపు దేశాలు చేసిన పెద్ద త్యాగాలను అది చేయలేదు జాతుల "అధికార పత్రము" అనే ఒడంబడిక ప్రెసిడెంటు రూజ్‌వెల్టుతో కుదుర్చుకున్నారు అమెరికన్ సామ్రాజ్యవాదము కూడా హిట్లరు విశ్వవిజయ మహత్యాకాంక్షలాంటిదని చెప్పవచ్చు. సోవియట్ యూనియన్ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఒక పెద్ద కొండలాగా నిలబడి ఉండుటచేత అమెరికా కళ్లు రష్యాను చూస్తే ఇసుకపడినట్లు మెరమెరలాడుతున్నవి ప్రస్తుతం మూడవ ప్రపంచ యుద్ధం రానున్నదని అమెరికా బెదిరిస్తున్నది కాని సోవియట్ యూనియన్ ఈ బెదిరింపును లెక్కచేయదు అది ఏ అవరోధం లేకుండా తన త్రోవన ముందుకు సాగుతుంది అమెరికా దేశ వ్యాపారస్తులు హిట్లరు పతనం నుండి పాఠం నేర్చుకుంటారని సోవియట్ యూనియన్‌కు తెలుసు).

## 3. ఫాసిస్టు మరియు - నాజీ పరిపాలన

### ఫాసిస్టు ఇటలీ

ఫాసిస్టువాద పుట్టుక ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం పెట్టుబడిదారీ విధానం కొంచెం దెబ్బతిన్నది ఇంతకు ముందున్న తెర తొలగి పెట్టుబడిదారీ విధాన రూపం ఇంకా నగ్నమయింది అది జాతీయతా పేరుతో విశ్వబంధుత్వ భావన మీద దెబ్బతీస్తూ యుద్ధ మహిమను కీర్తించడం మొదలు పెట్టింది మళ్లీ భూఖండాన్ని పునర్విభజన చేయడం కోసం ప్రపంచ యుద్ధానికి భయంకరమైన ఏర్పాట్లు చేయసాగింది పెట్టుబడిదారీ విధానం ఈ క్రొత్తరూపం మొదట ఇటలీలో పుట్టింది

ఫాసిస్టు సిద్ధాంతం క్రీ శకం 1919లో ముసోలినీ ఫాసిస్టు పార్టీకి పునాదివేశాడు కాని ఫాసిస్టు వాదాన్ని కనుగొన్నది ముసోలినీ కాదు బిల్ఫదోపరేతో (1848-1923 అన్న వ్యక్తి ఈ వాదానికి గురువు నీతశేకే ఫిలాసఫీ మంచి వెల్లీ యొక్క చాణక్య నీతిని ఆధారం చేసుకుని తన క్రొత్త రాజకీయ ఆలోచనను తయారు చేశాడు పరేతోకా తండ్రి మానవత్వమును మరియు మెజనీ ఆలోచనలను సమర్ధించాడు ఇందుచేత అతడు ఇటలీ నుండి పారిపోవలసి వచ్చింది పరేతో తన తండ్రి ఆలోచనా సరళికి తీవ్ర విరోధి అతని ఉద్దేశ్యం ప్రకారం మానవత్వముతో కూడిన ఆలోచనలను వధించడం చాలా అవసరం 10 సంవత్సరాల ప్రాయమపుడు పరేతో తన స్వదేశం తిరిగి వచ్చాదు యుక్తవయస్కుడవగానే ఆయన రాజకీయాలలో పాల్గొనడం ప్రారంభించాడు కాని ఆయన స్వేచ్ఛా వ్యాపారము ఉదారమైన ఆలోచనలకు ప్రభుత్వ వర్గాల వారు ఇష్టపడలేదు అందుచేత తన విధానాన్ని మార్చుకుని ఆయన శక్తిని ఆరాధించడం మొదలుపెట్టాడు మానవవాదము ఉదారత్వము మరియు సమాజ వాదాన్ని ఆయన గట్టిగా వ్యతిరేకించడం మొదలుపెట్టాడు పరేతో యొక్క ఈ నిషేధాత్మక ఆలోచనలనే ముసోలిని ఫాసిస్టు పార్టీ ప్రోగ్రామ్‌కి ముఖ్య అంశాలుగా చేశాడు పరేతో ఇంజనీరు గణితశాస్త్రవేత్త ఆయన స్విట్జర్‌లాండులోని లేజన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరుగా పనిచేశాడు ముసోలినీ ఆ కాలపు విద్యార్థుల్లో ఒకడు

క్రీ శకం 1922లో ముసోలినీ గవర్నమెంటును వశపరచుకొని పరేతోకు ఒక ఉన్నత పదవినిచ్చాడు ఆయన 1923లో మరణించాడు ఈ విధంగా ఆయన ఫాసిస్టు ఇటలీ సేవ చేయలేకపోయాడు "సమాజం ఏ రూపంలో ఉంటే బాగుంటుంది?" అన్న ప్రశ్నకు పరేతో జవాబు – "నామనోభావాలకు అనుకూలంగా ఉండే సమాజ స్వరూపమే అన్నిటికంటే చాలా ఎక్కువ బాగుంటుంది" ప్రతి సమాజంలోను ప్రతిభ ధైర్యము యోగ్యత కల్గిన వ్యక్తులు కానవస్తారు కొంతమంది పుట్టుకతోనే నాయక లక్షణాలు ఇంకా ఇతర యోగ్యతలు కల్గిఉంటారు కాని తమలాంటి యోగ్య సంతానాన్ని కనటంలో మాత్రం వారు అయోగ్యులు ప్లెటో కూడా ఈ రకమైన అభిప్రాయాలను వెలిబుచ్చడం మనం ఇంతకుముందే చూశాము ప్లేటోలా పరేతో కూడా ప్రతి తరంలోని నాయక వర్గాన్ని చిన్న వర్గాలలోని క్రొత్త వ్యక్తులతో తయారు చేయవలెనని ప్రస్తావించాడు పరేతో అభిప్రాయం ప్రకారం సమాజాన్ని నడిపించడం నాయకుని చేతుల్లోనే ఉండాలి అధిక సంఖ్యాక ప్రజలు జన్మత. నాయక లక్షణాలు కలిగి ఉండరు అందుచేత వారికి ఆలోచించే మాట్లాడే పని చేసే స్వాతంత్ర్యం ఉండకూడదు నాయకుణ్ణి అనుసరించడమే

వారి పని నాయకుడే వారి మేలును గూర్చి వారి కంటే ఎక్కువ ఆలోచించగలడు వారికి మేలు చేయగలడు విప్లవాన్ని గూర్చి పరేతో అభిప్రాయం ఇది- "నిమ్న వర్గంలో యోగ్యత కల్గిన ఉత్తమ వ్యక్తులు ఎక్కువ అయినపుడు అదేవిధంగా ఉన్నత వర్గంలో తక్కువ యోగ్యత కల్గిన వ్యక్తులు ఎక్కువ మంది పోగయితే ఉన్నత వర్గం తన శక్తిని ఉపయోగించడానికి సంకోచిస్తుంది దానితో విప్లవం వచ్చేస్తుంది " అనేక సమయాల్లో నిమ్న వర్గంలోని యోగ్యులైన ఉన్నత వ్యక్తులను ఉన్నత వర్గంలో కలపి వేయడమే విప్లవాన్ని ఆపడానికి ఒకే ఒక్క పద్ధతి అని పరేతో అభిప్రాయం ఒకవేళ అలా చేయకున్నట్లయితే నిమ్న వర్గీయులు విప్లవం తీసుకు వస్తారు ఆయన ఉద్దేశ్యం ప్రకారం విశ్వ బంధుత్వ భావన సమానత్వం ఒక రకమైన దుర్గుణాలు వీటి వలన పాలక వర్గం బలహీనపడుతుంది దానితో నిమ్న వర్గం చాలా సులభంగా దానిని పదవీచ్యుతులను చేయగల్గుతుంది అసత్యము పలకడం విశ్వాసఘాతుకము మోసము చేయడంలో దిట్టమైన పాలకవర్గానికి పదవీచ్యుతులను చేయడం సులభం కాదు పాలకవర్గం తమ బలాన్ని బలపరచుకోవడానికి దయతో కూడిన మర్యాద ఔదార్యం పక్షపాతము మున్నగునవి చాలా అవసరము ధనవంతుల పెట్టుబడిదారుల స్వార్థాలను కాపాడుకుంటూ చెప్పిన గుణాలను పాలకవర్గం తన ఆచరణలో చూపిస్తే ధనవంతులు పాలకవర్గానికి సహాయం చేస్తారు సంపద పరిపాలనకు మధ్యనున్న సంబంధాన్ని బయటకు పొక్కనీయకూడదు పరేతో అభిప్రాయం ప్రకారం ప్రజాబలానికి ఏమీ విలువ లేదు ఆయన దృష్టిలో జనం ఒక గొర్రెల మంద ఇతర ప్రగతిశీల పండితులలాగా ఆయన కూడా 96% ప్రజలను 4% నాయకుల వెనుక కళ్లుమూసుకుని నడవమని సలహా ఇస్తాడు ప్రొఫెసరు ఎల్సవర్ధ్ పారిశ్ చెప్పినట్లుగా- "పరేతో మంచితనాన్ని తన గ్రుడ్డికంటితో కూడా చూడలేదు సత్యము ఔచిత్యము న్యాయము ప్రజాప్రభుత్వమంటే ఆయనకు చాలా వెగటు "

**ఫాసిస్టు రాజనీతి** - పైన వర్ణించిన పరేతో సిద్ధాంతాల మీద ఫాసిస్టువాదము ఆధారపడి ఉంది ఫాసిస్టువాదపు మొదటి సిద్ధాంతము జాతీయభావం తమదేశం ప్రపంచంలోని దేశాలన్నిటి కంటే గొప్పదేశం ప్రపంచ దేశాలన్ని దాని ఆజ్ఞను మన్నించడానికి దాని సేవ చేయడానికే ఉన్నాయి ఫాసిస్టువాద రెండవ సిద్ధాంతము సైనిక వాదము- మానవ సమాజ సమృద్ధ అభివృద్ధి కొరకు యుద్ధం చాలా అవసరం సైనిక శక్తిని ఉపయోగించలేని వారు పరిపాలన చేయలేరు మూడవ సిద్ధాంతం నిరంకుశపాలన- కేవలం ఒకే ఒక్క నాయకుని చేతిలో పరిపాలనా యంత్రాంగమంతా

ఉండాలి ఇటలీ దేశ ఫాసిస్టు మహా కౌన్సిలు కేవలం నాయకునికి (ముసోలినీ) సలహా ఇచ్చే హక్కు మాత్రం కల్గి ఉంది ఉపన్యాసము ఇవ్వడం వ్రాయటం సమావేశాలు రేడియో మున్నగు వాటిలో స్వాతంత్ర్యం చిన్నా పెద్ద నాయకులకు ఇస్తారు ఇతరులకు వాటి మీద ఏమీ అధికారం ఉండదు నాల్గవది పెట్టుబడిదారీ విధానం మీద నాయకత్వం

## (4) ఫాసిస్టు ఆర్థిక విధానం

ఫాసిజం పెట్టుబడిదారులు శ్రామికులకు మధ్య ఉన్న తగాదాలను అంతమొందించడానికి క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టింది అది పెట్టుబడిదారుని పెట్టుబడిని ప్రభుత్వ సంరక్షణలోనికి తీసుకొంది పెట్టుబడిదారుకు దివాళ తీస్తాడన్న భయం లేకుండా పోయింది అతనికి వచ్చే లాభము కొంత తగ్గినా తగ్గవచ్చుగాని అసలు లాభాలు లేకుండాపోయే భయం లేదు తన దగ్గర ఎక్కువగానున్న ధనాన్ని అతడు కార్ఖానాలు తెరవడానికి మదుపు పెట్టగలడు తన వ్యాపారాన్ని చూచుకోగలడు అతని వర్గం ద్వారా ఏర్పడిన ప్రభుత్వం అతని లాభం కోసమే పని చేస్తున్నది అందుచేత ఈ ప్రభుత్వం పెట్టుబడిదారు మీద కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ తప్పు పట్టగూడదు కార్మికుడు తన స్థితిని బాగు చేసుకోవడానికి జీతం పెరుగుదలకు సమ్మె చేసే హక్కు లేదు రాజ్యానికి వ్యతిరేకంగా సమ్మె చేయటం రాజద్రోహమే అవుతుంది

**ఫాసిజం జయప్రదం కావడానికి కారణాలు** క్రీ శకం 1922లో ఫాసిస్టులు ప్రభుత్వాధికారం చలాయించటంలో ఎందుకు జయప్రదులయ్యారు? యుద్ధానికి ముందునుండే ఇటలీలో సోషలిస్టు ఉద్యమం బయలుదేరింది యుద్ధ సందర్భంలో ఆ ఉద్యమ బలం ఇంకా పెరిగింది కాని ఆ ఉద్యమంలో సంస్కర్తలు ఎక్కువగా ఉండేవారు అటువైపు కాథలిక్ ఫాదర్స్ ధనికవర్గం రానున్న ప్రమాదాన్ని చూచి మౌనంగా ఉండలేకపోయారు మతం పేరిట వారు రైతుల్లో ప్రచారం చేస్తూ శక్తివంతమయిన ఉద్యమాన్ని మొదలు పెట్టారు ముసోలినీ మొదట సోషలిస్టు కాని తన వ్యక్తిగత గొప్ప కోర్కె రెండవ పక్షం వైపుకు వెళితే గాని పూర్తికాదని అనుకున్నాడు మొదట ఇటలీ యుద్ధంలో పాల్గొనలేదు కాని మిత్రపక్షాల సిబ్బెల బరువు ఎక్కువ అవడం చూచి ఆయన వాళ్లల్లో చేరాడు ముసోలినీ ఇపుడు బాహాటంగా సోషలిస్టులకు వ్యతిరేకియై పాలక పీడకవర్గ నీతిని ప్రచారం చేయనారంభించాడు యుద్ధం ముగిసే సమయానికి ఇటలీలో సోషలిస్టుల పలుకుబడి చాలా పెరిగింది ఇటలీలోని సంస్కర్తలు అడ్డుకట్టలను సృష్టించే విధానాన్ని చేపట్టకుండా ఉన్నట్లయితే అక్కడ కూడా రష్యాలోలాగా కమ్యూనిజ

విప్లవం వచ్చి ఉండేది యుద్ధం ముగిసిన పిమ్మట ఇటలీ ప్రజలు ఎదుర్కొన్న విషమ ఆర్థిక సమస్యలు ఇబ్బందులు అనేకంగా ఉండేవి అలాంటపుడు ఆ ప్రజలను సంఘటితపరచి విప్లవం తీసుకువచ్చేటట్లు చేయడానికి చాలా ఆలస్యం జరిగింది అటు ముసోలినీ యొక్క ఫాసిస్టు పార్టీ ధనికులకు మరాధీశులకు ప్రతి ఒక్క సహాయం చేసి ఆ సహాయాన్ని బాహాటంగా ప్రదర్శించి నిమ్న మధ్యవర్గీయ యువకులను తనవైపుకు ఆకర్షించడం మొదలు పెట్టింది ఈ స్థితి ఎక్కువ కాలం వరకు ఉండలేదు సంస్కర్తలైన సోషలిస్టుల అలసత్వం కార్యక్రమం లేని విధానంతో వారు ప్రభుత్వాన్ని నడిపించలేరని స్పష్టమయ్యింది క్రీ శకం 1921 నుండి ఫాసిస్టులు సోషలిస్టులతో తగాదాలు మొదలుపెట్టారు ఫాసిస్టుల పక్షంలో పాలకులు సైన్యాధికారులు సంపన్నులు ఉండిరి సోషలిస్టు పార్టీ నాశనం ప్రాచీన రోము వైపుకు తిరిగి వెళ్లటం అన్నది వారి నినాదమయ్యింది ఈ విధంగా సోషలిజానికి వ్యతిరేకమైన భావాలన్నింటిని ఏకం చేసి ఫాసిస్టు పార్టీ చాలా బలపడింది దానికి అవకాశం చిక్కింది అందుచేత సోషలిస్టులతో ఘర్షణకు దిగినపుడు దానిదే పైచేయిగా ఉండేది 1921లో పార్లమెంటులో 35 మంది డిప్యూటీ ఫాసిస్టులుండేవారు కాని ఫాసిస్టులకు ఓట్ల మీద నమ్మకం లేదు యంత్రాల మీద నమ్మకముండేది ఈ పశుబలం సంపాదించటానికి వారు అనేక సంవత్సరాలు కృషి చేశారు 28 అక్టోబరు 1922న ముసోలినీ నల్ల ద్రస్సులు ధరించిన తన 40 వేల ఫాసిస్టులతో రోమ్ మీద దండెత్తినపుడు రాజు మార్షల్ లాను విధించడాన్ని వ్యతిరేకించాడు పెట్టుబడిదారీ వర్గమంతా ఈ రోజుకోసమే ఎదురు చూచింది ఇందుచేత అది ముసోలినీకి వ్యతిరేకంగా సైన్యాన్ని ఎందుకు పంపుతుంది? ఈ విధమైన ప్రభుత్వాన్ని పారితోషక రూపంగా రాజుగారు ముసోలినీని పిలిచి ఆయన్ని ప్రధానమంత్రిగా చేశాడు పార్లమెంటు పార్టీలోని 35 మంది ఫాసిస్టు సభ్యుల మద్దతుతో ముసోలినీ పరిపాలన కొనసాగించలేడు కాని సైనిక ఆఫీసర్లు ఆయన చేతిలో ఉన్నారు పోప్ వరద హస్తం ఆయనకు రక్షక కవచం వర్గపాలనకు అవసరమయిన చాలా బలమైన అంగము - సైన్యము ఆయన చేతిలో ఉంది ఒక పార్టీకి కనీసం 1/4వ వంతు ఓట్లు లభించినట్లయితే మిగతా 1/4వ వంతు మెంబర్లు కూడా ఆ పార్టీ మెంబర్లే అవ్వాలని పార్లమెంటును తన అధీనంలో పెట్టుకొనుటకు ముసోలినీ ఎన్నికల నియమాలను సవరించాడు ఈ నియమావళి ప్రకారం ఏప్రిల్ 1924న జరిగిన ఎన్నికలలో ఫాసిస్టులకు అధిక బలం చేకూరింది 10 జూన్ 1924న ఫాసిస్టులు సోషలిస్టుల నాయకుడు మతే మోతీని హత్య చేసినపుడు ఫాసిస్టుల విరోధులు ఆయనతో ఆ పార్టీతో నిరసన వల ప్రకటించి అహింస స్థాపన కోసం ప్రపంచంలో స్థాపితమయిన పార్లమెంటు నుండి

వాకవుట్ చేశారు కాని అంధుల సహాయ నిరాకరణకు నపుంసకుల మాటకు ఏమి విలువ ఉంటుంది వారు ముసోలినీని ఏమీ చెయ్యలేరు గనుక క్రీ శకం 1925లో ముసోలినీ నియంతృత్వాన్ని స్థాపించాడు 1926లో ఇతర పార్టీలను రద్దు చేశాడు ఆ పార్టీల నాయకులు పారిపోయారు లేకుంటే ఫాసిస్టుల చేతుల్లో హతులయ్యారు

## (5) ఫాసిస్టు పాలనా యంత్రాంగం

నాయకుడే నియంత ముసోలినీ నియంత అయిన తరువాతనే రాజును సింహాసనంపై స్థిరంగా ఉండనిచ్చాడు ఫాసిజం పుట్టుక ఏ స్వార్థాల పరిరక్షణ కొరకు జరిగిందో ఆ స్వార్థాల్లో ఇది కూడా ఒకటి పైకి చూస్తే రాజు గారి అధికారం తగ్గింపబడలేదు గాని దూసే Duce (నాయకుడు) సాధారణ మహామంత్రే గాదు ఆయన రాజ్యానికి నాయకుడు ఇటలీ పార్లమెంటు రెండు సభలలో ఏ బిల్లూ నాయకుని ఆజ్ఞ లేకుండా ప్రవేశ పెట్టగూడదు నాయకుడు కేవలం ప్రధానమంత్రే కాదు తనకిష్టమయిన మంత్రి పదవులన్నింటినీ తన గుప్పిట్లో ఉంచుకోవచ్చు. ముసోలినీ అలాగే చేశాడు కూడా క్రీ శకం 1934లో గలే అజోబియానో ముసోలినీ అల్లుడు అయ్యాడు అప్పటి నుండి ఆయన స్టార్ కూడా బాగుండింది 1936లో ఆయనను విదేశీ వ్యవహారాల మంత్రిగా చేశాడు దీనికి ముందు అనేక మంత్రి పదవులను ముసోలినీ తన గుప్పెట్లోనే పెట్టుకున్నాడు ఇపుడు కూడా మంత్రి మండలి గవర్నమెంటు అన్నింటికి నియంత ముసోలినీయే

పార్లమెంటు రెండుసభలలోని ఎగువ సభను సెనేట్ అంటారు మేజరైన రాజవంశీయ పుత్రులు మరియు రాజుగారి చేత జీవిత పర్యంతం సభ్యులుగా ఉండటానికి నియమితులైన విశేషజ్ఞులు సెనేట్ సభ్యులుగా ఉండేవారు సెనేట్ ఎక్కువ అధికారాలు గల సభ కాదు

**డిప్యూటీ సభ** డిప్యూటీ సభలో Chamber of Deput es 400 మంది సభ్యులుంటారు క్రింది తరగతుల పార్టీ నిర్మాణం ద్వారా ఫాసిస్టు మహాకౌన్సిల్‌కు అభ్యర్థుల పేర్లను పంపుతారు మహాకౌన్సిల్ తన ఇష్టానుసారం ఈ పేర్ల పట్టికలో మార్పులు చేర్పులు చేస్తుంది ఆ తర్వాత 400 మంది అభ్యర్థుల పట్టికను మాత్రం ప్రజల ముందు ఉంచి ఓట్లు అడుగుతుంది ప్రజలు ఈ పట్టికలోని అభ్యర్థులకు అనుకూలంగాగాని ప్రతికూలంగాగాని ఓట్లు వేయవచ్చు. (ద్వితీయ ప్రపంచ యుద్ధం ముసోలినీని ఆయన ఫాసిస్టు ప్రభుత్వాన్ని అంతం చేసింది కాని అమెరికా దేశ పెట్టుబడిదారీ విధానం దానికి తిరిగి ప్రాణం పోయాలనుకొంటుంది.)

# నాజీ జర్మనీ

**నాజీ సిద్ధాంతం** హిట్లరు అధికారాన్ని హస్తగతం చేసుకున్న సంగతి ఇంతకు ముందే మేము చెప్పాము హిట్లరు జాతీయవాదం లేక నాజీవాదం ఫాసిజానికి నకలు హిట్లరు ఫాసిజం అంటే భయపడ్డాడు ఒక రకంగా నాజీజం ఇటలీలోని ఫాసిజానికి జర్మనీ సవరణ అని చెప్పుకోవలె ఇందులో హిట్లరు సిద్ధాంత గురువు రోజన్‌బెర్గ్ (జననం 1894) యొక్క రక్తసిద్ధాంతం కూడా ఇమిడి యున్నది ఈ కారణం చేతనే యూదులతో విరోధం క్రిష్టియానిటీతో విరోధభావం కలిగి ఉండటం నాజీజమునకు అంగాలు నాజీజం గురువు రోజన్ బర్గ్ ఇలా చెప్పాడు- పాలకులు పాలితులు అనేది ప్రకృతిపరంగా వచ్చిందే ఏ వ్యక్తి ఫలాని జాతికి నాయకుడవ్వాలి ఏ జాతి ప్రపంచంలోని జాతులకు నాయకత్వం వహిస్తూ పరిపాలన కొనసాగించాలనే విషయం ప్రకృతే నిర్ణయిస్తుంది పరేతో లాగా రోజన్‌బెర్గ్ కూడా నాయకులు కాలేని వర్గం వారు నాయకుని ఆజ్ఞను పాటించడానికి సిద్ధంగా ఉండవలెనన్నాడు జర్మనీ జాతీయుల్లో నాయక జాతిలో ఆర్య జాతి యొక్క శుద్ధమైన రక్తం ప్రవహిస్తున్నదని రోజన్‌బర్గ్ రక్త సిద్ధాంతాన్ని బలపరుస్తూ చెప్పాడు ప్రపంచంలోని జాతులన్నింటినీ పరిపాలించే హక్కు జర్మనీ జాతీయులకే ఉంది ప్రకృతి నియమించిన పాలకజాతిని తొలగించి నీచ జాతీయులు పరిపాలన కొనసాగించడం వలననే ప్రపంచంలో గందరగోళానికి కారణం నిమ్న జాతీయులు పరిపాలకులవ్వడం వలననే సోషలిజం ఉదారవాదము ప్రజా ప్రభుత్వం మున్నగునవి ఉద్భవించినవి నాజీజం ప్రకారం ఆంగ్లేయులు ఫ్రెంచివారు రష్యన్లు ఇండియన్లు మున్నగువారు నీరులు సంకర జాతీయులు ప్రాకృతికంగా వీరికి పరిపాలించే యోగ్యత లభించలేదు క్రిష్టియన్ మత సంస్థాపకుడు అత్యంత నికృష్ట యూదు జాతీయుడు గనుక నాజీజం క్రిస్టియన్ మత విరోధి

**పాలనా యంత్రాంగంలో నాయకుడు నియంత** ఇపుడు కూడా జర్మనీ పార్లమెంటు రయిఖ్‌స్టాగ్ ఉన్నది ఇపుడు దాని పని పరిపాలనా విధానాన్ని తయారు చేయటం కాక ఫురేర్ (నాయకుడు) హిట్లరు ఉపన్యాసం వినడం మాత్రమే దానికని అపుడపుడు ఎన్నికలు కూడా జరుగుతవి కానీ "నాజీ పార్టీ తయారు చేసిన అభ్యర్థుల పట్టికలోని వారికే ఎక్కువ ఓట్లు లభించినవి గనుక అదే అత్యంతలోక ప్రియమైన పార్టీ" అని ప్రపంచంలో ప్రచారం చెయ్యడానికే ఆ ఎన్నికల తంతు అంతా అధికారం చేజిక్కించుకొన్న మూడు నెలలకు ఏప్రిల్ 1933న నాజీలు రాజ్యాంగం ప్రకారం రాయిఖ్‌స్టాగ్‌లో ప్రవేశపెట్టకుండానే ఏదయినా బిల్లు మీద ప్రెసిడెంటు సంతకం చేస్తే

ఆ బిల్లు ప్యాసై చట్టమయినట్లు లెక్క 12 ఆగస్టు 1934న హిండన్‌బర్గ్ మరణానంతరం హిట్లరు చాన్సలర్‌కు బదులుగా ప్రెసిడెంటు అయ్యాడు ఇందుచేత 1936 విధానాన్ని అనుసరించి హిట్లరు సంతకం అవగానే ఒక బిల్లు చట్టమవుతుంది కాని వాటి అవసరం ఏముంది? హిట్లరు వారి నాయకుడు నాయకుని పరిపాలనను స్థాపించాడు మొత్తం జర్మను జాతికి ఏకైక నాయకుడు (ఫరేర్) హిట్లరు అయ్యాడు ఆయన ప్రతి పనికి విభాగానికి తన క్రింద నాయకులను నియమించుతాడు నార్వే, చెకోస్లవేకియా హాలెండు బెల్జియం స్లావక్ మున్నగు తన ఆధీన దేశాలలో హిట్లరు నాయకులను నియమించాడు ఈ విధంగా నాజీజములో ప్రభుత్వం క్రింద నుండి గాకుండా పై నుండి వస్తుంది

## నాజీ ఆర్థిక విధానం

పెట్టుబడిదారీ విధానం ఇరువదవ శతాబ్ది ఆరంభంలో సామ్రాజ్యవాదము-ఏకాధిపత్య పెట్టుబడిదారీ విధానంగా మారిందని మేము ఇంతకుముందే చెప్పాము గత ప్రపంచ యుద్ధానంతరం ఈ ఏకాధిపత్య పెట్టుబడిదారీ విధానం సైనికాధిపత్యంతో పాటు నేడు ఫాసిజము లేక నాజీజం రూపంలో మనముందుకు వచ్చింది నాజీజానికి అధికారం కట్టబెట్టడానికి క్రుప్ థాయిసన్ మున్నగు వారు తమ ధనరాసులను కుమ్మరించారు ఇపుడు వారు ఏకాధిపత్యము కల్గిన పెట్టుబడిదారులు మరియు నాజీ పాలన వల్ల వారికి ఎక్కువ లాభం కలిగింది వారికి ఈ విధంగా కలిగిన లాభం వలన నాజీ పాలన వారి కోసమేనన్న విషయం రుజువవుతుంది

**మార్కెట్టుపై కంట్రోలు** రండి మొదటి నాజీజం ఆర్థిక విధానాన్ని పరిశీలిద్దాము మూడు రకాలైన కంట్రోళ్లు మూడు కాళ్లలాంటివి కంట్రోలులనే మూడు కాళ్లమీద నాజీ పరిపాలనా యంత్రాంగం నిలబడియున్నది మార్కెట్టు మీద కంట్రోలు ఉండటం మొదటిది వస్తువుల ధర మీద కంట్రోలు ఉండటానికి దాని తయారీ ఖర్చు మీద కూడా అదుపు ఉంచుట చాలా అవసరం దీని అర్థం కూలీల వేతనం మీద కంట్రోలు అంటే వీలయినంత తక్కువ వేతనమిచ్చుట

**ఎగుమతి దిగుమతుల మీద గుత్తాధికారము** జర్మనీ పెట్టుబడిదారులు తమ దేశం నుండి వీలయినంత ఎక్కువగా తయారైన సరుకును విదేశాలకు ఎగుమతి చేయవలెననుకుంటారు ఇతర దేశాల నుండి వీలయినంత ఎక్కువ ముడిసరుకును దిగుమతి చేయవలెననుకుంటారు ఎందుచేతనంటే దీని వలన వారికి చాలా లాభం

వస్తుంది గనుక ఈ విధంగా ఎగుమతి దిగుమతుల మీద గుత్తాధికారము కల్గిఉండుట రెండవ రకమైన కంట్రోలు కాని ఎగుమతి కంటే దిగుమతి ఎక్కువ అయితే దేశ ఆర్థిక వ్యవస్థ మీద చాలా ప్రభావం పడుతుంది నోట్ల విలువ (రూపాయి డాలరు పౌండ్లు) తగ్గిపోతుంది దీనితో దిగుమతి చేసుకోవలసివస్తుంది రూపాయి విలువ నిలకడగా ఉండకపోవటం వలన దేశ ఆర్థిక పరిస్థితిలో తప్పనిసరిగా సంక్షోభం ఏర్పడుతుంది గత కొన్ని సంవత్సరాలలో నేపాల్ దేశ నాణాల విలువ తగ్గడం వలన అక్కడ శిల్పకళ నాశనమయిన సంగతిని మనం ఉదాహరణగా తీసుకోవచ్చు నేపాల్ దేశం లోపలికి బయట దేశాల నుండి సరుకు రావడానికి కొన్ని ప్రాకృతిక ఇబ్బందులు ఉన్నాయి రక్సెల్ యొక్క చివరి రైల్వే స్టేషను నుండి నేపాల్ లోయ చాలా దూరంలో ఉంది అంతేగాకుండా అక్కడకు చేరడానికి పర్వతాలపైన అరణ్య ప్రదేశాల్లో కష్టమయిన త్రోవలో పయనించవలసి ఉంటుంది నేపాల్ ప్రభుత్వానికి ఇతర దేశాల నుండి వచ్చే సరుకు మీద జకాత్ దిగుమతి పన్ను వలన ఆదాయం వచ్చేది పాలక సామంత వర్గానికి పనికివచ్చే భోగవిలాస వస్తువులు చౌకగా దొరికేవి ప్రభుత్వం సరుకును తీసుకు వచ్చుటకుగాను భీమఫేరీ నుండి ఖార్మండూ వరకు రోప్‌వే వేయించింది రక్సేల్ నుండి అమలేఖగంజ వరకు రైల్వే లైనును వేయించింది అమలేఖ గంజ నుండి భీమపేరీ వరకు మోటారు బండ్లు నడపటానికి వీలుగా రోడ్లు వేయించింది నేపాల్ దేశము వెళ్లే సరుకు భారతీయ రేవుల్లోకి దిగితే భారత ప్రభుత్వం పన్ను విధించదు ఆధునిక ప్రయాణ సౌకర్యాల వలననే విదేశీ వస్తువులు భారతదేశంలోకంటే నేపాల్‌లో చౌకగా లభిస్తవి అక్కడ దిగుమతి సుంకం కూడా తక్కువ నేపాల్‌లోనికి వస్తువులు చౌకగాను పెద్ద మొత్తంలో రాసాగినవి కాని నేపాల్ ప్రజలకు ఆ వస్తువులు ఊరికే లభించవచ్చు. నేపాల్ గనుక తాను విదేశాలకు ఎగుమతి చేస్తున్న ముడిసరుకుకు సమాన విలువగల వస్తువులనే విదేశాల నుండి దిగుమతి చేసుకున్నట్లయితే ఆధునిక ప్రయాణ సౌకర్యాలు చాలాకాలం నిరుపయోగంగా పడి ఉండవలసి వస్తుంది వాటిని పోషించడానికి అయ్యే ఖర్చు తగ్గదు గనుక ఆ ప్రయాణ సాధనాల వలన నష్టం వస్తుంది ఇంతేకాకుండా పరిపాలకులు తమ వ్యక్తిగత అవసరాలను నిలిపి వేయవలసి వస్తుంది ఈ విధంగా దిగుమతి పెరిగింది కాని రోప్‌వే మీద నుండి పంపించే సరుకును క్రిందకు పంపించేటపుడు బరువు గనుక ఎక్కువ అయితే అదంతా పాడయిపోతుందనే భయముంటుంది గనుక అది పాడవకుండా ఉండటానికిగాను ఎగుమతి సరుకుకు బదులుగా పెద్ద పెద్ద రాళ్లను పెట్టేసరికి ఎగుమతి తగ్గిపోయింది ఈ రాళ్లు రోప్‌వే యొక్క బాలెన్స్‌నయితే కాపాడగలవుగాని ఎగుమతి దిగుమతులను ఆ విధంగా

సరిచేయలేవు 50 లక్షల రూపాయల సరుకుకు బదులుగా నేపాల్ కేవలం 25 లక్షల రూపాయల ముడిసరుకును విదేశాలకు పంపించగలిగితే ఆ మిగతా 25 లక్షల రూపాయల విలువగల సరుకుకుగాను నేపాల్ అప్పు చేయవలసి ఉంటుంది లేక వెండి బంగారం విదేశాలకు ఇవ్వవలసి ఉంటుంది ఈ రకమైన యాతన లేకుండా ఉండాలనుకొన్నారు కాని నాణాల సంబంధమైన ఇబ్బందులు కూడా తలెత్తాయి అనేక తరాల నుండి చలామణి అవుతున్న నేపాల్ రూపాయి విలువ పడిపోయింది విదేశాల నుండి వచ్చే వస్తువుల కారణంగా ఖాఠ్మండులో అనేక గృహ పరిశ్రమలు నాశనమయ్యాయి బస్తీలు పట్టణాలకు దీని వలన చాలా నష్టం వచ్చిందని మేము ఇంతకుముందే వ్రాశాము

అలాంటి ఇబ్బందులను అధిగమించడానికి నాజీ ప్రభుత్వం ఎగుమతి దిగుమతుల మొత్తం మీద కంట్రోలును విధించవలసి వచ్చింది

**పెట్టుబడిమీద గుత్తాధిపత్యం** పరిశ్రమలలో పెట్టుబడి పెట్టే నిధుల మీద మూడవ కంట్రోలు సాధారణంగా పెట్టుబడిదారులు సంవత్సరాంతంలో తనకు వచ్చే లాభాలలో కొంతభాగం తన విలాసజీవితానికి ఉపయోగిస్తాడు కొంతభాగాన్ని అదే పరిశ్రమలోగాని లేక ఇతర పరిశ్రమలకుగాని ఉపయోగిస్తాడు మిగిలిన లాభాన్ని పెట్టుబడిగాని లేక చట్టా వ్యాపారానికిగాని ఉపయోగిస్తాడు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పెట్టుబడిదారులు పరిశ్రమల్లో ఉపయోగించడం తప్పనిసరి అని నాజీ ప్రభుత్వం చట్టం చేసింది ఆయుధాలను ఉత్పత్తి చేసే పెద్ద పెద్ద కార్ఖానాల యజమానులు రాజకీయ పలుకుబడి గల్గిన ఇతరులు విలాస జీవితాన్ని గడుపుతారు కాని వీరి ఈ భోగ విలాసత మీద అదుపు లేదు కాని ఎక్కువమంది పెట్టుబడిదారులు ముఖ్యంగా చిన్న ఫ్యాక్టరీల పెట్టుబడిదారులు ఆవిధంగా చేయలేరు నాజీ సైనిక గవర్నమెంటు ప్రణాళికననుసరించి వారు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఆయుధాల ఉత్పత్తికి పెట్టుబడిగా ఉపయోగించవలె క్రీ శకం 1932లో 420 కోట్ల మార్కులు మాత్రమే యంత్రాల్లో కార్ఖానాల్లో పెట్టుబడిగా పెడితే 1937లో 1600 కోట్ల మార్కుల (యుద్ధానికి ముందు ఒక మార్కు విలువ 12 అణాలుండేది) పెట్టుబడిని ఫ్యాక్టరీలల్లో ముఖ్యంగా ఆయుధోత్పత్తి కర్మాగారాల్లో పెట్టారు ఈ విధంగా ఆయుధాల ఉత్పత్తి కర్మాగారాల్లో పెట్టుబడిని పెంచటం నాజీ ప్రభుత్వ నియమాలవల్లనే జరిగింది 450 కోట్ల మార్కుల పెట్టుబడిని ఫ్యాక్టరీలల్లో మదుపు పెట్టడానికి నాజీ గవర్నమెంటు జర్మనీ పెట్టుబడిదారులపై ఆంక్ష విధించింది దీని పరిణామంగానే 70 లక్షల నిరుద్యోగులకు పని దొరికింది

నాజీ ప్రభుత్వ సైనిక వ్యయము   నాజీ గవర్నమెంటు పెట్టుబడిని పెట్టవలెనన్న అంక్షను విధించి కార్ఖానాల పనివాళ్ల సంఖ్యను పెంచింది  కార్మికుల వేతనాన్ని తగ్గించి వారానికి వారికి 20 మార్కుల వేతనాన్ని నిర్ణయించి వారి జీవనస్థాయిని చాలా తగ్గించింది  తన ఎగుమతిననుసరించి విదేశాల నుండి వస్తువులను కొనసాగింది  ఈ మూడు విషయాల వలన ఎటువంటి లాభం కలిగిందన్న విషయాన్ని తెలుసుకోదానికి జర్మనీ దేశ సాంవత్సరిక బడ్జెట్టును చూడండి

| సంవత్సరము | మొత్తం ఖర్చు | సైనిక వ్యయము |
|---|---|---|
| 1932-33 | 6 7 | 1 0 |
| 1933-34 | 9 7 | 3 0 |
| 1934-35 | 12 2 | 5 5 |
| 1935-36 | 16 7 | 10 0 |
| 1936-37 | 18 8 | 12 6 |
| 1937-38 | 22 0 | 15 0 |
| 1938-39 | 31 5 | 24 0 |

ఆదాయం (నూరు కోట్ల మార్కుల్లో)

| సంవత్సరం | పన్ను | నిరుద్యోగము రుణాలు | దీర్ఘకాలిక రుణాలు | అల్పకాలిక | లాభాలు | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1933-34 | 6 9 | 0 1 | 0 8 | 1 6 | 0 3 | 9 7 |
| 1934-35 | 8 2 | 0 1 | 0 8 | 2 8 | 0 3 | 12 2 |
| 1935-36 | 9 7 | 0 2 | 1 7 | 4 7 | 0 4 | 16 7 |
| 1936-37 | 11 5 | 0 5 | 2 6 | 3 7 | 0 5 | 18 8 |
| 1937-38 | 14 0 | 1 0 | 3 3 | 3 2 | 0 5 | 22 0 |
| 1938-39 | 17 7 | 1 5 | 7 3 | 4 2 | 0 5 | 31 5 |

యుద్ధ ప్రారంభానికి ముందు జర్మనీ తన 3150 కోట్ల ఆదాయం నుండి 2400 కోట్లు యుద్ధం కొరకు ఖర్చు చేస్తుండేది హిట్లరు ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకున్న వెంటనే (1933) జర్మనీ సైనిక బడ్జెట్టు 1 కోటి నుండి 3 కోట్లకు పెరిగింది 6 సంవత్సరాల తరువాత మొదటికంటే 24 రెట్లు మరియు నాజీ పాలనకు ముందు సంవత్సరం కంటే ఎనిమిది రెట్లు పెరిగింది ఇంతేకాకుండా దేశం బడ్జెట్టులో సైనిక వ్యయము నాజీ ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో స్థాపితమయ్యిందో ఈ వ్యయము మనకు తెలియజేస్తుంది అన్ని రకాలైన కంట్రోళ్లను విధించి వచ్చిన లాభాన్ని దేనికి ఉపయోగిస్తుందన్న విషయం కూడా తెలుస్తుంది

1939 బడ్జెట్టులో 350 కోట్లను కార్ఖానాలు తెరవడానికి ఖర్చు పెట్టారు కాని అవి ఎలాంటి కార్ఖానాలు? ఆయుధాలను తయారు చేసే కార్ఖానాలే ఎక్కువ ఇంత పెట్టుబడిని జీవనోపయోగకరమున వస్తువులను ఉత్పత్తి చేసే కార్ఖానాల్లో పెట్టి ఉంటే ఒక వైపున జర్మనీ దేశ నిరుద్యోగ సమస్య సమసిపోయి ఉండేది రెండవ వైపున కార్మికుల జీతాన్ని తగ్గించే బదులు పెంచేపని జీతం పెరగుట వలన ఫ్యాక్టరీల్లో తయారైన జీవితావసర వస్తువులను వారు ఎక్కువ కొనగలిగేవారు కాని వారి వేతనాన్ని తగ్గించి నాజీ ప్రభుత్వం ప్రజల కొనుగోలు శక్తిమీద దెబ్బతీసింది ఆయుధాలను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీల యజమానులకు అధిక లాభాలు వచ్చేటందుకు మళ్లీ ఆ లాభాలను ఆయుధాలు ఉత్పత్తి చేసే అనేక ఫ్యాక్టరీలలో మదుపుగా పెట్టడానికి ఈ విధంగా నాజీ ప్రభుత్వం కార్మికులు వేతనాలను తగ్గించింది ఒకవేళ కార్మికుల వేతనాన్ని పెంచినట్లయితే పెట్టుబడిదారుల జేబులు ఖాళీ అయ్యేవి వారికిచ్చే అద్దె వడ్డీ లాభం తక్కువ అవుతాయి కాని నాజీలు ఈ పనిని ఎందుకు చేస్తారు? క్రీ శకం 1932లో ఇదే అద్దె వడ్డీ లాభాన్ని తగ్గించడం వలననే జర్మనీ పెట్టుబడిదారులు ఆ కాలపు ప్రభుత్వాన్ని వ్యతిరేకించి హిట్లరును పాలకుడుగా చేశారు

జర్మనీ పెట్టుబడిదారులు తమ స్వార్థాన్ని విడిచిపెట్టి దేశానికి కావలసిన పరిశ్రమల్లో తమ పెట్టుబడిని ఎందుకు పెడతారు? అనే ప్రశ్న ఉదయించవచ్చు. అంతేగాక వారు కార్మికుల వేతనాన్ని పెంచడానికిగాను తమ స్వార్థాన్ని విడనాడటానికి ఎందుకు సిద్ధంకారు? అనే ప్రశ్న కూడా ఉదయించవచ్చు ఈ విధంగా కార్మికుల వేతనం పెంచుట వలన వారి కొనుగోలు శక్తిని పెంచి తమ వస్తువుల విక్రయాన్ని పెంచుకోవచ్చుగదా? కాని ఏ వ్యాపారి కూడా తన డబ్బుతో కొనుగోలు శక్తిని పెంచి తన వస్తువుల విక్రయాన్ని పెంచాలని అనుకోడని మనకు తెలుసు ప్రతి వ్యాపారస్తుడు తన వస్తువును కొనుగోలుదారు నుంచి వచ్చే డబ్బుతోనే కొనుక్కోవాలి అని అనుకుంటాడు.

నాజీజం సోషలిజం కాదు ఒకవైపు పెట్టుబడి మీద కంట్రోలు పెట్టి రెండవ వైపున వస్తువుల విలువను నిర్ణయించి పెట్టుబడిదారుల మధ్య ఏర్పడే పోటీని నాజీ ప్రభుత్వం తొలగించింది దీనిని చూచి ఎంతోమంది నాజీవాదము పెట్టుబడిదారీ విధానం కాదు సోషలిజం అనే భ్రమలో పడ్డారు కాని పోటీ పెట్టుబడిదారీ విధానానికి తప్పనిసరికాదు చివరకు మొనావలీ పెట్టుబడిదారీ విధానము ఈ పోటీని తొలగించడానికే అవతరించింది విలువను కంట్రోలు చేయడం పాతపెట్టుబడిదారీ విధానానికి ఒక సవరణ అని మనము చెప్పగలము ఈ విధంగా అది వారి స్వార్థానికి గ్యారంటీ ఇస్తుంది పెట్టుబడిదారీ విధానం- లాభం కొరకు- ఈ లాభం కొరకే పోటీకి బదులుగా మొనాపలీ స్థాపించబడింది ఆత్మరక్షణ కొరకు నియంతృత్వం ఎంతవరకు పయనించుతుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ నాజీజం శ్రమలో పోటీని రాకుండా చూస్తుంది ఒక పెట్టుబడిదారీ రెండవ పెట్టుబడిదారుకంటే తన కార్మికులకు కూలిని పెంచలేదు నాజీజం ఫ్యాక్టరీలనన్నింటినీ ఒక పెద్ద ట్రస్టులాగా ఏర్పరచి ఒక కార్ఖానాకు వేరొక కార్ఖానాకు మధ్యనుండే పోటీని రద్దు చేసింది ట్రస్టు ద్వారా ముడిసరుకు ధర తయారైన సరుకు ధర నిర్ణయింపబడుతుంది మన దేశంలో పంచదార ఫ్యాక్టరీలలో ఈ విధానాన్ని అవలంభించి పంచదార చెరుకు ధర నిర్ణయించడానికి ప్రయత్నం చేశారు స్వేచ్ఛాయుత పోటీ పెట్టుబడిదారీ విధానము కాదు మరియు ఆర్థిక జీవితం మీద ప్రభుత్వం కంట్రోలు ఉండుట సోషలిజం కాదు ఒక చిన్న వర్గం చేతుల్లో ఉత్పత్తి సాధనాలు యంత్రాలు ముడిసరుకు తయారైన సరుకు మున్నగునవి ఉండుట అధిక సంఖ్యాక శ్రామికులు తమ శ్రమను పెట్టుబడిదారులకు అమ్మడం తప్పనిసరి కావడమే పెట్టుబడిదారీ విధాన అసలు రహస్యము వ్యక్తిగత పెట్టుబడిదారుల కార్యరంగ పోటీని అంతం చేయడానికి చాలా దూరం వరకు వెళ్లవచ్చు. కాని ఉత్పత్తి సాధనాలు కొంతమంది వ్యక్తుల స్వంత ఆస్తి అయినంతకాలం అది పెట్టుబడిదారీ విధానమే అవుతుంది ఫాసిస్టు జర్మనీలో ఇదే విషయం కనబడుతుంది అందుచేత అక్కడ సోషలిజం ఉన్నదన్న సందేహమే ఉండనవసరం లేదు అక్కడ సోషలిజమే గనుక ఉన్నట్లయితే ఉత్పత్తి సాధనాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లో ఉండేవికావు. అవి ప్రజలందరి ఉమ్మడి సొత్తు అయి ఉండేవి సోవియట్ రష్యాలో మనం ఈ విధానాన్నే చూస్తున్నాం క్రీ శకం 1939లో 13 కోట్ల కార్మికులు అంతకుముందు కంటే తక్కువ జీతం మీద పెట్టుబడిదారుల కార్ఖానాల్లో పనిచేయుట క్రుప్ థాయిస్ వాళ్ల సోదరుల బంధువుల బొజ్జలు ఇంకా పెరుగుతుండటం గోమరిష్, గోయబెల్ హిట్లరుల అనేక కోట్ల రూపాయలు దేశ విదేశీ బ్యాంకుల్లో జమ అవడం చూస్తుంటే నాజీజంను సోషలిజమనడం

కేవలం కార్మికులను మోసపుచ్చడానికే ఈ విధంగా జర్మనీ పెట్టుబడిదారుల మీద విధించిన కంట్రోలు నిజానికి వారి స్వార్ధం కోసమేనని తెలుస్తుంది

**యుద్ధవాదము** 1938-39లో 2400 కోట్ల మార్కుల ఆదాయం నుండి 2150 కోట్ల మార్కుల ఆదాయం యుద్ధం కోసం ఖర్చు చేయటం వలన నాజీజం కేవలం మాటల్లోగాక క్రియలో కూడా యుద్ధం కోసమే పాటుపడుతుందని తెలుస్తున్నది. అలాంటి పరిస్థితుల్లో అది విశ్వమానవ జాతికి శాంతి సమృద్ధి స్వేచ్ఛ చేకూర్చుతుందని ఆశించగూడదు మరియు 3 డిసెంబరు 1939 నుండి నాజీ జర్మన్ చేస్తున్న చర్యలు హిట్లరు విశ్వశ్రేయస్సుకే చేస్తున్నాడని చెప్పడానికి అసలు అవకాశమే లేదు యుద్ధ సమయంలో యూరప్‌లో కేవలం సైనికులనే కాకుండా సాధారణ ప్రజలను కూడా హత్యచేయటం చూచిన తరువాత మళ్లీ మనం అనాగరిక దశలోకి ప్రవేశించినట్లు అనిపిస్తుంది కేవలం కొన్ని మాసాల వ్యవధిలోనే మూడు లక్షల సవియన్ స్త్రీలు పిల్లల హత్యాకాండ మనకు ఏం తెలియజేస్తుంది? కేవలం జర్మనీ జాతిని స్వతంత్రులను చేయటం గూర్చి హిట్లరు చెబుతుండేవాడు కాని ఆ సమయంలో కూడా జర్మనీయులను విశ్వమానవ జాతిని పరిపాలించడానికి భగవంతుడు పంపించాడని గర్వంగా చెబుతుండేవాడు నాజీలు కేవలం తమ జర్మనీ దేశ స్వాతంత్ర్యంతోనే తృప్తి పడలేదు. యూరప్‌ను తన బానిసగా చేసుకోవడం వలన నాజీజం పొట్టనిండ లేదు అది ప్రపంచాన్నంతా జయించటానికి ముందుకు సాగింది నాజీజం తుపాకి బలంతో అది ప్రపంచాన్ని తన బానిసగా చేయాలనుకుంది విజయం చేకూరిన తరువాత ప్రజలు బానిసలు తమ పాలకుల కొరకు కార్ఖానాల్లో పొలాల్లో పనిచేస్తారు పూర్వకాల గ్రీకులు రోమన్లలాగా ప్రభువులయిన జర్మనీయులు తుపాకి పట్టుకుని ఈ బానిసలను తిరుగుబాటు తీసుకురాకుండా ఆపుతారని నాజీయుల భావన

గత 5 లక్షల సంవత్సరాల కాలంలో మానవత్వం ఎక్కడ నుండి ఎక్కడకు పయనించింది? అది పయనించిన మార్గము తిన్నగా లేదు జాతుల ఉన్నతిని పతనాన్ని చూశాము ముందుకు సాగటం వెనక్కు మళ్లటం కూడా చూశాము కాని మానవ జాతి తిరోగమనం పురోగమనం పెండ్యూలంలోలాగా స్థిరంగా జరగదు జ్ఞాని అనుభవశాలి అయిన మానవునికి ముందుకుసాగే ప్రయత్నంలో దెబ్బలు తగులుతూనే ఉంటాయి అదృష్టం పేరిట లేక భవితవ్యం పేరిట జ్ఞానికి అనుభవశాలికి మాత్రమే ఈ దెబ్బలు తగులుట లేదు కాని మానవుడు స్వేచ్ఛాపూర్వకంగా అనేక పొరపాట్లను చేసిన మీదట ఈ ఎదురుదెబ్బలను స్వీకరిస్తున్నాడు ఇపుడు కూడా మానవుడు జ్ఞానం, అనుభవ పక్షపాతియే అందుచేత మానవుని తిరోగమనమన్నది ఎప్పటికీ స్థిరపడేదికాదు.

# 7 మతము ఆచారములు

సామంతవాదము మతాన్ని సదాచారాన్ని సహాయం కోసం బలపర్చడం చూచి ప్రారంభంలో పెట్టుబడిదారీ విధానం పరిహాసం చేయసాగింది కాని మతం బాలభానునికి నమస్కరించే ఆచారాన్ని అవలంభించిన తరువాత అంటే ఏ ఎండకా గొడుగును పట్టే విధానాన్ని స్వీకరించిన తరువాత పెట్టుబడిదారీ విధానం మతం అనే ఈ రెండూ పంచదార పాలు మాదిరి ఒకదానితో ఒకటి కలసి పోయాయి

**మతం** సామంతవాద యుగంలో ధార్మిక కళ వాస్తుకళ చిత్రకళ మూర్తికళలు అభివృద్ధి చెందినవి నేడు కూడా ఆ యుగం నాటి విశాల మందిరాలు అందమైన పర్వతగుహలు (అజంతా ఎల్లోరా లాంటివి) ఉన్నాయి అనేక శతాబ్దాల వరకు బానిసలు కమ్మీలు (అర్ధబానిసలు) ఏదో ఒకరాజు రాణి సర్దార్ల పేరు మీద ఈ కళాఖండాలను నిర్మించేవారు మత పురోహితులు ఈ కళాఖండాల ద్వారా సామంత సమాజకీర్తిని సత్యయుగ మహిమను ప్రచారం చేస్తూ ఉండేవారు నేడు ఆ కళాఖండాలను నిర్మించిన కళాకారుల హస్తాల అడ్రసు వెతకాలనుకుంటే ఆ అడ్రసు మనకు దొరకదు వాళ్ల ఆకలిని చంపుకోవడానికి ఇంత భోజనం శరీరాన్ని కప్పుకోవడానికి ఇంత గుడ్డ పేలికలు ఇచ్చి ఉండవచ్చు. అదే వారికి చాలా ఎక్కువ అని దబ్బున్న సామంతులు అనుకునేవారు

పెట్టుబడిదారియుగ ప్రారంభకాలంలో పెట్టుబడిదారులు తమ సామంతులు బాధిస్తున్నట్లుగా అణచి వేస్తున్నట్లుగా అనుకునేవారు పెట్టుబడిదారీ విధానం శ్రామిక ప్రజలను తనతో కలుపుకొని సమానత్వము స్వాతంత్ర్యము భాతృభావము అనే నినాదం చేసేటపుడు ఆ కాలపు సామంతవర్గం ఎంగిలి మెతుకులు తినే మతము మత పురోహితులు తమకు సహాయం చేయడానికి తయారుగా ఉండరని పెట్టుబడిదారులు తెలుసుకున్నారు దీని ప్రభావాన్ని ఆ కాలపు ఫిలాసఫీలో మనం చూస్తాం కాని సామంతవాద ప్రభావం తగ్గగానే మతం పురోహిత వర్గం దృష్టి అంతా ఉదయిస్తున్న పాలకవర్గం వైపుకు మొగ్గింది వర్గాలతో కూడిన సమాజం ప్రారంభమవగానే కొత్తపాలక వర్గముకు మతంలో కూడా మార్పు తీసుకురావలసిన అవసరం ఏర్పడింది ఆ మార్పు సంస్కరణ ద్వారా అయితేనేమి లేక క్రొత్త విలువలు సిద్ధాంతాలను స్వీకరించడం ద్వారానయితేనేమి జరిగింది ఈ కారణం చేతనే నాగరికత దశల నియమిత అధ్యయనంలో వారి సమాధులతోపాటు మత సమాధులు కూడా దొరుకుతవి ప్రపంచంలోని ఇతర చోట్ల క్రిష్టియన్ మతం ఇస్లాం మతం లాంటి క్రొత్తమతాలు పాతమతాల స్థానంలో తలెత్తడం మనం చూస్తున్నాం కాని భారతదేశంలో మాత్రం

క్రొత్త సంస్కరణలు వ్యాఖ్యల ద్వారా ప్రాచీన మతముగుణంలో కాకుండా రూపంలో మార్పు జరగడం తప్పకుండా చూస్తున్నాము సాంఘిక సమస్యలను పరిష్కరించడంలో సహాయం చేసినవారు మతసంబంధమైన విజయాలను కూడా పొందారు క్రిస్టియన్ మతం ఆసియా మైనరు ప్రాంతం నుండి యూరప్‌లో వ్యాప్తి చెందింది యూరప్‌లో తిరస్కృతులైన అసంఖ్యాక బానిస కర్మీల పక్షం వహించింది సోమరులు విలాసప్రియులైన ధనవంతుల అత్యాచారాలను నోరుమూసుకుని సహించటానికి బదులుగా అన్యాయాన్ని ఎదురించి ఆత్మాహుతి చేసుకునే పాఠం నేర్పింది రోము గ్రీకులో విజయం పొందిన తరువాత యూరోపులో ఇతర జాతుల మురాలవారీ సంఘానికి బదులుగా జాతీయ సంఘాన్ని ఏర్పర్చటానికి క్రిస్టియన్ మతం చాలా సహాయం చేసింది ప్రారంభంలో క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన యూరోపియ సరదార్ల పరిస్థితిని గురించి ఆలోచించినట్లయితే మతము పరలోకము అన్న ఆకర్షణే కాకుండా రాజ్యవిస్తరణ కాంక్ష కూడా క్రిస్టియన్ మత స్వీకారానికి వెనుకనున్న కారణాలని తెలుస్తుంది ఇస్లాం మతం ప్రారంభమైన పాలకవర్గాన్ని తొలగించి సాధారణ ప్రజల నుండి నాయకులను గాలించి వారి పురోగమనానికి అవకాశం ఇవ్వడం మనం చూస్తూనే ఉన్నాము ఆర్థిక వికాసం లేకుండా చరిత్రలో మనకు కనబడే వీటి విజయం మతాలకు లభించదు

పెట్టుబడిదారీ యుగంలో ఇంకా ముందుకు పయనించిన తరువాత పెట్టుబడిదారులు తమ పరిపాలనా యంత్రాంగాన్ని ఇంకా బలీయమైన శక్తిగా రూపొందించుట దానితోపాటు వీరు కూడా సామంత వర్గీయులలాగా మతం పట్ల పెద్దపెట్టున పక్షపాతం చూపించడం మనం గ్రహించగల్గుతాము సంస్కరణలతో కూడిన మత సంప్రదాయాలు ఒకానొకప్పుడు తప్పక విప్లవం తీసుకువచ్చేవిగా భావింపబడేవి ఆ సంస్కర్తలు రాజకీయ ఆగ్రహానికి గుర అయ్యారు ఆ సంస్కర్తలే నేడు అంటే పెట్టుబడిదారులు పాలకులయిన కాలంలో ప్రతి ఒక్క మార్పును వ్యతిరేకించారు పెట్టుబడిదారీ విధానం కూడా సామంతవాద గర్భం నుండే పుట్టింది. అది ఒక విప్లవాత్మక ఆలోచనా స్రవంతి కారణంగా పెద్ద పెద్ద యుద్ధాలు జరగటం కూడా మనం చూశాం 19వ శతాబ్దపు ఉత్తరభాగంలో పెట్టుబడిదారీ విధానం పరిపాలనను చేజిక్కించుకోవడానికి ఆందోళన నలిపే ఒక చిన్న పార్టీగా కాకుండా అధికారం సంపాదించుకొన్న వర్గమయ్యింది అందుచేతనే ఆ సమయంలో మనకు ఒక బలీయమైన పునర్ జాగరణ కనబడుతుంది లక్ష కోట్ల రూపాయలు వెచ్చించి మత ప్రచారకులను ప్రపంచము నలువైపులకూ పంపుతున్నారు ఈ భూమి మీద మూలమూలల్లో మిషనరీల వలన

వ్యాపిస్తుంది సామంతయుగ మతవరదలో అనేక స్త్రీ పురుషులు తమ జీవితాన్ని అర్పించినట్లు ఈనాడు కూడా ఈ మత ప్రచారానికి అనేక స్త్రీ పురుషులు తమ జీవితాలను అర్పిస్తున్నారు

20వ శతాబ్దం ముందుకు సాగినకొలది సామాన్య ప్రజలు మతం పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శించడం ధనిక పాలకవర్గం ఈ అధార్మిక చర్య వల్ల చాలా భయకంపితులవడం మనం చూస్తూనే ఉన్నాము చూశాం ఒకానొకప్పుడు ధనిక వర్గము భోగవిలాసాల ముందు మతాన్ని అంతగా పట్టించుకునే వారు కాదు ఇపుడు కూడా లోతుగా చూస్తే ఆ విషయమే మనకు చాలా ఎక్కువగా కన్పిస్తుంది కాని బయట మాత్రము ఈ సంగతి పూర్తిగా మారిపోయింది సామాన్య జనం చర్చిల్లోకి రావడం తగ్గిన కొలది ధనిక వర్గం ఆ చర్చిలను సమర్ధవంతంగా మార్చటమనే విషయాన్ని గ్రహించనట్లు ఉన్నది భారతదేశ పెట్టుబడిదారీ విధానమనే సముద్రంలో సామంతవాదమనే ద్వీపాలు ఉన్న సంగతి మేము ఇంతకుముందే చెప్పాము అందుచేత ఇక్కడ సామంతవాదము పెట్టుబడిదారీ విధాన మతపరమైన ప్రవృత్తులు కనపడతాయి సామంతవాద అభిప్రాయాలు మధ్య యుగమత యుద్ధాలను కొనసాగించాలనుకొంటవి దాని ఫలితంగానే నేడు మనం మన దేశంలో హిందూ ముస్లింల కొట్లాటలను చూస్తున్నాం ఆసియా ఖండ ప్రగతి గురించి ముందు మేము చెప్పనున్నాము ఆసియాలో అనేక భాగాల్లో ప్రగతి ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుంటారు

**ఆచారాలు** పెట్టుబడిదారీ విధాన ఆచారాలు తమ వర్గహితాన్ని రక్షించుకొనుట కొరకే ఏర్పడినవి సామంతవాద యుగంలాగానే పెట్టుబడిదారీ విధానం తన శ్రేయస్సుకు భంగం కానటువంటి ఆచారాలను బలపరిచింది దొంగతనము హత్య అసత్యము వ్యభిచారము వీటన్నింటినీ పెట్టుబడిదారీ విధానం కూడా దురాచారం అన్నది కాని అది వీటన్నింటినీ గూర్చి చేసిన వ్యాఖ్యకంటే మించివేరుగా ఉండదు ఈ దురాచారాలకు విధించే శిక్షను మాత్రం కొంచెం తేలిక చేసింది సామంతవాద యుగంలో భర్తకు తన వ్యభిచారిణి అయిన భార్యను వధించే అధికారం ఉంది ఈ అధికారం అతనికి సామంత పరిపాలకుల నుండి లభించి ఉండవచ్చు. కానీ పెట్టుబడిదారీ విధానం తనను తాను ఎక్కువ నాగరిక ఎక్కువ సున్నితమైన మనస్సు కలదిగా నిరూపించుకోవలసి ఉన్నది అందుచేత వివాహితుడు ప్రతిజ్ఞాభంగం చేయటం అంటే పెళ్ళినాడు చేసుకున్న ప్రతిజ్ఞలకు కట్టుబడి ఆచరించకపోతే ఆ ఆచరణ దోషంగా పరిగణించబడుతుంది ఈ దోషానికి

అది విడాకుల శిక్షను విధించింది పెట్టుబడిదారీ విధానం వాస్తవంగా వ్యభిచారాన్ని శిక్షింపతగ్గ అపరాధమని ఒప్పుకోరాదు కాని ఈ విషయంలో బలత్కారం జరిగితే మాత్రం ఇతర అపరాధాలలాగా శిక్షింపతగ్గ అపరాధంగా ఒప్పుకున్నది పురుషునికి ఈ విషయంలో ఇంకొక వీలుంది ఎందుచేతనంటే ఆర్థిక దృష్టితో పరిశీలించినట్లయితే విడాకుల ప్రభావం స్త్రీకి ఆశ్రయం లేకుండా చేస్తుంది కాని పురుషునికి సంపద ఉంది మహా ఎక్కువ అయితే నిరపరాధి అయిన పత్నికి కోర్టు పోషణ కొరకు భరణము ఇప్పిస్తుంది బాహాటంగా జరిగే వేశ్య వృత్తిని పెట్టుబడిదారీ విధానం కూడా అంగీకరించింది

అసత్యము పలికేటపుడు బయటపడటం చాలా చెడుగా భావింపబడుతుంది. లేకుంటే పెట్టుబడిదారుల ద్వంద్వ విధానం ద్వంద్వ జీవనం అసత్యానికి సారవంతమైన భూమిలాంటిది పెట్టుబడిదారీ యుగంలో ఒక శతాబ్ద పాలనలో చెప్పినన్ని అబద్ధాలు మానవజాతి చరిత్రలో ఇంతకుముందెన్నడూ చెప్పి ఉండదు దీని చట్టాలు కచేరీలు అబద్ధానికి పుట్టిల్లు దీని వాణిజ్యం పరిశ్రమలు మోసాలు ఇవన్నీ నకిలీవే

నరమేధం - మరి నరమేధం సంగతి? ప్రస్తుత సామ్రాజ్యవాద యుద్ధాలలో ఎంత నరసంహారం జరిగిందో అంత నరసంహారం మన చరిత్రలో ఇంతకుముందెప్పుడూ జరుగలేదు అని చెబితే సరిపోతుంది

## 8. స్త్రీ స్థానము

**అవమానము** ఒక అమెరికా రచయిత్రి పెట్టుబడిదారీ సమాజంలో స్త్రీ హీనస్థితిని గురించి చెప్పటానికి ఒక చిన్న పట్టికను తయారు చేసి ఇచ్చింది ఈ లిస్టులో వ్రాసిన పేర్లతో అనేక సార్లు పురుషులు స్త్రీలను గుర్తు చేసుకుంటారు అంటే తిడతారు ఇంగ్లీషులో ఆ పేర్లు-

Baggages = సామాను

Ball & Chain = బంతి గొలుసు

Bat, o d = ముసలి గబ్బిలం

Battle balf = ఉత్తమ అర్ధభాగము

Boss = యజమాని

Cat = పిల్లి

Chıcken = కోడిపిల్ల

Cow = ఆవు

Crane = కొంగ

In Woman s defence (by many n man Lox Ang es Ca forn a 940)

Cut e = చలాకిపిల్ల

Dame a = ఒక స్త్రీ

D zzıe a = హైరానాపడేది

Dumb ball = మూగ గంట

F lly = గోటులాంటిది

Dumb Kluck = మూగకోడి

Flapper = గొప్పలు చూపించేది

Flırt = ప్రేమ పిచ్చిది

Dumb Dora = మూగడోరా

Fraıl = అబలా

Frump = పూర్వకాలపు ముసలమ్మ

Furty = కోపము

Gabbler = వాగుబోతు

Gad About = తిరుగుబోతు

Gold dıgger = బంగారం త్రవ్వేది

Goss p = గోల

Grass w dow = గడ్డి- విధవ

Hag = భూతము

Harpy = రాక్షసి

Hay-bag = ఎండుగడ్డిసంచి

He fet = ఈనిన ఆవు

Hell-cat = నరకపు పిల్లి

Hen = కోడిపెట్ట

Hussy = వ్యర్థమైన

Jane = జెనో

Mare = ఆడగుర్రము

Meddler = అనుచితంగా జోక్యం చేసుకునేది

Moll = మెత్తని

Nagger = విసుగెత్తించేది

O d maid = ముదుసలి

Pain = బాధ

Pony = గుర్రము

Rib = ప్రక్కటెముక

She-devil = సైతాను

Shrew = పెంకిపిల్ల

Skirt = చిన్నలాంగా లాంటిది స్కర్టు

Slattern = వృధాఖర్చు

Slut = వ్యర్థమైన ఖర్చు

Sh p = వేలు పిట్ట

Sod window = పాతకిటికీ

Sorceress = దెయ్యము

Sow = ఆడపంది

Squaw = ఆడంగి

Storm and strife = తుఫాను సంఘర్షణ

Tatt er = వాగుడుకాయ

Tomato = రామ ములగకాయ

Toots = బాకాధ్వని

Twrist and Twirl = ఒకత్తె

Vamp = రక్తాన్ని పీల్చేది

Vixen = నక్క

Weaker sex = వినోదశీల తరుణి

W tch = ఆడ కుక్క

పెట్టుబడిదారీ దేశాలకు శిరోమణి స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి పెద్ద గొడవ జరుగుతున్న దేశంలోని పరిస్థితి ఇది అయితే ఇక సగం పెట్టుబడిదారీ విధానం సగం సామంతవాదం కొనసాగుతున్న భారతదేశం లాంటి వెనుకబడిన దేశం సంగతి ఇంకా చెప్పేదేముంది? ఇక్కడి స్త్రీలకు పెట్టిన పేర్లకు (తిట్లు) లెక్కలేదు ఇపుడు కూడా పురుషుడు తులసీదాసు చెప్పిన వచనాలను వల్లెవేస్తూ ఉంటారు

"స్త్రీ మద్దెల తెలివి తక్కువ వాళ్లు దెబ్బలు తింటే గాని పనిచేయరు "

"కవి స్త్రీ స్వభావాన్ని గూర్చి సత్యం చెబుతున్నాడు

ఎనిమిది రకాలైన అవగుణాలు ఆమె హృదయంలో ఉంటవి "

"స్త్రీ పురుషుని సొత్తు "

ఆర్థిక పారతంత్ర్యము  పైన చెప్పిన రచయిత్రి మేరీ ఇనమేన్ అమెరికా దేశ ప్రజలను గూర్చి వ్రాసింది  (అదే గ్రంథము పేజీ 36)

అమెరికాలో రెండుకోట్ల మూడు లక్షల వివాహిత స్త్రీలు ఏమీ సంపాదించుట లేదు  వారికి ఆదాయము వచ్చే ఏ మార్గము లేదు  భర్తలు తమ చేతులతో ఇచ్చిన ఆదాయం మీదనే వీరు ఆధారపడతారు

అమెరికా దేశంలో 6వ వంతు ఏదో కాస్త సంపాదించుకొంటున్నారు  కాని మనదేశంలో ఉన్నతవర్గం  మధ్యవర్గంలో సంపాదించే స్త్రీలు చాలా తక్కువ కనబడతారు  కాని క్రింది తరగతి రైతుల  శ్రామికవర్గం స్త్రీలు తప్పక పనిచేస్తారు  కాని ఆ పని స్వతంత్రమైన పని క్రిందకు లెక్కలోనికి రాదు  వారసత్వం పొందే అధికారం ముస్లిం ఉన్నత కుటుంబాల స్త్రీలకు ఉంది  కాని అది నామమాత్ర అధికారమే  కారణం పరదాల్లో మగ్గిపోయే బేగమ్‌లు తమ సంపత్తిని ఎలా ఉపయోగించుకుంటారు? ఎలా అజమాయిషీ చేస్తారు? హిందూ స్త్రీలకు మాత్రం వారసత్వం మీద ఎలాంటి అధికారమూ లేదు

తమ కుటుంబాల్లో స్త్రీలు పురుషుని మీద ఇంత ఆధారపడి ఉండటమే వాళ్ల పారతంత్ర్యానికి కారణం  సంపద ఉన్న పురుషుడు స్త్రీకి భోజనం  వస్త్రాలు  శృంగార సాధనాలు ఇస్తుంటే అతన్ని ఎలా వ్యతిరేకించగల్గుతుంది?

ఒకానొక సమయంలో  సమాజంలో స్త్రీకి ప్రాధాన్యత ఉండేదని తరువాత పురుషుడు ఏ విధంగా ఉత్పత్తి రంగంలో ప్రధాన పాత్ర వహించి  స్త్రీ ప్రాధాన్యత తొలగించి తన ప్రాధాన్యత స్థాపించుకున్న విషయం మేము ఇంతకు ముందే చెప్పాము  మోర్గన్ తను వ్రాసిన "పురాతన సమాజము" అనే గ్రంథంలో క్రీ శకం 1877లో స్త్రీ అధికారాలకు సంబంధించిన వైజ్ఞానిక ప్రమాణాలను చూపించాడు  కాని గత కాలంలో ఉన్న అధికారాలు వర్తమాన కాల భవిష్యత్తు కాల స్త్రీ అధికారాలకు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి  కాని అప్పుడు మరీ అంత అబల కాదు  సామంతవాద యుగంలోనే స్త్రీ పారతంత్ర్యానికి సంబంధించిన  పట్టా వ్రాయబడింది  సామంతవాదాన్ని తొలగించి పెట్టుబడిదారీ విధానం శాసన సూత్రాన్ని చేపట్టినపుడు ఈ క్రొత్త వర్గం కూడా స్త్రీకి అంతకుముందున్న స్థితినే యధాతధంగా ఉంచాలనుకొంది  మధ్యయుగ క్రిస్టియన్ ఫాదర్లలాగా ఈ పెట్టుబడిదారీ వర్గం స్త్రీల కొరకు ఏమయినా చేసిందా అంటే అది ఇదే నేడు కొన్ని దేశాలలో స్త్రీలకు ఓటు చేసే హక్కు లభించిందంటే  జీవితంలో ఇంకా

కొన్ని త్రోవలు వారి కోసం తెరవబడినయ్యి అంటే అవన్నీ వారు చేసిన ఉద్యమ ఫలితమే కాని ఇన్ని ఉద్యమాలు చేసిన తరువాత స్త్రీలకు ప్రాప్తించిన అధికారాలను కూడా పెట్టుబడిదారీ విధాన ప్రతినిధి ఫాసిజం- చిటికె కాలంలో లాగేసుకుంది జర్మనీ దేశము దీనికి ఉదాహరణ అక్కడ నాజీలు నిరుద్యోగులయిన పురుషులకు ఉద్యోగాలివ్వడానికి అనేక లక్షల స్త్రీల ఉద్యోగాలను తీసివేశారు స్త్రీలు ఖాళీ చేసిన సీట్లల్లో అక్కడక్కడ తక్కువ వేతనంతో పురుషులకు పని చేయడం తప్పనిసరి అయ్యింది ఆ కాలంలో స్త్రీ ఇంట్లోనే రాణి అని చెప్పేవారు ఆమె పని వంటా గింటా చేసి పెట్టి పిల్లల్ని పెంచడమే అని చెప్పేవారు కాని నేడు యుద్ధంలో తుపాకుల ప్రయోగానికి పురుషుల అవసరం పెరిగినందున మళ్లీ ఆఫీసుల్లో కార్ఖానాల్లో ఇంకా తక్కువ వేతనమిచ్చి స్త్రీలను నియమించారు వెలుపల పనిచేయడానికి హక్కు ఉన్నప్పటి కంటే గత సంవత్సరము పనిచేసే స్త్రీల సంఖ్య 3% ఎక్కువ

**స్త్రీ పారతంత్ర్యానికి కారణాలు**

**వర్గభేదము** స్త్రీ యొక్క పారతంత్ర్యము కేవలం పురుషుడు ప్రసాదించిందే కాదు దీనికి ముఖ్య బాధ్యత దొంగలయిన పాలకవర్గము మరియు వ్యక్తిగత ఆస్తి హక్కు పాలకవర్గము నెమ్మది నెమ్మదిగా స్త్రీల హక్కులను హరించుతూ వారిని వర్తమాన స్థితికి ఏ విధంగా తీసుకు వచ్చిందో చెప్పనవసరం లేదు పని దొంగలయిన పాలకవర్గ పాలన అంతమయిన సోవియట్ రష్యాలోని స్త్రీలు ప్రపంచంలోని ఇతర దేశాల స్త్రీలకంటే స్వేచ్ఛాజీవులు అక్కడ ఉత్పత్తి రంగంలో స్త్రీలు పురుషులతో సమాన బాధ్యత వహిస్తారు తమ ఖర్చుల కోసం వారు పురుషులను చెయ్యిజాపి అడుక్కోవలసిన అవసరం లేదు అన్ని రకాలైన స్వేచ్ఛలకు తల్లిలాంటి ఆర్థిక స్వాతంత్ర్యము వారికి ఉంది

స్త్రీల పారతంత్ర్యము వారిని నిమ్న వర్గీయులుగా పరిణతి చెందేటట్లు చేయడం కేవలం చారిత్రక ఘటన కాదు వారిని ఈ పరిస్థితుల్లో ఉంచటానికి అంటే పరతంత్రులుగా ఉంచటానికి వారిని పైకి రానీయకుండా అణగత్రొక్కటానికి సూక్ష్మమైన ఏర్పాట్లు చేయబడింది స్త్రీత్వ నిర్మాణము శిశువు జన్మించిన ఒక నిముషంలోనే మగపిల్లవాడు పుట్టాడా ఆడిపిల్ల పుట్టిందా? అని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయబడుతుంది ఆడపిల్ల గనుక జన్మించితే ఇంట్లో ఒక రకమైన దిగులు వ్యాపిస్తుంది హిందువుల ఇళ్లల్లో ఆడపిల్ల గనుక జన్మిస్తే జన్మోత్సవానికి సంబంధించిన పాటలు- మంగళవాయిద్యాలు ఉండవు నా ఒక మిత్రుని సోదరుడికి రెండవసారి పుత్రిక జన్మిస్తే

అతని పిన్నమ్మ అతనికి ఈ క్రింది విధంగా టెలిగ్రాం పంపించింది దిగులు పెట్టుకోవద్దు ఈసారి నీ అదృష్టం బాగుంటుందిలే

ప్రతికూల శిక్షణ ఆడపిల్ల పుట్టిందనగానే ఇంకేముంది? అక్కడ రెండు ప్రపంచాలు రెండు రకాల నియమాలు చట్టాలు తయారుగా ఉంటాయి ఒక రకమైనవి మగశిశువుకు రెండవ రకమైనవి ఆడ పిల్లకు పుట్టిన క్షణం లగాయితు ఒక్క నిముషం కూడా వ్యర్థం చేయకుండా చాలా జాగ్రత్తగా తెలివిగా ఆడపిల్లను స్త్రీలాగా చేయడానికి మగపిల్లవానిని పురుషునిలాగా చెయ్యడానికి ప్రయత్నాలు మొదలు పెడతారు

బాల్యం నుండే మగపిల్లవానికి ఆత్మవిశ్వాసంతో స్వతంత్రంగా జీవించే శిక్షణ ఇస్తారు ఆడపిల్లకు పరాధీనతకు జాగ్రత్తగా ఉండేటందుకు శిక్షణ ఇస్తారు నీవు నీ అభిప్రాయాన్ని నెరవేర్చుకోగలవు అని మగపిల్లవానికి తెలియజేస్తారు నీవు నీ అభిప్రాయాన్ని నెరవేర్చుకోగలవు అని ఆడపిల్లలకు చెబుతారు తన తెలివిని పెంపొందించుకునే బొమ్మలను మగపిల్లవానికి ఇస్తారు అతడు కొయ్యగుర్రంతో ఆడుకుంటాడు ఇల్లు కిల్లా తయారు చేయడానికి బొమ్మలు లభిస్తాయి వారికి పొయ్యి కళాయి తిరుగలి అట్లపెనము లాంటి బొమ్మలు ఒనకూర్చుతారు కారణం వాటితో ఆడపిల్ల భవిష్యత్తులో తనకు లభించబోయే స్థానాన్ని గురించి అర్థం చేసుకొని ఇప్పటి నుండి ఆ తయారీలో ఉంటుందని పెద్దవారి ఉద్దేశ్యం మగపిల్లవాడు కొంచెము పెద్ద అవగానే తనకితాను పురుషుడుగా భావించుకుంటాడు చిన్న పిల్లవానికి కూడా బొమ్మలిస్తే వాడు వాటిని విసిరి అవతలకు పారవేస్తాడు ఏమిటి నేనేమయినా ఆడపిల్లనా? అంటాడు ఆటల్లో విభజన ఖచ్చితంగా ఉంటుంది తిండి విషయంలో ఆడపిల్ల కంటె మగపిల్లవానికి ఎక్కువ పట్టించుకుంటారు తల్లిదండ్రులు ఆడపిల్లను పెంచేటపుడు ఆమె పరాయి ఇంటికి పోయే పిల్ల అనే అభిప్రాయాన్ని కల్గి ఉంటారు

మగపిల్లవాడు యువకుడు అవగానే సాహసంతో కూడిన ఆటలు- కబాడీ హైజంపు దూకటం లాంటి ఆటలు ఆడతారు ఆ సమయంలోనే అతడు సోదరీమణుల మీద పెత్తనం సాగించడం నేర్చుకుంటాడు దీనిని ఆ తరువాత అతడు తన భార్యమీద ప్రయోగించుతాడు ఆడపిల్ల అడుగడుగున ఇతరుల ఆజ్ఞను పాటించవలసి ఉంటుంది. సాహసంతో కూడిన ఆటల్లో ఆమెను పాల్గొననివ్వరు ఆడపిల్లను మార్కెట్టులో అమ్మటానికి కుమ్మరిచేసిన కుండలాంటిది ఒక వేళ కొంచెము ఓడు ఏర్పడితే ఆమెను ఎవరు పెండ్లి చేసుకుంటారు? ఆమె జీవితం ఎట్లా గడుస్తుంది?

ఆడపిల్లకు చదువు అక్కర్లేదు అనేభావం ఈ రోజున కూడా భారతదేశంలో ప్రబలి ఉంది స్త్రీకి సాధారణ విద్య చాలు అని అంటూ ఉంటారు మరి ఫాసిస్టు దేశాల్లో స్త్రీ విద్యకు సంబంధించిన విషయాలువేరు జపాన్‌లో టీ తయారు చేయుట కుట్టుట ఇంటిని పూలతో అలంకరించుట మున్నగు విద్యలను నేర్చుకోవడంలో స్త్రీలు చాలా కాలాన్ని వెచ్చిస్తారు ఈనాడు భారతదేశంలో కేవలం కళాశాలలే కాకుండా విశ్వవిద్యాలయాలు కూడా స్త్రీలను గృహిణులుగా తల్లులుగా తయారుచేసే విద్య మీద శ్రద్ధ చూపిస్తున్నాయి

స్త్రీ విద్య అనవసరమయినదిగా భావిస్తారు డబ్బు ఉన్న భర్తగాని విద్యావంతుడయిన భర్తగాని దొరకడనే భయమేలేకున్నట్లయితే మన భారతదేశంలోని స్త్రీలకు ఈ మాత్రపు విద్యాభ్యాసం కూడా ఉండి ఉండేది కాదు

స్త్రీలు ఈ పరిస్థితుల్లో ఉండటానికి వారి మేధస్సు లింగభేదము కారణాలు కానేకావు మేధస్సులన్నీ స్త్రీ రక్తంతోనే తయారై ఈ ప్రపంచానికి వస్తాయి మేడమ్‌క్యూరీ - సైన్సులో నోబెల్ బహుమానాన్ని పొందగల్గిన స్త్రీ తెలివి కేవలం పురుషుని పైతృక సంపత్తికాదు అని తెలియుట లేదా? స్త్రీ యొక్క ఆర్థిక పరిస్థితి చిన్నప్పటి నుండి ఆవిడకు ఇచ్చిన స్త్రీపరమైన శిక్షణ వారి వెనుకబడిన పరిస్థితులకు కారకులు

**వ్యతిరేక ఆచార నియమాలు** రతి సంబంధానికి ప్రాధాన్యత మరియు ఆర్థిక అవసరాలు పురుషుడు పాలకుడు కాగానే రతి సంబంధానికి ఇచ్చిన ప్రాధాన్యత ఆర్థిక అవసరాలు మున్నగు వాటి వలన స్త్రీకి తన శరీరాన్ని అమ్ముకోవడం తప్పనిసరి అయిన పరిస్థితులు ఏర్పడినాయి అనే విషయం మేము చెప్పాము 20వ శతాబ్దాన్ని స్వాతంత్ర్య యుగము అని ప్రకటించవచ్చు కాని స్త్రీ ఈ విధంగా తన శరీరాన్ని అమ్ముకొనడం పెట్టుబడిదారీ విధాన నాగరికత యొక్క ఒక బలమైన అంశము వేశ్యావృత్తి స్త్రీల ఆర్థిక అవసరాల పరిణామమని సోవియట్ రష్యా అనుభవం వలన తెలుస్తున్నది వేల సంవత్సరాల నుండి లక్షల కొలది యోగులు మహాత్ములు వ్యభిచారము వేశ్యావృత్తికి వ్యతిరేకంగా నోరు చించుకుని ఉపన్యాసాలు ఇస్తూనే ఉన్నారు కాని వేశ్యల సంఖ్య తరగటానికి బదులు పెరుగుతూనే వచ్చింది పెట్టుబడిదారీ విధాన చట్ట నిర్మాతలు చట్టం ద్వారా దానిని ఆపడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు కాని కొత్త రూపాలతో నేడు కూడా వేశ్యావృత్తి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతూనే ఉంది

వేశ్యావృత్తి ఎందుకు? పెట్టుబడిదారీ విధానానికి శిరోమణిలాంటి అమెరికా దేశంలో వేశ్యావృత్తి వ్యాపారాన్ని పెట్టుబడిదారులు నడుపుతున్నారు సాంఘిక ఆరోగ్య సంస్థ (దీని ఛైర్మన్ రాక్‌ఫెలక్) వేశ్యావృత్తికి సంబంధించిన పరిశోధన చేయించింది. పరిశోధన చేసేవారు 1591 కేంద్రాలను పరిశీలించి క్రీ శకం 1915లో తమ రిపోర్టును ముద్రించారు రిపోర్టు మొదటి భాగంలో న్యూయార్కు నగరంలోని వ్యాపార సంబంధమైన వేశ్యావృత్తి మీద వ్రాసి ఉంది బెడ్ ఫోర్డ్‌హిల్ యొక్క రాజకీయ సర్వే శాంపిల్‌లోని 621 మంది వేశ్యలలో వేశ్యావృత్తిలో చిక్కుకున్నారు కాని కమిటీ ఈ విషయాన్ని దాయటానికి పూర్తి ప్రయత్నం చేసింది చివరకు పెట్టుబడిదారులు ఏర్పరచిన కమిటీ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేక ప్రచారం చేయడానికయితే నియమింపబడలేదు గదా 321 మంది స్త్రీలలో కేవలం 19 మంది మాత్రమే ఆర్థిక కారణాల వల్ల వేశ్యలయినట్లు మరియు మిగతా స్త్రీలలో 291 మంది స్త్రీలు వ్యక్తిగత కారణాల వల్ల వేశ్యలయినట్లు రిపోర్టులో వ్రాశారు ఈ రిపోర్టులో కేవలం చెడు నడవడి కలవారే వేశ్యలవుతారని చూపించడానికి ప్రయత్నం చేశారు కాని మనం వ్యక్తిగత కారణాలను వెదకినట్లయితే రోగాలు డబ్బు కొరత సులభంగా పైసలు సంపాదించడం ఆర్థిక అవసరాలు ఇంకా ఇదే విధంగా అనేక ఆర్థిక కారణాలు వేశ్యావృత్తికి మూలకారణాలుగా కన్పిస్తవి రిపోర్టు మొదటి భాగంలో షేరు మార్కెట్టు వర్ణన చేశారు ఆ మార్కెట్టులో కేవలం నోటిమాట మీద వేశ్యా వ్యాపార షేర్స్ కొనడం అమ్మడం జరుగుతుంది ఆ రిపోర్టులో ఫీజు నిర్ణయించడం వ్యాపారం జరిగే స్థలాల వర్ణన కూడా చేశారు ఈ వ్యాపారస్తుల మధ్య పోటీ ఎంత తీవ్రంగా ఉందో ఇందుచేత వారు న్యాయ విభాగాన్ని ఏ విధంగా వాడుకుంటారో మున్నగు విషయాలను గూర్చి కూడా వ్రాశారు

డాక్టరు బెన్ రాయిట్ మైన్ అనే ఆయన తన గ్రంథం "రెండవ పురాతన వ్యాపారము" (1929)లో అమెరికాలో పెట్టుబడిదారీ విధానంపై కొనసాగుతున్న వేశ్యా వ్యాపార వర్ణన చేశాడు ఈ పెట్టుబడిదారులు కూడా ఇతర పెట్టుబడిదారులులాగా తమ శ్రామికరాండ్లను (వేశ్యలను) సరి అయిన సమయానికి పనిలోకి రావలయునని మరియు పనిని సక్రమంగా నెరవేరవలయుననియు చెబుతారు లాభం గనక ఎక్కువ లభిస్తుంటే బోనస్ ఇవ్వడానికి కూడా వారు సిద్ధమయ్యారు వేశ్యా వ్యాపారము పెట్టుబడిదారులకు మంచి లాభసాటి బేరము అతని లాభాల్ని గురించి కుమారి ఇన్‌మైన్ కథనం- ఉక్కు నూనె బొగ్గు మోటారు బండ్ల నిర్మాణం కంటే కూడా ఆ వ్యాపారంలో

లాభమెక్కువ దీని నిర్వహణ ఇతర పారిశ్రామిక వ్యాపారాలలాగానే ఉంటుంది ఇతర పరిశ్రమలలాగా ఈ వ్యాపారం కూడా కేవలం పెట్టుబడిదారుని లాభం కొరకే నడపబడుతుంది పెట్టుబడిదారీ విధాన ఇతర వ్యాపారాలలాగా ఈ వ్యాపారంలో కూడా మార్పు మోనోపలీ శాఖలవల మున్నగునవి కనపడతాయి పాతిక సంవత్సరాల క్రితం ఈ వ్యాపారం దీని నిర్వహణ బాహాటంగా ఉన్నట్లే ఉండేది కాని ఈ మధ్య వేశ్యావృత్తి మీద ఇరువదుల కొలది పుస్తకాలు వెలువడిన తరువాత గోల జరిగిన తరువాత ఈ వ్యాపారస్తులు మేల్కొన్నారు హోటళ్ళు రెస్టారెంట్లు క్లబ్బులు డాన్సు గృహాలు సంగీత గృహాల లాంటి అనేక పరదాల చాటున దాచి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు ఇంత అయినాగాని ఇపుడు కూడా ఈ వ్యాపారం చాలా విస్తృతంగా బాహాటంగా జరుగుతోంది

చట్టం ద్వారా వేశ్యావృత్తికి అనుమతి ఇవ్వని ఇంగ్లాండు అమెరికా సిలోన్‌లాంటి దేశాలలో కూడా ఈ వ్యాపారం వేగంగా కొనసాగుతోందని అమెరికా ఉదాహరణ వల్ల మనకు తెలిసింది జపాను పెట్టుబడిదారులు కూడా ఈ విషయంలో అమెరికా పెట్టుబడిదారులకంటే వెనుకబడి లేరు సామంతవాద యుగం నుండి గానకచేరీ అన్న ఆచారాన్ని ఇపుడు పెట్టుబడిదారులు పోషించారు దీని నుండే ఇపుడు వారు చాలా లాభాలను కూడా పొందుతున్నారు

పెట్టుబడిదారీ విధానం ఒక దోపిడీ యంత్రం అయ్యింది వేశ్యల స్థితి మాత్రం చాలా దయనీయంగా తయారయ్యింది వృత్తిలో ప్రవేశించే సమయంలలో వేశ్యలకు డబ్బు అవసరం ఉంటుంది వృత్తిని వదిలిపెట్టడం తప్పనిసరి అయినపుడు కూడా ఆమెకు కేవలం డబ్బు అవసరమే కాకుండా ఆమె భయంకరమైన రోగాలబారికి గురి అయ్యి ఆరోగ్యం ఆయుష్షు- ఈ రెండూ క్షీణించిన తరువాత బయటకు వస్తుంది వీరిని వేశ్యావృత్తిలోనికి దింపే పద్ధతులు చాలా సరళంగా ఉంటాయి నర్సు ఉపాధ్యాయురాలు గృహసేవకురాలు మున్నగు ఉద్యోగాలకు పేపర్లలో విజ్ఞాపన చేసి వారిని పిలుస్తారు ఆ అమ్మాయిగనుక నచ్చితే ఆమె మనస్సును ఆకట్టుకొనటానికి అనేక ప్రశ్నలు వేస్తారు- వయస్సెంత ఇంటి దగ్గరే ఉంటున్నావా ఇంట్లోని జనం ఎంతమంది? ఎలాంటి సంబంధమున్న బంధువుల ఇంట్లో ఉంటున్నావు? బంధువుల వయస్సు ఆర్థిక పరిస్థితి ఏమిటి రెండవ పద్ధతి కొన్ని మోసమనే ముసుగు కప్పుకున్న ఏజన్సీల ద్వారా వేశ్యలను పిలిపించడం ఈ ఏజన్సీలను ఉద్యోగాలిచ్చే ఏజన్సీలంటారు ఇది ప్రతి ఒక్క అభ్యర్థి రూపురేఖలు వయస్సు చూచి ఆమె ఆర్థిక ఇతర ఇబ్బందులకు

సంబంధించిన లిస్టును తయారు చేస్తుంది ఏ ఆడపిల్ల వలన వారి మనోరథం పూర్తవుతుందోనని తెలుసుకోవడానికి వారికి పెద్ద ఇబ్బందేమీ ఉండదు వారినే ఎన్నుకుని ఈ వృత్తిలోనికి దింపుతారు

వేశ్యావృత్తికి మూలకారణం ఆకలి అని చెప్పడంలో ఏమీ సందేహం లేదు ఈ ఆకలి బారి నుండి తనని తాను రక్షించుకోడానికి పురాతన సమాజంలో స్త్రీ తన శరీరాన్ని అమ్మవలసి వచ్చేది అందుకోసమే ఇపుడు పెట్టుబడిదారీ సమాజం ఆమెను కొనడం అమ్మడం లాంటి వ్యాపారం చేస్తోంది పెట్టుబడిదారీ విధానం కొనసాగినంతకాలం ఈ క్రయ విక్రయం అంతమవదు

వేశ్యావృత్తి మానవ సమాజంతోపాటు ఉత్పన్నమయిందని చెప్పబడుతోంది అతిధులను సంతుష్టపరిచేటందుకు మొదట ఇది ఆరంభమయిందని చెప్పబడుతోంది పురాతనవృత్తి అవడం వలన ఇది భగవంతుని వైపునుండే భగవంతుని అనుమతితోనే మానవులకు సంక్రమించిందని చెప్పబడుతుంది ఈ వృత్తికి భగవంతుని ఆమోదం ఉన్నదని చెప్పడానికి ఉద్దేశ్యం అయి ఉండవచ్చు. అతిధుల సేవ చేయటానికి ప్రారంభమైన ఈ వృత్తి వెనుక ఏమీ నీచభావం లేదు అని అనుకోవటం చాలా పొరపాటు వర్గ రహిత ఆదిమ సమాజంలో వేశ్యావృత్తి లేదని మనకు తెలుసు గణ సమాజములో కూడా ఈ వృత్తి లేదు ఒక వర్గ శ్రేయస్సు కోసం పరిపాలన ప్రారంభమయినపుడు వేశ్యావృత్తి ప్రారంభమయ్యింది ఇందుచేత మానవ సమాజంతోపాటు వేశ్యావృత్తి ఆరంభమయిందని చెప్పడం బొత్తిగా పొరపాటు డబ్బు కోసం శరీరాన్ని అమ్ముకోవడానికి వేరొక పేరు ఆదరసత్కారం

# 8వ అధ్యాయము

# భారతీయ సమాజము

పైన సమాజ ప్రగతికి సంబంధించి చెప్పేటపుడు భారతదేశ సామాజిక మార్పును గురించి చర్చించడం జరిగింది దానితోపాటు భారతదేశంలో సామాజిక ప్రగతి నెమ్మదికి కారణం గురించి కొద్దిగా చెప్పాము అయినప్పటికీ ఇక్కడ ఈ యావత్తు సామాజిక ప్రగతిని గురించి చెప్పటం అవసరం ఇలా వెనకపడటానికి సంబంధించిన చెడును మంచిగా చేసి అనేక పెట్టుబడిదారుల రహస్య లేక బహిరంగ సేవకులు భారతదేశ సామాజిక మార్పు సిద్ధాంతాలే వేరు మూడు లోకాల్లో మధురం అద్భుతం అని రుజువు చేయవలెననుకొంటున్నారు గనుక ఇచ్చటి సామాజిక మార్పును గురించి చెప్పడం ముఖ్యంగా చాలా అవసరం

సాంఘిక ప్రగతిలో ఏర్పడిన శూన్యత ఆర్యులు గ్రీకులు శకులు గుర్జరులు జట్లు అబీరులు హోణులు అరబ్బులు తురుష్కులు మున్నగు ఎన్నో జాతులవారు అనేకసార్లు భారతదేశంపై దండెత్తివచ్చారు వారు తమ పరిపాలకుడ్జి లేక వలస సమాజాన్ని స్థాపించారు ఈ సమాజం జాతీయ స్థానాన్ని అందుకోవలెననుకొన్నది కాని పరిపాలన వీరి చేతుల్లో నుండి జారిపోయేటపుడు ఒక ప్రత్యేక జాతిగా ఏర్పడి మామూలు స్థానికుల్లో భాగంగా అయ్యారు.

దేశం వెలుపల లోపల యుద్ధాలు జరుగుతుండేవి తిరుగుబాట్లు జరిగేవి గెలుపు, ఓటమి కరువులు సంభవించేవి ఈ విధంగా ఒకటి తరువాత ఒకటి ఎన్ని ఆపదలు భారతదేశం మీదకు వచ్చిపడినయ్యో లెక్కలేదు కాని ఇవన్నీ కూడా 19వ శతాబ్దం వరకు భారతీయ సమాజ అంతరంగిక స్వరూపాన్ని మార్చలేకపోయాయి భారతదేశ మానవ సమాజము ఎంతో మారినట్లు కనపడినా గాని దాని మౌలిక స్వరూపంలో కొంచెము తేడా కూడా రాలేదు ఈ విషయాన్ని మనం ఆ కాలపు సమాజం లోపలకు జొరబడితే తేలికగా తెలుసుకోగలము. వేల సంవత్సరాల క్రితం

కనిపెట్టబడిన అదే రాట్నము అదే మగ్గము ఉన్నంతకాలం అవి పనిచేస్తున్నంతకాలం వాటి మీద పనిచేయడానికి కావలసిన నైపుణ్యం కలిగిన హస్తాల కొరత ఎప్పుడూ ఏర్పడలేదు అజ్ఞాతకాలం నుండి భారతదేశ వస్త్రాలు ఇతర సరుకును ఫినీషియన్స్, గ్రీకులు రోమన్స్ అరబ్బు ప్రజల ద్వారా యూరోప్ కొనేది వాటికి బదులుగా తమ బహుమూల్యమైన రత్నాలు లోహాలను పంపించేవారు ఈ బహుమూల్య వస్తువులతో చేసిన ఆ భూషణాలంటే మోజు అజ్ఞాతకాలం నుండీ భారతీయులకు ఉంటూనే ఉన్నది వైదిక ఆర్యులు స్వర్ణకుండలాలను స్వర్ణకంకణాలను చాలా ఇష్టపడేవారు వారి పురోహితులు యజ్ఞమండపాలలో ఎర్రపాగా స్వర్ణకుండలాలను ధరించి చాలా ప్రసిద్ధిగాంచిరి మద్రాసులో పల్చని లంగోటీ కట్టుకుని చెవులకు బంగారపు కుండలాలను ధరించి వాటిని ఊపుకుంటూ తిరిగే కూలీలు రైతులు ఇపుడు కూడా కనబడతారు కాని పెట్టుబడిదారీ విధాన భయంకర దోపిడీ వలన ఇపుడు అలాంటి వ్యక్తుల సంఖ్య చాలా తగ్గిపోయింది

## 1 గ్రామ ప్రజాస్వాతంత్ర్యము

19వ శతాబ్ద ప్రారంభంలో భారతీయ సమాజ రూపాన్ని బ్రిటీషు పార్లమెంటు ముందు ప్రజెంటు చేసిన ఒక రిపోర్టు నుండి మార్క్స్ ఈ విధంగా ఉటకించారు -

**గ్రామ ప్రజాతంత్ర రూపము** గ్రామమంటే భౌగోళికపరంగా చూచినట్లయితే వందలేక వెయ్యి ఎకరాల సాగుచేసిన లేక సాగుచేయని భూఖండము రాజకీయపరంగా ఆలోచిస్తే బస్తీలాగా గాని లేక చక్కగా నిర్మించిన నగరం లాగా ఉంటుంది ఆ గ్రామానికి నోటిమాటతో నియమితమైన నౌకర్లు ఆఫీసర్లు ఉంటారు పటేలు లేక గ్రామపెద్ద గ్రామాన్నంతా పర్యవేక్షిస్తాడు ఆయన గ్రామస్తుల **తగాదాలను** తీరుస్తాడు పోలీసుల మంచీచెడు చూచుకుంటాడు గ్రామంలో పన్ను వసూలుకు ఏర్పాటు చేస్తాడు తన వ్యక్తిగత పలుకుబడి వ్యక్తులతో సూక్ష్మ పరిచయం వలన ఆ పనిని అతడు చక్కగా నిర్వర్తించే యోగ్యత కల్గి ఉంటాడు పటవారీ (కర్ణము) పొలాలు వాటికి సంబంధించిన ప్రతి విషయాన్ని గూర్చిన వ్రాత చిట్కా మెయిన్‌టెయిన్ చేస్తాడు చౌకీదారు (Tallier గ్రామంలో జరిగిన నేరాలను బలత్కారాలను వెదికి పట్టుకుంటాడు ఒక గ్రామం నుండి వేరొక గ్రామానికి వెళ్లే బాటసార్లను రక్షిస్తూ వారిని వారు చేరవలసిన ప్రదేశాలకు చేర్చుతాడు గ్రామం లోపలి పనులతో కాపాలాదారునికి ఎక్కువ సంబంధం ఉంటుంది. పంటలకు కాపలా కాయటం దాని తూకంలో సహాయపడటం కాపలాదారుని పని. సరిహద్దు పాలకుడు గ్రామ సరిహద్దులను రక్షిస్తాడు ఇతర గ్రామాలతో తగాదాలు

వచ్చినపుడు దానిని గురించి సాక్ష్యము ఇస్తాడు చెరువులు కాలువలు మున్నగు వాటికి కాపలాకాసి వ్యవసాయం కొరకు నీటిని పంపిణీ చేస్తాడు బ్రాహ్మణుడు గ్రామ శ్రేయస్సు కోసం పూజచేస్తాడు అధ్యాపకుడు పిల్లలకు చదవటం వ్రాయటం నేర్పుతాడు జ్యోతిష్కుడు శకునం చెప్పేవాళ్లు మున్నగువారు గ్రామాలలో ఉంటారు మామూలుగా నౌకరు మరియు ఉద్యోగస్తులు ప్రతి గ్రామ సమాఖ్యలో ఉంటారు కాని దేశంలోని కొన్ని భాగాలలో వీరి సంఖ్య తక్కువగా ఉంటుంది పైన చెప్పిన డ్యూటీ పనులు ఒకటి కంటే ఎక్కువ అధికారాలు ఒకే వ్యక్తి చేస్తుంటాడు అక్కడక్కడ పైన చెప్పిన వ్యక్తుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుంది ఈ విధంగా అతి మామూలు సర్కారు వారి క్రింది దేశవాసులు అజ్ఞాతకాలం నుండి నివసిస్తూ వచ్చారు గ్రామపు ఎల్లలు బహుశా ఎపుడయినా మారి ఉండవచ్చు. అప్పుడప్పుడూ గ్రామాలకు దెబ్బ తగిలినాగాని యుద్ధము కరువు లేక మహామారి వాటిని నాశనం చేసినాగాని అవే ఎల్లలు అదే స్వార్థము మరియు అవే కుటుంబాలు యుగాల నుండి అక్కడ ఉంటూ వస్తున్నవి రాజ్యాలు నాశనమయినాగాని లేక రాజ్యాలను పంచినాగాని గ్రామవాసులకు ఏమీ పరవాలేదు గ్రామాలు అఖండంగా అంటే గ్రామాలు ముక్కలు ముక్కలుగా విభజించబడనంతకాలం గ్రామస్తునకు తాను ఏ పరిపాలకుని చేతుల్లో అప్పచెప్పబడ్డాడు లేక తనకు ఎవరు రాజు అయ్యారు అనే ధ్యాస ఉండదు గ్రామ ఆర్థిక విధానాన్ని ఎవరూ తాకనంతకాలం గ్రామస్తునకు ఏ చింతా ఉండదు పటేలు ఇపుడు కూడా ఆ గ్రామస్తులకు పెద్ద గ్రామ చిన్న మునసబు మాజిస్ట్రేటు కలెక్టరు - పన్నులు వసూలు చేసే అధికారి అతను ”

నేటికి 88 సంవత్సరాల క్రితం గదరు విప్లవానికి నాలుగు సంవత్సరాల ముందు మార్క్స్ “భారతదేశంలో బ్రిటీషుపాలన అనే వ్యాసంలో (న్యూయార్కు ట్రిబ్యూనల్ పత్రిక 25 జూన్ 1853) పైన వ్రాసిన పంక్తులను ఉటంకిస్తూ వ్రాశాడు “ఈ చిన్న స్థిరమైన సాంఘిక వ్యవస్థ ఇప్పుడు అనేక భాగాల్లో నాశనమవుచున్నది కాని దీనికి కారణం పన్ను వసూలు చేసే ప్రభుత్వము లేక బ్రిటీషు సైనికులు కాదు దీనికి కారణం బ్రిటీషు ఆవిరి యంత్రాలు బ్రిటీషు వాళ్ల స్వేచ్ఛా వ్యాపారము ”

**గ్రామ ప్రజాతంత్రానికి కారణాలు అకర్మణ్యత** అదే సంవత్సరం 14 జూన్ మార్క్స్ తన మిత్రుడు ఏంగిల్స్‌కు వ్రాసిన లేఖలో ఈ విధంగా వ్రాశాడు- ఆసియా ఖండంలోని ఈ భాగంలో ఈ రకమైన గతి శూన్యత- బయటి రాజకీయ గంభీరత గాకున్నా పైపైన చూచినా లక్ష్యరహితమే కొంత గతిలాగా 600 అనిపిస్తుంది పరస్పర ఆశ్రిత రెండు పరిస్థితుల కారణంగా వచ్చింది (1) సార్వజనిక పబ్లిక్ రంగములోని

పనులు (చెరువులు కాలువలు మొదలైనవి త్రవ్వించుట) కేంద్ర ప్రభుత్వ బాధ్యత (2) ఇది కాకుండా కొన్ని పట్టణాలను మినహాయిస్తే తమకు వేరైన వ్యవస్థ- తనదిగా ఉన్న వేరు లోకము- గ్రామములో పూర్తి సామ్రాజ్యం ఏర్పడింది

కావ్య జగత్తుగా ఉన్న ప్రజారాజ్యానికి కేవలం తన ఊరి ఎల్లల రక్షణను జాగ్రత్తగా చేసుకోవడం తెలుసు ఇటీవల ఇంగ్లీషు వారి ఆధీనంలోకి వచ్చిన ఉత్తర భారతదేశంలో అనేక భాగాల్లో గ్రామాలు చాలా సురక్షితంగా ఉన్నట్లు కానవస్తుంది ఆసియా ఖండ వెనుకబాటుతనానికి కారణాలను వెతుకుటకు వేరొక విషయము అవసరమని నేను అనుకోవడం లేదు (ఆంగ్లేయుల ద్వారా) ఆ ప్రాచీన రూపాలను చెడగొట్టడం (భారతదేశం యొక్క) యూరోపియులకు అవసరమైన విషయం డబ్బును వసూలు చేసుకునేవాడు వంటరిగా ఈ విషయంలో విజయం సాధించలేడు గ్రామాల స్వయం పోషకత్వ స్వరూపాన్ని దూరం చేయటానికి వాటి ప్రాచీన పరిశ్రమలను నాశనం చేయడం తప్పనిసరి ”

వేల శతాబ్దాల నుండి కొనసాగుతున్న భారతీయ మానవ సమాజంలోని ఈ ప్రకారమైన స్థిరత్వం గత శూన్యత గత శతాబ్దం వరకు కనపడింది అనేక కారణాల వలన భారతీయ మానవుడు గ్రామ భక్తి కంటే ఉన్నతమైన దేశభక్తి అనే భావం వరకు చేరలేకపోయాడు మరియు సామూహికంగా బయటి శత్రువులను ఎదుర్కొన లేకపోయాడు ఈ గ్రామ పంచాయతీలు వృత్తిపనివారిని రంపము ఉలి రైతులను కొడవలి నాగలి అంటిపెట్టుకుని ఉండేటట్లు చేసినవి ఈ గ్రామ వ్యవస్థ భారతీయ సమాజ కీలక స్థానమని పాలకవర్గానికి తెలుసు ఆ మర్మస్థానానికి దెబ్బతగిలితే అది సహించలేదని ఎదుర్కోకుండా ఉండదని కూడా పాలకవర్గానికి తెలుసు అందుచేత పాలకవర్గం దాని జోలికిపోలేదు ఉన్నదాన్ని అట్లాగే ఉండనిచ్చింది ఇందుచేతనే భారతీయ గ్రామ వాసులు చెప్పారు- “ఏ రాజు వచ్చినా మరేం నష్టం” (తులసీదాసు

ఒక వేళ భారతీయ గ్రామ ప్రజాతంత్రాలు మొదటే అంతమయ్యి విస్తృత వ్యవస్థతో సంబంధాన్ని కల్గి ఉన్నట్లయితే కచ్చితంగా సాధారణ ప్రజలు పాలకుల నిరంకుశత్వాన్ని ఎదురించుటకు సమర్థులయ్యేవారు మళ్లీ భారతదేశంలో గత రెండు వేల సంవత్సరాల నుండి చరిత్రలో కనపడుతున్న స్వేచ్ఛాపూర్ణ వాతావరణము ఉండి ఉండేదేనా?

## 2. సామాజిక మార్పు ప్రారంభం

దండయాత్రలకు క్రీడారంగం వేల శతాబ్దాల నుండి భారతీయ సమాజము గట్లులేని ప్రవాహం కాదు ప్రవాహశూన్యతమైన త్యజించిన నదిలాగా అయ్యింది

ప్రస్తుతం కూడా సనాతన హిందువులు పరిత్యజించిన నదిలో స్నానం చేయటం చెడు అనుకుంటారు అలాంటి స్నానం వారికి పీనుగతో చేసిన స్నానం లాంటిది ఇలాంటి నది దగ్గరకు వెళితే ఏ విధంగా దుర్గంధం రావడం మొదలవుతుందో అదే విధంగా 19వ శతాబ్దం వరకు భారతీయ మానవ సమాజము అటువంటి పరిత్యక్త సమాజమే దానికి తన ప్రాచీనత్వం మీద అభిమానమున్నది ప్రవహించే నీటి మేలును సమాజంలోనికి తీసుకు వచ్చే ధ్యాస అయినా దానికి లేకపోయింది

మార్క్సు మాటల్లో "అనేక అంతరంగిక కలహాలు విదేశీ దండయాత్రలు తిరుగుబాట్లు విజయాలు కరువులు ఇంకా ఎన్నో వినాశక చర్యలు శీఘ్రంగా జరిగినా గాని భారతీయ సమాజ ఉపరితలం నుండి అవి లోపలకు జొరబడలేదు "

ప్రపంచంలో వచ్చిన మార్పును భారతదేశం కూడా తప్పక స్వీకరించేటట్లు చేయడం ఆంగ్లేయుల పనియైయుండెను భారతదేశానికి వచ్చి భారతీయులయిన ఇతర విజేతలలాగా ఆంగ్లేయులు భారతదేశం రాలేదు వారు గ్రీకులు శకులు తురుష్కులు మొగలాయిలలాగా భారతీయులవలేదు మొదటి విజేతల కంటే ఆంగ్లేయులలో అనేక విశేషతలున్నాయి ఇతర విజేతలు విజేతలే కాని భారతీయ నాగరిక విశిష్ట దశను అప్పటి వరకు వారు చేరుకోలేదు ఈ విధంగా చరిత్ర యొక్క సనాతన నియమాన్ననుసరించి రాజకీయ రంగంలో విజేతలు తాము జయించిన జాతి యొక్క శ్రేష్ట నాగరికత వల్ల పరాజితులయ్యిరి కాని ఆంగ్లేయులు భారతీయ నాగరికత కంటే చాలా ఉన్నత నాగరికత కలవారు అందుచేత జయింపబడిన జాతి అంటే మన జాతివారిని తమలో ఇముడ్చుకోలేక పోయింది అనేక తరాల వరకు విజేత యొక్క నాగరికతకు దూరంగా ఉండటానికి అది ప్రయత్నం చేసి ఉండవచ్చు. కాని ఈ మూర్ఖ పట్టుదల ఎన్ని రోజుల వరకు ఉంటుంది? ఈ రోజు భారతదేశ ఈ పాతదనం తొలగిపోతూ ఉండటం మనం గమనిస్తూనే ఉన్నాము దాని స్థానంలో క్రొత్త సమాజ నిర్మాణం జరగటం కూడా చేస్తూనే ఉన్నాము

**విజేతలయిన ఆంగ్లేయుల ప్రత్యేకత** ఆంగ్లేయులు భారతదేశంలో ఆంగ్లేయ రాజవంశాన్ని స్థాపించడానికి రాలేదన్నది వేరొక విషయం మొదట విజయాన్ని సాధించి భారతదేశ పరిపాలన తమ హస్తగతం చేసుకున్న వారు రాజుగాదు లేక సేనాపతి కాదు తమ పెట్టుబడిమీద సంవత్సరానికి అత్యధిక లాభాలను పొందాలనుకున్న వ్యాపారస్తుల సముదాయం మొదట భారతదేశ పరిపాలన హస్తగతం చేసుకున్నది ఇది చాలా క్రొత్తరకమైన విజయం దీనిలో విజేత రాజవంశాన్ని స్థాపించాలని కోరుకోలేదు ఈస్టిండియా కంపెనీ తన వాటాదార్లకు అత్యధిక లాభాలను

పంచాలనుకునేది ఈ ఉద్దేశ్యంతోనే అది పరిపాలన చేస్తుండేది ఇంతకంటే భిన్నమయిన ఏదయినా ఉద్దేశ్యం ఉన్నదంటే అది కేవలం భారతదేశంలో అధిక సంఖ్యాక ఆంగ్లేయుల పోషణ జరగాలనుకోవటమే మొగలాయిలు శకులు తమ ఖర్చుకోసం తీసుకున్న ధనాన్ని కూడా మళ్లీ భారతదేశంలోనే జీవనానికి ఉపయోగపడే వస్తువులను కొనడానికి ఖర్చుచేసి ఇక్కడ ధనాన్ని ఇక్కడే పంచి పెట్టేవారు ఇందుచేత ఆ ధనం వినిమయ రూపంలో ఇక్కడే ఉండేది ఏడు సముద్రాలు దాటిన తరువాత తమ దేశంలో ఖర్చు చేసుకునేటందుకు ఆంగ్లేయులకు మన ధనం కావలసి వచ్చింది అందుచేత ఒకసారి ఇక్కడ నుండి తరలివెళ్లిన సంపద మళ్లీ ఇక్కడకు వచ్చేదికాదు ఇందుచేత ఆనాటి విజేతలకంటే ఆంగ్లేయులు మన ధనాన్ని ఎక్కువగా దోపిడీ చేస్తున్నారు దీని వల్ల భారతదేశంలో ఏమి పరిణామం జరిగిందో మేము ముందే చెప్పాము

క్లుప్తంగా ఆంగ్లేయులు తమ పాలకవర్గం పెట్టుబడిదారీ వర్గం యొక్క స్వార్థం కోసం భారతదేశాన్ని పీల్చి పిప్పిచేయవలె మొదట వ్యాపారంలో తరువాత వ్యాపారం పరిపాలనలో ఆ తరువాత వ్యాపారం పరిపాలన పెట్టుబడిదారీ విధానదోపిడీ ముడిసరుకు యొక్క క్రయవిక్రయంలో- ఇంతపెద్ద దోపిడీతో గ్రామ ప్రజాతంత్రము రక్షింపబడలేదు దీని కవిత్వమయ రూపం ఆ కాలపు మరియు ఆధునిక కాలపు ఛావులకు చాలా ఆకర్షణీయంగా అనిపించి ఉండవచ్చు అతీతంలో ఆకర్షణీయము కానిది ఏమన్నది?

## ఆంగ్లేయుల పరిపాలన ఫలితం

**సాంఘిక విప్లవం** వేల సంవత్సరాల ఈ భారతీయ గతి శూన్య ప్రవాహ కట్టను తెంచి ఆంగ్లేయులు దానికి చాలా పెద్ద ఉపకారం చేశారు వారు భారతీయ రాట్నాలను విరగ్గొట్టారు పురాతన మగ్గాలకు గుడ్‌బై చెప్పించారు పురాతన రాట్నాల మగ్గాల మీద తయారైన వస్త్రాన్ని విదేశాలకు పంపించారు మళ్ళీ గంగా ప్రవాహాన్ని వేరొక దిక్కుకు మళ్లించారు మార్క్స్ మాటల్లో “పత్తి పండే భూమిలో నూలు వస్త్రాల వరదను తీసుకువచ్చారు క్రీ శకం 1818 నుండి 1836 వరకు గ్రేట్ బ్రిటన్ నుండి ఇక్కడకు దిగుమతి అయిన వస్త్రం 5200 రెట్లు పెరిగింది క్రీ.శకం 1637లో భారతదేశం వచ్చిన ఇంగ్లీషు వారు అతి కష్టం మీద 10 గజాలు అదే 1847 నాటికి 6 కోట్ల 40 లక్షల గజాల కంటే ఎక్కువ అయ్యింది దీనితోపాటు ఢాకానగర జన సంఖ్య లక్షన్నర నుండి 20 వేలకు తగ్గిపోయింది తన వృత్తులలో ప్రపంచ ప్రసిద్ధి పొందిన భారతీయ నగరాలే నాశనమవ్వడం గాకుండా బ్రిటీషువారి ఆవిరి యంత్రాలు సైన్సు కారణంగా

భారతదేశంలోని వ్యవసాయం వివిధ వృత్తులు పరిశ్రమలు సమూలంగా నాశనమయ్యాయి భారతీయ కుటుంబాలకు ఆధారం గృహ పరిశ్రమలు - చేతితో వడకటం చేనేత వ్యవసాయంలో నాగలితో దున్నడం మున్నగువాటి మూలంగా అవి స్వయంగా పోషకంగా ఉండేవి గ్రామ విషయాల్లో ఆంగ్లేయులు జోక్యం చేసుకోవడం వలన ఫలితమేమిటి? నూలు వడికే వారిని తీసుకువెళ్లి లాంగ్రైశాయర్‌లో పెట్టారు చేనేత కార్మికులను (బెంగాల్) లేక ఇద్దరినీ అంటే భారతదేశ చేనేత కార్మికులు నూలువడికే వారిని సంహరించారు ఈ చిన్న చిన్న అర్ధ బర్బర అర్ధనాగరిక సముదాయాలను వారి ఆర్థిక పునాదిని ధ్వంసం చేశారు మరి ఈ విధంగా ఆసియాలో ఇంతకు ముందెన్నడూ వినని సాంఘిక విప్లవం జన్మించింది "

తప్పనిసరిగా ఇది విధ్వంసక చర్య ఈ అసంఖ్యాక పితృస్వామిక శాంతి పూర్ణ సాంఘిక వ్యవస్థలు ఈవిధంగా చిన్నాభిన్నమై తామే నిర్మించిన చిన్న యూనిట్స్‌లO00ాగా అవ్వటం వారిని కష్ట సముద్రంలోకి విసిరి పారవేయటం వారు తమ అవయవాలతో పాటు తమ పురాతన నాగరిక రూపాన్ని పోగొట్టుకోవడం తరతరాల నుండి వస్తున్న తమ జీవనోపాధి సాధనాలు చేతులో నుండి జారిపోవడం చూచి ప్రస్తుతం మానవుడు తప్పకుండా దిగులు చెందుతాడు ఈ కావ్యమయ గ్రామ వ్యవస్థ చూడటానికి చాలా దోష రహితంగా కనపడినాగాని ఇవి ఎల్లప్పుడు విచ్చలవిడిగా చర్చించటానికి గట్టి పునాదులుగా ఉన్నవి వారు మానవ సమాజాన్ని చిన్న చిన్న వృత్తాలతో బంధించారు మానవ సమాజాన్ని గప్‌చిప్‌గా మిధ్యా విశ్వాసాన్ని ఒప్పుకునే ఆయుధంగా చేయుట పురాతన నియమాలకు బానిసలుగా చేయుట దానిని చారిత్రాత్మక ఉత్పన్నమయిన వేరుచేసినవి ఒక తుచ్ఛమైన భూభాగం కోసం కేంద్రీకృతమైన మమత లేక నాది అనే భావన క్రూర రాక్షసత్వంతో అనేక పెద్ద నగరాలను నాశనం చేయదానికి అనేక ప్రజలను హత్యగావించదానికి కారణమయ్యింది అనే విషయం మనం మరచిపోగూడదు ఈ అవమానకర మృత చీడపురుగులలాంటి జీవనం నిర్జీవ అస్థిత్వము రెండవవైపున దీనికి వ్యతిరేకమైన ఆటవిక నిరుద్దేశ్య సత్యాన్ని నాశనం చేసే బలీయమైన శక్తులను ఉత్తేజపరచిన సంగతి మనం మరచిపోకూడదు భారతదేశంలోని ఈ చిన్న చిన్న దళాలు జాతిభేదము బానిసత్వమనే జబ్బులో చిక్కుకున్నదని మనం మరచిపోగూడదు అది ఉన్నత పరిస్థితుల మీద విజయం చేకూర్చుకొనేటందుకు మానవుని ప్రోత్సహించే బదులు బయట పరిస్థితులకు బానిసను చేసినవి స్వయంగా ఈ వికాసం పొందే సామాజిక స్థితిని పరివర్తనం చెందని ప్రకృతి చేతిలో కీలుబొమ్మగా చేసినవి ఈ విధంగా ప్రాకృతిక పాశవిక శక్తులు స్థాపితమయ్యాయి

ప్రకృతికి రాజయిన మానవుడు వానరుడు హనుమంతుణ్ణి కపిల ఆవు ముందు మోకరిల్లి ప్రార్థన చేసేటంత అధఃపతనానికి మానవుణ్ణి దిగజార్చినవి

హిందూదేశంలో ఒక సాంఘిక విప్లవాన్ని తీసుకువస్తున్న ఇంగ్లాండు మనస్సులో ఒక చెడు ఉద్దేశ్యము దాగి ఉన్న సంగతి నిజము కాని ప్రశ్న ఇది కాదు ఆసియా ఖండ సాంఘిక స్థితిలో విప్లవం రాకుండా మానవజాతి తన ధ్యేయాన్ని పూర్తి చేయగలదా అన్నది ప్రశ్న? ఒకవేళ చేయలేకపోతే? ఇంగ్లాండు అన్యాయం చేసినాగాని పైన చెప్పిన విప్లవం తీసుకురావటానికి అది చరిత్రలో అనుకోని ఆయుధంగా పనిచేసింది

ఒక పురాతన సమాజం విరిగి పడిపోయినప్పటికి భావపూరిత దృశ్యము మన వ్యక్తిగత భావాలను ఎంత కఠినంగా మార్చినాగాని చారిత్రాత్మక దృష్టిలో చూచినట్లయితే గోయధే * మాటలు గుర్తుకు వస్తున్నవి

"దీనిని గురించి మనం ఆలోచించటమెందుకు

సునాయాసంగా ముందుకు సాగటమే దీని స్వభావము

అలా కానట్లయితే తైమూర్ కత్తి యొక్క క్రూర శక్తి కోటి జనాభాకు ఆహారం ఎందుకు అయ్యేది?

**భారతీయ సమాజ బలహీనతలు** మార్క్స్ ఈ పంక్తులు వ్రాసి నేటికి (25 జూన్ 1853) 82 సంవత్సరాలు దాటిపోయింది ఆయన అంత దూరంలో ఉండి మన సమాజాన్ని గూర్చి తెలియజెప్పే సాధనాల కొరత ఉన్నాగాని నిశిత దృష్టితో భారతీయ సమాజాన్ని ఉపరితలం నుండి లోపలకు ఏ విధంగా చదవగలిగారా అని ఈ పంక్తులను చదివేటపుడు మనకు ఆశ్చర్యం వేస్తుంది అయినా మన సంపదను ఇతరులు క్రూరంగా దోచుకోవటాన్ని చూచి కేవలం రెండు కన్నీటిబొట్లు వదిలితే చాలుననుకోలేదు కాని మన ఈ దయనీయ దశకు కారణమేమిటో చెప్పాడు నేడు గాంధీగారు ఆయన అనుయాయులైన గాంధీవాదులు హృదయపూర్వకంగా గాని లేక ఊరికే పైకిగాని ఆ ప్రాచీన సాంఘిక వ్యవస్థను రక్షించవలసిన అవసరం లేదని చెబుతున్నట్లు ఆయన 90 సంవత్సరాల క్రితమే చెప్పాడు కాని ఒక చైతన్యవంతమైన

---

* So te d ese 2ual uns qualen
Do s e unsere lust vermehrt,
Hat n cht my rıaden see en
T murs Herr schaft auf ge zert ?

స్వేచ్ఛాయుత సమాజ నిర్మాణం చేసుకోడానికి ఆయన మనకు ఇచ్చిన అవకాశమే ఒక పెద్ద లాభసాటి చర్య దీని నుండి లాభం పొందవలె

మొదటి లేఖ వ్రాసిన ఒకటిన్నర నెలల తరువాత 8 ఆగస్టు 1853లో 'న్యూయార్క్ ట్రిబ్యూన్ అనే పత్రికలో మార్క్స్ భారతదేశంలో బ్రిటీష్ పాలన వల్ల ఏర్పడుతున్న పరిణామాలు అనే శీర్షికతో రెండవ లేఖను ప్రచురించాడు దాంట్లో ఆయన భారతీయ సమాజ భవిష్యత్తును గూర్చి వ్రాశాడు ఇక్కడ ఆ లేఖలోని కొన్ని కొటేషన్లు ఇస్తున్నాను

"హిందూ దేశములో ఆంగ్లేయులు ప్రభుత్వం స్థాపితమయినంత మాత్రాన ఏమయినట్లు? మొగలాయిల పరిపాలనా కేంద్రాన్ని మొగలాయి సర్దార్లు పడగొట్టారు ఈ సరదార్ల శక్తిని మరారీలు అణచివేశాడు మరారీల శక్తిని ఆఫ్ఘన్లు నాశనం చేశారు వీరందరూ తమలో తాము యుద్ధం చేసుకునే కాలంలో ఆంగ్లేయులు పరిగెత్తుకుంటూ భారతదేశం వచ్చారు వీరందరినీ అణచివేయటంలో విజయం పొందారు ఆ దేశము (హిందూ దేశము) హిందూ ముస్లింలు అనే భేద భావంతోనే కాకుండా అనేక వర్గాలు అనేక జాతులుగా విభజించబడి యున్నది అక్కడ సమాజంలో వ్యక్తుల మధ్య ఉండే సాధారణ భేద భావం భిన్నత్వం మీద అక్కడి సమాజ స్వరూపం ఆధారపడి ఉంది ఇలాంటి దేశం ఈ రకమైన సమాజం ఓడిపోవటం నిజం హిందూదేశ ప్రాచీన కాల చరిత్రను గూర్చి మనకు తెలియనప్పటికీ ఈ క్షణాన భారతదేశం ఆంగ్లేయుల బానిసత్వంలో బంధింపబడి ఉన్న సంగతి ఒక బలవత్తర వివాదరహిత విషయం కాదా ఏమిటి? హిందూ దేశంలో ఖర్చుతో పోషింపబడుతున్న భారతీయ సైనిక బలంతో హిందూదేశము బానిత్వంలో బంధింపబడింది భారతదేశం పరాజితం కాకుండా రక్షింపబడలేదు దాని గత చరిత్ర కేవలం పరాజయాల చరిత్రయే అది అనేక అపజయాలను చవి చూచింది కేవలం కొంత మాత్రమే తెలిసిన భారతీయ చరిత్ర అసలు చరిత్రే కాదు ఆ దేశంపై వరుసగా వచ్చిన దండయాత్రలనే మనం చరిత్ర అంటున్నాము వారి క్రియాశూన్యత మార్పులేని సమాజ చైతన్య రాహిత్యాన్ని ఆధారంగా చేసుకుని విదేశీయులు తమ సామ్రాజ్యాలను స్థాపించారు

**భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన సాధించిన రెండు కార్యాలు**

భారతదేశంలో ఆంగ్లేయులు రెండు కార్యాలను పూర్తి చేయవలసి వుంది- ఒకటి విధ్వంసాత్మక చర్య, రెండు కొత్త సమాజ నిర్మాణం- ప్రాచీన ఆసియా సమాజ స్వరూపాన్ని ధ్వంసం చేయడం ఆసియాలో పాశ్చాత్య సమాజ పునాదిని వేయటం

(ఆంగ్లేయులు) దేశీయ (గ్రామ) సమాజాన్ని పడగొట్టి దేశీయ పరిశ్రమలను సమూలంగా నిర్మూలించి దేశంలోని ఉన్నతమైన దానిని నేలమట్టం చేసి తమ విధ్వంసక చర్యను పూర్తి చేశారు విధ్వంస కాండ నుండి ఏర్పడిన బూడిద నుండి (నేడు) కొత్త జీవితం అతికష్టం మీద కనపడుతోంది

మొగలాయిల పరిపాలన కాలంలోనే భారతదేశ రాజకీయ ఏకత్వం సమీకరింపబడింది ఆ రాజకీయ ఐక్యతను పునర్ జీవింపచేయటం చాలా అవసరమైన విషయం ఆంగ్లేయుల పరిపాలన కాలంలో వారు భారతదేశ రాజకీయ ఏకత్వాన్ని పునర్ జీవింపచేశారు ఆంగ్లేయుల కత్తి బలంతో స్థాపితమైన ఈ ఏకత్వం ఇపుడు విద్యుచ్ఛక్తి టెలిగ్రాఫ్ మున్నగు వైజ్ఞానిక సౌకర్యాల ద్వారా ఇంకా శక్తివంతము శాశ్వతము అయ్యింది ఆంగ్లేయ సార్జెంట్ ద్వారా సైనిక శిక్షణ పొంది సమాయత్తమయిన భారతసేన స్వదేశ ముక్తికోసం రానున్న విదేశీ దండయాత్రలకు గురి అవదాన్నుంచి తమ మాతృదేశాన్ని రక్షించుకోడానికి చాలా అవసరమైన సాధనం ఆసియా ఖండ సమాజం మొదటిసారి స్వేచ్ఛాయుత ప్రెస్‌తో పరిచితమయ్యింది భారతీయులు యూరోపియులు కలిసి దీనిని నిర్వహిస్తుండేవారు ఈ ప్రెస్సు పునర్ నిర్మాణంలో ఒక శక్తివంతమయిన ఆయుధం తటపటా ఇస్తున్న అల్ప సంఖ్యాక భారతీయులు ఆంగ్లేయుల పర్యవేక్షణలో కలకత్తాలో విద్యాభ్యాసం చేసి ఒక ఉన్నత క్రొత్త వర్గంగా ఏర్పడుచుండిరి ఈ వర్గీయులు పరిపాలనాదక్షులే గాని యూరోప్‌లో అభివృద్ధి చెందుతున్న సైన్సు తెలిసినవారు కాదు ఆవిరి యంత్రాల వలన భారత యూరోప్‌ల మధ్య ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధి చెందినవి ప్రయాణ కాలం ఈ ఆవిరి యంత్రాల వలన ప్రధాన రేవులను (ఇంగ్లండు) ఆగ్నేయ భాగంలో ఉన్న రేవులతో కలిపారు దాని చైతన్యరహిత జీవితాన్ని ఈ ఆవిరియంత్రాలు తొలగించినవి రైళ్లు ఆవిరి యంత్రాల సహాయంతో ఇంగ్లాండు భారతదేశాల మధ్యనున్న దూరాన్ని సమయమనే కొలమానంతో కొలచినపుడు కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ఉండే రోజు ఇంకా ఎంతో దూరంలో లేదు ఒకానొకప్పుడు కేవలం కథల ద్వారానే మనకు పరిచితమయిన ఈ దేశం ఈ విధంగా వాస్తవంగా పాశ్చాత్య జగత్తులో ఒక భాగం అవుతుంది

స్వార్థం తప్పనిసరి భారతదేశ ప్రజల ప్రగతిని గూర్చి తొందర పడుతున్న గ్రేట్ బ్రిటన్ పాలకవర్గం స్వార్థంతో కూడుకున్నది సైనిక వర్గం భారతదేశాన్ని జయించాలనుకొన్నది సంపన్నులు దానిని దోచుకోవలెననుకొనుచుండిరి మిల్లుల యజమానులు అనేక మంది ప్రజలను దగా చేయుచుండిరి కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది ఇప్పుడు భారతదేశాన్ని ఉత్పత్తి దేశంగా మార్చటం తమకు

లాభదాయకమని మిల్లు యజమానులకు తెలిసిపోయింది ఇందుచేత భారతదేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు ప్రయాణ సాధనాలను అభివృద్ధి పరచవలెననుకున్నారు నేడు పెట్టుబడిదారులు రైలు మార్గాలను విస్తరింపచేయాలనుకోవడం కూడా పై ఉద్దేశ్యం దృష్టిలో పెట్టుకుని చేస్తున్న పనే

ఆంగ్లేయ పెట్టుబడిదారులు తమ మిల్లుల కోసం తక్కువ ఖర్చుతో పత్తి ఇతర ముడిసరుకులను పొందటానికి ఈ విధంగా రైలు మార్గాలను విస్తరింప చేస్తున్నారనే సంగతి నాకు తెలుసు కాని ఒక్కసారి గనుక నీవు అలాంటి దేశంలో మిల్లులను స్థాపించావంటే ఎటుకూడీ అక్కడ ఇనుము బొగ్గు దొరుకుతుంది గనుక అక్కడ జరుగనున్న పారిశ్రామిక ప్రగతిని నీవు ఆపలేవు అందుచేత భారతదేశంలో రైలు బండ్లు నాయకత్వం వహిస్తాయి (భారతీయుల యోగ్యతలను గూర్చి) భారతీయులలో చాలామంది పరిశ్రమలను స్థాపించే యోగ్యత కల్గి ఉంటారని కెంబెల్ చెప్పిన దానిని వప్పుకోవడం తప్పనిసరి అయ్యింది భారతీయులలో పెట్టుబడిని సమీకరించే శక్తి లెక్కలను గూర్చిన వారి మేధాశక్తి మున్నగునవి అంకెలు మరియు పక్కా సైన్సుకు యోగ్యమైన విచిత్ర ప్రతిభను సూచిస్తవి వారి ప్రతిభ చాలా చురుకైనది రైలు మార్గాల అభివృద్ధి కారణంగా స్థాపితమవుతున్న ఆధునిక పద్ధతులపై నడిచే పరిశ్రమలు భారతదేశంలో కుల ప్రాతిపదికపై కొనసాగుతున్న శ్రమ విభజనను తొలగిస్తాయి ఈ శ్రమ విభజన వలన భారతీయ ప్రగతి (రాజ్య) శక్తి విషయంలో బలీయమైన అవరోధం ఏర్పడింది

"ఆంగ్లేయ బూర్జువాలు (పెట్టుబడిదార్లు) ఏది చేయడానికైనా తయారుగా ఉంటారు వారు ప్రజలను విముక్తి చెందనివ్వరు వారి సాంఘిక పరిస్థితుల్ని ఆర్థిక దృష్టితో పరిష్కరించరు బూర్జువా వర్గం ప్రజలను రక్తపాతం అధ్వాన్నపు స్థితిలో పడవేయకుండా వారి ప్రగతిని ఏనాడయినా కొనసాగనిచ్చిందా?"

## భవిష్యత్తు ఉజ్వలము

"ఆంగ్లేయ బూర్జువా వర్గం వీరిలో నవీన భావాలను నాటుతోంది గ్రేట్ బ్రిటన్‌లో నేటి పాలకవర్గాన్ని తొలగించి కార్ఖానాల్లో పనిచేసే కార్మిక వర్గం (ప్రొటిటేరియట్) రానంతవరకు లేకుంటే ఇండియన్స్ శక్తివంతులై ఆంగ్లేయుల శాసనాన్ని తొలగించనంతకాలం భారతీయులు ఈ ఫలాన్ని అనుభవించలేరు ఏమయినా సరే తక్కువ వ్యవధిలోనయినా లేక ఆలస్యంగానయినా సరే ఆ మనోహర గొప్ప దేశం యొక్క పునర్ జీవనం అవుతుంది ఈ దేశంలోని మెత్తని స్వభావులకు ఇతరుల ఆధీనాన్ని

స్వీకరించడంలో కూడా ఒక రకమైన స్వాభిమానము ఉంది వారు అకర్మణ్యులు అయినాగాని తమ శూరత్వంతో ఆంగ్లేయ ఆఫీసర్లను ఆశ్చర్య చకితులను చేశారు ఆ దేశం మన భాషలకు మన మతాలకు నిలయమయ్యింది వారిలో జాటులు ప్రాచీన జర్మనీ దేశస్తులకు బ్రాహ్మణులు ప్రాచీన గ్రీకు దేశీయులకు ప్రతినిధులు "

## (5) మార్పు కోసం నడుం కట్టటం తప్పనిసరి

(క) వెనక్కి మళ్లడం అసంభవం - మార్పు- పైన చెప్పినదంతా మన జాతిని గూర్చి గంభీర విశ్లేషణ చేసిన పర్యవసానము మెక్సికోలోని పనఖిలాడిని గూర్చిన వర్ణన చేశాము * అది బల్లి జాతికి చెందిన సాలమాండర్ అయినప్పటికీ వేలాది సంవత్సరాల పాటు అది నీటిలో నివశిస్తూ చేప మరియు సాలమాండర్‌కు మధ్యావస్థలోనున్నది అయోడిన్ కొరత వలన దాని వికాసం ఆగిపోయిందని తెలుసుకున్న ఆధునిక విజ్ఞానవేత్తలు దానికి అయోడిన్ ఇవ్వగానే అది మళ్లీ సాలమాండర్‌లాగా మారి భూమి మీద కాళ్లతో సంచరించడం మొదలు పెట్టింది మన భారతీయ సమాజం కూడా వికాస క్రమంలో అవనఖిలాడీ లాగా ఆగిపోయింది ఎందుచేతనంటే గణ యుగంలోని గ్రామ పంచాయతీలను మనం ఇంకా అంటిపెట్టుకుని ఉన్నాము మన దృష్టిలో నిజ జీవితం అంటే ప్రగతిశీల ప్రవాహం కాదు కాని చైతన్య రహిత సనాతన స్థిరత్వము అంటే- మృత్యుతుల్యం ఇపుడు కూడా మనదేశంలో ఆదిమ తెగలకు చెందినవారు జీవిస్తున్నారు వారి జీవితాలను చూచి మనం ఈర్ష్య పడము వారి సాంఘిక నిర్మాణము ఆచారాలు అనుకరణ యోగ్యమైనవిగా అనుకోము కాని గణ యుగం నాటి గ్రామ సంఘటన మనకు చాలా ప్రీతికరమైన విషయం ఆనాటి స్వయం పోషకత్వం కల్గిన గ్రామాల ప్రజాతంత్రమంటే మనకు చాలా అభిమానం ఉండేది వాటిని మన సత్యయుగ కానుకలుగా భావించి అవి అదృశ్యమైపోవటానికి ఒప్పుకోము కాని అసత్యయుగం ఇచ్చిన కోయలు భిల్లుల జీవితం ఎంత సహజంగా ఎంత సరళంగా ఎంత నిర్మలంగా ఉన్నదో అలాంటి జీవితాన్ని నిందించటం తప్ప మనకు చేతరాదు? నిందుదనము విస్తరణ ఈ రెండు మానవ జీవితంలో ఉండాలంటే నిర్మాణం ఎంత అవసరమో మేము పైన చెప్పాము ఈ రెండు విషయాల్లో పురోగామి అయిన సమాజ జీవితం ఈ ప్రపంచంలో విజయం సాధించింది

ఇప్పుడు మనకు ఆ గ్రామ పంచాయతీలు లేవు ఎందుచేతనంటే గ్రామ పంచాయతీలకు ఆధారమయిన స్వయం పోషకత్వం నాశనమయ్యింది ఆ కాలంలో వడ్రంగి కొయ్య పని చేసేవాడు తెలకలవాడు నూనె పని అటుకుల వాడు అటుకుల

---

* విశ్వరూపు రేఖను చూడండి.

పని చేసేవారు దానితో ఆ కాలంలో గ్రామాలు స్వయం పోషకాలు కాని నేడు ఆ ఆర్థిక పునాది లోపించింది తిండి తరువాత మనకు ఎక్కువ ఖర్చు అయ్యేది బట్టలకు చెప్పులకి ఇప్పుడు గ్రామాలలో వీటి ఉత్పత్తి లేదు అయినప్పటికీ మన ప్రాచీన ఆలోచనలో మార్పు లేదు మనం ఒక చిన్న యూనిట్ సభ్యులుగా అనుకొంటున్నాం కాని మనం ఈ విశాల భారతదేశ పౌరులం అని ఆలోచించటం లేదు ఈ దేశంలోని వ్యక్తులు నేను అనే భావాన్ని త్యజించి ఒకటే అయినట్లు మనం అంగీకరించము వీరందరూ వేరు వేరు జీవితాలను గడిపే అనేక ఆత్మలు అనే భావం మనకు ఆదర్శమయింది ఈ వ్యక్తివాదము- ఈ గ్రామీణ దృష్టి- ఉన్నంతకాలం మనం మన విశాల సమాజాన్ని ఏ విధంగా చైతన్యవంతంగా శక్తివంతంగా చేయగలం? గత శతాబ్దంలో విదేశాల నుండి వచ్చిన ఆర్థిక వత్తిడి వలన మన గ్రామీణ సమాజం పతనమవుతున్నపుడు దాని పునాది మీద బృహత్తర సమాజాన్ని నిర్మించటానికి బదులు అది చిన్నాభిన్నమైన చెల్లా చెదురవడానికి మనం ఇష్టపడ్డాము గమ్యం లేని ఒంటెలాగా సమాజ శ్రేయస్సును కొంచెం కూడా లెక్క చేయకుండా మన మనస్సును ఇష్టం వచ్చిన వైపుకు మరల్చాలనుకున్నాము మనం నీచమైన స్వార్థాలతో ప్రేరేపింపబడ్డాము మన జీవితాలను నీళ్లుగార్చే ప్రాచీన మూఢాచారాలను భగ్నం చేయటానికి మనకు ధైర్యమెక్కడుంది?

**ఇతరులను తనలో ఇముడ్చుకొనే తీవ్రమయిన సాంఘిక శక్తి అవసరం** మనకు పరంపరాను గతంగా సంక్రమించిన మనోప్రవృత్తి మనలను క్షణం క్షణం మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా మనలను మారనివ్వలేదు కొత్తగా తలెత్తిన సమస్యలను పరిష్కరించనివ్వలేదు మనము సమస్యలనన్నింటినీ రేపుకు వాయిదా వేయడం మొదలు పెట్టాము మనం గ్రామం నుండి 'నేను అనే భావం నుండి బయటపడి రానున్న తరాలవైపు దృష్టిని వుంచినట్లయితే మన యావత్తు సమాజంలోని జీవన్మరణ సమస్యలను ప్రాణాంతకములుగా మార్చేవాళ్లము కాదు మనదేశం లేక సమాజం చైతన్యవంతంగా లేదని చెప్పడానికి మన సమాజంలోని సోమరితనం మంచి సాక్ష్యాధారము జీవించి ఉన్న ఆరోగ్యకరమైన శరీరంలో మనం ఏం చూస్తున్నాం? ఏదయినా తినే పదార్థం మన కళ్లకు కనపడగానే లేక తినే ఒక పదార్థం మనకు అందుబాటులో ఉండగానే మన నోట్లో లాలాజలము ఊరుతుంది ఆహార పదార్థాన్ని జీర్ణం చేసే గ్రంధులు చురుకుగా పని చేస్తాయి ఇదంతా ఎందుకు జరుగుతోంది? అగంతకుణ్ణి అగంతకుడు లాగా స్వీకరించటానికి అవి ఇష్టపడవు అవి తమ జీవితంలో వేరొకళ్ళకు క్రొత్త జీవితాన్ని గడుపుకోడానికి అధికారం దత్తం చేసేటందుకు ఇష్టపడలేదు కాని భారతదేశంలో

మనం ఏం చూస్తున్నాం? అగంతకుడు అగంతకునిలాగానే ఉంటాడు వాడికి కూడా మన అకర్మణ్య జీవితాన్ని గడిపే అధికారం ఇవ్వవచ్చా? ఈ అగంతకులను తమ వారుగా స్వీకరించకపోవడం తమ అవయవంగా చేసుకోకపోవడం వలననే ఈ దేశంలోని వేలకొలది జాతుల ఉపజాతుల స్వతంత్ర జీవన విధానం యధాతథంగా కొనసాగింది కొత్తగా వచ్చినవారిని తమతో కలిపి వేసుకొనుటకు పెద్ద ప్రయత్నం అవసరమవుతుంది అందుచేత వారు అగంతకులకు ఈ విధంగా చెప్పారు- నీవు కూడా ఒక మూలన నివశించు నీవు కూడా మాలాగా నిర్జీవ జీవితాన్ని గడుపు. హరించుకోవడానికి ఎంత ప్రయత్నమవసరమవుతుందో అంతకంటే ఎక్కువ ప్రయత్నం బయటకు పంపడానికి అవసరమవుతుంది ఈ గ్రామ ప్రజాతంత్రానికి బయటకు పంపడానికి అంత శక్తి ఎక్కడ ఉంది?

ప్రపంచంలోని అనేక ఇతర దేశాలు కూడా కొత్తగా వచ్చిన వారి చేతిలో పరాజయమే చేదు అనుభవాన్ని చవిచూడవలసి వచ్చింది ఈ ప్రపంచంలోని ఏ ఒక్క దేశంలోను శుద్ధమైన జాతి లేదు జర్మనీలో శుద్ధ ఆర్య రక్తము ప్రవహిస్తున్న ఆర్యులు నివశిస్తున్నారని హిట్లరు గర్వపడేవాడు తమ దేశం మినహా మిగిలిన దేశాలలోని ప్రజలందరూ సంకరులేనని ఆయన అనుకునేవాడు కాని ఇది కేవలం ప్రోపగాండా మాత్రమే జాతీయత పేరుతో అమాయక ప్రజలను తుపాకి ఆశలో పడవేసి వారికి యద్ధబ్రాంది త్రాగించి పాలకవర్గం లాభం పొందటానికి మాత్రమే ఇది కల్పించింది. కొన్ని శతాబ్దాల క్రితం తూర్పుపర్షియాలో స్లావ్ జాతి ఉండేవారని ఎవరికి తెలియదు? మానవుడు కూడా వృక్షములాగా చలనం లేకుండా ఒకే ప్రదేశంలో స్థావరమేర్పరచుకొంటేనే అతనిలో శుద్ధ రక్తం ప్రవహిస్తుంది విజేతలు పరాజితులు చిరనివాసులు నవాగంతకులు ఎలాగయితేనేమి వారిలో వారు కలసిపోయారు సజీవ జాతులు తమ సమస్యలను రేపటికి వాయిదా వేయకుండా ఆ వచ్చిన అగంతకులను తమ సమాజానికి అభిన్నముగా చేశారు వేల సంవత్సరాల కాలం నుండి ఇక్కడలాగా జట్టలను జాటులుగాను గుర్జరులను గూజర్లుగాను అభీరులను అహీరులుగాను అరబ్బులను (సైయద్) అరబ్బులుగాను మొగలులను మొగలులుగాను వారు ఉండనివ్వలేదు నేడు మన సమాజంలో మత కొట్లాటలు సాంస్కృతిక కొట్లాటలు భాషాపరమైన కొట్లాటలు తగ్గే బదులు పెరుగుతున్నవి వీటన్నిటి వెనుక మన ప్రాచీన మనోభావం పని చేస్తున్నది ఇక్కడ మార్పులే జరగలేదని దీని అర్థం కాదు మార్పులు జరిగినాయి కాని "మానవుడు పరిస్థితులపై విజయం సాధించేటందుకు బదులుగా అతనిని బయటి పరిస్థితులకు బానిసగా చేసిన మార్పులు జరిగినవి కేవలం ప్రాకృతిక మార్పులపై ఆధారపడిన సమాజాన్ని మానవ సమాజం అనలేము

సత్యయుగ నినాదం- బూర్జువాలకు లాభదాయకం మన అలసత్వానికి నిర్జీవత్వానికి కారణం - సత్యయుగం గణయుగంతో అంటిపెట్టుకుని ఉండే మన ప్రవృత్తేననుటలో ఏమీ సందేహం లేదు మనదేశంలో ఈనాడు కూడా ఎంతోమంది జాతీయ నాయకులు అటువంటి చారిత్రాత్మక పొరపాట్లను మళ్లీ రెండవసారి చేయదానికి సిద్ధంగా ఉన్నారు ఇది ఆశ్చర్యకరమైన విషయం ఇంతకీ అసలు గాంధీవాదం అంటే ఏమిటి? ఆ గణయుగంలోకి వెళ్లమని చెప్పడమే సమాజాన్ని వెనుకకు మళ్లింపలేము ఇది యధార్ధము కాని దీనితో మనదేశంలోని పెట్టుబడిదారీ విధానం బాగా లాభం పొందుతుంది సామంతవాదం (సంస్థానాలు) ఈ నినాదం వలన పెద్దగా లాభం పొందలేదు కానీ ఈ నినాదం వలన వారికి కొంతమేరకు లాభం కలుగుతుంది దీనితో పెట్టుబడిదారీ విధానం చాలా పురోగమించింది

భారతీయ పెట్టుబడిదారీ విధాన విస్తరణ ఆంగ్లేయ పెట్టుబడిదారీ విధానం భారతీయ ప్రాచీన సమాజ స్వరూపం మీద దెబ్బతీసింది కాని అది తన పనిని పూర్తి చేయలేకపోయింది అది చాలా వరకు విధ్వంసక చర్యనే చేసింది గ్రామ ప్రజాతంత్రాన్ని చిన్నాభిన్నం చేసి దానిని వ్యక్తుల రూపంలో గాలిలోకి విసిరివేసింది ఆ వ్యక్తులు ఎండిన ఆకులవలె ఉద్దేశ్యరహిత జీవితాన్ని గడుపుతూ గాలిలో ఎగురుతున్నట్లుగా అనిపించేవారు పెట్టుబడిదారీ విధానం తమ పరిశ్రమల పెంపుకు రైలు మార్గాలను నిర్మించింది లక్షల కొలది ఎగిరిన ఆకుల లాంటి వ్యక్తులు సంఘటితపడి పనిచేయడం నేర్చుకోసాగారు కోట్లకొలది జనులు ఆకలితో అలమటిస్తున్నాగాని ముడిసరుకు ఉత్పత్తిదారులు తయారైన సరుకును కొనే వారి సంఖ్య తగ్గిపోవడం ప్రారంభమయ్యింది దానితో పెద్ద మొత్తంలో వచ్చే ఆదాయానికి కూడా విపత్తు ఏర్పడింది దానం చేసిన సొమ్ము తిరిగి మన వద్దకు ఏవిధంగా రాదో ప్రతి సంవత్సరం భారతదేశం నుండి పెన్షను రూపంలో అలాగే ధనం ఇంగ్లండుకు చేరుతూ ఉంటుంది 19వ శతాబ్దపు మధ్య కాలానికి అలా వెళ్లే ధనం 6 కోట్ల ప్రజల సంవత్సర ఆదాయం కంటే ఎక్కువ అని మార్క్స్ చెప్పాడు * అదే విధంగా పరిపాలన ఖర్చు కూడా పెరిగిన విషయం వేరొక చోట చెప్పాము - దీనితో ఈ దోపిడీ ఇంకా ఎక్కువ అయ్యింది అని తెలుస్తున్నది అందుచేత తమ కొరకు పని చేసే ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో కరువు బాధితులు అవుతుంటే పరిపాలకులు తమకేమీ పట్టనట్లు ఎలా ఉంటారు? కాబట్టి వారు రైతులను రక్షించడానికి వ్యవసాయానికి నీటిపారుదల సౌకర్యాన్ని కలిగించే విషయం ఆలోచించవలసి వచ్చింది ఈ విషయంలో కూడా భారతీయ మేధస్సుకు పనిచేసి

* మార్క్స్ లండన్‌లో ఉంటున్న డానిషెల్సన్ పేర 19 ఫిబ్రవరి 1881న వ్రాసిన ఉత్తరం

నేర్చుకునే అవకాశం లభించింది చెల్లాచెదురయిన పార్సీలను సమీకరించడానికి 19వ శతాబ్దంలో ప్రయత్నం చేశారు కాని ఆ ప్రయత్నం పెద్ద లెక్కలోని విషయం కాదు ఆంగ్లేయ పెట్టుబడిదారులతో మన పెట్టుబడిదారులు కూడా భుజం భుజం కలిపి కొత్త కార్య రంగంలోకి దిగినపుడు అంటే 20వ శతాబ్దంలో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత అస్తవ్యస్తంగానున్న మన సమాజాన్ని ఏకం చేసి దాని ముఖాన్ని వెనుకకు కాకుండా ముందుకు త్రిప్పటానికి ప్రయత్నం చేశారు క్రొత్త కార్ఖానాలు ఎక్కువయ్యాయి కార్మికులు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వ్యక్తిగతంగా కాక సామూహిక సమ్మెలను ప్రారంభించారు భారతదేశంలో అందరికంటే వెనుకబడిన అసంఘటిత రైతు వర్గంలో కూడా గత 10 సంవత్సరాల నుండి కదలిక ప్రారంభమయ్యింది చక్కెర మిల్లులను స్థాపించిన ప్రాంతాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ కారణంగా మాంద్యం ప్రబలింది ఈ మాంద్యం ప్రభావం వలన లక్షల కొలది ఎకరాలలో తయారైన చెరుకు ఎండిపోవటం దానిని కాల్చి వేయటం వలన రైతులు పరోక్షంగా పెట్టుబడిదారీ విధాన భయంకర స్వరూపాన్ని చవి చూశారు అక్కడి రైతులలో ఆందోళన పెరిగింది

క్లుప్తంగా సమాజ ఆర్థిక స్వరూపం చిన్నాభిన్నమగుట వలన గత శతాబ్దంలో వ్యాపించిన కింకర్తవ్య విమూఢత ఇపుడు తొలగి పోయింది యుగయుగాల నుండి చలనం లేని సమాజంలో ఇప్పుడు కదలిక ప్రారంభమయ్యింది నేడు కూడా సమాజాన్ని దారిమళ్లించే దగాకోరులయిన ఈశ్వర దూతల కొరత లేనప్పటికీ ఇప్పుడు సమాజం మళ్లీ వెనక్కు పోజాలదు బిర్లాలు బజాజ్‌లు ఫారాభాయి కంపెనీ యజమానులు ఖద్దరువాదులైన మిల్లు యజమానులు గాంధీ పాటను ఆలపించుతున్నప్పటికీ ఖద్దరు ప్రచారం బాగా ముందుకు సాగలేదు ఖాదీ యుగానికి ముందు దేశాయ బట్టల మిల్లులు 1/5వ వంతు వస్త్రాన్ని తయారు చేసేవి ఇపుడు 4/5వ వంతు వస్త్రం తయారవుతోంది. ఉత్తరప్రదేశ్ బీహారులోని కొన్ని జిల్లాలలో నిన్న మొన్నటి వరకు చేతితో వాడే చిన్న పనిముట్లతో పంచదారను తయారు చేసేవారు కాని గత పది సంవత్సరాల నుండి పంచదార మిల్లులు వారిని హతమార్చాయి బియ్యము నూనె పిండిమరలు తగ్గలేదు. తెగ పెరిగిపోయాయి వారి స్వార్థాన్ని కాపాడేటందుకు గాంధీగారు ఎల్లప్పుడు తమ ఆశీస్సులను పంపడానికి తయారుగా ఉండేవారు గాంధీ వాదము వలన పెట్టుబడిదారుల వ్యక్తిగత లాభాలు యంత్రాల మిల్లుల వ్యాప్తికి ఏమీ అపాయం లేదు ఈ విషయమే గనుక భారతీయ పెట్టుబడిదారులకు తెలియనట్లయితే ఓడలు విమానాలు బట్టలు పంచదార సిమెంటు కాగితము ఇనుము పరిశ్రమల యజమానులు గాంధీగారికి

హారతి పట్టేవారు కాదు ఆయన నిధికి విరాళాలివ్వడం కోసం తమ డబ్బు సంచులను కుమ్మరించడానికి సిద్ధంగా ఉండేవారు కాదు గాంధీవాదము విదేశీ పెట్టుబడిదారులను పాలకులను బెదిరించి మన పెట్టుబడిదారులకు కార్య రంగాన్ని చేకూర్చుతుంది గాంధీవాదము కార్మికులను బ్రతిమాలి వారికి నచ్చచెప్పి వారిని మిల్లు యజమానుల పోషిత పుత్రులుగాను రైతులను జమిందారులకు చిరకృతజ్ఞులుగాను చేయాలనుకుంటుంది మొదట చెప్పిన పనిలో అది విజయం పొందింది కాని ఆ విజయకీర్తిని కేవలం తనదే అని గాంధీవాదం భావిస్తే అది పొరపాటు అవుతుంది విదేశాలలో పెట్టుబడి పెట్టాలనుకునే సామ్రాజ్యవాద సిద్ధాంతం మరియు గత ప్రపంచ యుద్ధానంతర పరిస్థితులు కలసి ప్రపంచ బడుగు దేశాలలో పారిశ్రామికీకరణ- క్రొత్త యంత్రాలు కార్ఖానాలు స్థాపించే కార్యక్రమాన్ని ఒక వరద లాగా తీసుకు వచ్చినవి కాని రైతు కూలీల ప్రగతిని గాంధీగారుగాని ఆయన గాంధీవాదంగాని కలసి వెనక్కు మళ్లించజాలవు

ప్రాచీన సంప్రదాయం భగ్నమవుతోంది ఆర్థిక శక్తులు ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరించే సమాజమనే అందాన్ని బ్రద్దలు చేసి వెలుపలికి వచ్చినవి అనేక వేల సంవత్సరాల నుండి ఆగిపోయిన సమాజాభివృద్ధిని అవి మరలా నడిపించుచున్నవి వెనక్కి మళ్లటం లేక ఆగిపోవటమన్నది ప్రశ్న కాదు ఒక బడుగు దేశాన్ని ప్రగతిశీల దేశ వరుసలో కూర్చుండ పెట్టేటంత బలీయమైనదా మన ప్రగతి అన్నదే ఇప్పటి ప్రశ్న ఆర్థిక స్వరూపం భగ్నమయినాగాని మనం మన సమాజ బాహ్య రూపాన్ని అలాగే ఉంచాలనుకుంటున్నాము బ్రాహ్మణ కాయస్థ క్షత్రియ వైశ్య, జాట్ రాజపుట్ శేఖ్ సైయ్యద్ మోమిన్ అష్రపుల మధ్యనున్న భేద భావం అలాగే ఉండుగాక అని కోరుకుంటున్నాము హిందూ ముస్లిం జైన సనాతన షియా సున్నీల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి మనం అత్యంత పవిత్రమనుకున్న సామాజిక అంతరంగిక స్వరూప బాహ్య రూపం ప్రబల శక్తి దెబ్బను సహించటం అసంభవం ఈ సమాజ బాహ్య స్వరూపంలో నెర్రులు పడటం మనం చూస్తున్నాం అంగ్లేయులలాగా దుస్తులు ధరించుతున్నందుకు విదేశీ యాత్ర చేసినందుకుగాను ఒక హిందూ సైనిక డాక్టరును హిందువని అంగీకరించేవారు కాదు ఆ డాక్టరుగారి భార్య కూడా ఆయనను క్రిస్టియన్ అని చెప్పి వదిలి వేసింది తాతగారి మనుమడిని నేను నా కలంతో వ్రాసిన ఈ పంక్తులను మీరు చదువుతున్నారు ఇంతేకాదు నన్ను నా హిందూయేతర భార్యను (రష్యన్) తమ వంట ఇంట్లోకి తీసుకుని వెళ్లవలెనని ఆమెకు చీర ధరింపచేయవలయునని తనకు కోర్కెగా ఉన్నదని ధర్మ పరాయణురాలైన నా బ్రాహ్మణ మిత్రుని భార్య తన అభిప్రాయాన్ని

వెలిబుచ్చింది బాహ్య స్వరూపం కూడా మారుతున్నది కాని ఈ విషయంలో కొంచెము సందేహం ఉంది ఎందుచేతనంటే ఆ మార్పు చాలా మందంగా ఉంది ఇందుచేతనే ఈనాడు కూడా మన సమాజంలో మతము జాతి పేరిట ఘర్షణ జరగడం మనం చూస్తున్నాము

స్వతంత్ర భారతదేశం ప్రపంచ యుద్ధం మనం చేసిన త్యాగాలు దృఢ ప్రతిజ్ఞల వలన శక్తి క్షీణించిన ఇంగ్లాండు మనదేశాన్ని వదిలి వెళ్లడం తప్పనిసరి అయ్యింది కాని మన దేశాన్ని వదలి వెళ్లిపోతూ కూడా ఆంగ్లేయులు మనదేశానికి తీరని అపకారం చేశారు మనదేశ విభజనకు వారే బలవత్తరమైన కారకులయ్యారు వారి రాజనీతి ఈ విధంగా ఉండకపోయినట్లయితే సంప్రదాయ వాదులైన ముస్లింలకు పై చేయినిచ్చిన గణతంత్రానికి (ప్రజాస్వామ్యానికి) విరోధి అయిన సెపరేట్ (ప్రత్యేక) ఎన్నికలను తొలగించి ఉమ్మడి ఎన్నిక ద్వారా ఎన్నుకోబడిన విధాన సభను ఏర్పరచి దాని అభిప్రాయాన్ని తీసుకుని ఉండేవారము వారి రాజనీతిని మీరు ఇంకా పరీక్షించాలనుకుంటే మనదేశంలోని సంస్థానాలకు వారు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన తీరు చూడండి ఆంగ్లేయులు సంస్థాన ప్రజలను అడగనయినా అడగకుండా అధికారం మాత్రం సంస్థానాధిపతులయిన రాజులకు అప్పచెప్పారు భారతదేశం విదేశీయుల హస్తగతమవుతున్నప్పుడు మనదేశంలోని ఈ సంస్థానాధిపతులు ఏం చేశారో వారికి బాగా తెలుసు ఆ నాటకాన్ని మళ్లీ ఇంకొక్కసారి కొనసాగించాలని ఆంగ్లేయుల కోర్కె ఈనాటి భారతదేశం 12వ లేక 18వ శతాబ్దం నాటి భారతదేశం కాదు ఈనాటి భారతదేశంలో ఎన్నో దోషాలున్నప్పటికి ఈ ఆంగ్లేయ పాలకుల అనుయాయులైన సంస్థానాధిపతుల విషయంలో గట్టిగా నిలబడింది

ఈ దేశాన్ని శక్తివంతం చేయటానికి ప్రజల జీవితాన్ని సుఖమయం చేయడానికి మనం చాలా వేగంగా ముందుకు సాగవలె 1975 నాటికి మనం ప్రపంచంలోని మూడు గొప్ప దేశాల వరుసలో నిలబడవలె మనదేశంలో వ్యవసాయ రంగాన్ని వైజ్ఞానికంగా మార్చడం మనదేశంలోని ప్రాకృతిక వనరులను వెలికితీసి యంత్రాలను కార్ఖానాలను పెద్ద ఎత్తున స్థాపిస్తేనే ఈ కార్యం నెరవేరుతుంది మన సామాజిక స్వరూపం కమ్యూనిస్టు స్వరూపంగా మారిన నాడు ప్రజలందరూ విద్యావంతులయిన రోజున పైన చెప్పిన రెండు కార్యాలు నెరవేరగలవు

## 9వ అధ్యాయము

# సోషలిజం - సమాజవాదము

వర్గపాలన ప్రారంభమై ఇప్పటికి వేలాది సంవత్సరాలయ్యింది ఆర్థిక సాధనాలు సంపద కల్గియున్న వర్గం చేతుల్లోకే పరిపాలనా యంత్రాంగం కూడా వెళ్లింది వారు దీని ఆసరా చూసుకునే నిస్సహాయులను పీడించారు ఈ వేలాది సంవత్సరాల కాలంలో సమాజంలో వివిధ రకాలైన అభివృద్ధి జరుగుతున్నా అధిక సంఖ్యాక ప్రజలు యావత్తు ప్రపంచ పోషణ భారాన్ని వహిస్తూ ఆకలి దైన్యము అనే తిరుగలి రాళ్ల మధ్య నలిగిపోవడం మనం చూశాం అదే సమయంలో అల్పసంఖ్యాక వ్యక్తులు వారి శ్రమను దోచుకుంటూ సుఖమయ భోగవిలాసమయ జీవితాన్ని గడుపుతుండిరి ఈ అల్ప సంఖ్యాకులు పరుల ధనాన్ని స్త్రీలను లేక స్వాతంత్ర్యాన్ని అపహరించడానికి యుద్ధాలు ప్రకటించారు బహుసంఖ్యాక ప్రజలేమో మృత్యుముఖంలోకి వెళ్ళిపోయారు ఈ అల్ప సంఖ్యాకులు బహు సంఖ్యాక ప్రజల కోసం చట్టం తయారు చేశారు- నీవు ఈ పరిస్థితుల్లో ఈ పని చేయవలె నీ శ్రమకు ఇంత వేతనం మాత్రమే చెల్లింపబడుతుంది నీవు ఈ విధంగా ఆలోచించవలె మాట్లాడవలె మరియు నడవవలె అదే విధంగా వారు చేస్తూ వచ్చారు చిన్న చిన్న విప్లవాలను మినహాయించితే నిన్న మొన్నటి వరకు సామాన్య ప్రజ నోరుమూసుకుని అత్యాచారాలన్నీ సహించారు

కాని వేలాది సంవత్సరాల కాలంలో బహు సంఖ్యాకుల మీద జరిగే దారుణ అత్యాచారాలకు వ్యతిరేకంగా గొంతెత్తి అరచినవారు దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించాలని ఆలోచించేవారు కూడా జన్మించారు వారి సంఖ్య చిన్నదే అయినప్పటికీ వాళ్ల పిలుపు క్షీణంగా ఉన్నాగాని పెట్టుబడిదారీ ఉత్పత్తి పెరిగిన కొలది ఈ క్షీణస్వరం కూడా పెద్దదవడం మొదలయ్యింది కాని ఆ పిలుపుకు ఉత్పత్తి అవాస్తవిక శూన్య గగనతలం నుండి వచ్చినంత కాలం శక్తి లేకపోయింది గత శతాబ్దకాలంలో పృథ్వీ తలం మీద పుట్టి వాయు మండలంలో ప్రతిధ్వనించిన సంస్కర్తల పిలుపులో ఉన్న శక్తి ఆ కాలం నాటి సంస్కర్తల పిలుపులో లేకపోయింది

## ఊహా జగత్తులో సోషలిజం *

మానవ సమాజంలోని అంతరంగిక విషయత భయంకర దోపిడీని కొందరు వ్యక్తులు హృదయ పరివర్తన ద్వారా మార్చాలనుకున్నారు వారు మతాన్ని ప్రశంసించారు దేవుని మీద విశ్వాసముంచుకున్నారు మానవుని ఉన్నత భావాల మీద నమ్మక ముంచుకున్నారు భవిష్యత్తులో లభించబోయే లాభాలను గూర్చి వినిపించి వారి బుద్ధిని యకాయకిని మార్చవలెననుకున్నారు సంపదను ప్రోగు చేయటంలో వ్యక్తిగత స్వార్థముండవచ్చు కాని సంపూర్ణ సమాజ శ్రేయస్సు కొరకు సామాజిక సంఘటన జరగవలెననుకున్నారు అలాంటి సోషలిస్టులను మేము ఈ పుస్తకంలో ఊహా లోకాల్లో విహరించే సోషలిస్టులు అని అన్నాము వస్తువాద సమాజవాద ప్రగతిలో వీరి హస్తం కూడా ఉంది అందుచేత వీరిని గూర్చి కూడా చర్చించడం తప్పనిసరి చరిత్ర లిఖితమైన తరువాతనే ప్రజలు గణ సమాజం పట్ల మౌనం వహించి దానిని ఉపేక్షించారన్న సంగతి మేము ఇంతకు ముందే చెప్పాము మళ్లీ పురాతన సమాజంలో జరుగుతున్న అత్యాచారాలను ఖండించి తిరుగుబాటు లేవదీసిన వారి వర్ణన మనకు లిఖిత చరిత్రలో దొరుకుతుందనే ఆశను పెట్టుకోనక్కర్లేదు అందుచేత ఈ విషయాన్ని గూర్చి చరిత్రలో లభ్యమయ్యే ఆధారాలతో ఆ సమాజంలో జరిగిన తిరుగుబాట్ల పరిణామాన్ని గూర్చి అంచనా వేయరాదు

### 1 ఆసియా ఖండ ఆలోచనాపరులు

### (1) యూదుమత యోగులు (క్రీ పూర్వం 800-600)

### (క) అమో (క్రీ పూర్వం 800 వ సంవత్సరము)

సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పిలుపునిచ్చిన మొదటి వ్యక్తి అమో పాలస్తీనాలోని తెకో ప్రాంతంలో ఈయన ఒక అశిక్షిత గొర్లకాపరి యూదులు డెమ్మాస్కసుపై విజయం పొందిన తరువాత పాలస్తీనాలో సుఖ సంపద సమృద్ధిగా ఉన్నకాలమది కనీసం పాలకవర్గమయినా సుఖ సంపదలతో తులతూగుతున్న కాలమది కాని కొంతమంది వ్యక్తుల సుఖాన్ని చూచి యావత్తు సమాజం సుఖంగా ఉన్నదని చెప్పలేము అమో ఆ కాలపు ధనిక ప్రభుత్వాధికారులను గూర్చి ఈ విధంగా చెప్పాడు * "వారు ఏనుగు దంతంతో చేసిన మంచాల మీద పడుకుంటారు గొర్రెల గుర్రాల

---

* U opean = ఉటోపియన్

* బైబిల్ అమో 6/4

మాంసం తింటారు చాలా మంచి సారా త్రాగుతారు శ్రేష్టమయిన అత్తర్లను వాడుతారు దీని కోసం వారు లంచాలు పుచ్చుకుంటారు నాసిరకపు ధాన్యాన్ని అమ్ముతారు తూకంలో మోసం చేస్తారు " ఆయన ఈ పాపాత్ములయిన ధనికులను గూర్చి భవిష్యవాణి చేశాడు ఆయన చెప్పిన భవిష్యవాణి ఇది- వీరు అత్యాచారాలను కొనసాగనిస్తే జాతి మరణిస్తుంది ధార్మికులు రక్షింపబడతారు వారిది ఒక రాజ్యం స్థాపితమవుతుంది ఆ రాజ్యంలో ధార్మికులు నిర్మానుష్య నగరాలను మళ్లీ జన సమర్థవంతంగా మారుస్తారు ద్రాక్ష తోటలను పెంచుతారు ద్రాక్ష సారా త్రాగుతారు

**ఇసైయా**

క్రీ పూర్వం 7వ శతాబ్దంలో వేరొక యహూదీయోగి ఇసైయా అనే ఆయన జన్మించాడు ఇజ్రాయేల్‌లో ఆపదలు సంభవిస్తున్న కాలం అది పాలక వర్గీయులైన ధనవంతుల భోగవిలాసమయ జీవితం పేదల పట్ల వారు చేసే అత్యాచారాలను ఆయన నిందించాడు- "మీరు ద్రాక్ష తోటలలోని పండ్లన్నింటిని మింగేశారు పేదవారిని దోపిడీ చేసి తెచ్చిన సొమ్ము మీ ఇంట్లో ఉంది మీ మనస్సులో ఏముంది? మీరు నా ప్రజలను కొట్టి వారిని నిరుద్యోగులుగా చేస్తున్నారు పేదవారిని దోచుకుతింటున్నారు ఈ భూభాగం మీద భగవంతుని రాజ్యం స్థాపితమవుతుందని మొదటి నుండీ కూడా యూదులు భవిష్యవాణి చేశారు ఇసైయా ఈ విధంగా చెప్పాడు- "ఆ రాజ్యమంతటా శాంతి ఉంటుంది ఆ రాజ్యంలోని వారు తమ ఖడ్గాలను విరగ్గొట్టి తోటలను నాటుతారు తమ బరిసెలతో తోటపని చేయటానికి పనికి వచ్చే పనిముట్లను తయారు చేస్తారు ఒక జాతి వేరొక జాతితో కత్తి యుద్ధం చేయదు ఆ జాతి యుద్ధ విద్యను కూడా నేర్చుకోదు "

జెమ్మియా ఎజకియల్ ఇంకా ఇతర యూదు మతయోగులు భగవంతుని రాజ్య సందేశమిచ్చారు నిర్మింపబడిన ఇజ్రాయేల్ జాతి ఆపదల పాలైన కొలదీ రాజకీయ పరతంత్ర సంకెళ్ళలో ఎక్కువగా చిక్కుకుని పోయిన కొలది ఆ ప్రాంత యోగులకు "భగవంతుని రాజ్య" ధ్యాస ఎక్కువ అయ్యేది ఒక లేఖకుని మాటల్లో- *

"యోగులు ఒక ఇహలోక రాజ్యం రాజకీయ సిద్ధాంతాన్ని గూర్చి కల్పన చేశారు ఆ రాజ్యంలో నిర్మిత ఇజ్రాయేల్ నుండి ఎన్నుకోబడిన నివాసులు ఉంటారు ఈ రాజ్యానికి రాజు ఆదర్శ దావూదు వంశీయుడవుతాడు అతనిలో యెహోవా ఆత్మ పని చేస్తుంది "

---

* The h story of Utop an though (J O Hertz er) page 71

# తూర్పు ఆసియా

## బుద్ధుడు (క్రీ పూర్వం 563-483)

ఈ విధమైన భారతీయ తత్వవేత్తలను గూర్చి మనం ఎక్కువ చెప్పవలసిన పనిలేదు కారణం వారి సంఖ్య చాలా తక్కువ రెండవది వారి ఆలోచనలు వారి తరువాత కాలం నాటి సమాజాన్ని ప్రభావితం చెయ్యలేదు ఇంతేగాక నేటి సోషలిజం మీద పరోక్షంగానయినా ప్రత్యక్షముగానయినా వారి ప్రభావం పడలేదు భారతదేశంలో వ్యక్తివాదం వ్యక్తిగత సంపదను వ్యతిరేకించి సంఘవాదాన్ని సమర్థించిన మొదటి వ్యక్తి బుద్ధుడు ఆయన తన భిక్షువులు భిక్షిణులు నివశించే సంఘాలలో ఆర్థిక సామ్యవాదాన్ని (కమ్యూనిజం) అమలు పరచాడన్న వర్ణన మేము ఇంతకు ముందే చేశాము బుద్ధుని ఈ సామాజిక పరమైన ఆలోచనలు అభివృద్ధి చెంది నలుదిశలకు వ్యాప్తి చెంది ఉండేవి కాని ఆసియా ఖండంలో ఆయన బీజం నాటిన ప్రదేశంలోని సమాజం ప్రగతిశూన్య సమాజం ఇందుచేత ఆ బీజం అంకురితమవ్వకుండా ఉండటంలో ఆశ్చర్యం లేదు

## మునే - చన్- పో (క్రీ.శకం 1846-47)

మునే- చన్ - పో బుద్ధుని అభిప్రాయాలతో ప్రభావితుడైన టిబెట్టు పాలకుడు. ఈయన తన దేశంలో దుఃఖాని దారిద్ర్యాన్ని తొలగించటానికి సంపదలో సమానత్వం తీసుకురావడం తప్పనిసరి అని అనుకున్నాడు మునే- చన్- పో తాను పరిపాలించిన కొద్ది కాలంలోనే ఆ దేశ సంపదను మూడుసార్లు సమానంగా పంపిణీ చేశాడు ప్రాచీన చరిత్రకారులు మునే-చన్-పో చేసిన పనిని సానుభూతితో చూచేవారు కాదు మధ్య ఆసియా టిబెట్టు పశ్చిమ చైనా హిమాలయ ప్రాంతాల పరిపాలకుడయిన చక్రవర్తి సా-ఇన్-ఛన్-గెంబో మరియు వారి వంశాన్ని గూర్చి వర్ణన చేసేటపుడు ప్రాచీన చరిత్రకారులు ఒక పొల్లు కూడా వదిలి పెట్టేవారు కాదు గనుక వారు ఈయనను గూర్చిన వర్ణన చేశారు మునే-చన్-పో కేవలం టిబెట్టులోనే సామ్యవాదాన్ని (కమ్యూనిజం) ప్రయోగించినట్లు తెలుస్తుంది ప్రయోగం కేవలం సంపదను పంపిణీ చేసే విషయంలోనే ఈ విధమైన పంపిణీ జరిగిన తరువాత బద్ధకస్తులయిన ప్రజలు తాము పొందిన ధనాన్ని కొన్ని దినాల్లోనే పోగొట్టుకున్నారు మితవ్యయపరుల వద్ద ధనం ప్రోగవసాగింది అని చరిత్రకారులు వ్రాశారు మూడవసారి జరిగిన అనుభవంతో కూడా మునే-చన్-పో తన పద్ధతులను వదిలిపెట్టక పోయేసరికి అతని తల్లి తన

స్వంత పుత్రునికి విషమిచ్చింది మునే-చన్-పో ఒక పిచ్చివాడు అని చరిత్రకారులు వ్రాయరు కాని మార్పులు చేర్పులు చేసి ఆయనను గూర్చిన వర్ణన చేసినట్లు మనకు అనిపిస్తుంది టిబెట్టు జాతి నాగరికత యుగంలోకి ప్రవేశించి ఇప్పటికి కేవలం రెండు వందల సంవత్సరాలయ్యింది ఆ దేశీయులు గణయుగ స్మృతులు ఇంకా మరచిపోలేదు సామ్రాజ్య విస్తరణతో వారి వైభవం పెరిగింది కాని ఆ వైభవం వలన కేవలం కొన్ని కుటుంబాలే లాభం పొందేవి మిగిలిన అధిక సంఖ్యాక ప్రజలు- ప్రజలలో కూడా యువకులు చైనా భారతదేశం మధ్య ఆసియాను కూడా తమ రక్తంతో తడపటానికి అంటే వాటి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించడం వారికి తప్పనిసరి అయ్యింది అటువంటి ప్రజల పరిస్థితి దిగజారిపోయింది అసమానతలు ఇంకా తీవ్రమయ్యాయి ఇలాంటి పరిస్థితుల్లో మునే-చన్-పో వేసిన ముందడుగు గంభీరమైన అడుగు అయినందున అందరికంటే ఎక్కువ నష్టం ఆయన వర్గానికి ఆయన వంశానికే జరిగింది అందుచేతనే ఆయన తల్లి తన మాతృత్వాన్ని త్యజించడానికి కూడా తయారయ్యింది

**మజదకుడు (క్రీ.శకం 484):**

క్రీస్తు తర్వాత 5వ శతాబ్దంలో ఇరాన్‌లో మజదకుడు అనే ఒక తత్వవేత్త జన్మించాడు ఆయన జనులందరూ సమానులేనని చెప్పాడు పుట్టుక నుండి గిట్టే వరకు వారందరు సమానంగా ఉండవలెనన్నాడు కేవలం సంపదనే కాకుండా వివాహ బంధాన్ని కూడా సాంఘికము చేయవలెనని ఆయన గట్టిగా చెప్పాడు ఆయన ఉపన్యాసాలు సూక్తులు చాలా ప్రభావాత్మకమైనవి వీటిని విని వేలాది ఇరానీయులు మజదకుని సిద్ధాంతాలను అంగీకరించారు క్రమశిక్షణ శ్రద్ధ భూతదయ మున్నగునవి జమదకుడు బోధించిన ఆధ్యాత్మిక విషయాలలోని ముఖ్యాంశాలు జమధకుని సిద్ధాంతాలను కేవలం గుడిసెలలో ఉండే సామాన్య ప్రజలు అంగీకరించడమే కాకుండా కవదుడనే రాజు (క్రీ శకం 486-98) కూడా ఆయన అనుయాయుడయ్యాడు సామ్యవాదం (కమ్యూనిజం) ఈ విధంగా విజయవంతమయ్యేసరికి పాలక పురోహిత వర్గ స్వార్థాలకు దెబ్బ తగిలింది అందుచేత ప్రధాన పురోహితుడు మరియు సామంతులు కుట్రపన్ని కవదుని సింహాసనం నుండి దించివేశారు క్రొత్త రాజయిన జమాస్పకుణ్ణి తన సోదరునికి ప్రాణదండన విధించవలసిందిగా రెచ్చగొట్టారు కాని ఆయన ఆ పనిచేయక తన సోదరుడైన కవదుని జైలులో బంధించాడు ఆయన జైలు నుండి పారిపోయి హూణుల సహాయంతో మళ్లీ గద్దెనెక్కాడు అప్పుడు కూడా ఆయన మజదకుని అనుయాయుడే అయినప్పటికీ ఒక గవర్నమెంటు ప్రతినిధిగా ఆయన మజదకుని సిద్ధాంతాలను సమర్థించడం మానివేశాడు మజదకీయుల బలం పెరుగజొచ్చింది

అప్పుడు వారు తన గద్దెను లాక్కుంటారేమోనని కవదునికి భయం వేసింది. చివరకు భావుకత్వం కంటే ఇహలోక సుఖం గొప్పదయ్యింది. కవదుడు ఇప్పుడు కమ్యూనిస్టులకు విరోధి అయ్యాడు. ఆయన ఆజ్ఞతో వేలకొలది మజదకీయులు వధింపబడ్డారు. అప్పటికీ మజదకుడు ఇంకా జీవించే ఉన్నాడు. ఆయన బలం తగ్గటానికి బదులు పెరగజొచ్చింది. అదే సమయంలో ప్రసిద్ధ నేశేరవా (క్రీ.శకం 531-78) ఇరాన్ రాజు అయ్యాడు. ఆయన దేశాన్ని కమ్యూనిజమనే అపాయాన్నుండి రక్షించుటకుగాను మజదక్‌ను ఆయన లక్షమంది అనుయాయులను వధ చేయించాడు- వర్గ స్వార్థం ఒక హద్దు వరకే న్యాయమనే తొడుగును వేసుకోగలదు. కమ్యూనిస్టులను ఈ రకంగా సామూహికంగా హత్య గావించడాన్ని ఒక మహత్తర ఘటన అని కొందరు భావించారు. అందుచేత రాజుగారు తనకున్న 'కుశరో' అనే బిరుదు స్థానంలో 'శిరవాన్' అనే క్రొత్త బిరుదును స్వీకరించాడు.

### మోతీ (క్రీ పూర్వం 480-400)

చైనా దేశపు మోతీ బోధించిన సమాజవాద (సోషలిస్టు) సిద్ధాంతాల్ని గూర్చి మేము 5వ అధ్యాయంలో చెప్పాము.

## గ్రీకు, రోమన్ ఆలోచనాపరులు

### ప్లేటో (క్రీ పూర్వం 427-387)

ప్లేటో బోధించిన సామ్యవాద (కమ్యూనిస్టు) సిద్ధాంతాలను గూర్చి ఇంతకు ముందే మేము చెప్పాము. ప్లేటో చేసిన ఊహాజగత్తు భూభాగంపై భగవంతుని రాజ్యము లాంటి కల్పన కాదు. అయినప్పటికీ ఆయన సిద్ధాంతంలో కాల్పనిక ఊహ జగత్తుకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్లేటో ఒక ఉత్తమమైన కమ్యూనిస్టు పరిపాలనా విధానం కావాలనుకునేవాడు. దాని నిర్వహణ సాధారణ ప్రజల సమ్మతితో కాకుండా సామ్యవాద తత్వవేత్తల ఏకాధిపత్యము ద్వారా జరగాలనుకునేవాడు. వృత్తి పనివారలకు, వ్యవసాయదారులకు రాజ్య పరిపాలనా యంత్రాంగంలో అధికారం ఉండకూడదని ఆయన అభిప్రాయం ఎందుచేతనంటే పరిపాలనా దక్షతలో వారు యోగ్యులు కాదు గనుక ప్లేటో చేసిన కమ్యూనిజం కల్పన కేవలం కల్పన మీద ఆధారపడి ఉన్నది గనుక అందులో దోషాలుండటం తప్పనిసరి. కానీ ప్లేటో ప్రజాతంత్రాన్ని గూర్చి వ్రాసిన గ్రంథం, ఆ తరువాత వచ్చిన సమాజవాద ప్రవాహం మీద పెద్దఎత్తున ప్రభావం కలుగజేసిందన్న విషయాన్ని మనం తిరస్కరించలేము.

### సెనేకా (క్రీ పూర్వం 65)

రోమ్ దేశ ఔన్నత్య యుగంలో ఒకవైపున వైభవోపేత పెద్ద పెద్ద భవనాలు వాటిలో నివసించే స్త్రీ పురుషులు విలాసమయ జీవితాన్ని గడుపుతుంటే రెండవ వైపున నిరుపేదలు బానిసల దశ దు ఖ పూరితము దయనీయంగా నుండేది రోమ్ దేశంలో ఇలాంటి పరిస్థితులు ఉన్న కాలంలోనే సెనేకా జన్మించాడు పేదల రక్తాన్ని పీల్చి సుఖాలననుభవించే ఈ ధనవంతుల విలాసమయ జీవితం ఆయనకు నచ్చలేదు ఆయన ఆటవిక దశలోనున్న సామ్యవాదాన్ని (కమ్యూనిజాన్ని) ప్రశంసించేవాడు ఈ విధమైన ఆదిమ సామ్యవాదాన్ని ప్రశంసిస్తూ ఆయన ఒక లేఖలో ఈ విధంగా వ్రాశాడు - "సమాజము లోభమనే వలలో పడనంత కాలం సామాజిక ధర్మం పవిత్రంగా నుండేది ఏ అవరోధాలు లేకుండా సాగిపోయేది దారిద్ర్యం సమాజంలో ప్రవేశించలేదు ఎందుచేతనంటే వ్యక్తి ఫలాని వస్తువు నాది అని చెప్పనంత కాలం వస్తువులన్నింటికీ అతనే యజమాని " ఆదిమ మానవుడు ఆయన సంతతి ప్రకృతిని అనుసరించేవారు అప్పుడు ప్రకృతి నిర్మలంగాను పవిత్రంగానూ ఉండేది సమాజంలోని పాపం ప్రవేశించిన తరువాత పాలకులు తమ శక్తిని ప్రయోగించడం తప్పనిసరి అయ్యింది మరి అప్పుడు వారు దోషులను శిక్షించే నిమిత్తం దండనా విధానాలను తయారు చేశారు ఆ కాలపు ఆదిమ యుగం ఎంత మనోహరంగా ఉండేది అప్పుడు ప్రకృతి ప్రసాదించినదంతా సామూహిక సంపదగా పరిగణింపబడేది అందరూ దానిని అనుభవించేవారు ఆ కాలంలో లోభము భోగ విలాసాలు మానవులలో విభేదాలను సృష్టించలేదు వాళ్లలో వాళ్లను శతృవులుగా మార్చలేదు వారందరూ కలసి ప్రకృతిని అనుభవిస్తుండేవారు దానితో సార్వజనిక సంపద మీద వారందరికీ సమానమైన సురక్షితమైన అధికారం ఉండేది వారిలో ఒక నిరుపేద కూడా ఉండేవాడు కాదు నేటి మానవులందరికంటే ఆనాటి ఆదిమ మానవులు ధన సంపన్నులనే అభిప్రాయం నేను ఎందుకు ఉంచుకోకూడదు?

## మధ్యకాలం నాటి యూరోప్‌లో సమాజవాద ప్రవాహం

బైబిల్‌లో వ్రాసిన "భగవంతుని రాజ్యం" అన్న వాక్యం యొక్క ప్రతిధ్వని క్రైస్తవమతంలో బాగా వ్యాపించి యున్నది అందుచేత అప్పుడప్పుడూ కొంతమంది దృష్టి అటువైపుకు మళ్లుతుండేది క్రూర జర్మనీ చేతుల్లో రోమన్ సామ్రాజ్యం పతనం చెందిన రోజులవి అదే సమయంలో క్రిస్టియన్ మతప్రచారకుడు అగస్టీన్ (క్రీ శకం

345-430) తన తత్వశాస్త్ర సిద్ధాంతాలను మత సిద్ధాంతాలను ప్రచారం చేస్తుండేవాడు రోమ్ జర్మనీయుల చేతుల్లో పతనమయిన సమయంలోనే అగస్టిన్ "భగవంతుని నగరం" అనే పేరుతో ఒక గ్రంథం వ్రాశాడు ఆ గ్రంథంలో ఆయన భవిష్యత్తులో యావత్తు భూమండలం మీద స్థాపితమవనున్న ఒక నగరాన్ని గూర్చిన వర్ణన చేశాడు ఆ నగరంలో ప్రాణులందరూ తమ సృష్టికర్తతోపాటుగా శాంతియుతంగా జీవిస్తారు ఒకరికొకరు మేలు చేసుకుంటారు అగస్టిన్ రూపకల్పన చేసిన భగవంతుని నగరంలో" మానవుడు పెద్దగా కష్టించి పని చేయవలసిన అవసరం లేదు కారణం భగవంతుని ప్రసాద రూపంలో వారికి ప్రతిదీ లభిస్తుంది ఇటలీలో అగస్టిన్ ఈ అభిప్రాయాన్ని వ్యాపింపచేసే కాలంలో మన దేశంలో కల్కి జన్మించనున్న ధర్మ నగరాన్ని గూర్చిన కల్పన కూడా ప్రచారంలో ఉండేది బౌద్ధుల పరంపరానుసారం ఉత్తర దిక్కున "సంభల" దేశముంది అది బోధిసత్వుని దేశం అక్కడ అందరూ సమానము అందరూ అహంకార శూన్యులు దానధర్మాలు స్వీకరించరు అందరూ సుఖంగా ఉన్నారన్న అనేక విషయాలు ప్రచారంలో ఉన్నాయి ఈ కల్పన చాలాకాలం వరకు కొనసాగుతుండేది టిబెట్టు మహాయాన సాహిత్యంలో సంబలను గూర్చి చేసిన వర్ణన ఉత్తర కురు వర్ణనతో సమానంగా ఉంటుంది. బుద్ధుడు ఉత్తర కురు దేశంలోని ఆదిమ సామ్యవాదాన్ని గూర్చి వర్ణించాడు ఆ కల్పనయే సంభల రూపంలో మార్చబడిందని మనకు తెలుస్తున్నది ఈ సంభల అనే ప్రదేశం హిందూ పురాణాల్లో భవిష్య అవతార పురుషుడు కలి యొక్క జన్మస్థానంగా మార్చబడింది. భూమాతను అధర్మం నుండి విముక్తి చేయటానికి బ్రాహ్మణ కన్య గర్భం నుండి కల్కి పురుషుడు జన్మించి గుర్రం ఎక్కి ప్రపంచంలోని వివిధ మతాలను అధర్మాలను సర్వనాశనం చేస్తాడని బ్రాహ్మణ ధర్మయుక్తమయిన రాజ్యాన్ని స్థాపించుతాడని హిందూ పురాణాలను విశ్వసించేవారు ఆశిస్తున్నారు బౌద్ధులు కల్పించిన సంభలలో కనిపిస్తున్న సామ్యవాద వాసన (కమ్యూనిజం) ఈ సంభలలో మనకు ఎక్కడా అంతుదొరకదు నిరాశాపరులైన బ్రాహ్మణులు కత్తి బలంతో మళ్లీ తమ ప్రభుత్వాన్ని స్థాపించాలనే ఉద్దేశ్యంతో ఈ విధమైన సంభలను కల్పన చేశారు ఇప్పుడు కూడా టిబెట్టులో సంభల కల్పనను గూర్చిన ప్రచారం ముమ్మరంగా సాగుతోంది ఈ దశను తమ దేశంలోనికి తీసుకురావడానికి గాక బ్రతికి ఉండగా లేక మరణానంతరం సంభల ప్రాంతం చేరడానికి ఈ విధమైన కల్పనను గూర్చిన ప్రచారం అక్కడ ముమ్మరంగా సాగుతోంది సంభల అనే ప్రాంతం ఈ భూభాగం మీదనే ఉన్నది అందుచేతనే టిబెట్టులోని మతాచార్యులు అక్కడకు వెళ్లే మార్గం యాత్రను గురించి గ్రంథాలు వ్రాశారు సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టు పరిపాలనా వ్యవస్థ స్థాపితమయిన తరువాత కమ్యూనిజం మీద సానుభూతిని

చూపించే కొంతమంది మంగోలీయలామాలు టిబెట్టు ప్రాంత లామాలు రష్యా దేశాన్నే చఞ- సంభల అని చెప్పి (ఉత్తర సంభల) దానికి ఖ్యాతి తీసుకు వస్తున్నారు ప్రసిద్ధ చిత్రకారుడు నికోలా రొయరిక్ సంభలను గూర్చిన కథనాధారంగా తీసుకుని ఒక గ్రంధం వ్రాశాడు

**సవోనరోలా (క్రీ.శకం 145-298)**

అరబ్బుల ప్రాధాన్యత ఉన్న యుగంలో గ్రీకు తత్వశాస్త్రము సాహిత్యమును గూర్చిన అధ్యయనం అధ్యాపకత్వం అరబ్బులు ప్రారంభించారని మేము వేరొకచోట చెప్పియున్నాము ఈ అధ్యయన అధ్యాపకత్వం ఐరోపా వాసులకు బౌద్ధిక స్వాతంత్ర్యం కలుగజేయటంలో చాలా తోడ్పడింది

ప్లేటో తరువాత 1500 సంవత్సరాలానంతరం ఫ్లోరెన్స్‌లో సవోనరోలా అనే మత ప్రచారకుడు జన్మించాడు ఫ్లోరెన్స్‌లో పరిపాలన సాగించిన పాలక వంశంతో ప్రజలు విసుగు చెందారు అందుచేత ప్రజలు తమ పాలకుణ్ణి తొలగించి ప్రజాతంత్రాన్ని స్థాపించాలనుకున్నారు కాని వారి వద్ద ఒక ప్రణాళికా లేదు యోగ్యుడయిన నాయకుడూ లేదు పాలకులు పాలనా యంత్రాంగాన్ని తమ చేతుల నుండి జారనివ్వకుండా ఉండేటందుకు ప్రయత్నంలో వున్నారు అలాంటి సమయంలో ఉపదేశాలివ్వడంలో ప్రసిద్ధిగాంచిన ఫ్లోరెన్స్‌వాసి పలుకుబడి గల్గిన క్రిస్టియన్ మత ప్రచారకుడు సవోనరోలా నేతృత్వ భారాన్ని తానే వహించాడు ఆయన వెనిస్ ప్రజాతంత్ర విధానాన్ని ఆధారంగా తీసుకొని ఫ్లోరెన్స్ నగరానికి ఒక శాసన విధానాన్ని రూపొందించాడు ఆ విధానాన్ని ప్రజల ముందు ఉంచుతూ ఈ విధంగా చెప్పాడు- మనం చెడును దూరం చేయవలె భగవంతుని నియమానుసారం పరిపాలన కొనసాగించవలె ఈ మాటలు విన్న అక్కడి ప్రజలు అత్యధిక ఉత్సాహంతో క్రొత్త విధానాన్ని ఆహ్వానించారు నగర జీవనం పూర్తిగా మారిపోయింది స్త్రీలు తమ నగలను విలువైన వస్త్రాలను త్యజించారు వ్యాపారులు పాపార్జిత సొత్తును తిరిగి ఇచ్చివేశారు ఇపుడు చర్చిలు నాగరికులకు అత్యంత ప్రీతికరమైన ప్రదేశాలయినవి పరమార్ధ చైతన్య స్రవంతి బయలుదేరింది నగరంలో పవిత్ర గంభీర న్యాయోచితమైన పరిపాలన ఉండేది సవోనరోలా అనుచరులను మహా ఉపకారులు అని భావించేవారు వారికి అన్ని చోట్లా బ్రహ్మాండమైన స్వాగతం లభించేది

కాని స్వార్ధపరులు ఈ క్రొత్త జీవితాన్ని ఎలా సహించగలరు? రోమన్ పోప్- రోమన్ కాథలిక్కుల క్రిస్టియన్ మతరాజు- స్వయంగా ఒక వైభవశాలి అయిన మఠాధీశుడు ధనిక వర్గ మనిషి ఆయన సవోనరోలా చేసిన ఈ చర్యను ఎలా

సహించగలడు? తుదకు మతమనేది కూడా చిరస్థాపిత అధికారాన్ని రక్షించడానికే ఏర్పడింది ఏసుక్రీస్తు చెప్పిన సామ్యవాదాన్ని ప్రయోగించటం మత వ్యతిరేక చర్య అని సవోనరోలా శత్రువులు ప్రచారం చేసి ఆయనకు వ్యతిరేకంగా మతం స్వేచ్ఛ పేరుతో ప్రజలను రెచ్చగొట్టాలనుకున్నారు ఫ్లోరెన్స్ నగరంలోని కొంతమంది ప్రజలు వారు పన్నిన వలలో చిక్కుకున్నారు అందరూ కలసి ఫ్లోరెన్స్‌లో స్థాపితమయిన యువ ప్రజాతంత్రం మీద దండెత్తి దానిని నాశనం చేశారు కొంతకాలం తరువాత సవోనరోలాను పట్టుకున్నారు ధనికులు ఆయన ్ధపెంచిన కమ్యూనిజం అనే రక్తంతో తమ చేతులకు ఎర్ర రంగు పులుముకున్నారు సవోనరోలా మరణంతోపాటు ధార్మిక సోషలిస్టుల ాధాన్యత అంతమైపోయింది

## ఇంగ్లాండు దేశం నుండి తలెత్తిన మొదటి సమాజవాదము

### రైతుల తిరుగుబాటు (క్రీ.శకం 1381-1449)

సమానత్వమనేది ప్రాకృతిక నియమం గాలి నీరు లాగా ఈ ప్రకృతిలోని సంపద మీద ప్రకృతి పుత్రులకు సమాన అధికారముందన్న అభిప్రాయం తరచు మనుష్యుల మదిలో మెదులుతుంది ముఖ్యంగా ధనికుల దోపిడీ ఉగ్రరూపం దాల్చినపుడు ఈ భావం తప్పక మెదులుతుంది క్రీ శకం 1381లో ఇంగ్లాండులో ఇలాంటి పరిస్థితులన్నిటి కారణంగా రైతుల తిరుగుబాటు జరిగింది ఆ కాలంలో - 13వ శతాబ్దంలో రైతులు నివసించే అధిక గ్రామాలు కల్గిన భారతదేశంలో మహమ్మదీయుల పరిపాలన స్థాపితమవుతున్న సమయంలో ఇంగ్లాండులో వ్యాపారము విలాస వస్తువులను తయారు చేయు కళలు అభివృద్ధి చెందసాగినవి ఆ శతాబ్దము మధ్య కాలానికి ఇంగ్లాండులో సుమారు ఒక డజను నగరాలు నిర్మితమయ్యాయి ఈ నగరాల ప్రజలు గ్రామీణ రైతులు పండించిన పంటల వలన జీవిస్తుండిరి అందుచేత రైతులు పండించిన పంటలకు గిరాకి పెరిగింది దానితో వ్యవసాయంలో ఉత్పత్తి అయిన సరుకుల ధర పెరగటమే కాక పొలాల ధర కూడా పెరిగింది అప్పుడు ధనవంతులు జమీందార్లు వారి పొలాలను లోభదృష్టితో చూశారు గ్రామావసరాలకు పనికివచ్చే బంజరు భూమి పచ్చిక బయళ్లను వారు ఆక్రమించుకోవడం మొదలు పెట్టారు ఆ రోజుల్లో రైతు కమ్మీ అంటే అర్థ బానిసకాదు కాని గ్రామీణ సహకార సంఘటనలో భాగస్తుడు ఆ రైతులు పరంపరాగతంగా వస్తున్న స్వతంత్ర భావాలు కలిగి ఉండేవారు వారు సాంఘిక జీవితాన్ని గడుపుతుండేవారు సార్వజనిక భూమిని ఈ విధంగా లార్డులు ఆక్రమించుకోవడాన్ని వారు తమ వ్యక్తిగత ఆస్తిని లార్డులు దోపిడీ చేస్తున్నట్లుగా భావించేవారు లార్డులు ఆ

విధంగా భూమిని ఆక్రమించటం వీరి దృష్టిలో పాపం తిరుగుబాటు జరిగిన- తరువాత రైతులు తమ రెండు కోర్కెలను నెరవేర్చమని అడిగారు - 1 స్వేచ్ఛకు సంబంధించిన పాత అధికారాలను పొందటం 2 సార్వజనిక భూమిని తిరిగి తమకు ఇచ్చివేయడం

## జాన్‌వా ఇక్లిఫ్ (మృత్యువు క్రీ.శకం 1384లో)

రైతులు చేసిన ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించదానికి నాయకుల కొదువలేదు ఆక్స్‌ఫర్డ్ ఆ కాలంలో ఒక మతపరమైన విద్యాలయము అచ్చట ప్లేటో సెనెకాలను కూడా అభ్యసించేవారు అచ్చటి యోగ్యులైన విద్యార్థులు విప్లవ అభిప్రాయాలను వ్యాపింప చేయటంలో పాల్గొన్నారు విద్యావంతులయిన రైతు నాయకులలో జాన్‌వా ఇక్లిఫ్ ఒకరు ఆయన పాకృతిక న్యాయాన్ని గూర్చి ప్రచారం చేస్తుండేవాడు ఆదిమ సమాజంలో వ్యక్తిగత సంపద ఉండేది కాదు పనికిరాని పిచ్చి చట్టాలుండేవి కావు ఆదిమ మానవుడు పవిత్రమైన కమ్యూనిజ యుగంలో జీవిస్తుండేవాడు పతనాంతరం మనుష్యుని ఆచార బలం నిర్బలమయ్యింది అతనికి కృత్రిమ సహాయం అవసరం ఏర్పడింది ఇందుచేత భగవంతుడు నాగరికులతో కూడిన ప్రభుత్వాన్ని స్థాపించాడు అక్కడ ప్రజలు తమతో తాము ప్రేమగా వ్యవహరించవలెనని భగవంతుని కోర్కె అన్నిటికంటే మిన్న అయిన ప్రభుత్వం న్యాయాధీశులతో ఎర్పడుతుంది ఆ తరువాత రాచరికము రెండవ స్థానాన్ని ఆక్రమించుకుంటుంది

## జాన్‌బాల్ (క్రీ.శకం 1384)

వా ఇక్లిఫ్ అనుయాయుల్లో జాన్‌బాల్ కూడా ఒకడు ఆయన ఒక తీవ్రవాది కమ్యూనిస్టు ప్రజలు అత్యాచారాలను అంతం చేయవలసి ఉంటుందని ఆయన చెప్పేవాడు లార్డులు లేక ఇంకెవరయినా సమాజానికి ద్రోహం చేస్తే వారిని సమూలంగా నాశనం చేయవలె వారి మరణానంతరం ప్రజలందరూ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తారని ఆయన చెప్పేవాడు ఆయన ఇచ్చిన ఉపన్యాస నమూనాను ఈ క్రింద ఇస్తున్నాము-

“ఓ మంచి జనులారా ప్రజలందరూ సంపద మీద సమాన భాగస్వాములు అవ్వనంతవరకు గౌరవనీయ ప్రజలు బానిసలు అన్న భేదాన్ని తొలగించి మన మందరం సమానులం కానంత వరకు ఇంగ్లాండు దేశానికి మంచిలేదు మంచి కూడా జరగదు మనకున్న వస్తువులన్నింటిలో మంచి వస్తువులకు యజమానులయ్యే హక్కు లార్డులకెక్కడుంది? మన మందరము ఒకే తల్లి తండ్రులకు- ఆదము యహోవాలకు జన్మించినట్లయితే వారు మనకంటే ఏ విధంగా అధికులమని నిరూపించుకోగలరు-

వారు ఏ విధంగా మనకు యజమానులవుతారు? తమ ఉపయోగం కోసం మనతో పని చేయించుకుని వస్తువులను ఉత్పత్తి చేయించడం తప్ప దీనిని ఇంకా ఏమంటాము వారు ముఖమల్ వస్త్రాలు ఖరీదైన ఉన్ని కోట్లు ధరిస్తారు మనమేమో ముతక బట్టలు ధరిస్తాము వారి వద్ద మసాలాలు మంచి రొట్టె మరియు సారాయి లాంటి తినుబండారాలుంటవి మన దగ్గరయితే ముతక ధాన్యంతో తయారు చేసిన రొట్టె కుళ్లిన మాంసం ఎండిన ధాన్యం నీరు ఉంటాయి వారు నివసించడానికి సుందరమైన భవంతులున్నాయి మనమేమో దిగులును భరిస్తూ పొలాలల్లో పనిచేస్తూ గాలివానలను భరించవలసి ఉంటుంది మన శారీరక శ్రమ ఫలితంగానే వారికి విలాసమయ జీవితం గడపటానికి కావలసిన సామాగ్రి దొరుకుతుంది అయినప్పటికీ మనల్ని 'కమ్మీలు (బానిసలు) అనే అంటారు వారికున్న హక్కులను గూర్చిన దండోరా వేయటంలో మనం గనుక అసమర్థులమయితే మనల్ని కర్రలతో తరుముతారు "

జాన్‌బాల్ రైతులు చేసిన తిరుగుబాటులో చాలా చురుకుగా పాల్గొన్నాడు తిరుగుబాటు జయప్రదం కానందువల్ల ఆయనను ఉరితీశారు

## జైక్-కెడ్ (క్రీ.శకం 1449)

1449లో కెంట్ రైతుల తిరుగుబాటులో పాల్గొన్న జైక్ కెడ్ ఆయన అనుయాయులకు కూడా జాన్‌బాల్‌కి విధించినట్లు మరణదండన విధించారు షేక్స్‌పియర్ తాను వ్రాసిన ఆరవ హెన్రీ నాటకంలో కెడ్ నోటితో ఈ విధంగా చెప్పించాడు- "నేను ఈ విషయాన్ని గూర్చి ఆలోచించాను అలాగే చేయవలె వెళ్లు రాజ్యంలోని ఆఫీసులన్నీ కాల్చివేయి నానోటి నుండి వెలువడే మాట ఇంగ్లాండు దేశ పార్లమెంటు చేసిన చట్టములా చెలామణి అవుతుంది ఇప్పటి నుండి దేశంలోని వస్తువులన్నీ అందరికీ చెందుతవి "

ఈ రకమైన తిరుగుబాట్లు జరుగుతున్నప్పటికీ లార్డులు సార్వజనిక భూమిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు నిరాశ్రయులైన రైతులు పట్టణాల్లోకి చేరుకోవడం ప్రారంభించారు నిరుద్యోగుల సంఖ్య పెరగడంతో శ్రమలో పోటీ ఏర్పడింది మొదటి నుండి కొనసాగుతున్న వృత్తిపనివారల సంఘటన శ్రేణులు చిన్నాభిన్నమై పోయాయి

## సర్ థామస్ మోర్ (క్రీ.శకం 1478-1535)

సంఘటిత కత్తిబలంతో తిరుగుబాటును అణచివేయవచ్చుగాని సాంఘిక ఆర్థిక విషమతను గమనించకుండా ఉండలేము రైతులు దారివెంట అడుక్కు తినే బికారులుగా

మారినపుడుగాని లేక జమీందార్ల వద్ద బానిసలుగా చేరినపుడు గాని కొందరి వ్యక్తుల వద్దనే ధనమంతా పోగవటంతోపాటు రెండవవైపున భయంకరంగా పెరిగిన దారిద్ర్యాన్ని చూచి పాలకవర్గంలోని కనీసం ఒక వ్యక్తి అయినా బాధపడకుండా ఉండలేదు అని చెప్పడం ఆశ్చర్యకరమైన విషయం కాదు ఏడవ హెన్రీ చాన్సలర్ * సర్ థామస్‌మోర్ నిరుపేదల బాధను అనుభవం ద్వారా తెలుసుకున్నాడు ఆయన రాజు వద్ద మంత్రి అందుచేత సమాజాన్ని ఆ స్థితిలో ఉంచడానికి బాధ్యులయిన పాలకవర్గాన్ని ఆయన నేరుగా విమర్శించలేడు అందుచేత ఒక కల్పిత కథ ద్వారా తన భావాలను వెలువరించాడు ఆయన వ్రాసిన పుస్తకం పేరు "ఉటోపియా" (ఎక్కడా లేదు) మోర్ తరువాత కొంత కాలానికి హిందీలో జాయసీ పద్మావత్ గ్రంథంలోను ధరణీదాసు ప్రేమ ప్రకాశమనే గ్రంథంలోను కల్పిత కథలను వ్రాశాడు కాని సమాజంలో నివసిస్తున్న ఒక లేఖకునికి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా కలం పట్టి వ్రాయడానికి అంత చైతన్యమెక్కడుంది? ఇక్కడ ప్రేమ మరియు సూఫీ వాదమనే పరదాలో రతిని గూర్చిన వర్ణనయినా ఉంటుంది లేకుంటే వారు తమకు ఒక పీరాన్ని ఏర్పర్చుకొంటారు వ్యాపార సంబంధమైన విషయాలలో ఒక పెద్దమనిషిలాగా ఇంగ్లండులో ఒక పలుకుబడిగల మంత్రి హోదాలో ఉండి మోర్ ఆ కాలపు ఇంగ్లాండు సమాజంలోని అంతరంగిక పరిస్థితిని బాగా గమనించాడు ఆయన ఆ కాలపు సర్వశ్రేష్ఠ విద్వాంసులలో ఒక్కడుగా లెక్కింపబడ్డాడు ఆయన అధికారంలోకి రాకముందే అమెరికా దేశాన్ని కనుగొన్నారు మరియు దానిని గూర్చిన వివిధ రకాలైన కథలు ప్రచారంలో ఉండేవి ఒక లేఖకుడు (కెనారి ద్వీపం నుండి కన్యాకుమారి వరకు) సముద్ర యాత్రను గూర్చి వర్ణించాడు సముద్ర యాత్ర వర్ణన పైన చెప్పిన కథలలో ఒక నమూనాలాంటిది *

"ప్రజలు ఆటవిక దశలో నివశించుతున్నారు వారు క్రమశిక్షణపరులు కాకున్నా భోగవాదులు అని చెప్పవచ్చు. వారి వద్ద అసలు వ్యక్తిగత ఆస్తి లేదు వస్తువులన్నింటి మీదా అందరికీ సమాన హక్కుంటుంది అక్కడ రాజుగాని యజమానిగాని లేడు ప్రతి వ్యక్తి తనకు తానే యజమాని బంగారం ముత్యాలు రత్నాలు ఇంకా అలాంటి వస్తువులను మన యూరోప్‌వాసులు విలాస వస్తువులుగా భావిస్తారు కాని అచ్చటి ప్రజలు వీటిని తమ దృష్టిలోనే ఉంచుకోరు ఇంతేకాదు వాటిని అసహ్యించుకుంటారు "

---

* ప్రధానమంత్రి తర్వాత ఒక ముఖ్యమంత్రి

* J H Lupton వ్రాసిన Utopia సంస్కరణలలోని భూమిక page xxxviii

మోర్ ప్లేటో సెనేకాలను గూర్చి అధ్యయనం చేశాడు ఆయన క్రొత్త ప్రపంచానికి సంబంధించిన ఈ కథలను విన్నాడు దానితోపాటు ఆయన తన సమీపంలో అస్థిపంజరాలలాంటి అతి దుర్బలమైన మనుష్యులను వారి కరుణాభరితమైన జీవితాల్ని చూస్తుండెడివాడు వీటి నుండి ఆయన కల్పనకు ఉత్తేజం లభించింది ఆయన తన కాలపు ఇంగ్లాండు సామ్యవాద జగత్- ఉటోపియాలోని మానవ జీవితంతో పోల్చుతూ వర్ణన చేశాడు తన కాలపు వర్గపాలన దోపిడీని తొలగించి సామ్యవాద సమాజాన్ని స్థాపించాలని పరోక్షంగా కోరుకున్నాడు *

ఉటోపియా ద్వీపంలో ఒక విద్వాంసుడు పోర్చుగీసు నావికుడు రాఫెల్ హెథలోడే మాటల్లో ఉటోపియా ద్వీపకల్ప వర్ణన చేయించాడు హెథలోడే ఉటోపియా స్థితిని వర్ణిస్తూ అచ్చటి ప్రజలు ఇంగ్లాండు ప్రజలకంటె అన్ని రంగాలలో ముందంజ వేశారని చెబుతాడు హెథలోడే ఇంగ్లాండు దేశంలోని వ్యర్థులైన రాజులు రాకుమారులు సర్దార్లను బాగా విమర్శించాడు వ్యక్తిగత సంపద యొక్క చెడులను గూర్చి చెబుతాడు ఇంగ్లాండుకు భిన్నంగా ఉన్న ఉటోపియా ద్వీప సామాజిక సంఘటనను గూర్చి చిత్రిస్తాడు వ్యవసాయము ఇతర వృత్తులు ఉటోపియాలో కొనసాగుతున్నాయి కాని వ్యవసాయమే ప్రధాన వృత్తి ప్రజలందరూ ఏదో ఒక పని చేయవలసి ఉంటుంది పనులన్నింటినీ సమానమైనవిగా భావిస్తారు అక్కడ 4 గంటల పని కాలం 8 గంటల విశ్రాంతి సమయం ఉంటుంది మిగిలిన సమయాన్ని వ్యక్తి తన ఇష్ట ప్రకారం గడుపుకోవచ్చు. ఉత్పత్తి చేసిన వస్తువులను అనుభవించడంలో అందరికీ సమాన అధికారం ఉంటుంది ప్రతి వ్యక్తి తన అవసరాలకు కావలసిన వస్తువులను పొందుతారు స్వంత వస్తువన్నది ఎ ఒక్క వ్యక్తి దగ్గర లేకపోయినా ప్రతి వ్యక్తి ధనవంతుడు సుఖం ఆనందంతో కూడిన జీవితాన్ని గడపటం కంటే ఒక మనిషి ధనవంతుడవటంలో ఏం గొప్ప వుంది? అక్కడ విచారమన్నది లేదు భయం లేదు తన జీవనోపాధిని గూర్చిన చింత మానవునికి లేదు భార్య నుండి ఫిర్యాదులు వస్తాయి అను భయం లేదు పిల్లలు దరిద్రులవుతారు లేక కూతురికి కట్నమిచ్చి పెండ్లి చేయలేమనే దిగులు లేదు అక్కడ బంగారం వెండి వజ్రాలు ముత్యాలను విలువయిన వస్తువులుగా భావించరు ఇళ్లకు గొళ్లెము తాళము వేయవలసిన అవసరం లేదు భోజనశాలలు అందరి ఉమ్మడి సొత్తు ఈ భోజనాలయాల్లో పెద్దలు భోంచేసేటపుడు పిల్లలను చూసుకోడానికి ఆయాలుంటారు ప్రభుత్వ విషయాలలో పాల్గొనటానికి ప్రతి పౌరునికి హక్కు ఉంటుంది ఉటోపియా ఉద్దేశ్యం- అధిక సంఖ్యాకులకు అత్యధిక ఆనందం " ఉటోపియా వాసులు తన నాగరికులను వారి ధనాన్ని చూచిగాని వారి వంశాన్ని చూచిగాని గౌరవించరు కాని సమాజసేవ చేసిన నాగరికులను గౌరవిస్తారు

బహుశా భారతీయ భాషల్లో ముఖ్యంగా హిందీలో "21వ శతాబ్దము" అనే నా గ్రంథంలో ఉటోపియాను గూర్చిన వర్ణన ఉంది ఉటోపియా వ్రాయవలెననే కోర్కె నాకు ఎందుకు కలిగింది దాని వలన ఉటోపియాను గూర్చి మొట్టమొదట వ్రాసిన లేఖకుల మనోభావాలను గూర్చి తెలుసుకోవచ్చు నేను 21వ శతాబ్దము అనే గ్రంథాన్ని క్రీ శకం 1923-24 సంవత్సరంలో రాసినానుగాని 1918లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత భారతదేశంలో ఇన్ఫ్లూయంజా జబ్బు పెద్దఎత్తున ప్రబలి కొన్ని వారాలలో లక్షల కొలది వ్యక్తులు మరణించారు ఆ సందర్భంలో నేను ఆ గ్రంథాన్ని వ్రాయటం మొదలు పెట్టాను నేను కాల్సీలో ఉండేటప్పుడు నాకు కూడా తేలికగా ఆ జబ్బు సోకింది సంవత్సరం పొడుగునా రష్యా దేశంలో జరుగుతున్న సామ్యవాద కమ్యూనిస్టు) విప్లవాన్ని గూర్చిన వార్తలను వినడంతోపాటు నేను మొట్టమొదటిసారి కమ్యూనిజం పేరు విన్నాను కమ్యూనిజాన్ని గూర్చి నేను ఏ గ్రంథమూ చదువలేదు దానిని గూర్చి నేను సంపాదించిన జ్ఞానమంతా ఇతరుల వద్ద సేకరించినది మాత్రమే నాకు గుర్తున్నంత వరకు ప్రతాప్ అనే వారపత్రికలో (కాన్పూరు) అప్పుడప్పుడూ వెలువడే వ్యాఖ్యలు లేక లేఖల ద్వారా సామ్యవాద సిద్ధాంతాలను గూర్చి పెద్దగా వ్రాసేవారు కాదుగాని సామ్యవాద విప్లవకారుల (కమ్యూనిస్టు) జీవిత చరిత్రలను గూర్చి ఎక్కువగా వ్రాసేవారు నేను రెండు మూడు రోజులపాటు రోగగ్రస్తుడనై ఉండవచ్చు. ఆ సమయంలో నేను చదవటం చదివించడం ఆపుచేశాను ఇటు రష్యన్ విప్లవాన్ని గూర్చి అప్పుడప్పుడూ వెలువడే వార్తలు నా మనస్సును కల్పనా లోకంలో విహరింపచేయటానికి ప్రేరణ ఇస్తుందేవి జిజ్ఞాస ఉన్నా గాని ముఖ్యంగా హిందీ ఉర్దూ భాషల ద్వారా కమ్యూనిజానికి సంబంధించిన సమాచారాన్ని పొందటం అంత తేలికకాదు ఆ సమయంలో నేను కేవలం ఆ రెండు భాషలనే అర్థం చేసుకోగలిగేవాడిని భారతదేశంలో ఏ మార్పు జరుగనున్నది అన్న ధ్యాసను మనస్సులో పెట్టుకుని రెండు రేఖలు గీచి ఒక చిత్రాన్ని పూర్తి చేయాలనుకున్నాను 21వ శతాబ్దము అనే గ్రంథాన్ని వ్రాద్దామన్నా తలంపు ఇటువంటి పరిస్థితుల్లో జరిగింది నాల్గు సంవత్సరాల తరువాత క్రీ శకం 1922లో నాకు ఆ గ్రంథం వ్రాయడానికి అవకాశం లభించగానే ఒక ఉటోపియావాది మనోప్రవృత్తికి అనుగుణంగా నేను సంస్కృత భాషలో ఒక కావ్యం వ్రాయాలనుకున్నాను కొన్ని సర్గలు వ్రాశాను కూడా ఇంతలోనే జైలు నుండి విడుదలయ్యాను ఆ కావ్యాన్ని వ్రాసే పని అలాగే ఆగిపోయింది కొన్ని మాసాలు బయటనున్న తరువాత మళ్లీ రెండు సంవత్సరాల కాలం పాటు నేను జైలులో ఉండవలసి వచ్చింది (1923-25). అప్పటి వరకు ఉటోపియా జగత్తు నుండి నేను ఖచ్చితంగా కొంతమేరకు క్రిందకు దిగాను

అందుచేత నేను సంస్కృత శ్లోకాల్లో వ్రాసే బదులు హిందీలో వ్రాశాను ఆనాటి వరకు బహుశా నేను ఏ ఒక్క కమ్యూనిస్టు సిద్ధాంతాల్ని గూర్చి వ్రాసిన పుస్తకమయినా చదువలేదు మరియు ప్రపంచంలో కొంతమంది ఇదేవిధమైన ఉటోపియాలు వ్రాశారన్న సంగతి నాకు తెలియదు మార్క్సు వాదం దానిని గూర్చిన జ్ఞానంతోపాటు నాకు ఇతరులు వ్రాసిన ఉటోపియాలను గూర్చి తెలిసి ఉంటే బహుశా 21వ శతాబ్దము అనే గ్రంథాన్ని వ్రాయడం నిలిపివేసి ఉండేవాడిని ఊహా ప్రపంచంలో విహరించేవాళ్ళు తరచుగా మేధస్సు చేసే కల్పనకు కావలసినంత కంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు మార్పు జరగడానికి ఒక దిట్టమైన ఆధారాన్ని వారు ఆలోచించరు

## 16వ శతాబ్దంలో రైతుల తిరుగుబాటు

మోర్ మరణానంతరం కూడా అనేక సంవత్సరాల వరకు రైతులకు యజమానులకు మధ్య సంఘర్షణ సాగుతుండేది ఆ సమయ రచయిత ఫాదర్ రాబర్ట్ క్రౌలీ మాటల్లో రైతులు తమ పరిస్థితిని గూర్చి ఈ విధంగా వివరిస్తుండేవారు

"గొప్ప గృహస్థులు ధనవంతులు కసాయివారు లాయర్లు వ్యాపారులు గౌరవనీయ ప్రజలు లార్డులు మా కళ్లముందే మా ఇళ్లను ఆక్రమించుకుంటారు భూమి శిస్తును పెంచుతున్నారు అనుచితమైన జుల్మానాలు విధిస్తారు మా ఉమ్మడి భూమిని వశపరచుకొంటారు ఒక వేళ మేము పట్టణాలకు తరలివెడితే అక్కడ కూడా మాకు ఏ ఆశా కనిపించుటలేదు కారణం అక్కడ కూడా ఈ లోభపరులైన పశువుల మంద వస్తువులనన్నింటినీ తమ ఆధీనంలో ఉంచుకున్నారని మేము వింటున్నాము"

దీనికి బదులుగా లార్డులు ఏమి సమాధానం చెప్పేవారో క్రౌలీ మాటల్లో వినండి- "ఈ నీచ రైతులు గౌరవనీయ ప్రజలను ఉండనీయదలచుకోలేదు మానవులందరినీ తమలాగానే చేయాలనుకుంటున్నారు భూమి మీద మేము ఎంత శిస్తు విధించవలెనన్న విషయంలో వారు మాకు హుకుం జారీ చేయవలెననుకుంటున్నారు వారు మా తోటలనన్నింటినీ పీకి పారవేయవలెననుకొంటున్నారు వారు చాలా ఎక్కువగా బాగా నేర్చుకునేటంత మేము వారికి నేర్పుతాము వారు అందరినీ సమానులుగా చేయవలెననుకుంటున్నారు కాబట్టి మేము వారికి కొంచెము కూడా వదిలిపెట్టము" *

మోర్ మరణానంతరం 14 సంవత్సరాల తరువాత రైతులు మళ్ళీ తిరుగుబాటు చేశారు ఇదే వారు చేసిన అంతిమ తిరుగుబాటు మరియు పెద్దఎత్తున చేసిన తిరుగుబాటు

---

* Robert crow y se ect work (1550 p p 133-43)

అప్పటి వరకు రైతులు కావాలనుకొంటున్న కమ్యూనిజాన్ని మత వ్యతిరేక చర్య అని నిందించడం జరుగలేదు కాని తమకు అపాయం పెరగడంతో సంపన్నులు స్వార్థరక్షణకు మతాన్ని కూడా నగ్నం చేసి రంగంలోకి ప్రవేశపెట్టవలసి వచ్చింది ప్రాచీన క్రిస్టియానిటీని సంస్కరించి ప్రొటెస్టెంట్ మతంగా రూపొందించారు దానితోపాటు పరంపరాగతంగా వస్తున్న ఇతర మూఢనమ్మకాలలాగా క్రిస్టియానిటీ బోధించిన పురాతన సామ్యవాద సిద్ధాంతాన్ని కూడా మిధ్యావిశ్వాసమన్నారు పాతకాలపు క్రిస్టియానిటీ ప్రకారం మఠాలుండేవి ఆ మఠాలల్లో క్రైస్తవ మతాన్ని ప్రచారం చేసే మఠాధిపతులు ఉండేవారు వారు కొంత వరకన్నా సాంఘిక జీవనాన్ని అంగీకరించేవారు వారు కూడా సాంఘిక జీవితం గడిపేవారు గృహస్థులయిన ఫాదర్లకు తమ పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన చింత ఉండేది ఇందుచేత వారు వ్యక్తిగత ఆస్తికి మద్దతునిచ్చేవారు వ్యక్తి స్వార్థము– వ్యక్తిగత సంపదకు ప్రాధాన్యత ఉండేది అందుచేత కమ్యూనిజమనే మాట ఆ కాలపు పాలకవర్గానికి చెడు అనిపించేది కమ్యూనిజాన్ని ప్రజాతంత్రాన్ని వ్యతిరేకించిన షేక్స్‌ఫియర్ స్పెన్సర్ అసమాజవాది లాంటివారు

**బెకన్ (క్రీ.శకం 1561-1626) యొక్క ఉటోపియా**

ఇపుడు ఎలిజబెత్ యుగం వచ్చింది ఇంగ్లాండు స్పెయిన్‌ను అణచివేసింది సంస్కరణలతో కూడుకొన్న క్రిస్టియానిటి విజయం పొందింది ప్రజలు స్వేచ్ఛా వాయువును పీల్చడం మొదలుపెట్టారు అనేక కొత్త విషయాలను కనిపెట్టడం భౌగోళిక అన్వేషణల పట్ల ప్రజలు ఆకర్షితులగుచుండిరి అలాంటి సమయంలో విజ్ఞానవేత్త తత్వవేత్త ఫ్రాంసిస్ బెకన్ జన్మించాడు అయన క్రొత్త "ఎట్‌లాంటిస్" అనే వేరొక ప్రసిద్ధ ఉటోపియాను గూర్చి ప్రచారం చేశాడు ఈ ఉటోపియాలో సైన్సు గూర్చి చేసినంత ప్రచారం ఆయన కమ్యూనిజ ఆర్థిక విధానాన్ని గూర్చి చేయలేదు బెకన్ కల్పించిన 'సులేమాన్ ఇంట్లో' విజ్ఞానవేత్తలు నిరంతరము క్రొత్త వైజ్ఞానిక సత్యాన్వేషణలో తత్పరులై ఉంటారు బెకన్ సంపదకు సంబంధించిన ఆర్థిక సామ్యవాదాన్ని ఒప్పుకునేవాడు కాదు ఆయన కల్పితం చేసిన రాజ్యానికి పాలకుడు రాజు అతను చాలా సమర్థుడు

## జర్మనీ, ఇటలీ దేశాలలో (క) ఆంద్రేయాయే కల్పించిన క్రిస్తానపురి

16వ శతాబ్దంలో ఆంద్రేయాయే (జర్మనీ) 'క్రిస్తానపురి చంపానెలా (ఇటలీ) సూర్యనగరి అనే రెండు ఉటోపియాలను గూర్చి వ్రాశాడు క్రిస్తానపురిలో ప్రతి శ్రామికుడు

తాను తయారు చేసిన వస్తువులను పబ్లిక్ ప్రదేశాలకు తీసుకువెళతాడు వాటిని విక్రయించి తనకు కావలసిన సరుకును పొందుతాడు ఉత్పత్తి చాలా పక్కాగా ఉంటుంది ఉత్పత్తికి బాధ్యులైన వారికి ఫలానా వస్తువుకు గిరాకి ఎలా వుంది? ఎంత ఉత్పత్తి చేయాలి అన్న విషయం ముందే తెలుసు వారు కావలసిన వస్తువుల సూచనను మేస్త్రీకి ఇస్తారు అక్కడ ఎవరి వద్దా డబ్బుండదు

**చంపానెలా రాసిన సూర్యపురి**

చంపానెల యొక్క సూర్యపురిలో కమ్యూనిజం అంతకు ముందున్న ఉటోపియా వారందరూ వర్ణించిన కమ్యూనిజం కన్నా చాలా పక్కాగా ఉంటుంది "ప్రతి వ్యక్తికి కావలసిన వస్తువు సంఘం నుండి లభిస్తుంది ఒక వ్యక్తికి ఉన్న హక్కు కంటే ఎక్కువ వస్తువులను సేకరించకుండా ఉండేటట్లు మేజిస్ట్రేటు పర్యవేక్షిస్తాడు అదే విధంగా అవసరమైన వస్తువు ప్రతి వ్యక్తికి లభించేటట్లు అతను చూచుకుంటాడు " సూర్యపురిలో పేద తనము గొప్పతనము లేదు "వ్యక్తిని నాశనం చేసే పేదతనం అతనిని తుచ్ఛుదు నీచుడు దొంగ వెనుక నుండి ఇతరులను నిందించేవాడు తిరుగుబోతు మిథ్యాభాషి అసత్యవాది తెలివి తక్కువ వానిగా చేస్తుంది సంపన్నత వారిని బద్ధకస్తులు విశ్వాసఘాతకులు దురభిమానులు మోసగాళ్లు తమనితామే గొప్ప పండితులుగా భావించే గర్విష్టులు స్నేహశూన్యులుగా చేస్తుంది "

కమ్యూనిజం వారిలోనున్న క్రియాత్మక శక్తిని తగ్గించదు సూర్యపురి వాసులు తమ పైతృక భూమి పట్ల చూపిస్తున్నంత ప్రేమ మనం ఈ ప్రపంచంలోని ఇతర ప్రదేశాలలో అధిక ప్రయాసపడినా కూడా చూడలేము

## 17వ శతాబ్దంలో సోషలిజం ఇంగ్లాండు

ఇందుకు ముందు శతాబ్దాల్లో జరిగిన సంఘర్షణల వలన పాలక వర్గం అన్యాయంగా అధికారాలను ఆర్జించిందని ప్రజలు భావించసాగారు అందుచేత ఏదో ఒకటి చేయడం తప్పనిసరి సాధారణ ప్రజలు తమ సాధారణ బుద్ధి బలంతో సత్యమార్గాన్ని చేరుకుంటున్నపుడు దానిని అపాయకర పరిస్థితి అని అనుకుంటే సంపన్నులు తమ తెలివితో సాధారణ ప్రజలను బోల్తా కొట్టించడం అన్నిటికంటే మంచి పద్ధతి ఈ పనిని 17వ శతాబ్దపు ఆంగ్లేయ తత్వవేత్తలు – హ్యూగో గ్రోశియస్ (క్రీ శకం 1583-1645) మరియు థామస్‌హాబ్స్ (క్రీ శకం 1583-1679)లు చేశారు

## వర్గస్వార్థాన్ని సమర్థించే థామస్‌హాబ్స్ (క్రీశకం 1588-1679)

హాబ్స్ అక్బరు జహంగీరు షాజహాన్‌ల సమకాలికుడు ఆ కాలంలో మనదేశంలో సాంఘిక చైతన్యం నిద్రావస్థలో ఉన్నది కాని అదే సమయంలో ప్రజల నుండి పాలక వర్గానికి సంభవించనున్న అపాయాన్నుండి వారిని కాపాడటానికి ఇంగ్లాండులో తత్వవేత్తలు రంగంలోకి ప్రవేశించారు పాలకవర్గ స్వార్థానికి సంభవించనున్న అపాయము గూర్చి మెంహదీ జౌనపురి యొక్క కమ్యూనిజ ఆలోచనలను మేము ఇంతకు ముందే వర్ణన చేసి ఉన్నాము మెంహదీ 16వ శతాబ్దంలో జన్మించాడు ఆయన ఆలోచనల మీద మజ్దకీయుల ప్రభావం పడినట్లు మనకు తెలుస్తుంది ఇస్లాం మత ప్రచార వ్యాప్తి చెందిన తరువాత మజ్దకీయుల సిద్ధాంతాలు చాలా ప్రాముఖ్యతను వహించాయి నేరవా బాగ్దాదులోని ఖలీఫాల కత్తి బలం కూడా మజ్దకీయులను కూడా అంతం చేయలేకపోయింది అలాంటి మజ్దకీయుల శక్తివంతమైన ఆలోచనల ప్రభావం మెంహదీపైన పడింది ఈ విధంగా మెంహదీ ప్రభావం సాధారణ ప్రజలలో కాకుండా ముస్లింలలోని కొంత భాగం పైనే పడుతుంది గ్రోశియస్‌లాగా హాబ్స్ కూడా వర్గ-పరిపాలనను న్యాయోచితమని నిరూపించడానికి సామాజిక ఒప్పందం* అనే సిద్ధాంతాన్ని బలపర్చాడు హాబ్స్ చెప్పిన విషయ సారాంశం ఇది- పాకృతిక దశలో సామ్యవాదం ఉన్నమాట నిజమే కాని మానవుని చెడ్డతనాలు శీఘ్రంగా పెరగసాగాయి అతనిలో లోభం ఉత్పన్నమయింది దాని వలన మానవులు ఒకరినొకరు నరుక్కోవడం చంపుకోవడం మొదలుపెట్టారు ఈ తగాదాల్లో అందరికంటే బలవంతులు మోసగాళ్ళ నిలువగలరు న్యాయము దయ సంకోచము అనే ప్రాకృతిక చట్టాలు ఈ విధంగా నిరుపయోగమైనవి మానవజాతి ముందు ఇపుడు రెండు మార్గాలున్నవి ప్రాకృతిక స్వేచ్ఛనయినా కలిగి ఉండటం లేక ఎవరిదయినా ఆధిపత్యాన్ని స్వీకరించడం మొదటి మార్గాన్ని ఎన్నుకుంటే ఎల్లప్పుడూ నరుక్కోవటానికి చంపుకోవడానికి సిద్ధంగా ఉండవలె రెండవ మార్గాన్ని ఎన్నుకుంటే శక్తి రక్షణ పొందుతారు మానవజాతి రెండవ మారాన్ని తద్వారా శాంతిని స్వీకరించింది కారణం జీవితానికి ఆత్మరక్షణకు సంబంధించిన కోర్కె మానవునికి జన్మతః ప్రాప్తించింది

ఈ నిర్ణయం తీసుకున్న తరువాత ప్రజలు ఒక ఒప్పందం చేసుకోకుండా ఏదో ఒక షరతు మీద తమ అధికారాలను ఒక వ్యక్తి (రాజు) లేక అనేక వ్యక్తుల సభ (ప్రజాతంత్రము)కు అప్పచెప్పారు తాము రాజు చేసిన చట్టాన్ని అంగీకరిస్తామని కూడా

---

* Soc al contract

ప్రతిజ్ఞ చేశారు హాబ్స్ అభిప్రాయం ప్రకారం ఈ ప్రతిజ్ఞ ఎంత బలవత్తరమైనదంటే- "ఒక రాజు గాని లేక నాయకుడు గాని తమ ఇష్టానుసారంగా ప్రాకృతిక నియమాలకు చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరించినప్పటికి ప్రజలకు ఆయనతో యుద్ధం చేసే అధికారం లేదు *

అధికారం ఈ విధంగా చేతులు మారడంతో ప్రాకృతిక దశ అంతమయ్యింది కృత్రిమ దశ ప్రారంభమయ్యింది ఈ కృత్రిమ దశలో మతం దేశం అన్న వ్యవహారం కంటే సంపద చాలా శక్తివంతమైన వ్యవహారమయ్యింది అసమానత నీది నాది అనే ఏర్పాటు ధోరణి ప్రారంభమయ్యింది అంటే ఒక వ్యక్తి తాలూకు వస్తువులను ఇతరులు ఉపయోగించే అధికారాన్ని కోల్పోవడం

ఈ విధంగా హాబ్స్ ఒక దెబ్బతో రెండు పిట్టలను కొట్టాడు ఆయన వ్యక్తిగత ఆస్తిని సమర్థించాడు మరియు నిరంకుశ రాచరికాన్ని సమర్థించాడు 30 జనవరి 1649న కిరీటంతో శోభిస్తున్న మొదటి చార్లెస్ శిరస్సు తెగి ధూళితో పడి దొర్లిన రోజున ఇంగ్లాండు దేశ తత్వవేత్త హాబ్స్ తన దేశ ప్రజల ఆలోచనా విధానాలు ఎలా ఉన్నవనే సంగతి తెలుసుకున్నాడు ఇది షాజహాన్ పరిపాలన మధ్యకాలంలో లేక నేటికి 15 తరాల ముందు జరిగిన సంగతి

హాబ్స్ లాంటి ఉద్దేశాలను కలిగిన జాన్ లాక్ (1632-1704)- ఆయన ఔరంగజేబు సమకాలికుడు ఆయన కూడా నిరంకుశ రాచరికాన్ని సమర్థించాడు దానితోపాటు ఆయన ఆటవిక దశలో నున్న సామ్యవాదాన్ని కూడా ఆమోదించలేదు ఆ కాలంలో కూడా వ్యక్తిగత సంపద ఉండేదని ఆయన అభిప్రాయం వ్యక్తిగత సంపదను సమర్థిస్తూ ఆయన ఈవిధంగా చెప్పాడు- "(అమెరికా దేశ) ఇండియన్స్ తమ ఆహారం కొరకు శ్రమించి సామాగ్రిని పోగుచేశారు ఈ విధంగా వారు ఆ ఆహార సామాగ్రిలో తమ స్వంతమైన దానిని కలిపారు " ఆటవిక దశలో వస్తువులకు ధర నిర్ణయింపబడలేదని చెప్పవచ్చు. శ్రమ ద్వారా ప్రాకృతిక దశలోనున్న వస్తువుల ధర 9 రెట్లు పెరుగుతుంది. శ్రమ ద్వారా సంపద మీద అధికారం ప్రాప్తమవుతుంది ఈ విధంగా భూమి మరియు ఇతర సంపద మీద మనుష్యుడు తన శ్రమను వెచ్చించి దానిని ఏ మేరకు ఉపయోగకరంగా చేయగలడో ఆ మేరకు ఆ సంపద అతనిది అవుతుంది అదిమ ప్రాకృతిక దశలో కూడా ఈ విషయం అంగీకరింపబడింది కాని శ్రమ ద్వారా వస్తువుల

* E ements of aws (Thomas IIoppes)

మూల్యాన్ని పెంచే లాక్ సిద్ధాంతం సమాజవాదానికి చాలా సహాయకారిగా నిరూపించబడింది ఇందుచేతనే ఒక వస్తువు తయారీలో శ్రమను వినియోగించని వ్యక్తి ఆ వస్తువు మీద ఎలాంటి అధికారాన్ని కలిగి ఉండదని ప్రజలు చెప్పసాగారు

ఖనక సామ్యవాదము (కమ్యూనిజం) క్రీ శకం 1651 ఆలివక్ క్రామ్‌వెల్ (1599–1658) గెలిచిన సమయంలో ఖనక పేరిట ప్రసిద్ధమైన ఒక చిన్న సామ్యవాద దళము వారు రాజు అంతముతోపాటు వర్గపాలనను కూడా అంతం చేయవలెనని గట్టిగా అడిగారు ఖనకుల నాయకుడు జెరార్డ్ వింసన్‌లేనే తన "స్వతంత్ర చట్టాలు (క్రీ శకం 1652) అనే గ్రంథంలో ఈ విధంగా వ్రాశాడు విజేత క్రామ్‌వెల్ ఆయన అనుచరులను కూడా అంతం చేయవలె మా భూమి మాస్వాతంత్ర్యం మళ్లీ మాకు లభ్యమయ్యేటట్లు చేయవలె ఎందుచేతనంటే నార్వేయులు మా పూర్వీకులను ఓడించారు అయితే వాళ్లు మా ఆంగ్లేయుల భూమిని వారి ఇష్టం వచ్చినట్లు లాక్కున్నారు మమ్మల్ని వారి బానిసలుగా చేశారు " విన్సన్‌లేన్ ఒక క్రొత్త సమాజానికి రూపకల్పన చేశాడు ఆ సమాజంలో భూమి క్రయం చేయటం విక్రయించటం ఉండవు దాని నుండి లభించిన ఫలితం కూడా అమ్మటం కొనటం జరగదు ఒకవేళ ఏ వ్యక్తి అయినా లేక కుటుంబంగాని ధాన్యం లేక ఆహార సామాగ్రి కావాలనుకుంటే వారు ధాన్యాగారము వద్దకు వెళ్లి ధనము చెల్లించకుండా దానిని తెచ్చుకోవచ్చు.

తన పేరుననుసరించి ఆయన తన సిద్ధాంతానికి త్రవ్వకాన్ని బాహ్య గుర్తుగా చేశాడు ఆయన ఒక పర్వతాన్ని తవ్వి ఎరువులు వేసి దానిని సారవంతమైన భూమిగా మార్చాడు ఆయన కథనం ప్రకారం– వర్తమాన పరిస్థితుల నుండి వెలుపలికి రావటానికి ఉపాయం త్రవ్వకం (ఖననం) నీవు బంజరు భూమిని త్రవ్వు ఈ పద్ధతి వలన నీవు పొందుతున్న లాభాలను చూచి ఇతరులు నీ సమాజంలోకి వచ్చి చేరతారు

**పీటర్ చంబర్‌లేన్ (1649)**

ఈయన ఉటోపియా రచయిత ఈయన తాను వ్రాసిన గ్రంథం నిరుపేదల వకీలు లో ఇలా వ్రాశాడు– "ఒక మనిషిని నిరుపేద అని ఎవ్వరూ అనకూడదు సంపన్నులు గనుక దయామయులైతే తమ వస్తువుల మీద పేదవారికి కూడా అనుభవించే హక్కును ఇస్తే పేదలు పేదలుగా ఉండరు సంపన్నుల వైభవం వారి మోసపు ప్రవర్తన వలన లభించిన విజయమనే బహుమతి దీనిని నాకు పేదలను దోచుకుని లేక పబ్లిక్కు సంపదను దొంగిలించి పొందారు "

## 18వ శతాబ్దంలో సోషలిజం

1) ఫ్రాన్సులో  ఔరంగజేబు సమకాలికుడయిన ఫ్రాన్సు రాజు లూయీ-14 (1643-1715) యొక్క దీర్ఘ పరిపాలనా కాలంలో ఫ్రాన్సు దేశ రాజ్య విస్తరణ జరిగింది ఆ సమయంలో బాగా శిస్తులు పెంచారు ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యింది వ్యాపారస్తులు దివాళా తీయసాగారు రైతులు బికారులవుచుండిరి ఈ కారణాల చేత ప్రజలలో రాజరికానికి వ్యతిరేకమైన భావాలు జాగృతమయ్యాయి

### వోల్టేయర్ (క్రీ.శకం 1694-1778) రూసో (క్రీ.శకం 1712-78)

ఆ కాలంలో భారతదేశంలో కూడా ఔరంగజేబు పరిపాలన లూయీ పరిపాలన లాగానే ఉండెడిది దిగ్విజయాలు మరాఠీలతో నిరంతర యుద్ధాలు ఇక్కడ కూడా ప్రజల ఆర్థిక స్థితిని అదేవిధంగా సర్వనాశనం చేసినవి కాని అసంతుష్టులయిన ఫ్రాన్సు ప్రజలు లూయీ - 14 తరువాత లూయీ -15 (క్రీ శకం 1715-1777) కాలంలో వాల్టెర్ రూసోలాంటి కలం మహారథంలను జన్మించి వారి కలం బలంలో ఒక అపూర్వమైన ప్రజా చైతన్యాన్ని జాగృతం చేశారు అదే కాలంలో హిందూదేశంలో ఔరంగజేబు వంశీయులు మాత్రం బలహీనులయిరి సమాజం చైతన్యవంతం అవటానికి బదులున పడ్డారు ఆ సమయంలో సర్దార్లకు తమ గొప్పలను చాటుకొనుటకు అవకాశం దొరికింది వోల్టేర్ తన గ్రంథంలో పేదల పట్ల సానుభూతి చూపించాడు కాని సాంఘిక స్వాతంత్ర్యం కోసం ప్రతి వ్యక్తి మానసిక స్వేచ్ఛను తనను తాను అధిక సంస్కారవంతునిగా చేసుకోవాలి అని నొక్కి వక్కాణించాడు ప్రజల సంఘటిత శక్తిని అప్పుడు కూడా ఆయన గ్రహించలేకపోయాడు రూసో తన కాలపు మేధావి వర్గాన్ని బాగా విమర్శించాడు ఆ కాలపు ప్రభుత్వ విధానాన్ని ఎత్తివేయవలసిన అవసరాన్ని గట్టిగా బలపర్చాడు ఆయన అభిప్రాయం ప్రకారం వ్యక్తిగత సంపద దోపిడీ కొరకే మరెందుకూ కాదు దోపిడీని తొలగించి ప్రకృతి వడిలోకి తిరిగి వెళ్లినపుడే స్వర్ణయుగం రాగల్గుతుంది ప్లాసీ యుద్ధానంతరం వారెన్ హేస్టింగ్సు కాలం వరకు ఈస్టిండియా కంపెనీ భారతదేశం మీద తన క్రూర దోపిడీ పాలనను విస్తరింప చేయటం దానిని సుస్థిరం చేస్తున్న కాలం నాటి రచయితల్లో రూసో ఒక గొప్ప రచయిత అదే కాలంలో మన సాహిత్యంలో క్రొత్తగా ప్రబంధకావ్యాలు ప్రారంభమయినవి మనము చెప్పుకో తగినది భక్తులలో కొంతమంది యోగులు ప్రపంచ శక్తిని అంటే ప్రజాశక్తిని దానితోపాటు పేదల శక్తిని కూడా మరిపింపచేసి ప్రజలకు నిర్గుణ బ్రహ్మను గూర్చి ఆయన ప్రేమను గురించి చెప్పారు దీనికంతటికీ కారణం మన సమాజం గతి శూన్యమవ్వటమే

## మొదటి ఫ్రెంచి విప్లవం (1793)

కత్తికంటే కలం ఎక్కువ శక్తివంతమయినది అదే కాలంలో దాని శక్తి కనిపించక పోయినా భవిష్యత్తులోనయినా దాని శక్తి కనపడుతుంది వల్టేర్ రూసో రచనలను ప్రజలు బాగా చదివి మననం చేసుకున్న తరువాత ముందడుగు వేయకుండా ఉండలేరు ఈ చిరస్మరణీయులిరువురూ క్రీ శకం 1778లో మృతి చెందారు వారి మరణానంతరం 15 సంవత్సరాలకు (క్రీ శకం 1793లో) మనం ఫ్రెంచి దేశ మొదటి విప్లవాన్ని చూశాము ఈ విప్లవ ఫలితంగా జమీందార్ల రాజు ఇక ఉండదు సమానత్వం స్వాతంత్ర్యం సౌభ్రాతృత్వానికి ప్రాముఖ్యత ఇవ్వడంతోపాటు పట్టణాలలోని వ్యాపారులు మరియు మధ్య వర్గం వారి పలుకుబడి బాగా పెరిగింది చట్టం దృష్టిలో మానవులందరూ సమానులయ్యారు కాని సంపద సంబంధాలు వ్యక్తిగత ఆస్తిని ఉద్భవింప చేయలేవు ఈ విధంగా సాంఘిక అసమానత్వం అనే ప్రధాన కారణం అలాగే ఉంది యంత్రాలను ఎక్కువగా ఉపయోగించటం వలన శ్రామికులలో నిరుద్యోగ సమస్య పెరిగింది పని గంటల కాలాన్ని ఎక్కువ చేశారు వేతనాన్ని తగ్గించారు ఉటోపియాకు సంబంధించిన స్వాప్నిక జగత్తులో విహరించడం మాని ప్రజలు ఉత్సాహంగా వాడి అయిన ఆయుధాలను స్వీకరించారు కాని విప్లవం ద్వారా ఒక అల్ప సంఖ్యాకులకు బదులుగా రెండవ అల్ప సంఖ్యాకులు మోసము చేస్తే ప్రజలలో నిరుత్సాహం నిరాశరావడం తప్పనిసరి

## బాబూఫ్ (1764-97) జీవిత చరిత్ర

ప్రథమ ఫ్రెంచి విప్లవం రగిల్చిన క్రాంతిని ముందుకు తీసుకు వెళ్లిన ఫ్రాంసిస్ నోయల్ బాబూఫ్ పూర్ణ సమానత్వం కావాలనుకునే కమ్యూనిస్టు సిద్ధాంతాలను అంగీకరించేవాడు అవకాశవాద సోషలిస్టు ఆలోచనలకు పోషకుడు కాదు ఫ్రెంచి విప్లవం జరిగిన కాలంలో అతను 29 సంవత్సరాల యువకుడు కొంత కాలం చిన్న ప్రభుత్వ ఉద్యోగాలు చేసిన మీదట ఆయన విప్లవ ఉద్యమాలలో పాల్గొనసాగాడు ఆయన ప్రజల ట్రిబ్యూన్ అనే పత్రికను నడిపాడు బహుశా అదే మొట్టమొదటి సామ్యవాద పత్రిక ఆయన నాగరిక సమాజము అని చెప్పబడే వారిని ప్రతిఘటించాడు అందుకని ఆయనను జైలులో పెట్టారు జైలు నుండి విడుదలయిన తరువాత పెట్టుబడిదారీ గవర్నమెంటును తొలగించి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి ఒక రహస్య దళాన్ని సంఘటిత పరిచాడు ఇందులో ఆయనకు చాలా విజయం చేకూరింది 1796వ సంవత్సరం వరకు తిరుగుబాటులో పాల్గొనుటకు 17 000 మంది వ్యక్తులు తయారయ్యారు కాని తిరుగుబాటు జరుగనున్న సమయానికి ముందే

వారిలోని ఒక వ్యక్తి ప్రభుత్వానికి ఈ సమాచారాన్ని అందించాడు బాబూఫ్ మళ్లీ పట్టుబడ్డాడు 33 సంవత్సరాల ప్రాయమదు అయనకు ఉరి శిక్ష విధించారు

11) ఆయన సిద్ధాంతాలు బాబూఫ్ యొక్క ఆలోచనలు ఈ విధంగా ఉండేవి - సమాజ లక్ష్యం అందరికీ సుఖ సంతోషాలు చేకూర్చటం ఈ సుఖ సంతోషాలు సమానత్వం మీదనే ఆధారపడి ఉంటాయి బాబూఫ్ అనుచరులందరూ తమలో తాము సమానులుగా భావించేవారు సమానుల రహస్య సమితి చేసిన ప్రకటనలో ఈ విధంగా చెప్పారు-"ప్రకృతి ప్రతి మనిషికి అన్ని సుఖాలను అనుభవించడానికి సమాన హక్కులను ఇచ్చింది * నియమానుసారం మానవుడు నడుచుకోక పోవటం వలన సమాజంలో చెడులు అత్యాచారాలు యుద్ధాలు జరుగుతున్నవి " బాబూఫ్ పథకంలో క్రమంగా సంపదను జాతీయకరణ చేయవలెనని చెప్పబడి ఉన్నది మొట్టమొదట మండల సంస్థల సంపతను జాతీయం చేయవలె దాని తరువాత వ్యక్తుల సంపదను మరణానంతరం ప్రతి వ్యక్తి సంపదను ప్రభుత్వ సంపదగా పరిగణించవలెను పాతతరం సంపద తరువాతి తరంలోని ఏ వ్యక్తికి కూడా వారసత్వముగా లభించదు ఈ విధంగా 50 సంవత్సరాలలో యావత్తు సంపద దేశానికి చెందుతుంది అపుడు ప్రజలతో ఎన్నుకోబడిన వ్యవస్థాపకుల పర్యవేక్షణలో వస్తువుల ఉత్పత్తి జరుగుతుంది వ్యక్తి అవసరాలను బట్టి వస్తువుల పంపిణీ చేయబడుతుంది వ్యవస్థాపకులు శ్రామికులు ఒకరి స్థానంలో ఇంకొకరు మారతారు దీని వలన అధికార కోరిక ఉండదు సమాజం కొరకు ఉపయోగకరమైన పనులు చేసేవారే ఓటు హక్కును వినియోగించుకోగలరు పిల్లలను తల్లిదండ్రుల నుండి వేరుచేసి వారికి బాల్యంలోనే కమ్యూనిస్టు జీవితానికి సంబంధించిన శరీర శ్రమతో కూడిన విద్య ఇవ్వవలెను సాంఘిక విజ్ఞానవిషత్వం వాళ్ళ పాఠ్య క్రమంలో ఉండవలెను వయస్సు, స్త్రీ పురుష భేదము మినహా విలాస వస్తువులు పంపిణీలో ఎలాంటి తేడా ఉండకూడదు

## ఇంగ్లాండులో పెట్టుబడిదారీ పరిపాలన స్థాపన

ఇంగ్లాండులో ప్రథమ చార్లెస్ హత్య తరువాత క్రీ శకం 1649లో తిరుగుబాటు జరిగితే దానికి 150 సంవత్సరాల తరువాత ఫ్రాన్సులో తిరుగుబాటు జరిగింది. క్రామ్‌వెల్ విప్లవానికి ముందు అక్కడ ఒక బలమైన మానసిక సంసిద్ధత జరుగలేదు కాని ఫ్రెంచి విప్లవంలో ఆ సంసిద్ధతకు ఒక విశిష్టమైన పాత్ర ఉంది ఆర్థిక కారణాలు ప్రతి మార్పుకు ఒక ముఖ్య కారణాలు క్రామ్‌వెల్ లేవతీసిన విప్లవంలో క్షీణమైన సామ్యవాద పిలుపు వినబడింది కాని ఫ్రెంచి విప్లవ సమయంలో రూసో వాల్టైర్‌ల సింహగర్జన దేశం

నలుమూలలా ప్రతిధ్వనిస్తుండేది వాస్తవిక స్వాతంత్ర్యం సమానత్వం సౌభ్రాతృత్వం స్థాపితమవలేదు అయినప్పటికీ ఫ్రెంచి విప్లవం వలన సంప్రదాయం ప్రకారం నడుచుకునే దేశాల్లో అలజడి కలిగిందని చెప్పవచ్చు

సమానత్వపు అభిప్రాయము క్రామ్‌వెల్ స్థాపించిన వర్తక రాజ్య స్థాపనతో పాటు ఇంగ్లాండులో అణిగిపోలేదు ఇపుడు పెద్ద తుపాకులు గర్జించుటలేదు కాని లోలోపలే నివురుగప్పిన నిప్పులాంటిది ఏదో ఒకటి ఉంది అంటే ప్రజలు ఒకరకమైన బాధను అనుభవిస్తున్నారు అందుచేత కవి పోప్ (క్రీ శకం 1678-1744) ఈ విధమైన పద్యం వ్రాశాడు -

"భగవంతుని ప్రథమ చట్టము ఒక వ్యవస్థ

కొంతమంది ఇతరులకంటే ఎప్పుడూ గొప్పవారుగానే ఉంటారు

అధిక ధనవంతులు అధిక తెలివికలవారు ఎప్పుడూ ఉంటూనూ ఉంటారు "

పోపు తాను వ్రాసిన పద్యము వల్ల సంతోషం పొందటమేగాక వ్యక్తిగత ఆస్తి మరియు రాజరికాన్ని సమర్థిస్తూ గద్యము వ్రాయటానికి తన కలాన్ని చేపట్టాడు

ఇంగ్లాండు దేశీయుడైన వారన్ హేస్టింగ్సు కేసులో హిందూ దేశములో దోచుకోబడిన ధనవంతుల హృదయ విదారక కృత్యాలను చిత్రించిన చిత్రకారుడు చాలా గొప్పవాడు అని అనుకున్నాడు తరువాత ఆయన వాటికి అంటే సమానత్వము మున్నగు వాటికి వ్యతిరేకి

బ్లాక్‌స్టోన్ (1723-1780) రాజ్యాంగ విద్వాంస పండితుడు మరియు ఆడమ్‌స్మిత్ (1723-1790). అర్థశాస్త్రజ్ఞుడు వాల్టేర్ రూసో వారన్ హేస్టింగ్సు ఫ్రెంచి విప్లవ సమకాలికులు వారు తమ ప్రతిభలను సామ్యవాద (కమ్యూనిస్టు) ప్రభుత్వాన్ని తన్ని పారద్రోలటానికి ఉపయోగించారు శ్రమ నుండి సంపద ఉద్భవిస్తుంది వ్యక్తిగత సంపద కల్గిన వాళ్లు తమ సంపద ద్వారా వస్తువులను ఎక్కువ ఉత్పత్తి చేస్తారు వాటి ఉత్పత్తిలో మేలు రకమైన పనిముట్లను ఉపయోగించి అతి చక్కగా తయారు చేస్తారు అందుచేత వస్తువుల తయారీలో కార్మికుడు ఏవిధంగా యజమాని అవుతాడో అదే విధంగా ధనికుడు కూడా యజమాని అవుతాడు ఈ సంపదను సంరక్షించడానికి మనకు నాగరికులచేత ఏర్పర్చబడిన ప్రభుత్వ అవసరం ఉన్నది

ఫాదరు రాబర్ట్ వాలెస్ ఈ శతాబ్దంలోనే జన్మించాడు ఈయన కూడా వ్యక్తిగత సంపదకు వ్యతిరేకంగా పిలుపునిచ్చాడు ఈయనతోపాటు ఫాదరు మాల్థస్ కూడా

పెరుగుతున్న జనాభాను అరికట్టవలెనని చెప్పాడు ఈ సిద్ధాంతం ద్వారా వాలెస్ సామ్యవాద సమాజాన్ని శారీరకంగాను ఆర్థికంగాను శక్తివంతం చేయాలనుకున్నాడు అదే సమయంలో మాల్థస్ పెరుగుతున్న జనాభా నిరుద్యోగానికి కారణమని చెప్పి పెట్టుబడిదారీ విధానాన్ని ఈ దోషం నుండి విముక్తి చేయటం మరియు పనిచేయని చదువుకున్న ఉద్యోగస్తులకంటే శ్రామికులను అయోగ్యులని చెప్పి వారికి సంతాన నిరోధక శిక్షణనిచ్చి పనిదొంగల సంతానాన్ని పెంచాలనుకున్నాడు

**టామస్ స్పెన్స్ (1750-1814)**

18వ శతాబ్దంలో (సామ్యవాద) పిలుపు కొంచెం క్షీణించింది ఈ శతాబ్దంలోనే భారతదేశ బంగారు బాతులు ఇంగ్లాండు చేతుల్లోకి వచ్చాయి ఈ దేశంలో చేసిన అంతులేని ధన దోపిడీ వలన ఇంగ్లాండు నౌకా వ్యాపారులు సంపన్నులయ్యారు 1760 తరువాత క్రొత్త అన్వేషణలు జరగటం మొదలయ్యింది దీనితోపాటు పారిశ్రామిక విప్లవం క్రొత్త యుగానికి నాంది పలికింది క్రీ శకం 1806లో కూలీలకు కూలి బాగానే గిట్టేది పని కూడా బాగానే దొరికేది నిరుద్యోగం వేతన నీచం (అంటే చాలీచాలని కూలి ఇవ్వడం) 19వ శతాబ్దంలో ప్రారంభమయ్యింది పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పటికీ ఎదురుగా కనిపించే ఆర్థిక అసమానత్వము మరచిపోలేనంత ఎక్కువగా ఉండేది టామస్‌స్పెన్స్ స్కాట్లాండులో స్కూలు మాస్టరు ఆయన క్రీ శకం 1775లో (అపుడు రూసో వాల్టేర్ ఇంకా బ్రతికే ఉన్నారు హేస్టింగ్సు శాసకుడుగా ఉండేవాడు ) న్యూకాసిల్ ఫిలాసఫీ సభలో ఒక వ్యాసాన్ని చదివాడు థామస్‌హాబ్స్ చెప్పిన సామాజిక ఒప్పంద సిద్ధాంతాన్ని ఆమోదించుతూ ఆయన ఇలా అన్నాడు- వ్యక్తిగత సంపద ఒప్పందం ద్వారా స్థాపితమయ్యింది అది నిజమే కాని ప్రతి తరంలో ఒప్పందం కొత్తగా చేసుకుని దానిని ఆమోదించవచ్చు కదా తమ తరువాత రాబోయే తరాల భవిష్యత్తును మొదటే బంధించే హక్కు ఏ సమాజానికి ఏ వ్యక్తికి లేదు ఏమిటి ప్రతి తరంలోను ఇదేవిధంగా ఒప్పందం క్రొత్తగా చేసుకున్నారా? అని స్పెన్స్ అడిగాడు గుర్తింపు లేనట్లయితే ఒప్పందానికి కాలగతి పట్టినట్లే లాక్ తర్కము అంటే శ్రమ ద్వారా సంపద మీద యాజమాన్యాన్ని పొందటాన్ని బలపరుస్తూ ఆయన ఈ విధంగా చెప్పాడు- పెట్టుబడిదారుల విషయంలో వారు కూడా కొంత శ్రమించారనే విషయాన్ని ఒప్పుకోవచ్చు కాని కూర్చుని శిస్తును వసూలు చేసుకుని ఖుషీగా జీవితాన్ని గడిపే జమీందార్లు (చోళ్లు గోధుమలు) ఉత్పత్తిలో ఎంత శ్రమను వినియోగించారు? స్పెన్స్ ఒక రకమైన పన్నును విధించాలనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు భూమిని తీసేసుకుని

ఒక ప్రాంతంలో ఉండే ప్రాంతాధికారికి ఇవ్వవలె ఆ ప్రాంతాధికారి మామూలు శిస్తు రేటుకు ఆ భూమిని రైతులకు ఇవ్వవలెను ఈ ఒక్క పన్ను మినహా ఇంకా ఏ పన్ను వసూలు చేయరాదు కొన్ని సంవత్సరాల తరువాత క్రీ శకం 1801లో స్పెన్స్ ఈ విధంగా చెప్పాడు- ప్రజల వాస్తవిక వర్గ సంఘర్షణ ఒక ప్రత్యేకమైన ప్రభుత్వాన్ని స్థాపించటానికి కాదు కాని ధనం పోగవటం వలన (కొంతమంది దగ్గర) తగిలే గాయాల్నుండి మనన్ని రక్షించే సమాజం కొరకు ఈ ధనం వలననే కొంతమంది ధనవంతులు పాషాణ హృదయముతో నరపిశాచాలయ్యి జాతినంతటినీ ఆకలితో మాడ్చుతున్నారు *

స్పెన్స్ చిన్న చిన్న కరపత్రాలను వ్రాసి వాటిని రోడ్లమీద అమ్ముతుండేవాడు ఈ విధంగా అమ్మటం తోటి ఫిలాసఫర్లకు చాలా సిగ్గుచేటుగా ఉండేది ఈ కారణం చేతనే విద్యార్థులు కూడా ఈయనను వదలి వెళ్లేవారు ప్రభుత్వ చర్యలను ఆపించినందుకు ఈయన ఎన్నోసార్లు జైలుకు వెళ్లాడు పీల్చు వచ్చింది కాని తన బాధలను లెక్క చేయక చచ్చేక్షణం వరకు ఆయన తన ప్రచారాన్ని కొనసాగించాడు

### విలియం ఒగిల్వీ (1836-93)

ఈ శతాబ్దంలోనే అబర్డీన్‌లో ప్రొఫెసరున విలియమ్ ఓగిల్వీ జన్మించాడు ఆయన జమీందారీ విధానానికి బద్ధ శత్రువు "అనేక యుగాల నుండి మానవ జాతి సుఖాన్ని అపహరించడం మరియు సుఖాన్ని పరిమితం చేయటం ఈ జమీందారీ పద్ధతి చేసినంత ఎక్కువగా రాజుల స్వేచ్ఛాచారము పురోహితుల మోసము వకీళ్ల ఇంద్రజాలము కలసి కూడా చేయలేదు * కాని ఓగిల్వీ శీఘ్రంగా చేసిన మార్పును ఒప్పుకోడు అంటే మార్పు క్రమేపీ కావాలంటాడు

### టామస్ పెన్ (క్రీ.శకం 1737-1809)

ఇతను కూడా వ్యక్తిగత అధికారాలలో జోక్యం చేసుకునే జమీందారీ విధానాన్ని విమర్శించాడు భూమి సమాజానిది ఇందుచేత సమాజానికి తన భూమి నుండి 1/10వ వంతు ఆదాయ భాగము శిస్తు రూపంలో లభించాలి సమాజము భూమిని సమాజానికి ఇచ్చిన కారణంగా తమకు ప్రకృతి అందించిన అధికారాన్ని పోగొట్టుకున్న

---

* Thomas spence pes orer of soc e y o ts norma sta e ( 807)

* Og ve essays on the rıght of property n hand ( 78

వ్యక్తులకు దానిని అంటే శిస్తు రూపేణా వచ్చిన ధనాన్ని పంచి ఇవ్వవలెను పైన చెప్పిన ఈ విషయాన్ని ఖండిస్తూ స్పెన్స్ ఈ ఒక్క ముక్క కోసం ప్రజల జన్మ సిద్ధ అధికారాన్ని అమ్మి వేయవలసి వస్తుందని చెప్పాడు

**విలియమ్ గాడ్విన్ (క్రీ.శకం 1793)**

పైన చెప్పిన సంస్కర్తలే కాకుండా విప్లవాత్మక ఆలోచనలు కల్గినవారు కూడా ఈ శతాబ్దంలో జన్మించారు విలియమ్ గాడ్విన్ వారిలో ఒకడు ఆయన "రాజ్యాలకు సంబంధించిన న్యాయము" అనే గ్రంథాన్ని వ్రాశాడు దీని వలన క్రీ శకం 1793లో ఫ్రెంచి విప్లవంతోపాటు ఆయన చాలా ప్రఖ్యాతుడయ్యాడు ఈ పుస్తకంలో ఆయన ప్రభుత్వాన్ని విమర్శించాడు ప్రభుత్వ పశుబలం హింస నుండి పుట్టింది అన్యాయంపై ఆధారపడిన సంస్థలను రక్షించి అది చెడులను ఇంకా బలపరుస్తుంది అది అసమానతలను బలపరుస్తుంది పరిపాలనా సంకెళ్లలో మనుష్యుణ్ణి బంధిస్తుంది ప్రభుత్వం చెడ్డది సమాజము స్వాభావికమైనది ప్రభుత్వం దుర్గుణాల నుండి ఉద్భవించింది సమాజం మన అవసరాల కోసం ఉద్భవించింది వ్యక్తిగత సంపదను ఎత్తివేయవలెను " ప్రతి వ్యక్తికి తన అవసరాలకు అనుగుణంగా జీవిత అవసరాలకు అవసరమైన సామాగ్రి లభించవలెను ఇటువంటివి ఎన్నో విషయాలు ఆయన ఆ గ్రంధంలో వ్రాశాడు

## 10వ అధ్యాయము

# మార్క్స్ ముందున్న 19వ శతాబ్దపు సోషలిజం

### మార్క్స్ ముందున్న 19వ శతాబ్దపు సోషలిజం (క్రీ.శకం 1800-40)

మొదటి ఫ్రెంచి విప్లవం సామంతవాదాన్ని తొలగించి పెట్టుబడిదారీ విధాన ఆధిపత్యాన్ని స్థాపించినప్పటికీ దీనికి ప్రేరణ మాత్రం సామ్యవాద ఆలోచనల నుండే వచ్చిందని మేము ఇంతకు ముందే వ్రాశాము ఈ విప్లవకారుల మనస్సు మార్పు లేక హృదయ పరివర్తన త్రోవను ఎన్నుకోలేదు బలాన్నాధారంగా చేసుకుని మనుగ సాగిస్తున్న ఒక వర్గ శాసనాన్ని వేరొక వర్గం ద్వారా తొలగించాలనుకున్నారు ఇందులో వారు విజయం సాధించలేకపోయారు కాని బహు సంఖ్యాకుల శ్రేయస్సు పేరిట అల్ప సంఖ్యాక వ్యాపారులు మరియు పెట్టుబడిదారుల చేతుల్లోకి పాలనా యంత్రాంగం చేరుకుంది ఈ పరాజయం వలన సోషలిజం ఆలోచనా సరళి మరలా ఇంకొక్కసారి హృదయ పరివర్తన - ఉటోపియా వాదము వైపుకు వెళ్లింది ఏంగిల్స్ మార్క్స్ 19వ శతాబ్దపు మధ్యలో శ్రామిక వర్గ సంఘర్షణ శక్తి ద్వారా విజయం కల్గుతుందన్న ఆశను రేకెత్తించే వైజ్ఞానిక సోషలిజ సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వనంత కాలం ఈ దుస్థితి కొనసాగింది

## ఫ్రాన్సులో

వాల్టేర్ రూసో మరియు విప్లవం ప్రవహింప చేసిన ఆలోచనా సరళి వలన ప్రభావితమయిన ఫ్రెంచి మేధావులు సోషలిస్టు సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్లారు అటువంటి వారిలో సెంట్ సైమన్ ఫూరియే ముఖ్యులు

### సెంట్ సైమన్ (1760- 1825)

**జీవిత చరిత్ర** కేంట్ హెనరీ సెంట్ సైమన్ ఫ్రాన్సులో డ్యూక్ వంశంలో జన్మించాడు కాని తండ్రితో పోట్లాడినందుకు అయన 5 లక్షల ఫ్రాంకు ఆదాయము

వచ్చే తన సంపదను వదులుకున్నాడు దీనిని గూర్చి ఆయన ఈ విధంగా వ్రాశాడు- "నేను ధనాన్ని సెంట్ సైమన్ డ్యూక్ పదవిని పోగొట్టుకోవలసి వచ్చింది కాని నేను దాని యశస్సు ఆకాంక్ష వారసుడ్ని తన భవిష్యత్తు ఎక్కడ తెరమరుగు అవ్వకుండా ఉండటానికి ఆయన తన మిత్రునికి ఒక ఆజ్ఞ ఇచ్చాడు ఆ ఆజ్ఞ ప్రకారం అతను రోజు ప్రొద్దునే పిలుపునిచ్చేవాడు - 'కేంట్ మహాశయా లేవండి మీరు ఒక మహాకార్యము నెరవేర్చవలసి ఉన్నది "

అమెరికా సంయుక్త రాష్ట్రము స్వాతంత్ర్యము కొరకు ఇంగ్లాండుతో యుద్ధము ప్రారంభించింది ఆ సమయంలో సైమను వయస్సు 19 సంవత్సరాలు ఆయనను స్వాతంత్ర్యవాదుల తరపున యుద్ధములో పాల్గొన్నాడు మార్క్‌ట్వేన్‌ను ఎదురించటంలో ఆయన చాలా వీరత్వాన్ని చాతుర్యాన్ని చూపించాడు మరల 23 సంవత్సరాల ప్రాయమప్పుడు ఆయన ఫ్రాన్సు వచ్చినపుడు ఆయనకు కర్నల్ హోదానిచ్చి సైన్యంలో ఉద్యోగమిచ్చారు కాని ఆయనకు ఆ ఉద్యోగమంటే ఇష్టం లేదు ఆయన సైన్యంలోని ఉద్యోగాన్ని వదలి రాజకీయాలలో పాల్గొనడం మొదలు పెట్టాడు

ఫ్రెంచి విప్లవంలో ఆయన పాల్గొన్నాడు ఒక స్థానిక కమ్యూన్‌కి ఆయన ప్రధానిగా ఎన్నికయ్యాడు ఆయన తన కేంట్ పదవిని త్యజించుతూ నాగరిక పదవి దానికంటే గొప్పదని ప్రకటించాడు కాని కేంట్ పేరు కారణంగా ప్రజల సందేహము తొలగిపోలేదు ఆయన ఉనికి అపాయమని తలచిన గవర్నమెంటు ఆయనను 11 నెలలపాటు జైలులో పెట్టింది

జైలు నుండి విడుదలయిన తరువాత ఆయన భూమిని కొని అమ్మే కార్యక్రమం చేపట్టి ధనం కూడబెట్టాడు మళ్లీ గంభీర అధ్యయనం చేయసాగాడు క్రీ శకం 1803లో 43 సంవత్సరాల ప్రాయమపుడు ఆయన ఒక రచయితగా ఒక సంస్కర్తగా పని మొదలు పెట్టాడు దాన్ని తన జీవిత కాలం వరకు కొనసాగించాడు ఆయన దగ్గర ఉన్న ధనం అయిపోయింది ఆరోగ్యం పాడయ్యింది కాని ఆయన నమ్మకం ఈ విధంగా ఉండేది- "మానవత్వానికి స్వర్ణయుగం ఎంతో దూరంలో లేదు అది రానున్నది సాంఘిక వ్యవస్థను పూర్తి చేసిన తరువాత అది వస్తుంది మన పూర్వీకులు దానిని చూడలేదు గాని మన పిల్లలు ఒక రోజున దానిని చూస్తారు " ఒకసారి ఆయన తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వచ్చింది అందుచేత తన కోసం కాకుండా తన గ్రంథాన్ని ప్రచురించటానికి కొంత మంది ప్రముఖ వ్యక్తులకు ఈ విధంగా వ్రాశాడు- "నేను ఆకలితో చస్తున్నాను 15 రోజుల నుండీ నేను రోజుకు ఒక రొట్టె తింటూ నీళ్లు త్రాగి నా జీవితాన్ని గడుపుకుంటున్నాను నేను (చలికాలంలో) వెచ్చదనానికి నిప్పువేడి లేకుండా

పనిచేస్తున్నాను బట్టలు మినహా నేను మిగతా వస్తువులన్నింటినీ అమ్మివేశాను వాటిని కూడా నేను నాకాఫీ ఖర్చుల కోసం దాచి ఉంచాను నేను నా పనిని కొనసాగించేటందుకు సహాయం వేడుకుంటున్నాను

**సెంట్ సైమన్ ఆలోచనలు** విజ్ఞానము పరిశ్రమలు మేధావులు కూలీల సహకారం నవ సమాజ నిర్మాణానికి చాలా అవసరం మేధావుల నాయకత్వాన్ని ఆయన బలపరిచాడు దీని కోసం ఆయన శాంతి సహకారం కావాలని నొక్కి వక్కాణించేవాడు విప్లవం వత్తిడి అవసరం లేదు అని తెలియచెప్పి ప్రజలను సోషలిజం వైపుకు మళ్లించవచ్చు. సెంట్‌సైమన్ తన క్రొత్త క్రిస్టియానిటీ అనే గ్రంధంలో చర్చిని (క్రిస్టియన్ సంప్రదాయాన్ని) భగవంతుడే స్థాపించాడు కాబట్టి చర్చి ఫాదర్లను గౌరవించవలెనని వ్రాశాడు

ఆయన సోషలిస్టు కార్యక్రమం ఈ విధంగా ఉండేది- "పరిశ్రమలను వ్యక్తి దగ్గర నుండి తీసుకుని సమాజం ఆధిపత్యంలో ఉంచవలెను విలాస వస్తువులను వ్యక్తిగత సంపదలాగా ఉండనివ్వవచ్చు. ప్రతి ఒక్కడు తన శక్తి కొలది పనిచేయవలెను అతను చేసిన సేవను బట్టి అతనికి పారితోషికము లభించవలెను ఉత్పత్తి నిర్వహణలో సైన్యంలో మాదిరిగా చిన్న ఆఫీసర్లు పెద్ద ఆఫీసర్ల ఆధీనంలో ఉండవలెను సమాజంలో ఎవరు ఎంత సేవ చేస్తున్నారు వారికి ఎంత పారితోషికం ఇవ్వవలెనన్న విషయం ఉన్నతాధికార్లు నిర్ణయిస్తారు ఈ ఆఫీసర్ల ఎన్నిక ఎలా జరగాలనే విషయంలో సెంట్‌సైమన్ ఏమీ చెప్పలేదు విప్లవ సమయంలో జరిగిన తీవ్ర హింసాకాండ వల్ల ప్రజా నియంత్రణ వల్ల ఆయన భయపడి ఉండవచ్చు. ప్రతిభావంతులు మంచి మనుష్యులు స్వయంగా పైకి వస్తారన్నది ఆయన అభిప్రాయం ఆయన వారసత్వాన్ని రద్దు చేయటానికి ఇష్టపడేవాడు

## ఫూరియే (క్రీ.శకం 1772-1873)

**జీవిత చరిత్ర** చార్లెస్ ఫూరియే సెంట్ సైమన్ లాగా సామంత వంశంలోకాక ఒక అతి సామాన్య కుటుంబంలో జన్మించాడు ఫూరియే సెంట్ సైమన్ లాగా మంచి కోర్కె సానుభూతి ఆవేశానికి ఇచ్చిన దానికంటే విజ్ఞానము ఫిలాసఫీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు ఆయన తండ్రి ఒక సామాన్య దుకాణదారుడు స్కూలులో ఆయన చురుకైన బాలుడు విద్యాభ్యాసము తరువాత ఆయన వ్యాపారం చేయసాగాడు కాని అందులో ఆయన ఎక్కువ రాణించలేదు ఆయన 5 సంవత్సరాల బాల ప్రాయంలో ఉన్నప్పుడు కొనుగోలుదారుకు అసలు ధర చెప్పినందుకు గాను ఆయన చీవాట్లు తిన్నాడు 19

సంవత్సరాల ప్రాయంలో ఆయన ఒక వ్యాపారస్తుని దగ్గర పని చేస్తున్నపుడు ఒకసారి యజమాని ఆజ్ఞ ప్రకారం బియ్యపు కొరత వల్ల బియ్యము ధర పెరిగి యజమానికి లాభం వచ్చేటందుకుగాను అతను బియ్యపు బస్తాలను నీళ్లలో పారవేయవలసి వచ్చింది పెట్టుబడిదారీ విధానపు ఈ రెండు చెడులు అబద్ధము వృథాపరచటం- ఫూరియే మనస్సు మీద చాలా ప్రభావాన్ని కలుగజేసినవి ఆయనను పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేక క్యాంపులోకి లాక్కొచ్చి పడవేసినవి

**ఆలోచనలు** సామాన్య ప్రజల మీద ఆయనకు పెద్ద నమ్మకం లేదు తన గంభీర సూక్ష్మ అభిప్రాయాలను విని కొంతమంది ధనికులు ఆ వైపుకు ఆకర్షితులయితే ఆచరణలో తన సోషలిజం నిజాయితీని చూపించి ప్రజలను ఆ వైపుకు ఆకర్షించగలనని అనుకునేవాడు ఒకసారి ఆయన ఈ విధంగా ప్రకటించాడు- "నేను ప్రతిరోజూ ఫలానా సమయానికి నా ఇంటి వద్ద ఉదారవంతులను దాతలను కలుసుకోవటానికి సిద్ధంగా ఉంటాను వాళ్లు నా సిద్ధాంతానుసారంగా నడపబడేటి బస్తీని స్థాపించుటకు పది లక్షల ఫ్రాంకులు దానం ఇవ్వటానికి తయారుగా ఉంటారుగాక దీని తర్వాత 12 సంవత్సరాల వరకు ఫూరియే ఆ సమయంలో ప్రతి దినం తన ఇంటి వద్దనే ఉండేవాడు కాని విచారింపదగ్గ విషయం ఏమంటే అలాంటి ఉదార స్వభావులు దాతలు అటు చూడనయినా చూడలేదు అనేక సెంట్ సైమన్ అనుచరులు ఆయన అభిప్రాయాలను హీనదృష్టితో చూచేవారు

తన జీవితంలో ఆయనకు ఒకసారి తన ఆలోచనలను పరీక్షించుకునే అవకాశం దొరికింది ఫ్రెంచి పార్లమెంటు మెంబరు వెర్సాయిలోని తనయొక్క జమీందారీని ఆయనకు ఇచ్చివేశాడు ఫూరియే అనుచరులు అక్కడ వలస రాజ్యాన్ని స్థాపించి దానిని సోషలిస్టు పద్ధతి ప్రకారం నడిపించటానికి ప్రయత్నించాడు కాని వారు విజయం పొందలేదు

ఫూరియే యొక్క సాంఘిక ఆలోచనాధోరణులు ఆ విధంగా అమలు పర్చటానికి పనికి వచ్చేవి కావు ఇదే విధంగా ఆయన అనేక ఆలోచనలు విచిత్రంగా ఉండేవి అన్ని దేశాల ఏకత్వ సిద్ధాంతము అనే గ్రంథంలో ఆయన ఇలా వ్రాశాడు- భూమి ఇపుడే తన బాల్య కాలాన్ని గడిపివేస్తున్నది మానవులందరూ కలసి పనిచేయటమనే ప్రణాళిక అంగీకరించినపుడు అది 70 సంవత్సరాల్లో ఒక మంచి యుగంలోకి ప్రవేశిస్తుంది అప్పుడు సింహాలు మనుష్యులకు బానిసలవుతాయి ఒక దినం అవి మనుష్యుడు ఎక్కి కూర్చున్న బండిని ఒక చోటు నుండి వేరొక చోటుకు లాక్కు వెళతాయి వేల్స్ ఓడలను లాక్కుని వెళుతూ సముద్రాన్ని దాటుతాయి సముద్రపు నీరు మనుష్యులు

త్రాగయోగ్యమైన కమ్మని నీరుగా మారుతుంది మళ్లీ పతనమయ్యే సమయం వస్తుంది కాని ఈ విషయాలు నేటికి 125 సంవత్సరాల క్రితం వ్రాయబడినవి

ఆకర్షణ సిద్ధాంతం మీద ఫూరియేకు చాలా నమ్మకం ఉండేది ఈ ఆకర్షణ అన్ని ప్రదేశాలలోను వ్యాపించి ఉన్నది అది ఐకమత్యంతో పని చేయటానికి మనుష్యులను ఆకర్షిస్తుంది ఈ ఆకర్షణ సిద్ధాంత మార్గంలో చాలా బాధలుంటాయి దానితో మనుష్యుడు సమాజ విరోధ మార్గంలో దిక్కు తెలియక ఊరికే తిరుగుతూ ఉంటాడు ఈ బాధను తొలగించగానే విశ్వమంతటా సమానత్వము- ఏకత్వము వ్యాపిస్తుంది మానవజాతి సంపద ఎన్నో రెట్లు పెరుగుతుంది ఎందుచేతనంటే అప్పుడు మానవుడు శ్రమను ప్రేమిస్తాడు నేటి సమాజంలోని అవసర ఖర్చు తొలగిపోతుంది దీని కోసం 12 రకాలుగా మనుష్యులను పాల్గొనేటట్లు చేయవలసిన అవసరం ఉంటుంది - (1 5) పంచేంద్రియాలను లగ్నం చేయటం (6 7) మిత్రత్వము ప్రేమ కుటుంబము సానుభూతి మున్నగు వాటిని సామూహికంగా లగ్నం చేయటం మరియు (10-12) మూడు పంపిణీ సంబంధమైన లక్ష్యాలు ఈ పన్నెండు రకాలైన ఏకాగ్రతలు సమాజంలో కలసి పరప్రేమ అనే మహా లక్ష్యాన్ని చేకూర్చగలవు

ఫూరియే ఉటోపియన్ సమాజంలో 400 నుండి 1200 మంది వ్యక్తుల ఫ్లాక్స్ ఉంటవి ప్రతి ఫ్లాక్సుకు తనదైన ఒక నివాస గృహం ఉంటుంది వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉంటుంది నాగరికులు తమ ఇచ్ఛానుసారం తమకు నచ్చిన వృత్తిని ఎన్నుకుంటారు ఫ్లాక్స్ క్రింద వేరొక చిన్న సంఘం ఉంటుంది తమ ఇష్ట ప్రకారం వ్యక్తులు ఈ దళాలలో చేరుతాడు సమాజంలో సైన్యము పోలీసు లాయరుల అవసరం ఉండదు కారణం నేరస్తులు ఉండరు గనుక భోజనం ఒకేచోట తయారవుతుంది అందరూ ఒకే భోజనశాలలో భోంచేస్తారు అన్ని వస్తువుల గోడౌన్లు ఉమ్మడి సొత్తులుగా ఉంటాయి ఫూరియే కధనం ప్రకారం అలాంటి వ్యవస్థలో శ్రమ శక్తి నాల్గునుండి అయిదు రెట్లు పెరుగుతుంది ప్రజలు 18 సంవత్సరాల ప్రాయం నుండి 28 సంవత్సరాల ప్రాయం వరకు చాలా ఎక్కువ ఉత్పత్తి చేయగలరు దానితో మిగిలిన జీవితంలో వారు ఆనందప్రద జీవితాన్ని గడపగలరు

పండిన పంటల పంపిణీ విషయంలో నేటి సరళ సామ్యవాదులు సైమన్ కంటే ఫూరియే వెనుకనే ఉన్నాడు పూర్తి ఉత్పత్తిలో 5/12వ వంతు కార్మికునికి లభించవలయును 4/12వ వంతు పెట్టుబడిదారులకు మిగిలిన 3/12వ వంతు ప్రతిభావంతులకు లభించవలయును ప్రతి వ్యక్తినీ అతని యోగ్యత ప్రకారం పనిచేయించటం ప్రతి వ్యక్తికి తన శ్రమ ప్రతిభ మరియు పెట్టుబడిననుసరించి విలాస వస్తువులను సమకూర్చటం అనేది ఫూరియే సిద్ధాంతం

శ్రమను ఆయన మూడు తరగతులుగా విభజించాడు- అవసర శ్రమ ఉపయోగ శ్రమ అనుకూల శ్రమ మొదటి దానికి పారితోషికం చాలా ఎక్కువ చివరికి దానికి చాలా తక్కువ నిర్ణయింపబడింది

ఫూరియే నెలకొల్పనున్న వ్యవస్థలో ప్రభుత్వం అవసరం పెద్దగా ఉండదు ఆఫీసర్ల నియామకం ఎన్నికల ద్వారా జరుగుతుంది ఒక ఫ్లాక్సు ఒక రాజు భూమి మీద ఉన్న ఫ్లాక్సన్నింటికీ కలపి ఒక చక్రవర్తి ఉంటాడు చక్రవర్తి నివాస స్థానం కాన్స్టింటునోపిల్‌లో ఉంటుంది

సమాజంలో ఉన్నతులు బడుగు వర్గాలు అనే తరగతులుంటాయి కాని ధనవంతులు శక్తివంతులు సహకారం అనే భావంతో ప్రేరితులు అవుతారు దీనితో వారి ఉనికి వలన సమాజంలో అలజడి కలుగుతుంది

ఫూరియే శాంతి కాముకుడు హింసకు వ్యతిరేకి నిజాయితీతో చేసిన ఒక ప్రయోగం తన ఆలోచనల సత్యాన్ని ప్రపంచంలో స్వీకరించేటట్లు చేస్తుందని ఆయన విశ్వాసం పది సంవత్సరాల లోపల ఒక గొప్ప యుగం ప్రారంభమవుతుంది రక్తపాతంతో కూడుకున్న విప్లవం అవసరం లేదు ఈ క్రొత్త యుగం వస్తుందని ఫూరియే నమ్మకం ఇది ఎంత బలీయంగా ఉండేదంటే తన అనుచరులను భూమి కొనటానికి ఒక రూపాయి కూడా వెచ్చించ వద్దని హెచ్చరించాడు

ఫూరియే సిద్ధాంతాలను ఆయన అనుచరులు ప్రయోగించారు ఈ ప్రయోగాలలో ఫూరియే చెప్పిన అనేక బలహీన పాయింట్లను తొలగించారు అయినప్పటికీ ఫ్రాన్సులో భూమిని గురించి చెప్పిన తిరుగుబాట్లు జయప్రదమవలేదు కాని పరిశ్రమలలో వారు అంత నష్టపడవలసిన అవసరం రాలేదు క్రీ శకం 1840లో ఫూరియే సోషలిజం గురించి ఇస్తున్న శిక్షణ అమెరికా వరకు వచ్చింది అక్కడ కూడా 34 చోట్ల ప్రయోగం చేశారు కాని అన్నీ పనికిరాలేదు స్వప్నలోకంలో విహరించడం- కేవలం ఊహాజగత్తులో ఎగిరిపోవడం నిరుపయోగమని ఋజువయ్యింది

## లూయీ బ్లాక్ (క్రీ.శకం 1813-82)

**జీవిత చరిత్ర** సవోనరోలా తరువాత బ్లాక్ మొదటి ఉటోపియా తరహా సోషలిస్టు. ఆయనకు దానిని పాలనా యంత్రాంగంలో ప్రయోగించే అవకాశం దొరికింది ఉన్నత వర్గీయుల సహృదయత మేధాశక్తిని ప్రార్థించే బదులుగా శ్రామిక వర్గాన్ని విన్నవించుకున్న మొదటి వ్యక్తి ఈ విధంగా ఆయన ఉటోపియా తరహా సోషలిజాన్ని వైజ్ఞానిక సోషలిజంలో కలిపే గొలుసు లాంటివాడు

బ్లాక్ లూయిూ బోనా పార్టీ ప్రభుత్వంలో ఒక పెద్ద ఆఫీసరు (ఆర్థిక ఇన్స్పెక్టర్ జనరల్) ఆయన లూయిూ బోనా పార్టీ యొక్క కుమారుడు మాడిడ్‌లో క్రీ శకం 1813లో జన్మించాడు ఆ సమయంలో ఆయన తండ్రి ప్రభుత్వ పనిమీద దూర ప్రాంతాలకు వెళ్లాడు ఆయన మొదట తన తల్లిగారి ఇంట్లో కోర్సికాలో గడిపాడు విద్య పూర్తి చేయటానికి ఆయన పారిస్ వచ్చాడు అక్కడ పుస్తకాలు వ్రాస్తూ ప్రైవేట్లు చెబుతూ తన ఖర్చులకు కావలసిన ధనాన్ని అర్జించేవాడు తరువాత కొన్ని సంవత్సరాలు ఆయన పత్రికా సంపాదకత్వంలో గడిపాడు ఆ సమయంలో 26 సంవత్సరాల ప్రాయమపుడు ఆయన ప్రగతి విమర్శ అనే* పత్రికను నడిపాడు ఆ పత్రిక నెమ్మది నెమ్మదిగా తన కాలపు ప్రజాస్వామ్య వాదుల్లో ఎక్కువగా నచ్చిన పత్రిక అయ్యింది బ్లాక్ యొక్క గొప్ప గ్రంధము "శ్రామిక సంఘం * సీరియల్‌గా ఈ పత్రికలో వెలువడింది 1830-40లో ఆయన ఫ్రెంచి విప్లవాన్ని గూర్చి ఒక మంచి చరిత్రను వ్రాశాడు క్రీ శకం 1840లో రెండవ ఫ్రెంచి విప్లవమపుడు ఏర్పడిన అస్థిర ప్రభుత్వంలో ఆయన ఒక ప్రముఖ మెంబరుగా ఉండేవాడు ఆయన శ్రమ మరియు ప్రగతి అనే విభాగాన్ని తెరవాలనే తీర్మానం ప్రభుత్వం ముందుంచాడు ఒక వ్యక్తి గనుక నిరుద్యోగిగా ఉంటే అతనికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం వహించవలసి ఉంటుంది ఆ తర్వాత సాయుధదారుడై కుట్ర పన్నాడనే ఆరోపణ ఇతని మీద వేయటం వలన ఇతడు ఫ్రాన్సును వదలి ఇంగ్లాండు వెళ్లవలసి వచ్చింది ఆయన అక్కడ క్రీ శకం 1870 వరకు ఉండి తృతీయ నెపోలియన్ పదవీచ్యుతుడు అయిన తరువాత స్వదేశానికి రాగలిగాడు ఫ్రాన్సు తిరిగి వచ్చిన తరువాత 1871లో ఆయన తీవ్రవాద పార్టీ అభ్యర్థిగా అసెంబ్లీకి మెంబరయ్యాడు క్రీ శకం 1871లో ఫ్రాన్సులో తృతీయ విప్లవం- శ్రామికుల విప్లవం లేక పారిస్ కమ్యూన్ ని స్థాపించటానికి సాయుధదారులైన విప్లవకారులు తిరుగుబాటు చేస్తుండిరి అపుడు ఆయన దానిని వ్యతిరేకించడం వలన ఆయన పట్ల ప్రజాభిమానం తగ్గింది

క్రీ శకం 1872లో అంతర్ జాతీయ శ్రామికుల సంఘం*కు వ్యతిరేకంగా చట్టం తయారు చేసేటపుడు ఆయన దానిని సమర్థించాడు మరణించే కాలంలో ఆయన పాలక పెట్టుబడిదారీ వర్గానికి చాలా అభిమాన పాత్రుడయ్యాడు ఇందుచేత పార్లమెంటు ఈయన అంత్యక్రియలు రాజలాంఛనాలతో జరపాలనే తీర్మానం చేసింది

---

* Revue de progress
* Organ sat on du Travail
* Internat onal working man s assoc at on

**ఆయన ఆలోచనలు** మానవ జాతి సుఖము మానవజాతి అభివృద్ధి బ్లాక్ ఉద్దేశ్యం ప్రకారం సాంఘిక ఉద్దేశ్యం అవ్వవలెను దీని కోసం ప్రతి వ్యక్తి యొక్క శారీరక వికాసం మానసిక ఆచారాల వికాసానికి సాధనాలు సులభం లభ్యమవ్వవలయును వీటితో ఒక వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని నాల్గువైపుల నుండీ ఉన్నతంగా చేసుకోగలడు సాంఘిక సంఘటన భాతృభావపూరితం అవ్వవలెను దీని కోసం భగవంతుడు సృజించిన వ్యక్తులందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉండవలెను ప్రభుత్వం తన పనిలో ప్రజల ఇష్టాలకు అనుగుణంగా వ్యవహరించవలెను అందరికీ పనిని కలుగజేయటానికి ప్రభుత్వం కార్ఖానాలు తెరవవలెను నెమ్మదిగా వ్యక్తి ఆధీనంలోని కార్ఖానాలను కూడా ప్రభుత్వం ఆధీనంలోకి మార్చవలయును ఈ కార్ఖానాలన్నింటినీ పెద్ద సంఘం రూపంలో సంఘటితంగా పరచవలయును ఆ సంఘటన భీమా కంపెనీ మాదిరిగా వ్యవహరించి మూతపడనున్న కంపెనీలకు సహాయం చేయవలెను ఈ సహాయ కార్యక్రమం కోసం దాని ఉత్పత్తిలో ఒక భాగాన్ని వేరు చేసి ఉంచవలయును ఈ ప్రభుత్వ కంపెనీలలోనికి ఒక వేళ పెట్టుబడిదారులు ప్రవేశించదలచుకుంటే వారిని ఆహ్వానించవలయును కాని వ్యక్తి ఆధీనంలోనున్న కంపెనీలను సంఘంలో కలసిపోయేటందుకు వత్తిడి తేకూడదు పోటీలో ఓడిపోయి అది నెమ్మది నెమ్మదిగా సంఘంలో కలిసిపోతుంది ఈ వ్యక్తిగత పరిశ్రమలు అంతం కాగానే సోషలిస్టు రాజ్యం దానంతట అదే స్థాపితం అవుతుంది

ప్రతి మనిషి యొక్క యోగ్యతను తెలుసుకొని అతనికి పని ఇవ్వవలసి ఉంటుంది ఇందులో ఒక వేళ అసమానత్వం ఉంటే దానిని కూడా బ్లాక్ అంగీకరించాడు అలాంటి ప్రజలు భగవంతుని బైబిల్ ప్రవచనాలు దృష్టిలో పెట్టుకోవలయును– "మీలో ఎవడయినా ఒక పెద్ద వ్యక్తి ఉంటే అతడు తనను మీ అందరి సేవకుడు అని అనుకోవలయును" శ్రమకు పారితోషికము అవసరాన్ని బట్టి లభించవలయును "ప్రతి ఒక్కడు అవసరాన్ని అనుసరించి" అను సూత్రాన్ని ఈయనే ప్రచారం చేశాడు *

## ప్రూఫే (క్రీ.శకం 1809-35) అరాచకవాది

**జీవిత చరిత్ర** జోసఫ్ ప్రూఫే అంతిమ ఫ్రెంచి ఉటోపియా రచయిత ప్రూఫే కూడా ఫూరియో జన్మస్థానమైన బెసాంశోలో ఆయన జన్మించిన 37 సంవత్సరాలకు జన్మించాడు ఆయన తల్లిదండ్రులు కదు పేదవారు అందుచేత అతను గొడ్లను మేపటం మరియు హోటల్లో కూలి చేసి తనని తాను పోషించుకుంటూ విద్యాభ్యాసం చేశారు

* II story de a reso ution de 1848 page No 147-80

చదువులో ఆయన చాలా చురుకైన బాలుడు ఇందుచేత ఆయనకు చాలా బహుమతులు లభించేవి కాని ఇంటికి వచ్చిన తరువాత అతనికి భోజనం లభించేది కాదు 19 సంవత్సరాల ప్రాయమపుడు ఆయన కాలేజీని వదిలి ప్రింటింగు పనిలో చేరాడు కాని ఇక్కడ కూడా ఈయన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు బెసాశో అకాడమీ ఇతనికి 1500 ఫ్రాంకుల స్కాలర్‌షిప్పు ఇచ్చింది

క్రీ శకం 1840లో ప్రూఫే "సంపద అంటే ఏమిటి?" అనే ఒక ప్రసిద్ధ గ్రంధాన్ని రచించాడు ఇందులో ఈయన శ్రమకు వినియోగించే కాలాన్ని మూల్యంగా పరిగణింపబడుతుందని ఋజువు చేశాడు ఆరు సంవత్సరాల తరువాత ఈయన- "ది పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ" * అనే గ్రంధాన్ని ప్రచురించాడు దానిలో ఆయన సోషలిజం కమ్యూనిజం సిద్ధాంతాలను ఖండించాడు కాని తానుగా ఏ నిర్మాణాత్మక సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు మార్క్స్ దీనిని గూర్చి తన గ్రంధము- ఫిలాసఫీ ఆఫ్ పావర్టీ లో ఖండించాడు

ప్రూఫే అరాచకవాది ఇందుచేత అన్ని రకాలైన ప్రభుత్వాలకు విరోధి ఈ కారణం చేతనే క్రీ శకం 1848లో జరిగిన విప్లవంలో ఆయన పాల్గొనలేదు విప్లవం అపజయం పొందిన తరువాత ఆయన అసెంబ్లీ* సభ్యుడయ్యాడు ఉత్పత్తి సాధనాలను సేకరించటానికి ప్రతి వ్యక్తికి ప్రభుత్వం ఋణము ఇవ్వవలసి ఉంటుందని ఆ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు తీర్మానానికి అనుకూలంగా ప్రైవేటు బ్యాంకును తెరవాలనుకున్నాడు కాని 50 లక్షలకు బదులుగా కేవలం 17 వేల ఫ్రాంకులను సేకరించగలిగాడు ఈ విధంగా బ్యాంకు విఫలమయ్యింది ఆ తరువాత సెన్సార్ చేసిన రాజ్యాంగ చట్టాన్ని భగ్నం చేసినందుకు ఈయనకు 3 సంవత్సరాల శిక్ష విధించారు విడుదల అయిన పిమ్మట ఆయన చర్చిని ఆక్షేపించాడు దీని కారణంగా ఆయనకు మళ్లీ శిక్ష పడింది ఆయన బెల్జియం పారిపోయాడు మరణానికి 5 సంవత్సరాల ముందు ఆయన ఫ్రాన్సు తిరిగి వచ్చాడు

**ఆలోచనలు** స్వాతంత్రము సమానత్వము భాతృభావముతో కూడిన సమాజము ప్రూఫే ఆదర్శాలు ఈ రకమైన పూర్ణ సమాజం ఒక్క రోజులో ఏర్పడదు వ్యవస్థను అరాచకత్వాన్ని మిళితం చేస్తే సమాజాన్ని పూర్ణ సమాజంగా మార్చవచ్చు. వ్యక్తి మీద వేరొక వ్యక్తి కంట్రోల్ ఉండటం అత్యాచారము- యజమాని లేక పరిపాలకుని కొరత ఉన్న పాలనా వ్యవస్థ దగ్గరకు మనము రోజు రోజుకి చేరుకుంటున్నాము అంతరంగిక

* quest-ce que a propriete

రాజకీయాలకు సంబంధించిన ప్రతి ప్రశ్నను లెక్కలను సేకరించే విభాగపు అంకెలననుసరించి పరిష్కరించవలయును అంతర్ జాతీయ రాజకీయ విధానానికి సంబంధించిన ప్రశ్న అంతర్జాతీయ అంకెలతో సంబంధం కలిగి ఉంటుంది అవసరం ఏర్పడినపుడు ఆయన ప్రధానమంత్రి అవుతాడు ప్రతి నాగరికుడు పరిషత్తుకు విజ్ఞప్తిని పంపగల్గుతాడు గనుక ప్రతి నాగరికుడు చట్ట నిర్మాత కాని సత్య సమ్మతమైన అభిప్రాయమే స్వీకరింపబడుతుంది గనుక ప్రతి ఒక్కరి అభిప్రాయం మంచిది కాలేదు ఎవడూ రాజు కాడు (అవ్వనక్కర్లేదు)

ప్రూఫే సంపదను దొంగతనం అని అనేవాడు ప్రూఫే ఆదర్శాలు సమాజంలో వ్యక్తిగత సంపదకు అవకాశం ఇవ్వవు యజమాని లేని వస్తువు మీద ఎవరైనా ఆక్రమణ చేస్తే అది అతనిది అవుతుంది ఈ అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రూఫే చెప్పింది ఏమంటే ఒకటి తరువాత ఇంకోజాతి వస్తున్న చోట యుద్ధాలు జరుగుతుండేవి అక్కడ యజమాని లేని సంపద అని దేనిని చెబుతాము? అలా వప్పుకుంటే గనుక వెనుక వచ్చిన జాతులన్నీ సంపత్తి మీద అధికారం కలిగి ఉండవు సంపద మొదట యావత్తు సమాజానిది వ్యక్తి దానిని తీసుకున్న తరువాత అది యజమాని లేని సంపద కాదు శ్రమ ద్వారా వ్యక్తిగత సంపదను ఉత్పత్తి చేయటాన్ని గూర్చి ప్రూఫే ఈ విధంగా చెప్పాడు- శ్రమించటానికి అతని వద్ద ఉపయోగకరమైన సాధనాలు కావాలి వాటిని వ్యక్తి సమాజం నుండే పొందగలడు అలాంటపుడు ఉత్పత్తి చేయబడిన వస్తువు ఆయన ఒక్కడే శ్రమిస్తే వచ్చిందని ఎట్లా చెప్పగలం?

విలువ శ్రమ మీద ఆధారపడి ఉంటుంది ఈ సిద్ధాంతాన్ని ప్రూఫే గట్టిగా బలపర్చాడు ఒక వస్తువును తయారు చేయటానికి ఉపయోగపడిన కాలము శ్రమ ఆ వస్తువు యొక్క విలువ అవుతుంది ఒకవేళ వ్యాపారులు మిల్లు యజమానులు ఒక వస్తువు విలువను 10% ఎక్కువ చేసేటట్లయితే నిజంగానే వస్తువు విలువను పెంచకుండా ఎక్కువ ధరను వసూలు చేయటం దొంగతనము తన శ్రమతో ఉత్పన్నమయిన సంపదను ఒక వ్యక్తి వ్యక్తిగత ఆస్తి రూపంగా ఉంచుకోవచ్చు సంపదకు మాత్రమే కాదు కాని వ్యక్తిత్వము లేక కోర్కెలకు కూడా యజమాని కావలయును ప్రూఫే పారితోషిక సమానత్వం కాకుండా సంపదను ఉత్పత్తి చేసే సాధనాల సమానత్వాన్ని కోరుకునేవాడు శ్రేష్టమైన ప్రతిభ కల్గిన వారికి ఎక్కువ పని ఇవ్వవలెనన్న సిద్ధాంతానికి ఆయన వ్యతిరేకి వాళ్లకు పనిచేయటానికి మాత్రం సౌలభ్యం తప్పకుండా ఉండవలెనని చెప్పాడు

ప్రభుత్వము వ్యక్తిగత సంపద అసమానతలు లేని సాంఘిక సంఘటన ప్రూఫే ఆదర్శము కాని ఇవన్నీ కూడా ఏదో ఒక రకమైన లోపాలున్న సిద్ధాంతాలు భావాత్మక

విషయాలు ఆయన తత్వశాస్త్రంలో చాలా తక్కువ ఆయన నియంత్రణ స్వాతంత్ర్యం సమానత్వం కావాలనుకునే అరాచకుడు కాని వీటితో సమాజం ఎట్లా నడుస్తుందన్న ప్రశ్నకు ఆయన ఏమీ పరిష్కార మార్గం సూచించలేదు.

## 2. ఇంగ్లాండులో

**చార్లెస్ హాల్ (క్రీ.శకం 1805)**

18వ శతాబ్దంలో ఇంగ్లాండులోని సోషలిస్టు ఆలోచనల ప్రగతిని గూర్చి మేము చెప్పాము 18వ శతాబ్ద అంతంలో (క్రీ శకం 1793) జరిగిన ఫ్రెంచి విప్లవ ప్రభావం ఇంగ్లాండు మీద పడిందన్న సంగతి కూడా మేము చెప్పాము. ఇంగ్లాండులో ఒక వైపున విప్లవ వ్యతిరేక ధోరణి తీవ్రంగా ఉండేది. రెండవవైపున విప్లవానికి సంబంధించిన ఆలోచనలు అంతం కాలేదు చార్లెస్ హాల్ తన నాగరికత అపరాధాలు (క్రీ.శకం 1805లో) అనే గ్రంథంలో సమాజాన్ని ధనవంతులు నిరుపేదలు అని రెండు వర్గాలుగా విభజించిన నాగరికతను ఖండించారు ధనికులు పేదల దశ ఓజగణితంలోని ధనము ఋణము లాగా ఒకటి రెండవ దానికి వ్యతిరేకి నాశనకారి కూడా ప్రజల సంపదలో 9/10వ వంతు సంపద మీద 1/10వ వంతు ప్రజలకు అధికారం ఉంది. కొంచెము కూడా ఉత్పత్తి చేయలేని 2/10వ వంతు ప్రజలు 7/9వ వంతు సంపదను దుబారాపరులు. దీని అర్థం ఏమిటంటే శ్రామికులు ఏడు రోజులు ఈ ధనికుల కొరకు పనిచేస్తారు. ఒక్కరోజు తమ కొరకు తమ కుటుంబము కొరకు పనిచేస్తారు.* షెల్లీ (1792-1822) అభిప్రాయంలో

"నీవు నాటుతావు పరులు పంట అనుభవిస్తారు
నీవు సంపదను పెంచుతావు పరులు దానికి యజమానులు
నీవు కట్టే బట్టలను పరులు ధరిస్తారు
నీవు చేసిన సాధనాలతో పరులు పనిచేస్తారు "

ఈ భావం లాంటిది హాల్ వ్రాసిన ఒక లాటిన్ కవిత్వం ఈ విధంగా ఉంది.

"ఓ తేనెటీగల్లారా! మీరు తేనెను తయారు చేస్తారు
మీ కోసం కాదు
నీవు భూమిని సారవంతంగా తయారు చేస్తావు
నీ కోసం కాదు అని రైతుకు చెప్పు "

---

* Effects of C v ization PP 53.3

హాల్ తన సూక్ష్మ దృష్టితో సమాజంలో వర్గ- సంఘర్షణను మాత్రమే చూడలేదు ఇంకా అంతర్జాతీయ యుద్ధాలకు సంపదయే మూలకారణమని చెప్పాడు సంపద కొరకే వ్యాపారం రాజ్యవిస్తరణ చేస్తారు దేశంలోని అంతరంగిక విప్లవాత్మక ఉద్యమాన్ని అణచివేయటానికి ధనికులకు రాజ్యశక్తి కావాలనే కాంక్ష పుడుతుంది ధనికులు పేదవారిలో యుద్ధం వలన వచ్చే గౌరవం గురించి ప్రచారం చేస్తారు దానితో వచ్చే ధనం మృత్యువును గోప్యంగా ఉంచుతారు

హాల్ సమాజంలోని చెడులను తొలగించడానికి ఈ పరిష్కార మార్గాన్ని ప్రవేశపెట్టాడు భూమిని దేశ సంపదగా చేయవలయును ఆ భూమిని సన్నకారు రైతులకు పంచి ఇచ్చి వ్యవసాయాన్ని జీవనోపాధి ప్రధాన సాధనంగా చేయవలెను సమాజంలోని రోగ నిదానానికి ఆయన మార్గం చూపించినంతగా హాల్ తన ప్రణాళికలో మాత్రం బాగా ముందుకు వెళ్లలేకపోయాడు

రికార్డో - రికార్డో వ్యక్తిగత సంపద మరియు అకాలపు సమాజానికి పూర్తిగా వంత పాడాడు కాని బ్లాక్ శ్రమ సిద్ధాంతం లాగానే ఆయన కూడా తనకు తెలియకుండానే కొన్ని ఆయుధాలను తన శత్రువులకు- సోషలిస్టులకు ఇచ్చాడు అర్ధ శాస్త్రజ్ఞుడు రికార్డో ఒక సరుకు యొక్క వినిమయ విలువ ఆ సరుకును ఉత్పత్తికి ఎంత మొత్తంలో పెట్టుబడి అవసరమయ్యిందో దాని మీద ఆధారపడి ఉంటుంది లేకపోతే అనుకూల ప్రతికూల పరిస్థితుల్లో ఎంత పరిమాణంలో ఒక సరుకును తయారు చేయటానికి శ్రమ అవసరం అవుతుందో దాని మీద కూడా వస్తువు విలువ ఆధారపడి ఉంటుంది ఈ శ్రమ సిద్ధాంతాన్ని మార్క్స్ చాలా విజయవంత ం పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఉపయోగించిన విషయం మనం ఇంకా ముందు ముందు చూస్తాము శ్రామికుడు ఉత్పత్తి చేసిన వస్తువుననుసరించి అతని వేతనం నిర్ణయింపబడదు కాని శ్రామికునికి కావలసిన తిండి బట్ట ఇల్లు ఇంకా జీవితానికి కావలసిన ఇతర ఉపయోగకరమైన వస్తువుల అవసరాన్ని బట్టి నిర్ణయింపబడుతుంది అని కూడా చెప్పాడు తనకు కావలసిన ఆదాయంతో జీవితానికి ఉపయోగకరమైన వస్తువులను కొనటం కార్మికుడు తన కుటుంబాన్ని పోషించటం మొదలైన విషయాలను కార్మికునికి వేతనం ఇచ్చేటపుడు పెట్టుబడిదారు దృష్టిలో ఉంచుకుంటాడు అన్న విషయాన్ని రికార్డో స్పష్టంగా చెప్పాడు పెట్టుబడిదారు ఈ మనో ప్రవృత్తి మీద గురి చూచి దెబ్బ కొట్టడానికి సోషలిస్టులకు అవకాశం ఇచ్చాడు

## లండన్ కరస్పాండింగు సొసైటీ (1792)

మొదటి ఫ్రెంచి విప్లవానికి ఒక సంవత్సరం ముందు ఈ సంఘటన స్కాట్లాండులో టామస్ హోర్డో (1752-1832) కవి వక్త అయిన జాన్ థెలవెల్ నాయకత్వంలో జరిగింది సభ స్థాపితం అవ్వగానే ప్రజల అభిప్రాయాన్ని జాగృతం చేయటానికి తీవ్రమైన ఆందోళన మొదలయ్యింది పాలక వర్గం దీనిని తిరుగుబాటు అనుకుంది వెంటనే సొసైటీలోని ప్రముఖ వ్యక్తులను పట్టుకుని దేశద్రోహ చర్య చేసినట్లు నేరం మోపి వారి మీద కోర్టులో కేసులను నడిపింది కాని సాక్ష్యం దొరకనందున వారికి శిక్ష విధించలేదు థెల్‌వెల్ కోర్టులో జరుగుతున్న కేసును గురించి మాట్లాడటానికి తన ఉపన్యాసాన్ని తయారు చేసుకున్నాడు అందులోని కొన్ని వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి -

సంవత్సరంలో ఒక్కసారే ఓటువేసినాగాని పేదల ఓట్లు విలువ యజమానులకున్న ఓట్ల విలువ లాంటిదే అందుచేత పేదవారిని మరచిపోగూడదు సంపన్నుల ప్రతినిధులే పార్లమెంటు మెంబరు అవ్వాలి ఎందుచేతనంటే ప్రభుత్వానికి ఆధారము సంపద అని గనుక సంపన్నులు సైనికుల పని చేయగలరా? సంపద అంటే మనుష్యుని శ్రమ తప్ప వేరొకటి కాదు పేదవాని చెమట బొట్టు అన్ని రకాల సంపదలకంటే అతి మూల్యమైనది ఈ సంపద వలననే ఇతర సంపదలన్నీ ఉత్పన్నమవుతాయి ఎక్కడ అందరికీ మధ్య సంబంధం ఉంటుందో అక్కడ అందరి అభిప్రాయాన్ని స్వీకరించాలి ఎందుచేతనంటే అందరికీ సంబంధించిన భవిష్యత్తును అందరూ లేకుండా తీసుకోకూడదు బహుసంఖ్యాక ప్రజల జీవితానికి వారి స్వేచ్ఛకు యజమానులు కేవలం కొద్దిమంది మాత్రమే

అందరికీ ఓటు హక్కు కావాలన్నది సొసైటీ యొక్క ప్రధాన డిమాండ్స్‌లో ఒకటి కొన్ని సంవత్సరాలపాటు సొసైటీ పని చేస్తుండేది కాని ఫ్రెంచి విప్లవంతో భయపడిపోయిన గ్రేట్ బ్రిటన్ పాలకవర్గం దాని కార్యకలాపాలను చూచి ఓర్వలేకపోయింది బ్రిటీష్ పార్లమెంటు క్రీ శకం 1799లో ఒక చట్టాన్ని ప్యాస్ చేసి సొసైటీని మూయించివేసింది

## కార్మికుల తిరుగుబాటు (క్రీ.శకం 1813)

18వ శతాబ్ది చివరి కాలంలో కార్మికుల వేతనం బాగుండేది వారి పని ఉండేది కాని 19వ శతాబ్ద ప్రారంభంలో వారి వేతనం తగ్గటం వారిలో నిరుద్యోగం పెరగటం ప్రారంభమయింది ఒక వేళ యంత్రముతో పదిమంది కార్మికులకు బదులు ఇద్దరు కార్మికులతో పది మంది కార్మికుల పనిని చేయిస్తే నిరుద్యోగం ఎందుకు పెరగదు?

అని కార్మికులు ఆలోచించారు  కార్మికులు సంఘంగా ఏర్పడి మొదటిసారి యంత్రాలను నాశనం చేయటం మొదలు పెట్టారు  యంత్రాలు నాశనమయితే పురాతన మధుర యుగం మళ్లీ వస్తుందని వారు అనుకున్నారు  పెట్టుబడిదారులు దీనికి వ్యతిరేకంగా కఠిన చట్టాలు చేశారు  1813లో వందలాది కార్మికులను ఉరితీశారు

విలియమ్ కొబెట్ లాంటి కొందరు సంస్కర్తలు ఈ చర్యను నిరసించారు పార్లమెంటు ఎన్నికలను ఎక్కువ ప్రజాతంత్రంగా మార్చి ఈ చెడును తొలగించుతామని చెప్పారు  ప్రజలందరికీ ఓటు హక్కు ఉండాలనే డిమాండ్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టవలెనన్నారు  ఈ ఆందోళన కొంత కాలం వరకు కొనసాగనిచ్చారు  కాని ఆగస్టు 1819లో మాంచెస్టర్‌లో జరిగిన తిరుగుబాటును ఒక వంకగా చూపించి దానిని అణచి వేయటానికి కఠినమైన చట్టాలు చేశారు  సర్ వాల్టర్ స్కాట్ ఈ కాలపు పరిస్థితిని గూర్చి ఈ విధంగా వ్రాశాడు  గ్లాస్కోలో వాల్డియర్ పగటిపూట కవాతు చేస్తున్నారు ఉగ్రవాదులు రాత్రిపూట కవాతు చేస్తున్నారు  ఇది కేవలం సైనిక శక్తి  అది ప్రజలను తన అదుపులో ఉంచుతుంది

క్రీ శకం 1820లో తిరుగుబాటుదార్లు స్కాట్‌లాండ్‌లోని అనేక ఇళ్లకు తమ కరపత్రాలను అంటించారు  ప్రజలందరికీ ఓటు హక్కు లభించనంతకాలం ప్రజలు తమ పనులను వదిలి వేయవలెనని ఆ ప్రకటనలో వ్రాశారు  కొంతమంది ఆయుధాలను ధరించారు  పట్టుబడ్డారు లేక సైన్యంతో పోరాడుతూ పట్టుబడ్డారు  ఎండ్రూ హార్డీ ఇంకా ఇద్దరు నాయకులను ఉరికంబాలకెక్కించారు  ఇదే సమయంలో స్పెన్స్ అనుచరులు 5గురి మీద రాజద్రోహం చేశారన్న నేరం మోపి మరణశిక్ష విధించారు

## రాబర్ట్ ఓవెన్ (క్రీ.శకం 1771-1860)

(క) జీవిత చరిత్ర – క్రీ శకం 1820లో రాబర్ట్ ఓవెన్ కార్యక్షేత్రంలో దిగేసరికి ఇంగ్లాండు పరిస్థితి ఏమంత బాగుండేది కాదు  14 మే 1771లో ఓవెన్ ఉత్తర వేల్స్‌లో జన్మించాడు  ఆయన తండ్రి చర్మంతో సంచులు తయారు చేసేవాడు  కమ్మరి పని చేసేవాడు  ఆయన విద్యాభిమాని అయినాగాని ఆయనకు చదువుకోవటానికి చాలా తక్కువ అవకాశం దొరికింది  10 సంవత్సరాల ప్రాయంలో ఆయన ఒక బట్టల వ్యాపారి వద్ద పనిచేయవలసి వచ్చింది  యజమాని దగ్గర చాలా మంచి పుస్తకాలుండేవి యువకుడయిన ఓవెన్ ఆ పుస్తకాలయం నుండి చాలా లాభం పొందాడు  పని నేర్చుకున్న తరువాత తయన తన స్వంత వ్యాపారం మొదలు పెట్టాడు  దానిలో ఆయన సాఫల్యాన్ని పొందాడు  29 సంవత్సరాల యువప్రాయంలో ఆయన మాంచెస్టర్‌లో ఒక పెద్ద బట్టల మిల్లుకు సూపరింటెండెంటు అయ్యాడు  దానిని నడపటంలో ఆయన బాగా కృషి

చేశాడు  కొంతకాలం పిమ్మట ఒవెన్ వాటాదారుడయ్యాడు  ఒకసారి ప్రయాణం చేస్తున్నపుడు భవిష్యత్తులో తనకు కాబోయే భార్య మారిడెల్‌తో ఈయన కలిశాడు ఆమె ఆయనను తన తండ్రిగారి బట్టల మిల్లు చూడటానికి ఆహ్వానించింది  కొంతకాలం తరువాత  అతను ఇతర వాటాదార్లు కలసి ఆ మిల్లును కొన్నారు

ఆయనకు మిస్ డెల్‌తో వివాహం క్రొత్త మిల్లు కొన్న తరువాత 19వ శతాబ్దపు మొదటి రోజున (1  జనవరి 1800) జరిగింది  ఆయన క్రొత్త మిల్లు సూపరింటెండెంటు హోదాలో న్యూయార్క్‌లో పని ప్రారంభించాడు  న్యూయార్క్ బస్తీలో 13  14 వందల కుటుంబాలు  ఎన్నో వందల మంది బిఖారి పిల్లలుండేవారు  దొంగతనం త్రాగటం తన్నులాటలు మరియు ఇతర చెడులు కార్మికులలో సామాన్యముగా ఉండే విషయాలు అధిక సంఖ్యాకులున్న పెద్ద కుటుంబీకులు కూడా ఒకే గది ఉన్న చిన్న ఇళ్లల్లో అనారోగ్యం పరిస్థితుల్లో నివసించేవారు  బాలురు కూడా ఎక్కువ గంటల కాలం పని చేయవలసి వచ్చేది  వారికి చదువుకొనుటకు  వ్రాసుకొనుటకు ఏమీ సౌకర్యం ఉండేది కాదు

ఒవెన్ మాంచెస్టర్ మిల్లు నిర్వహణలో తన సమర్థతను నిరూపించాడు  ఇక్కడ ఆయన మిల్లు నిర్వహణతోపాటు తన కార్మికులను కూడా పట్టించుకున్నాడు  ఆయన వారి ఆరోగ్య నియమాలను కట్టుదిట్టం చేశాడు  కార్మికులు సరుకును కొనుగోలు చేయటానికి స్టోర్స్‌ను తెరిపించాడు  అక్కడ 20% తక్కువ ధరకు వస్తువులు లభించేవి కార్మికుల కొరకు ఆయన చక్కటి గృహాలను కట్టించాడు  ప్రమోషన్లు ఇచ్చేటందుకు ప్రశంసనీయమైన పనిని చేసిన వారి పేర్లను నమోదు చేయటానికి ఒక రిజిష్టరు పెట్టాడు  త్రాగుడు నిషేధించాడు  వారి పిల్లల చదువు కొరకు పాఠశాలలను ఏర్పరిచాడు క్రీ శకం 1806లో అమెరికా పత్తి ఎగుమతిని నిషేధించినపుడు  మిల్లును మూయవలసి వచ్చినపుడు ఒవెన్ తన కార్మికులకు పూర్తి వేతనం ఇస్తుండేవాడు  ఈ విషయాల కారణంగా అచ్చటి కార్మికులలో ఒక ప్రత్యేకమైన మార్పు కనపడింది  ఆరోగ్యం పరిశుభ్రత  తెలివి పెరగటంతో పాటు మద్యపానం తగ్గిపోవటం అచ్చటి కార్మికులలో స్పష్టంగా కానవచ్చింది

ఈ ప్రయోగాల వల్ల మిల్లు యజమానులకు నష్టానికి బదులుగా అధిక లాభాలు వచ్చినవి  అయినప్పటికీ ఒవెన్ ప్రణాళికకు ఇంకా డబ్బు అవసరం ఏర్పడింది  దానితో వాటాదార్లు అసంతుష్టులయ్యారు  ఇందుచేత పాత వాటాదార్లను మార్చవలసి వచ్చింది అయినప్పటికీ తగాదాలు అలాగే ఉన్నాయి  అవి క్రీ శకం 1813లో చాలా తీవ్రమయ్యాయి  అటువంటి పరిస్థితుల్లో వేలం పాటలో బహుశ 10 లక్షల రూపాయలకు లభించే మిల్లును ఒవెన్ తన ఆదర్శ మిత్రులతో కలసి 14 లక్షల రూపాయలకు

కొన్నాడు క్రీ శకం 1816లో ఒవెన్ తన విద్యా ప్రణాళికలను ప్రయోగించాడు 12 సంవత్సరాల వరకు (క్రీ శకం 1828) ఒవెన్ అక్కడ పని చేశాడు మతం విషయంలో ఒవెన్‌కు స్వతంత్ర భావాలుండేవి ఈ కారణం చేత తోటి భాగస్తులతో వ్యవహారం చెడిపోయింది 28 సంవత్సరాలు అనగా ఒక తరం ప్రయోగానంతరం ఒవెన్ మిల్లును వదలిపెట్టి వెళ్లవలసి వచ్చింది యజమానులు ఇలాంటి మంచి వ్యవస్థను ఇంత మంచి పాలనను ఇలాంటి శాంతిని ఇంత తెలివితో సుఖము కల్గి ఉండరు "

**ఆలోచనలు** క్రీ శకం 1813 తరువాత ఒవెన్ తన ఆలోచనలను విరివిగా వ్యక్తం చేయటం ప్రారంభించాడు ఆయన ఈ విధంగా వ్రాశాడు-* అన్ని రకాలైన జీవులకు ముఖ్యంగా కావలసినది సుఖము కాని సుఖమన్నది కేవలం ఒక వ్యక్తి పొందుట కొరకే కాదు సుఖాన్ని పొందటం మనుష్యుని ఏక మాత్ర లక్ష్యం ఉపయోగకరమైన పనులు చేయటం భగవంతుని పూజించినట్లే " ఒక వ్యక్తి ఎక్కడ పుట్టాడు ఎక్కడ ఉంటున్నాడు ఎక్కడ పనిచేస్తున్నాడు అన్న అంశం మీద ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం నిర్మితమవుతుంది చెడ్డ పరిస్థితులు, చెడ్డ వ్యక్తులను పరిష్కరించుకోవటానికి ఒవెన్ ఈ క్రింది విషయాలకు ప్రాధాన్యతనిచ్చాడు (1) అందరికీ నిర్బంధ ఉచిత విద్యను ఇవ్వవలయును (2) సంపద మనకు కావలసినంత ఉండవలెను (3) నిరుద్యోగమనే భయముండకూడదు

క్రీ శకం 1815-18 వరకు ఒవెన్ కార్మికుల దయనీయ పరిస్థితులను సంస్కరించటానికి చట్టం తయారు చేయవలెనన్న ఉద్యమానికి ధనాన్ని శక్తిని ఖర్చు చేశాడు ఒక ఉపన్యాసంలో ఆయన ఈ విధంగా చెప్పాడు - "వెస్ట్ ఇండీస్‌లోని నీగ్రోల దాసత్వం కంటే (బట్టల వ్యాపారం) ఆ ప్రజలకు వ్యాపారం చాలా హానికరం పత్తి వ్యాపారం నష్టపడనివ్వండి. మనదేశ రాజకీయ ప్రభుత్వాన్ని కూడా నష్టపడనివ్వండి. ఒక వేళ అది కూడా పత్తి వ్యాపారం మీద ఆధారపడి ఉన్నట్లయితే జీవితంలోని ప్రతి ఒక్క విలువైన వస్తువును అది నాశనం చేస్తుంది "

ఆ తరువాత కొన్ని సంవత్సరాల వరకు ఒవెన్ తన వ్రాతలతో ఉద్యమాన్ని ఇంకా తీవ్రంగా నడిపించాడు కార్ఖానాల్లో పని గంట కాలం 12 గంటలు మాత్రమే చేయవలెనని ఆందోళన చేసి పార్లమెంటులో తను చెప్పిన విషయాన్ని గట్టిగా బలపరిచాడు ఈ పనిగంటల కాలంలో 1 /2 గంటల కాలం భోజన విరామ సమయంగా కార్మికులకు ఇవ్వవలసి ఉంటుందని 10 సంవత్సరాల లోపు పిల్లలను ఫ్యాక్టరీలలో పనిచేయటాన్ని నిషేధించాలని 12 సంవత్సరాలలోపు పిల్లలకు పని గంటల కాలం 6

---

* స్వయంగా వ్రాసిన L fe of Robert Owen 1857

గంటల కంటే ఎక్కువ ఉండకూడదని ఆయన సూచించాడు పాఠశాలలను తెరవాలని కూడా ఆయన వాదించాడు క్రీ శకం 1819లో ఒవెన్ సూచించిన కొన్ని విషయాలను అంగీకరించుతూ చట్టం ప్యాసయ్యింది

యంత్రాల ఉపయోగం పెరుగుతున్న దారిద్ర్యాన్ని గురించి తన ఉపన్యాసాల లోను వ్యాసాల్లోను ఒవెన్ ఈ విధంగా చెప్పాడు- "యంత్రాల ఉపయోగం వలన భూభాగం ధనంతో తులతూగుతున్నది కాని కూలీల బడ్జెట్ తగ్గిపోతున్నది తమ చేతుల్లో డబ్బు లేకపోవటం వలన కార్మికులు ఆ తయారైన వస్తువులలో చాలా భాగాన్ని కొనలేకపోతున్నారు అసలు ఆ వస్తువులను ఉత్పత్తి చేసింది కూడా వారే అందుచేత తయారైన సరుకు గోడౌన్సులో పడి ఉంటుంది కాని ఆ వస్తువులు మొత్తం పంపిణీ కూడా జరిగితే అపుడు అందరికీ పని దొరుకుతుంది వస్తువుల అమ్మకపు మాంద్యము నిరుద్యోగము అనే శని విరగడ అవుతుంది కాని వ్యక్తిగత లాభం కోసం వస్తువులు తయారైనంత కాలం కార్మికుడు ఉత్పత్తి చేసినదంతా అతని వద్దకు చేరదు ఇందుచేత అతను వస్తువులను కొనలేడు ఈ విషయంలో గనుక మనము ఏదో ఒక ఏర్పాటు చేయకున్నట్లయితే ఆశను కోల్పోయిన కార్మికుడు ఏదో ఒకటి తప్పకుండా చేయవలసి వస్తుంది మనం ఒక భయంకరమైన పరిణామం అంచున నిలబడి ఉన్నాము ఒకవేళ సంభాళించుకోక పోయినట్టయితే ఫలితం భయంకరమవుతుంది ఎంత హృదయ విదారకమైన సంగతి? కార్మికులు చాలా ధనాన్ని పెంపొందించిన అపరాధం చేసినందుకుగాను వారు ఆకలితో మలమల మాడిపోతున్నారు " క్రీ శకం 1817 ప్రాంతంలో మిల్లుల్లో అధిక ఉత్పత్తి జరిగిన కారణంగా ఒక పెద్ద వస్తువుల కొనుగోలు మాంద్యం వచ్చినపుడు ఒవెన్ ఈ మాటలను వ్రాశాడు

ఈ ఆపదలన్నింటి నుండీ తప్పించుకోటానికి కమ్యూనిజం ఒక్కటే మందు అని ఒవెన్ చెప్పాడు కాని కమ్యూనిజాన్ని నెమ్మది నెమ్మదిగా తీసుకు రావాలని ఆయన చెప్పాడు మొదట్లో గ్రామాల్లోని నిరుద్యోగుల తోడ్పాటుతో వారి ఐకమత్యంతో దీనిని సాధించవలయును ఈ గ్రామాలలో 1000 నుండి 1500 ఎకరాల భూమి 400 నుండి 1000 వరకు జనాభా ఉండవలెను ఈ గ్రామాలలో సామూహిక భోజనశాలలు నిద్రించటానికి గదులు గ్రంధాలయాలు స్కూళ్లు ఉండవలెను ఈ విధంగా ఆయన ఒక ఊహాజనిత చిత్రాన్ని చిత్రించాడు కాని ఇతర ఉటోపియావాదుల కంటే ఆయన చెప్పింది ఆచరణ రంగానికి చాలా సమీపంగా ఉన్నాడు ఒవెన్ చెప్పిన కమ్యూనిస్టు ప్రణాళికను చాలా మంది ఉపేక్షించారు మతాధిపతులు ఆయన పట్ల సందేహాన్ని వ్యక్తం చేశారు దానితో కమ్యూనిజానికి శత్రువులు కేవలం పెట్టుబడిదారులే కాకుండా మతాధిపతులు కూడా వారి కుట్రలో భాగస్వాములై పాల్గొంటారనే నమ్మకం ఒవెన్‌కు

కలిగింది క్రీ శకం ఆగస్టు 1817లో ఒక బహిరంగ సభలో ఒవెన్ మతాన్ని దూషిస్తూ- "మతాలన్నీ పచ్చి బూటకం అవి మానవజాతిని యదార్థ సుఖం అంటే ఏమిటో తెలుసుకోనీయకుండా అడ్డగిస్తాయి అని చెప్పాడు ఈ విధంగా మతాన్ని ఆక్షేపించినందుకుగాను అంతకు ముందు ఒవెన్ సిద్ధాంతాలను బలపరచిన మధ్య వర్గ సానుభూతిపరులు కూడా ఇపుడు ఆయనకు వ్యతిరేకులయ్యారు

కమ్యూనిజం యొక్క ఆదర్శము దాని శత్రువుల శక్తిని గూర్చి చాలా తెలిసినప్పటికీ ఒవెన్ ఊహా జగత్తులో ఎంత ఎక్కువగా విహరించేవాడోనన్న సంగతి క్రీ శకం 1819లో కార్మికులను ఉద్దేశించి ఆయన చేసిన ఉపన్యాసం ద్వారా తెలుస్తుంది దారిద్ర్యము పేదతనము నుండి విముక్తులను చేయుటకొరకు తనకు సహాయపడటానికి తయారైన వ్యక్తులకు వారి మనసుల్లో పాలకవర్గానికి వ్యతిరేకంగా ఉన్న అసహ్యాము హింసా భావాన్ని వదిలి పెట్టాలను షరతు పెట్టడం వలన మనకు తెలుస్తుంది గాంధీగారి ఆత్మ 125 సంవత్సరాలు వెనక్కు వెళ్లి ఇక్కడ మాట్లాడుతున్నట్లు మనకు అనిపిస్తుంది. అసహ్యాం హింస కేవలం మస్తిష్కం నుండి వెలువడతాయి వాటికేమీ భౌతిక ఆధారం ఉండదు అని ఒవెన్ అర్థం చేసుకున్నట్లు మనకు అనిపిస్తుంది అత్యాచారాలను సహిస్తూ విసుగెత్తి పోయిన కార్మికవర్గం మీద ఆయన నీరు చల్లుతూ పేదవాళ్లు ధనికులు పాలకులు పాలితులు- వీరందరి శ్రేయస్సులు సమానమైనవేనని చెప్పాడు కార్మికులను తాము వశపర్చుకోవటానికి ఉన్నత వర్గానికి ఏమీ వాంఛ లేదు మానవ శ్రమ విలువకు కొలమానంగా అని శ్రమను గూర్చి ఒవెన్ చెప్పాడు

క్రీ శకం 1821లో ఒవెన్ సాంఘిక వ్యవస్థ అనే గ్రంథాన్ని వ్రాశాడు * దాంట్లో ఆయన ప్రతి ఒక్కరకమైన వ్యక్తిగత సంపదను తొలగించి పూర్తి సామ్యవాదాన్ని బలపరిచాడు పెట్టుబడిదారీ విధాన అర్థశాస్త్రవేత్తలను ఆక్షేపించుతూ ఆయన ఈ క్రింది విధంగా చెప్పాడు- "వీరి దృష్టిలో సాంఘిక ఉద్దేశ్యం కేవలం ధనం కూడబెట్టడమే వారి దృష్టిలో మనుష్యుడు ఒక నిర్జీవ యంత్రము " వ్యక్తివాదము సంఘర్షణను ప్రశంసిస్తూ ఆయన కట్టిన వంతెనలు శ్రమ యొక్క గొప్పతనాన్ని తగ్గించాయి వస్తువుల పంపిణీ సమస్య సమాజంలోని ఒక బలీయమైన సమస్య దానిని పరిష్కరించటంలో ఆయన విఫలుడయ్యాడు

ఒవెన్ ఆలోచనలు ఉటోపియన్ ఆలోచనల లాంటివేనని మేము ఇంతకు ముందే చెప్పాము తన ఉటోపియా తరహా ఆలోచనలను ప్రయోగించవలెనని ఆయనకు పెద్ద ఆశ ఉండేది 1824లో ఆయన 30 000 పౌన్లతో (సుమారుగా 4 లక్షల రూపాయలు)

---

* Soc al Sys em

అమెరికాలో (హార్మనీ ఇండియానా) 30 000 ఎకరాల భూమిని కొన్నాడు "న్యూహార్మనీ * అనే పేరుతో అక్కడ ఒక క్రొత్త రాజ్యానికి ప్రారంభోత్సవం చేస్తూ ఒవెన్ ఈ విధంగా చెప్పాడు- నేను ఒక క్రొత్త రకమైన సాంఘిక వ్యవస్థను నెలకొల్పటానికి ఈ దేశం వచ్చాను అజ్ఞానయుత స్వార్థపూరిత వ్యవస్థ తొలగిపోవాలని దాని స్థానంలో చైతన్యప్రదమైన సాంఘిక వ్యవస్థ స్థాపితమవ్వాలని నేను కోరుకుంటున్నాను ఆ సమాజం నెమ్మది నెమ్మదిగా స్వార్థాలన్నింటినీ ఐక్యం చేస్తుంది వ్యక్తుల మధ్యనున్న సంఘర్షణను దూరం చేస్తుంది

కాని మూడు సంవత్సరాలపాటు పెద్దఎత్తున ప్రయత్నం చేసిన తరువాత ఆ ప్రయోగం విఫలమయ్యింది ఒవెన్ ధనం వృథా అయ్యింది ఒవెన్ అనుచరుడొకడు 1825లో గ్లాస్గో దగ్గర ఒబిస్టన్‌లో ఇదే విధమైన ప్రయోగం చేశాడు అది కూడా విఫలమయ్యింది ఈ ప్రయోగాల విఫలతలను చూచి ఉటోపియా సోషలిస్టులు క్రొత్త ప్రయోగాలు చేయటానికి ముందుకు రాలేదు ఫూరియే ఆయన అనుచరులు 1840 తరువాత ఇలాంటివి ఎన్నో ప్రయోగాలు చేశారో అవి ఏ విధంగా విఫలమయ్యాయో అన్న సంగతి ఇంతకు ముందే చెప్పాము ప్రస్తుతం కూడా పెట్టుబడిదారీ విధానంలో ఇటువంటి ప్రయోగాలు ఎన్నో జరుగుతున్నాయి కాని ఆ ప్రయోగాలు విజయవంతం కావని గత ప్రయోగాల వలన తెలిసింది సామ్యవాదాన్ని తొందరగా స్థాపితం చేయటం శక్యం కాదు

సహకార సంఘాలు కార్మికుల సంఘాలు ఆ కాలంలో అక్కడక్కడ స్థాపితమయినవి కార్మికుల సంఘాలను సహకార సంఘాలను ఎందుకు కలుపకూడదు అని ఒవెన్ అభిప్రాయపడ్డాడు అక్టోబరు 1833లో లండనులో కార్మికుల సంఘాలు సహకార సంఘాల కలయికతో కాన్ఫరెన్స్ స్థాపితమయ్యింది ఒవెన్ శ్రామికుల సహకారం యొక్క గొప్పతనాన్ని ఆరు నెలలలోపల అర్థం చేసుకోగలరు అని ప్రకటించాడు

ఒవెన్ కార్మికులను సంఘటిత పరచటానికి ఎక్కువ కాలాన్ని శక్తిని వినియోగించాడు ఇంగ్లాండులో సవరించబడిన చట్టము ప్యాసయ్యింది పరిపాలనలో సామంతుల అధికారం తగ్గి పెట్టుబడిదారుల పలుకుబడి బలపడింది ఈ విధమైన సంస్కరణలు చేయించటంలో పెట్టుబడిదారులు కేవలం కార్మికుల సహకారం వల్లనే సఫలీకృతులయ్యారు తమ శక్తిని గురించి తక్కువ అంచనా వేసుకోవటమే ఈ రకమైన సహకారం వలన కార్మికులు పొందిన లాభము వేతనాన్ని పెంచమనడం పని గంటలను తగ్గించమనడం నిత్యజీవితంలో ఎదురయ్యే ఇతర ఇబ్బందులను తొలగించమనడం

* New Harmony (నవశాంతి)

వరకే తమ కోర్కెలను పరిమితం చేయకుండా వారు పాలనాధికారం విషయంలో కూడా జోక్యం చేసుకున్నారు 5 అక్టోబరు 1833లో పయనీర్ అనే పేరు గల కార్మికుల సంఘ పత్రికలో సంపాదకుడు ఈ విధంగా వ్రాశాడు- "ఇపుడు మనం సమాజాన్ని చాలా సమృద్ధివంతంగా చేశాము ఇబ్బందులు మనని సమీపిస్తున్నవి సంఘర్షణ ప్రభావం అందరి మీదా పడుతున్నది తన స్థానాన్ని వదలిపెట్టిన వ్యక్తి కలంకితుడు శ్రమ గొప్పదా లేక పెట్టుబడి గొప్పదా అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వవలసి ఉంటుంది "

కార్మికులు తమ సంఘాన్ని విస్తృతపర్చి బలం చేకూర్చుకున్నారు 1933-34 మధ్య కాలంలో 8 00 000 మంది వ్యక్తులు కార్మిక సంఘంలో సభ్యులయ్యారు సాధారణ సమ్మెకు పిలుపునిచ్చారు కార్మికులు చాలా ఉత్సాహంగా ఆ సమ్మెలో పాల్గొన్నారు గ్లాస్గోలో 5 అక్టోబరు 1833లో జరిగిన సభలో సాధారణ సమ్మెను గూర్చి ప్రస్తావించేటప్పుడు వారి నోటి నుండి వచ్చిన కొన్ని మాటల వలన వారు సమ్మె అంటే ఏమనుకుంటున్నారో మనకు తెలుస్తుంది

ఇదేమీ తిరుగుబాటు కాదు ఇది కేవలం సహాయ నిరాకరణత వ్యక్తులు పని లేకుండా ఉంటారు అంతేగాని వ్యక్తులను తమ కోర్కెకు వ్యతిరేకంగా పనిచేయమని శాసించే ఏ చట్టము లేదు ఉండబోదు వారు చేతులు కట్టుకుని పొలాల్లో వీధుల్లో తిరుగుతూ ఉండగలరు ఇపుడు తమ దగ్గర కత్తులు ఉంచుకోరు ఫిరంగులు ఉంచుకోరు విద్రోహ చర్యతో కూడిన గుంపును ప్రోగుచేయరు వాళ్ల దగ్గర డబ్బున్నంతకాలం వారు చేయవలసిదంతా కేవలం ఒక వారం లేక నెలపాటు పని వదలిపెట్టడమే దీని పర్యవసానం ఏమవుతుంది? ఎముకలు పనిచేయటానికి తిరస్కరిస్తాయి దివాళా తీసిన వారి పేర్లతో గజెట్ నిండి ఉంటుంది పెట్టుబడి నాశనమవుతుంది శిస్తు వసూలు కాదు ప్రభుత్వ వ్యవస్థ చిన్నాభిన్నమౌతుంది ధనికులకు వ్యతిరేకంగా పేదలు చేసిన 'సమ్మె' అనే కుట్ర ద్వారా ఒక్క క్షణంలో సమాజంలో ఒకరిని ఇంకొకరితో బంధించిన సంకెళ్ళన్నీ బ్రద్దలవుతాయి *

ఒవెన్‌కు ఈ పద్ధతి నచ్చలేదు దేశ విముక్తి పెట్టుబడిదారులు కార్మికులు ఈ ఇరువురి సహకారం మీదనే ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయం పెట్టుబడిదారులు కూడా ఉత్పత్తిదారులు అందుచేత స్నేహపూర్ణ భావంతో వారిని కార్మికుల వైపుకు తెచ్చుకోవలయునని ఆయన గట్టిగా చెబుతుండేవాడు ఈ అభిప్రాయంతో ఒవెన్ 25 నవంబరు 1833న జాతీయ పునరుజ్జీవన సంఘమును స్థాపించాడు

* G assgow L berat on (Trades Un1on Gazette)

దాంట్లో ఆయన పెట్టుబడిదారులు కార్మికులకు మధ్య ఐక్యత ఏర్పర్చవలెనని అనుకున్నాడు కాని ఒవెన్ తన కాలంతోపాటు పయనించకుండా వెనక్కు పయనించాడు అంటే సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నడచుకోవటం లేదు ఇరు వర్గాల స్వార్థం సంబంధాలు విభిన్న కోణాల్లో ఉన్నవి వారిలో ఒకరు గంగానది అయితే వేరొకరు యమునానది అలాంటపుడు ఈ రెండు నదులను కలపడం ఎలా సాధ్యం? కలసి ముందుకు సాగలేవు ఒవెన్ కానివ్వండి లేక వేరొక నాయకుడు కానివ్వండి ఒక వర్గ స్వార్థాన్నే చూస్తాడు ఒవెన్‌కు వ్యతిరేకంగా రెండవ వర్గం పైకి లేచింది ఈ వర్గీయులు వర్గ యుద్ధం అనివార్యం అని చెప్పి సాధారణ సమ్మెను చేయవలెనని గట్టిగా చెప్పారు ఒవెన్ ఆయన అనుచరులు సమాన ట్రీట్‌మెంటు అనే తమ ఆదర్శం మీద గట్టిగా నిలబడ్డారు ఈ పోట్లాట వలన కార్మిక సంఘటనలో ఒక రకమైన అలసత్వం వచ్చింది సాధారణ సమ్మె చేయలేకపోయారు ఒవెన్ కీర్తి నక్షత్రం కూడా అస్తమించింది ఒకానొకప్పుడు వ్యక్తి సమాజం నుండి ఉద్భవించాడు అని చెప్పిన ఒవెన్ ఇపుడు క్రొత్త పరిస్థితుల నుండి కొంచెము కూడా నేర్చుకోవాలని అనుకోవటం లేదు కొంత మంది ప్రజలను చేరతీసి వర్గశక్తి వర్గ సహకారము హృదయ పరివర్తనము మున్నగు పాత పడిపోయిన విషయాలను మరల చెప్పటంలోనే ఆయన నిమగ్నమయ్యాడు ఇంగ్లాండులో చార్టిస్ట్ ఉద్యమం జరిగింది ఫ్రాన్సులో 1848లో విప్లవం జరిగింది భారతదేశంలో 1857లో స్వాతంత్ర్యం సంగ్రామం– శక్తివంతమయిన సంగ్రామం ప్రారంభమయ్యింది మార్క్స్ వైజ్ఞానిక సామ్యవాద ప్రకటన చేయటమే కాకుండా దానిని ప్రయోగించటానికి కూడా ప్రయత్నాలు చేయసాగెను కాని ఒవెన్ మానసిక వికాసం మాత్రం 30 సంవత్సరాలకు ముందే ఆగిపోయింది 86 సంవత్సరాల వయసపుడు (1863) ఒవెన్ గ్రేట్ బ్రిటన్‌లో జరిగిన సాంఘిక వైజ్ఞానిక సభలో "శిక్ష లేకుండా పరిపాలించబడిన మానవ జాతిని గురించి ఒక వ్యాసం చదివాడు ఆ తరువాత సంవత్సరంలో (1864)లో ఒవెన్ లివర్‌పూల్‌లో అదే సభలో వ్యాసం చదవటానికి వెళ్లేటపుడు పడిపోయాడు అక్కడ నుండి తన జన్మస్థానము న్యూటన్‌కు వెళ్లి మరణించాడు

## చార్టిస్టు ఆందోళన (1837-54)

**నిరుద్యోగము–తిరుగుబాటు** రాబర్ట్ ఒవెన్ జీవితం ద్వారా ఇపుడు ఇంగ్లాండులో కార్మిక వర్గము బుల్లి మాటలు వినటం లేదు ఆశ దిలాసాల మీద సంతోషం పొందుట లేదు సవరించిన చట్టము ప్యాసవ్వటానికి రెండు సంవత్సరాల ముందు (1830)

వస్తువుల కొనుగోలుకు సంబంధించిన గొప్ప ఆర్థిక మాంద్యం ఏర్పడింది కార్మికులతోపాటు రైతుల పరిస్థితి కూడా చాలా అధ్వాన్నమై పోయింది దీనితోపాటు గొర్రెలకు భయంకర అంటురోగం సోకింది అందువలన 20 లక్షల గొర్రెలు చచ్చిపోయాయి ఈ సమయంలోనే మందుల తయారీ యంత్రాల ప్రయోగం ప్రారంభమయ్యింది దీనితో వ్యవసాయ కూలీలల్లో నిరుద్యోగం ఇంకా పెరిగింది వారు అగస్టు నెలలో కెంట్‌లో ఈ క్రొత్త యంత్రాలను నాశనం చేయటం మొదలుపెట్టారు దీనితో తిరుగుబాటు పరిస్థితి ఏర్పడింది విధ్వంసాత్మక తిరుగుబాటే కాకుండా అందోళనకారులకు అది ఒక సామాజిక ప్రోగ్రామ్ కూడానని మనకు ఆ కాలంలో బహుళ ప్రచారంలోనున్న ఒక పత్రిక ద్వారా తెలుస్తుంది

"ఈ సంవత్సర ధాన్యపు భాండాగారాలను మందులు తయారు చేసే యంత్రాలను కల యజమానుల పనిపడతాం మూడవ సంవత్సరంలో మేము రాజకీయవేత్తలతో యుద్ధం ప్రారంభిస్తాము "

ఈ సమయంలో ఇంగ్లాండులో రైల్వేల నిర్మాణం భారీ ఎత్తున సాగుతోంది. వార పత్రికల ప్రచారం బాగా ఎక్కువగా ఉంది క్రీ శకం 1823లో స్టాక్‌టన్ డార్లింగ్‌టన్ రైల్వే లైనును ఉపయోగార్థం తెరిచారు 1829 మాంచెస్టర్ కేవలం సరుకును చేరవేయటానికి ఉపయోగపడతాయి అని అనుకున్నారు ప్రయాణానికి గుర్రపుబండ్లతో సమానంగా తొందరగా రైలుబండ్లు నడువలేవు వాటిలో ప్రయాణం అంత సౌకర్యంగా కూడా ఉండదని అందుచేత అవి గుర్రపు బండ్లతో పోటీపడలేవు అని అనుకునేవారు కాని ఈ విషయం పొరపాటు అని తెలిసిపోయింది దూరాన్ని తగ్గించడానికి ఈ క్రొత్తగా కనుగొన్న (రైలు బండి) బాగా ఉపయోగపడుతుంది దానితోపాటు వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి చాలా శీఘ్రంగా చేరవేయటం ఈ రైలు బండ్లు మొదలుపెట్టినవి ఉద్యమాలు ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి వ్యాపించటానికి తక్కువ ఖర్చు అయ్యేది తక్కువ కాలం పట్టేది 1834-36లో రైళ్ళ నిర్మాణం కోసం 7 కోట్ల పౌన్లు అంటే సుమారుగా 100 కోట్ల రూపాయలు కేటాయించటంతో రైళ్ళ విస్తరణ ఎంత ఎక్కువ జరిగిందోనన్న విషయం మనకు తెలుస్తుంది

ఆ సమయంలో ఆంగ్లేయ కార్మికుల పరిస్థితిని గురించి తెలుసుకొనుటకు 22 మార్చి 1839లో చార్టిస్ట్ కన్వెన్షన్ కోసం (సభ) వ్రాయబడిన రిపోర్టు ఇలా వుంది

దారిద్ర్యం అకలి నాల్గువైపులా తాండవం చేస్తున్నదని నేను వెళ్లిన బస్తీలలోని ప్రజల దశను బట్టి చెప్పగలను లీక్‌లో కార్మికుల పేదతనం మనుష్యుడు భరించలేనంత నీచ దశకు చేరుకోవటం నేను చూశాను రోజుకు 15 గంటలు పని చేసినాగాని వారానికి 7 లేక 8 షిల్లింగులు సంపాదించగల్గుతున్నాము అని ఎంతో మంది నాతో బాహాటంగా చెప్పారు తమ పరిస్థితిని గురించి చెప్పేటపుడు వారు ఒక వేళ కరిన శబ్దాలను ఉపయోగిస్తే నాకేం ఆశ్చర్యం లేదుగాని ఇంత జరుగుతున్నప్పటికీ తమ హద్దులు దాటకుండా ఎలా ఉన్నారనేదే నాకు ఆశ్చర్యకరమైన విషయము శీఘ్రముగా ఏదో ఒకటి చేయకపోతే కార్మికులకు ఇంకా ఎక్కువ వేతనం ఇవ్వకపోతే ఏదో ఒక భయంకరమైన ఘటన జరుగుతుందని చెప్పటానికి మాత్రం నేను వెనుకాడను నాకు ఇంగ్లాండు కార్మికులంటే చాలా ఇష్టం ఉన్నాగాని వారిని శాంతిపరచటం మాత్రం అసంభవం నేను ఆ ప్రదేశాలకు వెళ్ళనా? లేక మీ దగ్గరకు రానా? వారికి శాంతి వ్యవస్థను గూర్చి సందేశం వినిపించనా? కాని ఇదంతా వ్యర్థమవుతుందని నాకు భయం ఈ ప్రదేశాల్లో ప్రజలు ఈ విధంగా చెబుతున్నారు- "ఆకలితో చచ్చే బదులు కత్తితో అంటే కత్తి పుచ్చుకొని పోరాడుతూ చావడం ఉత్తమం "

1831లో కార్మికులు "కార్మిక వర్గ జాతీయ సంఘము" అనే ఒక సంఘాన్ని నెలకొల్పారు అది కార్మిక సంఘాల నాధారంగా రూపొందబడింది ఈ సంఘము మరియు "పేదవాని రక్షకుడు * అనే ఈ రెండూ కలసి జనాన్ని మేల్కొల్పటంలో చాలా సహాయపడినవి ఉద్యమం తీవ్రమయినపుడు వర్గ సంఘర్షణ సాధారణ సమ్మె అనే విషయాలను చూచి ఒవెన్ ఎంత గాబరాపడ్డాడోనన్న విషయాన్ని గూర్చి మేము ఇంతకు ముందే చర్చించాము చార్టిస్టు ఆందోళనకారులలో ఎంతమంది ప్రముఖులో ఒవెన్ శిష్యులు కాని ప్రజల సామూహిక సంగ్రామం- ఆర్థిక రాజకీయ రంగాల్లోని పోరాటాన్ని ఒవెన్ ఒప్పుకొనకపోయినప్పటికీ ఆయన శిష్యులు మాత్రం ప్రజల పోరాటాన్ని గట్టిగా బలపరిచారు ఉత్తేజం కల్గించే కొత్త ఆలోచనలు వినటానికి చదవటానికి కార్మికులు చాలా ఉత్సాహంతో ఉన్నారు వారు తమ సమస్యలను గురించి చర్చించుకునేవారు గవర్నమెంటు ఈ తీరును చూచి పత్రికల మీద కాగితం మీద టాక్సు వేసింది పుస్తకాలకు ఉపయోగపడే పేపర్ల ధర చాలా పెంచేసింది కాని వీటిలో ప్రవాహం ఎట్లా ఆగుతుంది? ఇందుచేత కార్మికులు చట్టానికి వ్యతిరేకంగా అచ్చువేయటం వితరణ మున్నగునవి ఏర్పాటు చేసుకున్నారు ఈ చట్ట వ్యతిరేక చర్యలు చేసినందుకు గాను కొంతమంది జైలు శిక్షననుభవించారు కొంతమందికి జుర్మానా వేశారు అటువంటి వారి

* Poor man s guard an

సహాయార్థం-పీడితుల కోసం ఫండ్ ను తెరిచారు పత్రికలు ఉత్తరాలు మాత్రమే కాకుండా రుమాళ్లను కూడా ప్రింటుచేసి విప్లవ సిద్ధాంతాలను నలువైపులా వ్యాపింపచేసే వాళ్లు క్రీ.శకం 1836లో పత్రికలకు వ్యతిరేకమైన చట్టాన్ని రద్దు చేశారు ఆ సమయానికి ఆ చట్టాన్ని వ్యతిరేకించి నేరానికిగాను 500 మంది కార్యకర్తలను జైళ్లకు పంపారు

## చార్టరు లేక అధికార పత్రము

జూన్ 1836లో లండను కార్మిక సంఘము* స్థాపితమయ్యింది ఒవెన్ యొక్క సరళ ఆలోచనలననుసరించే ఇది స్థాపితమయ్యింది కాని పరిస్థితుల వలన ఈ సంఘం ముందుకు వెళ్లటం తప్పనిసరి అయ్యింది 1837లో మళ్లీ వస్తువుల కొనుగోలు మాంద్యము మొదలయ్యింది నిరుద్యోగం ప్రబలింది దానితో మళ్లీ చట్ట సవరణ ప్రస్తావన పార్లమెంటు ముందు ప్రవేశపెట్టారు ఫిబ్రవరి 1837లో సంఘము 6 కోర్కెలలో ఒక వినతి పత్రాన్ని తయారు చేసింది ఈ కోర్కెలనే తరువాత చార్టరు కోర్కెలు అని చెప్పారు ఈ పేరు మీదనే ఈ ఉద్యమం పేరు చార్టిస్టు ఉద్యమంగా మారింది ఆ ఆరు కోర్కెలు ఇవి -

1) మేజర్లందరికీ ఓటు హక్కు
2) వార్షిక పార్లమెంటు
3) రహస్య ఓటింగు
4) పార్లమెంటు మెంబర్లకు వేతనము
5) ఓటు హక్కు కల్గి ఉండటానికి సంపదను కలిగి ఉండటం వలననే షరతును తొలగించటం
6) సమానమైన ఎన్నికల రంగము

## చార్టిస్టు నాయకులు

### విలియమ్ లొవైట్ (1800-77)

చార్టర్ ప్రతిని విలియమ్ లొవైట్ అనే ఒక వడ్రంగి తయారు చేశారు లొవైట్ పది సంవత్సరాల ప్రాయం నుండి కార్మిక ఉద్యమాల్లో పాల్గొనేవాడు ఈ ఉద్యమం ఇంగ్లాండంతా చాలా శీఘ్రంగా వ్యాపించింది చార్టిస్టుల రీడింగు సభలో రెండున్నర

---

* The London Working Man s Assoc ation

లక్షల ప్రజలు హాజరవ్వటం వలన (మే 1837) మనకు చార్టిస్టు ఆందోళన వ్యాప్తిని గురించి తెలుస్తున్నది చార్టిస్టు ఆందోళన వెనుక పని చేస్తున్న భావాల నమూనాను చూడండి– జోసఫ్ రెవర్ స్టెపెంస్ అనే ఫాదరు (1805–79) తన ఒక ఉపన్యాసంలో ఈ విధంగా చెప్పాడు – మిల్లు యజమానుల అత్యాచారాలను గూర్చి ఫ్యాక్టరీలోని ప్రతి రాయి ప్రతి ఇటుక మీద (కార్మికుల) రక్తపు అక్షరాలతో వ్రాసి వుంది "

ఈ రాజకీయ బానిసత్వం నుండి మనం మనలను ఎలా విముక్తులను చేసుకుంటాము? పేరుకు మాత్రంగా ఉన్న నాయకుల్లారా మితవాద నాయకుల్లారా క్రూరులైన టోరీల మీద భరోసా పెట్టుకుని కాదు కాని మన శక్తి మన న్యాయ సమ్మతమైన కోర్కెల భరోసా మీద మనం మన స్వాతంత్ర్యాన్ని పొందగలము "

### ii) హెన్రీ హెథ్‌రింగ్‌టన్ (1792-1849)

ఈయన కంపోజిటరు ప్రెస్ స్వేచ్ఛను గట్టిగా సమర్థించేవాడు ఈయన ఎన్నోసార్లు జైలు శిక్ష అనుభవించిన యోధుడు అత్యంత సహృదయుడు మరియు ఉదారుడు ఆయన ఈవిధంగా చెప్పాడు– "ప్రజలందరూ విశ్వసిస్తున్న సర్వశక్తి వంతమైన ఆ సర్వజ్ఞుడు శుభకరమైన ఈశ్వరుని ఉనికి నేను ఒప్పుకోవటం లేదని నేను శాంతంగా దృఢంగా చెప్పుతున్నాను మృత్యువు అనంత నిద్ర అని నా నమ్మకం పురోహిత వర్గము మూఢ నమ్మకాలు మానవుల త్రోవలో బలమైన అడ్డంకులని నేను అనుకుంటున్నాను (ఈ) స్వార్థంతో కూడిన ఈ వ్యవస్థ నిజంగా మనుష్యులనందరినీ బానిసలు మూఢవిశ్వాసపరులు లేక నేరస్తులుగా తయారు చేయటానికి శిక్షణ ఇస్తుంది పంటలు పండే భూమి యంత్రాలు పనిముట్లు ఆయుధాలు మనుష్యుల శ్రమ నుండి ఉద్భవించిన ఫలితమంతా కేవలం పని దొంగల చేతుల్లోనే ఉంటుంది సంపదను పెంపొందించేవారి చేతుల్లో కేవలం శ్రమ మాత్రమే ఉంటుంది అప్పటి వరకు ఎప్పటికీ అంతంకాని ఈ దు ఖము ఇలా ఉండటం తప్పనిసరి "

## చార్టరు సంఘ "ప్రకటనా పత్రము

### చార్టరుతో పాటుగా చార్టరు సంఘం ఈ క్రింది ప్రకటనను చేసింది

లండను 8 మే 1838 "దేశ సోదరుల్లారా (ప్రజా) ప్రతినిధులచే స్వయంగా నడుపబడే పాలనయే రాజ్యానికి న్యాయప్రదమైన ఆధారము– పరిపాలనకు సంబంధించిన అధికారాలకు ఒకే ఒక నిజమైన ఆధారము– మంచి రాజ్యాంగ విధానానికి

ఒకే ఒక న్యాయమైన మాత అని మేము అంగీకరిస్తున్నాము ఇతర ఆధారాల మీద నిలబడిన ప్రభుత్వాలన్నీ అరాచకం లేక స్వేచ్ఛా చారిత్వం వైపుకు వెళతాయనే విషయాన్ని మేము శాశ్వత సత్యంగా అంగీకరిస్తున్నాము ఇంతే కాకుండా ఇలాంటి ప్రభుత్వాలు ఒకవైపున వర్గాన్ని (తమ వర్గాన్ని) సంపదను పూజిస్తాయి రెండవ వైపున పేదరికాన్ని పెంచుతాయి ఎన్నికలలో నిలబడిన తమ అభ్యర్థుల ప్రతిజ్ఞలలో వీటిని చేర్చుతారని మా ఆశ దీనికి సంబంధించిన ప్రచారాన్ని ఇంకా పెంచుతారు ఈ సిద్ధాంతాలను గూర్చి చర్చిస్తారు ఉదారవాదులు సవరించిన చట్టాన్ని తయారు చేసిన రీతిగానే ఈ తీర్మానాన్ని కూడా ఇంగ్లాండు దేశ చట్టముగా చేయవలెనని నిర్ణయిస్తారు "

## జేమ్స్ ఒబ్రాయన్ (1805-64)

చార్టిస్టు నాయకుడు జేమ్స్ బ్రొంటర్ ఒబ్రాయన్ తనను గూర్చి ఈ విధంగా వ్రాశాడు – "నా మిత్రులు నన్ను చట్టం చదవటానికి పంపించారు కాని నేను తీవ్రవాద సంబంధమైన సవరణల కొరకు సంతోషంగా ఆందోళన చేయటానికి అంగీకరించాను కొన్ని రోజుల వరకు నేను రెండింటినీ చదివాను కాని చట్టం కేవలం కల్పితమని పనికిరానిదని తీవ్రవాదుల సవరణలు సంపూర్ణ సత్యములు అత్యవసరమయినవని నేను తెలుసుకున్నాను ఒబ్రాయన్ ఉత్తర దిశ నక్షత్రం లో ఈ విధంగా వ్రాశాడు-

అందరికీ ఓటు హక్కు వలన బంజరు భూమిగా ఉంచబడిన భూమిని చక్కచేయటానికి నీకు అధికారం లభిస్తుంది- ఇది దేశంలోని ధనం మీద అధికారం- ఈ అధికారంతో జాతీయ బ్యాంకులను స్థాపించవచ్చు మూడు కోట్ల ఎకరాల భూమిలో సగం భూమి సేద్యానికి తగినది దీనిమీద అధికారం లభిస్తుంది "

## చార్టిస్టు సభలు

చార్టిస్టు ఉద్యమం 21 మే 1839లో గ్లాసోలో 2 /2 లక్షల ప్రజలతో బ్రహ్మాండమైన సభతో ప్రారంభమయిన సంగతి మేము ఇంతకు ముందే చెప్పాము ఆ సందర్భములో జరిగిన ఊరేగింపు చిరస్మరణీయము ఆరు లైనులలో ప్రజలు తొందర తొందరగా నడుస్తున్నప్పటికీ ఆ ఊరేగింపు ఒక స్థలాన్ని దాటుటకు 1 /2 గంటలు పట్టింది కార్మికులు వృత్తి పనివారల సమాఖ్యలవారు తమ జండాలు తీసుకుని ఊరేగింపులో పాల్గొన్నారు న్యూకాసల్ (80 000) బర్మింగ్‌హామ్ (2 00 000) మాంచెష్టరు (3 00 000) బ్రెడ్ ఫోర్డ్ (1 00 000) ఇంకా ఇతర ప్రదేశాలలో అట్టహాసంగా సభలు జరిగాయి కార్మికుల నినాదాలు- సెటర్ల్లో జరిగిన

హత్యాకాండను గుర్తుంచుకొనండి "భార్యాబిడ్డల కోసం మేము ఈ కత్తితో పోట్లాడుతాము" "ఆకలితో మాడి చావడం కంటే కత్తి దెబ్బతో చావడం మేలు" "మనుష్యుని కంటే పంది ఎక్కువ విలువైనది" అక్టోబరు 1839లో టార్చిలైట్ల ఊరేగింపులు సభలు జరిగాయి చార్టిస్టు ఉద్యమకారులు ఎన్నో వీరగీతాలు వ్రాశారు -

లేవరా బిడ్డా శత్రువుతో పోరాడరా

సత్యము తెలివి నీ ఆయుధాలు

ఈ టోరీలు ఈ లిబరల్సు

వారు చేసిన విశ్వాస ఘాతాన్ని మట్టు పెట్టవోయి

"ఈ స్వాతంత్ర్యానికి విలువ ఎంతో తెలుసా?

దాన్ని సాధించేటందుకు ఎందరో నేలకొరిగి అమరులయ్యారు

అలాగే మేమూ స్వతంత్రులమవుతాం

లేకుంటే బలి అవుతాం "

1839లో జరిగిన సభలు ఇంకా ప్రమాదకరంగా తయారయినవి ఒక ఉపన్యాసకుడు ఈ విధంగా చెప్పాడు-

"ఒకానొకప్పుడు ప్రతి ఆంగ్లేయుని కుటీరంలో ఒక తుపాకీ దానితో పాటు ఒక పంది మాంసపు కండ ఉండేది. ఇపుడు ఆ మాంసపు ముక్క ఉండుట లేదు కారణం తుపాకులు లేవు గనుక మళ్లీ తుపాకిని రానివ్వు దాని వెనుకనే మాంసపు ముక్క కూడా వచ్చేస్తుంది " (హోర్నీ)

4 ఫిబ్రవరి 1839లో లండనులో చార్టిస్టు సమ్మేళన జరిగింది దేశం నలుమూలల నుండి ప్రతినిధులు వచ్చారు 49 మంది ప్రతినిధులలో 25 మంది మధ్య తరగతివారు 24 మంది కార్మికులు మధ్య తరగతి వారు చేద్దామా చేయవద్దా అనే ఊగిసలాటలో పడిపోయారు అటు కార్మిక వర్గం మాత్రం ఏదో ఒకటి చేద్దామనే కృతనిశ్చయంతో ఉంది చివరకు బర్మింగ్‌హాం మధ్య తరగతి తీవ్రవాదులు స్వయంగా ఆందోళన చేయడానికి ముందుకు వచ్చారు కరువు వ్యాపిస్తుంటే కూలి తగ్గిస్తుంటే నిరుద్యోగం చాలా భయంకర రూపాన్ని దాల్చుతుంటే ప్రజలు ఎందుకు కృతనిశ్చయులవ్వరు? లాంగ్‌షైరు దక్షిణ వేల్సులోని కార్మికులు పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది వారు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారు వారు తమకున్నదంతా

అమ్ముకుని ఆయుధాలు కొన్నారు బైబిల్‌లో ఉన్న ఈ క్రింది వాక్యాన్ని ఉటంకించేవారు- "ఎవరి దగ్గరైనా కత్తి లేకపోతే వాడు తన బట్టలనయినా అమ్మి కత్తిని కొనాలి " వారు రహస్య సంఘాలను స్థాపించారు కవాతు చేయడం మొదలు పెట్టారు ప్రభుత్వం వారి మహాసభను అంతం చేయటంలోను సి ఐ డి లను పంపడం రెచ్చగొట్టే వారిని పంపే పనిలో మునిగి తేలుతూ ఉంది వారి 9 అక్టోబరు సమావేశం ఈ క్రింది తీర్మానాన్ని చేసింది- (మాకు) పూర్తి నమ్మకం ఉంది ప్రజలు ఆయుధాలతో సంసిద్ధులవ్వడానికి విధానవేత్తలు సమ్మతిస్తున్నారు " 7 మే రోజున పార్లమెంటుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించడం ఆ సమావేశం చేసిన ముఖ్య తీర్మానం

వినతి పత్రం పంపిన తరువాత దేశమంతటా తిరుగుబాటు జరుగుతుందని దానిని ఎదుర్కొనుటకు ప్రభుత్వం సన్నాహాలు చేసింది దక్షిణ వేల్స్ మాన్‌చెస్టరు ఇంకా ఇతర అశాంత వాతావరణ మున్నచోటకు సైన్యాన్ని పంపించింది సైన్యాన్ని మామూలు ప్రజల నుండి వేరు చేసి బారక్స్‌లో ఉంచడం మొదలయ్యింది మే నెల 3వ తేదీన ఏ రకమైన ఆయుధాన్ని ధరించి ఒక పౌరుడు నడవడం సైనిక కవాతు చేయడం చట్ట విరుద్ధమని ప్రభుత్వం ప్రకటించింది తమ ధన ప్రాణ రక్షణ కోసం ఆయుధాలను ధరించడానికి సాధారణ ప్రజలు సంసిద్ధులు కావాలని ప్రభుత్వం ఆజ్ఞ ఇచ్చింది ధనవంతులు వ్యాపారులు వెంటనే ఆయుధాలను ధరించి ప్రత్యేక పోలీసు కానిస్టేబుల్ అయ్యారు వర్గ స్వార్థం నగ్నంగా నాట్యం చేయసాగింది గవర్నమెంటు "ధనికులకు పేదవారికి వ్యతిరేకంగా పోరాడటానికి ఆయుధాలను అందిస్తూ ఉంది "

## వినతి పత్రము - పార్లమెంటు ఆమోదం

7 మే 1839న 12 /2 లక్షల వ్యక్తుల సంతకాలతో వినతి పత్రాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టమని పార్లమెంటు సభ్యుడయిన ఎటవుడ్‌కు ఇచ్చారు ఆ వినతిపత్రం బరువు సుమారుగా 8 /2 మణుగులు దానికి ఉపయోగించిన కాగితం పొడవు రెండు మైళ్లు జూన్ 14న వినతిపత్రాన్ని పార్లమెంటు ముందు ఉంచారు జులై 12న పార్లమెంటులో దానిని గురించి చర్చ జరిగింది కావాలని చెప్పి గవర్నమెంటు ఆలస్యం చేసింది దానితో రెచ్చిపోయిన కార్మికులు ఏదో ఒకటి అంటే ఏదో ఒక అనర్థం చేస్తారని సర్కారు వారి ఉద్దేశ్యం ఇలాగైనా సైన్యాన్ని ఉపయోగించుకోవడానికి అవకాశం దొరుకుతుందని దాని ఉద్దేశ్యం సమావేశం పోరాటం సల్పటానికి ఈ క్రింది పద్ధతులను స్వీకరించింది- అద్దె పన్ను శిస్తు చెల్లించడాన్ని తిరస్కరించడం చార్టిస్టు అభ్యర్థులకు సహాయం చెయ్యటం చట్టం రాజ్యాంగ విధానం ఇచ్చిన హక్కులను

రక్షించుకోవడానికి ఆయుధాలను ఉపయోగించడం సమావేశం తరపున ఇచ్చిన ఒక ఉపన్యాసం

"నా దేశ సోదరులారా మన పరాక్రమ వంతులైన పూర్వీకులు తమకున్న అధికారాలను గూర్చి గర్వటపడుతుండేవారు ఈ అధికారాలను వారు క్లుప్తంగా చట్టబద్ధం చేశారు అవి చాలా స్పష్టంగా సరళంగా ఉన్నాయి కాని మనం వారి కుక్కమూతి సంతానం ఒక్కొక్కటిగా అన్ని అధికారాలను పోగొట్టుకున్నాము మనము అందుకోసం విచారపడలేదు ఇప్పుడు పోయిన అధికారాలు పోగా మిగిలిన కొద్దిపాటి అధికారాలు కూడా చట్ట నిర్మాణంలోని తికమకలు గజిబిజి వల్ల పోయాయి బ్రిటను దేశ స్త్రీ పురుషుల్లారా పుట్టిన దగ్గర నుండి చచ్చే వరకు చస్తూ చస్తూ పనిచేయడానికి మీరు తయారుగా ఉన్నారా? మీ శ్రమ వల్లనే సోమరులు అభిమానులు దోపిడీదారులు పోషింపబడతారు చాలా గొప్ప వారు అవుతారు యంత్రాలు ప్రసాదించిన సదుపాయం సంఘ జీవితంలో పెద్ద శాపంగా తయారవుతుంది నీవు నోరు మెదల్చకుండా గమ్మున ఉంటావా? పిల్లలు తమ తల్లిదండ్రులతో భార్యలు తమ భర్తలతో పోట్లాడటం తప్పనిసరి అవ్వటాన్ని మొత్తం సంఘం శారీరకంగా మానసికంగా పతనం అవ్వటాన్ని ధనం ఉన్న రాజులు బిరుదులున్న రాజులకు సంఘమంతా సేవకులవటాన్ని నీవు ఎంత కాలం చూస్తూ ఊరుకుంటావు

## తిరుగుబాటు - బర్మింగ్‌హామ్

జులై 4న బర్మింగ్‌హామ్‌లో కార్మికులు శాంతియుత సభను జరుపుకొంటున్నారు ఒక కార్మికుడు ఒక పత్రికలో అచ్చయిన ఒక లేఖను గట్టిగా చదువుతున్నాడు ఈ సమయంలో అంతకు ముందే లండను నుండి వచ్చిన పోలీసులు ఏ విధమైన సూచన ఇవ్వకుండా వారిని కళ్లు మూసుకుని మరీ ఇష్టం వచ్చినట్లు తన్నటం ప్రారంభించారు పిల్లలను చంటి బిడ్డలను కూడా వారు వదలలేదు మొదట ప్రజలు ఉరుకులు తీశారు కాని కొన్ని నిముషాలల్లో వారు మళ్లీ తిరిగి వచ్చారు ఇరువురి మధ్య పోరాటం ప్రారంభమయ్యింది ఎంతో మంది పోలీసులు కూడా గాయపడ్డారు చాలా మందిని అరెస్టు చేశారు మరుసటి దినం మార్షల్‌లాను విధించారు వీధుల్లో సైన్యం పోలీసు బలగం గస్తీ ఉంది దుకాణాలను మూయించారు ధనిక కుటుంబీకులు పట్టణాలను వదలి పారిపోయారు కార్మికులు బాహాటంగా తమ సభలను జరుపుకున్నారు సైనికుల బలప్రయోగంతో ఆ సభలను భగ్నం చేస్తూనే ఉన్నారు జులై 12న 46/235 ఓట్ల మెజారిటీతో పార్లమెంటు ఆ వినతిపత్రాన్ని తిరస్కరించినపుడు ప్రజల విచారం అంతా

ఇంతా కాదు జులై 15న మళ్లీ బర్మింగ్‌హామ్ మైదానంలో కార్మికులు సమావేశమయ్యారు వెంటనే రోడ్ల మీద లైట్లన్నీ ఆరిపోయాయి ప్రజల శత్రువులయిన అనేక ప్రముఖుల ఇండ్లకు నిప్పంటించారు వెండి బంగారం బజార్లలో చెల్లాచెదురుగా పడి ఉంది కాని ప్రభుత్వం కూడా ఏ శ్రామికుడు ఆ బంగారాన్ని ముట్టుకోలేదని ఒప్పుకుంది పోలీసులు సైన్యము పరిస్థితిని అదుపులో పెట్టలేకపోయారు ధనవంతులు పట్టణం విడిచిపారిపోయారు 5 రోజుల వరకు పట్టణంలో కార్మికుల అధికారం ఉంది వారి పనులు నిరభ్యంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి

ఐస్టన్‌లో అంటించిన వినతిపత్రంలో ఈ మాటలు వ్రాయబడి ఉన్నాయి– "ఐస్టన్ ప్రజలారా అందరికీ రొట్టె అయినా కావాలి లేకుంటే అందరి హత్య అయినా జరగాలి మీ కత్తులను లైట్లను తుపాకులను సిద్ధం చేసుకొనండి రొట్టె లేక రక్తం జీవితం లేక మృత్యువు కొరకు అన్నింటినీ కాలతన్నండి 12 80 000 మంది రొట్టె కొరకు ఇచ్చిన పిలుపును హాస్యాస్పదమైన విషయంగా చిత్రించిన సంగతి గుర్తుంచుకొనండి ఓ దుర్మార్గురాలా మీ మిల్లులు ఇక మూతపడి ఉంటాయనే సంగతి ఆలోచించుకొనండి."

1838లో చార్టర్ వెలువడగానే హోంమంత్రి లార్డ్ జాయ్‌రస్ల్ ఈ విధంగా చెప్పాడు– "బాహాటంగా జరిగే చర్చలు ప్రజాభిప్రాయ ప్రకటనల వలన సర్కారుకు భయమేమీ లేదు కాని ఒక వేళ వ్యక్తి రహస్య సమాఖ్య ఏర్పర్చుకొనుటకు వత్తిడి తెస్తారేమో ననే భయముంది అక్కడ అపాయముంది బహిరంగ చర్చల్లో (భయము) లేదు

కాని గవర్నమెంటు ఈ విధానం మీద స్థిరంగా నిలబడి ఉండలేకపోయింది దాని కాఠిన్యత కారణంగా ప్రజలకు రహస్య సంఘటనలు ఏర్పర్చుకొనటం తప్పనిసరి అయ్యింది

## దక్షిణ వేల్సులో

దక్షిణ వేల్సులో తిరుగుబాటుకు ఏర్పాట్లు అతివేగంగా జరిగాయి ఆయుధాలు పట్టుకుని తిరుగుబాటు చేస్తే తమ హక్కులను తాము పొందగలమని వారికి నమ్మకము ఏర్పడింది వారు తిరుగుబాటు చేయడానికి నిశ్చయించుకున్నారు ఏర్పాట్లు చేసుకున్నారు కాని దేశంలో ఇతర ప్రాంతాలవారు చక్కగా సంఘటితమవలేదు వారిది దృఢ సంకల్పం కాదు వేరు వేరు ప్రాంతాలతో సంబంధాలు జోడించడం కూడా కష్టతరమైన పని వంటరిగా 3 నవంబరు 1839లో దక్షిణ వేల్సు కార్మికులు తిరుగుబాటు చేశారు ఆ రోజు రాత్రి 8 000 నుండి 10 000 వరకు యువకులు మూడు భాగాలుగా ఏర్పడి

వేరు వేరు దిశల నుండి నడుచుకుంటూ వచ్చి న్యూపోర్ట్‌లోని ఒక ప్రత్యేకించిన ప్రదేశంలో 2 గంటలకు కలువవలెనని నిశ్చయించుకున్నారు ఫ్రోస్ట్ తన వాటా యువకులతో సరి అయిన సమయానికి చేరుకున్నాడు కాని తుఫాను కారణంగా ఇతరులు నిర్ణీత సమయానికి అక్కడకు చేరుకోలేకపోయారు పగటిపూట ఎండలో 9 గంటలకు 10 వేల మంది కర్రలు లారీలు బరిసెలు కొన్ని తుపాకులు తీసుకుని అచ్చటకు చేరుకున్నారు ప్రభుత్వ ఆఫీసర్లకు ఏవిధంగానైయినా ఈ వార్త తెలియకుండా ఉండేటందుకు ప్రయత్నం చేశారు కాని ప్రభుత్వం వారికి ఏదో విధంగా ఈ వార్త తెలిసింది సాయుధ సైన్యము వెస్ట్‌గేట్ హోటల్లో గుమికూడింది హోటల్లో మాజిస్ట్రేటు ఉంటాడని శ్రామికుల ఆశ కాని అక్కడ సైనికుల తుపాకి గుండ్లు వారికి స్వాగతం పలికాయి చార్టిస్టులు ఎదిరించారు కాని వారి ఆయుధాలు సైనికుల ఆయుధాల ముందు బలహీనమైనవి వారు ప్రాణాలను కూడా లెక్కచేయక తలుపులు బద్దలు కొట్టాలనుకున్నారు కాని ఆ ప్రయత్నంలో వారు జయము పొందలేదు 15 నిముషాలపాటు తుపాకి గుళ్ల వర్షం జోరుగా సాగింది 15 మంది మరణించారు 50 మందికిపైగా గాయపడ్డారు వారిలో చాలామంది హాస్పిటల్లో మరణించారు 125 మందిని అరెస్టు చేశారు వారిలో వారి నాయకులు ఫ్రోస్ట్ విలియమ్ జాన్సు కూడా ఉన్నారు

## చార్టిస్టులను అణచివేయటం

1 జనవరి 1840లో ఫ్రోస్ట్ ఇంకా ఇతర న్యూపోర్ట్ బందీల విచారణ ప్రారంభమయ్యింది అక్కడకు వెళ్లడానికి ప్రజలకు అనుమతి ఇవ్వలేదు సంకెళ్లు వేసి ఖైదీలను కోర్టుకు తీసుకు వచ్చారు జాన్ ఫ్రోస్ట్ జెఫానియా విలియమ్ జాన్స్‌కు ఉరిశిక్ష వేశారు ఈ శిక్షను తరువాత ఆ జన్మ కారాగార శిక్షగా మార్చారు ఖైదీలు శాంతంగా తీర్పును విన్నారు కోర్టును వదలిపెట్టే సమయంలో జడ్జి వైపుకు చూస్తూ గట్టిగా అరచి చెప్పారు- "చార్టరు సిద్ధాంతానికి మూడు తాళంచెవిలు "

జూన్ 1840 నాటికి 500 మంది చార్టిస్టులను అరెస్టు చేశారు అనేక మంది చార్టిస్టులు స్వయంగా తమ కేసు విచారణకు సంబంధించిన విషయాన్నంతా చూసుకున్నారు కోర్టు బోనును తమ సిద్ధాంత ప్రచారానికి ఉపన్యాస వేదిక మాదిరిగా వాడుకున్నారు ఖైదీ తన సరళమైన భాషలో తన దీన స్థితిని గురించి చెప్పటం మొదలు పెట్టగానే అక్కడ హాజరయిన ప్రజల కళ్ల నుంచి కన్నీటి బొట్లు జలజలరాలాయి

ప్రభుత్వం చార్టిస్టు పత్రికలను మూసి వేయించింది కార్మిక సంఘాల పని బంద్ అయ్యింది ప్రభుత్వ జుల్ము కొంతకాలం వరకు విజయం సాధించింది చార్టిస్టు ఉద్యమం ఇపుడు రహస్యంగా పని మొదలు పెట్టింది లేక అది శ్రామిక వర్గ ఉద్యమంలో ఒక భాగమయ్యింది

## సంతకాలతో కూడిన ఇంకా మూడు వినతిపత్రాలు

24 జులై 1840లో మిగిలిన చార్టిస్టులు మాంచెస్టర్ సమావేశమై జాతీయ చార్టరు సభ అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించారు దాని ఉద్దేశ్యం- ప్రజల్లో చార్టిస్టు సిద్ధాంతాల ప్రకారం కామన్సు సభలో ప్రజలందరికీ విశ్వాసం కుదిరినటువంటి ప్రాతినిధ్యాన్ని స్థాపించటం "

వేరొక జాతీయ వినతి పత్రాన్ని తయారు చేశారు దాని మీద 20 లక్షల ప్రజల సంతకాలు పెట్టించారు ఈసారి పార్లమెంటులో వినతి పత్రానికి అనుకూలంగా ప్రతికూలంగా సమాన ఓట్లు వచ్చినవి కాని స్పీకరు ఓటుతో ఆ వినతి పత్రం వీగిపోయింది

1 మే 1942లో రెండవ జాతీయ వినతి పత్రాన్ని 33 17 702 మంది ప్రజల సంతకాలతో 20 మంది వ్యక్తులు తమ భుజాల మీద మోస్తూ తీసుకువచ్చి కామన్సు సభ ముందుంచారు ఆ వినతి పత్రానికి ముందు భాగాన 33 17 702ల సంతకాలు పెట్టించారు వెనక వైపున స్వాతంత్ర్యాన్ని గూర్చి వ్రాసి ఉంది వినతి పత్రాన్ని వ్రాసిన కాగితం పొడవు 6 మైళ్లు కామన్సు సభలో దానిని గురించి చర్చ జరుగుతున్నపుడు మెకాలే ఈ విధంగా చెప్పాడు -

"నేను అందరికీ ఓటు హక్కుకు వ్యతిరేకిని ప్రభుత్వం స్థాపితమై ఉన్నచోట ప్రజలందరికీ ఓటు హక్కు ఇవ్వడం అపాయకరమని నా నమ్మకం ధనవంతులు ఇంకా ఇతరులు ఉన్నచోట కూడా అందరికీ ఓటు హక్కు అపాయకరమని నా అభిప్రాయము ఇంతేకాకుండా నాగరికత ఉనికికి ఈ ఓటు హక్కు బద్ధ విరోధి "

49/287 ఓట్ల మెజారిటీతో వినతిపత్రం వీగిపోయింది 1844 నాటికల్లా* చార్టిస్టు ఉద్యమం సద్దుమణిగి పోయింది కాని 1846 నాటికల్లా అది మళ్లీ నెమ్మది నెమ్మదిగా తలెత్తసాగింది చార్టిస్టు నాయకుడు ఒకోనర్ 1857 ఓట్లు సంపాదించి 89 ఓట్లు వచ్చిన లిబరల్ మంత్రి సర్ జాన్‌హోబ్‌హౌస్‌ను ఓడించాడు 50 లక్షల సంతకాలతో

ఇంకొక వినతిపత్రాన్ని సమర్పించడానికి నిర్ణయం జరిగింది దానిని పార్లమెంటు భవనంలోకి తీసుకు వెళ్లేటపుడు (1846) ఏప్రియల్ 10న ఊరేగింపు జరపటానికి కూడా నిర్ణయం జరిగింది ఈసారి ప్రభుత్వం 2 /2 లక్షల ప్రత్యేక పోలీసు బలగాన్ని నియమించింది పెద్ద తుపాకులతో 12 000 సైన్యాన్ని లండనులో దింపింది ఉదయం 10 గంటలకు ఊరేగింపు మొదలవ్వనున్నది కాని 9 గంటలకు ఒకోనర్ గజగజలాడిపోయాడు చివరకు ఊరేగింపు బయలుదేరలేదు దానికి బదులుగా సభ జరిగింది 57 లక్షల సంతకాలతో వేరొక వినతి పత్రాన్ని సమర్పించారు కాని ఒక పరిశీలన కమిటీ ఈ సంతకాలలో కేవలం 19 75 496 సంతకాలను మాత్రమే వాస్తవ సంతకాలుగా అంగీకరించింది

## చార్టిస్టు ఉద్యమం చివరి రోజులు

దేశంలో ఉద్యమం పెరుగుతూ వచ్చింది మళ్లీ తిరుగుబాటుకు ఏర్పాట్లు యుద్ధ కాలపు సైనిక కవాతు ప్రారంభమయ్యింది ప్రభుత్వం 1839 1842లో చేసిన ఏర్పాట్ల లాంటి ఏర్పాట్లను మళ్ళీ చేసింది అక్కడక్కడ ప్రజలు సైన్యము మధ్య సంఘర్షణలు వచ్చాయి చాలా పెద్ద సంఖ్యలో ప్రజలను అరెస్టు చేశారు ఇటువంటి సమయంలో ఒకోనర్ ఇంకా ఇతర మితవాద చార్టిస్టులు పాలసీనను నిర్మాణంలోను విభేదించారు

అంతరంగిక బలహీనతలను అర్థం చేసుకొనుటకు వాటిని దూరం చేయటానికి ప్రయత్నం చేయబడింది 1851లో హార్నీ జాన్స్‌ల ప్రయత్నం వలన చార్టరు* సంఘము ఒక విస్తృత శ్రామిక వర్గీయుల కార్యక్రమాన్ని అంగీకరించింది దాంట్లో సోషలిజం వైపుకు ఎక్కువ బలంగా మొగ్గింది కాని చార్టిస్టులు సకాలంలో మేల్కొనక ఆలస్యముగా మేల్కొన్నారు క్రమంగా బలహీనపడుతూ 1854 నాటికల్లా జాతీయ చార్టిస్టు సంఘము అంతమొందింది

---

* అయినప్పటికీ ఆంగ్లేయ పెట్టుబడిదారులు ఎంత గాబర పడ్డారనే విషయం వారి పత్రిక టైమ్స్ (జూన్ 1844)లో వ్రాయబడిన ఈ వాక్యాల ద్వారా తెలుస్తుంది "భవంతుల నుండి యుద్ధం కుటీరాల నుండి శాంతి - వారు తిరిగి వచ్చి దేశాన్ని ప్రతిధ్వనింపచేయగలరు అన్న భయానికి ఇది యుద్ధ సంబంధమైన నినాదం ధనికులు జాగ్రత్తగా ఉండవలె "

* Nat onal Charter Assoc at on

# చార్టరు సిద్ధాంతము

చార్టరు సిద్ధాంతం మొదటి కార్మిక వర్గ రాజకీయ ఉద్యమం తన ఉద్దేశ్యంలో అది జయప్రదము కానప్పటికీ దాని ప్రయత్నం మాత్రం వృధా కాలేదు పది లక్షల చార్టిస్టు ప్రజలలో నుండి వచ్చింది ఊరికే చావలేదు చార్టరు సిద్ధాంతము అది అనుభవించిన దారుణాలు దాని అనుభవాలు దాని బలహీనతలు ఆధునిక సోషలిస్టు పునాదికి తోడ్పడినాయి మార్క్సు ఏంగిల్స్ పరోక్షంగా చార్టిస్టు ఉద్యమాల నుండి అనుభవం గడించారు చార్టిస్టు సిద్ధాంత ప్రయోగాలు మార్క్సు సిద్ధాంత రూపం దాల్చినవి

హేర్నీ 1845లో చార్టరు సిద్ధాంతాన్ని గూర్చి ఈ విధంగా వ్రాశాడు "దున్నేవాడే భూమికి యజమాని దానిని పండించే వాడికే దానిని తినే హక్కు ఉంటుంది భవంతులను నిర్మించే వారే వాటిల్లో నివశిస్తారు నిరుపయోగులు తప్ప వేరొకరు ఆకలితో మాడి చచ్చిపోరు "

1854లో చార్టిస్టు సిద్ధాంతం అంతమొందింది ఇంగ్లాండు దేశ పాలకవర్గం దిగుమతులనే కాళరాత్రుల నుండి బయటపడి నిశ్చింతతో ఉన్నారు ఇది జరిగిన మూడు సంవత్సరాల తరువాత 1857లో పరతంత్ర భారతదేశం సుమారు 100 సంవత్సరాల పాటు ఆంగ్లేయుల బానిసత్వాన్ని అనుభవించిన తరువాత స్వతంత్ర్యం పొందటానికి ప్రయత్నించింది కాని 1857లో జరిగిన తిరుగుబాటు పూర్తి జాతీయ పోరాటం కాదు రైతుల తిరుగుబాటు కాదు ఇది జీతాల మీద బ్రతికే సైనిక తిరుగుబాటు మాత్రమే సామంతులను రూపు మాపాలని ఆంగ్లేయులు అనుకుంటున్నారు గనుక లేక వారి పరిపాలనను అంతం చేశారు గనుక ఈ తిరుగుబాటుని సామంతులు ఓడించారు ఆ సమయంలో పరాయి పాలన క్రిందకు వచ్చిన అయోధ్యలో ఈ తిరుగుబాటు ప్రజాతిరుగుబాటు రూపం దాల్చింది మరి ఇంకా వారణాసికి సమీపంలోని కొన్ని ప్రాంతాలలో ఇది జమీందార్లకు వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటు అయ్యింది ఇంత పెద్ద తిరుగుబాటు ఇంత శీఘ్రంగా ఎందుకు అణచి వేయబడిందంటే దీంట్లో పీడిత ప్రజానీకము పాల్గొనలేదు కనుక

# 11వ అధ్యాయము

# వైజ్ఞానిక సోషలిజం లేక మార్క్సిజం

ఇంగ్లాండులోని చార్టరు సిద్ధాంతాన్ని గూర్చి ఇంతకు ముందే మేము వ్రాశాము అది కార్మికోద్యమం అందు సిద్ధాంతాలకు ప్రాధాన్యత లేదు ప్రయోగానికి మాత్రం ప్రాధాన్యత ఉంది ప్రజలు చివరకు ప్రయోగాలకే కదా ప్రాధాన్యత నిస్తారు ఇంతకంటే ముందు ఉటోపియనులు తమ స్వాప్నిక సోషలిజాన్ని ప్రచారం చేశారు ప్రయోగించారు

ఉటోపియా సిద్ధాంతవేత్తలు తత్వశాస్త్ర యోగుల బోధనతో ప్రేరేపితులవ్వడమే ఆ సిద్ధాంత ప్రత్యేక లక్షణం జ్ఞాన ప్రసారం వలన సమాజంలో మార్పును తీసుకు రావచ్చునేది వారి విశ్వాసం ఇందుకోసం వారు కార్యక్రమాన్ని కాకుండా ప్రచార సహాయాన్ని స్వీకరించారు ఈ రోజుల్లో కూడా ఉటోపియా తరహా సోషలిజంకు ఉటోపియన్లకు కొరత లేదు సమాజంలోని తీవ్ర అసమానతలను చూచి కేవలం తర్క వితర్కాలతో మనం దానికి పరిష్కార మార్గము వెతకాలనుకుంటే దాని పరిణామం ఉటోపియా తరహా సోషలిజము హెచ్ జి వెల్స్ లాంటి ఉటోపియా రచయితలు ఇప్పుడు కూడా ఉన్నారు

అటు చార్టరు సిద్ధాంతము ప్రజా ఉద్యమాల సిద్ధాంతాల సాయం లేకుండా నెమ్మది నెమ్మదిగా ముందుకు వెళుతోంది ఇటు ఫూరియే ఒవెన్ లాంటి ఉటోపియా సోషలిస్టుల స్వప్నాలు ఆచరణ సాధ్యం కాదని తేలుతూ ఉంది లేకుంటే ఉటోపియా సిద్ధాంత గగన విహారాన్ని నివారించటానికి చార్టు వాద ప్రత్యక్ష చర్య జరిగింది అదే సమయంలో ఉటోపియా వాదులైన చార్టిస్టుల శిష్యులు దానిని ప్రజా పోరాటంతో

ముడిపెడుతున్నారు ఉటోపియా ఒక సిద్ధాంతము * దానికి ఎదురువాదము చార్టరు వాదము** ఈ వాద ప్రతివాదనలను కలిపి సమన్వయపరచినది వైజ్ఞానిక సోషలిజము *** ఈ వైజ్ఞానిక సోషలిజం విజ్ఞానం మీద ఆధారపడిన సైన్సులాగా సిద్ధాంతం మరియు ఆచరణ ఈ రెండూ అవసరమనుకుంటుంది సిద్ధాంతాల సహాయం లేకుండా ప్రయోగించినది ఏ వాదమయినా పూర్తిగా జయప్రదం కాదు

## కారల్‌మార్క్స్ (1818-83)

**జీవిత చరిత్ర**

5 మే 1818న రాయిన్‌లాండ్ (జర్మనీ)లోని ట్రమ్యరు నగరంలో కార్లమార్క్స్ జన్మించాడు ఆయన తండ్రిగారు జర్మన్ రాజ్యాంగ లాయరు ఆయన తాతగారు యూదుల పురోహితుడు ఆయన తల్లి ఒక పురోహితుని కుమార్తె మార్క్స్ ఆరు సంవత్సరాల బాలకుడుగా ఉన్నపుడే ఆయన కుటుంబ సభ్యులు యూదు మతాన్ని విడిచి క్రైస్తవ మతాన్ని స్వీకరించారు కార్లమార్క్స్ ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలలో చదువుకొన్నాడు ప్రభుత్వ ప్రీవీ కౌన్సిలర్ భవిష్యత్తులో తనకు మామగారైన పాన్ వెస్టఫాలేన్ అనే ఆయన వద్ద విద్యనభ్యసించాడు వెస్ట్‌ఫాలెన్ గొప్ప సాహిత్య ప్రియుడు ఆయన సాంగత్యంలో మార్క్స్ ఆయన ప్రేమను పొందాడు మార్క్స్ తాను డాక్టరేటు అవడానికి వ్రాసిన వ్యాసంలో ఈ క్రింది వాక్యాలు కూడా వ్రాసి ఆయనకు సమర్పించి ఆయన తనపట్ల చూపించిన ప్రేమను తెలిపాడు ఆ వ్యాసంలో ఆయన ఈ క్రింది వాక్యాలను వ్రాశాడు– "ఆయన ప్రతి అభ్యుదయ వాదానికి సత్యాన్ని ప్రేమించే గంభీర నిర్ణయానికి ఉత్సాహంతో స్వాగతం పలుకుతాడు ఆదర్శవాదము ఊహాజనితం కాదు సత్యమైంది యదార్థమైంది ఇంకా ఈ ప్రపంచంలో ఉన్నదని చెప్పటానికి ఆయన ప్రత్యక్ష నిదర్శనం "

17 సంవత్సరాల ప్రాయమపుడు బాన్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్ ప్యాసైన తరువాత కార్లమార్క్స్ తన తండ్రి కోర్కెకు వ్యతిరేకంగా రాజ్యాంగ చట్టం చదవనారంభించాడు 1836లో విశ్వవిద్యాలయాన్ని విడిచిపెట్టి తన రెండవ సంవత్సర అధ్యయనాన్ని బెర్లిన్‌లో కొనసాగించాడు అచ్చట దీనితో పాటు తత్వశాస్త్రం చరిత్ర సాహిత్యము మున్నగు అనేక విషయాలను అధ్యయనం చేశాడు

---

* Thes s

** An ethes s

*** Synthes s

ఇతరులతో కలవడం మాట్లాడటం వదిలిపెట్టి ఆయన రాత్రింబవళ్లు చదవటంలో నిమగ్నమయ్యేవాడు తాను చదివిన విషయాన్ని క్రోడీకరించి వ్రాయటం గ్రీకు లాటిన్ పుస్తకాలను అనువదించడం తత్వశాస్త్ర వాదాలను గురించిన అభిప్రాయాలు తన స్వంత అభిప్రాయాలను క్రమబద్ధం చేయటం తత్వశాస్త్ర రూపురేఖలను తిరిగి వ్రాయటం మూడు పుస్తకాలలో కవిత్వం వ్రాయటం ఇవన్నీ ఆ సమయంలో మార్బ్ చేసిన పనులు 1837లో ఆయన ఇంకా 19 సంవత్సరాల వయస్సులో ఉన్నటపుడే కౌంట్ ఫిఖేల యొక్క ఊహాజనిత తత్వశాస్త్రం నిరర్ధకము అనే నిర్ణయానికి వచ్చాడు యువకుడయిన మార్బ్‌లో హెగేల్ ఫిలాసఫీ కొంత ఆసక్తిని కలిగించింది ఆ సమయంలోనే ఆయన తన తండ్రికి ఈ విధంగా వ్రాశాడు- ఇప్పటి వరకు నేను ప్రియమైనదిగా భావించిన విజ్ఞాన వాదాన్ని* త్యజించి ఇపుడు యదార్ధంలో ఆదర్శాన్ని వెతుకుతున్నాను ఇంతకు ముందే నేను హెగేల్ ఫిలాసఫీని అక్కడక్కడ చదివాను కాని దాంట్లోని శుష్కప్రియాలు నాకు నచ్చలేదు ఇంకొక్కసారి దృఢ నిశ్చయంతో నేను ఈ సముద్రంలోకి దూకాలనుకుంటున్నాను ”

చివరకు మార్బ్ హెగేల్ ఫిలాసఫీ అనుచరుడయ్యాడు అంతకు ముందు తాను వ్రాసిన కవిత్వం కథల సరంజామాను కాల్చి వేశాడు యూనివర్సిటీ క్లబ్బులో కార్లమార్బ్ ఒక ఉత్సాహముగల మెంబరు అక్కడ ఆయన తత్వశాస్త్రానికి సంబంధించిన వాదోపవాదాల్లో పాల్గొనేవాడు ఆయన మిత్రుడయిన బ్రూనోం బొఎర్‌కు బాన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరు ఉద్యోగం లభించనున్నది మార్బ్‌కు కూడా తత్వశాస్త్రమంటే ఇష్టం అందుచేత ఆయన కూడా అచ్చట లెక్చరర్ కావాలనుకున్నాడు అయన రాజ్యాంగ చట్టాన్ని అధ్యయనం చేయటం వదిలి తత్వశాస్త్రం చదవటం మొదలు పెట్టాడు 23 సంవత్సరాల ప్రాయమపుడు జేనా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డిగ్రీని సంపాదించాడు ఆయన వ్యాస విషయం - దెమొక్రిత్ మరియు ఎపీక్యూరుల ప్రాకృతిక తత్వశాస్త్రం ఆయన ఆచార్య పదవిని పొందుట కోసం దరఖాస్తును పంపించాడు కాని పర్షియా గవర్నమెంటు స్వతంత్ర ఆలోచనలకు ఎప్పుడు ఇష్టపడదు బో ఎర్ మార్బ్‌లకు అక్కడ ప్రవేశం దొరకలేదు

మార్బ్ వార్తా పత్రికలకు వ్యాసాలు వ్రాసే జర్నలిస్టు అయ్యాడు ఈ సమయంలో మితవాద అభిప్రాయాలున్న కొందరు ప్రజలు “రా ఇనిష్ జా ఇటుడ్” అనే పేరుతో ఒక క్రొత్త పత్రికను నడిపారు ఆ పత్రికా నిర్వాహకులకు మార్బ్ వ్యాసాలు చాలా

* Idea sm విజ్ఞానము అంటే మానసిక జగత్తే సరియైనది దృశ్యజగత్తు మిధ్య

నచ్చాయి అంతకు ముందున్న సంపాదకుడు ఆ పదవి నుండి తొలగిన తరువాత 24 సంవత్సరాల వయస్సు గల మార్క్సును ఆ పత్రికకు సంపాదకుడిగా నియమించాడు 1842లో మార్క్స ఆ పత్రికా సంపాదకత్వాన్ని చాలా సమర్ధవంతంగా నిర్వహించాడు

మార్క్స ఇంకా అధ్యయనం కొనసాగించవలెననుకున్నాడు అందుచేత ఆయన సంపాదకత్వాన్ని వదిలి పెట్టాడు ఆ సమయంలో ఆయన తన మిత్రుడు ఫాన్ వెస్ట్‌ఫాలెస్ గారి రూప గుణసంపన్నురాలయిన కుమార్తె జెన్నీని వివాహం చేసుకున్నాడు 1843-44 మధ్య కాలంలో మార్క్స అర్థశాస్త్రము ఇంకా ఇతర విషయాల అధ్యయనం ఆలోచనలలో తమ కాలాన్ని వినియోగించాడు ఈ విధంగా 1844లో 26 సంవత్సరాల ప్రాయంలో మార్క్స పక్కా సోషలిస్టు అయ్యాడు మే 1843లో వ్రాయబడిన ఒక పత్రికలో మార్క్స ఈ విధంగా వ్రాశాడు -

"ద్రోగు చేయటం ధనం వ్యాపార వ్యవస్థ మానవ జాతిని శాసించి మరియు దోపిడీ చేసే వ్యవస్థ వర్తమాన సమాజాన్ని లోలోపల నుండి చాలా వేగంగా తొలిచివేస్తున్నది వేగంగా పెరిగే జనాభా కంటే ఎక్కువ వేగంతో ఆ వ్యవస్థ సమాజాన్ని లోపలి నుండే తొలిచివేస్తున్నది ఈ గాయాన్ని పాత వ్యవస్థ మాన్పలేదు ఎందుచేతనంటే ప్రాచీన వ్యవస్థ వద్ద ఉత్పత్తి శక్తి లేదు గాయాల్ని మాన్పే శక్తి లేదు ఆ (వ్యాపార వ్యవస్థ) వ్యవస్థకు కేవలం భోగాలను అనుభవించటం జీవించటం తెలుసు "

పూరియే పూఘేల ఉటోపియాలను దృష్టిలో పెట్టుకుని మార్క్స ఈ విధంగా వ్రాశాడు- "నా పని ఉటోపియాలను విమర్శించటం కాదు వర్తమాన సాంఘిక రాజకీయ పరిస్థితులను విమర్శించటం యుగ పోరాటాల ఆకాంక్షల సారాన్ని వెలుపలికి తీసుకురావడమే "

అక్టోబరు 1843లో మార్క్స తన భార్యతో కలసి పారిస్ వెళ్లాడు అక్కడ ఆయనను 'ఫ్రాన్సు పర్షియా సంవత్సరము అనే పుస్తకానికి సంపాదకత్వం వహించటానికి పిలిచారు 1844లో ఏంగిల్స్ వ్రాసిన ఒక లేఖ మార్క్స సంపాదకీయం వహిస్తున్న పుస్తకంలోని ఒక ప్రతిలో వెలువడింది అప్పటి నుండి ఇరువురి మధ్య స్నేహం ప్రారంభమయ్యింది చనిపోయే వరకు ఆ స్నేహం ప్రగాఢంగానే ఉంది

1844లో మార్క్స తానుగా 'పవిత్ర కుటుంబం అనే పత్రికను ప్రకటించాడు అందులో ఆయన యువకులైన హెగేల్ అనుచరులను సాంఘిక విమర్శ అనే సాహిత్య మైదానంలోకి దిగమని కోరాడు మార్క్స సిద్ధాంతంలోని కొన్ని మౌలిక అంశాలు-

చరిత్రను భౌతిక దృష్టితో వ్యాఖ్యానించడం బీజరూపంగా వర్గ సంఘర్షణ ఉండటం మున్నగునవి ఆ కాలంలో కూడా ఉన్నవి ఆయన ఇలా వ్రాశాడు- ఆ కాలపు పరిశ్రమలను గురించి అధ్యయనం చేయకుండా ఏ "కళ" నయినా అర్థం చేసుకోవడం అసంభవము ఆలోచనలు సమాజాన్ని అభివృద్ధి పరచటానికి సమర్థవంతమైనవి ప్రజా శ్రేయస్సుకు ప్రతినిధులయినప్పుడే అవి సమాజాన్ని అభివృద్ధి పరుస్తాయి లేకున్నట్లయితే ఆ ఆలోచనల ఉత్సాహాన్ని కలిగిస్తే కలిగించవచ్చు కాని వాటి వల్ల ఏ ఫలితం ఉండదు ప్రజల శ్రేయస్సును అంటి పెట్టుకుని ఉన్నంతకాలమే ఆ ఆలోచనలు ఏదైనా పనిచేయటానికి సమర్ధవంతములు ఆ ఆలోచనలు ఉత్సాహాన్ని కలుగచేయగానే అవి సహజంగా మానవజాతిని విముక్తం చేస్తాయనే భ్రమ కల్గుతుంది "

మార్క్స్ తన రాజకీయ ఆలోచనల మూలంగా జర్మనీని వదలి 1843లో పారిస్ వెళ్లవలసి వచ్చింది అప్పుడు పర్షియన్ గవర్నమెంటు ఫ్రెంచి గవర్నమెంటు మీద వత్తిడి తీసుకు వచ్చింది మళ్లీ అప్పుడు 1845లో మార్క్స్ పారిస్ వదలి బ్రసెల్స్ వెళ్లిపోవలసి వచ్చింది ఫ్రాన్సులో రెండవసారి విప్లవం జరిగేటంత వరకు ఆయన అక్కడే ఉండి అధ్యయనం చేస్తుండేవారు ప్రొధన్ వ్రాసిన తత్వశాస్త్ర దారిద్ర్యము అనే గ్రంధానికి జవాబుగా ఆయన పావరిటీ ఆఫ్ ఫిలాసఫీ అనే గ్రంధాన్ని వ్రాశారు అది 1847లో ప్రచురితమయ్యింది విదేశాలల్లో ఉండే జర్మనీ కార్మికులు 1833లో 'న్యాయపరుల లీగ్ అనే సంస్థను స్థాపించారు 1840లో దీని కేంద్రము లండనులో ఉండేది మార్క్సుకు లభిస్తున్న ప్రశంసలను విని ఆయనను గూర్చి తెలుసుకొనుటకు వారు 1847లో తమ మనుష్యులను బ్రసెల్స్ పంపించారు లీగు పేరు ఇప్పుడు 'కమ్యూనిస్టుల లీగు అయ్యింది దాని ఆధ్వర్యాన మొదటి మహాసభ 1847 వేసవిలో లండనులో జరిగింది ఆ సభలో ఏంగిల్స్ కూడా పాల్గొన్నాడు డిసెంబరులో జరిగిన మహాసభకు మార్క్స్ కూడా హాజరయ్యాడు ఆ లీగ్ కోరినందున సాంఘిక రాజకీయ ఆర్థిక సమస్యలను మార్క్స్ లోతుగా అధ్యయనం చేశాడు దాని పర్యవసానం సామాన్య ప్రజలు అర్థం చేసుకోగల తేలిక భాషలో కమ్యూనిస్టు మ్యానిఫెస్టో రూపంగా మార్క్స్ ఏంగిల్సు రూపొందించారు

ఫిబ్రవరి 1848లో జరిగిన తిరుగుబాటు వల్ల యావత్తు యూరోప్‌లో అలజడి రేగింది ఫ్రాన్స్ నుండి వెళ్లగొట్టబడిన తరువాత మార్క్స్ బెల్జియంలో ఉన్నారు తన దేశంలో కూడా తిరుగుబాటు వస్తుందేమోననే భయం బెల్జియం ప్రభుత్వానికి ఏర్పడింది అందుచేత ఆ ప్రభుత్వం కూడా తమ దేశం నుండి వెళ్లిపొమ్మని మార్క్సును ఆదేశించింది

విప్లవం జరిగిన తరువాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వములోని ఒక ప్రముఖ సభ్యుడు ఫ్లోకోనే 1 మార్చి పత్రికలో మార్క్సును ఉద్దేశించి ఈ విధంగా వ్రాశాడు- విశ్వసనీయ వీర మార్క్స్ ఫ్రెంచి ప్రజాతంత్ర దేశం స్వాతంత్ర్యము కావాలనుకునే మిత్రులందరికీ శరణు ఇచ్చే చోటు స్వతంత్ర ఫ్రాన్సు దేశము నీ కోసం తన తలుపులు తెరుస్తుంది జాతులన్నిటి భాతృభావంతో కూడిన పవిత్ర ఉద్దేశ్యాల కోసం పోరాడుతున్న వారందరినీ నిన్ను ఆహ్వానించుతుంది ఫ్రెంచి ప్రభుత్వంలోని ప్రతి ఆఫీసరు ఈ కర్తవ్యాన్ని అర్థం చేసుకోగలడు "

ప్యారిస్ వచ్చి మార్క్స్ కమ్యూనిస్టు లీగ్‌లో అనేకమంది సభ్యులను చేర్పించాడు మరి కొంత మందిని తిరుగుబాటులో పాల్గొనమని జర్మనీ పంపించాడు తాను ఏంగిల్స్‌తోపాటు రాఇన్‌లాండు వెళ్లాడు జూన్ 1848లో "నోయోరా ఇనిశ్ జాయిటుఙ్గ" అనే పేరుతో ఒక పత్రికను నడిపి మార్క్స్ దానికి సంపాదకుడు అయ్యాడు తన వ్యాసాల్లో ఆయన బూర్జువా వర్గాన్ని (పెట్టుబడిదారీ వర్గం) నిరాయుధులను చేయటానికి విప్లవ సేనను సాయుధులను చేయవలెనని గట్టిగా చెప్పేవాడు అతి కష్టం మీద ఆ పత్రిక 1 /2 సంవత్సరాల కాలంపాటు నడిచిన తరువాత తిరిగి మూసివేయబడింది మార్క్స్ తన వద్ద ఉన్నదంతా అమ్మి 7 000 మార్కు (కరెన్సీ) పత్రిక కోసం ఖర్చు చేశాడు మార్క్స్ మళ్లీ ప్యారిస్ వచ్చాడు అప్పుడు ప్యారిస్‌లో విప్లవ విరోధుల ప్రాబల్యం ఉంది

1849లో మార్క్స్‌కు ప్యారిస్ వదిలివెళ్లమని ఆదేశం జారీ అయింది అందుచేత ఆయన లండను వెళ్లిపోయాడు అప్పటి నుండి ఆయన తన జీవితాన్ని అక్కడే గడిపాడు లండనులో నివశించటానికి కొన్ని మాసాల క్రితం ఆయన పద్దెనిమిదవ బ్రూమీయేర్ అనే పుస్తకాన్ని వ్రాశాడు విప్లవం ప్రతి విప్లవం తరువాత ముద్రింపబడిన ఈ వ్యాసాలను న్యూయార్క్ ట్రిబ్యూన్ పత్రిక కోసం వ్రాశాడు మార్క్స్ విశ్లేషణ చేసిన తరువాత ఫిబ్రవరి మార్చి నెలల్లో జరిగిన విప్లవానికి వాస్తవిక కారణాలలో ఒకటేమో వ్యాపారంలో వచ్చిన మాంద్యము నెమ్మది నెమ్మదిగా 1848 వేసవి నాటికి పెరగసాగిన 1849-50లో అభివృద్ధి చెంది మూడు పువ్వులు ఆరు కాయలుగా మారిన అభివృద్ధి నిరోధక వ్యాపార సమృద్ధి విప్లవానికి రెండవ కారణము విప్లవంగాని లేక ఏదయినా గొప్ప సాంఘిక కార్యంగాని ఓడిపోవడం ఏ ఒక్క వ్యక్తి చేసిన విశ్వాసఘాతక చర్య మీద ఆధారపడదని తన లేఖలో స్పష్టం చేశాడు "ఫలాన వ్యక్తి మీద విశ్వాసం ఉంచాలి ఫలాన వ్యక్తిమీద విశ్వాసం ఉంచగూడదు అని చెప్పే రాజకీయ పార్టీ మీద ఎలాంటి ఆశ పెట్టుకోవద్దు "

లండనులో నివసించేటపుడు (1849-83) 34 సంవత్సరాల కాలంలో బహుశా ప్రతిదినం మార్క్స్ బ్రిటీష్ మ్యూజియంకు వెళ్ళుతుండేవాడు మ్యూజియం తలుపులు తీసిన దగ్గర నుండి మళ్లీ తలుపులు మూయటానికి ఉద్యోగస్తులు పాఠకులనందరినీ బయటకు పంపేవరకు మార్క్స్ అక్కడే ఒక బెంచీమీద కూర్చుని అర్థశాస్త్రము చరిత్ర రాజకీయ సాంఘిక విజ్ఞాన పుస్తకాలను చదువుతూ వాటిలోని విశేషాలను గుర్తుకు రాసుకునేవాడు ఈ పాయింట్లను ఆధారం చేసుకునే ఆయన తమ మహా గ్రంధము కాపిటల్ (పెట్టుబడి) వ్రాశాడు

ఆ రోజులలో మార్క్స్ కుటుంబ పరిస్థితి చాలా గడ్డుగా ఉండేది డేన్స్ స్ట్రీట్‌లో ఒక మామూలు రెండు గదుల ఇంట్లో ఆయన తన కుటుంబ సభ్యులతో ఉండేవాడు 1852లో ఆయన తనదంటూ మిగిలిన ఒకే ఒక్క కోటును కుదువ పెట్టి కొలోన్‌లో జరిగే కమ్యూనిస్టు కేసు విచారణను గూర్చి పుస్తకం వ్రాయటం కోసం కాగితాలను కొన్నాడని ఆయనను గూర్చి ఒక ప్రసిద్ధ కథ ప్రచారంలో ఉండేది న్యూయార్క్ ట్రిబ్యూన్‌లో ఆయన వ్రాసిన వ్యాసాలకు ప్రతిఫలంగా వాళ్లిస్తున్న డబ్బు మాత్రమే మార్క్స్‌కు నికరాదాయం 1860 తరువాత ఆయన పరిస్థితి కొంచెం మెరుగుపడింది ఆయన మిత్రుడు విలహెల్మవుల్ఫ్ 800 పౌండ్లు ఇచ్చినందువల్ల ఆయన ఆర్థిక పరిస్థితి కొంత మెరుగయ్యింది

1860-70ల మధ్య కాలం మార్క్సు జీవితంలో చాలా సుఖప్రదమైనది ప్రతి ఆదివారము సాయంత్రం ఆయన తన మిత్రుల మధ్య కుటుంబ సభ్యులతో కాలాన్ని చాలా కులాసాగా గడిపేవాడు జెన్నీ చాలా మంచి హృదయముగల భార్య బాల్యంలో అల్లారుముద్దుగా పెరిగిన ఒక జర్మను జమిందారు కుమార్తె అయినప్పటికీ ఆమె మార్క్స్ కష్టజీవితంలో భాగస్వామి అయ్యింది మార్క్స్‌తోపాటు ఆమె కూడా అనేక దేశాలలో ఉంది ఈ పరిస్థితులన్నింటిలో కూడా ఆమె మార్క్స్ జీవితంలో భాగస్వామిని అయినందుకు ఎప్పుడూ దుఃఖించలేదు ఆయనకు తన భార్య చేసే సాహిత్య విమర్శపై చాలా నమ్మకముండేది అందుచేత తాను వ్రాసిన పుస్తకాల చిత్తుప్రతులను పరిశీలించడం కోసం ఆమెకు ఇచ్చేవాడు వాటిని గురించి ఆమె ఇచ్చే అభిప్రాయాలు మార్క్స్ దృష్టిలో చాలా విలువైనవి

మార్క్స్‌కు 6గురు సంతానం వారి ఇద్దరు మగపిల్లలు ఒక ఆడపిల్ల బాల్యంలోనే మరణించారు ముగ్గురు కుమార్తెలు జెనీ (చార్లెస్ లంగేట్ గారి భార్య) లేరా (పాల్ లఫార్ గారి భార్య) ఎనినార్ (డాక్టరు ఎడ్వర్డు ఏవలింగ్ గారి భార్య).

1867లో మార్క్స 800 పేజీల కాపిటల్ (పెట్టుబడి) ప్రధమ సంపుటాన్ని జర్మను భాషలో ప్రచురించాడు ఇందులో మార్క్స పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని గురించి కూలంకషంగా పరిశీలన చేశాడు

కాపిటల్ అచ్చు అయిన తరువాత మార్క్స దృష్టి ప్రపంచంలోని కార్మికుల అంతర్జాతీయ సంబంధం వైపుకు మళ్లింది 1864లో మొదటి ఇంటర్‌నేషనల్ స్థాపించాడు దీంట్లో ప్రోధన్ యొక్క అరాచకవాద అనుచరులు ఎక్కువగా చేరారు 1865- 67 మధ్య కాలంలో ఇంటర్‌నేషనల్ మీద అరాచకవాదుల పలుకుబడి చాలా ఎక్కువగా ఉండేది 1868-70ల మధ్య కాలంలో ప్రోధన్‌ల శిష్యుడు బకునిన్ మరియు ఆయన అనుయాయుల పలుకుబడి ఉండేది

1870లో పర్షియా (జర్మనీ) ఫ్రాన్సుకు వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించింది అప్పుడు మార్క్స జర్మనీ దేశ శ్రామికులను ఉత్తేజపరచి ఈ దురాక్రమణను ఎదుర్కోమని చెప్పాడు

సెడాన్‌లో ఫ్రాన్సు పరాజయం పొందిన తరువాత (ఆగస్టు 1870) ఫ్రాన్సు ధనికుల విధానాన్ని చూచి ఫ్రెంచి కార్మికుల మనసుల్లో నిరంకుశత్వం అరాచకత్వం తిరిగి కొనసాగుతాయనే భయం ఏర్పడింది ఇందుచేత 18 మార్చి 1871లో పారిస్‌లోని శ్రామికులు కమ్యూన్‌ని ప్రకటించారు అది 7 వారాలపాటు చాలా జయప్రదంగా నిలబడింది కమ్యూన్ పట్ల ఫ్రెంచి ధనికులకు ఉన్న భయం కంటే జర్మనీ విజేతలకు కూడా ఎక్కువ భయముండేది అందుచేత ఫ్రెంచి ధనికులు కోరిన మీద యుద్ధ ఖైదీలతో అధిక సంఖ్యాకులను జర్మనీ వదలి వేసింది ధనికులు చాలా క్రూరంగా సామూహిక హత్యలను చేయటమేగాక కమ్యూన్‌ను నాశనం చేశారు కమ్యూన్ ఏర్పడకముందు అది తగిన చర్య అని మార్క్స అనకపోయినా అది ఏర్పడిన తర్వాత ఆయన తన శక్తినంతా వినియోగించి దానిని సమర్థించాడు

కమ్యూన్ పతనం చెందింది ఇంటర్‌నేషనల్‌కు జనరల్ సెక్రటరీ పదవిలో ఉండి మార్క్స పనిచేసినపుడు ఆయన చాలా కాలాన్ని దానికోసమే వినియోగించాడు అందుచేత ఆయన కాపిటల్ వ్రాతపని కొంత వెనకబడింది అటు ఇంటర్‌నేషనల్ మృత ప్రాయదశకు చేరింది ఇందుచేత 1872లో హేగ్‌లో జరిగిన సమావేశంలో మార్క్స తన పదవికి ఇచ్చిన రాజీనామాను ఆమోదించారు ఆయన సలహా ప్రకారం ఇంటర్‌నేషనల్ కేంద్రాన్ని న్యూయార్క్‌కు మార్చారు అక్కడే అది 1874లో సమాప్తం చెందింది

1875లో జర్మనీ సోషలిస్టు లాసెల్లీ చెప్పిన అజ్ఞానంతో కూడిన మాటలను గోధా ప్రోగ్రామ్‌ను మార్క్స్ తీవ్రంగా విమర్శిస్తూ ఈ విధంగా చెప్పాడు "ఉద్యమాన్ని కొనసాగిస్తూ ముందుకు వేసే ప్రతి అడుగు డజన్ల కొలది ప్లాట్‌ఫారాలకంటే (సిద్ధాంతాలకంటే) గొప్పది ఈ సమయంలోనే ప్రొలిట్రియట్ నాయకత్వం శ్రామిక సంఘాల మీద ఏకాధిపత్యం కల్గి ఉండటం గురించి మార్క్స్ చెప్పాడు

సమాజంలోని పెట్టుబడిదారీ వ్యవస్థకు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య ఉండే అనేక మార్పులలో ఒక దశ నుండి ఇంకొక దశకు చేరేటపుడు విప్లవాత్మక మార్పు ఒక కాలంలో వస్తుంది ఇది రాజకీయమైన సంధికాలము ఈ కాలంలో విప్లవకారులైన ప్రొలిట్రియట్ నాయకత్వం తప్ప వేరొక నాయకత్వం ఉండటానికి వీల్లేదు

1875 నుండి 1883 మధ్య కాలంలో అంటే ఆయన మృతిచెందేవరకు అనేక వ్యాధులతో బాధపడ్డాడు ఈ సమయంలో కూడా ఆయన వూరికే ఏపనీ చేయకుండా ఉండలేదు అమెరికా రష్యా దేశ రైతుల పరిస్థితిని గూర్చి విశేష అధ్యయనం చేశాడు ఆరోగ్యం చక్కపరుచుకొనుటకు ఆయన 1877-78లో కార్ల్సబాద్ వెళ్ళాడు అక్కడే ఆయన కాపిటల్ రెండవ భాగాన్ని వ్రాయటానికి సామగ్రిని క్రమబద్ధం చేసుకున్నాడు కార్ల్సబాద్ ఇంకా ఇతర ఆరోగ్యకర ప్రదేశాలలో ఉన్నప్పటికీ మార్క్స్ ఆరోగ్యము ఏమీ బాగుపడలేదు ఈ విధంగా 41 సంవత్సరాల పాటు నిరంతర సంఘర్షణమయమైన జీవితాన్ని గడిపిన తరువాత 14 మార్చి 1883లో లండనులో మార్క్స్ తన దేహాన్ని చాలించాడు ఈ సమయంలో ఏంగిల్స్ తన అమెరికా దేశ మిత్రునికి ఈ విధంగా వ్రాశాడు -

"మొదటి మన మానవ జాతిది ఒకే ఒక్క మస్తిష్కం నేడు దానికి ఎన్నో మస్తిష్కాలు ఉన్నవి అన్నింటికంటే గొప్పదైన మస్తిష్కం ఈ రోజున మానవ జాతి నుండి వెళ్ళిపోయింది కార్మిక ఉద్యమం తన త్రోవన సాగిపోతూనే ఉంటుంది కాని దాని కేంద్ర బిందువు వెళ్ళిపోయాడు ఆయన మార్గం వైపుకు కష్టసమయంలో నున్న ఫ్రెంచివారు రష్యన్లు అమెరికన్లు జర్మన్లు తమ ఇష్ట ప్రకారం వెళ్లవలెననుకుంటారు ఎల్లప్పుడు ఆయన ఉపదేశాల నుండి రెండు గట్టి సలహాలను పొందుతారు అలాంటి సలహాలను ప్రతిభావంతుడైన (తత్ సంబంధమైన) జ్ఞానాధికారం ఉన్న వ్యక్తి మాత్రమే ఇవ్వగలడు "

17 మార్చి 1883లో లండనులో హైగేట్ స్మశాన వాటికలో మార్క్స్ మృతదేహాన్ని ఖననం చేశారు ఏంగిల్స్ జర్మనీ నుండి పరుగెత్తుకుని వచ్చిన విలియమ్ లీవ్కన్స్టన్

ఆయన సమాధి వద్ద ఉపన్యసించాడు 40 సంవత్సరాల పాటు మార్క్సుకు ప్రాణ మిత్రుడయిన ఏంగిల్స్ అక్కడ ఈ విధంగా చెప్పాడు "డార్విను ఏ విధంగా జీవన పరిణామ సిద్ధాంతాన్ని కనిపెట్టాడో అదేవిధంగా మార్క్సు మానవ చరిత్ర వికాస సిద్ధాంతాన్ని కనిపెట్టాడు అంటే రాజనీతి సైన్సు కళలు మతం లేక ఇంకా ఇతర విషయాల మీద దృష్టిని మరల్చటానికి ముందు మనుష్యునికి తిండి బట్ట ఇల్లు అవసరం కాబట్టి జీవితానికి అవసరమయ్యే ప్రధాన అవసరాల ఉత్పత్తి ఆర్థిక వికాస సమైక్యత అనే పునాది మీద జాతీయ సంస్థలు రాజ్యాంగ వ్యవస్థలు వృత్తులు ప్రజల మతసంబంధమైన అభిప్రాయాలు నిర్మితమవుతాయి అందుచేత ఆయన చేసిన వ్యాఖ్య వీటిని అనుసరించి వుండును "

విలియమ్ లీవ్‌స్కన్‌క్టన్ ఈ విధంగా చెప్పాడు – "ఆయన సాంఘిక ప్రజాతంత్రాన్ని ఒక సంప్రదాయము ఒక రీతి అనే భావం నుండి లేవనెత్తి దానికి ఒక పార్టీ రూపాన్ని ఇచ్చాడు ఆ పార్టీ ఈ రోజున అజేయంగా పోరాడుచున్నది దానికి తప్పక అంతిమ విజయం చేకూరుతుంది "

**ఏంగిల్స్** (1820-97) జీవిత చరిత్ర వైజ్ఞానిక సోషలిజం మార్క్సు పనులలో ఏంగిల్స్ సేవలు స్వార్థత్యాగము చాలా ఉన్నతమైనవి ఏంగిల్స్ ఏ విషయాలను స్వయంగా విశదపరిచాడో దాన్ని ఈ పుస్తకంలోనే వేరొక చోట చూశాం

ఏంగిల్స్ 28 నవంబరు 1820లో మార్క్సు పుట్టిన తరువాత 2 /2 సంవత్సరాలకు వరమేణ్ (జర్మనీ)లో పుట్టాడు ఆయన తండ్రి ఒక ధనవంతుడైన మిల్లు యజమాని ఏంగిల్స్ చాందస్సుల కుటుంబంలో పుట్టాడు ఆయన నిర్ణీత సమయం కంటే ఒక సంవత్సరం ముందే తన విద్యను ముగించి తన తండ్రి వ్యాపారాన్ని చూచుకోవలసి వచ్చింది 1841లో ఆయన బెర్లిన్‌లో సైన్యంలో చేరి సైనిక శిక్షణ పొందాడు ఈ శిక్షణ ఫలితంగా ఆయనకు సైనికుల విజ్ఞానం బాగా తెల్సింది తన తండ్రిగారి మిల్లు పర్యవేక్షణ చేయుట కొరకు ఆయన మాంచెస్టరు వెళ్లవలసి వచ్చింది ఏంగిల్స్ మొదటి నుండీ కూడా తత్వశాస్త్రము సాంఘిక సమస్యలను గూర్చి ఆలోచించేవాడు ఇంగ్లాండు నుండి వచ్చేటపుడు 'రాఇనిశ్ జాయిటుజ్ఞ కార్యాలయంలో మొదట ఏంగిల్స్ మార్క్సును కలుసుకున్నాడు కాని ఆ సమయంలో ఇద్దరి మధ్య సంబంధముండేదికాదు దీని తరువాత ఏంగిల్స్ ఎన్నోసార్లు చార్టిస్టులు ఉటోపియా సోషలిస్టులు కార్మిక సంఘాల ఉద్యమాలతో సంబంధాలు పెట్టుకున్నాడు ఈ సమయంలోనే ఆయన "1844లో ఇంగ్లాండులోని శ్రామికవర్గ పరిస్థితి" అనే తన పుస్తకానికి కావలసిన సామగ్రిని ప్రోగు

చేశాడు ఇప్పుడు ఆయన మార్క్సుకు చాలా దగ్గరయ్యాడు యూరోప్ పర్యటించిన తరువాత పవిత్ర కుటుంబము అనే గ్రంధము వ్రాయటానికి ఆయన మార్క్సుకు సహాయపడ్డాడు 1845లో ఆయన వ్యాపారం వదలిపెట్టి మార్క్సు దగ్గరకు బ్రుసల్స్ వెళ్లాడు రెండు సంవత్సరాల కాలం పాటు వీరిరువురు పరిశోధన వ్రాయటం వ్యవస్థను నెలకొల్పే పనులలో తీరికలేకుండా ఉన్నారు 1847 వేసవిలో ప్యారిస్ ప్రజల సముదాయానికి ప్రతినిధియై మార్క్సు కమ్యూనిస్టు లీగ్ కొరకు ఒక క్రొత్త ప్రోగ్రామ్‌ను తయారు చేయటానికి లండను వెళ్లాడు కమ్యూనిస్టు మ్యానిఫెస్టో వ్రాయటంలో ఆయన మార్క్సుకు సహాయం చేశాడు

మార్క్సు ప్రునిసియా సంవత్సరము అనే పుస్తకానికి సంపాదకత్వం వహించి ప్యారిస్ వెళ్లిన సంగతి మేము ఇంతకు ముందే చెప్పాము 1844లో వెలువడిన ఈ పుస్తక ప్రతిలో ఏంగిల్స్‌ది కూడా ఒక వ్యాసం ముద్రితమయ్యింది ఒక రకంగా ఏంగిల్స్ మార్క్సుల మధ్య స్నేహం ఈ సమయంలోనే ఆరంభమయ్యింది కాని వారిద్దరి మధ్య ఏకత్వం 1845 నుండి బ్రుసెల్స్‌లో ప్రారంభమయ్యింది 1848-50లో యూరోప్‌లో జరిగిన విప్లవాత్మక ఉద్యమ పర్యవేక్షణలో ఏంగిల్స్ మార్క్సుకి కుడి భుజమయ్యాడు 1850 తరువాత ఆయన మళ్లీ వ్యాపారం చేయసాగాడు ఆయన డబ్బు సంపాదనకు వ్యాపారంలో దిగలేదు కాని తన మిత్రుడు తలపెట్టిన మహాకార్యానికి ఆర్థిక సహాయం అందచేయటానికి ఒక ప్రతిభాశాలి అయిన మస్తిష్కము ఈ విధమైన స్వార్థాన్ని విడిచి చేసిన గొప్ప త్యాగము ఏంగిల్స్ యొక్క గొప్ప వ్యక్తిత్వాన్ని తెలియచేస్తుంది మార్క్సు ఒక ఉత్తరంలో ఏంగిల్స్‌కు ఈ విధంగా వ్రాశాడు – "నీవు లేకుండా నేను ఎప్పటికీ ఈ పనిని పూర్తి చేసి ఉండే (కాపిటల్) వాడిని కాదు కేవలం నా కోసం నీవు నీ అద్భుత ప్రతిభను నాశనం చేస్తున్నావు వ్యాపారంలో ఉండే వూపిరి సలుపుకోని వాతావరణంలో చిక్కుకుపోవడానికి ఇష్టపడ్డావు" 1860లో ఏంగిల్స్ తండ్రి మృతిచెందాడు అందుచేత వ్యాపార భారం ఆయన మీద పడింది ఈ సమయంలో ఏంగిల్స్ మార్క్సుకు ఈ విధంగా వ్రాశాడు– ఈ ఘోర వ్యాపారాన్నుండి విముక్తి చెందాలని నేను ఎంతగా కోరుకుంటున్నానో అట్లా ఇంకా దేనినీ నేను కోరను ఈ వ్యాపారం వలన నా కాలము వృధా అవుతోంది రెండవ వైపున నేను ఎందుకూ పనికిరానివాడిని అవుతున్నాను ఈ వ్యాపార రంగంలో ఉన్నంత కాలం నేను ఇంకా ఏ పనీ చేయలేను ముఖ్యంగా వ్యాపారంలో భాగస్వామినయిన దగ్గర నుండి పరిస్థితి ఇంకా చెడిపోయింది ప్రతి దానికి జవాబివ్వవలసి వస్తోంది ఎక్కువ ఆదాయం కావాలనే ప్రశ్నలేకున్నట్లయితే ఒక గుమాస్తా పని చేయటం నాకు చాలా ఇష్టం "

అయినప్పటికీ 9 సంవత్సరాల కాలం పాటు తన కోర్కెకు భిన్నంగా తన వ్యాపారాన్ని కొనసాగించాడు 1869లో ఏంగిల్స్ తన వ్యాపారాన్ని అమ్మివేశాడు అమ్మగా వచ్చిన పైకంతో ఆయన సంవత్సరానికి ఒకసారి మార్క్సుకు 350 పౌండ్లు ఇవ్వగలిగేవాడు 1870లో ఏంగిల్స్ లండను వచ్చాడు అప్పటి నుండి మార్క్సు మరణము వరకు ఇద్దరు మిత్రులు అచ్చటనే ఉన్నారు మాంచెస్టరులో ఉండే సమయంలో కూడా మార్క్సు ఏంగిల్స్‌కు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుండేవి

ఇపుడు ఏంగిల్స్ సర్వస్వతంత్రుడు మార్క్సు ఆర్థిక సాంఘిక సిద్ధాంతాలను గురించి గంభీరచింతన చేస్తుంటే ఏంగిల్స్ సాంఘిక ప్రశ్నలను ఆ సిద్ధాంతాలననుసరించి విశదపరిచేవాడు మార్క్సు మరణానంతరం ఆయన వ్రాసిన అనేక గ్రంధాలను అనువాదము చేసి అచ్చు వేయించాడు

ఏంగిల్స్ చాలా సమయస్ఫూర్తి కలవాడు చతురుడు వక్త అసాధారణ ప్రతిభాశాలి ఆయన తనంతటతాను వెలుగులోకి రావటానికి అంటే గొప్పవాడు అవటానికి ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు తన మిత్రుని పనుల ముందు ఆయన తనని తాను చచ్చువాడినని చెప్పుకోవటానికి ప్రయత్నం చేసేవాడు ఏంగిల్స్ వ్రాసిన గ్రంధాల్లో ముఖ్యమైనవి 'సోషలిజం ఊహాజనితం నుండి విజ్ఞాన వైపుకు వైజ్ఞానిక సోషలిజం మీద వ్రాసిన రెండు మూడు గొప్ప గ్రంధాలలో ఇది ఒకటి "1844లో ఇంగ్లాండులోని కార్మికవర్గ పరిస్థితి కుటుంబం దాని పుట్టుక ఫ్యారబాఖ్ సోషలిజపు సిద్ధాంతానికి మూలము "

75 సంవత్సరాల ప్రాయమపుడు ఆగస్టు 1895లో ఏంగిల్స్ మృతిచెందాడు

**మార్క్సు ముఖ్య సిద్ధాంతాలు** సైన్సులాగా సిద్ధాంతము మరియు ప్రయోగముల కలయిక మీద ఆధారపడిన మార్క్సు యొక్క కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని సైంటిఫిక్ సోషలిజం అంటారు ఈ సిద్ధాంతంలో మూడు ముఖ్యాంశాలు ఉన్నాయి చారిత్రక భౌతిక లేక ఆర్థిక వివరణ వర్గ పోరాటము అదనపు విలువను గురించిన అభిప్రాయము

చారిత్రక భౌతిక ఆర్థిక వివరణ దీని వివరణ చాలా క్లుప్తంగా అందంగా ఏంగిల్స్ మార్క్సు సమాధి వద్ద ఇచ్చిన తన ఉపన్యాసంలో ఇచ్చాడన్న సంగతి మేము ఇంతకుముందే చెప్పాము కాని దీనిని గూర్చి మేము ఇంకా వ్రాయటం అవసరం

తిండి బట్ట ఇల్లు మొదలైనవి జీవితావసర వస్తువులు వీటిని ఆదిమ యుగం నుండి నేటి వరకు మానవుడు ఉపయోగిస్తూనే ఉన్నాడు వీటిని ఉత్పత్తి చేయటం

మానవునికి ఎల్లప్పుడూ తప్పనిసరి అయ్యింది మానవుని సాంఘిక మార్పులో ఎల్లప్పుడు ఈ ఉత్పత్తి శక్తులది పైచేయిగా ఉన్నది ఒకవైపున ఉత్పత్తి శక్తులు పెరుగుతూ వచ్చినవి వేట నుండి వ్యవసాయం వ్యవసాయం నుండి వృత్తులు వృత్తుల నుండి వాణిజ్యం వాణిజ్యం నుండి కర్మాగారములు వీటి కారణంగా సమాజ ప్రజలు వివిధ వర్గాలుగా ఏర్పడటంలో కూడా మార్పు వచ్చింది సంఘము ప్రతి మెట్టుపైకి ఎక్కుతున్న కొలది సంఘములో అంతకుముందున్న వ్యవస్థలో మార్పు వస్తుంది ఉత్పత్తి శక్తుల వృద్ధితోపాటు వ్యక్తుల క్రొత్త సమూహము తప్పనిసరి అయ్యింది పురాతన వ్యవస్థ ఎల్లప్పుడూ కొనసాగలేదు వ్యక్తుల యొక్క క్రొత్త వర్గాల ఏర్పాటు మొదట ఉత్పత్తి లేక ఆర్థిక రంగంలో జరుగుతుంది దానితో సాంఘిక రాజకీయ స్వరూపంలో మార్పు జరగడం తప్పనిసరి దీని అర్థం ఏమంటే రాజ్యాంగ చట్టం ఆచారాలు మున్నగు వాటన్నింటిలోను సాంఘిక మానసిక భావాల్లో మార్పు తప్పనిసరిగా జరుగుతుంది ఇది లేకుండా అంటే ఈ మార్పు లేకుండా క్రొత్తగా ఎదురయ్యే సాంఘిక సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదు ఈ విషయాలను మనం సమాజపు ఆదిమ దశలో స్పష్టంగా చూశాము

మార్క్స్ తన రాజనీతి అర్థశాస్త్ర విమర్శలో ఈ విధంగా వ్రాశాడు- సమాజంలోని మౌలిక శక్తులు తన దశలో ఏ సంపద సంబంధాల క్రింద ఉండి ఉత్పత్తి శక్తులు పనిచేస్తున్నాయో ఆ శక్తులకు ఆ వ్యవస్థలకు ఉన్న సంబంధాల మధ్య పోరాటం జరుగుతుంది మొదట ఈ రెండింటికీ మధ్య ఉన్న సంబంధాలు అభివృద్ధికరమయితే ఇప్పుడు అవే సమాజపురోగతికి సంకెళ్లు అవుతాయి అప్పుడు విప్లవం కాచుకుని ఉంటుంది ఆర్థిక పునాదిలో మార్పు జరగటంతో పాటు హెచ్చుతగ్గులతో మొత్తము సంఘంలో శీఘ్రంగా మార్పు జరుగుతుంది

మార్క్స్ చెప్పిన ప్రకారం విప్లవానికి కారణం కేవలం ఆర్థిక నీతి మరియు రాజ్యాంగ చట్టాలు ఒకదానితో ఒకటి సంఘర్షణ పడటం కాదు కాని దానికి కారణం అంటే విప్లవానికి కారణం ఉత్పత్తి శక్తులు ఆర్థికనీతి (పాత ఆర్థిక స్వరూపం) మధ్య ఘర్షణ జరగటం ఇందుచేత "భౌతిక జీవితంలో ఉత్పత్తి విధానము జీవితం ప్రవాహ సాధారణ రూపం ఎలా ఉండాలనే విషయాన్ని నిర్ణయిస్తుంది "

మన భారతీయ సమాజం ప్రపంచంలోకెల్లా అత్యంత అభివృద్ధి నిరోధకమయినది అయినప్పటికీ గత 50 సంవత్సరాల కాలంలో అనేక మార్పులు జరగటం చూస్తూనే ఉన్నాము

తత్వశాస్త్రము అనే గ్రంథంలో మార్క్స ఈ విధంగా వ్రాశాడు - ఉత్పత్తి పద్ధతులను మార్చి మానవజాతి తన యావత్తు సామాజిక సంబంధాలను మార్చుతుంది చేతితో పనిచేసే మిల్లు సామంతులను సృష్టిస్తుంది ఆవిరి మరియు విద్యుచ్ఛక్తితో నడిచే కర్మాగారాలు మిల్లు యజమానులను పెట్టుబడిదారీ సమాజాన్ని సృష్టిస్తుంది "

కాని దీనితోపాటు మార్క్స వాదము భౌతిక లేక ఆర్థిక కారణాలకు ఒకే కారణ బిందువు కాదు ఈ విషయాన్ని ఏంగిల్స్ 1890లో వ్రాసిన ఒక లేఖలో స్పష్టం చేశాడు క్రొత్త తరం అప్పుడప్పుడు ఆర్థిక సమస్యలకు కావలసిన దానికంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది ఈ రకమైన ఎక్కువ ప్రాధాన్యతనివ్వడానికి నేను మార్క్స మేమిద్దరం కొంతవరకు బాధ్యులం విరోధులు వ్యతిరేకించేటటువంటి ఆ ముఖ్యమైన సిద్ధాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం మన శత్రువులకు జవాబివ్వడానికి మనకు చాలా అవసరం రెండవ లేఖలో ఈ విషయాన్ని ఇంకా స్పష్టం చేస్తూ ఏంగిల్స్ ఈ విధంగా వ్రాశాడు- "చరిత్రను నిర్ణయించడానికి అంతిమ కారణం వాస్తవిక జీవితం వస్తువుల ఉత్పత్తి సంతాన ఉత్పత్తి ఇంతకంటే ఎక్కువ కావాలని నేనూ బలవంతం చేయలేదు ఎవరైనా ఈ వివరణను అటూ ఇటూ త్రిప్పి కేవలం ఆర్థిక విషయాలే ఈ వివరణలోని సూత్రాలు మాత్రమే అని చెబితే అర్థానికి అనర్థం జరుగుతుంది ఆర్థిక పరిస్థితి ఆధారమే నిజమే కాని పైకి కనిపించే స్వరూపం యొక్క ఎన్నో విషయాలు వర్గ సంఘర్షణ యొక్క రాజకీయ రూపము దాని ఫలితాలు విధానాలు చట్టాల స్వరూపాలు ఈ వాస్తవిక సంఘర్షణలో పాల్గొనే మస్తిష్కాలలో జరిగే ప్రతిక్రియలు రాజకీయ సంబంధమైన విధానానికి సంబంధించిన తత్వశాస్త్రానికి సంబంధించిన సిద్ధాంతాలు మతభావాలు ఇవన్నీ చరిత్ర సంబంధమైన సంఘర్షణల మీద ప్రభావం కలుగజేస్తవి ఎన్నో విషయాలు వాటి రూపాన్ని నిర్ణయిస్తాయి వర్గ సంఘర్షణ ఆదిమ సామ్యవాద సమాజం నాశనమయిన తరువాత యజమానులు శ్రామికుల రూపంలో మన సమాజ విభజన జరిగింది అప్పటి నుండి ప్రతి ఒక్క సాంఘిక మార్పులో ఈ రెండు వర్గాల మధ్య సంఘర్షణలు జరిగేవి 2500 సంవత్సరాల క్రితం బుద్ధుని సమకాలికుడయిన హేరాక్లితు ఈ విధంగా చెప్పాడు క్రీ పూర్వం 535-425 "సంఘర్షణ అన్ని ఉద్యమాలకు తల్లి హెగేల్ (క్రీ శకం 1770-1831) దీనినే ఇంకొక విధంగా చెప్పాడు అడ్డు అనేది వస్తువునకు గతి ఇస్తుంది " మార్క్స ఈ సిద్ధాంతాన్ని చాలా విస్తృత రంగంలో అనగా మానవ సమాజంలోని ఆర్థిక రాజకీయ రంగాల్లో ప్రయోగించాడు పురాతన వర్గ సమాజాలలాగానే నేడు పెట్టుబడిదారీ విధానాన్ని స్థిరపరచవలెననుకుంటారు దానిని శాశ్వతమైనదిగాను స్థిరమైనదిగాను ఒప్పుకుంటారు కాని శ్రామికవర్గం పాత పడినదాని స్థిరత్వాన్ని ఒప్పుకోదు

ప్రాచీన గ్రీకులో హెరాక్లితు ప్లేటో ఫిలాసఫీని రాసేటపుడు జీవితానికి అవసరమైన వస్తువులన్నింటినీ బానిసలు శ్రమించి ఉత్పత్తి చేసేవారు ఈ బానిసలు ఇతర వస్తువులలాగా తమ యజమానుల ఆస్తిగా పరిగణింపబడేవారు అందుచేత హెరాక్లితు వర్గ సంఘర్షణ యొక్క ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోగలిగాడు అయినప్పటికీ వర్గంతోపాటు వర్గ సంఘర్షణ పుడుతుందని ఒప్పుకుంటాడు ఆరంభంలో వర్గ రహిత సమాజం ఉండేది అదేవిధంగా సామ్యవాద సమాజం అంటే కమ్యూనిస్టు సమాజం స్థాపితమయిన తరువాత మళ్లీ వర్గ రహిత సమాజం ఏర్పడుతుంది ఇంక వర్గ సంఘర్షణ ఉండదు ప్రకృతిలో సంఘర్షణ కొనసాగుతున్నాగాని ఆ సంఘర్షణ వల్ల మానవ సమాజ ప్రగతి జరుగుతూనే ఉంటుంది

ఈ వర్గ సంఘర్షణ ఎందుకు? ప్రభుత్వాన్ని నడిపే నడిపించే వర్గము తన స్వార్థాలను అక్షుణ్ణంగా పదిలపరచుకొనేటందుకే ఈ వర్గ సంఘర్షణ జరుగుతుంది వర్గ స్వార్థము అన్నిటికంటే పురాతన రూపము అన్నింటికంటే హేయమైన రూపము ఏమిటంటే ఉత్పత్తిలో ఎక్కువ భాగాన్ని కేవలం కొంతమంది వ్యక్తులు తమ గుప్పెట్లో పెట్టుకొనటమే పెట్టుబడిదారీ విధాన సమాజంలో ఉత్పత్తి పద్ధతి దోపిడీ పద్ధతియే మిల్లులో కార్మికుడు పనిచేసి వస్త్రాన్ని తయారు చేస్తాడు మిల్లు యజమాని అతని అనేక గంటల శ్రమ ఫలితం నుండి ఉద్భవించిన ఉత్పత్తిని దొంగిలించి దాన్ని తన లాభరూపంలోకి మార్చుకుంటాడు పెట్టుబడిదారులు మరియు వైశ్యులకు లాభము దేవుడు లాంటిది బహుశ ఇందుచేతనే మన దేశంలోని వైశ్యులు సింధూరంతో “లాభము శుభము” అనే శబ్దాలను పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాయించి తమ తలుపుల మీద వుంచుకుంటారు

పెట్టుబడిదారులు చూడటానికి సజ్జనులు మెత్తని మనసున్న వారుగా కన్పిస్తారు అనాథ శరణాలయాలను సత్రాలను స్థాపించుతారు గోశాలలను తెరుస్తారు భారతదేశంలోని చాలా మంది పెట్టుబడిదారులు మాంసము చేపలు తినరు అంటుకోను కూడా అంటుకోరు కేవలం శాఖాహారులుగా తమ జీవయాత్రను కొనసాగిస్తారు కాని సింధూరంతో వ్రాసిన లాభమునకు చిన్న దెబ్బ తగలనివ్వండి ఆ తరువాత అహింస భూతదయ దక్కిన వేదాంతమంతా వారి నుండి ఎక్కడకు పారిపోతాయో చూడండి

పెట్టుబడిదారులు తమ లాభాన్ని పెంచాలనుకుంటారు ఈ లాభాన్ని కార్మికుని చెవులు పిండి గడిస్తారు పెట్టుబడిదారీ విధానం అనేక మంది వ్యక్తులను ఇల్లు భూమితో వున్న సంబంధాన్ని తెగత్రెంపులు చేసి వారిని ఒక ప్రదేశంలో ప్రోగుచేసింది ఇప్పుడు

రోజూ శ్రమించి కష్టపడి పని చేయటమే వారి జీవితానికి ఒకే ఒక్క ఆధారము కాని ఇంత పెద్ద సమూహం ఒకచోట ప్రోగవటం వలన వారిలో సంఘశక్తి కూడా వస్తుంది యజమాని కూలి తగ్గించినాగాని లేక అన్యాయంగా ఒక కార్మికుణ్ణి పనిలో నుండి తొలగించినాగాని కార్మిక సంఘశక్తి సంఘటితమవుతుంది కాబట్టి దానిని విచ్ఛిన్నం చేయటానికి కఠోర చట్టాలను పెట్టుబడిదారుల ప్రభుత్వము చేసి ఉంచింది కాని పెట్టుబడిదారులు అంతటితో మాత్రమే తృప్తిపడరు పెట్టుబడిదారులు తమ మిల్లు యజమానుల సంఘాన్ని బలంగా నిర్మించుకోలేదు కాని వారు వేరొక సంస్థను నిర్మించారు అమెరికా దేశ పెట్టుబడిదారులు ఎన్నికలలో పోరాడటానికి మరియు ఆ ఎన్నికలలో అపనమ్మక పనులు చేయడానికి టమన్ హాల్ లాంటి సంస్థలను స్థాపించారు సమ్మెలను భగ్నం చేయటానికి క్రొత్త కార్మికులను కార్ఖానాల్లో చేర్చుకోవటానికి వేరొక సంఘమును ఏర్పర్చారు వార్తలు తెలుసుకొనుటకు తమ స్వంత గూఢాచారి విభాగాన్ని ఏర్పరుచుకున్నారు వెనుక నుండి ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపించే ప్రముఖ వ్యక్తులలో పెట్టుబడిదారుల వర్గము ఉంటుంది కార్మికులను వారి కార్యకర్తలను వారు చేసే అలజడుల నుండి ఆపటానికి వారిని బయట పెట్టుటకు పెట్టుబడిదారులు గూండాల దళాలను తయారు చేస్తారు జంషేడ్ పూరు కాన్పూరు కలకత్తాలోని కర్మాగారాలను చూడండి అమెరికా దేశ పెట్టుబడిదారులు ఈ పద్ధతులను తమ పరిస్థితులకు అంటే కార్మికులను వేధించే విధంగా అమలు పరచుతున్నారు కేవలం కార్మికులను తన్నటం కొట్టడం కాకుండా పెట్టుబడిదారుల గూండాల ద్వారా జరిగిన క్రూరహత్యలను గూర్చి చరిత్ర వ్రాయడం జరిగేటట్లయితే అది చదివితే మీ హృదయం దహించుకుపోతుంది పెట్టుబడిదారులు మరియు వారి దాసుల పత్రికలు గొంతులు చించుకుని ప్రతిసారీ సమ్మెను జరిపిస్తున్న అతి ని విమర్శిస్తూ ఒక కాలమ్ తరువాత వేరొక కాలమ్ నింపుతూంటవి ఇదంతా కేవలం "దండెత్తటం స్వరక్షణ కొరకే అనే సామెతను నిజం చేయటానికే

కార్మికుడే విప్లవానికి అగ్రగామి శ్రమించి జీవించే శ్రామికవర్గం అలాంటి పరిస్థితుల్లో పోరాడకుండా ఉండలేదు పోరాడకుండా ఉండటమంటే కార్మికులను పని నుండి తొలగించటం వారు కుటుంబ సమేతంగా ఆకలితో చావటం ఇందుకే పెట్టుబడిదారీ వర్గాన్ని పడగొట్టడం అన్నిటికంటే ఎక్కువ ఈ వర్గం మీదనే ఆధారపడి ఉంటుంది రైతులు కూడా విప్లవం కావాలనుకుంటారు శ్రామిక వర్గంలోకి చేరుకుంటున్న మధ్య వర్గీయులు అర్ధ శ్రామిక వర్గ సంతానం కూడా విప్లవ నినాదాలు ఇస్తుంది కాని విప్లవానికి ముఖ్య ఆధారం మాత్రం శ్రామిక వర్గమే అవుతుంది వీళ్ల ఆర్థిక స్థితి

వీరి ఆస్థిని పరిశీలించినపుడు మనకు ఈ విషయం తెలుస్తుంది అపుడు మనకు ఎవరిని ఎంతమేరకు ఆర్థికంగా దోచుకున్నారో రాజకీయంగా ఎంత పీడిస్తున్నారో ఎవరెంత పేదవారో వస్తువుల ఉత్పత్తిలో ఎవరి పాత్రఉందో మున్నగు విషయాలన్నీ బోధపడతాయి వ్యక్తిగత ఆస్తి పోతుందంటే ఎవరు భయపడకుండా ఉంటారో ఉత్పత్తిలో కలసి పనిచేయటంలో సంఘబద్ధులు అవడం వలన ఎవరికి ఎక్కువ సౌకర్యం ఉంటుందో అనే విషయాన్ని ఈ క్రింది టేబుల్‌లో చూడండి-

| వర్గ ఆస్తిదోపిడి | రైతుల | అర్ధశ్రామికుల | శ్రామికుల |
|---|---|---|---|
| 1) ఆర్థిక దోపిడి | | | |
| 2) రాజకీయ దోపిడి | | | |
| 3) దారిద్ర్యం | | | |
| 4) ఉత్పతిదారులు | | | |
| 5) వ్యక్తిగత ఆస్తి నుండి విముక్తులు | | | |
| 6) పనిచేయటంలో సంఘబద్ధత | | | |

పైన చెప్పిన ఆరు గీటురాళ్ల మీద గీచినట్లయితే పైన చెప్పిన అన్ని విషయాలు కేవలం శ్రామికుల విషయంలో నిజమని తెలుస్తుంది

వర్గ సంఘర్షణ అంటే అర్థము ఒక వర్గము వేరొక వర్గానికి వ్యతిరేకంగా పోరాడటమేనని చెప్పవచ్చు. ఈ సంఘర్షణ మార్పుకు ముఖ్య సాధనము దానితో సమాజంలో మార్పు తీసుకురావచ్చు. సంఘర్షణ అసలు ప్రపంచంలోనే లేదు అది చాలా చెడ్డది అని చెప్పి కళ్లు మూసుకుని కూర్చుంటే పని జరగదు వేరు వేరు స్వార్థాలు కలిగిన వర్గాలున్నంత కాలం శ్రామికులను సంఘర్షణ చేయకుండా ఉండమని సలహా ఇవ్వడం కేవలం తోడేలు నోట్లోకి గొర్రెపిల్లను విసరివేయటం లాంటిదే

**విలువల సిద్ధాంతము** విలువల సిద్ధాంతము మార్క్స్ అర్థశాస్త్రం గూర్చి గంభీర అధ్యయనం చేసినందువల్ల కల్గిన ఫలితము భౌతిక వ్యాఖ్య వర్గ సంఘర్షణ వైజ్ఞానిక సోషలిజానికి మార్క్స్ వాదానికి సాంఘిక ఆధారాలయితే మూల్యపరమైన సిద్ధాంతాలు వైజ్ఞానిక సోషలిజానికి ఆర్థిక ఆధారాలు మార్క్స్ విలువలను గూర్చి ఈ విధంగా

చెప్పాడు- ఉపయోగానికి పనికి వచ్చే అన్ని రకాలైన వస్తువులలో (Commod ty) సామాజికమైన అందరికీ వాటా ఉన్న ఒక ఉమ్మడి వ్యవహారం కలసి ఉంటుంది ఏ వస్తువు కూడా కేవలం ఒక వ్యక్తి చేసిన శ్రమతో తయారవ్వదు దాని తయారీలో యావత్తు సమాజ శ్రమ ఉంటుంది కుమ్మరి కుండలను చేస్తాడు అతను ఆ కుండలను తయారు చేసేటపుడు సమాజంలోని వడ్రంగి కుమ్మరి మున్నగువారి శ్రమ నుండి సహాయాన్ని తీసుకోవటమేగాక తరతరాల నుండి ఈ వృత్తిలో నిమగ్నమై ఉండుట వలన దిన దినం అభివృద్ధి చెందుతున్న తన అనుభవాన్ని కూడా ఉపయోగిస్తాడు ఈ విధంగా ఉపయోగకరమైన వస్తువులన్నింటిలో అందరికీ వాటా ఉంటుంది ఆ వస్తువులు సాంఘిక పదార్థం అంటే శ్రమ ఎక్కువ పరిణామంలో లేక తక్కువ పరిణామంలో ఉపయోగింపబడటం మీద ఆధారపడి ఉంటుంది అంటే వస్తువు ఉత్పత్తిలో ఎంతమేరకు శ్రమ అవసరం ఉంటుందనే విషయం మీద ఒక వస్తువు యొక్క విలువ ఆధారపడి ఉంటుంది కాబట్టి ఒక వస్తువును తయారు చేయటానికి అనుభవించటానికి ఉపయోగింపబడిన శ్రమ యొక్క మొత్తమును బట్టి వస్తువుల సాపేక్షవిలువ ఆధారపడి ఉంటుంది Marx va ue pr ce and prof t (Ch cago) వస్తువుల ఉత్పత్తిలో దాని తయారీకి ఉపయోగించిన శ్రమ మాత్రమే గాక అనేక సాధనాల సహాయం వలన ఆ వస్తువులు తయారయ్యాయో ఆ సాధనాలన్నింటినీ తయారు చేయటానికి సమాజంలోని వ్యక్తులు శ్రమించారు గనుక ఒక వస్తువు తయారీకి కేవలం ఒక వ్యక్తి శ్రమించినంత మాత్రాన సరిపోదని దానికి సాంఘిక శ్రమ అవసరమని మనం స్థూలంగా చెప్పగలం వస్తువు ధర అంటే విలువ కాదు కాని విలువని రూపాయి పైసలతో చెప్పిన రూపము వస్తువుకు సహజ ధర ఉంటుంది మరియు మార్కెట్టు ధర ఉంటుంది ఈ రెండింటికి మధ్య ఉన్న తేడా ఈ క్రింది విధంగా తెలుస్తుంది నిన్న మనము ఒక గజము బట్టను ఒక ధాను నుండి గజము నాల్గు అణాల చొప్పున కొంటే అదే బట్టను అదే ధాను నుండి గజము ఒక్కంటికీ 6 అణాల చొప్పున ఈ రోజు వ్యాపారి అమ్మితే మనకు తెలుస్తుంది ఈ మార్కెట్టు ధర ఉత్పత్తి మరియు వస్తువు అమ్మకం మీద ఆధారపడి ఉంటుంది ఒకవేళ మార్కెట్టులో వస్తువులు తక్కువగా ఉండి వాటి అవసరం ఎక్కువ అయితే ఆ వస్తువుకు గిరాకి ఎక్కువగా ఉంటుంది అవసరం తక్కువ అయితే ఆ వస్తువు చౌక అవుతుంది ఒక వేళ ఉత్పత్తి గిరాకి సమానంగా ఉంటే సహజ ధర మార్కెట్టు ధర ఈ రెండు సమానంగా ఉంటాయి ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమంటే పెట్టుబడిదారులు మోసపు పద్ధతులతో వస్తువు డిమాండ్‌ను

కృత్రిమరీతుల్లో పెంచి రెండు రకాలైన ధరలలో చాలా తేడా కలిగించి బాగా లాభాలు సంపాదిస్తారు

శ్రమ శక్తిని గూర్చి మార్క్స ఈ విధంగా వ్యాఖ్యానించాడు - శ్రమ శక్తి విలువ జీవిత అవసరాల విలువను బట్టి ఉంటుంది అవసరాలు శ్రమశక్తిని పుట్టించడానికి వృద్ధిపరచటానికి స్థిరంగా ఉంచడానికి చాలా అవసరం" ఈ వ్యాఖ్యననుసరించి కార్మికుని శారీరక ఖర్చే ఒక వస్తువు ఉత్పత్తిలో కలసి ఉండటమే గాకుండా మనస్సును ఉల్లాసపూరితంగా చేయటానికి దాని స్థానాన్ని ఖాళీ అవకుండా ఉంచటానికి అవసరమైన సంతానాన్ని వినియోగించటం కూడా వస్తువు ఉత్పత్తి చర్యలో ఇమిడి ఉంటుంది

**అదనపు విలువ** నిత్యావసర వస్తువుల ఉత్పత్తిలో కార్మికుడు ఆరు గంటల కాలము శ్రమించవలసి ఉన్నదనుకుందాము ఈ ఆరు గంటలపాటు శ్రమించిన శ్రమ ద్వారా జరిగిన ఉత్పత్తి మూడు రూపాయలకు సమానమనుకుందాము అంటే ఒక దినానికి వ్యక్తి యొక్క శ్రమ శక్తి విలువ మూడు రూపాయలు ఉంటుంది పనిచేసేవాడు కార్మికుడు అతడు తన శ్రమను ఏదో ఒక పెట్టుబడిదారునికి అమ్మవలసి ఉంటుంది ఆ శ్రమను అతడు 3 రూపాయలకే గనుక అమ్మితే దానిని అసలైన ధరకు అమ్మినట్లు లెక్క ఒక వేళ అతడు పంచదార మిల్లులో పనిచేస్తున్నట్లయితే అతను చెరుకులో శ్రమశక్తిని ఉపయోగించి టన్ను నాల్గు అణాల ఖరీదుచేసే 100 మణుగుల చెరకు నుండి మణుగు ఖరీదు 12 రూపాయలు ఖరీదు చేసే పంచదారను తయారు చేస్తాడు ఒకవేళ పంచదార ఉత్పత్తిలో శ్రామికుడు ఉపయోగించిన శ్రమశక్తికంతటికీ కూలి గనుక ఇచ్చినట్లయితే పెట్టుబడిదారునికి లాభం ఉండదు ఒక శ్రామికుడు 12 గంటలపాటు పనిచేసినాగాని అతనికి 3 రూపాయలే లభించేటట్లయితే దీని అర్థం కార్మికుడు ఆరు గంటలపాటు అదనపు పనిచేశాడు అది పెట్టుబడిదారుని జేబులోకి అదనపు విలువ లేక లాభం రూపంలో వెళుతుంది పెట్టుబడిదారీ విధానమంతా ఈ అదనపు విలువ అంటే లాభాలను సంపాదించటానికే

**కమ్యూనిస్టు మ్యానిఫెస్టో** విదేశాలలో ఉండే జర్మనీ దేశ కార్మికులు 1836లో స్థాపించిన న్యాయపరమైన లీగ్ అయ్యిందన్న సంగతి మేము ఇంతకుముందే చెప్పాము 1840లో ఆ లీగ్ మహాసభ లండనులో జరిగింది రెండవ మహాసభ డిసెంబరు 1847లో జరిగింది అపుడు అక్కడ మార్క్స ఉన్నాడు ఆ సమయంలోనే మార్క్స ఏంగిల్స్‌కు ఒక క్రొత్త కార్యక్రమాన్ని తయారు చేసేపనిని అప్పగించారు దానిని ఏంగిల్స్ సహాయంతో మార్క్స వ్రాశాడు దీనినే కమ్యూనిస్టు మ్యానిఫెస్టో అంటారు మార్క్స

వ్రాసిన మొదటి రచనలో వుంది అయినప్పటికీ దాని గొప్పతనం ఇప్పటి వరకు అలాగే ఉంది

1848వ సంవత్సరంలోని ప్రథమ భాగంలో మ్యానిఫెస్టో యొక్క మూలాన్ని జర్మనీ భాషలోను అనువాదాన్ని ఫ్రెంచి భాషలోను ప్రచురించారు అచ్చుకాగానే ఫ్రాన్సులో ఫిబ్రవరి 1848లో విప్లవం మొదలయ్యింది ఇంతేకాకుండా మార్చిలో బెర్లిన్‌లోను ఇంకొంత కాలానికి వియన్నాలోను (ఆస్ట్రియాలో) కూడా తిరుగుబాటు జరిగింది 1850లో ఈ కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను ఇంగ్లీషు భాషలోనికి అనువదించారు గత ప్రపంచ యుద్ధ సమయంలో టర్కీ భాషలో ఈ మ్యానిఫెస్టో అచ్చు అయినపుడు సుల్తాన్ పోలీసులు కార్లమార్బ్ఫ ఫ్రెడరిక్ ఏంగిల్స్‌లనే రాజద్రోహులను అరెస్టు చేయటానికి వారెంటు తీసుకువచ్చారు నేను నరేంద్రదేవ్ కలసి 1931లో ఈ మ్యానిఫెస్టోను హిందీ భాషలోకి అనువదించటం మొదలు పెట్టాము ప్రేమ్‌చంద్‌గారి సరస్వతీ ప్రెస్‌లో దాని మూడు భాగాలు అచ్చు అయినవి కాని ఆ తరువాత ఆర్డినెన్స్‌ల ఆంగ్లేయ రాజ్యంలో ఆ మ్యానిఫెస్టోను అంతటితో అక్కడే వదిలి పెట్టవలసి వచ్చింది ఈ నాడు ఆ మ్యానిఫెస్టోకు సంబంధించిన హిందీ అనువాదాలు అనేకము అచ్చయినాయి

ఈ మ్యానిఫెస్టో మార్బ్ఫిజానికి మూలము 29 సంవత్సరాల ప్రాయమపుడు మార్బ్ఫ దీనిని వ్రాశాడు దీని తరువాత ఆయన ఎన్నో గ్రంథాలను వ్యాసాలను వ్రాశాడు కాని అవి మ్యానిఫెస్టోకు వివరణ మాత్రమే మానవ చరిత్రలో రాజకీయ విషయాలను గూర్చి వ్రాసిన అనేక వ్యాసాలకంటే ఈ కమ్యూనిస్టు మ్యానిఫెస్టో చాలా గొప్పది అన్నింటికంటే స్పష్టమైనది అన్నింటికంటే విస్తృతమయిన అర్థానిచ్చేది ఉత్తేజపర్చేది

1) ఈ మ్యానిఫెస్టోలో నాల్గు భాగాలున్నవి మొదటి భాగంలో పెట్టుబడిదారులు శ్రమశక్తితో పనిచేసే ప్రొల్ఫటియట్ ఈ రెండు వర్గాల పుట్టుక అభివృద్ధి యొక్క సంక్షిప్త వర్ణన ఉంది సామాజిక సామూహిక రూపంలో జరిగే ఉత్పత్తి సాధనాలకు అంటే యంత్రాలు కర్మాగారాలకు పెట్టుబడిదారులు యజమానులు శ్రమశక్తితో పనిచేసే కార్మికుల వద్ద ఉత్పత్తి చేసే తమ స్వంత సాధనాలు ఉండవు పనిచేసి జీవించటానికి వేతనాన్ని తీసికొని తమ శ్రమను అమ్మటం తప్ప వారికి వేరే ఉపాయము లేదు

ప్రపంచ లిఖిత చరిత్ర వర్గ పోరాట చరిత్రయే బానిస యుగంలో సామంత యుగంలో దోపిడీ దారులకు దోపిడీకి గురి అయిన వారికి మధ్య సంఘర్షణలుండేవి ఒకప్పుడు రహస్యంగాను మరొకపుడు బహిరంగంగాను అవి జరుగుతుండేవి "సమాజ

విప్లవాత్మక పునర్నిర్మాణ రూపంలోగాని లేకుంటే రెండు వ్యతిరేక వర్గాల నాశనం ద్వారాగాని ఈ సంఘర్షణ అంతం అయ్యింది "

అమెరికా దేశంలో క్రొత్తగా కనిపెట్టబడిన వైజ్ఞానిక విషయాలు ఆసియా ఖండపు ద్వారాలు తెరచుకొనటం దీనితో పెట్టుబడిదారీ విధానం అవతరించింది తరువాత మార్కెట్టు గిరాకీని భర్తీచేయటానికి అత్యధిక లాభాలను పొందటానికి ఆవిరితో నడిచే యంత్రాలు కర్మాగారాలు ఆవిరితో నడిచే రైలు బండ్లు ఓడలు మున్నగు ప్రయాణ సాధనాలు వాడుకలోకి వచ్చాయి

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందటంతో సామంతులకు దానికి మధ్య ఘర్షణ జరిగింది చివరకు అది సామంతులను ఓడించి తన ప్రాభవాన్ని స్థాపించింది ఊహించలేనంతగా అది ఉత్పత్తి శక్తులను వృద్ధి చేసింది ముడిసరుకు తయారైన సరుకు మార్పిడి చేసుకొనటం ద్వారా ప్రపంచ దేశాలు ఒకదానిపై ఇంకొక్కటి ఆధారపడేటట్లు పెట్టుబడిదారీ విధానం చేసింది మొదట ఈ ఉత్పత్తులు ప్రపంచ నలుమూలలకు వ్యాపించి ఉండేవి పెట్టుబడిదారీ విధానం ఆ ఉత్పత్తులను కేంద్రీకృతం చేయటం మొదలు పెట్టింది పెట్టుబడిదారుల శక్తి అభివృద్ధి చెందుతూ వచ్చింది ప్రభుత్వ యంత్రాంగం మీద వారి అధికారం పెరిగింది

సామంతపాలనా సమాజం ఉత్పత్తి శక్తులను ఉత్పత్తి చేసింది ఆ శక్తులు వాళ్ల చేతుల్లో ఉండేవికావు వ్యాపారాన్ని అభివృద్ధి చేసి యంత్రాలను ఫ్యాక్టరీలను స్థాపించి అది ఇదేవిధంగా పెట్టుబడిదారీ విధానాన్ని ఉత్పత్తి చేసింది పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తికి బలీయమైన సాధనాలను తయారు చేసింది అది జరిపించే పంపిణీ వినిమయ పద్ధతులు కూడా ఆశ్చర్యకరమైన విషయాలు కాని ఉత్పత్తికి పంపిణీకి మధ్య సమన్వయం కుదరలేదు ఉత్పత్తి ఎక్కువ అయ్యింది కాని అది కొనటానికి కావలసిన ధనాన్ని పెట్టుబడిదారులు లాభం పేరుతో కబళించారు ఇందుచేత వ్యక్తులందరి దగరా వస్తువులు కొనదానికి డబ్బు లేదు దీని పరిణామమే అనేక సమయాలలో వస్తువుల కొనుగోలుకు సంబంధించిన ఆర్థిక మాంద్యం మార్కెట్టులోకి ప్రవేశించటం తెలిసివుండి కావాలని ఉత్పత్తి చేసిన వస్తువులను నాశనం చేయటం మున్నగునవి సంభవించినవి ఈ విధంగా ఏ ఆయుధంతో పెట్టుబడిదారీ విధానము సామంతయుగాన్ని అంతం చేసిందో అదే అసమర్థత అనే ఆయుధం ఇపుడు దానిని నాశనం చేయటానికి సిద్ధంగా ఉంది

పెట్టుబడిదారీ విధానం తన చావుకు ఆయుధాలను తయారు చేసుకొనటమే గాక ఈ ఆయుధాలను ఉపయోగించే వ్యక్తులను కూడా తయారు చేసింది వీళ్లు వారి కార్ఖానాల్లో పనిచేసే కార్మికులే

2 మధ్యవర్గము వ్యాపారులు వృత్తిపనివారు రైతుల ఆర్థిక పరిస్థితి క్రమేపి దిగజారిపోతున్నది వీరి నుండే శ్రామిక సైన్యంలోకి క్రొత్త సైనికులు చేరుతున్నారు ఆత్మరక్షణ జీవిత రక్షణ కొరకు కార్మికులు సంఘటితమవుతున్నారు వారి మేలుకు మార్గం చూపించేటందుకు వారి రాజకీయ పార్టీలు- కార్మిక సంఘాలు నిర్మితమగుచున్నవి ఇతర వర్గాలలో కూడా సంఘటిత శ్రామిక వర్గము వృద్ధి చెందుతోంది కాని విప్లవం తీసుకువచ్చే శక్తి కార్మికులకే ఉంది ఇతర పీడిత వర్గాలు వర్తమాన కాలంలోని హక్కులను గూర్చి కాకుండా భవిష్యత్తులో లభించబోయే హక్కుల కొరకు పోరాడాలనుకుంటున్నారు కాని కార్మికులు వర్తమానం కొరకు పోరాడుచున్నారు కార్మిక ఉద్యమాలు అల్ప సంఖ్యాకుల ఉద్యమాలు కావు చరిత్రలో మొట్టమొదటగా జన సమూహాల ఆందోళన ప్రారంభించింది కార్మికుల పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుంది కూలి తగ్గించడం మొదలయ్యింది నిరుద్యోగం పెరిగిపోతుంది

పెట్టుబడిదారులు వారి గోతిని త్రవ్వేటటువంటి ఈ కార్మికులను తయారు చేశారు

కమ్యూనిస్టు మ్యానిఫెస్టో రెండవ భాగంలోని ఒక ప్రకరణలో ఇతర కార్మికులకు మధ్యనున్న సంబంధాలను గూర్చి చెప్పబడి ఉంది కమ్యూనిస్టులు కార్మికవర్గ అవయవం లాంటివారు అందుచేత వారు కార్మిక వర్గం నుండి వేరుగా ఉండాలనుకోవడం మంచిది కాదు (1) కార్మికవర్గమునకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పార్టీ పనిచేయదు (2) ప్రోలిటేరియట్ వర్గ స్వార్థం కంటే వారికి వేరుగా తమ స్వంత స్వార్థం లేదు (3) ప్రోలిటేరియట్ ఉద్యమానికి ఒక విశిష్ట రూపం ఇవ్వడం కోసం కమ్యూనిస్టు ఏదో ఒక సాంప్రదాయిక సిద్ధాంతాన్ని ప్రయోగించాలనుకోరు

"కమ్యూనిస్టు పార్టీ ప్రతి దేశ కార్మిక వర్గానికి అగ్రగామి దృఢ మనసుతో పనిచేసే పార్టీ అది ఇతరులను ముందుకు తీసుకు వెళ్లే పార్టీ అది రెండవ వైపున సిద్ధాంతాలను అర్థం చేసుకోవటంతో ప్రోలిటేరియట్ ఆందోళన వలన కలిగే సాధారణ ఫలితాలను పరిస్థితులను గూర్చి స్పష్టంగా అర్థం చేసుకొనటంలో కమ్యూనిస్టుల ఉద్దేశ్యం ప్రోలిటేరియట్‌ని ఒక వర్గంలో ఇమడ్చటం పెట్టుబడిదారీ విధాన ఆధిపత్యాన్ని తొలగించటం ప్రోలిటేరియట్ ద్వారా పాలనాధికారాన్ని స్థాపించటం "

కమ్యూనిస్టు సిద్ధాంతము ఏ ప్రపంచ సంస్కర్త కనిపెట్టిన ఆలోచనల మీద ఆధారపడి లేదు కాని మన కళ్లముందు సంచరిస్తున్న చారిత్రాత్మక ఉద్యమం మీద ఆధారపడి ఉంది

రెండవ భాగంలోని మిగతా అంశాలలో కమ్యూనిస్టుల మీద చేసిన ఆక్షేపణలకు జవాబు ఇవ్వబడింది సమాజంలో ఉత్పత్తి అయిన వస్తువును అనుభవించే హక్కు ఏ వ్యక్తికి లేకుండా చేయాలని కమ్యూనిస్టు పార్టీ అనుకోదు వాటిని అనుభవించటంలో ఇతరుల శ్రమను తమ ఆధీనంలో పెట్టుకునేటందుకు కొందరు వ్యక్తులు చేసే ప్రయత్నాన్ని మాత్రమే అది అరికట్టాలనుకుంటుంది కార్మికవర్గ ప్రభుత్వంలో సంస్కృతి నాశనమవుతుందని పెట్టుబడిదారులు గొడవ గొడవ చేస్తారు కాని పెట్టుబడిదారుల సంస్కృతి మనుష్యుణ్ణి యంత్రంలాగా పనిచేయించటానికి శిక్షణ ఇవ్వడం కంటే ఇంకా ఏమి గొప్ప చేసింది కమ్యూనిస్టులు స్త్రీల మీద తమ భాగస్వామ్యపు హక్కు కావాలనుకోరు వారు స్త్రీలు అనుభవించే అర్ధబానిసత్వాన్ని అంతం చేయవలెనని మాత్రమే చెబుతారు రహస్యంగాను బహిరంగంగాను జరిగే వేశ్యావృత్తి అంతం కావాలని స్త్రీలకు సమాజంలో అన్ని రకాలైన సమాన హక్కులు లభించాలని చెబుతారు

స్వదేశము జాతీయత అనే భావాన్ని కమ్యూనిస్టులు నాశనం చేస్తారనే ఆక్షేపణ కమ్యూనిస్టుల మీద ఉంది ఈ ఆక్షేపణకు సమాధానం ఇది కార్మికులకు తమదంటూ ఒక స్వంత దేశం లేదు వాళ్లకు లేని దానిని మనము వారి వద్ద నుండి ఎలా లాక్కుంటాము?

ప్రోలిటేరియట్ రాజకీయ పరమైన ప్రాధాన్యతను పొందవలె దేశ ప్రధానవర్గంగా రూపొందవలె ఇదే ఒక జాతీయ చర్య" కాని బూర్జువాల జాతీయ భావానికి అర్థం– "ఒక దేశం వేరొక దేశంపై దండెత్తటం ఎప్పుడూ యుద్ధ సన్నాహాలు చేస్తుండటం ఇలాంటి జాతీయతను కమ్యూనిస్టులు ఇష్టపడరు" వర్గాల మధ్య ఉన్న విరోధం ఏమేరకు అంతమవుతుందో అదే మేరకు ఒక జాతి వేరొక జాతికి మధ్య నుండే శతృత్వం కూడా సమసిపోతుంది "

కమ్యూనిస్టుల ప్రోగ్రామ్‌ను గూర్చి ఈ విధంగా వివరింపబడింది – "విప్లవంలో మొదట కార్మికులు తమకు తాముగా పాలకవర్గంగా మారిపోయి యుద్ధాన్ని జయించవలె పెట్టుబడిదారుల పెట్టుబడినంతా తమ చేతుల్లోనే తీసుకోవటానికి ఉత్పత్తి సాధనాలన్నింటినీ కేంద్రీకృతము చేస్తూ పాలకవర్గ పద్ధతిలో సంఘటితమయిన ప్రోలిటేరియట్‌ను తమ ఆధీనంలో ఉంచుకొనుటకు వీలైనంత శీఘ్రంగా ఉత్పత్తి శక్తులను వృద్ధి చేయటానికి ప్రోలిటేరియట్ ప్రభుత్వాన్ని నడుపుతుంది "

త్వరగా అమలు పరచనున్న ప్రోగ్రాములు ఇవి– వ్యక్తికి ఉన్న భూమి హక్కును లాక్కోవటం అన్ని రకాలైన భూముల మీద విధించిన శిస్తును పబ్లిక్కు పనుల కోసం వ్యయం చేయటం అదనంగా వచ్చే ఆదాయాన్ననుసరించి ఇన్‌కంటాక్స్ పెంచడం తద్వారా వంశపార్యంపర హక్కును రద్దు చేయటం తిరుగుబాట్లు యుద్ధ క్షేత్రాల నుండి పారిపోయినవారి సంపదను జప్తు చేయటం దేశ పెట్టుబడితో జాతీయ బ్యాంకులను స్థాపించి వాటి ద్వారా ఇచ్చిపుచ్చుకునే కార్యక్రమాన్నంతా కేంద్రీకృతం చేయటం ప్రయాణ సాధనాలను రాజ్య అధీనంలో కేంద్రీకృతం చేయటం రాజ్యం ద్వారా ఉత్పత్తి సాధనాలను ఫ్యాక్టరీలను పెంచటం బంజరు భూమిని సాగుచేయటం సంయుక్త ప్రణాళికననుసరించి భూసారాన్ని పెంచటం అందరినీ శ్రమించేటట్లు చేయటం వారిని శ్రమకు బాధ్యులుగా చేయటం పారిశ్రామిక సేనను స్థాపించటం ముఖ్యంగా వ్యవసాయం కొరకు ఆ వ్యవసాయానికి యంత్రాలు ఫ్యాక్టరీలు పరిశ్రమలకు మధ్య గాఢ స్నేహ సంబంధాన్ని స్థాపించటం దేశంలో సమాన పంపిణీ విధానాన్ని స్థాపించి గ్రామాలకు పట్టణాలకు మధ్యనున్న తేడా తొలగించటం పబ్లిక్కు పాఠశాలల్లో పిల్లలందరికీ ఉచిత విద్య నేడు ఫ్యాక్టరీలలో చిన్న పిల్లలు పని చేస్తున్న పద్ధతిని నిర్మూలించటం శిక్షణను పారిశ్రామిక ఉత్పత్తిని కలపటం మున్నగునవి

కార్మిక వర్గం చివరకు తన ప్రాధాన్యతను కూడా ఎత్తివేస్తుంది ప్రగతి పథంలో పయనిస్తూ వర్గభేదం నాశనమవుతుంది ఉత్పత్తి అంతా దేశ విశాల సమాఖ్య చేతిలోకి ప్రోగవుతుంది అలాంటపుడు రాజనీతి యొక్క బలము (దేశము) తన రాజకీయ రూపాన్ని పోగొట్టుకుంటుంది వాస్తవానికి రాజకీయ శక్తి అంటే ఒక వర్గం వేరొక వర్గాన్ని పీడించటానికి సంఘటితమయిన శక్తి మాత్రమే ప్రోలిటేరియట్ రాజ్య శక్తి ద్వారా ఉత్పత్తిని అంతా తన హస్తగతం చేసుకుని దోపిడీ వర్గాన్ని అంతం చేస్తుంది వర్గ విద్వేషభావాలను తొలగించి ఒకే వర్గంగా మారి ఒక వర్గ రూపంలో తాను పొందిన ప్రాధాన్యతను వదలి వేస్తుంది ఇపుడు "పాత బూర్జువా సమాజము దాని వర్గాలు వర్గ విరోధాలకు బదులుగా ఒక క్రొత్త సంఘటన వలన అందరి అభివృద్ధితోపాటు ప్రతి ఒక్క వ్యక్తిగత అభివృద్ధి జరుగుతుంది "

(3) మూడవ భాగంలో రెండవ రకమైన సోషలిస్టులను ఖండించటం వుంది వర్తమాన సమాజంలోని ప్రతినియమం చట్టాలపైన ఉటోపియన్ సోషలిస్టులు కొట్టిన దెబ్బ కార్మికవర్గం కళ్లు తెరచుకోవటానికి అత్యంత విలువైనది కాని అన్ని వర్గాలనీ ముఖ్యంగా పాలకవర్గ హృదయ పరివర్తన కోసం విన్నపించుకోవటం పొరపాటు వర్గం

స్వార్థం మీద సంఘటిత సమాజ చెడులను చూచిన తరువాత ప్రజలు వర్గయుక్త సమాజాన్ని ఎలా కోరుకొంటారు? విడమర్చి చెప్పాలంటే పాలకవర్గానికి హృదయపరివర్తన వస్తుందనే నమ్మకమే ఉటోపియన్లను అనేక రకాలైన ఉద్యమాలకు ముఖ్యంగా విప్లవాత్మక చర్యలకు వ్యతిరేకంగా తయారు చేసింది వీరు తమ ఉద్దేశ్యాలను శాంతియుత పద్ధతుల ద్వారా నెరవేర్చాలనుకునే కోర్కెను కలిగి ఉండేవారు తప్పక విఫలమయ్యే చిన్న చిన్న ప్రయోగాల ద్వారా క్రొత్త సాంఘిక సిద్ధాంత నిజాయితీని ఋజువు చేయవలెననుకొనేవారు

(4) కమ్యూనిస్టులు ప్రతిచోటా నెలకొని ఉన్న ప్రస్తుత సాంఘిక రాజనైతిక వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క విప్లవాత్మక ఉద్యమాలకు సహాయం చేస్తారు

ప్రతి చోటా అన్ని దేశాల ప్రజాతంత్ర పార్టీల ఐక్యత మరియు కలయిక సంబంధమైన ఒడంబడిక కుదర్చటానికి ప్రయత్నం చేస్తారు కమ్యూనిస్టులు తమ ఉద్దేశ్యాలను ఆలోచనలను తమ వద్దనే దాచుకోవటాన్ని చెడు అనుకుంటారు "వర్తమాన సమాజంలోని పరిస్థితులన్నింటినీ బలవంతంగా ఎత్తిపారవేస్తే మా ఉద్దేశ్యాలు పూర్తి అవుతాయి" అని వారు ప్రకటిస్తారు "పాలకవర్గాన్ని సామ్యవాద విప్లవంలో గజగజ వణకనివ్వు. సంకెళ్లను తప్ప శ్రామిక వర్గం వద్ద పోగొట్టుకోవటానికి ఏమి ఉంది? వారికి ఆశ్రయమివ్వటానికి ఒక ప్రపంచముంది "

ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**మార్క్స్ యొక్క అర్థ శాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు ఇవి**

1) వ్యవసాయ కూలి శ్రమ పెట్టుబడి 1845లో బ్రుసెల్స్‌లో ఇచ్చిన ఉపన్యాసం

2) దారిద్ర్యం- ఫిలాసఫీ ప్రోధెను వ్రాసిన ఫిలాసఫీ- దారిద్ర్యంని ఖండించటం ఈ గ్రంథం 1847లో ప్రచురితమయ్యింది

3) విలువ ధర లాభము- 1865లో ఇచ్చిన ఒక ఉపన్యాసం దీనిని మార్క్స్ స్వయంగా ఇంగ్లీషులో వ్రాశాడు

4) రాజకీయ అర్థశాస్త్ర విమర్శ ఈ గ్రంథం 1859లో ప్రచురితమయ్యింది దీనిని మార్క్స్ తన కాపిటల్ గ్రంథంలో విస్తరించాడు

5) కాపిటల్ (పెట్టుబడి)

1వ భాగము- పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం

2వ భాగము- పెట్టుబడిదారీ పంపిణీ విధానం

3వ భాగము - పెట్టుబడిదారీ విధాన అసంపూర్ణ ఉత్పత్తి వీటిని మార్క్స్ మరణానంతరం ఏంగిల్స్ తన సంపాదకత్వంలో ప్రచురించాడు

6) అదనపు విలువ సిద్ధాంతాలు కాపిటల్ యొక్క నాల్గవ భాగం వ్రాయటానికి మార్క్స్ ప్రోగు చేసిన సామాగ్రిని ఆయన మరణానంతరం కేత్సికీ చేతుల్లోకి వచ్చింది ఆయన ఆ పేరుతో దానిని ప్రచురించాడు

## వైజ్ఞానిక సోషలిజం విజయం

మార్క్స్ ఏంగిల్స్ ఏ వైజ్ఞానిక సోషలిస్టు ఆలోచనల అభివృద్ధి ప్రచారంలో తమ జీవితాన్ని అంకింతం చేశారో ఆ వైజ్ఞానిక సోషలిజము కేవలం ఉద్యమాలు నడిపించటానికి చర్చించటానికి పనికి వచ్చే వస్తువు కాదు అది 30 సంవత్సరాల కాలంలో ప్రపంచంలోని 1/6వ వంతు భూభాగం మీద విజయాన్ని సాధించి సమాజ స్వరూపాన్ని మార్చటంలో విజయవంతమయ్యింది వైజ్ఞానిక సోషలిస్టు అయిన సోవియట్ రష్యా విప్లవ సమయంలో ఎంతో సమర్థవంతంగా దేశంలోపల వెలుపల ఉన్నటువంటి విప్లవ విరోధ శక్తులను ఎదురించి విప్లవాన్ని విజయవంతం చేయటం ద్వారా అది వైజ్ఞానిక సోషలిజం- మార్క్స్ వాదము యొక్క వైజ్ఞానికతను నిరూపించింది దేశంలో శాంతి నెలకొన్న తరువాత అది వ్యవసాయ ప్రధానమైన వెనుకబడిన దేశం యొక్క ఆర్థికపరమైన నిర్మాణాన్ని ఎంత వేగంగా ఎంత సమర్ధవంతంగా చేసిందన్న విషయం ఎవ్వరూ ఎరుగనిది కాదు పెట్టుబడిదారుకు చేసిన బలమైన విపరీత ప్రచారం తరువాత కూడా నేడు పంచవర్ష ప్రణాళిక పేరు ప్రపంచంలో నలుమూలలకు వ్యాపించింది ప్రతి దేశము ఏదో ఒక రూపంలో దానిని అనుకరించవలెననుకొంటున్నది

**రెండవ ప్రపంచ యుద్ధము** రోమన్ సామ్రాజ్యాన్ని ధ్వంసం చేసిన తరువాత అంటే క్రీస్తు శకం నాల్గవ శతాబ్దం నుండీ జర్మన్ దేశ పాలకవర్గాన్ని యుద్ధప్రియ జాతిగా పరిగణించుతూ వచ్చారు సైనిక శిక్షణ సైనిక ప్రవృత్తి ఈ రెండింటికీ ఆ జాతిలో ఎప్పుడూ కొరత లేదు జర్మనీ దేశము రోమన్ దేశ అపారశక్తిని భగ్నం చేసినప్పుడు జర్మనీ గణ వ్యవస్థ నుండి ముందుకు సాగలేదు అందుచేత రోమన్ సామ్రాజ్యము స్థాపితమవ్వలేదు జర్మన్ దేశంలో సామంతవాద వ్యవస్థ స్థాపితమయినాగాని అచ్చట సముదాయాల గణ మనోప్రవృత్తి 19వ శతాబ్దం వరకు

కొనసాగింది ఈ కారణం చేతనే సమయానుకూలంగా జ్ఞాన విజ్ఞాన రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ జర్మన్ దేశ సామంతులందరూ ఏకం కావటానికి చాలా సమయం పట్టింది కాని ఒకసారి విశాల జర్మనీ దేశ పాలకవర్గం ఐక్యమవ్వగానే ఆదేశానికి ఇరుగు పొరుగున ఉన్న దేశాలలో రోమన్ సామ్రాజ్యానికి వచ్చిన అపాయమే ఎదురయ్యింది అప్పటి వరకు వైజ్ఞానిక రంగంలో జర్మనీ జాతి ప్రపంచానికి నాయకత్వం వహిస్తుండేది సంయుక్త జర్మనీ నుండి లాభం పొంది ఆ దేశ సైనికులు పాలకవర్గము 1870 71లో ఫ్రాన్సును ఓడించి తమ సైనిక శక్తిని పరిచయం చేశారు దాని తరువాత ప్రతిసారీ జర్మనీ దేశ పాలకవర్గం విశ్వవిజయ స్వప్నాలను చూస్తుండటమేగాక విశ్వవిజయం కోసం బలమైన ఏర్పాట్లను చేయసాగిరి 1917 18లో జరిగిన ప్రపంచ యుద్ధాన్ని మనం చూశాం ఈ విధంగా జర్మనీ దేశ పాలకవర్గం నిర్మించిన సైనిక యంత్రాంగం కేవలం హిట్లరు అధికారాన్ని చేబట్టిన తరువాత మాత్రమే ప్రారంభం కాలేదు శతాబ్దాల నుండి శిక్షణ దీక్షతో ఏర్పడిన ఈ సైనిక శక్తి యావత్తు యూరోప్ ప్రజల్ని ధనాన్ని అస్త్రాలను తనకు తోడుగా తీసికొని వంటరిదైన ఎర్రసైన్యం (రష్యా) మీద తన శక్తినంతా వినియోగించి దానిపై పెద్ద దెబ్బతీసింది మొదట్లో సాధించిన విజయాలను చూచి మానవత్వానికి శత్రువులు ఉబలాటపడ్డారు కాని వారి సంతోషం ఎక్కువ కాలం ఉండలేదు 1942లో చలికాలంలో స్టాలిన్‌గ్రాడ్‌లో జరిగిన యుద్ధంలో జర్మనీ ఫాసిస్టులకు ఘాటయిన చావు దెబ్బ తగిలింది ఎర్ర సైన్యము హిట్లరు అనుచరులను తొలగించటం ప్రారంభించింది పశ్చిమ దేశాల నుండి హిట్లరుకు వ్యతిరేకంగా ఏ రకమైన దండయాత్ర జరగకుండా ఉండేటట్లు చర్చిల్ అమెరికన్ సామ్రాజ్యవాదులు చివరి వరకు ప్రయత్నం చేసారు అలా చేయటంలో వారి ఉద్దేశ్యం ఏమిటంటే వంటరిగా రష్యా జర్మనీతో పోరాడుతుంటే దాని శక్తి క్షీణిస్తుంది ఇంతేగాక యుద్ధం ముగిసినపుడు వారు తమకు నచ్చిన విధంగా రష్యాతో వ్యవహరించవచ్చు కాని ఎర్ర సైన్యము జర్మనీని ఓడించి యావత్తు యూరోయన్ విముక్తి చేస్తూందని తెలుసుకున్నారో భవిష్యత్తులో ప్రపంచంలో ఎవ్వరూ తమని గూర్చి పట్టించుకునే వారు ఎవరు లేరనుకున్నారో అప్పుడు వాళ్లు ప్లేటు ఫిరాయించారు యూరోప్ యుద్ధంలో హిట్లరు జర్మనీ మీద విజయం సాధించటానికి ఎర్రసైన్యము అందరికంటే ఎక్కువ తన సైనికులను బలి ఇచ్చింది అది ప్రపంచంలో సర్వశ్రేష్ట సేనగా రుజువు చేసుకుంది ఈ విషయంలో ఎవరికి సందేహం కల్గుతుంది?

సోవియట్ యూనియన్ పరిపాలన పార్లమెంటు ద్వారా జరుగుతుంది దీనిని మహా సోవియట్ అంటారు దీంట్లో రెండు సభలున్నాయి (1) జాతీయ సోవియట్

(657) (2) సంఘ సోవియట్ (687). ఈ 1389 మంది సభ్యులను సోవియట్ యూనియన్‌లోని మేజరులైన స్త్రీ పురుషులు నాల్గు సంవత్సరాలపాటు పదవిని కొనసాగించటానికి ఎన్నుకుంటారు ప్రతి మూడు లక్షల జనాభాకు ఒక సభ్యుడు చొప్పున సంఘ సోవియట్‌కు సభ్యులు ఎన్నుకోబడతారు జాతీయ సోవియట్ ఎన్నిక కూడా ఆ ఓట్లతోనే జరుగుతుంది కాని ఇందులో సోవియట్ యూనియన్‌లో ఉండే అల్పసంఖ్యాక జాతీయులకు సమాన ప్రాతినిధ్యం ఉంటుంది సోవియట్ యూనియన్‌లో ఉండే 16 రాష్ట్రాలు పెద్దవైనాగాని చిన్నవైనాగాని ఒక్కొక్క రాష్ట్రం ఈ సభకు 25 మంది సభ్యులను పంపుతుంది కొన్ని జాతుల సంఖ్య మరీ తక్కువగా ఉంటే వారి సదస్సుల సంఖ్య నిర్ణయింపబడింది మహా సోవియట్ ఎన్నికలలో 10 మంది వ్యక్తులు గుమికూడి బలపరచబడిన ఏ వ్యక్తి అయినా అభ్యర్థిగా నిలబడవచ్చు సోవియట్ యూనియన్‌లో సంపద వ్యక్తిగతం కాదు గనుక ఏ వ్యక్తికి ఎన్నికలలో నిలబడటం అంతగా ఇష్టము ఉండదు ఎందుచేతనంటే ఓటర్ల వద్దకు వెళ్లటానికి ప్రచారం చేయటానికి పెట్టుబడిదారులలాగా అతని వద్ద ధనముండదు డబ్బు తీసుకుని పనిచేసి పెట్టే ఏజంట్లు ప్రెస్ ఉండవు ఉత్పత్తి సాధనాలు వ్యక్తిగత సంపద కాక పోవుట వలన ఫాసిస్టు నాజీ దేశాలలోలాగా అక్కడ డబ్బు వెదజల్లి పలుకుబడి గల్గిన ఏ వ్యక్తి కూడా సభ్యుడయ్యి పోటీ లేకుండా పార్లమెంటుకు వెళ్లజాలడు లేకుంటే పెట్టుబడిదారీ దేశాలలో లాగా డబ్బిచ్చి ఓట్లు కొని పార్లమెంటుకు వెళ్లలేడు ఒక అభ్యర్థి ఎన్నుకోబడటానికి అక్కడ షరతు ఏమిటంటే మొత్తం పోగయిన ఓట్లలో 50% కంటే తక్కువ ఓట్లు వచ్చిన వ్యక్తిని గెలిచిన వ్యక్తిగా లెక్కింపబడడు ఎన్నుకోబడిన తరువాత ఏదైనా ఒక సమయంలో ఏదైనా ఒక సభ్యుని వలన అచ్చటి ఓటర్లు అసంతృప్తి కల్గితే అధిక సంఖ్యాకుల ఓట్లతో ఆయనను దింపివేయవచ్చు.

మహా సోవియట్ ఒక ప్రెసిడెంటును ఎన్నుకుంటుంది ప్రస్తుతం కామ్రేడ్ శ్వెనిక్ ఈ పదవిలో ఉన్నారు మళ్లీ మంత్రిమండలి ఒక ప్రధానమంత్రిని ఎన్నుకుంటుంది ప్రస్తుతం కామ్రేడ్ స్టాలిన్ సోవియట్ యూనియన్ ప్రధానమంత్రి ఇంకా ఎక్కువ సమాచారం తెలుసుకోగోరే వారు నా సోవియట్ భూమి (ద్వితీయ సంస్కరణ) మరియు 'సోవియట్ మధ్య ఆసియా" గ్రంధాలను చూడండి



94149

మానవ సమాజాన్ని గురించి నాకు లభ్యమైన శాస్త్రీయ పరిశోధనలను దీనిలో పొందుపరుస్తున్నాను. 'దేవిలీ' క్యాంపు జైలులో నేను వున్నప్పుడు ఈ పుస్తకాన్ని రాశాను. భావితరం ఒక మెట్టుపైకి జేరేందుకు ఈ పుస్తకం ఉపయోగపడితే నాకు అది చాలు. అందుకు ఈ పుస్తకం ఖాయంగా ఉపయోగపడుతుంది.

రాహుల్ సాంకృత్యాయన్

ప్రజాశక్తి బుక్‌హౌస్